పురాణములు

వైశాఖ పురాణము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org

సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

“ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్” ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

“ మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి “

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి.

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్ పరబ్రహ్మణేనమః

శ్రీమదష్టాదశ పురాణాంతర్భూతంబగు

శ్రీ స్కాంద పురాణాంతర్గత

వైశాఖపురాణము.

ఈ గ్రంథము

కీ॥ శే॥ నా తండ్రిగారైన

చల్లా లక్ష్మీనరసింహశాస్త్రిగారిచే

వ్రాయంబడి.

వారి ప్రథమ కుమారుడు

సుబ్బరాయశాస్త్రిచే

స్వకీయ

శ్రీ లక్ష్మీనరసింహ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె.

మచిలీపట్టణము.

తృతీయ ముద్రణము 750 ప్రతులు

రిజిష్టర్డు కాపీరైట్ 1959 దీనివెల రు. 5-0-0

♦ గ్రంథము ప్రారంభించునప్పుడు పఠించదగినవి. ♦

శ్లో॥ యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువానీతిర్మతిర్మమ॥
శ్లో॥ యస్మిన్నో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా ।
తయోస్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్॥
శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
యేషామిందీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥
శ్లో॥ అగ్రతః పృష్ఠతశ్చైవ పార్శ్వతశ్చ మహాబలౌ ।
ఆకర్ణపూర్ణ ధన్వానౌ రక్షేతాం రామలక్ష్మణౌ॥
శ్లో॥ సన్నద్ధః కవచీ ఖడ్గీ చాప బాణధరో యువా ।
గచ్ఛన్మమాగ్రతో నిత్యం రామఃపాతు సలక్ష్మణః॥

♦ పురాణమును దర్శించునపుడు పఠించునది ♦

శ్లో॥ శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం ।
విశ్వాకారం గగనసదృశం మేఘవర్ణం శుభాంగమ్॥
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం ।
వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్॥

♦ పురాణములో పంక్తిని చూచునప్పుడు పఠించునది ♦

శ్లో॥ వందే శంభు ముమాపతిం సురగురుం వందే జగత్కారణం।
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాంపతిం ।
వందే సూర్యశశాంకవహ్నినయనం వందే ముకుందప్రియం ।
వందే భక్తజనాశ్రయంచవరదం వందే శివం శంకరం॥

♦ పురాణము ప్రారంభించునప్పుడు పఠించునది ♦

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే ।

యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతం।
విఘ్నం విఘ్నంతి సతతం విష్వక్సేనంతమాశ్రయే ।

♦ అక్షరపంక్తులను చూచునప్పుడు పఠించువది ♦

శ్లో॥ అగజానన పద్మార్కం గజాననమహర్నిశం ।
అనేకదంతంభక్తానా మేకదంతముపాస్మహే॥

♦ నూతనకథ ప్రారంభించునపుడు పఠించునది ♦

శ్లో॥ ఉల్లాసపల్లవితపాలిత సప్తలోకీ
నిర్వాహకోరకిత నేమకటాక్షలీలాం ।
శ్రీరంగ హర్మ్యతల మంగళదీపరేఖాం ।
శ్రీరంగరాజ మహిషీం శ్రియమాశ్రయామః ॥

శ్లో॥ వందేలక్ష్మీం పరశివమయీం శుద్ధజాంబూనదాభాం ।
తేజోరూపాం కనకవసనాం స్వర్ణభూషోజ్జ్వలాంగీం ।
బీజాపూరం కనకకలశం హేమపద్మం దధానా ।
మాద్యాంశక్తిం సకలజననీం విష్ణువామాంక సంస్థానమ్॥

♦ తుమ్ము సంభవించునప్పుడు పఠించునది ♦

శ్లో॥ ఓంకార పంజరశుకీ ముపనిషదుద్యాన కేళికలకంఠీం ।
ఆగమనవిపినమయూరీ మార్యా మంతర్విభావయే గౌరీమ్॥

పురాణశ్రవణంబున రోదనము వినునప్పుడు పఠించునది

శ్లో॥ కుంకుమాంకితవర్ణాయ కుందేందుధవళాయచ ।
విష్ణువాహనమస్తుభ్యం పక్షిరాజాయతే నమః॥

♦ పిడుగుపడునప్పుడు పఠించునది ♦

శ్లో॥ అర్జునః ఫల్గునః పార్థః కిరీటీ శ్వేతవాహనః ।
బీభత్సుర్విజయః కృష్ణ సవ్యసాచీ ధనంజయః ॥

♦ సూర్యదర్శనము లేనప్పుడు పఠించునది ♦

శ్లో॥ బ్రహ్మస్వరూపముదయే మధ్యాహ్నేతు మహేశ్వరం।
సాయంధ్యాయే త్సదావిష్ణుం త్రిమూర్తించ దివాకరమ్॥

♦ రాత్రిపూట పురాణము ప్రారంభించునపుడు పఠించునది ♦

శ్లో॥ దీపంజ్యోతిః పరబ్రహ్మ దీపస్సర్వతమోపహః।
దీపేనసాధ్యతే సర్వం సంధ్యాదీపం నమోఽస్తుతే॥

♦ ప్రత్యహం గ్రంథము ముగించునపుడు పఠించునది ♦

శ్లో॥ రామస్కందం హనూమంతం వైనతేయం వృకోదరం।
శయనే యస్స్మరేన్నిత్యం దుస్స్వప్న స్తస్యనశ్యతి॥

♦ పురాణకోశము దాచునప్పుడు పఠించునది ♦

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే।
అగ్రతశ్శివరూపాయ వృక్షరాజాయతే నమః॥

♦ పురాణమునందుంచు తులసిమాలను గ్రహించునపుడు పఠించునది ♦

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః।
యదగ్రే సర్వవేదాశ్చ తులసీంత్వాం నమామ్యహమ్।

♦ ప్రసాదం స్వీకరించునప్పుడు పఠించునది ♦

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం।
ఆహారపరిణామార్థం స్మరామిచ వృకోదరమ్॥

♦ నివేదన తాంబూలము భక్షించునపుడు పఠించునది ♦

శ్లో॥ ధన్వంత్రిణం గరుత్మంతం ఫణిరాజంచ కౌస్తుభం।
అచ్యుతం చామృతం చంద్రం స్మరేదౌషధకర్మణి॥

♦ తీర్థము స్వీకరించునప్పుడు పఠించునది ♦

శ్లో॥ శరీరేజర్ఝరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరే।
ఔషధం జాహ్నవీ తోయం వైద్యోనారాయణో హరిః॥

శ్రీ స్కాంద పురాణాంతర్గత

వైశాఖ మాహాత్మ్యం.

ఓమ్,

పరబ్రహ్మణే నమః.

శ్రీ గణాధిపతయే నమః.

ప్రథమోఽధ్యాయః ప్రారంభః

సూతః॥ శ్లో॥ భూయోర్వ్యంగభువంరాజా బ్రహ్మణః పరమేష్ఠినః ।
పుణ్యంమాధవమాహాత్మ్యం నారద పర్యపృచ్ఛత ॥

తా॥ సూతమహాముని చెప్పుచున్నాఁడు. సృష్టికర్తయగు బ్రహ్మయొక్క మానసపుత్త్రుండగు నారదమహామునివలన అంబరీషమహారాజు అనేకధర్మములను విని తిరిగి పుణ్యకరమైన వైశాఖమహాత్మ్యమునుగుఱించి నారదమునీశ్వరు నడిగెను.

అంబరీషః॥ శ్లో సర్వేషామపిమాసానాం త్వత్తోమాహాత్మ్యమంజసా॥
శ్రుతంమయాపురాబ్రహ్మన్ యథాచోక్తంతథాప్యయా॥ ౨

తా॥ అంబరీష మహారాజు అడుగుచున్నాడు. ఓనారదా ! మీరు చైత్రము మొదలగు పండ్రెండు మాసముల మాహాత్మ్యమును బాగుగా జెప్పితిరి గాన నేను శ్రద్ధతో వింటిని.

శ్లో॥ వైశాఖః ప్రవరోమాసో మాసేష్వేతేషునిశ్చితం ।
ఇతితస్మాద్విస్తరేణ మహాత్మ్యంమాధవస్యచ । 3
శ్రోతుంకౌతూహలంబ్రహ్మన్ కథంవిష్ణుప్రియోహ్యసౌ ।
కేచవిష్ణుప్రియాధర్మా మాసేమాధవవల్లభే । ౪

తా॥ పండ్రెండు మాసములలో వైశాఖమాసము శ్రేష్ఠమైనదిగా నిశ్చయించుకొంటినిగాన యీవైశాఖమాసముయొక్క మాహాత్మ్యమును వినుటకు కుతూహలము

గలవాడనైయున్నాను. కాబట్టి ఓనారదా! ఈవైశాఖమాస మెట్లు విష్ణువునకు ప్రీతికరమైనది? వైశాఖమాసములో విష్ణుప్రీతికరములగు జేయవలసిన ధర్మములెవ్వి?

శ్లో॥ తత్రాప్యత్యంతముక్తాన్యాః కేధర్మావిష్ణువల్లభాః ।
కిందానం కింఫలంతస్య కిముద్దిశ్యాచరేదిమాన్ ॥ ౫
కైర్ద్రవ్యైఃపూజనీయోఽసౌ మాధవోమాధవాగమే ।
ఏతన్మేవదవిస్తార్య మహ్యంశ్రద్ధావతేవద ॥ ౬

తా॥ వానిలో ముఖ్యముగా విష్ణుప్రీతికరములగు ధర్మములేవి? ఏమిదానము చేయవలయును? ఏమి ఫలము సంభవించును? విష్ణునిగుఱించి యేయేధర్మముల నేయుద్రవ్యముతో జేయవలయును? వైశాఖమాసము రాగానే విష్ణుమూర్తిని నేయేవస్తువులతోఁ బూజించవలయును? ఓనారదా! దీనినంతయును వినుటకొఱకు మిక్కిలి శ్రద్ధగలవాడనై యున్నాను. కాబట్టి సవిస్తారముగా జెప్పుమని యంబరీష మహారాజు నారదముని నడిగెను.

నారదః॥ శ్లో॥ మయాపృష్టఃపురాబ్రహ్మ మాసధర్మాన్పురాతనాన్ ।
వ్యాజహారపురాప్రోక్తం యచ్ఛ్రియైవరమాత్మనా ॥ ౭

తా॥ నారదమునీశ్వరుఁడు చెప్పుచున్నాఁడు. ఓయంబరీషమహారాజా! రహస్యములగు మాసధర్మములనుగుఱించి పూర్వమందు బ్రహ్మనడుగగా లక్ష్మీదేవికి విష్ణుమూర్తి చెప్పినట్లుగా బ్రహ్మ నాతో జెప్పెనుగాన దానినే చెప్పుచున్నాను వినుము.

శ్లో॥ తతోమాసావిశిష్టోక్తాః కార్తికోమాఘఏవచ ।
మాధవస్తేషువైశాఖం మాసానాముత్తమంవ్యధాత్ ॥ ౮

తా॥ మాసములలో కార్తికము, మాఘము, వైశాఖము శ్రేష్ఠములుగా జెప్పఁబడినవి. వానిలో వైశాఖమాసము మిక్కిలి శ్రేష్ఠమైనదిగా జెప్పఁబడెను.

శ్లో॥ మాతేవసర్వజీవానాం సదైవేష్టప్రదాయకః ।
దానయజ్ఞవ్రతస్నానై స్సర్వపాపవినాశనః ॥ ౯

తా॥ వైశాఖమాసములలోఁ జేయఁబడిన దానములు, యజ్ఞములు, వ్రతములు స్నానములు మొదలగువన్నియు సమస్తపాపములను నశింపఁజేయును. కాబట్టి యీవైశాఖమాసము సమస్తజీవులకు తల్లివలెనే యిష్టముల నొసంగుచుండును.

శ్లో॥ ధర్మయజ్ఞఃక్రియాసార స్తపస్సారస్సురార్చితః ।
విద్యానాంవేదవిద్యేవ మంత్రాణాంప్రణవోయథా ॥ ౧౦

తా॥ ఈవైశాఖమాసము సమస్తధర్మములుగాను, యజ్ఞస్వరూపములుగాను, క్రియలలో శ్రేష్ఠమైనదిగాను, శ్రేష్ఠమైన తపస్సుగాను, దేవతలచే పూజింపఁబడునదిగాను చెప్పఁబడియె. మఱియు విద్యలలో వేదమువలెను, మంత్రములలో నోంకారమువలెను చెప్పఁబడియె.

శ్లో॥ భూరుహాణాంసురతరుర్ధేనూనాం కామధేనువత్ ।
శేషవత్సర్వనాగానాం పక్షిణాంగరుడోయథా ॥ ౧౧

తా॥ వృక్షములలో కల్పవృక్షమువలెను, ఆవులలో కామధేనువువలెను, సర్పములలో నాగశేషువువలెను, పక్షులలో గరుత్మంతుడువలెను, శ్రేష్ఠముగా చెప్పఁబడెను.

శ్లో॥ దేవానాంతుయథావిష్ణు ర్వర్ణానాం బ్రాహ్మణోయథా ।
ప్రాణవత్ప్రియవస్తూనాం భార్యేవసుహృదాంయథా॥ ౧౨

తా॥ దేవతలలో విష్ణువుగాను, వర్ణములలో బ్రాహ్మణుఁడుగాను, యిష్టముగల వస్తువులలో ప్రాణమువలెను. స్నేహితులలో భార్యవలెను చెప్పఁబడియెను.

శ్లో॥ ఆపగానాం యథాగంగా తేజసాంతు రవిర్యథా ।
ఆయుధానాంయథాచక్రం ధాతూనాంకాంచనంయథా॥ ౧౩

తా॥ నదులలో గంగవలెను, తేజస్సులలో సూర్యునివలెను, ఆయుధములలో చక్రమువలెను, లోహములలో బంగారమువలెను చెప్పఁబడెను.

శ్లో॥ వైష్ణవానాం యథారుద్రో రత్నానాం కౌస్తుభోయథా ।
మాసానాం ధర్మహేతూనాం వైశాఖశ్చోత్తమస్తథా॥ ౧౪

తా॥ విష్ణుభక్తులలో సాంబమూర్తియు, మణులలో కౌస్తుభమణియు నెట్లు అధికమైనవో ఆప్రకారమే ధర్మమునకు కారణమైన మాసములలో వైశాఖమాసము శ్రేష్ఠమైనదిగా చెప్పఁబడియెను.

శ్లో॥ నానేనసదృశోలోకే విష్ణుప్రీతివిధాయకః ।
వైశాఖస్నాననిరతే మేషేప్రాగర్యమోదయాత్ ॥ ౧౫

తా॥ మేషసంక్రమణముతోఁగూడిన వైశాఖమాసమునందు సూర్యోదయమునకు ముందుగా స్నానము చేసినయెడల దీనితో సమానమైన విష్ణుప్రీతికరమైన ధర్మము వేరొకటిలేదు.

శ్లో॥ లక్ష్మీసహాయోభగవా న్ప్రీంతింతస్మిన్కరోత్యలం।
జంతూనాం ప్రీణనం యద్వ దన్నే నైవహిజాయతే॥ ౧౬

తా॥ లక్ష్మీదేవికి ప్రాణనాథుండగు విష్ణుమూర్తి వైశాఖస్నానమను ధర్మము నందభిలాషకలవాఁడు కాఁబట్టి యన్నదానముచే భూతములు తృప్తినొందునట్లు వైశాఖస్నానముచే భగవంతుఁడు సంతోషించును.

శ్లో॥ తద్వద్వైశాఖస్నానేన విష్ణుః ప్రీణాత్యసంశయః।
వైశాఖస్నాననిరతా న్జనాన్దృష్ట్వానుమోదతే॥ ౧౭

తా॥ వైశాఖస్నానము విష్ణుప్రీతికరముగావున వైశాఖస్నాన మందాసక్తిగల జనుల ననుగ్రహించును సందేహములేదు. స్నానాసక్తుఁడే జ్ఞానాసక్తుఁడు.

శ్లో॥ తావతాపివిముక్తోఽఘైర్విష్ణులోకేమహీయతే।
సకృత్స్నాత్వామేషసంస్థే సూర్యేప్రాతఃకృహ్నికః।
మహాపాపైర్విముక్తోఽసౌ విష్ణోస్సాయుజ్యమాప్నుయాత్॥

తా॥ విష్ణుమూర్తి యనుగ్రహించిన మాత్రముననే పాపములవలన విడువఁబడినవాఁడై విష్ణులోకమునందు నివసించును. మఱియు సూర్యుఁడు మేషరాశియందుండఁగా ప్రాతఃకాలమునం దొక్కసారి స్నానముజేసి సంధ్యావందనాది క్రియలఁ జేసినయెడల విశేషపాపములవలన విడువఁబడినవాఁడై విష్ణువునం దైక్యముజెందును.

శ్లో॥ స్నానార్థంమాసివైశాఖే పాదమేకంచరేద్యది।
సోఽశ్వమేధాయుతానాంచ ఫలంప్రాప్నోత్యసంశయః॥ ౧౯

తా॥ వైశాఖమాసములో నాల్గవవంతు దినములలోనయినను స్నానముజేసిన యెడల పదివేల అశ్వమేధములను జేసిన ఫలము లభించును. సందేహములేదు.

శ్లో॥ అథవాకూటచిత్తస్తు కుర్యాత్సంకల్పమాత్రకం॥
సోఽపిక్రతుశతంపుణ్యం లభేదేవనసంశయః। ౨౦

తా॥ మఱియు స్నానముజేయుటకు శక్తిలేనియెడల స్థిరచిత్తుఁడై మనస్సునందు సంకల్పముజేసినట్టి మనుష్యుఁడును నూఱు యజ్ఞములనుజేసిన పుణ్యమును బొందును. సందేహములేదు.

శ్లో॥ యోగచ్ఛేద్ధనురాయామం స్నాతుంమేషగతేరవౌ।
సర్వబంధవినిర్ముక్తో విష్ణోస్సాయుజ్యమాప్నుయాత్॥ ౨౧

తా॥ సూర్యుఁడు వైశాఖమాసములో మేషరాశియందుండఁగా నెవఁడు స్నానము జేయుటకొఱకు నొక ధనువు ప్రమాణము కలిగినంతదూరము నేగుచెంచునో వాఁడు సమస్తబంధములవలనను విడువఁబడి విష్ణుమూర్తియం దైక్యమునొందును.

శ్లో॥ త్రైలోక్యేయానితీర్థాని బ్రహ్మాండాంతర్గతానిచ ।
తానిసర్వాణిరాజేంద్ర సంతిబాహ్యేఽల్పకేజలే॥ ౨౨

తా॥ ఓయంబరీషమహారాజా! స్వర్గ మర్త్య పాతాళలోకములయం దేయే తీర్థములుగలవో, మఱియు బ్రహ్మాండమం దెక్కడనైన నేయేతీర్థములుగలవో, అవియన్నియు వెలుపలనుండు జలములయం దాసన్నమై యుండును. అనఁగా తటాకము, కాలువ మొదలగు వానియందుండు జలములయం దాసన్నమైయుండును.

శ్లో॥ తావల్లిఖితపాపాని గర్జంతియమశాసనాత్ ।
యావన్నకురుతేజంతు ర్వైశాఖస్నానమంభసి॥ ౨౩

తా॥ మనుష్యుఁడు వైశాఖమాసములో నెంతపర్యంతము చెఱువులు మొదలగు వానియందుండు నీటిలో స్నానము జేయఁడో అంతపర్యంతము యముని యాజ్ఞప్రకారము వానియొక్క పాపములు మొఱబెట్టుచుండును.

శ్లో॥ తీర్థాధిదేవతాస్సర్వా వైశాఖేమాసిభూమిప ।
బహిర్జలంసమాశ్రిత్య సదాసన్నిహితానృప॥ ౨౪

తా॥ ఓరాజా! తీర్థములకు నధిదేవతలగు దేవతలందఱు వైశాఖమాసమునందు తటాకాదులలోనుండు జలముల నాశ్రయించి యెల్లప్పుడు సన్నిహితులైయుందురు.

శ్లో॥ సూర్యోదయంసమారభ్య యావత్షట్ఘటికావధి ।
తిష్ఠంచాజ్ఞయావిష్ణో ర్నరాణాంహితకామ్యయా॥ ౨౫

తా॥ సూర్యోదయము మొదలాఱుఘడియల పర్యంతము మనుష్యులయొక్క మేలుకొఱకు విష్ణుమూర్తియొక్క యాజ్ఞప్రకారముగా దేవతలందఱు బాహ్యమందుండు జలముల నాశ్రయించి యుందురు.

శ్లో॥ తావన్నాగచ్ఛతాంపుంసాం శాపందత్వాసుదారుణం ।
స్వస్థానంయాంతిరాజేంద్ర తస్మాత్స్నానంసమాచరేత్॥ ౨౬

తా॥ ఓరాజా! వైశాఖమాసములో నాఱుఘడియలపర్యంతము నెవఁడు స్నానముజేయుటకు రాకపోవునో వానికి తీర్థాధిదేవతలు శాపంబిచ్చి స్వస్థానములకు

వెళ్ళుదురు. కాఁబట్టి వైశాఖమాసములో ప్రాతఃకాలమందు ముఖ్యముగా స్నానము చేయవలయును.

ఇతి నారదాంబరీష సంవాదే ప్రథమోఽధ్యాయ సమాప్తః.

అథ ద్వితీయోఽధ్యాయః.

నారదః॥ శ్లో॥ నమాధవసమోమాసో నకృతేనసమంయుగం ।
నచవేదసమంశాస్త్రం నతీర్థంగంగయాసమమ్॥ ౧

తా॥ నారదుఁడు చెప్పుచున్నాఁడు. వైశాఖమాసముతో సమానమైన మాసము. కృతయుగముతో సమానమైన యుగము వేదముతో సమానమైన శాస్త్రము. గంగతో సమానమైన తీర్థవిశేషము లేదు.

శ్లో॥ నజలేనసమందానం నసుఖంభార్యయాసమం ।
నకృషేస్తుసమంవిత్తం నలాభోజీవితాత్పరః॥ ౨

తా॥ జలదానముతో సమానమైన దానము. భార్యవలనగలుగు సుఖముతో సమానమైన సుఖము. వ్యవసాయమువలన గలిగెడు ధనముతో సమానమైన ధనము, జీవించుటకంటె నితరమైన లాభము లేదు.

శ్లో॥ నతపోఽనశనాత్తుల్యం నదానాత్పరమంసుఖం ।
నధర్మస్తుదయాతుల్యో నజ్యోతిశ్చక్షుషాసమమ్॥ 3

తా॥ ఉపవాసముతో సమానమైన తపస్సు, దానముకంటె నితరమగు సుఖము దయతో సమానమైన ధర్మము నేత్రములతో సమానమైన కాంతియు లేదు.

శ్లో॥ నతృప్తిరశనాత్తుల్యా నవాణిజ్యంకృషేస్సమం ।
నధర్మేణసమంమిత్రం నసత్యేనసమంయశః॥ ౪

తా॥ భోజనతృప్తితో సమానమైన తృప్తియు వ్యవసాయముతో సమానమైన వర్తకము, ధర్మముతో సమానమైన స్నేహితుఁడు, సత్యముతో సమానమైన కీర్తియు మఱియొకటి లేదు.

శ్లో॥ నారోగ్యసమముతానం నత్రాతాకేశవాత్పరః ।
నమాధవసమంలోకే పవిత్రంకవయోవిదుః॥ ౫

తా॥ ఆరోగ్యముతో సమానమైన శరీరస్థితియు, విష్ణుమూర్తితో సమానమైన మఱియొక రక్షకుఁడు వైశాఖమాసముతో సమానమగు పవిత్రకరమైన మఱియొక మాసము లేదని కవీశ్వరులు చెప్పిరి.

శ్లో॥ మాధవః పరమోమాసో శేషశాయిప్రియస్సదా ।
అవ్రతేనక్షిపేద్యస్తు మాసంమాధవవల్లభమ్ ।
తిర్యగ్యోనింసయాత్యాశు సర్వధర్మబహిష్కృతః॥ ౬

తా॥ ఈవైశాఖమాసము ఎల్లప్పుడు విష్ణుమూర్తికి ప్రియకరమైనది. కాబట్టి విష్ణుప్రీతికరమైన వైశాఖమాసమును వ్రతశూన్యముగా నెవఁడు వెళ్ళబుచ్చునో అట్టిపురుషుఁడు సమస్తధర్మములనుండి బహిష్కారము చేయఁబడినఁవాడై శీఘ్రముగా పశుజన్మంబెత్తును.

శ్లో॥ అవ్రతేనగతోయేషాం మాధవోమర్త్యధర్మిణాం ।
ఇష్టాపూర్త్యేవృథాతేషాం ధర్మోధర్మభృతాంవర॥ ౭

తా॥ ధర్మముచేయువారలలో శ్రేష్ఠుండవగు నో యంబరీషా! మనుష్యజన్మంబెత్తిన యేనరులు వైశాఖమాసమును వ్రతశూన్యముగా గడుపుచున్నారో అట్టివారు చేసిన యజ్ఞాది ధర్మములు వ్యర్థమగును.

శ్లో॥ ప్రవృత్తానాంతుభక్ష్యాణాం మాధవేనియమేకృతే ।
అవశ్యంవిష్ణుసాయుజ్యం ప్రాప్నోత్యేవనసంశయః ॥ ౮

తా॥ వైశాఖమాసవ్రతమును చేయుచున్నప్పుడు భుజించిన ఫలములు మొదలగువానికిగూడ ముఖ్యముగా విష్ణుసాయుజ్యము సంభవించును. సందేహము లేదు.

శ్లో॥ సతీహాబహువిత్తాని వత్తానివివిధానిచ ।
దేహాయాసకరాణ్యేవ పునర్జన్మప్రదానిచ ।
వైశాఖస్నానమాత్రేణ నపునర్జాయతేభువి॥ ౧౦

తా॥ ఈలోకమునలో ననేకధనంబు లనేక చరిత్రములు కలవుగాని యవియన్నియు మరల జన్మమును కలుగఁజేసి శరీరమునకు కష్టమనొసంగునవియై యున్నవి. కాఁబట్టి వైశాఖమాసములో ప్రాతఃకాలమందు స్నానము చేసినయెడల తిరిగి భూలోకమునందు జన్మింపఁడు.

శ్లో॥ సర్వదానేషుయత్పుణ్యం సర్వతీర్థేషుయత్ఫలం ।
తత్ఫలంసమవాప్నోతి మాధవేజలదానతః ॥ ౧౧

తా॥ సమస్త దానములయందు నేపుణ్యముకలదో, గంగాది సమస్తతీర్థములయందు నేఫలముకలదో అటువంటిఫలము వైశాఖమాసములో జలదానము చేసినయెడల లభించును.

శ్లో॥ జలదానాసమర్థేన పరశ్యాపిప్రభోధనం ।
కర్తవ్యంభూతికామేన సర్వదానాధికంహితత్ ॥ ౧౨

తా॥ పుణ్యమనే యైశ్వర్యము పొంద నిశ్చయించినవాఁడై తాను జలదానము జేయుటకు సమర్థుఁడు కానియెడల అట్టి సమర్థుండగువాని నెవ్వనినయినను ప్రోత్సాహపఱచి చేయించవలయును. ఏల ననఁగా జలదానము అన్ని దానములలో శ్రేష్ఠంబై యున్నది.

శ్లో॥ ఏకతస్సర్వదానాని జలదానంహిచైకతః ।
తులామారోపితంపూర్వం జలదానంవిశిష్యతే॥ ౧౩

తా॥ పూర్వమందు త్రాసులో నొకప్రక్కను జలదానమును, మఱియొక ప్రక్కను ఇతరమైన సమస్తదానముల నుంచి తూచగా జలదానమే మొగ్గుగానుండెను.

శ్లో॥ మార్గేఽధ్వగానాంయోమర్త్యః ప్రపాదానంకరోతిహి ।
సంకోటికులముద్ధృత్య విష్ణులోకేమహీయతే॥ ౧౪

తా॥ అనేక బాటసారులు నడుచుచుండెడి మార్గమధ్యమునందు చలివేంద్రి నేర్పరచి వైశాఖమాసములో నెవఁడు జలము నిచ్చుచున్నాఁడో అట్టి సత్పురుషుఁడు తన వంశమునందు జనియించిన కోటితరములవారైనను నరకలోకములయం దున్నను విష్ణులోకమునకు వెళ్ళుదురు.

శ్లో॥ దేవానాంచపితౄణాంచ ఋషీణాంరాజసత్తమ ।
అత్యంతప్రీతిదంసత్యం ప్రపాదానం నసంశయః ॥ ౧౫

తా॥ ఏరాజశ్రేష్ఠుఁడా! చలివేంద్ర నేర్పఱచి జలదానముచేయుట దేవతలకు పితృదేవతలకు మునీశ్వరులకు మిక్కిలి సంతోషకరమై యున్నది. సత్యము. సందేహము లేదు.

శ్లో॥ ప్రపాదానేనసంతుష్టా యేనాధ్వశ్రమకర్శితాః ।
తోషితాస్తేనదేవాశ్చ బ్రహ్మవిష్ణుశివాదయః ॥ ౧౬

తా॥ మార్గాయాసము జెంది వచ్చినవారిని జలదానముచే తృప్తినొందించిన యెడల బ్రహ్మ, విష్ణువు, శివుఁడు మొదలగు సమస్తదేవతలు తృప్తినొందినవారగుదురు.

శ్లో॥ సలిలంసలిలాకాంక్షీ ఛాయాంఛాయానుపీచ్ఛతి ।
వ్యజనంవ్యజనాకాంక్షీ వైశాఖేమాసిభూమిప ।
జలంఛత్రించవ్యజనం దానంయేషాంవిష్యతే ॥ ౧౭

తా॥ ఓరాజా! జలమునం దభిలాషగలవాఁడు జలమును కోరును. నీడయం దభిలాషగలవాఁడు నీడను గోరును. విసనకఱ్ఱయం దభిలాషగలవాఁడు విసనకఱ్ఱను గోరును. కాఁబట్టి వైశాఖమాసములో జలము, గొడుగు, విసనకఱ్ఱ మొదలగు వానిలో నెవఁడు దేనిని కోరితే దాని నియ్యవలయును.

శ్లో॥ మాధవేమాసిసంప్రాప్తే బ్రాహ్మణాయకుటుంబినే ।
అదత్వోదకకుంభంచ చాతకోభువిజాయతే॥ ౧౮

తా॥ వైశాఖమాసము వచ్చినదగుచునుండఁగా కుటుంబవంతుఁడగు బ్రాహ్మణునకు నెవఁడు జలముతో నిండింపఁబడిన కలశమును దానముచేయఁడో అట్టివాఁడు భూమియందు చాతకపక్షిగా జనియించును,

శ్లో॥ యోదద్యాచ్ఛీతలంతోయం తృషార్తాయమహాత్మనే । ౧౯
తావన్మాత్రేణరాజేంద్ర రాజసూయాయుతంలభేత్॥

తా॥ ఎవఁడు దప్పిగకలిగిన మహానుభావునకు చల్లనైనజలము నిచ్చుచున్నాఁడో ఓరాజశ్రేష్ఠుడా! అట్టి మనుష్యుఁ డంతమాత్రముననే యనేక రాజసూయములను జేసినంత ఫలమును బొందును.

శ్లో॥ ఘర్మశ్రమార్తవిప్రాయ వీజయేద్వ్యజనేనయః ।
తావన్మాత్రేణనిష్పాపో విహగాధిపతిర్భవేత్॥ ౨౦

తా॥ ఎవఁడు గ్రీష్మముచే తపింపఁబడి యలసిన బ్రాహ్మణునకు విసనకఱ్ఱచే వీచునో వాఁడు అంతమాత్రముననే పాపరహితుఁడై గరుత్మంతునిస్వరూపము ధరించి త్రిలోకసంచారియగును.

శ్లో॥ అదత్వావ్యజనం భూప వైశాఖేతు ద్విజాతయే ।
వాతరోగశతాక్రాంతో నరకానేనవిందతి॥ ౨౧

తా॥ ఓరాజా! వైశాఖమాసమునందు బ్రాహ్మణునకు విసనకఱ్ఱ నివ్వనియెడల ననేక వాయురోగములచే పీడింపఁబడినవాఁడై నరకములనే పొందుచుండును.

శ్లో॥ యోవీజయేత్పటేనాపి పథిశ్రాంతంద్విజోత్తమం ।
తావతాభువిముక్తో౽సౌ విష్ణుసాయుజ్యమాప్నుయాత్॥ ౨౨

తా॥ మార్గాయాసముచే నలసియున్న బ్రాహ్మణోత్తమునకు వస్త్రముచేనైన నెవఁడు విసరునో అంతమాత్రముననే వాఁడు భూమియందు సమస్త పాపములవలన విడువఁబడినవాఁడై విష్ణుమూర్తియం దైక్యమునొందువాఁడగును.

శ్లో॥ యస్తాలవ్యజనం వాపి దత్వాశుద్ధేనచేతసా ।
విధూయసర్వపాపాని బ్రహ్మలోకంసగచ్ఛతి॥ ౨౩

తా॥ ఎవఁడు పరిశుద్ధాంతఃకరణముగలవాఁడై తాటియాకులచే నిర్మింపఁబడిన విసనకఱ్ఱనైన నిచ్చుచున్నాఁడో వాఁడు సమస్తపాపములను పోగొట్టుకొని బ్రహ్మలోకమును బొందుచున్నాఁడు.

శ్లో॥ సద్యశ్శ్రమహరం పుణ్యం నదద్యాద్వ్యజనంనరః ।
నారకీంయాతనాంభుక్త్వా కశ్మలోజాయతేభువి॥ ౨౪

తా॥ ఇచ్చిన తక్షణమునందే ఆయాసమును బోగొట్టునటువంటిదియు పుణ్యకరమైనదియు నగు విసనకఱ్ఱను ఏమనుష్యుఁడీయఁడో అటువంటివాఁడు నరకమున పాపమనుభవించి భూలోకములో కలుషముగలవాఁడై జనియించును.

శ్లో॥ ఆధ్యాత్మికాదిదుఃఖానాం శాంతయేమనుజేశ్వర ।
ఛత్రందద్యాత్ప్రయత్నేన వైశాఖేమాసినాసకృత్॥ ౨౫

తా॥ ఓరాజశ్రేష్ఠుఁడా! అధ్యాత్మిక అధిదైవిక అధిభౌతికములనెడు దుఃఖములనివృత్తికొఱకు వైశాఖమాసములోసమస్తవిధములను గొడుగును దానమియ్యవలెను

శ్లో॥ అఛత్రదోనరోయస్తు వైశాఖేమాధవప్రియే ।
ఛాయాహీనోమహాక్రూర పిశాచోభువిజాయతే॥ ౨౬

తా॥ విష్ణుమూర్తికి ప్రీతికరమైన వైశాఖమాసమునందు గొడుగు దానము చేయనివాఁడు నీడలేనివాఁడై క్రూరమగు గొప్పపిశాచమై భూమియందు బుట్టును.

శ్లో॥ యోదద్యాత్పాదుకేదివ్యే మాధవేమాధవప్రియే ।
యమదూతాన్నిరాకృత్య విష్ణులోకంసగచ్ఛతి॥ ౨౭

తా॥ విష్ణుమూర్తికి ప్రీతికరమైన వైశాఖమాసమునందు చెప్పులదానమెవఁడు జేయునో అట్టి పుణ్యాత్ముఁడు యమభటులను తిరస్కరించి విష్ణులోకము నకు వెళ్ళును.

శ్లో॥ పాదత్రాణంతుయోదద్యాద్వైశాఖేమాధవేశ్వరే ।
నతస్యనరకోలోకో నక్లేశాఐహికాశ్చయే॥ ౨౮

తా॥ విష్ణుమూర్తికి ప్రియకరమైన వైశాఖమాసములో నెవఁడు చెప్పుల దానమిచ్చునో అట్టివానికి ఇహలోకమునందు కష్టములుగాని, పరలోకమునందు నరకముబొందుటగాని సంభవింపవు.

శ్లో॥ పాదుకేయాచమానాయ యోదద్యాద్బ్రాహ్మణాయచ ।
సభూపాలోభవేద్భూమౌ కోటిజన్మస్వసంశయః ॥ 29

తా॥ పాదుకలను కావలయునని కోరినట్టి బ్రాహ్మణునకు నెవఁడు పాదుకల నిచ్చునో అట్టివాఁడు కోటిజన్మములపర్యంతము భూమియందు రాజుగా బుట్టుచుండును. సందేహము లేదు.

శ్లో॥ అనాథమంటపంమార్గే శ్రీమహాంకరోతియః ।
తస్యపుణ్యఫలంవక్తుం బ్రహ్మణాపినశక్యతే ॥ 30

తా॥ దిక్కులేనివారికి నాశ్రయముగ నుండునట్టి మంటపమును దారిలో నెవఁడు కట్టించునో అట్టివాని ఫలమును జెప్పుటకు బ్రహ్మదేవుండయినను సమర్థుఁడు కాఁడు.

శ్లో॥ మధ్యాహ్నే బ్రాహ్మణంప్రాప్త మతిథింభోజయేద్యది ।
నతస్యఫలవిశ్రాంతి ర్బ్రహ్మణాపినిరూపితా ॥ 30

తా॥ మధ్యాహ్నకాలమందు వచ్చినట్టి యతిథియగు బ్రాహ్మణునకు నెవఁడు భోజనంబిడునో అట్టివాని ఫలమున కంతము బ్రహ్మదేవుఁడైనను నిరూపించలేడు.

శ్లో॥ సద్యస్తృప్యాయసంన్యాణా మన్నదానంనరాధిప ।
తస్మాన్నాన్నేనసదృశం దానంలోకేషువిద్యతే ॥ 32

తా॥ ఓరాజా! అన్నదానము తత్క్షణమునందే మనుష్యులకు తృప్తినిజేయును. కాఁబట్టి మూఁడులోకములయందు నన్నముతో సమానమైన దానము లేదు.

శ్లో॥ మార్గశ్రాంతాయవిప్రాయ ప్రశ్నదంప్రదదాతియః ।
తస్యపుణ్యఫలంవక్తుం బ్రహ్మణాపినశక్యతే ॥ 33

తా॥ మార్గమునం దలసివచ్చినట్టి బ్రాహ్మణునకు కుశలప్రశ్నజేసి మర్యాదపూర్వకముగా నన్నంబిడినట్లాయెనా అట్టివాని పుణ్యఫలమును జెప్పుటకు బ్రహ్మదేవుఁడయినను సమర్థుఁడు కాఁడు.

శ్లో॥ దారాపత్యగృహాదీని వాసోఽలంకారభూషణం ।
అసహ్యంనాశ్నతఃపుంస స్సంహ్యంభుక్తవతోధ్రువమ్ ॥ 34

తా॥ భార్య, సంతానము, గృహము, వస్త్రము, అలంకారములు, ఆభరణములు నీ మొదలగునవన్నియు ప్రేమకు నాస్పదమైనను భోజనముచేయక నాకలిచే బాధింపఁబడునట్టివాని సహ్యమైనవిగా దోచును. భుజించినవానికైతే యిష్టములుగా దోచును. నిశ్చయము.

శ్లో॥ తస్మాదన్నసమందానం నభూతంనభవిష్యతి॥ 3౫

తా॥ కాఁబట్టి యన్నదానముతో సమమగు దాన మిదివరలో గలుగలేదు. ముందు కలుగబోదు.

శ్లో॥ వైశాఖేయేనచాదత్తం మార్గశ్రాంతేచభూసురే।
సపిచాచోభవేద్భూమా స్వమాంసాన్యేపఖాదతి।
యథావిభూత్యాదాతవ్యం తస్మాదన్నంద్విజాతయే॥

తా॥ వైశాఖమాసములో మార్గాయాసముచే వలసివచ్చిన బ్రాహ్మణునకు నెవఁడన్నబోసంగఁడో వాఁడు భూలోకములో పిశాచమైబుట్టి తన మాంసమును తానేభక్షించును. కాఁబట్టి తన శక్త్యనుసారముగా బ్రాహ్మణులకు నన్నదానమును జేయవలయును.

శ్లో॥ అన్నదోమాతృపిత్రాదీన్ విస్మారయతిభూమిప।
తస్మాదన్నంప్రశంసంతి లోకాస్త్రైలోక్యవర్తినః॥ 3౬

తా॥ ఓరాజా! అన్నము పెట్టినవాఁడు తల్లిదండ్రులనయినను మఱపించును. అనఁగా భుజించిన సౌఖ్యముచే మఱచిపోవుదురు. అట్టి విశేషసౌఖ్యము నిచ్చునట్టిది కాఁబట్టి మూఁడులోకములయం దుండునట్టి మనుష్యులు అన్నదానము నధికమైన దానముగా కొనియాడుచుండిరి.

శ్లో॥ మాతరఃపితరశ్చాపి కేవలంజన్మహేతవః।
అన్నదఃపితరంలోకే వదంతిచ మనీషిణః॥ 3౭

తా॥ లోకములో కేవలము పుట్టుకకు కారణమైన తల్లిదండ్రులు సామాన్యులనియు,అన్నంబిడిపోషించినట్టివానినేయధికమైనతండ్రియనియువిద్వాంసులు చెప్పిరి

శ్లో॥ అన్నదేసర్వతీర్థాని అన్నదేసర్వదేవతాః।
అన్నదేసర్వధర్మాశ్చ తిష్ఠంత్యరిధరాజయ॥ 3౮

తా॥ శత్రువులనుజయించునట్టి ఓయంబరీషా! అన్నదానము చేయువాని యందు సమస్తతీర్థములు, సమస్తదేవతలు, సమస్తధర్మములు నివసించుచున్నవి.

ఇతి నారదాంబరీష సంవాదే ద్వితీయోఽధ్యాయ సమాప్తః.

అథ తృతీయోఽధ్యాయః.

నారదః శ్లో॥ యోమర్త్యోద్విజవర్యాయ పర్యంకంతుశ్రమాపహం।
యత్రస్వపన్సుఖంశేతే శీతానిలనిషేవితః॥ ౧

తా॥ నారదుఁడు చెప్పుచున్నాఁడు. చల్లగాలి వీచుచుండఁగా నెటువంటి శయ్యయందు పరుండిన సుఖముగా నిద్రించునో ఆయాసమను పోఁగొట్టునటువంటి అట్టిశయ్యను బ్రాహ్మణునకు దానమిచ్చినయెడల స్వర్గలోకములోనుండి సౌఖ్య మనుభవించును.

శ్లో॥ ధర్మసాధనభూతోహి దేహోనిరుజమాసతే ।
తందత్వాసకలంతాపం నిరస్యగతకల్మషః ।
ఆఖండపదవీంయాతి యోగినామపిదుర్లభామ్॥ ౨

తా॥ "శరీరమాద్యంఖలుధర్మసాధనం" అనియున్నదికాఁబట్టి సమస్తధర్మములను చేయుటకు శరీరమే ముఖ్యసాధనమైయున్నది. అట్టి శరీరము నారోగ్యముగా నుంచుకొనవలయును. ఆరోగ్యమునకు మృదుశయ్యాసులే కారణములు. కాఁబట్టి అటువంటి శయ్యను నిర్మలమనస్సుగలవాఁడై యెవడిచ్చునో అట్టివాఁడు తాపత్రయమును బోఁగొట్టుకొని యోగీశ్వరులకైనను పొందరానిదియు, నాశనరహితమైనదియు నగు వైకుంఠపదవిని బొందుచున్నాఁడు.

శ్లో॥ వైశాఖేఘర్మతప్తానాం శ్రాంతానాంతుద్విజన్మనాం ।
దత్వాశ్రమాపహందివ్యం పర్యంకంమనుజేశ్వర ।
నజాతుసీదతేలోకే జన్మమృత్యుజరాదిభిః ॥ ౩

తా॥ వైశాఖమాసములో యెండచేతతపింపఁబడి యలసియున్న బ్రాహ్మణులకు నాయాసమును బోఁగొట్టునట్టిదియో, శ్రేష్ఠమైన శయ్యాదానము చేసినయెడల నో రాజా! అట్టివాఁడు జన్మము, మృత్యువు, ముదిమి మొదలగువానిని విడిచి వైకుంఠమును జెందును.

శ్లో॥ గృహీత్వాబ్రాహ్మణోయత్ర ఏతేచాజీవమాస్థితః ।
ఆసీనేసకలంపాపం జ్ఞానతోఽజ్ఞానతఃకృతం ।
విలయంయాతిరాజేంద్ర కర్పూరఇవచాగ్నినా॥ ౪

తా॥ బ్రాహ్మణుఁడు శయ్యను గ్రహించి యెల్లకాలము సుఖించును కాఁబట్టి ఓరాజశ్రేష్ఠుఁడా! దానియందు కూర్చున్నను దానమిచ్చినవానిచే తెలిసియు తెలియకయు జేయఁబడిన యావత్పాపములు అగ్నిహోత్రముచే హారతికర్పూరమువలెనే నాశనము బొందును.

శ్లో॥ శయనేబ్రహ్మనిర్వాణం సనరోయాతినిశ్చితమ్॥ ౫

తా॥ దానియందు పరుండినయెడల దానమిచ్చినపురుషుఁడెన్నటికిని నాశనములేని బ్రహ్మానందమును బొందుచుండును. నిశ్చయము.

శ్లో॥ యోదద్యాత్కశిపుంమాసే వైశాఖేస్నానవల్లభే । సర్వభోగసమాయుక్త స్తస్మిన్నేవహిజన్మని । సాన్వయోవర్తతేనూనం రోగాదిభిరనాహతః । ఆయుష్యంపరమారోగ్యం యశోధైర్యంచవిందతి॥ ౮

తా॥ ప్రాతఃకాల స్నానముచే పుణ్యఫలము నొసఁగునట్టి వైశాఖమాసములో నెవఁడు పరుపు నిచ్చుచున్నాఁడో అట్టివాఁడును అతని వంశమువారును రోగములు మొదలగు బాధలను జెందక యీలోకమునందే సమస్తసౌఖ్యములను జెంది దీర్ఘాయువు నుత్కృష్టమగు నారోగ్యమును, కీర్తి ధైర్యములను మొదలగువానిని బొందును.

శ్లో॥ నాధార్మికఃకులేతస్య జాయతేశతపౌరుషం ।
భుక్త్వాతుసకలాన్భోగాం స్తత్యపంచత్వమాగతః ॥ ౯

తా॥ వానియొక్క వంశములో నూఱుపురుషాంతరములవఱకు ధర్మశూన్యుఁడు పుట్టబోఁడు. పుట్టినవాఁడు సమస్తభోగముల ననుభవించి మరణించినపిమ్మట స్వర్గమును బొందువాఁడగును.

శ్లో॥ నిర్ధూతాఖిలపాపస్తు బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ।
శ్రోత్రియాయద్విజేంద్రాయ యోదద్యాదుపబర్హణమ్॥ ౧౦

తా॥ శ్రోత్రియుఁడగు బ్రాహ్మణునకు నెవఁడు తలగడదిండు నిచ్చుచున్నాఁడో వాఁడు సమస్తపాపములను బోగొట్టుకొని బ్రహ్మానందము ననుభవించును.

శ్లో॥ సుఖంనిద్రాంవినాయేన నన్నృణాంజాయతేక్వచిత్ ।
సర్వేషామాశ్రయోభూత్వా భువిసామ్రాజ్యమశ్నుతే॥ ౧౦

తా॥ మనుష్యులకు నిద్రలేక సుఖము కలుగదు కాఁబట్టి అట్టిశయ్య నిచ్చుటచే సమస్తజీవులకు నాధారభూతుఁడై భూమియందఖండసామ్రాజ్యము ననుభవించుః

శ్లో॥ పునస్సుఖీపునర్భోగీ పునర్ధర్మపరాయణః ।
ఆసప్తజన్మరాజేంద్ర జాయతేసర్వతోజయీ ।
పశ్చాత్సప్తకులైర్యుక్తో బ్రహ్మభూయాయకల్పతే ॥ ౧౨

తా॥ ఓరాజశ్రేష్ఠుఁడా! శయ్యాదాత మాటిమాటికి సుఖముగలవాఁడగుచును భోగముగలవాఁడగుచును ధర్మమునందాసక్తి గలవాఁడగుచు నేడుజన్మములపర్యంతము సమస్తదిక్కులయందు దిగ్విజయముగలవాఁడగుచునుండి జన్మాంతంబున నేడు

తరముల వారితోఁగూడి బ్రహ్మలోకమునందు నివసించును.

శ్లో॥ తాళంకటంతుయోదద్యా త్కటమవ్యదథాపివా ।
తత్ర శేతేస్వయంవిష్ణుః ప్రీతస్థఃపరమేశ్వరః ॥ ౧౩

తా॥ ఎవఁడు తాటియాకులచే నిర్మింపఁబడిన చాప నిచ్చునో లేక మఱి యే చాపనైననిచ్చునో అట్టిచాపయందు భగవంతుండగు విష్ణుమూర్తి స్వతహాగా వచ్చి శయనించును కాఁబట్టి అట్టిచాప నిచ్చుటచే విశేషమైన పుణ్యమును బొందును.

శ్లో॥ యథాజలగతాచోర్ణా నజలైర్బధ్యతేక్వచిత్ ।
తథాసంసరతోజంకు స్సంసారేనచబధ్యతే ।
ఆసనేశయనే౽శక్తః కటదస్సర్వతస్సుఖీ ॥ ౧౪

తా॥ ఏప్రకారముగా గొఱ్ఱెబొచ్చు జలములయందుఁపడినను బంధింపకుండునో ఆప్రకారముగా శయ్యాదానము చేసినవాఁడు సంసారములో నున్నను సంసారముచే చిక్కుపడఁడు. అట్టి శయ్యనుగాని, ఆసనమునుగాని యిచ్చుటకు సమర్థుఁడు కాని యెడల చాపను దానమిచ్చినను సర్వకాలములయందును సుఖముకలవాఁడగుచుండును

శ్లో॥ ప్రశ్రయేశయనార్థాయ యోదద్యాత్కటకంబలం ।
తావన్మాత్రేణముక్తస్స్యా న్నాత్రకార్యావిచారణా ॥ ౧౬

తా॥ ఎవఁడైనను శయ్యకొఱకు యాచింపఁగా దృఢమగు చాపనైన నిచ్చునో వాఁడు అంతమాత్రముననే ముక్తినిబొందును. ఇందువిషయమై విచారింపకూడదు.

శ్లో॥ నిద్రయాహీయతేదుఃఖం నిద్రయాహీయతేశ్రమః ।
సానిద్రాకటసంస్థస్య సుఖంసంజాయతేధ్రువమ్॥ ౧౭

తా॥ నిద్రయే దుఃఖమునుపోఁగొట్టును. నిద్రయే అలసటనుపోఁగొట్టునుకాఁబట్టి అట్టినిద్ర చాపయందు పరుండినవానికి సుఖమునుగలిగించును. నిశ్చయము.

శ్లో॥ యోదద్యాత్కంబలంరాజన్ వైశాఖేమాధవాగమే ।
అపమృత్యోఃకాలమృత్యో ర్ముక్తోజీవతివైశతమ్॥ ౧౮

తా॥ ఓరాజా! వైశాఖమాసమురాఁగానే యెవఁడు కంబళదానము జేయునో వాఁడపమృత్యువువలనను, కాలమృత్యువువలనను విడువఁబడి నూఱు సంవత్సరముల పర్యంతము జీవించును.

శ్లో॥ దద్యాద్వస్త్రంసూక్ష్మతరం ద్విజేంద్రేఘర్మకర్శితే ।
పూర్ణమాయుస్సమాప్నోతి పరత్రచతరాంగతిమ్॥ ౧౯

తా॥ ఎవఁడు యెండచే తపింపఁబడిన బ్రాహ్మణోత్తమునకు పలచనైన వస్త్రమును దానమిచ్చుచున్నాఁడో వాఁడు సంపూర్ణాయుర్దాయమును జన్మాంతంబున నుత్తమలోకమును బొందును.

శ్లో॥ అంతస్తాపహారందివ్యం కర్పూరంతుద్విజాతయే।
దత్వామోక్షమవాప్నోతి దుఃఖశాంతించవిందతి॥ ౨౦

తా॥ లోపలనుండు వేడివి పోగొట్టునదియు శ్రేష్ఠమైనదియు నగు హారతి కర్పూరము నిచ్చినవాఁడు సర్వదుఃఖములను పోగొట్టుకొని మోక్షమును బొందును.

శ్లో॥ కుసుమానిచయోదద్యాత్కుంకుమంచద్విజాతయే।
సార్వభౌమోభవేద్రాజా సర్వలోకవశంకరః।
పుత్రపౌత్రాదిభోగాంశ్చభుక్త్వామోక్షమవాప్నుయాత్॥౨౧

తా॥ ఎవఁడుపుష్పములనుగాని, కుంకుమగాని బ్రాహ్మణునకునిచ్చుచున్నాఁడో అట్టివాఁడు చతుస్సముద్రపర్యంతఁబగు భూమి నేలునట్టి ప్రభువగుచు లోకము నంతయు తాను స్వాధీనము చేసికొనినవాఁడగును. పుత్రులు పౌత్రులు మొదలగు భోగముల ననుభవించి మోక్షమునుబొందును.

శ్లో॥ త్వగస్థిగతసంతాపం సద్యోహరతిచందనం।
తాపత్రయవినిర్ముక్త స్తద్దత్వామోక్షమాప్నుయాత్॥ ౨౨

తా॥ మంచిగంధము శరీరమందుగాని, యెముకలయందుగాని యుండునట్టి తాపమును పూసికొనిన తక్షణమునందే హరించును. కాఁబట్టి చందనము నిచ్చువాఁడు తాపత్రయములవలన విడువఁబడి మోక్షమునుబొందును.

శ్లో॥ ఔశీరంచంపకంకోశం యోదద్యాజ్జలవాసితం।
సర్వభోగేషురాజేంద్ర సతుదేవసహాయవాన్।
పాపహీనిందుఃఖహీనిం ప్రాప్యనిర్వాణమాప్నుయాత్। ౨౪

తా॥ ఓరాజా! ఎండచే తపింపఁబడినవానికి వట్టివేరు, సంపంగి, తుంగవేళ్ళు మొదలగువానిచే మిశ్రితంబగు జలమునిచ్చి స్నానమొనర్పఁజేయించునో అట్టివాఁడు సమస్త భోగములయందు దేవతల సహాయమును పొందుచు పాపమును, దుఃఖమును పోగొట్టుకొని మోక్షసుఖమును పొందును.

శ్లో॥ గోరోచనమ్మృగనాభించ దద్యాద్వైశాఖధర్మవిత్।
తాపత్రియవినిర్ముక్తః పరంనిర్వాణమృచ్ఛతి॥ ౨౫

తా॥ వైశాఖ మహాత్మ్యమును తెలిసినవాఁడు గోరోచనమును కస్తూరిని దాన మిచ్చినట్లాయెనా తాపత్రియములను పోఁగొట్టుకొనినవాఁడై యుత్తమమగు బ్రహ్మా నంద సౌఖ్యమును జెందును.

శ్లో॥ తాంబూలంచసకర్పూరం యోదద్యాన్మేషగేరవౌ ।
సార్వభౌమసుఖంభుక్త్వా పరంనిర్వాణమృచ్ఛతి॥ ౨౬

తా॥ సూర్యుఁడు మేషరాశియందుండఁగా కర్పూరసహితముగా తాంబూలము నెవ్వడిచ్చునో అట్టివాఁడు జగత్తునకంతయు ప్రభువగుచు సర్వసౌఖ్యముల ననుభ వించి యుత్తమమగు బ్రహ్మానందమును బొందును.

శ్లో॥ శాతపత్రీంచయూథీంచ మేషమాసేదదన్నరః ।
ససార్వభౌమోభవతి పశ్చాన్మోక్షంచవిందతి। ౨౭

తా॥ మేషసంక్రమణమునందు పద్మముల దండనుగాని, అడవిమల్లెపుష్పముల దండనుగాని యిచ్చినట్టి పురుషుఁడు చతుస్సముద్రపర్యంతము భూమి నేలువాఁడై జన్మానంతరమున మోక్షమునుబొందును.

శ్లో॥ కేతకీంమల్లికాంవాపి యోదద్యాన్మాధవాగమే ।
సతుమోక్షమవాప్నోతి మధుశాసనశాసనాత్॥ ౨౮

తా॥ వైశాఖమాసము ప్రవేశించగానే యెవఁడు మొగలిపుష్పముల దండను గాని, మల్లిపుష్పముల దండనుగాని యిచ్చుచున్నాఁడో యట్టివాఁడు విష్ణుమూర్తి యొక్క యాజ్ఞప్రకారముగా మోక్షమునుబొందును.

శ్లో॥ పూగీఫలంతుయోదద్యాత్సుగంధంతుద్విజాతయే ।
నారికేళఫలంరాజన్ తస్యపుణ్యఫలంశృణు॥ ౨౯

తా॥ పోకచెక్కలను మఱియు పరిమళద్రవ్యము నెవఁడు బ్రాహ్మణునికొఱకు నిచ్చునో యోరాజా! మఱియు కొబ్బరికాయలను దానమిచ్చుచున్నాఁడో యట్టి వారికి కలుగు పుణ్యఫలమును జెప్పుచున్నాను. వినుము.

శ్లో॥ సప్తజన్మభవేద్విప్రో ధనాఢ్యోవేదపారగః ।
పశ్చాత్సప్తకులైర్యుక్తో విష్ణులోకంసగచ్ఛతి॥ ౩౦

తా॥ పూర్వమందు చెప్పినట్లుగా దానమిచ్చినవాఁడు యేఁడుజన్మముల పర్యం తము బ్రాహ్మణుఁడుగా బుట్టును. వేదశాస్త్రసంపన్నుడై జన్మానంతరమున యేఁడు తరములవారితోఁగూడ వైకుంఠమునుబొందును.

శ్లో॥ విశ్రామమంటపంయస్తు ప్రకుర్యాద్ద్విజమందిరే ।

తస్యపుణ్యఫలంవక్తుం నాహంశక్నోమిభూపతే॥ 30

తా॥ ఓరాజా! బ్రాహ్మణగృహమునం దలసట దీర్చుకొనుటకు తగిన మంటపము నెవఁడు కట్టించుచున్నాఁడో వానియొక్క పుణ్యఫలమును జెప్పుటకు నేను సమర్థుఁడను కాను.

శ్లో॥ సచ్ఛాయామంటపయస్తు సికతాకీర్ణమంజసా ।
సప్రపంకారయేద్యస్తు సతులోకాధిపోభవేత్॥ 32

తా॥ ఎవఁడు నీడతోఁగూడినదియు ఇసుకతిన్నెలు గలదియు, చలివేంద్రగల దియునగు మంటపమును కట్టించుచున్నాఁడో వాఁడీలోకమునకంతకు ప్రభువగును.

శ్లో॥ మార్గోద్యానందటాకంవా కూపంమంటపమేవచ ।
యఃకరోతిసధర్మాత్మా తస్యపుత్రైస్తుకింఫలమ్॥ 33

తా॥ మార్గమునకు సమీపమునందు తోటవేయించుట, చెఱువును త్రవ్వించుట నుయ్యికట్టించుట, మంటపమును కట్టించుట మొదలగు కార్యము నెవఁడు చేయు చున్నాఁడో యట్టి ధర్మాత్మునకు పుత్రులతో ప్రయోజనములేదు.

శ్లో॥ కూపస్తటాకముద్యానం మంటపంచప్రపాతథా ।
సద్ధర్మకరణంపుత్రి స్సంతానంసప్తధోచ్యతే॥ 34

తా॥ నుయ్యికట్టించుట, చెఱువుత్రవ్వించుట, తోటవేయించుట, మంటపము కట్టించుట, చలివేంద్రిఁ బెట్టించుట, మంచి ధర్మములనుజేయుట, పుత్రుఁడును నగు నివి యేఁడువిధములుగా సంతానమేర్పడియున్నది.

శ్లో॥ ఏతేష్వన్యతమాభావే నోర్ధ్వంగచ్ఛంతిమానవాః॥

తా॥ ఈయేడింటిలో నేదిలేకపోయినను వానికి పరలోకసుఖము కలుగదు.

శ్లో॥ సచ్ఛాస్త్రశ్రవణంతీర్థ యాత్రాసజ్జనసంగతిః ।
జలదానంచాన్నదాన మశ్వత్థారోపణంతథా ।
పుత్రశ్చేతిచసంతానం సప్తవేదవిదోవిదుః॥ 36

తా॥ మంచిశాస్త్రములను వినుట, పుణ్యతీర్థములకు వెళ్ళుట, సత్పురుషులతో సహవాసముజేయుట, జలమునిచ్చుట, అన్నమునిచ్చుట, రావిచెట్టును ప్రతిష్ఠించుట పుత్రుడుఅని యేఁడువిధములుగా సంతానమేర్పడియున్నదని వేదవేత్తలగు మహాత్ములు పెద్దలు చెప్పిరి.

శ్లో॥ నాసంతతిర్లభేల్లోకాన్ కృత్వాధర్మశతానపి ।

తస్మాత్సంతానమన్విచ్ఛే త్సంతానేష్వేకతో వ్రజేత్॥ ౩౭

తా॥ సంతానములేనివాఁడు నూఱుధర్మములను జేసినప్పటికి పుణ్యలోకములను బొందలేఁడు, కాఁబట్టి యీ యేఁడుసంతానములలో నొక సంతానముగలవాఁడైనను పుణ్యలోకములను బొందువాఁడగును.

శ్లో॥ పశూనాంపక్షిణాంచైవ మృగాణాంచైవభూరుహాం ।
ఊర్ధ్వలోకసుఖంయాతి మనుష్యాణాంతుకాకథా ॥ ౩౮

తా॥ పాపపుణ్యవివేకములేని పశువులు, పక్షులు, మృగములు, చెట్లు మొదలగునవి ఊర్ధ్వలోక సుఖమును బొందలేవు. పుణ్య పాప విభాగములు తెలిసిన మనుష్యులు సద్ధర్మములను జేయనియెడల పుణ్యలోకముల నెట్లు పొందగలరు.

శ్లో॥ పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం ।
కర్పూరాగరుసంయుక్తం దదంస్తాంబూలముత్తమం ।
శారీరైస్సకలైఃపాపై ర్ముచ్యతేనాత్రసంశయః ॥ ౩౯

తా॥ పోకచెక్కలు, తమలపాకులు, కర్పూరము, అగరు మొదలగు వస్తువులతోఁగూడిన తాంబూలము నిచ్చినవాఁడు శరీరసంబంధమైన సమస్తపాపములచేతను విడిచిపెట్టఁబడుచున్నాఁడు. ఇందువిషయమై సందేహములేదు.

శ్లో॥ తాంబూలదోయశోధైర్యం శ్రియమాప్నోతినిశ్చితమ్ ॥ ౪౦

తా॥ తాంబూలము నిచ్చినవాఁడు కీర్తిని, ధైర్యమును, సంపత్తును నిశ్చయముగా పొందుచున్నాఁడు.

శ్లో॥ రోగీదత్వావిరోగస్స్యా దరోగీమోక్షమాప్నుయాత్ ॥ ౪౧

తా॥ రోగముగలవాఁడు తాంబూలదానము చేసినయెడల రోగములేనివాఁడగును. రోగములేనివాఁడు చేసినయెడల మోక్షమును బొందును.

శ్లో॥ వైశాఖేమాసియోదద్యా త్తక్రంతాపవినాశనం ।
విద్యావాన్ధనవాన్భూమౌ జాయతేనాత్రసంశయః ॥ ౪౨

తా॥ వైశాఖమాసమునందు తాపమును పోఁగొట్టునట్టి చల్లని మజ్జిగనిచ్చినవాఁడు విద్య గలవాఁడును, ధనము గలవాఁడునై భూమియందు పుట్టుచున్నాఁడు, సందేహములేదు.

శ్లో॥ నతక్రసదృశందానం ధర్మకార్యేషువిద్యతే ।
తస్మాత్తక్రంప్రదాతవ్య మధ్వశ్రాంతద్విజాతయే॥ ౪౩

తా॥ ధర్మమును జేయఁదగిన కాలములయందు మజ్జిగతో సమానమైన దానములేదు. కాఁబట్టి సూర్యాయాసముచే నలసియున్న బ్రాహ్మణునికొఱకు మజ్జిగ నివ్వవలయును.

శ్లో॥ జంబీరసురసోపేతం లసల్లవణమిశ్రితం ।
యస్తక్రమరుచిఘ్నంతు తత్వామోక్షమవాప్నుయాత్ ॥౨౨

తా॥ మజ్జిగలో నిమ్మపండ్ల రసమును ఉప్పును కలిపి దాహము పుచ్చుకొనిన యెడల నాలుకయందు రుచిలేకపోవుటయనెడి దోషమున్నయెడల కొట్టివేయును. కాఁబట్టి యటువంటి మజ్జిగ నిచ్చినయెడల మోక్షమును బొందును.

శ్లో॥ యోదద్యాద్దధిఖండంతు వైశాఖేఘర్మశాంతయే ।
తస్యపుణ్యఫలంవక్తుం నాహంశక్నోమిభూమిప ॥ ౨౫

తా॥ వైశాఖమాసములో నెవఁడు పెరుగును. ఘర్మముచే తపించుచున్న బ్రాహ్మణునికొఱకు నిచ్చుచున్నాఁడో ఓరాజా! వానియొక్క పుణ్యఫలమును చెప్పుటకు నేను సమర్థుఁడనుకాను.

శ్లో॥ యోదద్యాత్తండులాన్దివ్యాన్ మధుసూధనవల్లభే ।
సలభేతూర్ణమాయుష్యం సర్వయజ్ఞఫలంలభేత్ ॥ ౨౬

తా॥ విష్ణుమూర్తికి ప్రీతికరమైన వైశాఖమాసమునందు శ్రేష్ఠమైన బియ్యమును దానమిచ్చినయెడల వాఁడు సంపూర్ణాయుర్దాయమునుబొంది సమస్తయజ్ఞములు జేసిన ఫలమును బొందును.

శ్లో॥ యోఘృతంతేజసోరూపం గవ్యందద్యాద్ద్విజాతయే ।
సోశ్వమేధఫలంప్రాప్య మోదతేవిష్ణుమందిరే ॥ ౨౭

తా॥ తేజస్వరూపమైన ఆవునెయ్యి బ్రాహ్మణునకు దానమిచ్చినవాఁడు అశ్వమేధముచేసిన ఫలమునుబొంది జన్మాంతరమున వైకుంఠమునుబొందును.

శ్లో॥ ఉర్వారుగుడసమ్మిశ్రం వైశాఖేమేషగేరవౌ ।
సర్వపాపవినిర్ముక్తః శ్వేతద్వీపేవసేద్ధ్రువమ్ ॥ ౨౮

తా॥ సూర్యుఁడు మేషసంక్రమణమునందున్న వైశాఖమాసములో బెల్లము కలిపిన దోసకాయ విచ్చినవాఁడు సమస్తపాపములను విడిచినవాఁడై శ్వేతద్వీపమునందు నివసించును. నిశ్చయము.

శ్లో॥ యశ్చేక్షుఖండంసాయాహ్నే దివాతాపోపశాంతయే ।

బ్రాహ్మణాయచయోదద్యా త్తస్యపుణ్యమనంతకమ్॥ ౨౯

తా॥ పగటియందుగలిగిన వేడిమిచే తపింపఁబడిన బ్రాహ్మణునకు తాపము పోవుటకొఱకు సాయంకాలమందు చెఱుకుగడ నెవఁ డిచ్చుచున్నాఁడో యట్టివాని యొక్క పుణ్య మమితమైనది.

శ్లో॥ వైశాఖేపానకందత్వా సాయాహ్నే శ్రమశాంతయే ।
సర్వపాపవినిర్ముక్తో విష్ణోస్సాయుజ్యమాప్నుయాత్॥ ౩౦

తా॥ వైశాఖమాసములో సాయంకాలమం దాయాసమును పోఁగొట్టుటకొఱకు పానకమిచ్చినయెడల సమస్తపాపములవలన విడువఁబడి విష్ణుమూర్తియం దైక్యము నొందువాడగును.

శ్లో॥ నఫలంపానకంమేష మాసేపాయంద్విజాతయే ।
దద్యాత్తేనపితౄణాంతు సుధాపానంనసంశయః॥ ౩౧

తా॥ మేషసంక్రమణముతోఁ గూడిన వైశాఖమాసమునందు బ్రాహ్మణునకు పండ్లను పానకము నిచ్చినయెడల పితృదేవ లమృతపానము జేసినట్లుగా సంతోషింతురు. సందేహము లేదు.

శ్లో॥ వైశాఖేపానకంచూత సుపక్వఫలసంయుతం ।
తస్యసర్వాణిపాపాని వినాశంయాంతినిశ్చితమ్॥ ౩౨

తా॥ వైశాఖమాసములో చక్కఁగా పండిన మామిడిపండ్లరసమును కలిపినట్టి పానకమిచ్చినయెడల వానియొక్క సమస్తపాపములు నశించుచున్నవి సందేహము లేదు.

శ్లో॥ యోదద్యాచ్చైత్రదర్శేతు కుంభంపూర్ణంతుపానకైః ।
గయాశ్రాద్ధశతంతేన కృతమేవనసంశయః॥ ౩౩

తా॥ చైత్ర బహుళ అమావాస్యయందు పానకముతో నిండింపఁబడిన కలశము నిచ్చినట్టి పురుషుఁడు గయలో నూఱుపర్యాయములు శ్రాద్ధమును పెట్టిన ఫలమును పొందుచున్నాఁడు. సందేహము లేదు.

శ్లో॥ కస్తూరీకర్పూరోపేతం మల్లికోశీరసంయుతం ।
కలశంపానకైఃపూర్ణం చైత్రదర్శేతుమానవః ।
దద్యాత్పితౄన్సముద్దిశ్య షణ్ణవతిదోభవేత్॥ ౩౪

తా॥ కస్తూరి కర్పూరము మల్లెపువ్వులు వట్టివేళ్ళు మొదలగువానితో మిశ్రితమైనట్టి పానకముచే నిండింపఁబడిన కలశమును చైత్ర బహుళ అమావాస్యయందు నిచ్చినట్టి పురుషుఁడు పితృదేవతలకొఱకు షణ్ణవతిశ్రాద్ధములను జేసినవాఁడగును.

దానవిరూపణంనామ తృతీయోఽధ్యాయ స్సమాప్తః

అ థ చ తు ర్థో ఽ ధ్యా యః .

నారదః॥ శ్లో॥ తైలాభ్యంగందివాస్వాపం తథావై కాంస్యభోజనం।
ఖట్వానిద్రాంగృహేస్నానం నిషిద్ధస్యతుభక్షణమ్ ।
వైశాఖేవర్జయేదష్టౌ ద్విభుక్తంనక్తభోజనమ్॥ ౧

తా॥ నూనెతో తలయంటికొనుట, పగలు నిద్రించుట, కంచుపాత్రమునందు భుజించుట, మంచముమీఁద పరుండుట, గృహమునందే స్నానముజేయుట, నిషేధింపఁబడిన పదార్థమును భుజించుట, రెండుపర్యాయములు భుజించుట, పగలుమాని రాత్రియందు భుజించుట అను నీయెనిమిదింటిని వైశాఖమాసములో విడిచిపెట్టవలయును

శ్లో॥ పద్మపత్రేతుయోభుఙ్క్తే వైశాఖేవ్రతసంస్థితః
సతుపాపవినిర్ముక్తో విష్ణులోకంసగచ్ఛతి॥ ౨

తా॥ ఎవఁడు వైశాఖమాస సందంధమైన వ్రతము నాచరించుచున్నాఁడో వాఁడు తామరాకునందు భుజించినయెడల సమస్తపాపములవలన విడువఁబడి వైకుంఠమును పొందును.

శ్లో॥ వైశాఖేమాసిమధ్యాహ్నే శ్రాంతానాంతుద్విజన్మనాం ।
పాదావనేజనంకుర్యాత్తద్వ్రతంసువ్రతోత్తమమ్॥ 3

తా॥ వైశాఖమాసములో మధ్యాహ్నకాలమునం దలసినబ్రాహ్మణులకు పాదప్రక్షాళనము చేసినయెడల దీని నన్నిమంచివ్రతములలో నుత్తమమైనదానినిగా చెప్పిరి.

శ్లో॥ అధ్వశ్రాంతంద్విజంయస్తు మధ్యాహ్నేస్వగృహాగతం ।
ఉపవేశ్యాసనేరమ్యే కృత్వాపాదావనేజలమ్॥
ధృత్వాశిరసితాశ్చాపో విధ్వస్తాఖిలబంధనః ।
గంగాదిసర్వతీర్థేషు స్నాతోభవతినిశ్చితమ్॥ ౪

తా॥ మార్గాయాసముచే నలసి తనయింటికివచ్చిన బ్రాహ్మణుని మంచిపీటయందు గూర్చుండబెట్టి పాదప్రక్షాళనముజేసి యాజలమును శిరస్సున ధరించినయెడల సమస్తబంధములవలన విడువఁబడినవాఁడును గంగమొదలగు సమస్తతీర్థములయందు స్నానముజేసినవాఁడు నగును. సందేహములేదు.

శ్లో॥ అస్నాయీవాప్యపత్రాశీ వైశాఖంతులయేద్యది ।
రాసభీంయోనిమాసాద్య పశ్చాదశ్వతరీభవేత్॥ ౫

తా॥ వైశాఖమాసములో ప్రాతఃకాలమునందు స్నానమునుజేయకయు, ఆకు లనుభక్షింపయు నెవఁడు గడుపునో వాఁడు గాడిదయోనియందు తిరిగి కంచర గాడిదెయందు జనియించువాఁడగును.

శ్లో॥ దృఢాంగోరోగహీనశ్చ తథాస్వస్థోపిమానవః ।
వైశాఖేతుగృహేస్నాత్వా చాండాలీయోనియాప్నుయాత్ ॥

తా॥ దృఢమైన శరీరముగలిగి రోగములేక ఆరోగ్యముగానున్నట్టి మనుష్యుఁడు వైశాఖమాసములో చెఱువు మొదలగువానియందు స్నానముజేయక నింటిలో బిందెల యందుండు నీటితో స్నానముజేసినవాఁడు చండాలుఁడై జనియించును.

శ్లో॥ వైశాఖేమాసిరాజేంద్ర మేషసంస్థేదివాకరే ।
నకరోతిబహిస్స్నానం శ్వానయోనిశతంవ్రజేత్ ॥ ౮

తా॥ ఓ రాజశ్రేష్ఠుడా! వైశాఖమాసములో సూర్యుఁడు మేషసంక్రమణము నందుండఁగా నెవఁడు చెఱువు మొదలగు వానియందు స్నానముజేయనివాఁడు నూఱు జన్మంబులపర్యంతము కుక్కగాబుట్టుచుండును.

శ్లో॥ అస్నాత్వాచాప్యదత్వాచ వైశాఖోయేననీయతే ।
సపిశాచోభవేన్నూన మాన్వైశాఖాదధోవ్రజేత్ ॥ ౯

తా॥ ఎవఁడు ప్రాతఃకాలమందు స్నానముజేయకయు, దానములనీయకయు వ్యర్థముగా వైశాఖమాసమును గడుపునోవాఁడు పిశాచజన్మంబెత్తి వైశాఖమహాత్మ్య ఫలమును పొందుపర్యంతము దుర్గతిని పొందుచుండును.

శ్లో॥ యోనదద్యాజ్జలంచాన్నం వైశాఖేలోభమానసః ।
పాపహానిందుఃఖహానిం నైవాప్నోతినసంశయః ॥ ౧౦

తా॥ లోభియై వైశాఖమాసమునందు అన్నమునుగాని, జలమునుగాని యివ్వని వాఁడు పాపమును దుఃఖమును పోగొట్టుకొనలేఁడు. సందేహములేదు.

శ్లో॥ నదీస్నానంతుయఃకుర్యా ద్వైశాఖేవిష్ణుతత్పరః ।
జన్మత్రయార్జితాత్పాపా న్ముచ్యతేనాత్రసంశయః ॥ ౧౧

తా॥ వైశాఖమాసములో విష్ణుభక్తిగలవాఁడై ప్రాతఃకాలమందు నదిలో స్నానముజేసినవాఁడు మూఁడుజన్మంబులయందు జేయఁబడిన పాపమును పోగొట్టుకొనును. సందేహములేదు.

శ్లో॥ సముద్రగానదీస్నానం కుర్యాత్ప్రాతర్భగోదయే ।
సప్తజన్మార్జితైఃపాపై స్తత్క్షణాదేవముచ్యతే ॥ ౧౨

తా॥ సముద్రములో ప్రవహించునట్టి నదిలో సూర్యోదయమగుచుండఁగా ప్రాతఃకాలమునందెవఁడు స్నానముజేయునో వాఁడు యేఁడు జన్మంబులనుండియును జేయఁబడిన పాపములవలన శీఘ్రముగా విడువఁబడును.

శ్లో॥ కుర్యాద్యుదవసియస్నానం సప్తగంగాసుమానవః। కోటిజన్మార్జితాత్పాపా న్ముచ్యతేనాత్రసంశయః॥ జాహ్నవీవృద్ధగంగాచ కాళిందీచసరస్వతీ। కావేరీనర్మదావేణీ సప్తగంగాఃప్రకీర్తితాః ॥ ౧౪

తా॥ జాహ్నవి, వృద్ధగంగ, కాళింది, సరస్వతి, కావేరి, నర్మద, కృష్ణవేణి యని గంగానది యేఁడువిధములైనది. ఆయేఁడువిధములగు గంగలయందు ప్రాతఃకాలమునందు స్నానముజేసినట్టి మనుజుఁడు కోటిజన్మంబులయందు జేయఁబడిన పాపములనుండియు విడువఁబడును. సందేహములేదు.

శ్లో॥ దేవఖాతేషుయఃకుర్యా త్ప్రాంతర్వైశాఖమజ్జనం।
జన్మారభ్యకృతాత్పాపా న్ముచ్యతేనాత్రసంశయః ॥ ౧౫

తా॥ దేవతలచే త్రవ్వఁబడిన సముద్రము మొదలగు వానియందు వైశాఖమాసములో ప్రాతఃకాలంబున స్నానముజేసినవాఁడు తాను జన్మంబెత్తినది మొదలు జేసిన పాపములవలన విడువఁబడును. సందేహములేదు.

శ్లో॥ వైశాఖేమాసేసంప్రాప్తే యోవాపీష్వవగాహనం।
ప్రాతర్హంతిమహారాజ మహాపాతకసంచయమ్ ॥ ౧౬

తా॥ వైశాఖమాసము రాగానే ప్రాతఃకాలమునందెవఁడు దిగుడు బావులయందు స్నానముజేయునో వానియొక్క సమస్తపాపములు నశించిపోవును.

శ్లో॥ అపిగోష్పదమాత్రేషు బహిస్థేషుజలేషుచ।
తిష్ఠంతుసరితస్సర్వా గంగాద్యాఇతినిశ్చయం।
ఇతిజానన్సమాప్నోతి సర్వతీర్థాధికంఫలమ్ ॥ ౧౭

తా॥ గోవును కట్టివేయు స్థలమెంతయుండునో అంతప్రదేశమందున్నప్పటికిని బాహ్యజలములయందు (అనఁగా కొద్దిప్రదేశమందున్నను) గంగ మొదలగు నదులన్నియు నుండునని యెవఁడు తెలిసికొనునో వాఁడు సమస్తతీర్థములయందుండు పుణ్యమునకంటె నధికమగు ఫలమును బొందుచున్నాఁడు.

శ్లో॥ క్షీరంరసాధికంక్షీరా దధికందధిభూమిపః।
దధ్నోఽధికంఘృత యద్వందూర్జోమాసాధికస్తథా॥ ౧౮

తా॥ ఓరాజా! యేప్రకారముగా రసద్రవ్యములలో పాలధికమైనవో, పాలకంటె పెరుగధికమైనదో, పెరుగుకంటె నెయ్యి అధికమైనదో ఆప్రకారముగా మాసములలో కార్తీకమాస ముత్తమమైనది.

శ్లో॥ కార్తికాదధికోమాఘో మాఘాద్వైశాఖఉత్తమః ।
తస్మిన్మాసేకృతోధర్మో వర్ధతేవటబీజవత్ ॥ ౨౦

తా॥ కార్తీకమాసముకంటె మాఘమాస ముత్తమమైనది. మాఘమాసముకంటె వైశాఖమాస ముత్తమమైనది. కాఁబట్టి ఆ వైశాఖమాసములో జేయఁబడిన ధర్మము మఱ్ఱివిత్తుఅలెనే వృద్ధిపొందును.

శ్లో॥ ఆఢ్యోవాతిదరిద్రోవా పరతంత్రోధవానరః ।
యద్వస్తులభ్యతేయేన తద్దాతవ్యంద్విజాతయే॥ ౨౧

తా॥ ధనవంతుఁడుగాని, దరిద్రుఁడుగాని, స్వతంత్రుఁడుగాని, స్వతంత్రము లేనివాఁడుగాని యెవఁడైనను యెవనికి యేవస్తువు లభ్యమగునో ఆవస్తువును బ్రాహ్మణునకు దానమియ్యవలయును.

శ్లో॥ కందమూలఫలంశాకం లవణంగుడమేవచ ॥
కోలంపత్రంజలంతక్ర మానంత్యాయోపకల్పతే॥ ౨౨

తా॥ మనుష్యులు భుజించతగిన దుంపలు, వేళ్ళు, పండ్లు, కూర, ఉప్పు, బెల్లము, రేగుపండ్లు, ఆకు, జలము మొదలగునవియైనను యేయియు శక్తిలేనివారిచ్చిన యెడల అమితఫలము కలుగుచున్నది.

శ్లో॥ నాదత్తంలభ్యతేక్వాపి బ్రహ్మాద్యైస్త్రిదశైరపి ॥

తా॥ బ్రహ్మ మొదలగు ముప్పదిమూఁడుకోట్ల దేవతలకయినను పూర్వజన్మంబున మంచి ధర్మములను జేయనియెడల నీజన్మమందు మంచికలుగదు.

శ్లో॥ దానేనహీనస్సభవేదకించనో నిష్కించనత్వాచ్చకరోతి
పాపం । పాపా దవశ్యం నరకం ప్రయాతి దాతవ్య మస్మాచ్ఛుక
మిచ్ఛదా సదా ॥ ౨౩

తా॥ దానము చేయనియెడల దరిద్రుఁడగును. దరిద్రత్వమువలన పాపము చేయును. పాపము చేయుటవలన నరకమును బొందును. కాఁబట్టి సుఖమునుపొందగోరువాఁడెల్లప్పుడు ధర్మమును జేయవలయును.

శ్లో॥ యథాగృహం సర్వగుణోపపన్నం పరిచ్ఛదైర్హీనమశోభ

నంతథా । మాసేషు ధర్మ స్సకలే ష్వనుష్ఠితో వైశాఖ హీనస్తు ।
వృథైవయాతి ॥ ౨౪

తా॥ గృహము ననేక చిత్తరువులచే నలంకరించి యందముగానుండురీతి చేసి
నను పైపు లేక ప్రకాశించనట్లుగా నన్ని మాసములయందు సమస్తమైన ధర్మములను
జేసినను వైశాఖమాసవ్రతము లేనిది వ్యర్థమగును.

శ్లో॥ యథైవ కన్యా సకలైశ్చలక్షణై ర్యుక్తాపి శీలత్వతి లక్ష
ణాపి । ప్రియాసు రాగా కలితాపి రాజన్ వైశాఖహీనాతు వృథైవ
తాం విదుః ॥ ౨౫

తా॥ ఆడుది సమస్త స్త్రీలక్షణములు గలదైనను, దీర్ఘసుమంగలియైనను,
పెనిమిటిచే ప్రేమించినదైనను వైశాఖమాస వ్రతమును జేయనిది వ్యర్థురాలని చెప్పిరి.

శ్లో॥ దయావిహీనాస్తు యథాగుణా వృథా వైశాఖధర్మేణ
వినా తథా క్రియాః ॥ ౨౬

తా॥ సమస్తసుగుణములున్నను దయలేనియెడల నేప్రకారము వ్యర్థమగునో
వైశాఖమాసవ్రతమును సలుపక జేసిన యితరవ్రతములన్నియు వ్యర్థమగును.

శ్లో॥ శాకంతు యద్వ ల్లవణేన హీనం నరోచనే సర్వగుణోప
పన్నం । వైశాఖ హీనం తు తథైవ పుణ్యం న సాధు సేవ్యం న
ఫలాప్తి హేతుః ॥ ౨౭

తా॥ అన్నిరుచులుగలదియైనను కూర ఉప్పులేనిది యేప్రకారము రుచింపదో
వైశాఖమాస వ్రతములేని పుణ్యము సత్పురుషులచే కొనియాడతగినదికాదు. ఫలము
నొసంగునదియు కాదు.

శ్లో॥ యద్వద్విభూషా సుకృతా నశోభతే వస్త్రేణహీనాలలనా
సురాజన్ । క్రియాకలాప స్సుకృతోపి పుంభి ర్న భాసతే మాధవ
మాస హీనమ్ ॥ ౨౮

తా॥ ఓరాజా! వనిత అనేక అలంకారములు, సౌందర్యము గలదియైనను
వస్త్రమును ధరింపనట్లు ప్రకాశింపదో యట్లే పురుషునిచే ననేక సుకృతములు
చేయబడినను వైశాఖమాస వ్రతమును జేయనియెడల ప్రకాశింపవు.

శ్లో॥ తస్మాత్సర్వప్రయత్నేన యేనకేనాపిజంతునా ।
ధర్మోవైశాఖమాసేతు కర్తవ్యఇతినిశ్చయః ॥ ౨౯

తా॥ చుఁబట్టి యేజంతువుకైనను సమస్త ప్రయత్నములచే వైశాఖమాసములో ధర్మము చేయవలయునని ధర్మవేత్తల యభిప్రాయము.

శ్లో॥ మధుసూధనముద్దిశ్య మేషసంస్థే దివాకరే ।
ప్రాతస్స్నాత్వార్చయేద్విష్ణు మన్యథానరకంవ్రజేత్॥ ౩౦

తా॥ విష్ణుమూర్తి ప్రీతినిమిత్తమై సూర్యుఁడు మేషరాశియందుండఁగా ప్రాతఃకాలంబున స్నానముజేసి విష్ణుమూర్తి పూజింపవలయును. లేనియెడల నరకమును బొందును.

శ్లో॥ వైశాఖస్సఫలోమాసో మధుసూధనదైవతః ।
తీర్థయాత్రాతపోయజ్ఞ దానహోమఫలాధికః ॥ ౩౧

తా॥ విష్ణుమూర్తి అధిదేవతయగు వైశాఖమాసము ఫలమునిచ్చునది యగును. మఱియు తీర్థయాత్ర, తపస్సు, యజ్ఞము, దానము, హోమము మొదలగువాని ఫలములకంటె నధికఫలమిచ్చును. (ప్రార్థనా మంత్రః.)

శ్లో॥ మధుసూదన దేవేశ వైశాఖేమేషచేరవౌ ।
ప్రాతస్స్నానంకరిష్యామి నిర్విఘ్నంకురుమాధవ॥ ౩౨

తా॥ దేవతలకు ప్రభువగు నో మధుసూదనా! వైశాఖమాసములో సూర్యుఁడు మేషరాశియందుండఁగా నేను ప్రాతస్స్నానమును చేయుచున్నాను. కాబట్టి విఘ్నమును కలుగనీయకుము అను అర్థమిచ్చునట్టి మధుసూదన అనెడు శ్లోకము చదివి ప్రార్థించవలయును. (అర్ఘ్య మంత్రః.)

శ్లో॥ వైశాఖేమేషగేభానౌ ప్రాతస్స్నానపరాయణః ।
అర్ఘ్యంతేఽహంప్రదాస్యామి గృహాణమధుసూదన॥ ౩౩
గంగాద్యాస్సరితస్సర్వా స్తీర్థానిచహ్రదాశ్చయే ।
ప్రగృహ్ణంతుమయాదత్త మర్ఘ్యంసమ్యక్ప్రసీదథ॥ ౩౪
ఋషభఃపాపినాంశాస్తా త్వంయమస్సమదర్శనః ।
గృహాణార్ఘ్యంమయాదత్తం యథోక్తఫలదోభవ ।
ఇతిచార్ఘ్య సమర్ప్యాథ పశ్చాత్స్నానంసమాచరేత్॥ ౩౫

తా॥ ఓవిష్ణుమూర్తీ! వైశాఖమాసములో సూర్యుఁడు మేషరాశియందుండఁగా ప్రాతస్స్నానమందాసక్తిగల వాఁడనై నీకొఱకర్ఘ్యమిచ్చుచున్నాను. గ్రహించుము. గంగ మొదలగు నో నదులారా! ఓతీర్థములారా! ఓసరస్సులారా! మీకొఱకు నేను శ్రద్ధతో నర్ఘ్యమిచ్చుచున్నాను. గ్రహించి అనుగ్రహింపుడు. ఓవిష్ణుమూర్తీ!

నీవందరిలో శ్రేష్ఠుడవు, పాపాత్ములను శిక్షించువాఁడవు, సమస్తజీవులను నియమించువాఁడవు. సమస్త భూతములయందు సమదృష్టిగలవాఁడు గాన నేనిచ్చునట్టి యర్ఘ్యమును గ్రహించి నేను చేసిన వ్రతమునకు తగినఫలమునిమ్ము అను నర్థమిచ్చు వైశాఖే, గంగాద్యాః, ఋషభః అను మూడు మంత్రములను చదివి యర్ఘ్యమిచ్చి తిరిగి స్నానముజేయవలయును.

శ్లో॥ వాససీపరిధాయాథ కృత్వాకర్మాణిసర్వశః ।
మధుసూధనమభ్యర్చ్య ప్రసూనైర్మాధవోద్భవైః ॥ ౩౬
కృత్వావిష్ణుకథాందివ్యా మేతన్మాసప్రశంసినీం ।
కోటిజన్మార్జితాత్పాపా న్ముక్తోమోక్షమవాప్నుయాత్ ॥ ౩౭

తా॥ అనంతరమున ఉతికిన శుభ్రవస్త్రములనుధరించి సంధ్యావందనాది సమస్తకర్మముల నెఱవేర్చి వైశాఖమాసమునందు పూచిన పుష్పములచే విష్ణుమూర్తిని పూజించి వైశాఖమాసమును ప్రశంసించునదియు, శ్రేష్ఠంబైన విష్ణుకథనువినినయెడల కోటిజన్మంబులనుండియు చేయఁబడినపాపమువలన విడువఁబడి మోక్షమునుపొందును.

శ్లో॥ నజాతుఖిద్యతేభూమౌ నస్వర్గే నరపాతలే ।
నగర్భేజాయతేక్వాపి నభూయ స్తనపోభవేత్ ॥ ౩౮

తా॥ స్వర్గలోకమునందుగాని, భూలోకమునందుగాని, పాతాళలోకమునందు గాని యెకప్పుడు నేవిధమైన దుఃఖమును పొందడు. గర్భనరక మనుభవించుటగాని శిశువుగా జన్మంబెత్తుటగాని సంభవింపదు.

శ్లో॥ వైశాఖేకాంస్యభోజీయ స్తథానశ్రుతసత్కథః ।
నస్నాతోనాపిదాతాచ నరకానేవగచ్ఛతి॥ ౩౯

తా॥ వైశాఖమాసములో నెవఁడు కంచములో నన్నముతినునో, సత్కథలను వినఁడో, ప్రాతఃకాలమునందు స్నానముజేయడో, దానమియ్యఁడో అట్టివాఁడు నరకములనే పొందుచుండును.

శ్లో॥ బ్రహ్మహత్యాసహస్రస్య పాపంశామ్యేత్కథంచన ।
వైశాఖేయేననస్నాతం తత్పాపంనైవగచ్ఛతి॥ ౪౦

తా॥ వెయ్యి బ్రహ్మహత్యలవలన గలిగినపాపము నేదోయొకవిధముగా పోఁగొట్టుకొనవచ్చునుగాని వైశాఖమాసములో స్నానముజేయనివాని పాపము పోఁగొట్టుకొనుటకు శక్యముగాదు.

శ్లో॥ స్వాధీనేనచకాయేన హ్యాప్సుస్నాతంత్ర్యవర్తిషు ।

స్వాధీనజిహ్వాయోశ్చాచ్ఛార్యం హరిరిత్యక్షరద్వయమ్॥ ౨౧

తా॥ తనశరీరము జబ్బులేక ధర్మమాచరించుటకు స్వాధీనమైయుండఁగా స్వాధీనమందున్న జలములయందు స్నానముజేసి నాలుక స్వాధీనమై యుండగానే హరి యను భగవన్నామస్మరణ జేయవలయును. అనఁగా వృద్ధాప్యముచే నింద్రియపటుత్వము చెడకమునుపే భగవద్ధ్యానము జేయవలయును.

శ్లో॥ నకుర్యాద్యదివై శాఖే ప్రాతస్స్నానం నరాధమః ।
జీవన్నేనచపంచత్వ మాగతోనాత్రిసంశయః ॥ ౨౨

తా॥ ఏదుర్మార్గుఁడు వైశాఖమాసములో ప్రాతఃకాలమున స్నానముజేయడో వాఁడు బ్రితికియుండఁగానే (జీవన్మృతుఁడు) మరణించువాఁడగును. సందేహము లేదు

శ్లో॥ యేనకేనాప్యుపాయేన మాధవేమధుసూదనం ।
నార్చయేద్యదిమూఢాత్మా సౌకరీంయోనిమాప్నుయాత్ ॥

తా॥ వైశాఖమాసములో నేవిధముగానైనను విష్ణుమూర్తిని పూజించని మూఢుఁడు పందియోనియందు పుట్టును.

శ్లో॥ యోర్చయేత్తులసీపత్రైర్వైశాఖేమధుసూదనం ।
నృపోభూత్వాసార్వభౌమః కోటిజన్మసుభోగవాన్ ।
పశ్చాత్కోటికులైర్యుక్తో విష్ణోస్సాయుజ్యమాప్నుయాత్ ॥౨౪

తా॥ వైశాఖమాసములో విష్ణుమూర్తిని తులసీదళములచే పూజించినవాఁడు చతుస్సముద్రపర్యంతము నేలునట్టి ప్రభువగుచు కోటిజన్మములపర్యం మైశ్వర్యము గలవాఁడై అనంతరమున కోటి పురుషాంతరములవారితోగూడ విష్ణులోకమునుబొంది విష్ణునం దైక్యముజెందును.

ధర్మప్రశంసోనామ చతుర్థోఽధ్యాయ సమాప్తః ॥

అథ పంచమోఽధ్యాయః.

నారదః॥ శ్లో॥ వైశాఖస్సర్వధర్మేభ్య స్తపోధర్మేభ్యఏవచ ।
కథంససర్వమాసేభ్యో దానేభ్యోప్యధికోఽభవత్ ॥ ౧
తద్వదస్వమిమహాప్రాజ్ఞ శృణుచైకమనాభవ ॥

తా॥ విశేషముగా తెలిసిన యోరాజా! సమస్త వ్రతధర్మములకంటెను, తపోధర్మములకంటెను, అన్నిమాసములకంటెను, అన్నిదానములకంటెను వైశాఖమాస

మెట్లధికమైనదో ఆవిషయమునుగురించి చెప్పుచున్నాను. సావధాన మనస్సుగల వాఁడవై వినుము.

శ్లో॥ కల్పాంతే దేవరాడ్విష్ణు శ్శేషశాయీమహాప్రభువః ।
కుక్షిస్థలోకసంఘోయం సంశేతే ప్రళయార్ణవే ।
అనేకో హ్యేకతాంప్రాప్య భూతిభిర్యోగమాయయా॥ 3

తా॥ పూర్వము సృష్టియొక్క చివరను (అనఁగా సంహారకాలమందు) దేవతలలో శ్రేష్ఠుండును ఆదిశేషునియందు శయనించువాఁడును, గొప్ప ప్రభువునగు విష్ణుమూర్తి అష్టైశ్వర్యముల శక్తిచేతను, యోగశక్తిచేతను యీలోకములను జీవులను తనయం దైక్యముచేసికొని ప్రళయకాలమందంతటను వ్యాపించియున్నట్టి సముద్రమునందు పరుండెను.

శ్లో॥ నిమేషస్యావసానేతు శ్రుతిభిర్బోధిత స్తతః ।
కుక్షిస్థజీవసంఘానాం రక్షాంచక్రే దయానిధిః ॥ 4

తా॥ నిద్ర పూర్తియైనపిమ్మట వేదములచే మేలుకొలుపబడినవాఁడై దయాసముద్రుఁడగు విష్ణువు తనగర్భమందున్నట్టి జీవులను రక్షించెను.

శ్లో॥ తత్తత్కర్మఫలప్రాప్త్యై సృజ్యాన్‌స్రష్టుంమనోదధే ।
తస్యనాభేరభూత్పద్మం సౌవర్ణంభువనాశ్రయమ్॥ 5

తా॥ తనగర్భమం దిమిడియున్న జీవులను తిరిగి ఆయాజీవులకు తగిన కర్మఫలమునకు తగినట్టుగా సృజించవలయుననెడి కోరికయుద్భవించగానే ఆభగవంతుని నాభివలన సమస్తలోకములతో నిండియున్న బంగారువికారమైన యొక పద్మము ప్రభవించెను.

శ్లో॥ బ్రహ్మాణంజనయామాస వైరాజంపురుషాహ్వయం ।
తస్మింత్ససర్జ భగవాన్భువనాని చతుర్దశ॥ 6

తా॥ భగవంతుఁడైన విష్ణుమూర్తి ఆపద్మమువలన పురుషుఁడు అనే పేరుగల ప్రకాశించుచున్న బ్రహ్మదేవుని పదునాలుగులోకములను సృజించెను.

శ్లో॥ భిన్నకర్మాశ్రయప్రాణి సంఘాంశ్చవివిధాన్బహూన్ ।
త్రిగుణాన్ప్రకృతింలోకే మర్యాదాశ్చాధిపాం స్తథా ।
వర్ణాశ్రమవిభాగాంశ్చ ధర్మాన్క్లప్తించసో౽కరోత్॥ 7

తా॥ వేలువేలుకర్మల నాశ్రయించియున్న జీవరాసులను ఆయాకర్మఫలములకు ననుకూలముగా ననేకవిధములుగాను త్రిగుణములను, మాయను లోకమునందు

ప్రభువులను వారికి తగిన పాలనావిషయమగు పద్ధతులను బ్రాహ్మణాది వర్ణముల యొక్కయు బ్రహ్మచర్యాద్యాశ్రమములయొక్కయు విభాగములను ధర్మనిర్ణయము నేయేవిధముల జేయవలయునో ఆభగవంతుఁడట్లుచేసెను.

శ్లో॥ వేదైశ్చతుర్భిస్తంత్రైశ్చ సంహితాస్మృతిభిస్తథా ।
పురాణైరితిహాసైశ్చ స్వాజ్ఞారూపైర్మహేశ్వరః ।
ఋషీన్ప్రవర్తకాంశ్చక్రే ధర్మగుప్త్యైమహాప్రభుః ॥ ౯

తా॥ గొప్పప్రభువగు విష్ణుమూర్తి ధర్మమును కాపాడుటకొఱకు నాలుగు వేదములను, తంత్రములను, సంహితలను, స్మృతులను, పురాణములను తన ఆజ్ఞననుసరించి యున్న ఇతిహాసముల నభ్యసించి యాచరించునట్లుగా మునీశ్వరులను ప్రవర్తింపజేసెను.

శ్లో॥ తైఃప్రవర్తితధర్మాస్తు వర్ణాశ్రమవిభాగజాః ।
ప్రజాశ్శ్రద్ధధిరేసర్వా స్స్వోచితాన్విష్ణుతోషదాన్ ॥ ౧౦

తా॥ ఆమునీశ్వరులచే నాచరింపఁబడినవియు వర్ణాశ్రమ విభాగ రూపమైన ధర్మములను సమస్తప్రజలాచరించుచు తమకు తగినవియు విష్ణుప్రీతికరములగు ధర్మముల నాచరించుచుండిరి.

శ్లో॥ తాంస్తుప్రవర్తమానాంస్తు స్వాశ్రమాన్ద్రష్టుమీశ్వరః ।
హృదిస్థోప్యవ్యయస్సాక్షా ద్వీభీష్టార్థంపరీక్షయా॥ ౧౧

తా॥ నాశనరహితుండగు విష్ణుమూర్తి జీవుల హృదయమందుండినను తనచే నేర్పఱుపబడిన ధర్మము లెట్లుజరుగుచున్నవో పరీక్ష చేయవలయునను తలంపుతో తనసంబంధమగు నాశ్రమములను జూచుటకు వచ్చెను.

శ్లో॥ అనూనాన్కుశలాత్యత్ర ధర్మాన్కుర్వంతివైప్రజాః ।
సకాలఃకోభవేద్విద్వ న్నితితంచింతయన్ప్రభుః ॥ ౧౨

తా॥ ప్రభువగు విష్ణుమూర్తి విశేషమైనవియు యోగ్యమైనవియునగు ధర్మముల నేకాలమందు ప్రజలు చేయఁగలరో అట్టి తగినకాలమును విచారించుచున్నాడు.

శ్లో॥ వర్షాకాలోమయాసృష్టి స్సీదంత్యస్త్రాఇమాఃప్రజాః ।
తత్రానూనాననకుర్వంతి ధర్మాన్పంకాద్యుపద్రుతాః॥ ౧౩

తా॥ వర్షాకాలము నాచే సృజింపఁబడినదిగదా, ధర్మమాచరించుటకు వీలుగా నుండునాయనిన యీప్రజలు బురదమొదలగు కష్టములనుపొంది ధారాళముగా విశేషమైన ధర్మములను చేయజాలకుండిరి.

శ్లో॥ వర్షాసు ప్రావృట్కాలే పదవస్త్రా స్తేషు తుష్టిర్న మేభవేత్ ।
వరాహే క్షేత్రాసక్తేషుతు తస్మాత్తానవలోకయే॥ ౧౪

తా॥ వర్షాకాలమును జూచితే నాకు కోపమువచ్చుచున్నది వర్షాకాలమందు క్షేత్రములను సేవించువారియందును నాకు అంతగా ప్రీతిలేదు, కాబట్టి వర్షాకాలమును జూచినచో కోపము వచ్చుచుండునుగాన వారిని జూడకుండుటయే మంచిదనుకొందును.

శ్లో॥ శరత్కాలే క్షేత్రఫలాప్రాప్తిః కర్షకానాంనైవజాయతే ।
కేచిత్పక్వఫలాసక్తాః కేచిద్దృష్టిభిరార్దితాః ॥
కేచిచ్ఛీతార్దితా స్తస్మాత్తాన్ దృష్ట్వారోషఏవమే ।
నైగుణ్యాంపశ్యమానస్య నమేతోషోభిజాయతే ॥ ౧౬

తా॥ ఇంకను శరత్కాలమువిషయమై విచారింతుమనిన కృషివలన గలుగు ఫలితము సంపూర్తిగా కానేరదు. కొందఱు బాగుగా పండినపండ్లను తినుటయందే వాంఛగలవారైయుందురు. మఱికొందఱు నేత్రవ్యాధులచే పీడింపబడుచుందురు. మఱికొందఱు చలిచే బాధపడుచుందురు. కాబట్టి వారిని జూచితినేని కోపము సంభవించును. ఇట్టి దుర్గుణములు వారియందు కలుగుచుండగా నాకు ప్రేమయెట్లుకలుగును.

శ్లో॥ ఉత్థాపనంతునేచ్ఛంతి ప్రాతర్హేమంతఆగతే ।
కోపమేఽనుత్థితాన్దృష్ట్వా ప్రాతస్సూర్యోదయేసతి ॥ ౧౭

తా॥ హేమంతఋతువులో చలిబాధ యధికమగుటచే నుదయమునలేచుటయందెంతమాత్రమిష్టముండదు. అట్లు సూర్యోదయమైనను ప్రాతఃకాలమునందు లేవని వారియందు నాకు కోపముకలుగును.

శ్లో॥ శిశిరేపితథా వార్తాః ప్రాతఃకాలేఇమాఃప్రజాః ।
తథాపక్వఫలాదాన సక్తాహ్యనిశమంజసా ॥ ౧౮

తా॥ శిశిరఋతువునందును జనులు ప్రాతఃకాలమందు చలిచే బాధింపఁబడినవారలగుచుందురు. మఱియు నెల్లప్పుడు పండిన పండ్లను తినుటయందాశక్తి కలిగియుందురు.

శ్లో॥ పురుషైస్తాపార్దితాఃప్రాత స్స్నానార్థమితిచింతితాః ।
తేషాంతుకర్మలోపస్స్యా న్నైవపూర్తిఃకథంచన ॥ ౧౯
ప్రీత్యౌయాస్సమయోనాయ మితిచింతాకులోవిభుః ।
వసంతసమయంమేనే సర్వాంప తినివారకమ్ ॥ ౨౦

తా॥ ఈ శీతకాలములో స్నానముచేసిన తిఱిగి విశేషముగా చలి బాధించు నని స్నానముజేయ నిచ్చగించరు. అట్టివారికి కర్మ లోపమేగాని కర్మ పూర్తి యె ట్లగును? కాఁబట్టి వర్షఋతువు మొదలు శిశిరఋతువుపర్యంత ముండుకాలము ధర్మ యోగ్యమైనది కాదుగాన నిప్పుడు నేను జూచుటకు సమయముకాదని భగవంతుఁడు విచారించి వసంతఋతువునం దేవిధములగు కష్టములు సంభవించవుగాన నదియే ధర్మ యోగ్యమైన కాలమని తలఁచెను.

శ్లో॥ స్నానేదానేతథాయాగే క్రియాయాంభోగఏవచ ।
నానాధర్మవిధానేచ హ్యనుకూలోహ్యయంఋతుః ॥ ౨౧

తా॥ ఈవసంతఋతువు స్నానముజేయుటయందును. దానమిచ్చుటయందును యజ్ఞముజేయుటయందును మఱియు సౌఖ్యముల ననుభవించుటయందును, మఱియు నివిగాక ననేకధర్మముల జేయుటయందును యోగ్యమైనకాలము.

శ్లో॥ అప్రయాసేనలభ్యాని ద్రవ్యాణ్యసుభృతాంధ్రువం ।
యేనకేనచద్రవ్యేణ తుష్టిస్తనుభృతాంభవేత్ ॥ ౨౨

తా॥ ప్రాణముగల సమస్తజీవరాసులకు వసంతఋతువునందు సులభముగా పదార్థములు సంభవించును. ఏపదార్థముచేతనయినను దేహధారులకు తృప్తికలుగును.

శ్లో॥ విష్ణోరాధారభూతానాం తద్ద్రవ్యంధర్మసాధనం ।
వసంతేసకలంద్రవ్యం ప్రాణినాంతుసుఖావహమ్ ।
దానయోగ్యంధర్మయోగ్యం భోగయోగ్యంతుసర్వశః॥ ౨౩

తా॥ వసంతఋతువునందు జీవులకు సమస్త పదార్థములు సులభముగా సంభ వించును. అట్టి ద్రవ్యముచే విష్ణుసంబంధమగు నన్నివ్రతములును జేయఁదగును. మఱి యును అట్టిద్రవ్యము యెల్లప్పుడు దానమునకు ధర్మమునకు అనుభవించుటకు యో గ్యమయినదగును.

శ్లో॥ నిర్ధనానాంతుపంగ్వాది వికలానాంమహాత్మనాం ।
ద్రవ్యాణిచసులభ్యాని జలాదీనినసంశయః ।
ద్రవ్యైరేతైస్స్వాత్మహితం ధర్మ కుర్వంతిమత్ప్రియాః॥ ౨౪

తా॥ కుంటివాఁడు మొదలగు వికలాంగులకు, ధనములేనివారికి, మహానుభావు లకు, మఱియు నందఱికిని జలము మొదలగు పదార్థములన్నియు సులభముగా లభిం చుగా లభించును. నాభక్తులైనవారు యీ ద్రవ్యములచే నాకిష్టమగు ధర్మమును జేయుచుందురు.

శ్లో॥ పత్రైః పుష్పైః ఫలైరన్యైశ్శాకైశ్చాపి ప్రియోక్తిభిః ।
స్రక్తాంబూలైశ్చందనాద్యైః పాదప్రక్షాళనాదిభిః ॥ ౨౫
ప్రశ్రయాద్యైరహం తేషాం వరదోఽహమితీరయన్ ।
సంచింత్య భగవాన్విష్ణుః ప్రతస్థే రమయా సహ ॥ ౨౬

తా॥ వసంతఋతువునందు అతిథిగావచ్చిన బ్రాహ్మణులను దళములచేతను పుష్పములచేతను, పండ్లచేతను, ఇతరమైన కూరగాయలచేతను, ప్రియమైన మాటలచేతను, మాలికలచేతను, తాంబూలములచేతను, మంచిగంధము మొదలగువానిచేతను. కాళ్ళనుకడుగుట మొదలగువానిచేతను, ప్రార్థనావాక్యములచేతను గౌరవించినవారికిష్టములగు వరముల నిచ్చుచున్నానని భగవంతుఁడగు విష్ణుమూర్తి పలుకుచు లక్ష్మీదేవితోఁగూడ ప్రయాణమై వెడలెను.

శ్లో॥ వనానిసర్వతః పశ్యన్ వికసత్కుసుమానిచ ।
హృష్టపుష్టజనాకీర్ణం మత్తాళిద్విజసేవితమ్॥ ౨౭
ఆశ్రమాణాంమహార్హాణాం వనగ్రామనివాసినాం ।
ప్రాంగణాదీనిరమ్యాణి హృద్యాన్యానిస్థలానిచ॥ ౨౮
రమాయైదర్శయన్విష్ణుస్సమాదేవైర్మునీశ్వరైః ।
సిద్ధచారణగంధర్వకిన్నరోరగరాక్షసైః । ౨౯
స్తూయమానోఽభ్యగాద్గేహాన్ వర్ణాశ్రమనివాసినామ్॥ 30

తా॥ వికసించిన పుష్పములుగలవియు, సంతోష బలములు గలిగిన మనుష్యులుగలవియు, పూజనీయములు గొప్పవియునగు నాశ్రమములతోఁగూడిన వనముల నంతట జూచుచు గ్రామములయందు గృహములకు ముందుగానుండు రమ్యమైన వాకిలిప్రదేశములను, మనోహరమైన తోటలను విష్ణుమూర్తి లక్ష్మీదేవికి చూపించుచు దేవతలు మునీశ్వరులు, సిద్ధులు, చారణులు, గంధర్వులు, కిన్నరులు, ఉరగులు, రాక్షసులు మొదలగు దేవయోని విశేషులచే నుతింపఁబడుచు బ్రాహ్మణాది వర్ణములయొక్కయు బ్రహ్మచర్యాద్యాశ్రమములయొక్కయు స్థానములను జూచుచు వెళ్ళుచుండెను.

శ్లో॥ మీనాదికర్కటాంతం వై సవిష్ణూరమయాసురైః ।
సార్ధం ప్రతీక్ష్యపురుషాన్ కృతాకృతసమర్పణాన్ ।
తత్రైవస్మవతాం పుంసాం దదాతీష్టాన్మనోరథాన్ ॥ 31

తా॥ ఆవిష్ణుమూర్తి లక్ష్మీదేవితోడను, ఇంద్రుఁడు మొదలగు సమస్తదేవతల తోడను గూడి మీనరాశిమొదలు కర్కటకరాశి యంతముపర్యంతము (అనఁగా చైత్ర

వైశాఖ జ్యేష్ఠాషాఢములయందు) భూలోకంబున సంచరింపుచు తనసంబంధమగు సత్క ర్మలను జేయువారిని చేయనివారిని జూచుచు తన వ్రతముజేయు భక్తులగు మనుష్యులకు కోరిన కోరికల నిచ్చుచున్నాఁడు.

శ్లో॥ మత్తాః కానసహాతేప్పుంసో హరత్యాయుర్హినాదికం ।
యదికుర్వంతివై శాఖే సపర్యాంపరమాత్మనః ॥ 32
తత్రాపిచలమూర్తీనాం సాధునాంయతవ్రైవిభుః ।
మానేష్వన్యేషుయజ్ఞాతం కర్మలోపంసహిష్యతి॥ 33

తా॥ మదించి తన సంబంధమగు వ్రతములు సలుపనివారియందు నసహ్యము గలిగి వారిసంబంధమగు నాయుర్దాయమును హరించుచున్నాఁడు. వైశాఖమాసములో పరమేశ్వరునియొక్కయు, లేక విగ్రహములయొక్కయు, సత్పురుషులయొక్కయు పూజజేసినవాఁ డితరమాసములయందు యేకర్మలోపము సంభవించినను దానినంతయు ప్రభువైన విష్ణుమూర్తిని సహించును.

శ్లో॥ యథాదేశాగతంభూపం దృష్ట్వాజానపదాః ప్రజాః ।
యదితంచోపతిష్ఠంతి ప్రశ్రియాద్యైర్మహార్హణైః ॥ 34
తదాకరాదికంన్యూనం పూర్ణంజానాతిపార్థివః ।
పునరప్యధికంచేష్టం తుష్టోదాస్యతినిశ్చితమ్ ।
తదాత్వకృతపూజానాం దండంతేషాంకరోతిచ॥ 35

తా॥ ఇతరదేశములనుండి వచ్చుచున్న రాజునకు ప్రజలెదురుగావెళ్ళి కానుకలను సమర్పించి స్తోత్రవాక్యములను పలుకుట మొదలగు మర్యాదలను జేసినయెడల యారాజు సంతసించి వారియందనుగ్రహము గలవాఁడై వారిచ్చుపన్ను స్వల్పమైనను అధికమైనదానిగా దలఁచి తిరిగి వారికిష్టమైన కోరికల నెట్లొసంగునో తనకు మర్యాదజేయనివారి నెట్లు దండించునో.

శ్లో॥ తథావిష్ణుస్స్వకీయానాం వైశాఖేమాధవాగమే ।
సపర్యాంకుర్వతాంపుంసాం దదాతీష్టాన్మనోరథాన్ ।
అకుర్వతాంతథాపుంసాం ధనాతీనిహరత్యలమ్॥ 36

తా॥ ఆప్రకారముగానే వైశాఖమాసములో తనసంబంధమగు పూజను సలుపుచున్న భక్తులకు వారు కోరిన కోరికల నిచ్చుచున్నాఁడు. తన పూజను జేయనివారియొక్క ధనము ఆయుష్షు మొదలగువానిని హరించుచున్నాఁడు.

శ్లో॥ ధర్మగోప్తుర్మహావిష్ణో ర్దేవదేవస్య శార్ఙ్గిణః ।
పరీక్షాకాలపర్యాయం తస్మాన్మాసోత్తమోహ్యయమ్॥ 37

తా॥ ధర్మమును రక్షించువాఁడును. దేవతలకు దేవుఁడును శార్ఙ్గమునుధరించినవాఁడును మహానుభావుండునగు విష్ణుమూర్తిచే పరీక్షజేయఁబడుకాలము కాఁబట్టి వైశాఖమాసము మాసములన్నిటిలో శ్రేష్ఠమైనదానిగా జెప్పిరి.

శ్రేష్ఠత్వనిరూపణంనామ పంచమోధ్యాయ సమాప్తః ॥

అథ షష్ఠోఽధ్యాయః.

నారదః॥ శ్లో॥ వైశాఖేఽధ్వనితప్తానాం తృషార్తానాంమహీపతే ।
జలదానమకుర్వాణ స్తిర్యగ్యోనిమవాప్నుయాత్॥ ౧

తా॥ నారదుఁడు చెప్పుచున్నాఁడు. ఓరాజా! వైశాఖమాసమునందు మార్గములో యెండచే తపింపజేయఁబడి నలసి దాహముగొన్న వారికి జలము నీయనివాఁడు పశుజన్మం బెత్తును.

శ్లో॥ అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనం ।
విప్రస్యగృహగోధాయా స్సంవాదంపరమాద్భుతమ్॥ ౨

తా॥ ఈజలదానమువిషయమై పూర్వంబున జరిగినదియు, మిక్కిలి యాశ్చర్యము కలిగించునదియు, బ్రాహ్మణునకు బల్లికి జరిగిన వృత్తాంతరూపమైన యొక్క కథను దృష్టాంతముగా జెప్పుచున్నాను.

శ్లో॥ పురాచేక్ష్వాకువంశేఽభూ ద్ధేమాంగఇతిభూమిపః ।
బ్రహ్మణ్యశ్చవదాన్యశ్చ జితామిత్రో జితేంద్రియః ॥ 3

తా॥ పూర్వకాలమందు బ్రాహ్మణభక్తి గలవాఁడును, త్యాగము గలవాఁడును, శత్రువులను జయించినవాఁడును, ఇంద్రియములను జయించినవాఁడు నగు హేమాంగుడను రాజు ఇక్ష్వాకువంశమునందు జనియించెను.

శ్లో॥ యావంతోభూమికణికా యావంతోజలబిందవః ।
యావంత్యుడూనిగగనే తావతీరదదాత్సగాః ॥ ౪

తా॥ ఆ హేమాంగుఁడనే రాజు భూరేణువు లెన్నిగలవో, జల బిందువు లెన్నిగలవో, ఆకాశంబున నక్షత్రము లెన్నిగలవో అన్ని గోదానములనుజేసెను.

శ్లో॥ యేచేష్టంయజ్ఞదక్షైశ్చ భూమిర్విప్రేభ్యోసమర్పితాశుభా ।
గోభూతిలహిరణ్యాద్యై స్తోషితాబహవోద్విజాః ॥ ౫

తా॥ ఆరాజుచే చేయఁబడిన యజ్ఞములయందు పఱచబడిన దర్భలచే భూమి యంతయు నిండియుండెను (అనఁగా ననేక యజ్ఞములను జేసెను) గోదాన భూదాన తిలదాన సువర్ణదానము మొదలగు షోడశమహాదానములచే ననేక బ్రాహ్మణులు తృప్తినొందింపఁబడిరి.

శ్లో॥ తేనాదత్తాని దానాని నవిద్యంత ఇతిశ్రుతం ।
తేనాదత్తంజలంచైకం సుఖలభ్యధియానృప ॥ ౭

తా॥ ఓరాజా! ఆయనచే నీయఁబడని దానములు లేవని వింటిని గాని అందఱికి సులభముగా దొరకుననెడి బుద్ధిచే నొక్క జలదానముమాత్రము చేయఁబడలేదు.

శ్లో॥ బోధితో బ్రహ్మపుత్రేణ వసిష్ఠేన మహాత్మనా ।
అమూల్యం సర్వతోలభ్యం తద్దాతుఃకింఫలంలభేత్ ॥ ౭

తా॥ బ్రహ్మదేవుని మానసపుత్రుఁడగు వసిష్ఠమహామునిచేత వైశాఖమాసములో జలదానము చేయవలయునని చెప్పఁబడినను జల మంతటను దొరకునదియే యిదియేమి ఖరీదుకలది? దీనినిచ్చినవానికి నేమిపుణ్యము సంభవించును.

శ్లో॥ దుర్బుద్ధిహేతువాదైశ్చ నజలందత్తవాన్విభుః ॥

తా॥ ఈప్రకారముగా కుయుక్తులను ప్రయోగించుచు దుర్బుద్ధిగలవాఁడై యారాజు జలమునిచ్చినవాఁడు కాఁడాయెను.

శ్లో॥ అలభ్యదానేపుణ్యంస్యా దితివాక్యంసుయుక్తిమత్ ।
సహనర్చద్ద్విజాన్వ్యంగాన్ దరిద్రాన్వృత్తికర్శితాన్ ।
నార్చయచ్ఛ్రోత్రియాన్విప్రాం స్తత్వజ్ఞాన్బ్రహ్మవాదినః

తా॥ ఏదయినను దొరకనివస్తువిచ్చినను నెవరును పూజించనివారిని పూజించినను పుణ్యముకలుగునను యుక్తిచే ఆరాజు వికలాంగులైన బ్రాహ్మణులను, దరిద్రులను, అనాచారులనుపూజించుచు శ్రోత్రియులను, బ్రహ్మవేత్తలును, యథార్థజ్ఞానముగల వారునగు బ్రాహ్మణులను పూజించకపోయెను.

శ్లో॥ ప్రఖ్యాతాన్పూజయిష్యంతి సర్వేలోకామహర్షణాః ।
అనాథానామవిద్యానాం వ్యంగానాంచద్విజన్మనామ్ ॥ ౧౦
దరిద్రాణాంగతిఃకావా తస్మాత్తేమేదయాస్పదాః ।
ఇతిదుర్దినపాత్రేషు దత్తవాన్కిమపిన్వయమ్ ॥ ౧౧

తా॥ ఈ మనుష్యులందఱు ప్రసిద్ధిగల సత్పురుషులనే పూజించవలయునని

దుష్కర్ములను ఆచారహీనులను విద్య లేనివారును, చదువులేనివారును, వికలాంగులును, దరిద్రులునగు బ్రాహ్మణులను పూజించెను. అట్టి వారిని పూజించినయెడల వారికి నన్నుద్దేశించి చేసినట్టి పూజ మొదలగువారియందే నాకు ప్రేమకలుగుచున్నదని సంతోషించుచు అయోగ్యులనే పూజించుచుండెనుగాని సత్పాత్రులగు బ్రాహ్మణులకు కొంచెమైనను దానమియ్యలేదు.

శ్లో॥ తేన దోషేణ మహతా చాతకత్వం త్రిజన్మసు ।
పశ్చజ్జన్మని గృధ్రత్వం శ్వాభవత్సప్తజన్మసు ॥ ౧౨

తా॥ ఆ హేమాంగమహారాజు సత్పురుషులగు బ్రాహ్మణులను పూజింపక పోవుటవలనను వైశాఖమాసమునందుగాని మరి యెప్పుడుగాని జలదానము చేయకుండుట అనెడు గొప్ప దోషములచే మూఁడుజన్మంబులవఱకు వానకోయిలగా పుట్టి యటుపిమ్మట నొకజన్మమునందు గ్రద్దగాజన్మించి యనంతరం యేడు జన్మంబులవఱకును కుక్కగా జన్మించెను.

శ్లో॥ పశ్చాత్ స్వపగృహే జాతో భూపోయం గృహగోధికా ।
శ్రుతకీర్త్యాఖ్యభూపస్య మిథిలాధిపతేర్నృప ॥ ౧3

తా॥ ఓరాజా! అటుపిమ్మట నా హేమాంగుఁడను రాజు మిథిలా దేశమునకు ప్రభువగు శ్రుతకీర్తియను రాజుయొక్క గృహమునందు బల్లిగా జనియించెను.

శ్లో॥ గృహద్వారప్రతోళ్యాంచ వర్తతే కీటకాశనా ।
సప్తాశీతిసువర్షేషు స్థితా తేన మహాత్మనా ॥ ౧౪

తా॥ మహాత్ముండగు యా రాజు శ్రుతకీర్తి మహారాజుయొక్క వాకిటియందునుండే ద్వారభిత్తికి సమీపములోనుండు గోపుర ద్వారమందుండి యక్కడనుండు యీగలు మొదలగు పురుగులను తినుచు యెనుబదియేడు సంవత్సరములుండెను.

శ్లో॥ విదేహాధిపతేర్గేహే కదాచిదృషిసత్తమః ।
శ్రుతదేవఇతిఖ్యాత శ్రాంతో మధ్యాహ్నఆగతః ॥ ౧౫

తా॥ ఇట్లుండఁగా ఒకానొక సమయమునందు విదేహదేశములకు ప్రభువగు యా శ్రుతకీర్తియొక్క గృహమునకు శ్రుతదేవుండను మునిశ్రేష్ఠుఁడు మార్గాయాసము చేతనే మధ్యాహ్నకాలమును వచ్చెను.

శ్లో॥ తందృష్ట్వాసహసోత్థాయ జాతహర్షో నరాధిపః ।
మధుపర్కాదిభిఃపూజ్య తస్యపాదావనేజనీః ॥ ౧౬

ఆపోమూర్ధ్న్యవహత్ క్షిప్రం తతో౽త్ర్యక్తైశ్చబిందుభిః ।
దైవోపదిష్టకాలేన ప్రోక్షితాగ్రృహగోధికా ॥ ౧౭

తా॥ అట్లు వచ్చిన బ్రాహ్మణునిజూచి యా శ్రుతకీర్తి మహారాజు మిక్కిలి సంతోషముగలవాడై శీఘ్రముగా లేచి యెదుర్కొని ఆసనమిచ్చి కూర్చుండఁబెట్టి మధుపర్కము మొదలగు పూజాద్రవ్యములచేఁ బూజించి యా బ్రాహ్మణుని పాదములను కడిగి యాజలమును తన శిరస్సున శీఘ్రముగా జల్లుకొనెను. ఆరాజు శిరస్సునందు చిమ్ముకొనిన సమయమందు కొన్ని జలబిందువులు యెగిరి దైవవశముచే పైన గోడయందుండు బల్లిపై బడినవి.

శ్లో॥ సద్యోజాతస్మృతిరభూ త్స్మృతకర్మాదిదుఃఖితా ।
త్రాహి త్రాహీతిచుక్రోశ బ్రాహ్మణంగృహమాగతమ్॥ ౧౮

తా॥ అప్పుడు జలబిందువులు పైనబడినంతమాత్రముననే యజ్ఞానము తొలఁగిపోయి తత్‌క్షణమే దివ్యజ్ఞానము కలిగి తనకు పూర్వము సంభవించిన హీనజన్మములను దెలిసికొని దుఃఖించి యాబ్రాహ్మణునిజూచి రక్షింపుము, రక్షింపుము అని మొఱబెట్టెను.

శ్లో॥ తిర్యగ్జంతురవంశ్రుత్వా బ్రాహ్మణో౽విస్మితో౽వదత్ ।
కుతఃక్రోశసిగోధే త్వం దశేయం కేనకర్మణా ॥ ౧౯

తా॥ అప్పుడా బ్రాహ్మణుడు తిర్యగ్జంతువైనను మనుష్యవాక్కుచే పలికిన యాబల్లిపలుకులను విని యాశ్చర్యముకొంది యోబల్లీ! ఏకర్మముచే నీకిట్టి యవస్థసంభవించినది. ఎందుకు మొఱబెట్టుచున్నావు.

శ్లో॥ త్వందేవఃపురుషఃకశ్చి న్నృపోవాథ ద్విజో౽థవా ।
కస్త్వంబ్రూహిమహాభాగ త్వాంనద్యాహంసముద్ధరే ॥ ౨౦

తా॥ నీవు దేవతవా? పురుషుఁడవా? ఒకానొక రాజువా? లేక బ్రాహ్మణుడవా? ఓ మహానుభావా! ఎందుకు నీకిట్లు కష్టము సంభవించునో చెప్పుము. ఇప్పుడే యాపదనుండి తొలగించెదను.

శ్లో॥ ఇత్యుక్తస్సృణోపఃప్రాహ శ్రుతదేవంమహామతిం ।
అహమిక్ష్వాకుకులజో వేదశాస్త్రవిశారదః ॥ ౨౧

తా॥ ఈప్రకారమడుగఁగా విశేషజ్ఞానసంపన్నుండగు యా శ్రుతదేవునితో నిట్లు బల్లి చెప్పుచున్నది. నేను ఇక్ష్వాకువంశమునందుఁ బుట్టినవాఁడను. వేదశాస్త్రములయందు విశేషమైన ప్రజ్ఞగలవాఁడను.

శ్లో॥ యావంత్యః పృథివీకణికా యావంతస్తోయబిందవః ।
యావంత్యః ఖే నక్షత్రాణి తావతీర్దదదాంస్మగాః ॥ ౨౨

తా. భూమియందెన్ని కణికలుగలవో, యెన్ని జలబిందువులుగలవో, ఆకాశమునందు నెన్ని నక్షత్రములుగలవో అన్ని గోదానములను జేసితిని.

శ్లో॥ సర్వేయజ్ఞామయాచేష్టాః పూర్తాన్యాచరితానిమే ।
దానాన్యపిచ దత్తాని ధర్మరాజ్యం త్వనుష్ఠితమ్ ॥ ౨౩

తా॥ నేను సమస్తయజ్ఞములను జేసితిని. చెఱువులు త్రవ్వించుట, తోటలు వేయించుట మొదలగు సత్కర్మములను జేసితిని. మఱియు నివిగాక నాచే సమస్త దానములు చేయబడినవి. కాబట్టి ధర్మప్రకారముగానే నేను రాజ్యము నేలితిని.

శ్లో॥ తథాపిమత్పతిర్జాతా మమచోర్ధ్వగతింవినా ।
త్రివారంచాతకత్వంమే గృధ్రత్వంచైకజన్మని ।
సప్తజన్మసుశ్వానత్వం ప్రాప్తంపూర్వంమయాద్విజ ॥ ౨౪

తా॥ ఓబ్రాహ్మణుడా! ఈప్రకార మెల్లప్పుడు సత్కర్మములనే జేయుచు ధర్మప్రకారముగా రాజ్యపరిపాలన జేసినను పుణ్యలోకములేక పాపము ననుభవించుచు మూడుపర్యాయములు వానకోయిలగాను, ఒక పర్యాయము గ్రద్దగాను, ఏడుపర్యాయములు కుక్కగాను జన్మించి యిప్పుడు బల్లిగా జన్మించితిని.

శ్లో॥ సించతానేనభూపేన త్వపఃపాదవనేజనీః ।
బిందవోదూరముత్క్షిప్తా సైకేష్వేహంకథంచన ।
తేనజన్మ స్మృతిరభూ త్సర్వపాపాన్మృతశ్చమే ॥ ౨౫

తా॥ ఇప్పుడీరాజు మీ పాదప్రక్షాళనమును జేసిన యుదకమును జల్లుకొనుటకు పైకి చిమ్మగా వానిలో కొన్ని బిందువులు నాపై బడుటచే నాపాపము యజ్ఞానము తొలగిపోయి పూర్వజన్మస్మృతి గలదాననైతిని.

శ్లో॥ గోధాజన్మానిభావ్యాని హ్యష్టావింశతిమేద్విజ ।
దృశ్యంతేనైవసృష్టాని బిభ్యేతై ర్జన్మభిర్భృశమ్ ॥ ౨౬

తా॥ ఓబ్రాహ్మణుడా! ఇకముందు నాకు యీబల్లిజన్మమందు యిఱువది యెనిమిదిపర్యాయములు పుట్టవలసినట్లు యీశ్వరసృష్టి యున్నట్లుగా నాకు కనుపించుచున్నది. కాబట్టి ఆజన్మములనెట్లు తప్పించుకొందునాయని భయపడుచున్నాను.

శ్లో॥ నకారణంప్రపశ్యామి తస్మైవిస్తరతోవద ।

ఇత్యుక్తస్సద్విజః ప్రాహ జ్ఞాత్వావిజ్ఞానచక్షుషా ॥ ౨౮

తా॥ ఈజన్మములను పొందుటకుగల కారణమును తెలిసికొని సముద్రాలను కాను కాబట్టి అట్టికారణమును నాకు సవిస్తరముగా జెప్పుమని బల్లి పలుకఁగా నా బ్రాహ్మణుఁడు దివ్యజ్ఞానముచే తెలిసికొని యిట్లు చెప్పదొడంగెను.

శ్లో॥ శృణుభూప ప్రవక్ష్యామి తవ దుర్యోనికారణం ।
నజలంతుత్వయాదత్తం వైశాఖేమాధవప్రియే ॥ ౨౯

తా॥ ఓరాజా! నీకు నీచయవస్థ సంభవించుటకు హేతువును జెప్పుచున్నాను. వినుము. నీవు పూర్వమందు రాజువై యుండఁగా విష్ణుమూర్తికి ప్రీతికరమైన వైశాఖ మాసములో నొక్కనికయిన జలదానమును జేసియుండలేదు.

శ్లో॥ తజ్జలంసులభంమత్వా హ్యమూల్యమితినిశ్చితం ।
నాధ్వగానాంద్విజాతీనాం ధర్మకాలేప్యజానతా ॥ 30

తా॥ ఆజలము ప్రతిస్థలమందును సులభముగా దొరకుననియు, విశేషఖరీదుగల వస్తువుగాదనియు నిశ్చయముగా దలంచి మార్గాయాసముచే నలసి వచ్చిన బ్రాహ్మణులకైనను ధర్మముచేయఁదగిన కాలమని విచారింపక జలదానము చేసితివికావు.

శ్లో॥ తథాపాత్రంసముత్సృజ్య హ్యపాత్రే ప్రతిదత్తవాన్ ।
జ్వలంతమగ్నిముత్సృజ్య నహిభస్మనిహూయతే ॥ 3౧

తా॥ అగ్నిహోత్రమును జేయుదలఁచినవాఁడు మండుచున్న యగ్నిహోత్రమును విడిచి బూడిదెయందు హోమముజేసినట్లువలెనే నీవు ధర్మముజేయదలఁచియు సత్పాత్రులగు బ్రాహ్మణులకు దానమీయక అపాత్రులైనవారికే దానమిచ్చితివి.

శ్లో॥ బహుధావర్ణితస్యాపి సౌగంధ్యాదియుతస్యచ ।
కంటకాన్వితవృక్షస్య నకుర్వంతిసమర్చనమ్ ॥ 3౨

తా॥ అనేకవిధములుగా వర్ణింపఁబడినదైనను పరిమళము మొదలగు సుగుణములు గలదియైనను ముండ్లకంపచే నావరింపఁబడిన వృక్షమునకు నెవరును పూజను జేయరుగదా.

శ్లో॥ విశిష్టానాంపాదపానా మశ్వత్థస్సేవ్యతాంగతః ।
తులసీంతుసముత్సృజ్య బృహతీపూజ్యతేచకిం ॥ 33

తా॥ వృక్షములన్నిటిలోను రావిచెట్టు శ్రేష్ఠంబైనది. అట్టి రావిచెట్టును పూజింతురు. లేక తులసిని పూజింతురుగాని నాకుముచ్చెట్టు నెవరుపూజింతురు.

శ్లో. అనాశక్త్యం పూజ్యతాయాం న ప్రయోజకతామియాత్ ।
సంగాద్యాదేష్వనాథాహి దయామాత్రం హి కేవలమ్ ॥ ౩౪

తా॥ దిక్కులేకపోవుట పూజించుట కారణముగాదు. కాబట్టి దిక్కులేని సంటివారు మొదలగువారిని దయచే పోషింపవలయునేగాని పుణ్యము సంపాదించుకొనుటకు కారణములేదు.

శ్లో॥ తపోనిష్ఠా జ్ఞాననిష్ఠా శ్రుతిశాస్త్రవిశారదాః ।
విష్ణురూపాస్సదాపూజ్యా నేతరే తు కదాచన ॥ ౩౫

తా॥ తపస్సునందు జ్ఞానమునందు నిష్ఠగలవారును, వేదములయందును శాస్త్రములయందును నేర్పరులైనవారును విష్ణుస్వరూపులుగాన అట్టివారినే యెల్లప్పుడు పూజింపవలయునుగాని యితరులను బూజించిన ప్రయోజనము లేదు.

శ్లో॥ తత్రాపి జ్ఞానినోత్యర్థం విప్రావిష్ణోస్స్వదైవహి ।
జ్ఞానినామపిభూపాల విష్ణురేవసదాప్రియః ॥ ౩౬

తా॥ వారిలో జ్ఞానముగలవారు ముఖ్యముగా విష్ణుస్వరూపులై యున్నారు. విష్ణుమూర్తియు జ్ఞానముగలవారియందు నెల్లప్పుడు ప్రియముగలవాఁడు.

శ్లో॥ తస్మాత్ జ్ఞానీసదాపూజ్యః పూజ్యాత్పూజ్యతరస్స్మృతః ।
అవజ్ఞాసాధువృత్తానా మిహామిత్రచదుఃఖదా ॥ ౩౭

తా॥ ఆకారణమువలన జ్ఞానముగలవాఁడు యెల్లప్పుడు పూజింపతగినవాఁడు. పూజ్యులందరిలోను మిక్కిలి పూజింపదగినవాఁడు. అట్టి సచ్చరిత్రుల నవమానము జేయుట ఇహలోక పరలోకములయందు దుఃఖము కలుగజేయుచుండును.

శ్లో॥ సేవావై మహతాంపుంసాం పుమర్థానాంహి కారణం ।
కోటయోహ్యంధజాతీనాం నపశ్యంతియథాయథమ్ ॥ ౩౮

తా॥ మహానుభావులగు పురుషులను సేవించుట పురుషార్థములగు ధర్మార్థకామమోక్షములకు సాధనము. అజ్ఞానముచే నంధులగు వారనేకులైనను యథార్థవిషయములను తెలిసికొనలేరు.

శ్లో॥ ఏవంమందాయుతానాంతు సంగతిర్నార్థదాభవేత్ ॥ ౩౯

తా॥ కాబట్టి మూఢులైనవారి ననేకుల సహవాసము జేసినను పురుషార్థములు కలుగవు.

శ్లో॥ నహ్యమ్మయానితీర్థాని నదేవామృచ్ఛిలామయాః ।

తేషునం త్వ్యయకాలేన దర్శనాదేవసాధవః ।
నసాధుసేవనాత్కాఽపి సీదంత్యేతైస్సుశిక్షితాః ॥ ౪౦

తా॥ జలమయములగు తీర్థములను, మట్టిచెగ్రహములను, రాతిరగ్రహములను సేవించినయెడల బహుకాలమునకు తరింతురు. సత్పురుషులను జూచినంతమాత్రమున నే తరింతురు. కాబట్టి సత్పురుషులను సేవించినయెడల వారిచే మంచివిషయములను బోధింపఁబడినవారలై కష్టములను బొందరు.

శ్లో॥ జన్మమృత్యు జరాద్యైర్వా సుధయాప్యాయితా యథా ।
సజలంతుత్వయాదత్తం సాధవోవా నసేవితాః ॥ ౪౧

తా॥ అమృత పానమును జేసినయెడల జన్మము, మృత్యువు, ముదిమి పోవు రీతిగా సమస్త పాపములను బోగొట్టునట్టి జలదానమును జేసితివికావు. సత్పురుషులనయినా సేవించితివికావు.

శ్లో॥ తేనతేదుర్గతి శ్చేయం ప్రాప్తాచేక్ష్వాకునందన ।
వైశాఖేమత్కృతంపుణ్యం తుభ్యందాస్యామిశాంతయే॥ ౪౨
భూతంభవ్యంభవేద్యేన కర్మజాతంవిజేష్యసి ।
ఇత్యుక్త్వాపఉపస్పృశ్య దదౌపుణ్యమనుత్తమమ్ ॥ ౪౩

తా॥ ఇక్ష్వాకువంశమందు బుట్టిన నో మహారాజుడా! ఆకారణంబున నీకు యిట్టి దుర్గతికలిగినది. అట్టి నీదుర్గతి పోవుటకు నేను వైశాఖమాసంబున జేసిన పుణ్యము నీకిత్తును దానిచే నాగామిసంచిత ప్రారబ్ధస్వరూపములగు కర్మములను జయించగలవు. అనిపలికి యామునీశ్వరుఁడు జలమును స్పృశించి శ్రేష్ఠంబగు వైశాఖమాసపవిత్ర సంబంధమైన పుణ్యము నిచ్చెను.

శ్లో॥ యదాదత్తంబ్రాహ్మణేన స్నానంకతిదినేకృతం ।
తేనధ్వస్తాఖిలాఘస్తు త్యక్త్వాతాంగృహగోధికామ్ ॥ ౪౪
దివ్యంవిమానమారుహ్య దివ్యస్రగ్వస్త్రభూషణః ।
పశ్యతామేవభూతానాం మైథిలస్యగృహాంతరే ॥ ౪౫
బద్ధాంజలిపుటో భూత్వా పరిక్రమ్య ప్రణమ్యచ ।
అనుజ్ఞాతోయయౌరాజా స్తూయమానోఽమరైర్దివమ్ ॥ ౪౬

తా॥ ఆమునీశ్వరుఁడు వైశాఖమాసములో కొన్నిదినములయందు స్నానమును జేసిన పుణ్యము నిచ్చినవెంటనే యా బల్లిస్వరూపముగానుండు రాజు తన పూర్వజన్మ పాపమంతయు నశించిపోవుటచే బల్లిరూపమును విడిచి యా శ్రుతకీర్తిమహారాజు

యొక్క ... అందఱు చూచుచుండఁగా దేవతాసంబంధమైన వస్త్రము లను మాలికలను ఆభరణములను ధరించినవాఁడై ... జేసి యామునీశ్వరుని చుట్టు ప్రదక్షిణముజేసి నమస్కరించి యనుజ్ఞవడసి ఆ హేమాంగమహారాజు దేవతా విమానము నెక్కి దేవతలచే స్తుతింపఁబడుచు స్వర్గమునుగూర్చి వెళ్లెను.

శ్లో॥ తత్ర భుక్త్వా మహాభోగాన్ వర్షాయుతమతంద్రితః ।
తతశ్చేక్ష్వాకువంశేతు కాకుత్స్థోభూన్మహాప్రభుః ॥ ౪౭

తా॥ ఆ స్వర్గలోకమునందు పదివేలసంవత్సరములు గొప్ప భోగములననుభ వించి సుఖముండినవాఁడై పిమ్మట హేమాంగుఁడే ఇక్ష్వాకువంశమందు కాకు త్స్థుఁడను గొప్ప ప్రభువుగా జన్మించెను.

శ్లో॥ సప్తద్వీపవతీపాలో బ్రహ్మణ్యస్సాధుసంమతః ।
దేవేంద్రస్యసఖావిష్ణో రంశఏవమహాప్రభుః ॥ ౪౮

తా॥ ఆరాజు యేడుద్వీపములపర్యంతము రాజ్యము నేలువాఁడును, బ్రా హ్మణభక్తిగలవాఁడును, సత్పురుషులకు నిష్టుఁడును, దేవేంద్రునకు స్నేహితుఁ డును విష్ణువుయొక్క అంశము సంక్రమించినవాఁడునై యుండెను.

శ్లో॥ బోధితస్తువసిష్ఠేన వైశాఖోక్తాన్మనోరమాన్ ।
అనుష్ఠాయాఖిలాన్ధర్మాన్ తేనధ్వస్తాఖిలాశుభః ॥ ౪౯
దివ్యంజ్ఞానంసమాసాద్య విష్ణోస్సాయుజ్యమాప్నుయాత్ ।
వైశాఖస్శుభద స్తస్మా త్సుంభిస్సర్వైరనుష్ఠితః ॥ ౫౦

తా॥ ఆరాజు వసిష్ఠమహామునివలన తెలిసికొనఁబడి వైశాఖమాస సంబంధమైన వియు, సార్థోపకరమైనవియు నగు సమస్తధర్మములనుజేసి వానివలన సమస్త పాపము లను బోఁగొట్టుకొని శ్రేష్ఠమైన యాత్మజ్ఞానమును బొంది జన్మానంతరమున విష్ణు మూర్తియందు నైక్యము నొందెను. కాఁబట్టి వైశాఖమాసము శ్రేష్ఠమైనదిగా జెప్పఁ బడినదిగాన సమస్తమైనవారిచే వైశాఖమాససంబంధమైన వ్రతమును జేయఁదగినది.

శ్లో॥ ఆయుఃకీర్తిః పుష్టిదో౽యం మహాపాపౌఘనాశనః ।
పుమర్థానాంనిదానంచ విష్ణుప్రీతికరస్తథా ॥ ౫౧

తా॥ ఈ వైశాఖమాసవ్రతము ఆయుస్సును, కీర్తిని, బలమునిచ్చును. మహా పాపముల నన్నిటిని పోగొట్టును. పురుషార్థములగు ధర్మార్థకామమోక్షములకు కారణమైనది. ఈవ్రతముచే విష్ణుమూర్తియు సంతోషించును.

శ్లో॥ చాతుర్వర్ణ్యనరైస్సర్వై శ్చతురాశ్రమవర్తిభిః ।

అనుష్ఠేయోమహాధర్మో వైశాఖేమాధవాగమే ॥ ౪౨

తా॥ బ్రాహ్మణాది నాలుగువర్ణములవారును, బ్రహ్మచర్యాది నాలుగాశ్రమములవారును, యావజ్జనులును వసంతఋతువు సంబంధమగు వైశాఖమాస వ్రతమును జేయవలయును.

గృహగోధికాఖ్యంనామ షష్ఠోఽధ్యాయ సమాప్తః॥

అథ సప్తమోఽధ్యాయః.

నారదః॥ శ్లో॥ రాజాతదద్భుతందృష్ట్వా మైథిలోధర్మవిత్తమః ।
కృతాంజలిస్సుఖాసీనం విస్మితోవాక్యమబ్రవీత్ ॥ ౧

తా॥ నారదుఁడు చెప్పుచున్నాఁడు. మిథిలకు నధిపతియు, ధర్మమును దెలిసిన వాఁడునగు యాశ్రుతకీర్తిమహారాజు అప్పుడు జరిగిన వృత్తాంతమువంతయు జూచి ఆశ్చర్యముఁబొంది నవ్వుచు దోసిలియొగ్గి సింహాసనమున సుఖముగా గూర్చుండి యుండిన యామునీశ్వరునితో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ దృష్టమేతన్మహాశ్చర్యం సాధూనాంచరితంతథాః ।
యేనధర్మేణముక్తోభూ ద్రాజాచేక్ష్వాకునందనః ॥ ౨
తంధర్మంవిస్తరేణైవ శ్రోతుం కౌతూహలంహిమే ।
మహ్యంశ్రద్ధావతేవిద్వన్ కృపయావిస్తరాద్వద ॥ ౩

తా॥ ఓమునీశ్వరుఁడా! సత్పురుషుల చరిత్రను జూచిన మిక్కిలి యాశ్చర్యముగానుండును. ఈరాజు యేధర్మముచే ముక్తినొందెనో ఆధర్మమును సవిస్తరముగా వినుటకు మిక్కిలి కోరికగలవాఁడనై యుంటిని గాన శ్రద్ధతోగూడిన నాకు సవిస్తరముగా జెప్పుము.

శ్లో॥ ఇతిరాజ్ఞాసుసంపృష్టః శ్రుతదేవోమహామునిః ।
సాధుసాధ్వితిసంభావ్య వ్యాజహారనృపోత్తమమ్ ॥ ౪

తా॥ ఈప్రకారముగా శ్రుతకీర్తిమహారాజుచే నడుగబడినవాఁడై శ్రుతదేవుండను మహాముని నీచే నడుగబడిన ప్రశ్న మిక్కిలి బాగుగానున్నదని ప్రశంసించి యా రాజుతో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ సమ్యగ్వ్యవసితాబుద్ధిస్తవరాజర్షిసత్తమ ।
వాసుదేవప్రియాన్ధర్మాన్ శ్రోతుంయస్మాన్మతిస్తవ ॥ ౫

తా॥ ఓ రాజశ్రేష్ఠుఁడా! విష్ణుప్రీతికరమైన ధర్మములను వినవలయునని

మాధవ వైశాఖమాసమునందు బుద్ధి కలుగదు.

శ్లో॥ జన్మాంతరార్జితం పుణ్యం వినా కస్యాపి దేహినః ।
మాధవే దానకే మాసే మతిర్నైవోపజాయతే ॥ ౬

తా॥ ఏ మనుష్యుఁడైనను అనేక పూర్వజన్మములయందు పుణ్యమును జేయని వానికి మాధవసంజ్ఞమగు వైశాఖమును స్మరించుట యందాసక్తికలుగదు.

శ్లో॥ యస్మాద్రాజాధిరాజాయ జాతేయం మతిరీదృశీ ।
పుణ్యం భాగవతం మన్యే తేన త్వాం సాధుసత్తమ ॥ ౭

తా॥ సత్పురుషులలో శ్రేష్ఠుఁడా! నీవు రాజులకందఱికి రాజువైయుండి రాజ్య భోగము ననుభవించుచున్నట్టి యౌవనదశయందుండిన వాఁడవైనప్పటికి నీకిట్టి సద్బుద్ధి కలుగుటవలన నిన్ను పరమభాగవతోత్తమునిగా దలఁచుచున్నాను.

శ్లో॥ తస్మాత్తుభ్యం బ్రువే సౌమ్య ధర్మాన్ భాగవతాన్ శుభాన్ ।
యాన్ శ్రుత్వా ముచ్యతే జంతుర్జన్మసంసారబంధనాత్ ॥ ౮

తా॥ ఓ సత్పురుషుఁడా! నీవు భాగవతోత్తముఁడవుగాన మనుష్యుఁ డేధర్మములను తెలిసికొని జన్మమృత్యురూపమైన సంసారబంధమును విడిచిపెట్టగలఁడో అట్టి శుభకరంబులగు భగవత్సంబంధమైన ధర్మములను నీకొఱకు చెప్పుచున్నాను.

శ్లో॥ యథా శౌచం యథా స్నానం యథా సంధ్యా చ తర్పణం ।
అగ్నిహోత్రం యథా శ్రాద్ధం తథా వైశాఖసత్క్రియాః ॥ ౯

తా॥ శుచిగానుండుట, స్నానముజేయుట, సంధ్యావందనముజేయుట, తర్పణముజేయుట, అగ్నిహోత్రాదులనుజేయుట యెట్లు పుణ్యకరములో అటులనే వైశాఖమాసంబున జేసిన ధర్మములు పుణ్యకరములైనవి.

శ్లో॥ వైశాఖే మాధవే ధర్మాన్ నకృత్వా నోర్ధ్వగో భవేత్ ।
న వైశాఖసమో ధర్మో ధర్మజాతేషు విద్యతే ॥ ౧౦

తా॥ విష్ణుప్రీతికరమైన వైశాఖమాసములో ధర్మములను జేయనివాఁడు స్వర్గాది పుణ్యలోకములను పొందనేరఁడు. కాఁబట్టి ధర్మములలో వైశాఖమాస ధర్మముతో సమానధర్మము మఱియొకటిలేదు.

శ్లో॥ సంత్యేవ బహవో ధర్మాః ప్రజాశ్చ రాజకా ఇవ ।
ఉపద్రవైశ్చ లుప్యంతే నాత్ర కార్యా విచారణా ॥ ౧౧

తా॥ రాజుచే పరిపాలింపఁబడని ప్రజలవలెనే యనేకధర్మము లున్నవిగాని

యవియన్నియు సుఖకరములైనవి. ఇందుకన్నమై మెంతమాత్రము విచారింపనగత్యములేదు.

శ్లో॥ సులభాస్సకలాధర్మాః కథ్యంతే వైశాఖచోదితాః ॥ ౧౨

తా॥ వైశాఖ మాసములో సులభముగా జేయదగిన సమస్త ధర్మములను జెప్పుచున్నాను.

శ్లో॥ ఉదకుంభం ప్రపాదానం పథిచ్ఛాయాసునిర్మితం ।
ఉపానత్పాదుకాదానం ఛత్రవ్యజనయోస్తథా ।
తిలయుక్తమధోర్దానం గోరసానాంశ్రమాపహమ్ ॥ ౧౩

తా॥ జలసహితమైన కలశమును మార్గమధ్యమందు చెట్లనీడలయందు చలివేంద్రమేర్పరచి జలము నిచ్చుటయు, చెప్పులను, పావుకోళ్ళను, గొడుగులను, విసనకఱ్ఱలనిచ్చుటయు, తిలహితమైన తేనెను, ఆయాసమును పోగొట్టునట్టి గోసంబంధమగు మజ్జిగ మొదలగువాని నిచ్చుటయును జేయవలయును.

శ్లో॥ వాపీకూపతటాకాది కరణంపథికాశ్రయం ।
నారికేళేక్షుకర్పూర కస్తూరీదానమేవచ ॥ ౧౪

తా॥ మార్గములమధ్యమందు మార్గస్థుల కుపయోగకరమగునట్లుగా నూతులను దిగుడుబావులను, చెఱువులను నిర్మించుట, కొబ్బరికాయలను, చెఱకుగడలను, కర్పూరమును, కస్తూరి మొదలగువాని నిచ్చుటయును జేయవలయును.

శ్లో॥ గంధానులేపనంశయ్యా ఖట్వాదానంతథైవచ ।
తథాచూతఫలంరమ్య ముర్వారువరసాయనమ్ ॥ ౧౫

తా॥ మంచిగంధమును పూయుటయు, పఱుపు మంచము మొదలగువాని నిచ్చుటయు రుచికరములైన మామిడిపండ్లను దోసపండ్ల నిచ్చుటయు జేయవలయును.

శ్లో॥ దానందమనపుష్పాణాం తథాసాయంగుడోదకం ।
చిత్రాణ్యన్నానిపూర్ణాయాం దధ్యన్నంప్రత్యహంతథా॥ ౧౬

తా॥ దమనమును, పుష్పముల నిచ్చుటయు, సాయంకాలమునందు పానకమిచ్చుటయు, పూర్ణిమదినమునందు పులిహోర మొదలగు చిత్రాన్నముల నిచ్చుటయు ప్రతిదినంబున పెరుగుసహితమైన యన్నము నిచ్చుటయు జేయవలయును.

శ్లో॥ తాంబూలస్యసదాదానం చైత్రిదర్శేకరీరకం ।
రవావనుదితే పూర్వం ప్రాతస్స్నానందినేదినే ॥ ౧౭

తా॥ విష్ణువుకు తాంబూలముల నిచ్చుటయు చైత్రబహుళామావాస్యయందు దేవునకొఱకు బ్బలనిచ్చుటయును ప్రతిదినమందును సూర్యుఁ డుదయింపక పూర్వ మందు ప్రాతస్స్నానము చేయవలయును.

శ్లో॥ మధుసూదనపూజాచ కథాయాశ్శ్రవణంతథా ।
అభ్యంగవర్జనంచైవ తథావైపత్రభోజనమ్ ॥ ౧౮

తా॥ విష్ణుసంబంధమగు పూజను విష్ణుకథను వినుటయు తలయంటికొనుట మానుటయు విస్తరిలో భుజించుటయు చేయవలయును.

శ్లో॥ మధ్యేమధ్యే శ్రమార్తానాం వీజనంవ్యజనేనచ ।
సుగంధైః కోమలైః పుష్పైః ప్రత్యహంపూజనంహరేః ॥ ౧౯

తా॥ మార్గాయాసముచే నలసియున్నవారికి అప్పుడప్పుడు విసనకఱ్ఱతో విసరుటయు, సువాసనగలవియు మృదువైనవియునగు పుష్పములతో నిత్యము విష్ణుమూర్తిని పూజించుటయు చేయవలయును.

శ్లో॥ ఫలందధ్యన్ననైవేద్యం ధూపదీపైర్దినేదినే ।
గోగ్రాసంవృషపత్నీనాం ద్విజపాదావనేజనమ్ ॥ ౨౦

తా॥ ప్రతిదినమందు విష్ణుమూర్తిని పూజించి ధూపదీపములనిచ్చి ఫలములను పెరుగుసహితమైన యన్నము నైవేద్యము చేయవలయును. ఆంబోతులకు, గోవులకు నాహారమిచ్చుటయు, బ్రాహ్మణుల పాదప్రక్షాళనమును చేయుచుండవలయును.

శ్లో॥ గుడనాగరదానంచ ధాత్రీపిష్టప్రదాపనం ।
పథికానాంప్రశ్రయంచ దానంతండులశాకయోః ॥ ౨౧

తా॥ బెల్లము శొంఠి నిచ్చుటయు నుసిరికపప్పు నిచ్చుటయు మార్గస్థులను కుశలప్రశ్నలచేసి యడుగుట బియ్యమును, కూరగాయలనిచ్చుట చేయవలయును.

శ్లో॥ ఏతేధర్మాః ప్రశస్తాహి వైశాఖేమాధవప్రియే ॥

తా॥ ఓరాజా! ఈచెప్పఁబడిన ధర్మములన్నియు విష్ణుప్రీతికరమైన వైశాఖమాసములో ముఖ్యముగా చేయదగినవిగా చెప్పఁబడినవి.

శ్లో॥ తథాచ విష్ణోః కుసుమార్పణం హరేః పూజాచ కాలోచిత పల్లవాద్యైః । దధ్యన్న నైవేద్య నివేదనంచ సమస్త పాపౌఘ వినాశహేతుః । ౨౨

తా॥ విష్ణుమూర్తికి పుష్పములను సమర్పించుటయు, ఆయా కాలములయం

దుండునట్టి చిగుళ్ళు మొదలగువానిచే విష్ణుని పూజించుటయు, పెరుగుసహితమైన యన్నమును నివేదనజేయుటయు సమస్తపాపరాసులను పోగొట్టుకొనుటకు కారణమై యున్నవి.

శ్లో॥ నారీ పుష్పై ర్మాధవం నార్చయేద్యా ద్విజాఖ్యాతం
మందిరేవా గృహేవా । పుత్రం సౌఖ్యం క్వాపి నాప్నోతి హంతీ
చ్ఛాం వా భర్తుస్స్వాత్మనోవా మహాత్మన్ ॥ ౨౩

తా॥ ఓమహానుభావుఁడా! యేస్త్రీ బ్రాహ్మణోత్తములచే ప్రకటింపఁజేయఁబడుచుండెడి విష్ణుమూర్తిని దేవాలయమందుగాని, తన గృహమునందుగాని పూజింపకుండునో అట్టి స్త్రీ పుత్రాది సంతానమునుగాని, సౌఖ్యమునుగాని యెప్పుడును పొందనేరదు. మఱియు పెనిమిటికిని సంతోషమును కలిగించలేదు. తానయినను సంతోషచిత్తురాలై యుండనేరదు.

శ్లో॥ రమాసహాయో మాధవేమాసి విష్ణుః పరీక్షాయై ధర్మసం
స్థాం ప్రజానాం । గృహంయాతే మునిభిర్దైవతైశ్చ కాలేష్వేతం నా
ర్చయేద్యస్సుమూఢః ॥ సమూఢాత్మా రౌరవంప్రాప్య పశ్చాద్యా
యాద్యోనిం రాక్షసీం పంచవారం । జలం చాన్నం సర్వదా దేయ
మస్మిన్ క్షుధార్తానాం ప్రాణినాం ప్రాణహేతుః ॥ ౨౪

తా॥ వైశాఖమాసమందు విష్ణుమూర్తి భూలోకమునమనుష్యులేమైన ధర్మమాచరించుచుండిరో లేదోయని పరీక్షించుటకొఱకు లక్ష్మీదేవితోడను, మునీశ్వరులతోడను, దేవతలతోడను గూడివచ్చి ప్రతిగృహమందు నుండును. కాఁబట్టి యేమూఢుఁడు ఆవిష్ణుమూర్తిని పూజింపఁడో అట్టివాఁడు రౌరవమను నరక మనుభవించి యనంతరమున అయిదు జన్మంబులపర్యంతము రాక్షసయోనియందు బుట్టుచుండును, కాఁబట్టి ప్రతిమనుష్యుఁడును వైశాఖమాసములో విష్ణుమూర్తినిపూజించుచు నాకలిచే పీడింపఁబడువారికి ప్రాణధారకమైనట్టి జలమునన్నము నెల్లప్పుడు నిచ్చుచుండవలయును.

శ్లో॥ తిర్యగ్జంతు ర్జాయతే నైహ్యదానా దన్నాదానా జ్జాయ
తేవై పిశాచః । అన్నాదానే చానుభూతాం కథాంతే చాహం వక్ష్యే
చాద్భుతాం భూమిపాల ॥ ౨౫

తా॥ జలదానము నియ్యనియెడల పశువుగా జనియించుచున్నాఁడు. అన్నదానము జేయనియెడల పిశాచమై పుట్టుచున్నాఁడు. ఓరాజా! అన్నదానము జేయని

సమయములో ప్రత్యక్షముగా నాచే చూడఁబడినదియు నాశ్చర్యకరమగునదియు నైన యొక కథను జెప్పుచున్నాను వినుము.

శ్లో॥ రేవాతీరే మత్పితా భూత్పిశాచ స్స్వమాంసాశీ క్షుత్తృషాశ్రాంతగాత్రః। ఛాయాహీనే శాల్మలీవృక్షమూలే హ్యన్నాభావా న్నష్టచైతన్యరూపః ॥ ౨౮

తా॥ పూర్వమందు మా తండ్రి మృతినొందిన పిమ్మట పిశాచశరీరము గలవాఁడై రేవానదీ సమీపమందు తిరుగుచు నాకలి దప్పికలచే నలసినవాఁడై తన మాంసమునే భక్షింపుచు నాహారము లేకపోవుటచే శుష్కించిన శరీరముగలవాఁడై నీడలేని బూరుగ చెట్టుక్రింద నివసించుచుండెను.

శ్లో॥ క్షుధాతృషా కర్మజాతమ్ముఖస్య సూక్ష్మంఛిద్రం కంఠనాలస్యచాసీత్ । మాసం చాంతఃకంఠమధ్యే నిషణ్ణాం కుర్యాత్పీడాం ప్రాణపర్యంతమేవ ॥ జలం క్షిప్త్వా కాలకూటాత్ప్రకల్పం సుశీతంవాపీమహాకాసారసంస్థమ్ । ౨౯

తా॥ ఆకలి దప్పికలచేతను పూర్వము చేసిన దుష్కృతములచేతను పీడింపఁబడు చుండఁగా నాపిశాచముయొక్క కంఠమునందు సూక్ష్మరంధ్రమేర్పడి గాయమై కంఠమధ్యమందు బాధనొందుచున్నవాఁడై దగ్గర సరస్సులో చల్లని యుదకమున్నను కాలకూటవిషమునువలె గ్రహింపక ప్రాణాంతకమైన బాధను పడుచుండెను.

శ్లో॥ తస్యాస్తీరే చాగతో దైవయోగా ద్గంగాయాత్రాకారణా న్మార్గమధ్యే । దృష్ట్వాద్భుతం శాల్మలి వృక్షసంస్థం తృట్వా తృట్వా భక్షయంతం స్వమాంసం । క్రోశంతం తం బహుధా శోచ్యమానం క్షుధాతృషావ్యథితం శర్మభిస్స్వైః ॥ ౩౦

తా॥ అటువంటి సమయములో నేను కాశీయాత్రను జేయుటకు బయలుదేరి యా రేవానదీమార్గముననే వచ్చుచుండి మార్గమధ్యమందు బూరుగవృక్ష సమీపమున తనమాంసమును పాటిపాటికి కొఱికి భక్షింపుచున్న వాఁడును అఱచుచున్న వాఁడును పూర్వసుకృత కర్మములచేతను ఆకలి దప్పికలచేతను పీడింపఁబడి దుఃఖించుచున్న వానినొక పిశాచమును జూచితిని.

శ్లో॥ సమాం హంతుం ప్రాద్రవ త్తాపకర్మా మత్తేజసానిహతోఽసౌ స్థితశ్చ । తంచాబ్రువ న్కృపయా క్లిన్నచిత్తో మాభైష్టత్వం హ్యాగతం తేహితైషీ ॥ ౩౧

తా॥ అప్పుడా పాపాత్ముడు నన్ను చంపుటకొఱకు వచ్చినవాఁడై నా తేజస్సుచే కొట్టఁబడి పాఱిపోయెను. అంతట దయచే మెత్తబడిన మనస్సుగలవాఁడనై నీకు భయములేదు అభయము నిచ్చితినని యా పిశాచముతో బలికితిని.

శ్లో॥ కస్త్వంతాత బ్రూహి సద్యోన్న హేతుం కృచ్ఛ్రా దస్మాన్మోచయేమావిషీద । ఇత్యుక్తో మాంప్రాహ పుత్రం త్యజాన న్పురా వర్తే భూవరాఖ్యే పురేచ । నామ్నా మైత్రిస్స కృతేర్గోత్రజోఽహం తపోవిద్యాదాన యజ్ఞాదినిష్ఠః । మయాధీతాధ్యాయితా సర్వవిద్యాః కృతో మయా సర్వతీర్థావగాహః ॥ 34

తా॥ మఱియు ఓతండ్రీ ! నీవెవరవు (ఇక్కడ తండ్రీ యను పదము మర్యాదార్థము) నీవు దుఃఖింపకుము. ఆహారములేక దుఃఖించుటకు కారణమేమైయుండునో చెప్పినయెడల యేవిధముగానైనను అట్టికష్టమును దొలఁగించెదనని నేపలుకఁగా నన్ను కుమారునిగా తానెఱుఁగక నిట్లు పలుకుచున్నాఁడు. పూర్వకాలంబున భూవరమను పట్టణంబున నివసించుచుండువాఁడను మైత్రుండను పేరుగలవాఁడను, సంకృతి యను గోత్రమున జనించినవాఁడను. తపస్సు, విద్య, దానము, యజ్ఞము మొదలగు నానియమం దాసక్తిగలవాఁడను. సమస్త విద్యలను నేను చదివితిని. ఇతరులకు చెప్పితిని. సమస్త తీర్థగాత్రలను సేవించితిని.

శ్లో॥ దత్తంనాన్నం మాసివై శాఖసంజ్ఞే లోభాద్భిక్షూమాత్రి మప్యంగకాలే । శోచేచాహం ప్రాప్యపై శాచయోనిం నాన్యోహేతు స్సత్యమేవో క్తమంగ ॥ 35

తా॥ లోభినగుటచే వైశాఖమాసములో అన్నదానమును జేయనైతిని. సకాలమందు వచ్చినవారికి భిక్షమునయినను బెట్టనైతిని ఓ. బ్రాహ్మణుఁడా! అందువలన పిశాచజన్మమును బొందితిని. కాఁబట్టి దుఃఖించుచున్నవాఁడను. ఇంతకంటె వేఱొక కారణమువేదు. నిజమునే జెప్పితిని.

శ్లో॥ పుత్రోఽధునా వర్తతే మద్గృహేచ భోరిఖ్యాతి శ్శ్రుత దేవాభిధానః । వాచ్యాతస్మై మద్దశా చాత్మజాయ వైశాఖాన్నాదానతోఽభూత్పిశాచః ॥ 36

తా॥ మఱియు విశేష కీర్తిగలవాఁడును శ్రుతదేవుండను పేరుగల కుమారుఁడు నాగృహమునుండుండెను. కాఁబట్టి యచ్చటికేగి వైశాఖమాసములో నన్నదానము జేయక పోవుటచే నేను పిశాచజన్మంబును బొందుటను నా కుమారునితో జెప్పుము,

శ్లో॥ దృష్టస్త్వేతే తే పితా నరకాదాయా నోర్ధ్వంగతో వర్తతే. స్పృష్టమూలే। ఖాదన్మాంసం స్వీయమేవా సుఖీస్యాత్పితురుక్త్యా మాసి వైశాఖసంజ్ఞే। ప్రాతస్స్నాత్వా ప్రపూజయిత్వాచ విష్ణుం నిర్వ్యాజా న్మాం తర్పయిత్వా జలైశ్చ। దేయంచాన్నం ద్విజవర్యే గుణాఢ్యే ౩౮
ముక్తో ఽ యోనేష్యామి విష్ణోఃపదంచ॥

తా॥ మరియు నీతండ్రిని నరకరాత్రికసునందు జూచితిననియు నూర్ధ్వలోకమును బొందలేదనియు, బూరుగవృక్షముక్రింద నుండెననియు, తనమాంసమును తానే భక్షింపుచుండెననియు, అట్టి నీతండ్రి ముక్తినిపొందుటకు వైశాఖమాసములో ప్రాతఃకాలమునందు స్నానముజేసి నిష్కల్మషమనస్సుగలవాడవై విష్ణుమూర్తిని పూజించి జలముచే నాకొఱకు పితృతర్పణముజేసి సర్వగుణసంపన్నుడగు బ్రాహ్మణునకన్నదానముజేసినయెడల నేను ముక్తుడనై నానిమధ్యాంతరహితుండైన విష్ణువు యొక్క స్థానమునుబొందగలనని నాకు చెప్పెను.

శ్లో॥ ఇత్థంప్రోక్తం త్వత్పురస్తాద్వదేతి దయాచైషా మత్కృతే నాత్రశంకా। భద్రంభూయా త్సర్వతో మంగళంతే శ్రుత్వాచాహం భాషితంమే పితుశ్చ। దుఃఖార్తఃకాయం దండవత్పాతయిత్వా భృశార్తోహం పాదయోర్భూరికాలం। నిందన్నిందర్భార్యహం బాష్పనేత్రః పుత్రోహం తే తాతదైవాగతోహమ్॥ ౪౦

తా॥ ఈప్రకారముగా నీయెదుట చెప్పిన వృత్తాంతమునంతయు నాయందు దయయుంచి చెప్పవలయును. ఇందువిషయమై సందేహింపవలదు. నీకు సర్వకాలములయందు శుభమగునని చెప్పిన మాతండ్రిమాటలను విని విచారముగలవాడనైనా యనయొక్క పాదములయందు సాష్టాంగముగా పడి విశేషదుఃఖముగలవాడనై చాలా కాలమువఱకు లేవక తనను నిందించుకొనుచు కండ్లనుండి బాష్పములను విడుచుచు ఓతండ్రీ! నేను నీపుత్రుడను. దైవవశమువలన నేనిచ్చటకు వచ్చితిని.

శ్లో॥ కర్మభ్రష్టోభూసురాణాంవినింద్యో నాభూద్యన్మాత్సైకశ మోక్షః పితౄణాం। ఆఖ్యాహిత్వం కర్మణా కేన ముక్తో భవితావై తత్కరోమి ద్విజేంద్ర॥ ౪౧

తా॥ ఓబ్రాహ్మణశ్రేష్ఠుడా! ఏకర్మముచేసిన పితృదేవతలకు మోక్షముకలుగ నేరదో అట్టి భ్రష్టకర్మమునుచేసినను బ్రాహ్మణులకు నింద్యమేగాని యోగ్యతకాదు.

కాఁబట్టి యేకర్మము జేసిన నీవు ముక్తిని జెందెదవో అట్టి కర్మమును జెప్పినయెడల చేసెదనని కుమారుఁడు చెప్పెను.

శ్లో॥ తతః పాప్రిహ ప్రీత సర్వాంతరాత్మా యాత్రాంశ్చ కృత్వా శీఘ్రమాగత్య గేహం । ప్రాప్తే మాసే మేషసంస్థేచ భానౌ నివేద్యాన్నం విష్ణవే త్వంగుణాఢ్య ।౪౩॥ దానం దేహి ద్విజవర్యాయ మహాత్మన్ తస్మాన్మోక్షో భవితాసాన్వయస్య ॥

తా॥ ఈప్రకారముగా శ్రుతదేవుండగు తన కుమారుండు యిచ్చటికి దైవవశమున వచ్చుటచే సంతోషయుక్తమైన యాత్మతోడై యిట్లనియె ఓకుమారుఁడా! నీవు యాత్రలను సేవించి శీఘ్రముగా నింటికివచ్చి సూర్యుఁడు మేషరాశియందు ప్రవేశించినప్పుడు విష్ణువునకు నన్నమును నివేదనముజేసి మహానుభావుండగు బ్రాహ్మణునకు నన్నదానము జేసినయెడల అట్టివానియొక్క యావత్తువంశము తరించి మోక్షమును బొందుచున్నాఁడు.

శ్లో॥ పిత్రాదిష్టః కృతయాత్రః స్వగేహే ప్రాప్యాకర్షం మాధవేచాన్నదానమ్ ॥తస్మాన్ముక్తో మత్పితా మాం సమేత్య ధ్యానారూఢో హ్యభినం ద్యాశిషాచ । గతో లోకం శ్రీపతేర్దుర్విభావ్యం యస్మిన్గత్వా ననివర్తంతిభూయః ॥ ౪౪

తా॥ ఈప్రకారము నా తండ్రిచే నాజ్ఞాపింపఁబడి తీర్థయాత్రలను సేవించి తిరిగి నాగృహమునకు వచ్చి వైశాఖమాసములో నన్నదానమును జేసితిని. అందువలన నాతండ్రి పిశాచశరీరమునుండి విడువఁబడి నావద్దకువచ్చి నన్ను కొనియాడియాశీర్వదించి దివ్యవిమానము నెక్కి యేవిష్ణులోకమునుబొంది తిరిగి జన్మమునుబొందరో అట్టి దుర్లభమైన విష్ణులోకమునుబొందెను.

శ్లో॥ తస్మాద్దానం సర్వశాస్త్రేషు చోక్తం తుభ్యం ప్రోక్తం ధర్మసారం సధర్మ్యం । కిమన్యత్తే శ్రోతు మిచ్ఛా వదస్వ శ్రుత్వా సర్వంతే వదామీతిసత్యమ్ ॥

తా॥ ఓరాజా! అటువంటి విశేషఫలము కలదికాఁబట్టి ధర్మములలో శ్రేష్ఠమైనదియు, ధర్మయుక్తమైనదియు సమస్త శాస్త్రములలో జెప్పఁబడిన యన్నదాన మాహాత్మ్యమును నీకొఱకు జెప్పితిని. తిరిగి నీవు దేనిని వినవలయు ననుకొంటివో దానిని చెప్పితివేని యాధర్మములనన్నియు నీకు నిశ్చయముగా చెప్పుచున్నాను.

ఇతిస్కాందే నారదాంబరీషసంవాదే

ఇతి శ్రీపాంచరాత్రే ... సప్తమోధ్యాయ సంపూర్ణః

మైథిలః శ్లో॥ ఇక్ష్వాకున్నిక్ష్వాకుతనయో జలాదానాచ్చ చాతకః ।
త్రీన్వారమభవత్పశ్చాన్నగ్రహే గృహగోధికా ॥ ౧

తా॥ మిథిలాధిపతియగు శ్రుతకీర్తి చెప్పుచున్నాడు. ఓ బ్రాహ్మణుండా! ఇక్ష్వాకువంశస్థుడైన హేమాంగ మహారాజు జలదానమును జేయక పోవుటవలన మూడుజన్మములవరకు చాతకపక్షిగా జన్మించి యనంతరము బల్లియైపుట్టి నాగృహమునందే యుండెను.

శ్లో॥ కర్మానుగుణ మేతద్ధి యుక్తంతస్య కృతాత్మనః ।
సతాముసేవనాత్తస్య గృధ్రత్వం సారమేయతా ॥
సప్తవారమితిప్రోక్తం తన్మేభాతిచనోచితమ్ ॥ ౨

తా॥ పుణ్యమును జేయునట్టి యా హేమాంగదునకు కర్మానుసారముగా జాతకాదిజన్మంబులు రావచ్చునుగాని సత్పురుషులను సేవించుటలేని హేతువుచే వానికి గృధ్రజన్మ మనంతరము యేడుపర్యాయములు శునకజన్మములుసంభవించుట యుచితమైనదిగా నాకు దోచలేదు.

శ్లో॥ సంతోనదూషితాస్తేన నతథా కృపణాఅపి ।
తస్మాదసేవినస్తస్య ఫలాభావో భవేద్ధ్రువమ్ ॥
నానర్థకరణాభావాదిదంహి పరపీడనమ్ ॥
అనిమిత్తమిదంకస్మాత్తస్య యోనిత్వమవాప్తవాన్ ।
తదేతత్సంశయంఛింధి శిష్యస్యాత్మనియస్య తే ॥ ౩

తా॥ ఎందువలననగా నా హేమాంగమహారాజు సత్పురుషులను పూజించలేదుగాని వారిని దూషించలేదుగదా. అటులగానే దుష్టులనైనను దూషింపలేదు. కాబట్టి సేవింప పోవుటచే పుణ్యఫలము లేకపోవచ్చును. పరులకు బాధలు పొందునటువంటివి కలిగించినయెడల దుర్గతి రావచ్చును. అట్టి దుర్గతికారణము లేకపోయినను నిష్కారణముగా శునకాదిజన్మంబు లీరాజున కెట్లు సంభవించెనో యని నామనస్సు సందేహపడుచున్నది. కాబట్టి మీకు శిష్యుండనగు నామనస్సునందుండు సందేహమును నివర్తింపజేయుము.

శ్లో॥ ఇతిరాజ్ఞాసుసంపృష్టః శ్రుతదేవోమహాయశాః ।
భాషసాన్వితిసంభావ్య వచోవ్యాహర్తుమాదదే ॥ ౪

తా॥ ఈప్రకారము శ్రుతకీర్తి యను రాజు సౌమ్యముగా ప్రశ్న జేయగా,

విశేషకీర్తిగల యా శ్రుతదేవుండను బ్రాహ్మణుడు విని సంతసించి యో రాజా! వు చక్కగా ప్రశ్న చేసితివని కొనియాడి తాను చెప్పనారంభించెను.

శ్రుతదేవః॥ శ్లో॥ శృణు రాజన్ ప్రవక్ష్యామి యత్ప్రృష్టంతు త్వయానఘ । శివాయైచ శివేనోక్తం కైలాసశిఖరేఽమలే ॥ ౭

తా॥ ఓ రాజా! నీవు దేనినడిగితివో దానిని నే జెప్పుచున్నాను వినుమని పుణ్యకరమైన కైలాసపర్వతమందు నివసించియుండి సాంబమూర్తి పార్వతీదేవితో జెప్పిన రీతిగా జెప్ప నారంభించెను.

శ్లో॥ సృష్ట్వేమాన్సకలాన్ లోకా న్పశ్చాత్తేషామవస్థితిం ।
ఆముష్మికీమైహికీంచ ద్వివిధాంపర్యకల్పయత్ ॥ ౮

తా॥ భగవంతుడు సమస్తలోకములను సృజించి పిమ్మట వానియొక్క స్థితిని ఇహలోక సంబంధమైనదనియు. పరలోకసంబంధమైనదనియు రెండువిధములుగా నేర్పఱచెను.

శ్లో॥ హేతుత్రయంచ ప్రత్యేకం భూతస్థిత్యై మహాప్రభుః ।
జలసేవాన్న సేవాచ సేవాచైవౌషధస్యచ ॥ ౯

తా॥ ప్రభువగు భగవంతుడు సమస్త ప్రాణులకీ నిపంగలుగుటకు త్రాగుటకు జలమును, తినుటకు అన్నమును, రోగముసంభవించినప్పుడు ఔషధము పుచ్చుకొనుట యని మూడుకారణముల నేర్పఱచెను,

శ్లో॥ యథాప తేమహాభాగ హ్యైహికస్థితి హేతవః ।
ఏవమాముష్మికే రాజన్ త్రయఏవోత్తా శ్రుతౌ ॥
సాధుసేవా విష్ణుసేవా సేవాధర్మపథస్యచ ।
పురాసంపాదితాహ్యేతే పరలోకస్య హేతవః ॥ ౧౧

తా॥ ఓ రాజా! ఈ లోకస్థితినిగుఱించి యేవిధముగా మూడుకారణములేర్పడి యున్నవో ఆవిధముగానే పరలోకగతినిగుఱించి సత్పురుషులను సేవించుటయనియు, విష్ణుమూర్తిని సేవించుటయనియు, ధర్మమార్గము నాచరించుటయనియు మూడు కారణములను పూర్వమందు భగవంతుడేర్పఱచినట్లుగా శ్రుతియందు జెప్పఁబడుచున్నది.

శ్లో॥ గృహేసంపాదితంయద్వ త్పాథేయంపథగౌ యథా ।
ఐహికాహేతవో రాజన్ సద్యస్సంపాదితాస్తదాః ॥ ౧౨

తా॥ గృహమందుండి సంపాదించిన పదార్థమును మార్గమున ప్రయాణముజేయు

నష్టః కేవలము పాటకత్వము మనగా తీసికొని వెళ్ళును గదా అతీరుగానే ఓరాజా! ఇహలోకమునందు ఇక్కడ సంపాదించిన ప్రయోజనములు పరలోకమునుగురించియూ కారణము లగుచున్నవి.

శ్లో॥ కించేష్టమపిసాధూనాం మనసోయదిదుస్సహం ।
కుతశ్చిత్కారణాద్రాజన్ తచ్చానర్థాయకల్పతే ॥ ౧౩

తా॥ ఓరాజా! ఒకానొక కార్యము కొందఱికి కిష్టమైనప్పటికి సాధువులకు నయిష్టమైనయెడల నట్టికార్యమొకానొక కారణమువలన తనకు ననర్థము గలిగించునదియే యగుచున్నది.

శ్లో॥ అప్రియంకిమువక్తవ్యం దుఃఖహేతురితిస్ఫుటమ్ ॥ ౧౪

తా॥ అయిష్టకార్యమునే చేసినయెడల దుఃఖమునకు కారణమని చెప్పవలసినదియే లేదు. (అనగా ముఖ్యముగా దుఃఖమును గలిగించును)

శ్లో॥ అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనం ।
పాపఘ్నంమహదాశ్చర్యం శ్రుణ్వతాంరోమహర్షణమ్ ॥ ౧౫

తా॥ దీనినిగురించి పాపమును పోగొట్టునదియు, వినువారికి నాశ్చర్యము కలిగించునదియు, ఆనందముచే పులకాంకురమును జేయునదియు నగు పూర్వ చరిత్రమును దృష్టాంతముగా జెప్పుచున్నాను.

శ్లో॥ యజ్ఞదీక్షాముపగతః పురాదక్షఃప్రజాపతిః ।
ఆహ్వానార్థంభూతపతే రగమద్రజతాచలమ్ ॥ ౧౬

తా॥ పూర్వకాలమందు దక్షప్రజాపతి యజ్ఞమును జేయదలంచి తనయల్లుండగు సాంబమూర్తిని పిలుచుటకొఱకు కైలాసమునకు వెడలెను.

శ్లో॥ తందృష్ట్వానోత్థితశ్శంభు స్తస్మైవహితకామ్యయా ।
సర్వామరగురుశ్చాహం ఛందోగమ్యస్సనాతనః ।
భృత్యాహితేబలిహారా శ్చంద్రేంద్రాద్యాస్సురేశ్వరాః ॥ ౧౭

తా॥ అప్పుడు సాంబమూర్తి తాను సమస్తదేవతలకు పూజ్యుఁడననియు, వేదములచే నిర్ధారణచేయబడువాఁడననియు, సమస్తభూతములకంటె ప్రాచీనుండననియు, చంద్రుఁడు ఇంద్రుఁడు మొదలగు సమస్తదేవతలు తనకు కానుకలు తెచ్చి యిచ్చునట్టి భృత్యులు కాబట్టి అట్టివారు వచ్చినయెడల తాను లేచి మర్యాదచేయ నవసరము లేదనియు ననియెడి మంచియుద్దేశ్యముతో దక్షప్రజాపతి రాఁగానే ఆయన మేలుకొఱకు లేచి మర్యాద జేయలేదు.

శ్లో॥ స్వామిభృత్యాయనో త్తిష్ఠే త్స్వభార్యాయైపతి స్తథా।
గురుశ్శిష్యాయనో త్తిష్ఠే దితిశాస్త్రవిదాంమతమ్॥ ౧౮

తా॥ భృత్యుఁడు వచ్చెనేని ప్రభువు లేవకూడదు. భార్య వచ్చినయెడల పెనిమిటి లేవకూడదు. శిష్యుఁడువచ్చిన గురువు లేవకూడదు అని శాస్త్రముల దెలిసినవారి మతమైయున్నది.

శ్లో॥ నసంబంధోగురుత్వేచ కారణంత్వితినైఃశ్రుతిః॥ ౧౯

తా॥ అయితే దక్షుఁడు మామగారు, సాంబమూర్తి యల్లుఁడుగనుక మామగారియందు పూజ్యత యుండును. కాఁబట్టి లేవవలయునని ప్రశ్న జేసితిరేని చెప్పుచున్నాఁడు. పూజించుటయందు చుట్టరికము కారణముగాదని శ్రుతులు చెప్పుచున్నవి.

శ్లో॥ బలంజ్ఞానంతపశ్శాంతి ర్యత్రచైవాధికంభవేత్।
నగురుశ్చేతరేషాంచ నీచాఃఈయుశ్చ ప్రేష్యతామ్॥ ౨౦

తా॥ బలము, జ్ఞానము, తపస్సు, ఓర్పు మొదలగునవి యెవనియం దధికముగానుండునో వాఁ డితరులకు గురువనఁదగును. తక్కువవారు యెక్కువవారిచే నియోగింపఁబడుదురు.

శ్లో॥ ఉత్తిష్ఠంతిచస్వామ్యాద్యా భృత్యాదీన్యదిచాగ్రహాత్।
ఆయుర్విత్తంయశ స్తేషాం సద్యోనశ్యతిసంతతిః॥ ౨౧

తా॥ ప్రభువు, పెనిమిటి, గురువు మొదలగువారు భృత్యుండు భార్య, శిష్యుడు మొదలగు వారినిగూర్చి కోపము మొదలగు నానాక కారణముచే లేచిరేని భృత్యుఁడు మొదలగువారియొక్క ఆయుస్సు ఐశ్వర్యము, కీర్తి, సంపత్తు మొదలగునవి నశించిపోవును. కాఁబట్టి తనకంటె తక్కువవారినిగూర్చి యెక్కువవారు లేవగూడదు.

శ్లో॥ తస్మాదహంతునో త్తిష్ఠే ప్రియో౽యంశ్వశురోమమ।
ఇతితస్యహితాన్వేషీ నోచ్చచాలాసనాద్విభుః।
నోత్థితంతుమృడంద్పష్ట్వా కుపితోభూత్ప్రజాపతిః॥ ౨౨

తా॥ ఆకారణమువలన నాకుమామగారైనను దక్షునిగురించి నేను లేవగూడదు. లేచినయెడల ఆయనసంపత్తు హరింతును. అను యూహచే సాంబమూర్తి సింహాసనమునుండి లేవలేదు, అప్పుడు దక్షప్రజాపతి తాను వచ్చియుండఁగా తనకు నల్లుఁడైనగుండి సాంబమూర్తి లేచినవాఁడుగాఁడని కోపముగలవాఁడాయెను.

శ్లో॥ అనిందద్భహుధా తస్య పురతో గిరిజాపతేః ।
అహోదర్వమహోదర్పం దరిద్రస్యాక్యతాత్మనః ॥ ౨౩

తా॥ అప్పుడు దక్షప్రజాపతి సాంబమూర్తి యెదుటనే ముందు జెప్పఁబోవు విధమున విశేషముగా నిందించెను. అది యెట్లనంగా దరిద్రుండును, దుర్మార్గుఁడునగు యీతనికి యెంతగర్వము కలిగినది? ఎంత యాశ్చర్యము!

శ్లో॥ యస్యవిత్తంబహువయో వృషశ్చర్మావశేషితః ।
అతఏవ కపాలాస్థి ధరః పాషండగోచరః॥ ౨౪

తా॥ ఇతనియొక్క భాగ్యమును విచారించితిమేని యెక్కటకు తగిన వాహనములేక చర్మావశిష్టమైన మిక్కిలి ముసలియెద్దు నెక్కెడివాఁడు. అటువంటి దరిద్రుఁడుగనుకనే యెముకలను తలపుర్రెలను ధరించువాఁడు. మఱియు వేదబాహ్యులచే నారాధింపఁబడువాఁడునై యున్నాఁడు.

శ్లో॥ వృథాహంకారిణోదైవం కుతోదాస్యతిమంగళం ।
లోకేకృత్యేనచర్మాణి శుచీనీతివిదోవిదుః ॥
ధత్తేదరిద్రశ్శీతార్తోఽపవిత్రంచగజాజినం ।
వేశ్మశ్మశానంయస్యాస్యా ద్భుజగాఃకిలభూషణమ్ ॥ ౨౬

తా॥ వ్యర్థముగా నహంకారిగా నుండువానికి భగవంతుఁ డెట్లు శుభములను కలుగజేయును? లోకములో నే కార్యమునందైనను చర్మములను ధరించుట శుచిగాదని నీతినెఱిఁగినవారెఱుంగుదురు. లేక దరిద్రుఁడుగాని, చలిచే పీడింపఁబడువాఁడుగాని అపవిత్రమైన గజచర్మమును ధరించుచున్నాఁడు. ఇఁక ఇల్లుచూతుమనిన శ్మశానములో నివసించుచుండును. పాములను కిరీటము మొదలగు నాభరణములనుగా ధరించుచుండును.

శ్లో॥ నధీరతాపిచజ్ఞానం వృకాత్తస్మాత్పలాయితః ॥
భూతప్రేతపిశాచాది దుర్జనైస్సంగతోఽనిశమ్ ॥ ౨౭

తా॥ ధైర్యమువిషయ మాలోచించిన యొకప్పుడు తోడేలును జూచి పారిపోయెను. సహవాస మెట్టిదనిన భూతములు ప్రేతములు పిశాచములు మొదలగు దుర్మార్గులతో సహవాస మెల్లప్పుడు జేయుచుండెడివాఁడు.

శ్లో॥ నకులంగోత్రయతేక్వాపి నాఽసావైసాధుసంమతః ॥

తా॥ ఎక్కడ విచారించిన నీతనికి కులగోత్రములే లేవు. ఇతని ప్రవర్తనను విచారించిన సత్పురుషులెవరు నీతని మెచ్చరు.

శ్లో॥ వృథావిజృంభిదః పూర్వం నారదేన దురాత్మనా ।
యేనాహంబోధితః ప్రాదాం కన్యాంచైతాంసతీంమమ ॥

తా॥ పూర్వమందు దుర్మార్గుండగు నారదుండు వచ్చి సాంబమూర్తి మహా గొప్పవాఁడు. మహామంచివాఁడు. అని వ్యర్థమైన పొగడ్తలను నాతో జెప్పఁగా వానిమాటలను నమ్మి యితనికి నాకుమార్తెయగు సతీదేవి నిచ్చి వివాహము జేసితిని.

శ్లో॥ వృథర్ధర్మగతాచైషా సుఖంవసతు తద్గృహే ॥

తా॥ ధర్మానుకూలియగు సతీదేవియు సాంబమూర్తి యొక్క గృహమునందే యుండి పెనిమిటిని సేవించుచు సుఖముగా నుండుగాక.

శ్లో॥ నాస్మాభిశ్లాఘనీయో౽సౌ మత్సుతాపికదాచన ।
యథాకులాలకలశ శ్చండాలస్యవశంగతః ॥ 30

తా॥ మాబోటివారికి నితఁడు కొనియాడదగినవాఁడు కాఁడు. కుమ్మరవాని దగ్గఱ నుండినప్పుడు కలశము పవిత్రమైనను మాలవాఁడు తాకినపిమ్మట మన కెట్లు స్పృశింపఁదగినది కాదో ఆప్రకారముగానే నాకుమార్తెయు స్వతస్సిద్ధముగా యోగ్యురాలయినను యీదుర్మార్గున కిచ్చుటచేత నయోగ్యురాలాయెను.

శ్లో॥ ఇతిదక్షోవిమూఢాత్మా వ్యుమాంనాహుయతంమృడం ।
బహుధాతం వినిర్భర్త్స్య తూష్ణీమేవగృహం యయౌ ॥ 31

తా॥ ఈప్రకారముగా మూఢుఁడగు దక్షప్రజాపతి అనేకవిధములుగా సాంబమూర్తిని నిందించి యల్లుని కూతురిని పిలువక నూరకయే యింటికివెళ్ళెను.

శ్లో॥ యజ్ఞవాటం తతోగత్వా ఋత్విగ్భిర్మునిభిస్సహ ।
ఈజేయజ్ఞవిధానేన నిందన్నేవమహాప్రభుమ్ ॥ 32

తా॥ అనంతరము యజ్ఞముజేయు ప్రదేశమునకు వెళ్ళి ఋత్విక్కులు మునీశ్వరులు మొదలగువారితో గూడినవాఁడై యీశ్వరుఁడగు సాంబమూర్తిని నిందించుచు యజ్ఞమును చేయవలసినవిధిగా జేయుచుండెను.

శ్లో॥ బ్రహ్మావిష్ణూవిహాయైన సర్వేదేవాస్సమాగతాః ।
సిద్ధచారణగంధర్వా యక్షరాక్షసకిన్నరాః ॥ 33

తా॥ ఆయజ్ఞప్రదేశమునకు బ్రహ్మ విష్ణువు లిద్దఱుతప్ప మినహిన సిద్ధులు చారణులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, కిన్నరులు వీరు వారని జెప్పనేల సమస్త దేవతలు వచ్చిరి.

శ్లో॥ తదాదేవీసతీప్రాప్తా స్త్రీచాంచల్యాత్ప్రలోభితా ।
ఉత్సుకాచోత్సవంద్రష్టుం బంధూంస్తత్రసమాగతాన్॥ ౩౪

తా. అప్పుడు సౌభాగ్యశాలి యగు పార్వతీదేవి తండ్రి పిలువకపోయినను స్త్రీ సహజమైన చాంచల్యము గలదై యజ్ఞమహోత్సవమును, యజ్ఞమునకువచ్చిన బంధువులను చూచుటకు కోరికగలదాయెను.

శ్లో॥ నివార్యమాణారుద్రేణ తరలా స్త్రీస్వభావతః ।
ప్రత్యుక్త్వాపిపునశ్చైవ గంతవ్యమితినిశ్చితా ॥ ౩౫

తా॥ సాంబమూర్తి అనేకపర్యాయములు వెళ్ళవద్దని చెప్పినప్పటికి వానిమాటలకన్నిటికిని సమాధానము చెప్పి స్త్రీ స్వభావముచే చాపలము గలదియై వెళ్ళుటకొఱకు తిరిగి నిశ్చయించుకొనెను.

శ్లో॥ సనిందతి సభామధ్యే సదామాం వరవర్ణిని ।
తచ్ఛ్రావ్యాంచత్వాంశ్రుత్వా కాయంసత్యంజహాసివై ॥
అసహ్యమపిసోఢవ్యం త్వయాపిగృహమిచ్ఛతా ।
మయా యథాకృతందేవి తథాత్వం నైవశక్ష్యసే ॥
తస్మాన్నాగచ్ఛశాలాంవై నశుభంతుభవేద్ధ్రువం ।
ఇత్యేవంబోధితా దేవి చాపల్యపునరాగమత్ ॥ ౩౬

తా॥ అప్పుడు సాంబమూర్తి యిట్లు బోధించుచున్నాడు. ఓ పార్వతీ! నీవు యజ్ఞప్రదేశమునకు వెళ్ళగానే ఆ సభలో దక్షుడు నన్ను విశేషముగా నిందించును. వినశక్యముగాని యాదూషణములను విని నీవు శరీరమును విడిచిపెట్టగలవు. ఇప్పుడు కష్టమైనప్పటికిని గృహస్థాశ్రమధర్మము నాలోచించి సహించవలయును. ఇట్లు దక్షుడు నాయెదుట నన్ను దూషించినప్పుడు సహించితిని. అట్లు నీవు యోర్చియుండలేవు. కాబట్టి నీవు సమస్తవిధములచేతను యజ్ఞప్రదేశమునకు వెళ్ళుట యుచితము కాదు. అట్లు వెళ్ళితివేని నీకు శుభముగలుగదు. అని యీ ప్రకారముగా సాంబమూర్తి యెన్నివిధముల బోధించినను వినక యా పార్వతీదేవి స్త్రీ స్వభావముచే యజ్ఞమునుజూడ వాంఛగలదియై యుండెను.

శ్లో॥ నిశ్చక్రామసతీగేహా దేకాకీ పాదచారిణీ ।
తాందృష్ట్వావృషభస్తూర్ణం పృష్ఠే దేవీమువాహసః ॥ ౩౭

తా॥ అప్పుడు పార్వతీదేవి తానొక్కతెయే బయలుదేరి నడచివెళ్ళుచుండగా

నాపార్వతీదేవిని చూచి వృషభవాహనము వచ్చి తన వీపుమీద పార్వతీదేవి నెక్కించుకొని వెళ్ళుచుండెను.

శ్లో॥ కోటిశోభూతసంఘాశ్చ వ్యానుజగ్ముస్సతీంతదా ।
యజ్ఞవాటంతు సాగత్వా సతీ నిశ్శాలాంయయావపురా ॥ ౨౦

తా॥ పిమ్మట సాంబమూర్తికి ననుచరులగు భూతసమూహములుగూడ బయలుదేరి పార్వతీదేవికి సహాయముగా వెళ్ళినవి. ఇట్లు పార్వతీదేవి భూతసమూహములతోగూడ బయలుదేరి యజ్ఞప్రదేశమునకు వెళ్ళి భూతసమూహములను బయట నిలిపి తాను ముందుగా యజ్ఞముసజేయు స్థలమునకు వెళ్ళినది.

శ్లో॥ తూష్ణీమాసన్సతీందృష్ట్వా ఖేదాత్తస్మాద్వినిర్గతా ।
పతివాక్యంతుసంస్మృత్య జగామోత్తరవేదికామ్ ॥ ౨౧

తా॥ అట్లువెళ్ళగా నక్కడనుండెడి బంధువులు మొదలగువారుచూచి మర్యాదనుజేయక నూరకుండిరి. అందువలన విచారముగలదియై పెనిమిటిచెప్పిన హితమును వినకపోతినని తలంచుచు తండ్రివద్దకు వెళ్ళినయెడల ఆయన యేమైనను గౌరవించునను భావముతో ఉత్తరవేదికయను హోమప్రదేశమునకు వెళ్ళెను.

శ్లో॥ పితాసభ్యాశ్చ తాందృష్ట్వా స్థితాస్తూష్ణీం హతాశిషః ।
సారుద్రాహుతిపర్యంతం పశ్యతీపితృచేష్టితమ్ ॥
త్యక్త్వారుద్రంచజుహ్వాం మువాచాశ్రుకులేక్షణా ॥

తా॥ అప్పుడు నిర్భాగ్యులగు నామె తండ్రియు నక్కడనుండు సభ్యులును ఆమెనుజూచి యూరకుండిరి. ఆపార్వతీదేవియు రుద్రునికి నివ్వతగిన యాహుతి వచ్చువఱకు తనతండ్రి నడవడి యెట్లుండునోయని చూచుచుండెను. పిమ్మట హోమము లన్నియును జేయుచు రుద్రాహుతిమాత్రము విడిచి మిగిలిన హోమములను జేయుటం జూచి విచారముగలదియై నేత్రములందు కన్నీరువ్యాపించియుండ నిట్లు పలుకుచున్నది.

శ్లో॥ మహాత్మల్లంఘనంపుంసాం నశ్రేయసేభవేత్ ॥
లోకకర్తా లోకభర్తా సర్వేషాం ప్రభురవ్యయః ।
ఏవంభూతస్యరుద్రస్య కథంనోదీయతేహవిః ॥ ౨౨

తా॥ ఓతండ్రీ ! మహాత్ములను తిరస్కరించినవారికి తలచుగా శుభము కలుగనేరదు. కాబట్టి లోకములను సృజించినవాడును, లోకములను పోషించు

నాఁడును, సమస్త ప్రాణులకు ప్రభువగు మహానుభావుఁడైన సాంబమూర్తి నెంగు వలన హవిస్సు నిచ్చితివి కావు!

శ్లో॥ జాతాంనకింతే దుర్బుద్ధిం హరంత్యన్యే సమాగతాః ।
నచేద్భృశామహాత్మనః కిమేషాంవిముఖోవిధిః ॥ ౨౫

తా॥ ఇటువంటి దుర్బుద్ధి నీకు పుట్టియుండఁగా తెలిసినవా రెవరైనను వచ్చి యిది నీకు తగినదికాదని చెప్పినవారలేరే? ఇక్కడుండు సభికులైనను చెప్పలేదా? వీరికి తెలియ దా? అని పార్వతీదేవి పలికెను.

శ్లో॥ ఇత్యేవంభాషమాణాంతాం పూషాదేవోజహాసహ ।
శ్మశ్రూణాంచాలనంచక్రేభృగుర్హ్రతనుభస్తథా ॥ ౨౬

తా॥ ఈప్రకారము పార్వతీదేవి పలికినదగుచుండఁగా పూషుఁడను సూర్యుఁడు నవ్వెను. భృగుమహాముని చెడుస్వభావంగలవాఁడై గడ్డమును మీసములను సవరించుకొనెను.

శ్లో॥ భుజపాదోరుకక్షాణాం స్ఫాలనంచక్రిరేపరే ।
బహుధానిందనం చక్రే తత్పితా హతభాగ్యవాన్ ॥ ౨౭

తా॥ మఱియు నితరమైన సభికులలో కొందఱు భుజములను చఱచువారును కొందఱు పాదములను చఱచువారును, కొందఱు చంకలు కొట్టుకొనువారునై యుండిరి. పార్వతీదేవి తండ్రియగు దక్షుఁడు కష్టమును బొందువాఁడుగనుక నేయనేకవిధములుగా నాపార్వతీదేవిని నిందించెను.

శ్లో॥ తచ్ఛ్రుత్వారుద్రభార్యాసా కోపాకులితమానసా ।
ప్రాయశ్చిత్తంశ్రుతేఃకర్తుం దేహాంతత్యాజసాసతీ ॥
హోమాగ్నౌవేదికామధ్యే సర్వేషామేవపశ్యతామ్ ।

తా॥ సాంబమూర్తియొక్క భార్యయగు పార్వతీదేవి దక్షుని దూషణలనువిని మిక్కిలి కోపముగల మనస్సుగలదియై తనపెనిమిటిని నిందించిన దక్షుని దూషణవాక్యములను వినినందుకు తన శరీరమును విడిచిపెట్టుటయే ప్రాయశ్చిత్త మనుకొని సభికులందఱును చూచుచుండఁగా హోమమును జేయుచుండెడి యగ్నిగుండములో బడి మృతి నొందెను.

శ్లో॥ హాహాకారోమహానాసీ ద్రుద్రదూతాః ప్రమథాద్రుతన్॥
ఆచఖ్యుస్తేవదేవాయ వత్తాంతమఖిలంతదా ॥

తా॥ ఇట్లు పార్వతీదేవి మృతినొందఁగా ప్రమథగణంబులు మిక్కిలి రోదనము జేయుచు శీఘ్రముగా సాంబమూర్తి యొద్దకు వెళ్ళి దేవతలకు దేవుండగు నా యీశ్వరునితో దక్షుని యజ్ఞప్రదేశమునందు జరిగిన వృత్తాంతమునంతయు జెప్పిరి.

శ్లో॥ తచ్ఛ్రుత్వాసహసోత్థాయ రుద్రఃకాలాంతకోపమః ।
జటాముత్పాట్యహస్తేన భూతలేతామతాడయత్ ॥

తా॥ ఇట్లు చెప్పిన ప్రమథగణవాక్యములను సాంబమూర్తి విని సంహారకాలము నందుండు యమునివలెనే భయంకరాకారుఁడై శీఘ్రముగా లేచి తన శిరస్సునం దుండు జటలలో నొకటి పెరికి దానిని నేలమీఁద కొట్టెను.

శ్లో॥ తతోభవన్మహాకాయో వీరభద్రో మహాబలః ।
సహస్రబాహురభవ త్కాలాంతకసమప్రభః ॥
బద్ధాంజలిపుటోభూత్వా వ్యాజహారహరంతదా ॥ ౫౨

తా॥ అనంతరము పెద్దశరీరముగలవాఁడును, విశేషబలముగలవాఁడును, వేయి చేతులుగలవాఁడును, ప్రళయకాలమునితో సమానమైన కాంతిగలవాఁడు నగు వీరభద్రుఁడు పుట్టి దోసిలిపట్టుకొని సాంబమూర్తితో నిట్లుపలుకుచున్నాఁడు.

శ్లో॥ మత్సృష్టిస్తుయదర్థం తే తదర్థంమాంనియోజయ ।
ఇత్యుక్తఃప్రాహతంక్రుద్ధో ధూర్జటి స్తంపురస్థితమ్ ॥ ౫౩

తా॥ ఓస్వామీ! ఏకార్యమునిమిత్తము నన్ను సృజియించిరో అట్టికార్యము నడిపితి లేని చేయుమనఁగా రౌద్రాకారముతో నున్నట్టి యా సాంబమూర్తి తన యెదుటనున్నట్టి వీరభద్రునితో నిట్లు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ హనత్వందక్షకందక్షం యదర్థేమత్ప్రియాహతా ।
భూతసంఘాస్తుగచ్ఛంతు సహైతేనమహాబలాః ॥ ౫౪

తా॥ ఓవీరభద్రా! నాప్రియురాలైన పార్వతీదేవి యేదక్షునికారణమున మృతి నొందెనో అట్టి దక్షుని సంహరింపవలయును. విశేషబలముగల భూతసమూహము లను నీకు సహాయకారిగా రాగలవు.

శ్లో॥ ఇత్యాదిష్టాభగవతా యయుర్యజ్ఞసభాంతదా ।
జఘ్నుస్సర్వాన్మహావీరా న్దేవాసురనరాదికాన్ ॥ ౫౫

తా॥ ఈప్రకారముగా భగవంతుఁడగు సాంబమూర్తిచే నాజ్ఞాపింపఁబడి ప్రమథగణము లప్పుడు వీరభద్రసహితులై దక్షుఁడు యజ్ఞమును జేయు ప్రదేశమునకు

వెళ్ళి అక్కడనుండు దేవతలు, అసురులు, నరులు మొదలగువారిని మఱియు విశేష పరాక్రమముగల వారిని కొట్టెను.

శ్లో॥ పూష్ణశ్చ ప్రహసతో దంతాన్ జటాభారశ్చ బభంజహ ।
శ్మశ్రూణ్యుత్పాటయాంచక్రే భృగో స్తస్య దురాత్మనః ॥ ౫౬

తా॥ పూషుడను సూర్యుడు పూర్వము నవ్వుటవలన యాయన దంతములను పీకివేయ పడగొట్టెను. దుష్టుండగు భృగుమహర్షి గడ్డము మీసములను సవరించు కొనుటచే గడ్డము మీసములను పెరికివేసెను.

శ్లో॥ యస్యదాస్ఫాలితం ప్రాణాం తత్తచ్ఛిచ్ఛేదవీర్యవాన్ ।
తతో దక్షశిరోహంతుం బహుధోద్యోగం చకారహ ॥ ౫౭

తా॥ పార్వతీదేవి వెళ్ళినప్పుడు పూర్వము మొదట దేవతల చేసే యవయవము లను ఆక్షేపణ కలుగునట్లు కొనెనో, పరాక్రమవంతుండైన వీరభద్రుడు వారి వారి యంగములను కొట్టి పిమ్మట దక్షుని శిరసు ఖండించవలయునని విశేష ప్రయత్నములను జేసెను.

శ్లో॥ మునిమంత్రపరిగుప్తంతు నైవకృంతతి తద్బలం ।
హరోజ్ఞాత్వాతు చిచ్ఛేద స్వయమేత్య దురాత్మనః ॥ ౫౮

తా॥ మునీశ్వరుల మంత్రములచే రక్షింపబడినదై యెవరికో గట్టి దక్షుని శిరస్సును త్రుంచలేకపోయెను. అప్పుడు సాంబమూర్తి దక్షునిశిరస్సు నితడు త్రుంచలేడని తెలిసికొని తాను స్వయముగా వచ్చి యాదుర్మార్గుని యొక్క శిరస్సు త్రుంచివేసెను.

శ్లో॥ ఏవంమఖగతాన్ హత్వా సానుగస్స్వాలయం యయౌ ॥
హతావశిష్టాః కేచిత్తు బ్రహ్మాణం శరణం యయుః ॥ ౫౯

తా॥ ఈప్రకారముగా సాంబమూర్తి వీరభద్రుడు మొదలగువారు యజ్ఞప్రదేశమునందుండు దుర్మార్గులనందరిని ప్రమథగణసహితులై స్వస్థానమగు కైలాసమునకు వెళ్ళిరి. అంతట నక్కడ చంపబడగా మిగిలినవారు కొందఱు బ్రహ్మదగ్గఱకు వెళ్ళి రక్షింపుమని వేడుకొనిరి.

శ్లో॥ తైరన్వితో యయౌ బ్రహ్మ కైలాసంతు శివాలయం ।
తతో రుద్రం సాంత్వయిత్వా వచోభిర్వివిధైరపి ॥
తేనైవసహితః ప్రాగాద్యజ్ఞవాటం మహాప్రభుః ।
తేనైవోజ్జీవయామాస సర్వాన్యజ్ఞసభాగతాన్ ॥ ౬౦

తా॥ అప్పుడు బ్రహ్మదేవుండు ఆదేవతలతోఁగూడ శివునిలోకమగు కైలాసమునకు వెళ్లి యనేక ప్రియవాక్యములను జెప్పి సాంబమూర్తిని శాంతపఱచి యాసాంబమూర్తిసహితముగా దక్షుని యజ్ఞప్రదేశమునకువెళ్లి అక్కడ మృతి నొందిన వారినందఱిని యాసాంబమూర్తి చేఁబ్రతికింపజేసెను.

శ్లో॥ ఖ్యాత్యైప్రాదాదజముఖం దక్షస్యతుతదాశివః ।
అజశ్మశ్రూణ్యదాచ్ఛంభు ర్భృగవేతుమహాత్మనే ॥ ౬౨

తా॥ సాంబమూర్తిలోకములో ప్రసిద్ధిగా నుండుకొఱకు మేకయొక్క శిరస్సునుదెచ్చి యతికించి దక్షుని బ్రతికించెను. మేకయొక్క గడ్డమును దెచ్చి మహానుభావుండగు భృగువునకిచ్చెను.

శ్లో॥ పూష్ణశ్చదంతాన్నప్రాదా త్పిష్టాదంచచకారహ ।
తదంగానాంవ్యతికరం కేషాంచిదపివైశివః ॥ ౬౩

తా॥ పూష్ణుండనువానికి దంతములనియ్యక పిండిమాత్రమే తినునట్లుగా జేసెను. మఱియు నెవరెవరికి నేయే యవయవములు పోయెనో ఆయా యవయవములనిచ్చెను. కొందఱికి వ్యతిరేకముగా నిచ్చెను.

శ్లో॥ శివమాపృశ్చ్యతేసర్వే బ్రహ్మణాచశివేనచ ।
పునఃప్రవర్తితోయజ్ఞో యథాపూర్వంమహాత్మనః ॥ ౬౪

తా॥ ఆబ్రహ్మదేవునిచేతను శివునిచేతను వారందఱు మేలుపొంది పూర్వమందెట్లు యజ్ఞమునుజేయుచుండిరో ఆరీతిగా తిఱిగి యజ్ఞమునుజేయ ప్రారంభించిరి.

శ్లో॥ యజ్ఞాన్తేసర్వదేవాశ్చ జగ్ముస్తేస్వంస్వమాలయం ।
నైష్ఠికంబ్రహ్మచర్యంతు కృత్వారుద్రోమహాతపాః ।
తేపేగంగాతటేరుద్రః పున్నాగతరుమూలతః ॥ ౬౫

తా॥ అప్పుడా దేవతలందఱు యజ్ఞమును సంపూర్తినొందించి యెవరిగృహములకు వారు వెళ్ళిరి. అనంతరము సాంబమూర్తియు భార్యావియోగముచే గృహమునందుండుట మాని నిష్ఠతో బ్రహ్మచర్యము నవలంబించి గంగానదీ సమీపమందు పున్నాగవృక్షముక్రింద తపస్సు జేయుచుండెను.

శ్లో॥ దక్షాత్మజాసతీదేవీ త్యక్తదేహాపతివ్రతా ।
జజ్ఞేహిమాద్రేర్మేనకాయాం వవృధేతస్యవేశ్మని ॥ ౬౬

తా॥ అనంతరము దక్షునికుమార్తెయు సాంబమూర్తిభార్యయు పతివ్రతయు

నగు సతీదేవియు దేహత్యాగముజేసిన పిమ్మట హిమవంతునివలన మేనకయందు జని యించి ఆ హిమవంతునయొక్క గృహమునందే పెరుగుచుండెను.

శ్లో॥ ఏతస్మిన్నేవకాలేతు తారకాఖ్యోమహాసురః । సుతీవ్రతపసా
రాధ్య బ్రహ్మాణంపరమేష్ఠినం । అవధ్యత్వంవరంవవ్రే దేవాసుర
నరోరగైః ॥ ఆయుధైరస్త్రసంఘైశ్చ సర్వైరేవమహాబలైః ।
సాంబపుత్రంవినాదైత్యో హ్యవధ్యస్సకలైరపి ॥ ౧౯

తా॥ ఇట్టిసమయమునందు తారకుఁడను గొప్పరాక్షసుఁడు తీక్ష్ణమైన తపస్సును జేసి సృష్టికర్తయగు బ్రహ్మను మెప్పించి దేవతలు, అసురులు, నరులు, సర్పములు, ఆయుధములు, అస్త్రములు, మఱియు నితరమను గొప్పబలముగలవారు యీ మొద లగు వారచే తాను జంపఁబడకుండునట్లు వరమును కోరఁగా సాంబమూర్తి కుమారుని వలన తప్ప మఱియెవరివలనను నీవు జంపఁబడవనియెను.

శ్లో॥ ఇతితస్మైవరం దత్వా బ్రహ్మాలోకపితామహః । అపుత్రకత్వా
దపుత్రోత్వా దభార్యత్వాత్తథాస్త్వితి ॥ వరంగృహీత్వాస్వ
గృహం ప్రాప్యలోకానబాధత ॥ ౨౦

తా॥ ఈప్రకారము బ్రహ్మదేవుఁడు వరమీయఁగా సాంబమూర్తికి యిదివరకు సంతానమే లేదు. ఇఁకముందు కలుగుననుకొందు మనిన భార్యయు మృతి నొందెను. కాఁబట్టి అట్టిభయము తనకు లేదని యనుకొనినవాఁడై బ్రహ్మదేవుఁ డిచ్చినప్రకార ముగవరమునుగ్రహించి యింటికివెళ్ళి మూఁడులోకములను బాధింప మొదలు పెట్టెను.

శ్లో॥ దాసాదేవామార్జనాదౌ దాస్యోదేవ్యశ్చతద్గృహే ।
తత స్తత్తాడితాదేవా బ్రహ్మాణంశరణంయయుః ।
తైఃపీడాంజ్ఞాపితాం శ్రుత్వా వేధాఃప్రాహసురానిదమ్॥ ౨౧

తా॥ దేవతలను తనకు నౌకర్లుగను. వారిభార్యలను తన గృహమునందు కసువు నూడ్చుట మొదలగు పనులుచేసెడి దాసీలుగను నేర్పఱచి తనను ధిక్కరించినవారిని కొట్టుచు నిట్లు తారకాసురుఁడు బాధించుచుండఁగా, దేవతలు వానిబాధ కోర్వ జాలక సత్యలోకమునకు వెళ్ళి బ్రహ్మదేవునితో విన్నవింపఁగా వారి విన్నపమాల కించి బ్రహ్మదేవుండు దేవతలతో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ వరప్రదానకాలేహం రుద్రపుత్రంవినాసురాః ।
నాన్యైర్వధ్యఇతిప్రాదాం వరంతస్మైదురాత్మనే ॥ ౨౩

తా॥ ఓదేవతలారా! నేను దురాత్ముండగు తారకాసురునకు వరమిచ్చినప్పుడు

సాంబమూర్తియొక్క కుమారునివలనతప్ప మఱియొకరివలనను నీవు చంపబడవని వరమిచ్చితిని.

శ్లో॥ ప్రజాపతీరుద్రపత్నీ సతీత్యక్తకళేబరా ।
జాతాహిమవతః పుత్రీ పార్వతీతిచనామవిదుః ॥ ౨౮

తా॥ సాంబమూర్తి భార్యలేనివాడగుటచే సంతానము కలుగుటెట్లని ప్రశ్న జేసితివేని కారణమును జెప్పుచున్నాను. పూర్వము సాంబమూర్తి భార్యయగు సతీదేవి దక్షుని యజ్ఞకాలమునందు మృతినొందినదియై హిమవంతునకు కూతురుగా జనియించి పార్వతియను పేరుగలదియై యున్నది.

శ్లో॥ రుద్రోహిమవతఃపృష్ఠే తపశ్చరతిదుశ్చరం ।
యోజయధ్వంచపార్వత్యా రుద్రంలోకేశ్వరంప్రభుమ్ ॥ ౨౯

తా॥ సాంబమూర్తియు హిమవత్పర్వత శిఖరమునందు విశేషమైన తపస్సును జేయుచుండెను. కాన లోకములకు నధిపతియు ప్రభువునగు నాసాంబమూర్తిని పార్వతీదేవితో కలియునట్లుగా నిూరుజేయుడు.

శ్లో॥ పునర్దేవేంద్రసదనే సంగతైరమరేశ్వరైః ।
ధిషణేనాపిసంమంత్య్ర దేవేంద్రఃపాకశాసనః ॥
సస్మారచస్వకార్యార్థంనారదంస్మరమేవచ ।
తతాగతౌతతస్తౌతు బలభిద్వాక్యమబ్రవీత్ ॥ ౭౭

తా॥ ఈప్రకారము బ్రహ్మదేవుడు చెప్పి తనలోకమునకు వెళ్ళెను. అనంతరము దేవేంద్రుని సభలో దేవేంద్రుడు, దేవతలు, బృహస్పతియు కలసి యాలోచించి దేవేంద్రుడు తాను యోచించిన కార్యసిద్ధికొఱకు నారదుని మన్మథుని స్మరియించెను. అటుపిమ్మట వారిద్దఱు వచ్చిరిరాగా నారదునితో నిట్లు పలుకుచున్నాడు.

శ్లో॥ హిమవంతంభవాన్గత్వా వచసాతన్నిబోధయ । పుత్రీతవ
ప్రాగ్దక్షస్య హరపత్నీ సుతాసతీ ॥ తపశ్చరతితచ్ఛృంగే వియు
క్తోదక్షకన్యయా । మృడస్తస్యసపర్యాయై వినియోజయ
తత్ప్రియామ్ ॥ తస్యైవ పత్నీభవితా సఏవభవితాపతిః ।
ఇత్యాదిష్టో మఘోనాచ నారదోపేత్యతంగిరిమ్ ॥ తద్వై
వకారయామాస దేవేంద్రే చోదితంయథా । వశ్యాత్మా
మంసమాహూయ మఘవానిదమాహచ ॥ ౮౧

తా॥ ఓ నారదా! నీవు హిమవత్పర్వతమునకు వెళ్ళి హిమవంతునితో నేను నీతో చెప్పినట్లు కార్యమును జేయించుము. అతిశీఘ్రముగా నీవు హస్తముగా పార్వతీ దేవి ప్రత్యక్షమైయున్న వస్తువునిచ్చి హస్తముగా సాంబమూర్తికి భార్యగానుండు సతీదేవి. ఆమె యిప్పటి రూపముగానే సాంబమూర్తి వైరాగ్యము వదలించి నీయొక్క శిఖరమున నుండి తపస్సు జేయుచున్నాడు. కాబట్టి యీ జన్మమునందైనను నీవు హస్తముగా సాంబమూర్తికి సమర్పించును. సాంబమూర్తికి నీవు హస్తముగా భార్యయగును కాబట్టి నీవు సాంబమూర్తికి శుశ్రూష జేయుటకు నీవు హస్తముగా పార్వతీదేవిని నియోగింపుమని హిమవంతునితో చెప్పి జేయింపుమనగా నారదుండా ప్రకారమే వెళ్ళి చేయించెను. అనంతరము దేవేంద్రుని మన్మథుని బిలచి యిట్లు చెప్పుచున్నాడు.

శ్లో॥ దేవానాంచ హితార్థాయ తథా మృడహితాయ చ । వసంతేన సమాయుక్తో గత్వా రుద్రతపోవనమ్ ॥ గుణాన్విజృంభ యిత్వాతు వాసంతాన్హృచ్ఛయావహాన్ । యదా సనిహితా దేవీ పార్వతీతు మృడస్యతు ॥ తదా ప్రయుజ్యత్వం బాణాన్ మోహ యస్వమహాప్రభుం । తయోస్తు సంగమే జాతే కార్యసిద్ధి ర్భవిష్యతి ॥ ౮౧

తా॥ దేవతల హితమునకొఱకును, సాంబమూర్తి హితముకొఱకును నీవు వసంతునితోఁగూడి రుద్రుఁడు తపస్సుజేసెడి వనమునకు వెళ్ళి మనోహరమైన వసంతఋతు ధర్మములను వచ్చుట ప్రకాశింపఁజేసి పార్వతీదేవి సాంబమూర్తి సమీపములోనుండు సమయమున సాంబమూర్తియందు పుష్పబాణములను ప్రయోగించి పార్వతీదేవియందు మోహము గలుగునట్లుగా జేసితివేని వారిద్దఱు కలియుటవలన మన కార్యసిద్ధి కాగలదు.

శ్లో॥ ఇత్యాదిష్టస్స్మరస్తూర్ణం ప్రీతస్తే బాఢమిత్యథ ।
సవసంతస్సరతిక స్సానుగస్తద్వనం యయౌ ॥ ౮౨

తా॥ ఈ ప్రకారము దేవేంద్రుఁడాజ్ఞాపించగా నట్లే చేయుదునని యంగీక రించి మన్మథుఁడు వసంతునితోడను, రతీదేవితోడను, అనుచరులతోడను గూడి శీఘ్రముగా పార్వతీదేవి సాంబమూర్తి తపస్సుజేయు వనమునకు వెళ్ళెను.

శ్లో॥ అకాలేతు వసంతస్తు జృంభయిత్వాస్వశక్తితః ।
సర్వేషాం వ్యక్తరమ్యో మందానిలనిషేవితే ॥ ౮౩

తా॥ అప్పుడు మన్మథుఁడు మలయమారుతముచే వీవఁబడునదియు, అంతటను మనోహరముగానున్నదియు నగు నావనమందు తన సామర్థ్యమువలన సమయముగాక పోయినను వసంతఋతుధర్మములను వ్యాపింపజేసెను.

శ్లో॥ కదాచిద్దేవదేవోఽపి పార్వత్యాశ్చ సపర్యయా ।
ప్రీతస్స్వాంకంసమారోప్య కించిద్వ్యాహర్తుమారభత్ ॥ ౮౭

తా॥ సాంబమూర్తియు పార్వతీదేవిచేసిన శుశ్రూషకు సంతసించి యొకప్పుడు తనసమీపమందు గూర్చుండబెట్టుకొని యేదోకొంచెము మాట్లాడుటఁ బ్రారంభించెను.

శ్లో॥ ప్రాణప్రియాసంగమస్యకాలోఽయమితినిశ్చితః ।
పేశలం ధనురాదాయ సతస్థౌహరపృష్ఠతః ॥ ౮౮

తా॥ పార్వతీదేవియందు మోహమును కలిగింపజేయుటకు నిదేసమయమని నిశ్చ యించినవాఁడై మన్మథుఁడు మృదువైన ధనుర్బాణములను గ్రహించి సాంబమూర్తి యొక్క వెనుక దాఁగియుండెను.

శ్లో॥ కృత్వాజవనికాంవృక్షం బాణమేకంముమోచహ ।
ద్వితీయమపిసంధాయ చక్రేమోక్తుంమహోద్యమమ్ ॥ ౮౯

తా॥ అప్పుడు మన్మథుఁడు నొకచెట్టును చాటుగాజేసికొని యొకబాణమును ప్రయోగించి వ్యర్థముగాని మఱియొక బాణమునుగూడ ప్రయోగించుట కుద్యుక్తుఁ డాయెను.

శ్లో॥ అథక్షుబ్ధమనాభూత్వా మృడశ్చింతామవాపహ ।
నమేమనశ్చలేత్క్వాపి కేనవా కశ్మలీకృతం ।
ఇతిచింతాకులోవామే పార్శ్వేకామం దదర్శహ ॥ ౯౦

తా॥ అనంతరము సాంబమూర్తి చలించిన మనస్సుగలవాఁడై యేమి నామనస్సు యెప్పుడు చలింపదే. అట్టిమనస్సు యెవనిచే చలింపజేయుబడినది అని విచారించి నలుదిక్కుల కలియజూచి యెడమభాగమందు మన్మథునిజూచెను.

శ్లో॥ కృద్ధోఽల్మల్యలలాటక్షుం స్వాంకాద్దేవీమపాస్యచ ।
తస్యాస్యక్ష్ణస్సమభూదగ్నిస్తీక్ష్ణోలోకభీషణః ।
తేనదగ్ధోభవత్సద్యో మన్మథస్సశరాసనః ॥ ౯౧

తా॥ అప్పుడు సాంబమూర్తి కోపముగలవాఁడై పార్వతీదేవిని తనసమీపము నుండి త్రోసి మూఁడవనేత్రమును తెఱవగా నా నేత్రమువలన లోకమునకు భయం

కరమగు తీక్ష్ణమైన యగ్ని బయలుదేరఁగా దానివలన నప్పుడే ధనుర్బాణములతో కూడ మన్మథుఁడు భస్మమాయెను.

శ్లో॥ కార్యసిద్ధించపశ్యంతో మదుర్వృశ్చామరాదివం । శంకమానాస్యదండంచ వసంతోరతిరేవచ ॥ నిర్మాల్యలోచనేభీతా దేవిమాకం ప్రమదమవే । సన్నిధానంస్త్రీయోహార్తుం మృడోప్యంతరధీయత ॥ ౯౪

తా॥ దేవతలు మనకార్యసిద్ధి యగునా కాదాయని యాలోచించుచు స్వర్గమునకు పారిపోయిరి. వసంతుఁడు, రతీదేవియు తమకును శిక్ష కలిగించునేమోయని భయపడుచుండిరి పార్వతీదేవియు కండ్లుమూసికొని అక్కడనుండి దూరముగా పారిపోయెను. సాంబమూర్తియు స్త్రీలయెదుట నుండగూడదని యంతర్ధానమయ్యెను.

శ్లో॥ రుద్రస్యేష్టంప్రకుర్వాణో దేవానామసనోహితం । వేశేనర్థమనిర్వృత్తం విప్రియంకుర్వతస్తుకిమ్ ॥ ౯౫

తా॥ మన్మథుఁడు చేసిన కార్యము సాంబమూర్తికిని దేవతలకు నిష్టమైనదైనప్పటికి మన్మథునకు అనర్థమే సంభవించినది. ఇఁక అప్రియమునే చేసినయెడల అనర్థము సంభవించునని చెప్పవలసినది యేమున్నది?

శ్లో॥ తస్మాదిక్ష్వాకుతనయ సాధూనామప్రియస్సదా । తస్మాదాత్మహితాం సేవాం నాకరోన్మందధీస్సతామ్ ॥ ౯౬

తా॥ ఆకారణమువలన హేమాంగుఁడు యెల్లప్పుడు సత్పురుషులకు నయిష్టుఁడనియే చెప్పఁదగును. సత్పురుషులను సేవించుట లేకుండుటచే నాకు ప్రియకరమగు సేవ జేసినవాఁడు కాకపోయెను.

శ్లో॥ అనుభూతంమహద్దుఃఖం తస్మాద్గర్యోనిరేవచ । తస్మాత్కుర్యాత్తుసాధూనాం సేవాసర్వార్థసాధనీ ॥ ౯౭

తా॥ సత్పురుషులసేవ లేనికారణముచేత శునకాది హీనజన్మములనెత్తి విశేషమైన దుఃఖ మనుభవింపఁబడెను. కాబట్టి సమస్త ప్రయోజనములను సిద్ధింపఁజేయునట్టి సత్పురుషులసేవను ముఖ్యముగా జేయవలయును.

శ్లో॥ మదప్రియకారిత్వా త్స్మరోవావినిజన్మని । దుఃఖంతుబహులంలేభే జన్మకాలేమహాప్రభుః ॥ ౯౮

తా॥ మహానుభావుఁడగు మన్మథుఁడు సాంబమూర్తికి నిష్టముగాని తపోభంగ

మొనరించుటచే తిఱిగి యుత్తరజన్మమునందు పుట్టిన కాలమునందే విశేషమైన దుఃఖమనుభవించెను.

శ్లో॥ ఇతిహాసమిదం పుణ్యం యేశృణ్వంతిదివానిశం ।
జన్మమృత్యుజరాదిభ్యో ముచ్యంతేనాత్రసంశయః ॥ ౫౫

తా॥ పుణ్యకరమగు నిట్టి యితిహాసము నెవరు రాత్రిగాని పగలుగాని వినుచుందురో అట్టివారు పుట్టుక ముదిమి మరణము లేనివారగుదురు. ఇందువిషయమై సందేహమేమియు లేదు.   ఇతిస్కాందే నారదాంబరీష సంవాదే,

కామదహనోనామ అష్టమోధ్యాయ స్సమాప్తః ॥

అథ నవమోఽధ్యాయః.

మైథిలః॥ శ్లో॥ తస్యదగ్ధస్యకామస్య కస్మాజ్జన్మాఽభవద్విభో ।
కిందుఃఖమభవత్తస్మి న్కర్మణస్సహలంఘనాత్ ।
ఏతదాచక్ష్వమేబ్రహ్మ న్ శ్రోతుంకౌతూహలంహిమే ॥

తా॥ మిథిలాధిపతి యడుగుచున్నాడు. మహానుభావుండవగు నోబ్రాహ్మణుఁడా! ఆమన్మథునకు సాంబమూర్తిచే దహింపఁబడినప్పటికి తిఱిగి యెందువలన జన్మముకలిగెను? చేయఁబడినకర్మము కూడవచ్చునదగుటచే నా జన్మంబున నేమి దుఃఖమునుబొందెను? ఇదియంతయు సవిస్తరముగా నఁగోతీకగలవాఁడవై యుంటినిగాన నానతీయమని శ్రుతదేవు నడిగెను.

శ్లో॥ కుమారజన్మవక్ష్యామి శ్రవణాత్పాపనాశనం ।
యశస్యపుత్రదంధర్మ్యం సర్వరోగవినాశనమ్ ॥ ౨

తా॥ వినుటతోడనే పాపములను బోగొట్టునదియు, కీర్తినిచ్చునదియు, పుణ్యములనిచ్చునదియు, ధర్మకరమైనదియు, సమస్తరోగములను బోగొట్టునదియు నగు మన్మథుని జననమును సావధానముతో జెప్పెదను వినుము.

శ్లో॥ శంభునాతుహతేకామే తత్పత్నీరతిసంజ్ఞికా ।
మమోహాపురతోదృష్ట్వా పతింభస్మావశేషితం ।
జాతసంజ్ఞాముహూర్తేన విలాలాపహచిత్రధా ॥ ౪

తా॥ అప్పుడు మన్మథుఁడు సాంబమూర్తిచే దహింపఁబడఁగా నాతని భార్యయగు రతీదేవియు తనపెనిమిటి శరీరమును తనముందరనే భస్మీభూతమైనదానిగా జూచి మూర్ఛనొంది కొంతతడవునకు తెలివితెచ్చుకొని యనేకవిధములుగా దుఃఖిం చుండెను.

శ్లో॥ యస్మిన్ల్లాపాదప్యాగోపి సమదుఃఖసుఖా త్తదా ॥

తా॥ ఏ సుఖదుఃఖములను హస్తమునందు పెన్నుచున్నవానికైనను విచారముకలు గనో అతిసారా కలుగుచుండెను.

శ్లో॥ తస్మిన్కాలేన్యకాయంతు త్యక్త్వాకామాధవం ।
పత్న్యాస్సహాయం సంస్కార కర్తుంతాత్కాలికీంక్రియామ్॥ ౬

తా॥ ఈ ప్రకారము రతీదేవి విలపించి పెనిమిటియొక్క దహనాగ్నియందు తనశరీరము దహింపజేయుటకు నుద్యుక్తురాలై యప్పుడు తగిన క్రియలను జేయు కొరకు తనకెవనుటికి మిత్రుఁడగు వసంతఋతువును స్మరించెను.

శ్లో॥ సఆగతశ్చింత్రకస్సయం వీరపత్న్యామహాప్రభుః ।
సతు తస్తప్నఖేందృష్ట్వా క్షణంమూర్ఛాపరోభవత్ ।
రతింతుసాంత్వయామాస సాంత్వైర్బహువిధైరపి ॥ ౭

తా॥ మహానుభావుండైన యావసంతుఁడు కూరుఁడగు మన్మధుని భార్యకు చితి నేర్పఱచుటకు వచ్చినవాఁడై భయపడి స్నేహితుని భార్యయగు నారతీదేవిని జూచి మూర్ఛాపరవశుఁడై యనేకవిధములగు ప్రియవాక్యములచే సహగమనమును నివారింప జేయువాఁడై యిట్లు చెప్పఁదొడంగెను.

శ్లో॥ పుత్రిత్రిలోక్యాస్మిభద్రేతే స్థితేమయిచనార్హసి । కాయంత్య క్తుంధర్మహేతు మిత్యాద్యైర్బహుధాపిసా ॥ నైవస్థాతుం మనశ్చక్రే తేనసం స్తంభితారతిః । దృష్ట్వాతృష్టా వసంతోపి చితించ క్రేసరిత్తటే॥ ౯

తా॥ ఓమంగళప్రియురాలా! నీకు కుమారునితో సమానుండనయిన నేనుండఁగా నీవు శరీరము విసర్జించుట కూడదు. అని యీ ప్రకారము ధర్మహేతువులగు వాక్యములను జెప్పి యనేకవిధముల ప్రార్థించి నివారించినను యా రతీదేవిని జీవించుటయందు నిచ్ఛలేనిదానిగా జూచి వసంతుఁడు యానదీతీరమునందు చితి పేర్చెను.

శ్లో॥ సావగాహ్యాద్యనద్యాంచ కృత్వా కార్యాణి సర్వశః ।
సన్నియమ్యేంద్రియగ్రామం నివేశ్యాత్మనివైమనః ॥
చితిమారోఢుమారేభే తతోజాతాఽశరీరవాక్ ।
మాప్రవేశయకల్యాణి! వహ్నింపతిపరాయణా ॥ ౧౧

తా॥ ఆ రతీదేవి ఆకాశగంగలో స్నానముచేసి పైతృకకృత్యముల నన్నిఁటిని నెఱవేర్చి పంచేంద్రియములనిగ్రహించి మనసు నాత్మయందు నిలిపి శరీరమును దహింపజేయుటకు కాష్ఠము నధిష్ఠించబోవుచుండఁగా నోయంగశ్రమనాలా! నీవు పెనిమిటియందు భక్తిగలదానవగుటను అగ్నియందు ప్రవేశింప వలదనియెడు యశరీర వాక్యము వినఁబడెను.

శ్లో॥ భవిష్యతిచ తేపత్యుః కృష్ణాద్విష్ణోశ్చయాదవాత్ । జన్మద్వయం క్రమేణైవ తత్రతచోత్తరజన్మని ॥ భైష్మ్యాంకృష్ణాన్మహావిష్ణోః ప్రద్యుమ్నాఖ్యోభవిష్యతి । వసిష్యసిత్వంచశాపా ద్బ్రహ్మణశ్శంబరాలయే ॥ ప్రద్యుమ్నాఖ్యపతేపత్యా సంగతిశ్చ భవిష్యతి । ఇత్యుక్త్వారరామాథ వాణీచాకాశగోచరా ॥ ౧౪

తా॥ ఓ రతీదేవి! మన్మథుఁడు సాంబమూర్తివలనను నాదు వంశమునందు కృష్ణావతారముగ జనియించిన విష్ణుమూర్తివలనను పుట్టి నీకు పెనిమిటి కాఁగలఁడు. అదియెట్లనఁగా నీపెనిమిటి యగు మన్మథుఁడు నిరువుండు రెండు జన్మంబులెత్తును. అందులో నుత్తరజన్మంబునందు శ్రీ మహావిష్ణువగు కృష్ణునివలన రుక్మిణీదేవియందు ప్రద్యుమ్నుఁడను పేరుగలవాఁడై పుట్టి బ్రహ్మశాపమువలన శంబరాసురుని గృహమునందుండఁగా నీవు నీపెనిమిటితో కలిసికొని స్వేచ్ఛగా మీరు మీస్థానమును బొందగలరని యశరీరవాక్యము పలికి చాలించెను.

శ్లో॥ శ్రుత్వాతాంతునివృత్తాభూ స్మరణేకృతనిశ్చయా । తతోదేవాస్సమాజగ్ము స్స్వార్థేకామేమహతేహరాత్ ॥ రత్యాదృష్టం పరికుర్వాణా గుర్విన్ద్రాగ్నిపురోగమాః । తాంతేనివర్తయామాసు ర్వరేణమహతారతిమ్ ॥ ౧౫

తా॥ ఈప్రకారముపలికిన యశరీరవాక్యమును విని యా రతీదేవి మరణించుటకు నిశ్చయముగలదై యున్నప్పటికినిచాలించెను. అనంతరమందు బృహస్పతి, ఇంద్రుఁడు అగ్నిహోత్రుఁడు మొదలగు దేవతలు తమ ప్రయోజనకారియగు మన్మథుఁడు సాంబమూర్తివలన దహింపఁబడఁగా రతీదేవివద్దకువచ్చి యామెకు ప్రత్యక్షమై విశేషమైన వరములనిచ్చి యామెను మరణప్రయత్నమువల్లనుంచి మాన్పించిరి.

శ్లో॥ అనంగోపిభవేత్సాంగో మృతస్సోప్యక్షిగోభవేత్ ।
ఇతితాంతువినిర్వృత్య ధర్మంచోపదిదేశిరే ॥ ౧౬

తా॥ ఆమన్మథుఁడు పృథుఁడయినను [illegible] గానపడును. శరీరము లేనివాఁడయి నను శరీరముగలవాఁడువలెనే నీకు కనిపించును అని యాపార్వతియు నామెతో జెప్పి యావిధముగ [illegible] వివాహించి మరియు ననేకవిధములగు ధర్మములను పదేశించిరి.

శ్లో॥ పూర్వజన్మని శ్రేష్ఠయం రాజా సుందరాఖ్యో మహాప్రభుః । త్వమేవ పత్నీ తస్యాసీ రజస్సంకరకారిణీ ॥ తేనేయంచ దశాభూత్తే కుర్వి దాస్యేదానీంచ విస్మృతిం । మందాకిన్యాం తు వైశాఖే ప్రాత స్నాన్వా [illegible] ॥ ౧౯

తా॥ ఓరతీదేవీ! నీయొక్క పూర్వవృత్తాంతమును జెప్పెద వినుము. పూర్వ మందు నీ పెనిమిటి సుందరుఁడనెడు పేరుగల గొప్ప ప్రభువుగానుండెను. నీవును ఆతనికి భార్యగానయియుండి యొకానొకప్పుడు బహిష్టయి వెలుపలనుండక [illegible] సంకరము గావించితివి. అందువలన నీకిట్టికష్టమిప్పుడు సంభవించెను గాన వైశాఖమాసములో ప్రాతఃకాలమునందు నాకాశగంగయందు స్నానముజేసి [illegible] విస్మృతిగును జేసికొనుము.

శ్లో॥ మధుసూదనమభ్యర్చ్య కథాందివ్యాం తథా శ్రుణు ।
అశూన్యశయనం నామ వ్రతమారభ భామిని ॥ ౨౦
ధర్మేణానేన తే భద్రే వ్రతేనాపిచ మాధవే । నూనం తే భవితా పత్యు రుపలబ్ధిర్న సంశయః ॥ ఇతి తస్యై వరం దత్వా దేవాజ గ్ముర్యథాగతాః ॥ ౨౧

తా॥ ఆపార్వతి చెప్పిన మెట్లనఁగా, ఓ చిన్నదానా! విష్ణుమూర్తిని పూజించి దేవతాసంబంధమగు కథను విని అశూన్యశయనమనెడు వ్రతమారంభించి చేసినయెడల పుణ్యకరమగు ఆవ్రతముచేతను నీపెనిమిటి నీకు తిరిగి సంభవించగలఁడు. నిశ్చయము. ఎంతమాత్రము సందేహము లేదు. అనిపలికి యామెకు కోరినవరముల నిచ్చి యాదేవతలు వారివారి స్థానములకు నేగిరి.

శ్లో॥ తత్పశ్చాత్ప్రభృతి స్నాత్వా సా దేవీ కామసతీ తథా ।
గంగావగాహనం చక్రే మేషసంస్థే దివాకరే ॥
అశూన్యశయనం నామ వ్రతంచాపి మహామనాః ॥ ౨౩

తా॥ మన్మథుని భార్యయగు రతీదేవి యనంతరమున నాతికష్టముగా దుఃఖము [illegible] సూర్యుఁడు మేషరాశియందుండఁగా గంగానదిలో స్నానముజేసి [illegible] యనుచు అశూన్యశయనమనెడు వ్రతము నారంభించి చేసెను.

శ్లో॥ తేనపుణ్య ప్రభావేన సద్యఃకామోఽత్రిగోచరః ।
అభూత్తస్యైమహారాజ లోకేచానాన్యపీర్యవాన్ ॥ ౨౪

తా॥ ఓ మహారాజా! ఆపుణ్యమహత్తుచే అప్పుడే మన్మధుఁడు రతీదేవికి కండ్ల కగపడినవాఁడై విశేషమైన పరాక్రమముగలవాఁడై రతీదేవితో క్రీడించుచుండెను.

శ్లో॥ పూర్వకల్పేప్యయమపి రాజాధర్మపరాయణః ।
వైశాఖోక్తాన్మహాధర్మాన్నచక్రే తేనవైస్మరః ॥ ౨౫

తా॥ పూర్వమందు సుందరుఁ డనెడు పేరుగల రాజు యనేకములగు ధర్మము లను చేసినవాఁడైనను వైశాఖమాసమునందు జేయుఁదగిన మహాధర్మములలో నొక్క టయినను జేయలేదు.

శ్లో॥ దేహహానింప్రపేదేసా పుత్రోపిపరమాత్మనః ।
వృధాపితేతు వైశాఖే మేషసంస్థే దివాకరే ॥ ౨౬

తా॥ ఆరాజు అప్పుడుచేసిన పుణ్యవశమున విష్ణుమూర్తికి మనధుఁడను పేరు గల తనయుఁడుగా పుట్టినవాఁడైనను సూర్యుఁడు మేషసంక్రమణమును బొందియున్న వైశాఖమాసమును వ్యర్థముగా విడలబుచ్చుటచేత దేహనాశనము సంభవించెను.

శ్లో॥ అవస్థేయంచదేవానాం మనుష్యాణాంతుకాకథా ॥

తా॥ దేవతలకే యిట్టికష్టదశ సంభవించుచున్నప్పుడు వైశాఖమాసములోధర్మ మునుజేయనున్న మనుష్యులకు కష్టము సంభవించునని చెప్పనక్కరయేలేదు.

శ్లో॥ త్ర్యంబకేంతర్హితే పశ్చాన్నిరాశాగిరికన్యకా ॥
తూష్ణీంస్థితాంతదా భ్రాంతాం తాందృష్ట్వాహిమవాన్గిరిః ।
చకితస్స్వగృహాన్నిన్యే దోర్భ్యాంతాంపరిరభ్యచ ॥ ౨౭

తా॥ ఈప్రకారము మన్మధుఁడు దహింపఁబడిన పిమ్మట సాంబమూర్తి మాయమైపోయెను. అనంతరము పార్వతీదేవి తన కోరిక వ్యర్థమాయెనని విచారము నొందుచుండఁగా నక్కడకు ఆమెతండ్రియగు హిమవంతుఁడు వచ్చి వ్యాకులచిత్తు రాలగు నామెనుజూచి తాను భయపడి యామెను కౌగలించుకొని చంకయందునిడు కొని తన గృహమునకు తీసికొనివెళ్ళెను.

శ్లో॥ రూపౌదార్యగుణాన్దృష్ట్వా హరస్యైవమహాత్మనః । సఏవ మేపతిర్భూయా దితితన్నిష్ఠమానసా ॥ గంగోపకూలమాపేదే తప స్తప్తుందృఢవ్రతా । నివారితాపిసాదేవీ పితామాత్రా స్వకైర్జనైః ॥ ౩౦

తా॥ అనంతరము పార్వతీదేవి మహానుభావుండగు సాంబమూర్తియొక్క రూపగుణ సౌందర్యాది మొదలగు గుణములను జూచి యీసాంబమూర్తియే నాకు తగిన పెనిమిటికాఁ దగువాఁడు కాఁడని యీ సాంబమూర్తి యందే నిశ్చలమైన మనస్సు గలదై తల్లిదండ్రియు మఱియు నితరులగు బంధుజనులు నెంత నివారించినను కనకఁ దపోనిష్ఠచేతనుఁ గాని వ్రతమునవలంబించి గంగానదియొడ్డున తపస్సును జేయుటకు బ్రారంభించెను.

శ్లో॥ అన్నదయంతీ మహాలింగం నిరాహారా జటాధరా।
దివ్యవర్షసహస్రాంతే ప్రత్యక్షోభూన్మహేశ్వరః॥ 3౦

తా॥ ఆ పార్వతీదేవి యాహారము విసర్జించి కేశములను జడలనుగాఁ జేసికొని మహాలింగ స్వరూపముగు సాంబమూర్తి నిట్లు కఠినవ్రతముతో బూజించుచుండఁగా నాసాంబమూర్తి దేవతా సంవత్సరములు వెయ్యి గడచినపిమ్మట నా పార్వతీదేవికి ప్రత్యక్షమాయెను.

శ్లో॥ భూత్వావర్ణిసరూపేణ పర్ణశాలాముఖేవిభుః। స్వనిష్ఠ
మనసోదార్ఢ్య వాక్యైర్నానావిధైరపి॥ జ్ఞాత్వా వద ద్వరం
భద్రే వరయేతి మహాప్రభుః॥ సావ్రవేధపతింరుద్రం త్వంభ
వేతివరాననా॥ 33

తా॥ సర్వశక్తివంతుండగు యీ సాంబమూర్తి బ్రహ్మచారివేషమును ధరించి సాయంకాలమునందు యీపార్వతీదేవియుండు పర్ణశాలవద్దకు వచ్చి తనయందు గట్టి ప్రేమయున్నదో లేదో తెలిసికొనుటకు సాంబమూర్తివిగూర్చి తాను కొన్ని నిందోక్తులాడినను వానిని విని సహింపకుండుటచే తనయందు నిశ్చలమైన మనస్సుగల దానిగాఁ దెలిసి యప్పుడు మహానుభావుండగు సాంబమూర్తి నిజస్వరూపముగనపడిచి ఓభద్రే వరమును కోరు మిచ్చెదనని పల్కఁగా శోభనంబగు ముఖముగల యాపార్వతీదేవి నీవు నాకు పెనిమిటివగుమని సాంబమూర్తిని కోరెను.

శ్లో॥ సతస్మై వవరం దత్వా ఋషీన్ సస్మారసప్తచ।
ఆజగ్ముస్తే పిమునయః స్మితాః ప్రాంజలయఃపురః॥ 3౪

తా॥ సాంబమూర్తి అట్లనే యని పార్వతీదేవికి వరమిచ్చి సప్తమునీశ్వరులను స్మరియింపఁగా నాయేడుగురు మునీశ్వరులు వచ్చి దోసిలిపట్టుకొని సాంబమూర్తియెదుటకు వచ్చి నిలబడిరి.

శ్లో॥ ఋషీనాజ్ఞాపయామాస కన్యాంప్రష్టుంహిమాలయం । తతఆది
ష్టాభగవతా కన్యార్థంహిమవద్గృహమ్ ॥ ప్రాపుర్విహాయసా
సర్వే ద్యోతయంతోదిశోదశ । ప్రత్యుజ్జగామసగిరి స్సప్తైతాఽ
బ్రహ్మవిత్తమాః ॥ ౩౭

తా॥ అప్పుడు భగవంతుఁడగు సాంబమూర్తి పార్వతీదేవిని తన కిచ్చుటకు హిమవంతుని యడుగుటకు వెళ్ళవలయునని చెప్పఁగా నా యేడుగురు మునులు కన్యక నడుగుటకు పదిదిక్కులను తమ శరీరకాంతిచే ప్రకాశింపఁజేయుచున్న వారలై యాకాశ మార్గమున హిమవంతుని గృహమునకు రాగా నాహిమవంతుఁడు బ్రహ్మవేత్తలగు నా మునీశ్వరులకు నెదురుగావెళ్ళి తీసికొనివచ్చెను.

శ్లో॥ సంపూజ్యవిధివత్సర్వాన్ సుఖాసీనానపృచ్ఛత ।
ధన్యోఽస్మికృతకృత్యోఽస్మి యద్భవంతోగృహాగతాః ॥ ౩౮

తా॥ ఆమునీశ్వరులకు శ్రేష్ఠంబులగు నాసనములనిడి కూర్చుండఁబెట్టి యథావిధిగా పూజించి యిట్లు కుశలప్రశ్న జేయుచున్నాఁడు ఓమునీశ్వరులారా! మీరు నాగృహమునకు దయచేయుటచే నేను ధన్యుఁడనైతిని. సఫలమైన కార్యములుగలవాఁడనైతిని.

శ్లో॥ భవతాగమనం మన్యే మమజన్మఫలంత్వితి ।
నకార్యంవిద్యతేస్మాభిః పుణ్యార్థానాంమహాత్మనామ్ ॥ ౩౯

తా॥ మీరు పుణ్యాత్ములును, మహానుభావులును గాబట్టి నాతో మీకు యేపనియును లేదు. అందువలన మీయొక్క రాకను నాజన్మమును సఫలముజేయుటకొఱకే కాని మఱియొక కారణములేదని తలఁచెదను.

శ్లో॥ తథాపిబ్రూతకార్యంమే యత్కర్తవ్యమయాధునా ।
ఇత్యుక్తాస్తేతథాప్రోచుర్హిమవంతంమహాగిరిమ్ ॥

తా॥ అయినను యేదైనను నేను జేయవలసిన కార్యముండెనేని చెప్పినయెడల చేతునని హిమవంతుఁడు పలుకఁగా నా యేడుగురు మునీశ్వరులు హిమవంతునిట్లు చెప్పుచున్నారు.

శ్లో॥ త్వయాతే సదృశంవాక్య ముక్తం గిరిపతేదృఢం ।
అస్మదాగమనేహేతుంవక్ష్యామస్తేమహోదయ ॥ ౪౦

తా॥ సమస్తపర్వతములకు నధిపతియు మహానుభావుఁడవు నగు నో హిమవం

తుఁడా! నీవు నిన్న మాటకు ప్రత్యుత్తరము. మాయొక్క రాకనుగురించి హేతువును చెప్పెదను వినుము.

శ్లో॥ త్వత్కన్యాపార్వతీనామ పూర్వంచక్షాత్మజాసతీ । జాతాతవ కుమారీ సా యజ్ఞేత్యక్తకళేబరా ॥ అస్యాఃపాణిగ్రహేదక్షః శంభురన్యోజగత్త్రయే । దేయాసాశంభవేదేవీ భవతానం దమిచ్ఛతా ॥ ౪౨

తా॥ ఓ హిమవంతుఁడా! పూర్వమందు దక్షుని కుమార్తెయగు సతీదేవి దక్షయజ్ఞమునందు తండ్రియందు కోపముచే దేహమును చాలించి నీకు కుమార్తెగా పుట్టి పార్వతియను పేరుగలదియై యుండెను. ఆమెను వివాహమాడుటకు మూఁడులోకములయందును సాంబమూర్తికంటె సమర్థుండగు మఱియొక పురుషుఁడు లేడు కాఁబట్టి నీవు విశేషముగు మేలును బొందదలచితివేని ఆపార్వతీదేవిని సాంబమూర్తికిచ్చి వివాహము చేయుము.

శ్లో॥ పూర్వజన్మసహస్రేషు భవతాసుకృతంకృతం ।
ఇదానీంతవదిష్ట్యాతు పరిపాకముపాగతమ్ ॥ ౪౩

తా॥ నీవు పూర్వజన్మముల నేమిపుణ్యమును జేసినావో నీయొక్క అదృష్టము వలన ఆట్టిపుణ్యము పరిపాకముపొంది ఫలించినది.

శ్లో॥ తేషాంతద్వచనంశ్రుత్వా సంహృష్టాత్మామహాగిరిః । వ్యాజహారపునర్వాక్యం పుత్రీవల్కలధారిణీ ॥ గంతీరేనిరాహారా తపశ్చరతిదుశ్చరం । కాంక్షమాణాపతింశంభుం తస్యాఇష్టమిదంత్వితి ॥ ౪౪

తా॥ పర్వతశ్రేష్ఠుండగు యాహిమవంతుఁడు ఆమునీశ్వరులుచెప్పిన మాటలను విని సంతుష్టహృదయుఁడై యో మునులారా! నా కుమార్తెయగు పార్వతి నారచీరెలను ధరించి యాహారమును విడిచి సాంబమూర్తి తనకు పెనిమిటి యగుటకుగాను గంగానది యొద్దున కఠినతపస్సును చేయుచున్నది. కాఁబట్టి యీ కార్యము ఆమెకు నిష్టమైయున్నదియే.

శ్లో॥ దత్త్వాకన్యామయాతస్మై త్ర్యంబకాయమహాత్మనే ॥
శీఘ్రంగత్వాభవంతస్తు యత్రశంభుర్మహాప్రభుః ॥

పిత్యాహిమవతాదత్తాం గృహాణేతిని వేద్యచ ।
భవంతఏవకుర్వంతు త్వైతద్వైవాహికీంక్రియామ్ ॥ ౪౭

తా॥ పార్వతీదేవికి సాంబమూర్తియందు నపేక్షగలుగుటచేసి మహానుభావుండగు సాంబమూర్తికి పార్వతి యింతకు పూర్వమే యివ్వఁబడియున్నది. కోఁబట్టి యో మనులారా ! మీరు సాంబమూర్తియున్న ప్రదేశమునకు శీఘ్రముగావెళ్ళి హిమవంతుఁడు సంతుష్టాంతరంగుఁడై పార్వతీదేవిని పూర్వమే మీకు యిచ్చియున్నాఁడని చెప్పి మీరే యీ వివాహవిధిని నెఱవేర్పవలయును.

శ్లో॥ ఇత్యుక్తాస్తేహిమవతా తమామంత్ర్యశివంయయుః ।
లక్ష్మ్యాద్యాయోషితస్సర్వా విష్ణ్వాద్యాదేవతాఅపి ।
మణ్మాతరోథమునయో ద్రష్టుంజగ్ముర్మహోత్సవమ్ ॥

తా॥ ఈప్రకారము హిమవంతుఁడు చెప్పఁగా విని మునీశ్వరులు హిమవంతుని యొద్ద ననుజ్ఞతీసికొని సాంబమూర్తియొద్దకు వెళ్ళిరి. పిమ్మట నిట్టి మహోత్సవమును జూచుటకు లక్ష్మీదేవి మొదలగు స్త్రీలును, విష్ణు మొదలగు దేవతలును, మణ్మాతృకలును, మునీశ్వరులును వచ్చిరి.

శ్లో॥ శివస్సర్వామరగణై ర్మునిభిర్మాతృభిస్తథా । అన్వితోవృషభారూఢః ప్రమథానాంగణైర్వృతః ॥ భేరీశంఖమృదంగాద్యైః కహాళాపటహాదికైః । బ్రహ్మఘోషైర్బంధుభిశ్చ ప్రావిశద్ధిమవత్పురీమ్ ॥

తా॥ సాంబమూర్తి వృషభవాహనము నెక్కి సమస్త దేవతాసమూహముల తోడను, మునీశ్వరులతోడను, మణ్మాతలతోడను, ప్రమథగణములతోడను గూడినవాఁడై భేరి, శంఖము, మృదంగము, ఢంక, నవభత్ మొదలగు వాద్యములు మ్రోగుచుండఁగాను, బ్రాహ్మణులు వేదములను పఠియింపుచుండఁగాను బంధువులతో గూడినవాఁడై హిమవంతుని పట్టణమునకు వెళ్ళెను.

శ్లో॥ సుముహూర్తేశుభేలగ్నే శుభగ్రహనిరీక్షితే ।
వివాహమకరోచ్ఛైలః ప్రహృష్టేనాంతరాత్మనా ।
మహోత్సవస్తదాచాసీ త్త్రిలోక్యాంపాణినాంనృప ॥ ౫౨

తా॥ అనంతరము హిమవంతుఁడు సంతోషించిన మనస్సుగలవాఁడై శుభగ్రహములచే జూడఁబడుచుండిన శ్రేష్ఠమగు లగ్నమందు పార్వతిని సాంబమూర్తికిచ్చి

వివాహముజేసెను. ఓరాజా! అప్పుడు మూడులోకములయందుండు సమస్తప్రాణులకును మిక్కిలి యానందమాయెను.

శ్లో॥ మహోత్సవేనివృత్తేతు శంకరో లోకశంకరః ॥
రేమేస్వచ్ఛందయాదేవ్యా లోకధర్మాననువ్రతః ॥ ౫౩

తా॥ ఈప్రకారము వివాహమహోత్సవము సంపూర్తినొందిన పిమ్మట లోకమునకు శుభముచేయు సాంబమూర్తి లోకములోనుండు ధర్మముల నవలంబించి స్వేచ్ఛగా పార్వతీదేవితో క్రీడించుచుండెను.

శ్లో॥ బుద్ధిమద్ధమవర్గేహే దేవేంద్రభవనోపమే ॥ సర్వర్త్యాం నంది
తేశే వనరాజిషు శంకరః ॥ మత్తాలీద్విజసన్నాద మయూర
రవమండితే। దివ్యవర్షసహస్రాణి రేమేస్వచ్ఛందయావిభుః॥ ౫౪

తా॥ సమస్తసంపత్తులు కలది యగుటచే దేవేంద్రుని గృహముతో సమానమైన హిమవంతుని గృహమునందును, ఋతువులయందు ఆనందకరమైన సరస్సులతీరమందును వనపంక్తులయందును, మదించిన తుమ్మెదలు, పక్షులు, నెమళ్ళు మొదలగు జంతువుల ధ్వనులతోగూడిన ప్రదేశమునందును ప్రభువగు సాంబమూర్తి యనేకవేల దివ్యసంవత్సరములు స్వేచ్ఛగా పార్వతితోగూడి క్రీడించుచుండెను.

శ్లో॥ స్త్రీణామింద్రవరాభావా త్తస్మిన్కాలేనృపోత్తమ।
పుంసంసర్గాత్ప్రసర్గర్భో నారీణాంప్రతిధ్రువమ్ ॥ ౫౫

తా॥ ఓ రాజా! ఆ కాలమునందు దేవేంద్రునియొక్క వరము లేకుండుటచే స్త్రీలకు పురుషులతో సంభోగము కలిగినప్పటికిని తిరిగి గర్భము ప్రసవించుటయే కాని గర్భోత్పత్తి జరుగుటలేదు.

శ్లో॥ నిత్యంహంరమణాద్దేవ్యాం నాభూద్గర్భో మహాద్భుత।
దేవానామభవచ్చింతా పుత్రలాభాద్వరాద్విభో॥ ౫౬

తా॥ ఓ రాజా! కాబట్టి సాంబమూర్తి పార్వతీదేవితో నిత్యము సంభోగించుచున్నప్పటికి గర్భోత్పత్తి కలుగలేదు. ఎంతయాశ్చర్యము అని యీప్రకారము దేవతలాలోచించి సాంబమూర్తివలన కుమారుడెట్లు కలుగునో యని యుపాయమాలోచించుచుండిరి.

శ్లో॥ సర్వేసంగిత్యసంమంత్ర్య మిథఏవంబభాషిరే।
కామినాభూద్రతౌనిత్యం సక్తోదేవ్యాహరస్స్వరాట్ ॥ ౫౭

తా॥ దేవత లందఱు నొకరి నొకరు పిలచుకొని యొకచోట గూడినవారై

వారితో వారు రహస్యముగా నిట్లు చెప్పుకొనిరి. స్వయంప్రకాశమానుఁడైనసాంబ మూర్తి సంభోగమునందు కోరికగలవాఁడై నిత్యము పార్వతీదేవితో సంభోగించు చున్నాఁడు.

శ్లో॥ నాస్మాకంసిధ్యతేకార్యం నిత్యందర్భస్యసంస్రవాత్ ॥
పునారతిర్యథానాభూత్తథాస్మాభిర్విధీయతామ్ ॥ ౫౯

తా॥ నిత్యము గర్భము స్రవించుటచే మనయొక్క కార్యసిద్ధికాలేదు. ఇప్పుడు సభోగంము పూర్తికాఁనైనపిమ్మట తిరిగి సంభోగము చేయకుండునట్లుగా మనము ప్రయత్నము చేయవలయును.

శ్లో॥ మిథఏవంతుసంభాష్య విచిన్త్య క్షణమత్రిహి ।
అగ్నింకృత్యేవినిశ్చిత్య హ్యూచుర్మానపురస్సరమ్ ॥

తా॥ ఈప్రకారము రహస్యముగా మాట్లాడుకొని క్షణకాలము నాలోచించి యీకార్యమును సాధించుటయందు నగ్నియే తగినవాఁడని నిశ్చయించి యా యగ్నిహోత్రునిబిలచి మర్యాదజేసి యిట్లు చెప్పిరి.

శ్లో॥ త్వముఖోఽగ్నేహిదేవానాం త్వంబంధుర్గతిరేవచ । ఇదానీమపిగచ్ఛత్వం రమతేయత్రవై హరః ॥ రత్యంతేదర్శయాత్మానం పునారతిర్యథానవై। త్వాందృష్ట్వావ్రీడితాదేవీతతశ్చాపసరేద్ధ్రువమ్॥ ౬౧

తా॥ ఓయగ్నిహోత్రుఁడా ! నీవు దేవతల కందఱికిని ముఖస్వరూపముగా నుండువాఁడవు. నీవే బంధువు. నీవేగతివి. కాఁబట్టి నీ విప్పుడు సాంబమూర్తి సంభోగించుచున్న ప్రదేశమునకు వెళ్ళి సంభోగముపూర్తియైనపిమ్మట వారి యెదుటకు వెళ్ళినయెడల పార్వతీదేవి నిన్నుజూచి సిగ్గుపడి యచ్చటనుండి లేచివెళ్ళును. కాఁబట్టి తిరిగి సంభోగము సంభవింపదు. నిశ్చయము.

శ్లో॥ శిష్యోభూత్వాతురత్యంతే పృచ్ఛతత్వంస్మరాంతకం।
తత్వసంప్రశ్నవ్యాజేన కాలంబహునయప్రభో ॥

తా॥ సంభోగసమయమందు వెళ్ళుట యెట్లంటివేని సంభోగాంతమందు శిష్యుడవుగా వెళ్ళి మన్మథ సంహారకుండైన యా సాంబమూర్తిని వేదాంతమునుగుఱించి ప్రశ్న చేయుము. ఓ పార్వతీ మీ రిట్లు వేదాంత సంభాషణయను కపటవ్యాపరముచే కాలముఁగడుపుము.

శ్లో॥ బహుకాలేగతే దేవీ కుమారం ప్రసవిష్యతి ।
దేవై రేవంప్రార్థితోఽగ్నీ రోమిత్యుక్త్వాహరంయయౌ ॥ ౬౪

తా॥ విశేషకాలముగడచిన యాపార్వతీదేవి కుమారుని కనగలదు. అని యీ

ప్రకారము దేవతలు ప్రార్థించగా నగ్నిహోత్రుఁడు యతివేగా పే జేయుదునని యొప్పుకొని సాంబమూర్తియుండు ప్రదేశమునకు వెళ్ళెను.

శ్లో॥ పిక్షోత్సర్గానృహ్యాక్యమేవ గత్వోవహ్నిరతాంతరే ।
తం దృష్ట్వా వ్రీడితా దేవి వివస్త్రా విమనాయయా ॥ ౬౭

తా॥ అప్పుడు సంభోగము పూర్తికాకుండుటచే పార్వతీదేవియందు సాంబమూర్తిచే వీర్యము విడువఁబడలేదు. ఆట్టి సమయములో నెదుటనుండు నగ్నిహోత్రుని జూచి పార్వతి వస్త్రరహితముగా నుండినందున సిగ్గుపడి వెలవెలబోయి చాటునకు వెళ్ళెను.

శ్లో॥ రతింవిహాయతస్యాంగతాయాం తత్రోమహేశ్వరః కోపితః । వహ్నింప్రాహ గృహాణేద మవిసృష్టం మదంతికే ॥ మద్వీర్యం మస్సహాం పాప రతివిఘ్నస్త్వయాభవత్ । ఉత్సృజామిచ మద్వీర్యం త్వన్ముఖే హవ్యవాహన ॥ ౬౮

తా॥ పార్వతీదేవి సంభోగమును విడిచి శీఘ్రముగా లేచిపోవుటచే నగ్నిహోత్రునియందు మిక్కిలి కోపముగలవాఁడై యాపనితో నిట్లు పలుకుచున్నాఁడు. దుష్టబుద్ధిగలవాఁడవును, పాపుఁడవునగు నో యగ్నిహోత్రుఁడా। మాసంభోగమునకు నీవు విఘ్నమును గలిగించితివి. నాచే పార్వతియందు వీర్యముంచబడలేదు. కాబట్టి యట్టి దుస్సహమైన వీర్యమును నీముఖమునందు విడిచెదను. దీనిని నీవే మోసికొనిపొమ్ము.

శ్లో॥ ఇత్యుక్త్వోత్సృష్టవాన్ వీర్యం హవ్యవాహముఖే హరః ।
తద్ధృత్వా దహ్యమానస్సన్ ప్రోవాద రేవీర్యముల్బణమ్ ॥
చింతయానోయయాధమ దేవానాంయజ్ఞపూరుషః ।
కథంచిత్ప్రాణతోముక్తో దేవేభ్యస్తన్న్యవేదయత్ ॥ ౬౯

తా॥ ఈప్రకారము సాంబమూర్తి పలికిన తనవీర్యమును అగ్నిహోత్రునియందు విడిచెను, ఆయగ్నిహోత్రుఁడు దుర్భరమైన యారేతస్సును తనహృదయమందు ధరించి తపింపఁబడుచుండినవాఁడై ప్రాణముతో విడువఁబడితినని తలఁచి యాభారమును పోఁగొట్టుకొనుట యెట్లగునో యని మనస్సున విచారించి దేవతలయొద్దకు వెళ్ళి జరిగినవృత్తాంతమునంతయును వారితో జెప్పెను.

శ్లో॥ దేవావహ్నిరితంశ్రుత్వా హర్షశోకాసమీయయుః। స్థితవీర్యమితిహ్లాదం కథంతుప్రసవోభవేత్ ॥ ఇతిదుఃఖంతదాచాసీద్వహ్నేఃకుక్షౌతుశాంభవం। వవృధే తేజసోక్షిప్రందశమాసాగతాస్తదా ॥ ౭౦

తా॥ ఇట్లు అగ్నిహోత్రునిచే జెప్పఁబడినమాటనువిని దేవతలు సంతోషమును

దుఃఖమునుగూడ బొందిరి. ఎందుకనగా వీర్యము సంభవించుటచే సంతోషమును ఈవీర్యము పిండమై పుత్రుడుగా జనించుటెట్లోయని దుఃఖమును బొందిరి. ఇట్లగ్నిహోత్రుని గర్భమందుంచబడిన సాంబమూర్తి వీర్యము వృద్ధిపొందుచుండగా పదిమాసములు శీఘ్రముగానే గడచెను.

శ్లో॥ నావశ్యత్ప్రసవోపాయం బహుదుఃఖపరాయణః ।
దేవాన్వై శరణంప్రాప గర్భమోచనహేతవే ॥ ౨౨

తా॥ ఆయగ్నిహోత్రుడుయెన్నిదినములకును ప్రసవించకుండుటచే విశేష దుఃఖముగలవాడై యీగర్భప్రసవమునకు తగినయుపాయమును తెలిసికొనుటకు దేవతలను శరణుబొందెను.

శ్లో॥ తేదేవా వహ్నినాసాకం ప్రాపుర్గంగాం యశస్వినీం ।
గంగాంస్తోత్రేణ తేస్తుత్వా ప్రార్థయామాసురంజసా ॥ ౨౩

తా॥ ఆదేవతలు అగ్నిహోత్రునితోగూడి లోకప్రసిద్ధిగలిగిన గంగానదియొద్దకు వెళ్ళి యామె ననేకవిధములగు స్తోత్రములఁజేసిరి.

శ్లో॥ త్వంమాతా సర్వదేవానాం త్వమేవ జగతాంపతిః ।
దేవతార్థంతుత్వంభద్రే ధత్స్వతేజస్తుశాంభవమ్ ॥ ౨౪

తా॥ ఓగంగాదేవీ! సమస్త దేవతలకు నీవేతల్లివి. మూఁడులోకములకు నీ వధిపతివి. కాఁబట్టి దేవతల యుపయోగముకొరకు నగ్నిహోత్రునియందుండు సాంబమూర్తి సంబంధమైన వీర్యమును నీవు భరింపుము.

శ్లో॥ తద్వహ్నేర్వర్ధతేగర్భే నస్త్రీత్వాత్ప్రసవోస్యచ ।
తస్మాద్దేవంచనస్సర్వాన్ సముద్ధరదయాంకురు ॥ ౨౫

తా॥ అగ్నిహోత్రునియందు గర్భము వృద్ధిపొందుచున్నదికాని యాతను పురుషుఁడగుటచే ప్రసవించుట సంభవించదు. కాబట్టి యావీర్యమును నీవు భరియించి మాయందు దయయుంచి యగ్నిహోత్రుని మమ్ములను రక్షింపుము.

శ్లో॥ ఇత్యేవంప్రార్థితాదేవీ తథాస్త్వితివచోబ్రవీత్ ।
దేవాస్తువహ్నయేప్రాహుర్మంత్రంగర్భవిమోచనమ్॥ ౨౬

తా॥ ఈప్రకారము యాగంగాదేవి దేవతచేఁప్రార్థింపఁబడి యలాగేచేయుదునని యొప్పుకొనెను. అనంతరము దేవతలు అగ్నిహోత్రునికి గర్భము వదిలిపోవునట్టి మంత్రముపదేశించిరి.

శ్లో॥ తన్మంత్రాద్గర్భమాకృష్య వ్యసృజద్ధవ్యవాహనః ।

గంగాయాంశాంభవం తేజో భాస్వల్లోకసుదుస్సహమ్॥ ౨౮

తా॥ వాయు వుపదేశించిన మంత్రమువలన గర్భమందున్నట్టియు, లోకము లోని సహింప శక్యముకానట్టియు, ప్రకాశించునట్టి సాంబమూర్తి తేజస్సును తీసి గంగానదియందుంచెను.

శ్లో॥ సాసోఢ్వాకతిచిన్మాసాన్ సా శశాకతతఃపరం॥ నిర్జలాతత్ప్రభావేనస్ఫుటద్దీర్ఘకళేబరా॥ బహుదుఃఖాతురా దేవీ పాతివ్రత్యప్రభావతః॥ఉజ్జహారస్వోదరస్థం గర్భంలోకైకపావనీ ॥ ౨౯

తా॥ ఆగంగానదియు కొన్నిమాసములు గర్భమును భరియించి యటుపిమ్మట భరింపలేనిదై యా తేజస్సుయొక్క వేడిమిచేనింకిపోయిన జలముకలదియై జలములేని శరీరముగలదియగుచు లోకమును పవిత్రమునుజేయు యానది విశేషదుఃఖమును బొంది తన పాతివ్రత్యమహిమచే తనగర్భమందుండి పిండమును బయటకుతీసెను.

శ్లో॥. శరకాండేతుచిక్షేప దహ్యమానంసమంతతః ।
శరకాండైస్తుసంభేదో షోడాభిన్నోబభూవహ ॥ ౩౦

తా॥ అంతటను తపించుచున్న సాంబమూర్తి రేతస్సును రెల్లుపొదయందుం చగారెల్లుదంట్లచే నారేతస్సు యారువిభాగములుగా నేర్పడెను.

శ్లో॥ షట్కృత్తికాస్సమాజగ్ము ర్బ్రహ్మణాచోదితాస్తథా ।
శరకాండేవినిర్భిన్నం షోడాసంధాయ శాంభవమ్ ॥
షణ్ముఖంపురుషంకృత్వా త్వేకదేహమితిస్ఫుటం ।
కృత్తికావిధినాజ్ఞప్తా స్తంతథాచక్రిరేదృఢమ్ ॥ ౩౧

తా॥ అనంతరము బ్రహ్మచే ప్రేరేపింపబడినవారై షట్కృత్తికలచ్చటికి వచ్చి రెల్లుపొదయందు యారు విధములుగా నేర్పబడియున్న యాసాంబమూర్తి రేతస్సును యారుముఖములుగల యొక్కదేహమునుగల పురుషునిగా దృఢమైన ప్రయత్నమున బ్రహ్మయొక్క యాజ్ఞానుసారముగా షట్కృత్తికలుచేసిరియు.

శ్లో॥ తద్దేహంపురుషాకారం షణ్ముఖంశరకాండగం ॥
అరక్ష్యమాణమేవాసీ చ్ఛరకాండేష్వైచిరమ్ ॥ ౩౨

తా॥ ఆరుముఖములుగలిగి పురుషాకారమైన యాదేహము రెల్లుపొదయందుం చబడి బహుకాలముకొలది నెవరిచేతను రక్షింపబడనిదై యుండెను.

శ్లో॥ ఏకదా వృషభారూఢౌ పార్వతీపరమేశ్వరౌ ।
శ్రీశైలంగంతుమనసౌ తత్స్థలంపరిజగ్మతుః ॥ ౩౩

తా॥ ఇట్లు కొంతకాలము గడువఁగా నొకప్పుడు పార్వతీపరమేశ్వరులు వృషభవాహనమునెక్కి శ్రీశైలమునుగురించి వెళ్ళుచు నాప్రదేశమునకు వెళ్ళిరి.

శ్లో॥ తదాసీత్పార్వతీ దేవీ సద్యస్స్నుతపయోధరా ।
విస్మితావచనంరుద్రం స్త్రీలోకస్యాత్పయోధరా ॥
కారణంబ్రూహివిశ్వాత్మ న్నిత్యుక్తస్సుహరోఽబ్రవీత్ ।
శృణు దేవి ప్రవక్ష్యామి ఘతోధ్రో వర్త తేతవ ॥ ౧౬

తా॥ అప్పుడు పార్వతీదేవి కుచములవలన క్షీరములు స్రవించగా నాశ్చర్యమునుబొంది యాపార్వతి స్తనములు స్రవించుటకు కారణమేమని సాంబమూర్తిని యడుగగ ప్రపంచమునంతయువ్యాపించి యుండు సాంబమూర్తిని యోదేవీ! వినుమని యిట్లు చెప్పెను. నీకుమారుండు యీదిగుపప్రదేశమునం దుండెను.

శ్లో॥ త్వయివీర్యమనుత్సృష్టం ప్రాగేవాగాద్ధవిర్వహః ।
తందృష్ట్వా వ్రీడితాత్వంవై ప్రవిష్టాచస్థలాంతరమ్ ॥ ౧౭

తా॥ అది యేలనగా పూర్వమందు నీతో నేను సంభోగించుచుండఁగా నీయందు వీర్యమును విడువకపూర్వమే యచ్చటికి నగ్నిహోత్రుఁడు వచ్చెను. అప్పుడు నీవాయగ్నిహోత్రునిజూచి సిగ్గుపడి మఱియొకచోటునకు వెళ్ళి దాగితివి

శ్లో॥ మయాకోపాద్వహ్నిముఖే విసృష్టం వీర్యముల్బణం ।
దేవానాంచప్రసాదేన గంగాయాంవిసృజద్విభుః ॥ ౧౮

తా॥ అప్పుడు నేను వహ్నిహోత్రునియందు కోపముగలవాఁడనై దుస్సహమగు నావీర్యమును అతనిముఖమునందు విడువఁగా నతండు కొంతకాలముభరియించి పిమ్మట దేవతల యనుగ్రహమువలన గంగానదియందు విడిచెను.

శ్లో॥ గంగాచదహ్యమానాసా చిక్షేపశరాంతరే ।
తత్షోడాప్రభిన్నంతు మాతృభిశ్చదృఢీకృతమ్ ॥ ౧౯

తా॥ ఆ గంగానదియు వీర్యతాపముచే తపింపఁబడి రెల్లుపొదయందుంచగా నా వీర్యము ఆఱువిభాగములాయెను. అప్పుడు షట్కృత్తికలు వచ్చి యా యాఱుపిండములను దృఢముగా నుండునట్లు కూర్చిరి.

శ్లో॥ పురుషాకృతిమాపేదే తందృష్ట్వాతే స్తనౌస్నుతౌ ।
పాలనీయంమహావీర్యం విష్ణునాసమవిక్రమమ్ ॥ ౨౦

తా॥ ఆపిండములు ఒక్కదేహముకలిగి పురుషాకారమును బొందెను. ఆపురు

గాను జూచుటచే నీ స్తనములు స్రవించుచున్నవి. కావున నీ పుత్రుడు వలనసంభ వించినట్టియు విష్ణువితో సమానమైన పరాక్రమముగల యాపిల్లవానిని నీవు పోషించుము.

శ్లో॥ అయమేవౌరసః పుత్ర స్తవ భాతి వినిశ్చితం ।
తస్మాద్గ్రహణ శీఘ్రం త్వం తేన ఖ్యాతి రవాప్స్యతే ॥ ౯౧

తా॥ నీకు కన్నకుమారుఁడు యితఁడనే నాకు నిశ్చయముగా తోచుచున్నది. కావున శీఘ్రముగా నీపిల్లవానిని తీసికొనివెళ్ళి పోషించితివేని యితనివలన నీకు విశేషమైన ప్రసిద్ధి రాగలదు.

శ్లో॥ ఇత్యాజ్ఞప్తా శంభునాసా తమాదాయార్భకం ద్రుతం ।
అంకమారోప్య తం దేవీ పాయయామాస సా స్తనౌ ॥ ౯౨

తా॥ ఈప్రకారము సాంబమూర్తిచే నాజ్ఞాపింపఁబడి యాపార్వతీదేవి శీఘ్రముగా నాపిల్లవానిని తీసికొని తొడలయందునిడుకొని స్తన్యపానము జేయించెను.

శ్లో॥ దేవేన మోహితా దేవీ పుత్రస్నేహపరాభవత్ ।
పునః కైలాసమగమ త్ప్రభుణా సహ శాంకరీ ॥ ౯౩

తా॥ ఈప్రకారము సాంబమూర్తిచే భ్రమను పొందింపఁబడి పార్వతీదేవి పుత్రవాత్సల్యము గలదియగుచు సాంబమూర్తితో గూడ తిరిగి కైలాసమునకు జేరెను.

శ్లో॥ పుత్రం లాలయతీ దేవీ సంతోషం పరమం యయౌ ।
ఏవం కుమారజననం వర్ణితం తే మయాద్భుతమ్ ॥ ౯౪

తా॥ అనంతరమా పార్వతీదేవి యాకుమారుని పెంచుచు విశేషమైన సంతోషమునుబొందెను. ఓరాజా! ఈప్రకార మాశ్చర్యకరమైన కుమారస్వామి జననమును నీకుఁ జెప్పితిని.

శ్లో॥ య ఇదం శృణుయా న్నిత్యం కుమారజననం శుభం ।
పుత్రపౌత్రాభివృద్ధిం తు లభతే నాత్ర సంశయః ॥ ౯౫

తా॥ శుభముల కొఱకు యీ కుమారస్వామి జననచరిత్రము నెవ్వఁడు వినుచున్నాఁడో అట్టివాఁడు ఇహలోకమునందు పుత్రులు, పౌత్రులు మొదలగు అభివృద్ధిని పొందగలఁడు. సందేహము లేదు.

శ్లో॥ మహద్దుఃఖం తు జననే హరస్యాప్రియతో ऽభవత్ ।
ప్రీత్యా శృణుత వైశాఖ ధర్మా న్సర్వపాపవిమోచకాన్ ॥ ౯౬

తా॥ తపోనిష్ఠాగరిష్ఠుఁడైయున్న సాంబమూర్తికి తిరిగివివాహామగుట అయిష్టమైనందున నిట్టి అయిష్టమైన కార్యమును జేసికొనుటకు భ్రమనుకలిగించినందుకు మన్మథుఁడు కారణుఁడైనందునను, సత్పురుషులకు నప్రియమును చేసినందువలనను మనథుఁడు తిరిగి జన్మించినప్పుడు విశేషమైన దుఃఖమునుబొందెను. వైశాఖమాస ధర్మమైతే భగవంతునకును, సత్పురుషులకు నిష్టమైనందున నిత్యము వినుచుండిన యెడల విశేషమైన ఫలమునిచ్చునది యగును.

శ్లో॥ తస్మాద్వైశాఖధర్మోహి సర్వాఘౌఘవినాశనః ।
అవైధవ్యప్రదఃపుణ్యః సర్వసంపద్విధాయకః ॥ ౯౭

తా॥ భగవంతునకు ప్రీతికరమగుటవలన వైశాఖధర్మము సమస్తపాపములను పోఁగొట్టునదియు, చిరకాలము సువాసినీత్వము కలిగించునదియు, పుణ్యకరమైనదియు, సమస్తసంపత్తుల నిచ్చునదియు నగును, విశాఖుఁ డనగా కుమారస్వామిగాన తచ్చరిత మిచ్చటసంగతము.

శ్లో॥ అనంగోపిహిసాంగత్వం యత్ప్రభావాత్సమాప్తవాన్ ॥
అస్నాత్వాచాప్యదత్వాచ వైశాఖోయస్యవైగతః ॥
అపిధర్మకృతోనాపి భవేద్దుఃఖపరంపరా ।
సర్వధర్మయుతస్యాత్తు యద్యేకోయమనుష్ఠితః ॥ ౯౮

తా॥ మన్మథుఁడు శరీరము లేనివాఁడైనను యే వైశాఖమాస ధర్మ మహత్తుచే శరీరసహితుఁడై యుండెనో, అట్టి వైశాఖమాసములో నెవఁడు స్నానముజేయకుండునో, ఎవఁడు ధర్మముజేయకుండునో అట్టివాఁడు సమస్తధర్మములను జేసినప్పటికి దుఃఖములనే బొందుచుండును, సర్వధర్మములను జేయక నొక్క వైశాఖధర్మమునే జేసినయెడల సమస్తధర్మములను జేసినవాఁడగును.

పుత్రోత్పత్తికథనంనామ నవమోధ్యాయస్సమాప్తః ॥

అ థ ద శ మో ఽ ధ్యా యః.

మైథిలః॥ శ్లో॥ యత్కామపత్నీచరితమశూన్యశయనవ్రతం ॥
దేవోపదిష్టం తస్యాస్య విధానం బ్రూహిభూసుర ॥ ౧

తా॥ మిథిలాధిపతి యగు మహారాజు పలుకుచున్నాఁడు. ఓ బ్రాహ్మణుఁడా దేవతలచే నుపదేశింపఁబడినదియు, మన్మథుని భార్యయగు రతీదేవిచే నాచరింపఁబడిన అశూన్యశయనవ్రతమనునని యేదిగలదో దాని విధినంతయును జెప్పుము.

శ్లో॥ కింద్దానం కోవిధి స్తస్య పూజనం కింఫలం తథా ॥
ఏతదాచక్ష్వభో దేవ శ్రోతుంకౌతూహలంహిమే ॥

తా॥ ఓ బ్రాహ్మణుఁడా! ఏమి దానము చేయవలయును, ఎట్లు పూజింపవలయును, ఈవ్రతమాచరించిన వేమిఫలముకలుగును? దీనిని సవిస్తారముగా జెప్పితివేని వినుటకు నపేక్షగలిగియుంటిని,

శ్రుతదేవః॥ శ్లో॥ శృణుభూయః ప్రవక్ష్యామి వ్రతంపాపప్రణాశనం ।
అశూన్యశయనంనామ రమాయైహరిణోదితమ్ ॥ 3

తా॥ ఈప్రకారము హేమాంగుడడుగఁగా శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. ఓరాజా! పాపములను బోఁగొట్టునదియు, లక్ష్మీదేవికి విష్ణుమూర్తిచే జెప్పఁబడినదియు నగు అశూన్యశయనవ్రతమును జెప్పుచున్నాను వినుము.

శ్లో॥ యేనచీర్ణేన దేవేశో జీమూతాభః ప్రసీదతి ॥
లక్ష్మీభర్తా జగన్నాథః సమస్తాఘౌఘనాశనః ॥ 4

తా॥ దేవతలకందఱకు నధిపతియు, మేఘముయొక్క కాంతివంటి కాంతిగలవాఁడును, సమస్తపాపసమూహములను బోఁగొట్టువాఁడును, ప్రపంచమునకధిపతియు లక్ష్మీదేవికి పెనిమిటియగు విష్ణుమూర్తి యేవ్రతమాచరించిన యనుగ్రహించునో అట్టి వ్రతమును జెప్పుచున్నాను.

శ్లో॥ అకృత్వాయస్త్విదంరాజన్ వ్రతంపాతకనాశనం ।
గృహస్థధర్మమాచరేత తస్యధర్మంవిఫలంభవేత్ ॥ 5

తా॥ ఓరాజా! పాపములను బోఁగొట్టు నీవ్రతమునుచేయక యెవఁడు గృహస్థాశ్రమ ధర్మములనే చేయుచుండునో వాని ధర్మము లన్నియును నిష్ఫలములే యగుచుండును.

శ్లో॥ శ్రావణే శుక్లపక్షేతు ద్వితీయాయాంమహీపతే ।
అశూన్యశయనాఖ్యం తద్గ్రాహ్యంవ్రతమనుత్తమమ్ ॥ 6

తా॥ ఓరాజా! అశూన్యశయనమనెడు శ్రేష్ఠమైన వ్రతమును శ్రావణ శుక్ల విదియదినంబున చేయవలయును.

శ్లో॥ చాతుర్మాస్యేతుసంప్రాప్తే హావిష్యాశీభవేన్నరః ।
చతుర్భిఃపారణంమాసై స్సృజిన్నష్వాద్యతేప్రభో ॥ 7

తా॥ ఓప్రభువా! ఈవ్రతమును చేయునట్టి పురుషుడు చాతుర్మాస్యలయందు

పాయసముచే భుజియింపుచు నాలుగుమాసము లయిన పిమ్మట పారణను బాగుగా జేయవలయును.

శ్లో॥ లక్ష్మియుక్తో జగన్నాథః పూజనీయో జనార్దనః॥
పారణేవిచసేహ్యేష్టే భక్ష్యాన్నైవచతుర్విధమ్ । ౯

తా॥ పారణను జేయు దినమునందు లక్ష్మితో గూడినవాడును, మూడులోకములకు నధిపతియునగు విష్ణుమూర్తిని పూజించి నాలుగువిధములగు భక్ష్యములను నివేదన జేయవలయును.

శ్లో॥ ఉపాయనంచదాతవ్యం బ్రాహ్మణాయకుటుంబినే ॥
సావర్ణింరాజతీంవాపి మూర్తింకుర్యాన్మనోరమామ్ ॥
పీతాంబరధరాందివ్యాం వనమాలావిభూషితాం ।
శుక్లపుష్పైస్సుగంధైశ్చ పూజయేత్పురుషోత్తమమ్ ॥ ౧౦

తా॥ అనంతరము కుటుంబవంతుడైన బ్రాహ్మణునకు వాయన మియ్యవలయును. బంగారముతో గాని, వెండితో గాని శ్రేష్ఠంబగునదియు, సుందరముగానుండు నొక ప్రతిమను జేయించి దానికి పట్టువస్త్రమును జుట్టి తులసిమాలికలు మొదలగువానిచే నలంకరించి యాప్రతిమయందు విష్ణుమూర్తి నావాహనముజేసి తెల్లనిపుష్పములు పరిమళగంధములు మొదలగువానిచే పూజచేయవలయును.

శ్లో॥ శయ్యాదానైర్వస్త్రదానైర్విప్రాణాం భోజనైస్తథా ।
దంపత్యోర్భోజనైశ్చైవ దక్షిణాభిః ప్రపూజయేత్ ॥ ౧౧

తా॥ శయ్యాదానములు, వస్త్రదానములు, బ్రాహ్మణులకు భోజనము పెట్టుట దంపతులకు భోజనము పెట్టుట, దక్షిణలనిచ్చుట మొదగువానిచే బ్రాహ్మణులను పూజింపవలయును.

శ్లో॥ ఏవంతుచతురోమాసాన్పూజయిత్వా జనార్దనం ।
మార్గశీర్షాదిమాసేషు పూజయేత్పూర్వవద్ధరిమ్ ॥ ౧౨

తా॥ ఈప్రకారము శ్రావణము మొదలు నాలుగుమాసముల పర్యంతము విష్ణుమూర్తిని పూజించి పిమ్మట మార్గశీర్షము మొదలు నాలుగు మాసములయందును పూర్వమువలెనే విష్ణుమూర్తిని పూజింపవలయును.

శ్లో॥ రక్తవర్ణంహరింధ్యాయే ద్రుక్మిణీసహితంతథా ।
చైత్రాదిచతురోమాసా నేవంసంపూజయేత్తతః ॥ ౧౩

తా॥ అనంతరము చైత్రము మొదలు నాలుగుమాసముల పర్యంతము ఎఱ్ఱని

ర్ణము గలిగినట్టియు, లక్ష్మీదేవితో గూడినట్టియు విష్ణుమూర్తిని పూర్వమువలెనే పూజింపవలయును.

శ్లో॥ భూమ్యాసహాస్థితం దేవ మర్చయేద్భక్తిపూర్వకం ॥
సనందనాద్యైర్మునిభి స్తూయమానమకల్మషమ్ ॥ ౧౪

తా॥ భూదేవితోగూడ నుండునట్టియు, సనందనాది మునులచే స్తోత్రము జేయబడునట్టియు, పాప రహితుండైనట్టియు విష్ణుమూర్తిని భక్తిపూర్వకముగా పూజింపవలయును.

శ్లో॥ ఆషాఢస్యగమాసస్య ద్వితీయాయాంసమాపయేత్ ।
అష్టాక్షరేణ మంత్రేణ జుహుయా దనలేశుభే ॥ ౧౫

తా॥ ఈప్రకారము పూజించుచువచ్చి ఆషాఢ శుద్ధ విదియయందు సమాప్తిని బొందించవలయును. శోభస్కరమైన యగ్నిహోత్రమునందు అష్టాక్షరీమంత్రమును పఠియించుచు హోమమును జేయవలయును.

శ్లో॥ మార్గశీర్షాదిమాసానాం పారణే భూమిపాలక ।
జుహుయాద్విష్ణుగాయత్ర్యా చైత్రాదీనాం నిబోధయ ॥
పౌరుషేణచమంత్రేణ జుహుయాద్దవలేశుభే ।
పంచామృతంపాయసంచ హవ్యాపూపంఘృతపాచితమ్ ॥ ౧౬

తా॥ ఓ రాజా! మార్గశీర్షము మొదలగు నాలుగు మాసములయందును పూజించి పిమ్మట విష్ణుగాయత్రీమంత్రముచేత హోమముచేసి పారణ జేయవలయును. చైత్రము మొదలగు నాలుగుమాసములయందును పురుషసూక్త మంత్రములచే శుభకరమగు నగ్నిహోత్రమునందు హోమమును జేయవలయును. పంచామృతములను, పరమాన్నమును నేతితో వండఁబడిన బూరెలను నివేదన జేయవలయును.

శ్లో॥ ఏవంక్రమేణ ద్రవ్యాణి ప్రతిమాస్తు నిబోధయ ।
స్నానాత్తుప్రథమందద్యా ల్లక్ష్మీనారాయణస్యచ ॥
సౌవర్ణీంమధ్యమేదద్యా త్కృష్టస్య పరమాత్మనః ।
రాజతీంత్వంతిమేదద్యా ద్వారాహస్య మహాత్మనః ॥ ౧౭

తా॥ ఈప్రకారము శ్రావణము మొదలగు నాలుగుమాసములవఱకు పూజించుటయు, హోమములను జేయుటయు, భక్ష్యాదులను నివేదనజేయుటయు చేయుచుండవలెను. ఇక ప్రతిమలవిషయమును జెప్పుచున్నాను తెలిసికొనుము. లక్ష్మీనారాయణవిగ్రహములుగల ప్రతిమను పూజకు పూర్వమునందే దాన మియ్యవలయును

పరమాత్ముఁడైన కృష్ణుని విగ్రహముగల ప్రతిమను పూజామధ్యయందు దియ్యవలయును మహానుభావుండైన వరాహమూర్తి విగ్రహముగల వెండి ప్రతిమను పూజయైనపిమ్మట నియ్యవలయును.

శ్లో॥ బ్రాహ్మణాన్భోజయేత్పశ్చా న్నామభిః కేశవాదిభిః ॥
వస్త్రయుగ్మైరలంకారై ర్యథావిత్తానుసారతః ॥
అర్చయిత్వా తతో దద్యా దపూపాన్ ఘృతపాచితాన్ ।
ఉపాయనార్థే విప్రేభ్యో ద్వాదశేభ్యో నివేదయేత్ ॥ ౨౧

తా॥ కేశవనామము మొదలు పండ్రెండు నామముల నుద్దేశించి పండ్రెండుగురు బ్రాహ్మణుల నియమించి తనయొక్క శక్తిననుసరించి యొక్కొక్కనికి రెండువస్త్రములచొప్పునను అలంకారముల నిచ్చి పూజించి నేతితో వండఁబడిన పండ్రెండు బూరెలవంతున యా పండ్రెండుగురికి నిచ్చి యనంతరము వారిని భుజింపఁజేయవలెను.

శ్లో॥ ఆచార్యాయ తతో దద్యా త్ప్రతిమాం పూర్వకల్పితామ్ ।
శయ్యాం సంకల్పితాం పూర్ణాం సర్వాలంకారభూషితామ్ ॥
తస్యామభ్యర్చ్య విధివల్లక్ష్మీనారాయణం పరం । కాంస్యపాత్రేణ సహితం మపూపై ర్బహుభి స్తథా ॥ వస్త్రాలంకార సహితాం దక్షిణాభి స్తథై వచ। బ్రాహ్మణాయ విశిష్టాయ వైష్ణవాయ కుటుంబినే ॥ ౨౨
దాతవ్యా విధివత్పూజ్యా బ్రాహ్మణాంశ్చాపి భోజయేత్ ॥

తా॥ అనంతరము శయ్యతో గూడినదియు. చక్కఁగా నిర్మింపఁబడినదియు అంతటను సమస్తాభరణములచేత నలంకరింపఁబడినదియు పూర్వమందు చేయఁబడిన ప్రతిమయును సంపూర్ణముగా లక్ష్మీనారాయణు నావాహనము చేసి యా ప్రతిమను కంచుపళ్ళెరమునందుంచి విష్ణుభక్తుఁడును, కుటుంబవంతుఁడునగు బ్రాహ్మణుని వస్త్రాద్యలంకారములచే బూజించి దక్షిణనిచ్చి యా ప్రతిమను ఆచార్యుండగు నా బ్రాహ్మణునకిచ్చి భక్ష్యాదులతో నా బ్రాహ్మణునకును, మఱియు నితరులైన పూజ్యులగు బ్రాహ్మణులకును భోజనము పెట్టవలయును.

దానమంత్రః॥ శ్లో॥ లక్ష్మ్యా అశూన్యశయనం యథా తవ జనార్దన ।
శయ్యా మమాప్యశూన్యాస్యా ద్దానేనానేన కేశవ ।
ఏవం సంప్రార్థ్య దేవేశం స్వయం భోజనమాచరేత్ ॥ ౨౩

తా॥ దానమిచ్చునప్పుడు చెప్పునట్టి మంత్రము. ఓ కృష్ణ మూర్తీ! నీశయ్య లక్ష్మితోఁగూడియుండుటచే నెప్పుడైనను శూన్యము కానిదై యెట్లుండెనో, అటువ

గా నే నాకయ్యెకూడా యెల్లప్పుడును కూన్యలుకొనియై యుండుగాక (అనఁగా నేనుండు పర్యంతము నా భార్యకూడా జీవించియుండవలెననుట) అను యర్థముగల లక్ష్మ్యఅను శ్లోకమును జదివి భగవంతుని ప్రార్థించి దానమిచ్చి తాను భుజింపవలయును.

శ్లో॥ పురుషోవా సతీవాపి విధవావా సమాచరేత్ ।
అశూన్యశయనాఖ్యంచ కర్తవ్యంవ్రతముత్తమమ్ ॥ ౨౭

తా॥ శయ్యా దంపతీసహితముగా నెప్పుడు నుండుటకుగాను పురుషుఁడుగాని వాసినిగాని విధవగాని యెవరైయినను శ్రేష్ఠంబగు అశూన్యశయనను మనెడు వ్రతము చేయవలయును.

శ్లో॥ ఏవంతవమయాఖ్యాతం విస్తరాన్నృపసత్తమ ।
సుప్రసన్నేజగన్నాథే భవేయుర్వివిధాఃప్రజాః ॥ ౨౮

తా॥ ఓ రాజశ్రేష్ఠుఁడా! ఈప్రకారము సవిస్తారముగా నేను నీకుఁజెప్పితిని. ఆవిష్ణుమూర్తి యనుగ్రహముకలవాఁడయ్యేనేని సమస్త జనులు సంతోషింతురు.

శ్లో॥ తస్మింస్తుష్టే తు దేవేశే దేవాదామపిదుర్లభాః ।
తస్మాత్సర్వప్రయత్నేన వ్రతమేతత్సమాచరేత్ ॥ ౨౯

తా॥ సమస్త దేవతలకును ప్రభువగు భగవంతుఁడు సంతోషించినయెడల దేవతలకయినను పొంద శక్యముగాని సంపదలను బొందుదురు. కాఁబట్టి సమస్త ప్రయత్నములచేత నశూన్యశయనమను నీవ్రతమును జేయవలయును.

శ్లో॥ అవశ్యంగంతుకామేన తద్విష్ణోఃపరమంపదం ॥
ఏవముక్తంమయాసర్వం కిమన్యచ్ఛ్రోతుమర్హసి ॥ ౩౦

తా॥ ఓరాజా! విష్ణుమూర్తియొక్క లోకమును ముఖ్యముగా పొందవలయునని కోరికగలవాఁడీ వ్రతమును జేయవలయును. ఈప్రకారము వ్రతముయొక్క విధానము నంతయును జెప్పితిని. మఱియు నేదైనను వినవలయునని కోరిక యున్న యెడల దానినడుగుము.

శ్లో॥ ఇత్యుక్తస్తేవరాజర్షిఃపునరప్యాహతంమునిం ।
వైశాఖేఛత్రదానస్య మాహాత్మ్యంవిస్తరాద్వద ॥ ౩౧

తా॥ ఈ ప్రకార మా మునీశ్వరుఁడు చెప్పగా విని యా రాజోత్తముఁడ తిరిగి యా మునీశ్వరు నడుగుచున్నాఁడు. ఓ మునీశ్వరా! వైశాఖమాసమున గొడగును దానమిచ్చినందువలన కలిగెడు మహాత్మ్యము సవిస్తారముగాజెప్పుము.

శ్లో॥ శృణ్వతోపినతృప్తిర్మే వైశాఖోక్తాన్ శుభావహాన్ ॥
ఇతితద్వచనంశ్రుత్వా యశస్యంపుణ్యవర్ధనమ్ ॥
ప్రత్యువాచమహాభాగ శ్రుతదేవోమహాయశాః ॥

తా॥ శుభములను గలుగజేయునట్టి వైశాఖమాసధర్మముల నెంతవినినను నాకు తనివితీరలేదు. అని యీప్రకారముగా బలికిన యా రాజుయొక్క కీర్తికరంబగునదియును పుణ్యమును వృద్ధిజేయునదియు నగువాక్యమును విని మహామహానుభావుండును విశేష ప్రసిద్ధిగల యా శ్రుతదేవుండు తిరిగి చెప్పుచున్నాడు.

శ్రుతదేవఉవాచ. శ్లో॥ వైశాఖేఘర్మతప్తానాం మానవానాంమహాత్మనాం॥
యేకుర్వంత్యాతపత్రాణి తేషాంపుణ్యమనంతకం ॥
అత్రాప్యుదాహరంతీమ మితిహాసంపురాతనమ్ ॥ ౩౪

తా॥ శ్రుతదేవుడు చెప్పుచున్నాడు వైశాఖమాసమునందు యెండచే బాధింపబడినట్టియు, మహాత్ములగు మనుష్యులకు నెవడు గొడుగుల నిచ్చుచున్నాడో వాని పుణ్యము అమితమైయుండును. ఇందునుగురించి పూర్వమందు జరిగిన యొక కథను జెప్పుచున్నాము.

శ్లో॥ వైశాఖధర్మముద్దిశ్య పురాకృతయుగేకృతం । వంగదేశేపురా
కశ్చిద్ధేమకాంతఇతిశ్రుతః ॥ ౩౫ కుశకేతోస్సుధీమాన్ రాజాశస్త్ర
భృతాంవరః । ఏకదామృగయాసక్తో గహనంవనమావిశత్ ॥ ౩౬

తా॥ వైశాఖమాసధర్మమునుగురించి పూర్వము కృతయుగములో జరిగిన కథ యెట్లున్నదనగా కుశకేతుయొక్క కుమారుడును, బుద్ధిమంతుడును, ధనుర్ధరులలో శ్రేష్ఠుడునగు హేమకాంతుడనెడు రాజు పూర్వమందు వంగదేశములో నుండెను. ఆతడు యొకప్పుడు వేటాడుటయందాసక్తిగలవాడై దట్టమైనయరణ్యమునకు వెళ్లెను.

శ్లో॥ తత్రనానావిధాన్ హత్వా మృగాన్ క్రోడాదికాన్ బహూన్ ।
శ్రాంతోమధ్యాహ్నవేళాయాం మునీనామాశ్రమంయయౌ ॥

తా॥ ఆ యరణ్యమునందు అడవిపందులు మొదలుగాగల యనేక మృగములను సంహరించి యలసినవాడై మధ్యాహ్నకాలమునందు మునీశ్వరులుండు ప్రదేశమునకు వెళ్లెను.

శ్లో॥ తదాశ్రమేవసంత్యత్ర ఋషయశ్శంసితవ్రతాః ।
సమాధిస్థాఽవజానంతి బాహ్యకృత్యంచకించన ॥ ౩౭

తా॥ ఆ యాశ్రమము శతర్చిమునులను మునులసంబంధమైనది. అప్పుడా మునులు సమాధియందుండినవారై యింద్రియములనిగ్రహించి బ్రాహ్మణకృత్యములను నతిథి సత్కారాదిబాహ్యవ్యాపారములను వేయియు నెఱుంగకయుండిరి.

శ్లో॥ తాన్ దృష్ట్వానిశ్చలాన్ విప్రాన్ క్రుద్ధోహంతుమనోదధే ।

ఘాతయిష్యామి సమాపాస శిష్యాన్ముమతంతదా ః ౩౯

తా॥ సహాశిష్యుండై చలింపవిద్వాంసులైనవారికి శుశ్రూషచేయుచున్న యా మునులను జూచి యా రాజు వీరు గౌరవము చేయలేదని కోపముగలవాఁడై వారిని చంప నిశ్చయించగా నప్పుడు వారి శిష్యులనేకమంది వచ్చి యా రాజును నివారించి యిట్లు పలికిరి,

శ్లో॥ దుష్టబుద్ధే శృణుష్వ నో వాక్యం గురవస్తు సమాధిగాః।
నో జానంతి బహిఃకృత్యం తస్మాత్క్రోధం న చార్హసి ॥ ౪౦

తా॥ దుష్టబుద్ధిగలవాఁడా! మేము చెప్పునట్టి వాక్యమును వినుము. మా గురువులు సమాధియందుండినవారై యంతరంగమందు పరమాత్మను జూచుచు బాహ్యమందు నే వ్యాపారమును జేయకుండిరి, కాఁబట్టి నీ విప్పుడు వారియందు కోపగించుట తగదు.

శ్లో॥ తతశ్శిష్యాను వాచేదం వచనం క్రోధవిహ్వలః।
యూయం కురుధ్వమాతిథ్య మధ్వశ్రాంతస్య మే ద్విజాః ॥ ౪౧

తా॥ అని శిష్యులు పలుకఁగా నంతట యా రాజు తీవ్రమైన కోపముగలవాఁడై ఓ బ్రాహ్మణులారా! వారికి వీలులేనియెడల నేను మార్గాయాసముచే మిక్కిలి యలసియుంటిని గాన మీరయినను భోజనాదికము నొసంగుడని శిష్యులతోఁ బలికెను.

శ్లో॥ ఏవముక్తాశ్చ భూపేన శిష్యా ఊచుస్తదా నృపం।
నాజ్ఞప్తా గురుభిర్భూప వయం భిక్షాశినః కథమ్ ॥ ౪౨

తా॥ ఈప్రకారము రాజు పలుకఁగా నా రాజుతో శిష్యులు చెప్పుచున్నారు. ఓ రాజా! మేము గురువులాజ్ఞను బొందినవారము కాము. వారు మాకు భిక్ష బెట్టిన యెడల దానిని తిని బ్రతుకుచున్నాము.

శ్లో॥ గురుతంత్రాః కథం కర్తుమాతిథ్యం న వయం క్షమాః।
ప్రత్యాఖ్యాతో నృపశ్శిష్యైస్తాన్ హంతుం ధనురాదదే ॥ ౪౩

తా॥ గురువుల యాజ్ఞలోనుండు మేము వారి యనుమతిలేక నతిథిసత్కారము నెట్లు చేయగలమని శిష్యులు బదులు చెప్పఁగా నా రాజు కోపించి వారిని చంపుటకు ధనుస్సు గ్రహించి యిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ మృగదస్యుభయాదిభ్యో జనా ధారక్షితా మయా ॥
తే మామేవోపశిక్షంతి మర్యాదత్తప్రతిగ్రహాః ॥ ౪౪

తా॥ క్రూరమృగములు దొంగలు, మొదలగువానివలన మీకు భయము లేకుండ జేసితిని. అట్టి నన్ను మీరలు నా గ్రహోరాధి సత్కారము నొందియు మమ్ము నే బాధింపఁ బలుకుచున్నారు.

శ్లో॥ న తేనసాంకవిజానంతి కృతఘ్నా భూరిమానినః ।
ఘ్నన్తోపి మేనదోషస్స్యా దేతానేవాత్ర తాయినః ॥ ౪౫

తా॥ [illegible] యీ మునులు చేసిన యుపకారము దు మఱచినవారై [illegible] వచ్చి యుండినను జూడక [illegible] దుర్మార్గులను [illegible] సంభవింపనేరదు,

శ్లో॥ ఏవం విక్రుద్ధమనస శ్శరాన్ ముంచన్ శరాసనాత్ ।
తాన్విద్రుతానవనుత్య జఘ్నె శిష్యశతత్రయమ్ ॥ ౪౬

తా॥ ఈప్రకారము కోపముగలవాఁడై ధనస్సునందు బాణములను సంధించి విడుచుచుండఁగా నా బిష్యసమూహము పారిపోయెను. అంతట నారాజువారి వెంటి వంటి తఱిమి వారిలో మూఁడువందల శిష్యులను సంహారించెను.

శ్లో॥ దుద్రువుర్భయతస్సర్వే విహాయాశ్రమమంజసా । విద్రావి తేషుశిష్యేషు జలాదాశ్రమనంస్థితాన్ ॥ ౪౭ సంభారాన్ జగృహుశ్శీఘ్రం సైనికాఃపాపబుద్ధయః । యథేష్టంభోజనంచక్రుర్నృపేణైవానుమోదితాః ॥ ౪౮

తా॥ మిగిలినశిష్యులు భయమునుబొంది శీఘ్రముగా నా యాశ్రమమ్మును విడిచి పారిపోయిరి. అంతట వారు పారిపోగానే దుష్టస్వభావముగల యాతని సైనికులారాజు యిష్టానుసారముగ నా యాశ్రమమందుండిన పదార్థము నంతయు తినికొని శీఘ్రముగా స్వేచ్ఛగా భుజియించిరి.

శ్లో॥ తతస్సేనావృతోరాజా పురీమాగాద్గినాత్యయె ॥ కుశకేతు స్తతశ్శ్రుత్వా తనయస్యవిచేష్టితమ్ ॥ ౪౯ పురాన్నిర్యాతయామాస గర్హాయన్ గర్హ్యాయన్సుతం ॥ తాజ్యానర్హంతమాహీనం స్వదేశాదపి భూమివ ॥ ౫౦

తా॥ ఓరాజా! అనంతర మారాజు సేనతోగూడుకొని సాయంకాలమందు నింటికివచ్చెను. పిమ్మట నాసని తండియగు కుశకేతుఁడు యడవిలో తన కుమారుఁడు చేసిన క్రూరకృత్యమును వినికుమారుని మిక్కిలినిందించి యెంతమాత్రము నూర్పు లేని యిట్టి దుర్మార్గుఁడు రాజ్యము నేలుటకు తగఁడనితనదేశమునుండి వెడలగొట్టించెను

శ్లో॥ పితాత్యక్తస్సశోరాజా హేమకాంతోతివిహ్వలః
వనంవివేశ గహనం హాతా[illegible]సుపీడితః

తా॥ ఇట్లు హేమకాంతుఁడనెడు రాజు త్రితునిచే వెడలగొట్టింపఁబడి మిక్కిలి విచారముగలవాఁడగుచు అనంతరము యొక దట్టమైన యడవిని బ్రవేశించి బ్రహ్మహత్యలచే పీడింపఁబడుచుండెను.

శ్లో॥ బహుకాలమువాసీచ్చ గహ్వరేనిర్జనేవనే ।
ఆహారంకల్పయామాస వ్యాధధర్మముపాశ్రితః ॥ ౫౨

తా॥ ఇట్లు పర్వతగుహతో సమానమైనది గనుకనే దట్టముగానుండునట్టి వనమునందు తిరుగుచు కిరాతుల వ్యాపారము నవలంబించి మాంసాదికము నాహారముగా జేసికొనుచు చాలకాలము గడపెను.

శ్లో॥ సకాప్యేకస్మిన్ దినే హత్యయాభిద్రుతోభృశం ।
అష్టావింశతివర్షాణి వర్తాన్యస్య దురాత్మనః ॥

తా॥ ఈ దురాత్ముఁడిట్లు బ్రహ్మహత్యచే పీడింపఁబడుచు నొక్కచోటునను నిలువలేక తిరుగుచుండఁగా నిరువదియెనిమిది సంవత్సరములు గడచెను.

శ్లో॥ తీర్థయాత్రాప్రసంగేన త్రితోనామమహాయశామునిః ।
తస్మిన్నరణ్యేవైశాఖే మధ్యందినే గతే ॥ ౫౪
గచ్ఛన్నేకత్రవిక్రాంత స్తృష్ణయాచాతిపీడితః ।
క్వచిద్వృక్షవిహీనేతు ప్రదేశేమూర్ఛితోభవత్ ॥ ౫౫

తా॥ ఇట్లు కొంతకాలము గడచిన పిమ్మట నొకప్పుడు త్రితుఁడను పేరుగల యొక మునిశ్రేష్ఠుఁడు పుణ్యక్షేత్రములను సేవించుటకుగాను బయలుదేరి యాయరణ్యమార్గంబుననే వచ్చుచుండఁగా వృక్షములేని యొక యెడారిప్రదేశమునకు వచ్చినప్పుడు మధ్యాహ్నకాలమాయెను. అప్పుడు వైశాఖమాస మగుటవలన యెండ వేడిమిచే తపింపఁబడి యలసినవాఁడై దప్పికచే పీడింపఁబడి మూర్ఛనొందెను.

శ్లో॥ దైవాద్దృష్ట్వా హేమకాంత స్త్రితంనామమహామునిం ।
తృష్ణార్తంమూర్ఛితంశ్రాంతం కృపాంచక్రేనృపాధమః ॥ ౫౬

తా॥ రాజాధముఁడైనట్టియా హేమకాంతుఁడు యెండవేడిమిచే తపింపఁబడి, యెక్కుడైన దప్పికచే మూర్ఛనొందియున్న త్రితుఁడనెడు మునిశ్రేష్ఠుని దైవవశమువలన జూచి యా మునియందు దయగలవాఁడయ్యెను.

శ్లో॥ పలాశపత్రైస్తదాఛత్రం కృత్వాచాతపవారణం ।
మునేర్జగ్రాహశిరసి పాలాబుస్థం జలందదౌ ॥ ౫౭

తా॥ అప్పుడు మోదుగాకులను దెచ్చి గొడుగుగాకుట్టి యా మునీశ్వరుని ముఖమునకు నీడవచ్చునట్లుగా పట్టి తాపమును బోగొట్టి సాంకాయబుఱ్ఱయందుండిన జలము నిచ్చి దాహము తీర్చెను.

శ్లో॥ లబ్ధసంజ్ఞోభవత్తేన హ్యుపచారేణవై మునిః।
పత్రిఛత్రింతుతద్దత్తం గృహీత్వాగతవిక్లమః॥
గ్రామంకంచిచ్ఛనైఃప్రాప్య సుఖితోసబభూవహ॥

తా॥ ఆరాజుచే జేయఁబడిన యుపచారముచే నామునీశ్వరుఁడు మూర్ఛదెలసి మేల్కాని యా రాజుచే నీయఁబడిన మోదుగాకుల గొడుగును చేసికొనియలసట పోఁగొట్టుకొని మెల్లగా నొక గ్రామము జేరి సౌఖ్యమునుబొందెను.

శ్లో॥ తేనపుణ్యప్రభావేన బ్రహ్మహత్యాశతత్రయం।
వినష్టమభవత్తస్య క్షణాదేవమహాత్మనః।
తతోవిస్మయమాపన్నో హేమకాంతోమహీరథః॥ ౬౦

తా॥ ఆ మునీశ్వరునకు గొడుగునిచ్చుటచే గలిగిన పుణ్యమువలన యారాజుచే జేయఁబడిన మూఁడువందల బ్రహ్మహత్యలు నశింపఁబడినవి. ఆ రాజు పరిశుద్ధాంతరంగుఁడై యాశ్చర్యమునుబొంది యిట్లు విచారించుచుండెను.

శ్లో॥ బహుధాపీడ్య మానస్య బ్రహ్మహత్యాః కథంగతాః। కేనాపినిష్కృతాహ్యేతాః క్వగతాః కేనహేతునా॥ ఇత్యేవంచింత యామాస బ్రహ్మహత్యావిమోచనం। ఏవంచాజ్ఞఃస్థితేరాజ్ఞి యమదూతాఅథాగమమ్॥ నేతుమేవం మహాత్మానం హేమకాంతం వనేస్థితం। గదంతుజనయామాసుః ప్రాణాన్హర్తుంమహాత్మనః॥ ౬౩

తా॥ నేను బ్రహ్మహత్యలచే నిదివఱకు బాధింపఁబడితిని. ఇప్పుడెట్లునశించినవి? ఈబ్రహ్మహత్య లేకారణముననశించినవో తెలియకుండెను. ఎట్టి ప్రతిక్రియను జేసితినో యెఱుఁగను. అని యీప్రకారము ఆరాజు తనకు బ్రహ్మహత్యా నివృత్తి కలిగినందుకు కారణము తెలియఁగనివాఁడై యాలోచించుచుండగా ననంతరము యమదూతలువచ్చి వనమునందు నివసించియున్న మహానుభావుఁడైన యా హేమకాంతుని తమ లోకమునకు తీసికొని వెళ్ళదలఁచినవారై యా మహానుభావునకు ప్రాణములను తీసివేయునట్టి రోగమును పుట్టించిరి.

శ్లో॥ తదాప్రాణవియోగార్తః పురుషాంస్త్రీన్దదర్శహ।
యమదూతాన్మహాఘోరా నూర్ధ్వకేశాన్భయంకరాన్॥౬౪

తా. అప్పుడా రాజు ప్రాణోత్క్రమణ కాలము నందు భయంకరులును కేశములు గలవారు నగు ముగ్గురు యమదూతలను జూచెను.

శ్లో॥ చింతయమానాన్స్వకర్మాణి తూష్ణీమాసత్ తదానృపః ।
ఛత్రదాన ప్రభావేన జాతావిష్ణుస్మృతిర్నృప ॥ ౬౫

తా॥ ఓ రాజా! అప్పుడా యమదూతలు వారు చేయదలచిన కృత్యము నాలోచించుచు [illegible]. అంతట పూర్వమందు గోడుగునిచ్చుటవలన గలిగిన పుణ్యవశముచే నా రాజునకు విష్ణుస్మరణ చేయుట సంభవించెను.

శ్లో॥ తేనస్మృతో మహావిష్ణు ర్విష్వక్సేనం సమంత్రిణం ।
ఉవాచతూర్ణంత్వంచాద్య యమదూతాన్నివారయ ॥ ౬౬

తా॥ ఆ రాజు విష్ణుమూర్తిని స్మరియింపఁగా నా విష్ణుమూర్తి తన మంత్రి యగు విష్వక్సేనుని బిలిచి యిట్లు చెప్పుచున్నాఁడు. నీవు శీఘ్రముగా వెళ్ళి యమదూతలను వెళ్ళగొట్టుము.

శ్లో॥ వైశాఖధర్మనిరతం హేమకాంతం కుపాలయ ।
నిష్పాపమేనం మద్భక్తం పిత్రేదేహి పురంగతః ॥ ౬౭

తా॥ హేమకాంతుఁడు వైశాఖమాస ధర్మములయందాసక్తిగలవాఁడుగాన యాతనిని కాపాడుము. పాపరహితుఁడును నాకు భక్తుఁడు నగు నాతనిని తీసుకొని పట్టణమునకు వెళ్ళి యాతని తండ్రికి యొప్పగించుము.

శ్లో॥ మదీరితేన వాక్యేన కుశకేతుంచ బోధయ ।
సర్వధర్మోజ్ఝితోవాపి బ్రహ్మచర్యాదివర్జితః ॥
వైశాఖధర్మనిరతో మత్ప్రియస్స్యాన్న సంశయః ।
కృతాగాశ్చాపితత్పుత్రో మునిత్రాణపరాయణః ॥ ౬౮

తా॥ నేను నీతో చెప్పినరీతిగా కుశకేతునితో నిట్లు చెప్పుము. ఓరాజా! నీ తనయుఁడు సమస్తధర్మములను విడిచినప్పటికిని, బ్రహ్మచర్యము మొదలగు నియమములను జరుపనప్పటికిని వైశాఖమాసధర్మములయందాసక్తిగలవాఁడై మార్కండేయుఁడను మునీశ్వరుని రక్షించెను గాన యపరాధములను జేసినవాఁడైనను నాకు ప్రియమైన వానినిగా నెంచితిని. సందేహము లేదు.

శ్లో॥ వైశాఖేఛత్రదానేన నిష్పాపో నాత్రసంశయః ।
క్షేత్రపుణ్య ప్రభావేన శాంతోదాంతశ్చిరాయుషః ॥

శౌర్యౌదార్యగుణోపేత స్త్వత్సమో౽యంగుణైరపి ।
తస్మాదేవంరాజ్యభారే సంస్థాపయమహాబలమ్ ॥ ౭౧

తా॥ వైశాఖమాసములో గొడుగును దానమిచ్చుటచే పాపరహితుఁడై యుండెను. ఇందువిషయమై సందేహములేదు. ఆ పుణ్యవిశేషముచే ఓర్పుగలవాఁడును, ఇంద్రియనిగ్రహముగలవాఁడును, పూర్ణాయుర్దాయముగలవాఁడునై శౌర్యము ఔదార్యము మొదలగు గుణములుగకగి నీతో సమానుఁడయియుండెను గాన మహాబలము గల యితనిని రాజ్యమునందుంచి పట్టాభిషిక్తుని జేయువలయును.

శ్లో॥ విష్ణునైవంసమాజ్ఞప్త మిత్యాదిశ్యనృపోత్తమం ।
పితుర్వశే హేమకాంతం స్థాప్యాయాహిచమాంపునః ॥ ౭౨

తా॥ ఈప్రకారము విష్ణుమూర్తి యాజ్ఞాపించెననియు, రాజుతో జెప్పి యా హేమంతుని తండ్రిస్వాధీనపరచి తిరిగి నాసన్నిధానమునకు రమ్ము.

శ్లో॥ ఇత్యాదిష్టోభగవతా విష్వక్సేనోమహాబలః ।
హేమకాంతంసమాసాద్య యమదూతాన్నివార్యచ ॥
పాణినాస్వాంతమేవంహి సస్పర్శాంగేషుభూమిపం ।
భగవద్భక్తసంస్పర్శా ద్గతవ్యాధిః క్షణాదభూత్ ॥ ౭౪

తా॥ ఈప్రకారము విష్ణుమూర్తిచే నాజ్ఞాపింపఁబడి బలవంతుఁడగు యా విష్వక్సేనుఁడు యాహేమకాంతునొద్దకువెళ్ళి యమభటులను వెళ్ళగొట్టి బాధపడుచుండిన యాహేమకాంతుని శరీరావయవములను తన హస్తముతో స్పృశింపగా భగవద్భక్తుని హస్తస్పర్శ గలుగుట వలన క్షణకాలములోనే యా రాజునకుండు రోగము మానెను.

శ్లో॥ విష్వక్సేనస్తుసస్తేన సహాతస్యపురీం యయౌ ।
తందృష్ట్వా విస్మితోభూత్వా కుశకేతుర్మహాప్రభుః ॥ ౭౫
ననామశిరసాభక్త్యా దండవత్ప్రణతోభువి ।
గృహంప్రవేశయామాస పార్షదం పరమాత్మనః ॥ ౭౬

తా॥ అనంతరము విష్వక్సేనుఁడు యా రాజుతోగూడ నాతని పట్టణమునకు వెళ్ళఁగా ప్రభువగు కుశకేతుఁడు పాపనివృత్తినిబొంది వచ్చిన తనకుమారుని జూచి మిక్కిలి యాశ్చర్యమునుబొంది యా విష్వక్సేనునకు సాష్టాంగదండప్రణామము జేసి తన కుమారునితోగూడ భగవద్భక్తుఁడగు నా విష్వక్సేను నిగృహమందు ప్రవేశపెట్టెను.

శ్లో॥ స్తుత్వాచవివిధై స్స్తోత్రైః పూజయామాసవైభవైః ।
తస్మై ప్రీతమనాః ప్రాహ విష్వక్సేనో మహాబలః ॥ ౭౭

తా॥ ఆరాజు మహాబలుఁడగు విష్వక్సేనుని యనేకవిధముల స్తోత్రముజేసి తన భాగ్యముకొలఁది పూజించగా నా విష్వక్సేనుఁ డారాజుతో నిట్లుచెప్పెను.

శ్లో॥ హేమకాంతంసముద్దిశ్య యదుక్తంవిష్ణునాపురా ।
తచ్ఛ్రుత్వాకుశకేతుశ్చ పుత్రంరాజ్యేనివేశ్యచ ॥
విష్వక్సేనాభ్యనుజ్ఞాత స్సభార్యోవనమావిశత్ ॥

తా॥ విష్ణుమూర్తి విష్వక్సేనునితో జెప్పినరీతి నా విష్వక్సేనుఁడుచెప్పగా కుశకేతుఁడువిని సంతసించి తనయుని రాజ్యమునందుంచి విష్వక్సేనుఁ డనుజ్ఞనియ్యఁగా నా కుశకేతుఁడు భార్యతోఁగూడ వనమునకేగెను.

శ్లో॥ విష్వక్సేనోహేమకాంత మనుమంత్ర్యాభిపూజితః ।
శ్వేతద్వీపంయయావాధీమా న్విష్ణోఃపార్శ్వేమహామనాః ॥ ౭౯

తా॥ మంచిస్వభావముగల యా విష్వక్సేనుఁడు హేమకాంతునిచే పూజింపఁబడి యనుజ్ఞగొని శ్వేతద్వీపమునకువెళ్ళి విష్ణుసమీపమునందుండెను.

శ్లో॥ హేమకాంతస్తతోరాజా వైశాఖోక్తాన్ శుభావహాన్ ।
విష్ణుప్రీతికరాన్ధర్మాన్ ప్రతివర్షంచకారవై ॥ ౮౦

తా॥ అనంతరము హేమకాంతుఁడు శుభమును గలుగజేయునట్టియు, విష్ణుమూర్తికి సంతోషకరమైనవియు, వైశాఖమాసములో చేయఁదగినవియునగు ధర్మములను ప్రతిసంవత్సరమున జేయుచుండెను.

శ్లో॥ బ్రహ్మణ్యోధర్మమార్గస్థ శ్శాంతోదాంతో జితేంద్రియ ।
దయాళుస్సర్వభూతేషు సర్వయజ్ఞేషుదీక్షితః ॥ ౮౧
ప్రవృద్ధస్సర్వసంపద్భిః పుత్రపౌత్రాదిభిర్వృత ।
భుక్త్వాభోగాన్సమస్తాంశ్చ విష్ణులోకమవాప్తవాన్ ॥ ౮౨

తా॥ బ్రహ్మజ్ఞానము గలవాఁడును, ధర్మమార్గము ననుసరించువాఁడును, ఓర్పుగలవాఁడును, అంతర్బాహ్యేంద్రియముల నిగ్రహించినవాఁడును, సమస్తభూతములయందు దయగలవాఁడును, సర్వ యజ్ఞములను జేసినవాఁడును, సమస్తైశ్వర్యములచే నధికుఁడైనవాఁడును, పుత్ర పౌత్రులు మొదలగువారితో గూడినవాఁడునై యీలోకంబున సమస్తసుఖముల ననుభవించి యనంతరము వైకుంఠమును బొందెను.

శ్లో॥ నేత్థేతు వైశాఖ సమాంశ్చ ధర్మాన్ సుఖప్రియత్వా న్బహు పుణ్యహేతూన్ । పాపేంధనా ద్యగ్ని నిభాం త్సులభ్యాన్ ధర్మాదిమోక్షాంత పుమర్థ హేతూన్ ॥ ౭3

తా॥ కాఁబట్టి అనాయాసముగా జేయఁదగినవియు, విశేషపుణ్యముల నొసగునవియు, పాపములను సమిధలనుదహించుటవలన నగ్నితో సమానమైనవియు, శీఘ్రముగా జేయఁదగినవియు, ధర్మార్థకామమోక్షములను పురుషార్థములకు కారణమైనవియు నగు ధర్మములు వైశాఖమాస ధర్మములకంటె నితర ధర్మములు లేవని నాయభిప్రాయము.

నారదాంబరీషసంవాదే ఘృతదానప్రశంసనే హేమకాంతస్య బ్రహ్మహత్యాది పాపశమనంనామ దశమోధ్యాయ స్సమాప్తః.

అథ ఏకాదశోధ్యాయః.

మైధిలః॥ శ్లో॥ వైశాఖధర్మాస్సులభాః పుణ్యరాశివిధాయకాః ।
విష్ణుప్రీతికరాస్సద్యః పుమర్థానాంతు హేతవః ॥
నప్రఖ్యాతాఃకథంలోకే శాశ్వతాశ్శ్రుతిచోదితాః ॥

తా॥ హేమాంగుఁ డడుగుచున్నాఁడు. ఓ మునీశ్వరా! సులభముగా జేయఁదగినవియు, విశేష పుణ్యములను గలిగించునవియు, విష్ణుమూర్తికి ప్రియమైనవియు, చేసిన తత్క్షణమునందే ధర్మార్థకామమోక్షముల నొసంగునవియు, చిరకాలమునుండు ఫలముల నిచ్చునవియు, వేదములచే జెప్పఁబడునవియు నగు వైశాఖమాసధర్మములు లోకములో నెందువలన ప్రసిద్ధి జెందియుండలేదు.

శ్లో॥ ప్రఖ్యాతారాజసాధర్మా స్తామసాఅపిభూరిశః। దుర్ఘటా బహుయత్నాశ్చ బహుద్రవ్యవ్యయావహాః ॥ కేచిన్మాఘంప్రశంసంతి చాతుర్మాస్యాన్ పరేజగుః ॥ వ్యతీపాతాదిధర్మాంశ్చ వర్ణయంతీహ భూరిశః । ఏతద్వివేకంవిస్తార్య శ్రోతుకామాయమేవద ॥

తా॥ చేయ శక్యముగానివియు, విశేషప్రయత్నముచే జేయఁదగినవియు మిక్కిలి ద్రవ్యము ఖర్చుజేయవలసినవియు నగు రాజసధర్మములు, తామసధర్మములు లోకములో విశేషముగా వ్యాపించియున్నవి. కొందఱు మాఘమాసమును పుణ్యకరమైనదిగాను, మఱికొందఱు చాతుర్మాస్యములను పుణ్యకరములైనవిగాను, మఱి

కొందఱు [illegible] శ్రేష్ఠమైనదిగాను విశేషముగా వర్ణించుచు
న్నారు. [illegible] కర్తరించి పనసలయునని
[illegible]

[illegible] మేకథం।
[illegible] ॥ ౫

తా॥ [illegible] తామసధర్మములు, రాజస
ధర్మములు [illegible] సాత్త్వికధర్మములు ప్రసిద్ధిజెంది
[illegible]

శ్లో॥ [illegible] బహవః కాముకాజనాః।
[illegible] పుత్రపౌత్రాదిసంపదః ॥ ౬

తా॥ [illegible] పుత్రపౌత్రాది సంప
త్తులను [illegible] తామస ధర్మములను జేయు
చున్నారు.

శ్లో॥ [illegible] జజేష్వేకోతకృచ్ఛ్రతః।
స్వర్గాయయతతేలోకే తస్మాద్యజ్ఞాదిసత్క్రియాః ॥ ౭
కుతుతేతిప్రియత్నేన మోక్షంనో పాసతేనరః।
క్షుద్రాశాభూరికర్మాణో జనాఃకామ్యానుపాసతే ॥ ౮

తా॥ మఱియు వెయ్యింటిలో నొకఁ డతికష్టముగా విశేషమైన ప్రయత్నము
చేసి యజ్ఞము మొదలగు సత్క్రియలను జేసి స్వర్గమును బొందుటకు యత్నించును
కాని మనుష్యులు తుచ్ఛవిషయముల నపేక్షించి విశేషకర్మలను జేయుచు నాశ్రిం
చైనను మోక్షమునుగురించి ప్రయత్నము జేయరు.

శ్లో॥ ప్రఖ్యాతారాజసాధర్మా స్తామసాశ్చవిశైన్నృప।
నఖ్యాత స్సాత్త్వికాధర్మా హరిప్రీతికరాశ్శమే ॥ ౯

తా॥ ఓ రాజా! కాబట్టి రాజసధర్మములు, తామసధర్మములు ప్రసిద్ధియు
న్నవి. విష్ణువునకు ప్రియకరమైన సాత్త్వికధర్మములు ప్రసిద్ధిని జెందియుండలేదు.

శ్లో॥ విహాయైకాంతమేధర్మా నిహామాముష్మికప్రదాః।
నజానంతిజనామూఢా మోహితాదేవమాయయా ॥ ౧౦

తా॥ మూఢులగు జనులు దేవమాయకు లోబడినివారలై ఇహలోక పరలోక
సుఖముల నీయునట్టి యీ సాత్త్వికధర్మములను దెలిసికొనరైరి.

శ్లో॥ యఃధర్మాన్ప్రత్యేసంప్రాప్తే సర్వస్మిన్మాధవేనరః ।
మోహానాచరితుంపాప్తం మాధవత్వంనహీయతే । ౧౧

తా॥ గొప్ప యోగ్యతగలవాని పొందినను సమస్త ధర్మముల క్షించినవారిగా మోహకారణములచే నిరర్థ ధర్మములను చేసినవారికి సమస్త సంపత్తులు క్షీణింపక వృద్ధినొందును.

శ్లో॥ కారణంచప్రవక్ష్యామి గోపనీయతమంజసా ।
యద్వైశాఖోక్తధర్మాణాం సాత్వికానాంనృణామిహ ॥ ౧౨

తా॥ భూలోకమునందు సాత్త్వికధర్మములను వైశాఖమాసధర్మములు యొంచు వలన వృద్ధిజెందక ధర్మమున్నదో ఆ కారణమును చెప్పుచున్నాను.

శ్లో॥ సార్వభౌమఃపురాకాశ్యా మిక్ష్వాకుకులభూషణః ।
కీర్తిమానితివిఖ్యాతో నృగపుత్రోమహాయశాః ॥ ౧౩

తా॥ పూర్వమందు కాశియందు ఇక్ష్వాకువంశమునందు పుట్టి ప్రసిద్ధిజెందియుండినవాడును, విశేషకీర్తిగలవాడును, చక్రవర్తియు. నృగమహారాజు పుత్రుడును, కీర్తిమంతుడును రాజుగలడు.

శ్లో॥ జితేంద్రియోజితక్రోధో బ్రహ్మణ్యోరాజసత్తమః ।
ఏకదామృగయాసక్తో వసిష్ఠాశ్రమమాయయౌ ॥ ౧౪

తా॥ ఇంద్రియములను జయించినవాడును, క్రోధములేనివాడును, జ్ఞానము గలవాడునగు నా రాజోత్తముడు యొకప్పుడు వేటయందు వాసక్తిగలవాడై వసిష్ఠుని యాశ్రమమునకు వెళ్ళెను.

శ్లో॥ గచ్ఛన్మార్గేదదర్శాసౌ వైశాఖేధర్మనిష్ఠురే ।
భూయోభూయఃకార్యమాణాన్ శిష్యైస్తస్యమహాత్మనః ॥

తా॥ ఆరాజధర్మములను జేయు శక్యముగాని వైశాఖమాసములో మార్గము నందు వెళ్ళుచు వసిష్ఠమహామునియొక్క శిష్యులు ప్రతిప్రదేశమునందును జేయబడు చుండిన వైశాఖమాసధర్మములను జూచుచుండెను.

శ్లో॥ క్వచిత్ప్రపాంప్రకుర్వంతి ఛాయామండపమేవచ ।
తటప్రపాతంనిస్త్రీర్య వాపీంకుర్వంతినిర్మలామ్ ॥ ౧౬

తా॥ ఒకచోటను చలివేంద్రిను, మఱియొక చోట నీడగానుండు మంటపమును, ఒక్కచోట చెఱువులను, ఒక్కచోట దిగుడుబావులను నేర్పఱిచిరి.

శ్లో॥ మాపపిష్టాన్క్వచిద్వృక్షే వ్యజనైర్వీజయంతిచ ।
క్వచిద్దమక్షీక్షుఖండాన్ క్వచిద్గంధాన్క్వచిత్ఫలమ్ ॥ ౧౭

తా. ఒకానొకచోట చెట్లనీడలయందు ఆయాసము జెంది కూర్చుండినవారిని విసనకర్రలతో విసరుచుండిరి. ఒకచోట చెఱకుగడ నిచ్చుచుండిరి. మఱియొకచోట గంధమును, ఇంకొకచోట ఫలముల నిచ్చుచుండిరి.

శ్లో॥ మధ్యాహ్నే ఛత్రదానంచ సాయాహ్నే పానకస్యచ ।
క్వచిద్దద్యంతితాంబూలం నేత్రేకర్పూరలేపనమ్ ॥ ౧౮

తా॥ మధ్యాహ్న సమయంబున గొడుగుల నిచ్చుటయు, సాయంకాలమున పానకమునిచ్చుటయు, నొకచోట తాంబూలములనిచ్చుటయు, నొకచోట కండ్లకు కర్పూరము బూయుటయు జేయుచుండిరి.

శ్లో॥ సుచ్ఛాయేచవనేకేచి త్సుసంమృష్టాంగణేషుచ ।
కేచిదాస్తరయంత్యస్మిన్ వాలుకానిహితానిచ ॥ ౧౯

తా॥ కొందఱు నీడగల చెట్లక్రిందను, కొందఱు చక్కగా బాగుచేయఁబడిన వాకిండ్లయందునను, మఱికొందఱు చల్లనిప్రదేశము నందుండు నిసుకతిన్నెల యందు నను ఆసనములను పఱచి కూర్చుండఁబెట్టుచుండిరి.

శ్లో॥ కుర్వంత్యాందోళికాం కేచి ద్వృక్షశాఖావలంబినీం ।
కేయూయమితిపప్రచ్ఛ వాసిష్ఠాఇతితేబ్రువన్ ॥ ౨౦

తా॥ ఓరాజా! ఒకానొకచోటున చెట్లయందు నుయ్యేలలనుగట్టి యూగించుచుండిరి. ఈప్రకారము వైశాఖధర్మములను జేయుచున్న యామునులను జూచి మీ రెవరని యారాజడుగఁగా మేము వసిష్ఠమహాముని శిష్యులమని వారు తిఱిగి పలికిరి.

శ్లో॥ కిమేతదితిపప్రచ్ఛ ధర్మావైశాఖచోదితాః ।
పునర్థహేతవఇమే క్రియంతేస్మాభిరంజసా ॥ ౨౧

తా॥ మీరు చేయు కార్యమెందుకొఱకని రాజడుగఁగా నివి వైశాఖమాస ధర్మములు, ధర్మార్థ కామ మోక్షములకు కారణము లైనవి. కాఁబట్టి మేము చేయుచున్నాము.

శ్లో॥ వసిష్ఠస్యాజ్ఞయాచేతి తేబ్రువన్నృపసత్తమం ।
సతదాచరణేపుంసాం కింఫలంకస్తుతుష్యతి ॥
ఏతద్విస్తార్యమేబ్రూత యూయంసమ్యగ్యథాశ్రుతం ।
ఇతిరాజ్ఞాతుసంపృష్టాః ప్రత్యూచుస్తేమహీపతిమ్ ॥ ౨౩

తా॥ వసిష్ఠమునీశ్వరునియాజ్ఞచే నిట్లుచేయుచున్నామని యారాజశ్రేష్ఠునితో మునీశ్వరులు పలుకఁగా నీ వైశాఖమాస ధర్మమును జేయుటవలన పురుషులకు నేమి ఫలము కలుగును. ఏదేవత సంతోషించును. ఈవిషయమునంతయు మీకు తెలిసినంత వఱకు నాకు జెప్పవలయునని తిరిగి రాజడుగఁగా యామునీశ్వరు లాతనితో నిట్లు చెప్పుచున్నారు.

శ్లో॥ గురోరాజ్ఞాక్రమేణైవ కుర్వతాం పథిసత్క్రియాః ।
నాస్మాకమవకాశో౽త్ర గురుంపృచ్ఛయథోచితః ॥ ౨౪

తా॥ గురువుయొక్క యాజ్ఞానుసారముగా మార్గములో నిట్టి మంచికార్యములను జేయుచున్నాము. కాఁబట్టి యీవిషయమును జెప్పుటకు మాకు స్వతంత్రము లేదు. మా గురువువద్దకు వెళ్ళి మీ యిష్టానుసారముగా మీ రే యా మునీశ్వరు నడిగి తెలిసికొనుడు.

శ్లో॥ సవేత్తితత్వతో౽నూనం ధర్మానేతాన్మహాయశాః ।
ఇతిశిష్యైర్వశిష్ఠస్య ప్రత్యుక్తస్తుద్రుతంయయౌ ॥ ౨౫

తా॥ మహానుభావుఁడగు యామునీశ్వరుఁడే యీధర్మములను బాగుగా నెఱిఁగినవాఁడు అని వసిష్ఠమహాముని శిష్యులు చెప్పఁగా నారాజు శీఘ్రముగా నామునీశ్వరునియొద్దకు వెళ్ళెను.

శ్లో॥ వసిష్ఠస్యాశ్రమంపుణ్యం విద్యాయోగోపబృంహితం ।
సమాయాంతంనృపంవీక్ష్య వసిష్ఠఃప్రీతమానసః ౨౬

తా॥ పుణ్యకరమైనదియు, విద్యలు యోగము మొదలగువానిచే నిండియుండిన వసిష్ఠమహామునియొక్క యాశ్రమములో వచ్చుచున్న యారాజును జూచి వసిష్ఠమహాముని సంతోషించెను.

శ్లో॥ ఆతిథ్యంవిధివచ్చక్రే సానుగస్యమహాత్మనః ।
సూపవిష్టఃకృతాతిథ్యః ప్రీతఃపప్రచ్ఛతంగురుమ్ ॥

తా॥ అనంతరమం దా మునీశ్వరుఁడు చతురంగబల సమేతముగా వచ్చుచున్న యారాజును కూర్చుండఁబెట్టి సంతోషముతో గూడినవాఁడై యతిథి సత్కారములనుజేయఁగా నారాజు సంతసించి యాగురువుతో నిట్లు పలుకుచున్నాఁడు.

రాజః॥ శ్లో॥ మార్గేదృష్టంమహాశ్చర్యం త్వచ్ఛిష్యైశ్చకృతంశుభం ।
మయాపృష్టంచతైరోక్తం క్రియమాణంశుభావహమ్ ॥ ౨౮

తా॥ రాజు పలుకుచున్నాఁడు. ఓ మహానుభావా! మీశిష్యులు చేయుచున్న ధర్మకార్యములఁజూచి శుభము లనఁగ మీచే జేయఁబడిన యీకార్యము లెందు నిమిత్తము జేయుచున్నారని వారిని యడుగఁగా వారు సమాధానము చెప్పలేదు.

శ్లో॥ నానాధర్మానవకాశోత్ర హ్యేతద్ధర్మప్రశంసనే ।
కర్తవ్యాచక్రియాస్సాభి ర్గురుణాయాచచోదితా । ౨౯
గురుంగచ్ఛేత్తైరుక్త ఆగతోహంతవాంతికం ।
వ్యాపారితాత్తైస్తేన ప్రశాంతేనాతిథ్యమిచ్ఛతా । ౩౦

తా॥ ఓ మునీశ్వరా! నేను వేటాడుటయం దాసక్తిగలిగి యీవనమునకువచ్చి వేటాడి యలసి మీశిష్యులచే జేయఁబడిన యాతిథ్యమునుగ్రహించి యా ధర్మములను గురించి వారి నడుగఁగా మేము వసిష్ఠమహాముని యాజ్ఞానుసారముగా ధర్మములను జేయువారమేకాని వాని మహత్త్వము జెప్పుటకు నధికారము మాకులేదు. కాన మా గురువు నడిగి తెలుసుకొనుమని వారు చెప్పఁగా మీకడకు వచ్చితిని.

శ్లో॥ దృష్ట్వాంచమార్గేత్విదంపుణ్యాం తవశిష్యైశ్చకారితం ।
జిజ్ఞాసాసీత్తతశ్శ్రోతుం ధర్మానేతాన్మునీశ్వర ॥ ౩౧

తా॥ ఓ మునీశ్వరా! మార్గములో మీ శిష్యులచే జేయింపఁబడుచున్న యా ధర్మములనుజూచి యాశ్చర్యపడి వానివిధానము తెలిసికొన నిశ్చయించి యనంతరం మీవలన యీ ధర్మములను వినుటకొఱకు వచ్చితిని.

శ్లో॥ త్వమాదిరాదిమార్గధర్మా న్సమాచరసివై యతః ।
తాన్ధర్మాన్ శ్రోతుకామాయ శిష్యాయప్రణతాయచ ।
శ్రద్ధధానాయమే బ్రూహి విస్తరాన్మునిపుంగవ ॥

తా॥ ఓ మునిశ్రేష్ఠుడా! నీ వందఱిలో మొదటివాఁడవు గాన మొదటినుండి యుండిన ధర్మముల నెఱిఁగియుంటివి. అట్టి ధర్మములను వినుట కాసక్తిగలవాఁడను. శిష్యుఁడను. నమస్కరించినవాఁడను. శ్రద్ధగలవాఁడనగు నాకుసవిస్తారముగాజెప[illegible]

శ్లో॥ ఇతీక్ష్వాకుకులీనేన రాజ్ఞాపృష్టోమహాయశాః ।
మనసాత్రోపమాపేదే సమ్యక్పృష్టోధునామునా ।
అహో వ్యవస్థితాబుద్ధీ రాజంస్తేద్యసుశిక్షితా ॥ ౩౨

తా॥ ఈ ప్రకారం ఇక్ష్వాకువంశసంభూతుఁడగు కీర్తిమంతునిచే నడుగఁబడిన వాఁడై మహామహిమాన్వితుఁడగు వసిష్ఠమహాముని యితఁడు మంచిప్రశ్న జేసినాఁడని తన మనస్సులో సంతోషించి యిట్లు పలుకుచున్నాఁడు. ఓ రాజా! నీవు మంచిజ్ఞానమును

నేర్చుకొనుటవలన నీ బుద్ధి ధర్మములు వినుటయందు ఆసక్తిగలిగి యున్నది గాన యా
శ్చర్యమయినది.

శ్లో॥ యస్మాద్విష్ణుకథాయాంచ తద్ధర్మాచరణేపిచ ।
మతిరాత్యంతికీజాతా సుకృతంఫలితంతవ ॥ ౩౫

తా॥ ఓ రాజా! విష్ణుకథలను వినుటయందును, విష్ణుధర్మములను జేయుట యందు నీబుద్ధి యాసక్తిగలదై యున్నదిగాన నీవుజేసిన పూర్వపుణ్యము ఫలించినది.

శ్లో॥ ఇతిసంభాష్యరాజానం జాతహర్షస్తమబ్రవీత్ ।
శ్రుణుధర్మాన్ప్రవక్ష్యామి యత్పృష్టోహంత్వయాధునా ॥ ౩౬

తా॥ ఈ ప్రకారము ఆరాజును కొనియాడి సంతసించి యా రాజుతో నిట్లు పలుకుచున్నాడు. ఓ రాజా! నీవిప్పుడు దేనినడిగితివో దానిని జెప్పెదను వినుము.

శ్లో॥ యస్యశ్రవణమాత్రేణ ముచ్యతేసర్వకిల్బిషైః ।
సర్వధర్మాన్పరిత్యజ్య వర్తతేఽవిషయాత్మకః ॥ ౩౭

తా॥ ఏధర్మములను వినుటవలన సమస్తపాపములను, ఇతర సమస్త ధర్మములనువిడిచి విషయవృత్తులకు లోబడకయుండునో అట్టివైశాఖధర్మములను జెప్పెదను

శ్లో॥ వైశాఖస్నానవిరత స్సప్రియోమధువిద్విషః ।

తా॥ వైశాఖమాసములో ప్రాతఃకాలంబున స్నానము జేయువాడు విష్ణుమూర్తికి ప్రియమైనవాడగును.

శ్లో॥ సాంగాన్ధర్మాననుష్ఠాయ వైశాఖోయేననాదృతః ।
స్నానదానార్చనైఃపుణ్యై స్తస్యదూరతరోహరిః ॥

తా॥ సమస్తధర్మములను జేయుచు వైశాఖమాసమునందుమాత్రము స్నానము దానము పూజ మొదలగు పుణ్యకార్యముల నెవడు చేయడో వాడు విష్ణుమూర్తికి ప్రియమైనవాడు కాడు.

శ్లో॥ అస్నాత్వాచాప్యదత్వాచ వైశాఖోయేననీయతే ॥
కర్మణాసతుచండాలో నాత్రకార్యావిచారణా ॥

తా॥ ఎవడువైశాఖమాసములో స్నానముజేయకయు, దానములనియ్యకయు వెళ్ళబుచ్చునో వాడు చేసిన కర్మవలన చండాలుడై పుట్టును. ఇందువిషయమై సందేహము లేదు.

శ్లో॥ వైశాఖోక్తైర్మహాధర్మై ర్యేచావాధితోహరిః ॥
తైశ్చతోషంసమాయాతి ప్రదదాతిసమీహితం ।

లక్ష్మీభర్తాజగన్నాథో హ్యశేషాఘౌఘనాశనః ॥ ౪౧

తా॥ వైశాఖమాసములో చేయవలసిన యుత్తమధర్మములను జేసి యెవఁడు విష్ణుమూర్తిని సేవించునో వాని యొక్క ధర్మములచే ప్రపంచమునకు నధిపతియగు విష్ణుమూర్తి సంతోషించి వాని సమస్త పాపరాసులను నశింపఁజేసి వానికి కోర్కెల నిచ్చుచున్నాఁడు.

శ్లో॥ ధర్మైస్సూక్ష్మైశ్చ ప్రీణాతి న ప్రయాసైర్ధనైరపి ।
భక్త్యా సంపూజితో విష్ణుః ప్రదదాతి సమీహితమ్ ॥ ౪౨

తా॥ సూక్ష్మములగు నితర ధర్మములచేతగాని, కష్టమైన కార్యములచేతను గాని, ధనములచేతనుగాని విష్ణుమూర్తి సంతోషింపడు. భక్తిగలిగి పూజించినయెడల విష్ణుమూర్తి కోరిన కోర్కెల నిచ్చుచున్నాఁడు.

శ్లో॥ తస్మాద్రాజన్ సదా భక్తిః కర్తవ్యా మధువిద్విషః ।
జలేనాపి జగన్నాథః పూజితః క్లేశహాహరిః ॥ ౪౩

తా॥ ఓ రాజా! ఆకారణమువలన యెల్లప్పుడు విష్ణుమూర్తియొక్క భక్తినే కోరవలయును. భక్తియుండి విష్ణుమూర్తిని జలముతో పూజించినను సమస్త కష్టములను పోఁగొట్టును.

శ్లో॥ పరితోషం వ్రజత్యాశు తృషార్తస్సలిలైర్యథా ।
మహదప్యల్పదం కర్మ తథా హ్యల్పాది భూరిదమ్ ॥ ౪౪

తా॥ భక్తితో పూజించినయెడల దప్పిక యైనవానికి జలము నిచ్చినట్లుగానే విష్ణుమూర్తి శీఘ్రముగా సంతోషించును. భక్తిగలిగిన కర్మ కొంచెమైనను విశేష ఫలమునిచ్చును. భక్తిలేనికర్మ గొప్పదయినను కొంచెముఫలము నేయిచ్చును.

శ్లో॥ కర్మణో భూరి హేతుత్వే న హేతూ మహదల్పకే ।
కింతు కర్మస్వరూపం చ గహనా కర్మణో గతిః ॥ ౪౫

తా॥ కర్మ విశేషఫలము నిచ్చుటకు చిన్నకర్మయనియు, పెద్దకర్మయనియు కారణముగా జెప్పగూడదు. ఫలముల భేదములు కర్మననుసరించియున్నవి. కర్మను సంపూర్ణముగా తెలిసికొనుట శక్యముకాదు.

శ్లో॥ వైశాఖోక్తా ఇమే ధర్మా స్స్వల్పాయాసకృతా అపి ।
బహువ్యయవిహీనాశ్చ విష్ణోః ప్రీతికరాశ్శుభాః ॥ ౬౪

తా॥ వైశాఖమాసములో జేయుటకు జెప్పఁబడిన యీ ధర్మములు సులభముగా జేయఁదగినవయినను విశేష ద్రవ్యఖర్చు లేనివయినను, విష్ణువునకు సంతోషకరములై శుభముల నొసంగును.

శ్లో॥ తస్మాత్త్వమపిభూపాల వైశాఖోక్తాన్సమాచర ।
త్వద్రాష్ట్రియైర్జనైస్సర్వైః కారయేమాన్‌శుభావహాన్॥ ౪౭

తా॥ ఓ రాజా! శుభములను గలిగించునట్టి యీ వైశాఖమాస ధర్మములను నీవును జేయుము. నీ రాజ్యమునం దుండువారిచేతను చేయింపుము.

శ్లో॥ నకరోతిచయోధర్మాన్ వైశాఖోక్తాన్నరాధమః ।
బహుధాశిక్ష్యమాణోపి సదండ్యస్తవభూపతే ॥ ౪౮

తా॥ ఏమనుష్యుఁడు అనేకవిధములుగా బోధింపఁబడినను వినక జ్ఞానములేనివాఁడై వైశాఖధర్మములను జేయఁడో యట్టివానిని నీవు శిక్షింపవలయును.

శ్లో॥ ఇత్యావశ్యకతాంసమ్యక్ఛాస్త్రైర్వ్యుత్పాద్యతస్యచ ।
పశ్చాద్వైశాఖనిర్దిష్టాన్ ధర్మాన్ప్రోవాచసర్వశః ॥ ౪౯

తా॥ ఈ ప్రకారము వైశాఖమాస ధర్మము ముఖ్యముగా జేయవలయు నని శాస్త్రములచే ప్రతిపాదనచేసి యనంతరము వైశాఖమాసములో జేయవలసిన సమస్త ధర్మములను జెప్పెను.

శ్లో॥ శ్రుత్వాతాంత్సకలాన్‌ధర్మాన్ గురుంసంపూజ్యభక్తితః ।
సరాజాగృహమాపన్న సర్వాన్‌ధర్మాంశ్చకారహ ॥ ౫౦

తా॥ ఆ రాజు వసిష్ఠమహాముని చెప్పిన సమస్త ధర్మములను విని గురువును భక్తితో పూజించి యింటికివెళ్ళి సమస్తధర్మములను జేసెను.

శ్లో॥ భక్తిమాన్‌కేశవేరాజన్ దేవదేవేనిరంజనే ।
నాన్యంపశ్యతిదేవేశా త్పద్మనాభాన్మహీపతిః ॥ ౫౧

తా॥ ఓ రాజా! ఆ కీర్తిమంతుఁడు దేవతలకు దేవుండును, విమరహితుండు నగు విష్ణుమూర్తి యందు భక్తిగలవాఁడై దేవదేవుఁడగు నా విష్ణునికంటె మఱియొకనిని ధ్యానింపకయుండెను.

శ్లో॥ భేరీముద్ఘోషమాతంగే స్వరాష్ట్రేఘోషయద్భటైః ।
అష్టవర్షాధికోమర్త్యో హ్యశీతిర్నహిపూర్యతే ॥
ప్రాతర్నస్నాతిమేషస్థే సూర్యేసర్వోపియోజనః ।

గమేదంత్యశ్చ వధ్యశ్చ నిర్వాస్యో విషయాద్ధ్రువమ్ ॥ ౫౩

తా॥ ఆ రాజు యేనుఁగు నెక్కి భేరీని మ్రోయించుచు నిట్లు చాటించెను. నా రాజ్యములో నెనిమిది సంవత్సరములకంటె నధికమైన వయస్సు గలవాఁడైనను, యెనుబది సంవత్సరములకంటె తక్కువగా నున్నవాఁడు నెవఁడైనను సూర్యుఁడు మేషరాశియందుండఁగా అనఁగా వైశాఖమాసములో ప్రాతఃకాలంబున స్నానము జేయనివాఁడు శిక్షింపఁదగినవాఁడును, వధింపఁదగినవాఁడు నగును. లేక వానిని పట్టణమునుండి [illegible] [illegible]కును నిశ్చయము.

శ్లో॥ పితా వాయదివాపుత్రో భార్యావాథసుహృజ్జనః ।
వైశాఖధర్మహీనశ్చ నిగ్రాహ్యోదస్యువన్మయా ॥ ౫౪

తా॥ తండ్రిగాని, తనయుఁగాని, భార్యగాని, స్నేహితుఁడుగాని యెవరైనను వైశాఖమాసములో ధర్మములను జేయనివానిని దొంగవానివలెనే శిక్షింతురు.

శ్లో॥ దాతవ్యంవిప్రముఖ్యేభ్యః స్నాత్వాప్రాతర్జలేశుభే ।
ప్రపాదానాదిధర్మాంశ్చ కురుధ్వంశక్తితోనఘాః । ౫౫

తా॥ ప్రాతఃకాలంబున లేచి శ్రేష్ఠమైన జలములో స్నానముజేసి బ్రాహ్మణోత్తములకు దానములియ్యవలయును. ఓ పుణ్యాత్ములారా! వఱియు చలివేంద్రి మొదలగు ధర్మములను మీశక్తిననుసరించి చేయుఁడు.

శ్లో॥ విప్రంచధర్మవక్తారం గ్రామేగ్రామేన్యవేశయత్ ।
పంచాశద్గ్రామాణా మకరోదధికారిణమ్ ॥
తండార్థంత్యక్తధర్మాణాం దశవాజిసమన్వితం ।
ఏవంప్రవృత్తస్సర్వత్ర సార్వభౌమస్య శాసనాత్ ॥ ౫౬

తా॥ వైశాఖమాస ధర్మములను బోధించునట్టి బ్రాహ్మణుని ప్రతిగ్రామంబున కాపురముంచెను. ధర్మములనువిడిచినవారలను శిక్షించుటకొఱకు పదిగుఱ్ఱముల నిచ్చి ఆయిదుగ్రామములకొక యధికారి నేర్పఱచెను. ఈప్రకారము ఆరాజు శాసనము అంతటను వ్యాపింపజేసెను.

శ్లో॥ ప్రవృద్ధోధర్మవృక్షోయం సర్వదేశేషువిస్తరాత్ ।
యేకేచిన్నిధనంయాంతి భూపాలవిషయేనరాః ॥
క్రమదాశ్చనృపశ్రేష్ఠ తేయాంతిహరిమందిరం ।
అవశ్యంవైష్ణవోలోకః ప్రాప్యతేమానవైర్గృతమ్ ॥ ౫౭

తా॥ ఆరాజుయొక్క దేశమంతటను ధర్మమనెడు వృక్షము స్థాపింపఁబడెను.

ఆరాజుయొక్క దేశములో పురుషులుగాని, స్త్రీలుగాని యెవరయినను మృతినొందిన వారు విష్ణులోకమును బొందుచున్నారు. ఓ రాజా! మనుష్యు లందఱును శీఘ్రము గానే వైకుంఠమును బొందుచున్నారు.

శ్లో॥ వ్యాజేనాపిసకృత్స్నాతః ప్రాతర్మేషగతేరవౌ ।
సర్వపాపవినిర్ముక్తో యాతివిష్ణోఃపరంపదమ్ ॥ ౬౦

తా॥ సూర్యుఁడు మేషరాశియందుండఁగా ప్రాతఃకాలంబున యే మిషచేత నయినను స్నానముచేసినయెడల నట్టివాఁడు సమస్తపాపములను విడిచినవాఁడై విష్ణు లోకమును బొందును.

శ్లో॥ నప్రాప్నోతియమంధర్మం సకృద్వైశాఖస్నానతః ।
వైలేఖ్యమగమద్రాజా రవిసూనుస్తదానృప ॥ ౬౧

తా॥ ఓరాజా! అప్పుడు వైశాఖమాసములో ప్రాతఃకాలస్నానము నందఱు జేయుటచే నొక్కరయినను యమలోకమునకు వెళ్ళకుండుటచే నా యమధర్మరాజు నకు లెక్కవ్రాయుట మానవలసివచ్చెను.

శ్లో॥ లేఖకర్మణివిశ్రాంత శ్చిత్రగుప్తోభవే త్తదా ।
మార్జితానిచలేఖ్యాని పురాపాపోద్భవానిచ ॥ ౬౨

తా॥ వ్రాయఁదగిన లెక్కలు లేకుండుటచే చిత్రగుప్తుఁ డూరకుండెను. మఱియు నిప్పుడుచేసిన పుణ్యవశమున పూర్వమందు వ్రాయఁబడిన పాపములన్నియు తుడిచివేయఁబడెను.

శ్లో॥ గచ్ఛద్భిర్వైష్ణవైర్లోకం స్వకర్మభిరుపార్జితైః ।
శూన్యాస్తునరకాస్సర్వే పాపప్రాణివివర్జితాః ॥ ౬౩

తా॥ తమ కర్మములను జేయుచు పుణ్యముగలవారగుటచే శీఘ్రముగా విష్ణు లోకముమగుఱించి సర్వజనులు వెళ్ళుటవలనను, యమలోకమునకు జీవులు వెళ్ళకుం డుటవలనను నరకములన్నియు శూన్యములైయున్నవి.

శ్లో॥ భగ్నయానోభవన్మార్గో వైశాఖస్యప్రభావతః ।
సర్వేపివిమలాకారా జనాయాంతిహరేఃపదమ్ ॥ ౬౪

తా॥ యమలోకమునకుండు మార్గమున నడచువారు లేక శూన్యమైయున్నది. వైశాఖమాహాత్మ్యమువలన విష్ణుభక్తులందఱును నిర్మలస్వరూపముగలవారలై జను లందఱును వైకుంఠమును బొందుచున్నారు.

శ్లో॥ స్వర్గేనాంతు యేలోకా శూన్యాన్యాస్సంత్యతథాభవన్ ।
శూన్యత్రిపిష్టపేజాతే శూన్యేషు నరకేషుచ ॥
నారదోధర్మరాజానం గత్వాచేదము వాచహా॥

తా॥ స్వర్గలోకములన్నియు శూన్యములుగా నున్నవి. ఇట్లు స్వర్గము నరకమును శూన్యములైయుండఁగా నంతట నారదుఁడు యమలోకమునకు వెళ్ళి యమధర్మరాజుతో నిట్లనుచున్నాఁడు.

శ్లో॥ నారదఉవాచ శోభయతే రాజన్ ప్రాక్ఛ్రితోనరకేయథా ॥
జీవానాం క్రియతే లేఖ్యం కించిద్దుష్కృతకర్మణాం ।
చిత్రగుప్తో మునిరివ స్థితోయం మునిసంస్థితః ॥ ౬౭

తా॥ ఓ యమధర్మరాజా! పూర్వమందు నరకమందు రోదనధ్వనులు వినఁబడినట్లుగా నిప్పుడు రోదనధ్వను లెందువలన వినఁబడుటలేదు? మఱియు జీవుల పుణ్యపాపములను వ్రాయునట్టి చిత్రగుప్తుఁడును పాపాత్ముల పాపముల లెక్క నేమియును వ్రాయక మునీశ్వరునివలెఁ గూడి యెందువలన మౌనము నవలంబించియుండెను?

శ్లో॥ కారణం బ్రూహిరాజేంద్ర నయాంతి తవమందిరం ।
మనుష్యాః పాపకర్మాణో మాయాదంభవివర్జితాః ॥ ౬౮

తా॥ ఓ యమధర్మరాజా! మనుష్యులు విశేష పాపకార్యములను జేయుచుచూ, కపటము మొదలగు దుర్గుణము లధికముగా నుండువారలు గదా. అట్టివారు నీస్థానమునకు రాకుండుటకు కారణమేమైయుండునో చెప్పుము.

శ్లో॥ ఏవముక్తే తు వచనే నారదేన మహాత్మనా ।
ప్రహస్యైవ స్వతో రాజా కించిద్దైన్యసమన్వితః ॥ ౬౯

తా॥ ఈ ప్రకారము నారదుఁడడుగగా యమధర్మరాజు కొంచెము దీనమైన ముఖముగలవాఁడై నారదునితో నిట్లు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ యోఽయం నారదభూపాలః పృథివ్యాం సాంప్రతంస్థితః ।
సోఽతిభక్తో హృషీకేశే పురాణపురుషోత్తమే ॥ ౭౦

తా॥ ఓ నారదా! ఇప్పుడు భూలోకములో నుండునట్టిరాజు దేవతలకందఱికిని ప్రభువగు విష్ణుమూర్తియందు విశేషభక్తిగలవాఁడు.

శ్లో॥ ప్రబోధయతి వైశాఖ ధర్మాంభేరీస్వనేనచ ।
అష్టవర్షాధికో మర్త్యో హ్యశీతివర్ష హీపూర్యతే ॥ ౭౧

తా॥ ఎనిమిది సంవత్సరములకు పైగా నుండువాఁడును, ఎనుబది సంవత్సరములకు లోపుగా నుండువాఁడును వైశాఖధర్మమును జేయవలయునని భేరీమోయింపుచు నారాజా తనదేశమునం దంతటను చాటింపుజేయించెను.

శ్లో॥ యోవైహ్యకృతవైశాఖ స్సమేదండ్యోనసంశయః ।
తద్భయాద్ధిజనాస్సర్వే నోల్లంఘంతికదాచన ॥ 22

తా॥ ఎవఁడు వైశాఖధర్మమును జేయకుండునో వానినివధింతును. సంశయములేదనెను. కాఁబట్టి ఆరాజాయొక్క భయమువలన జనులందరు నారాజానాజ్ఞ నొకప్పుడయిన నతిక్రమించకుండిరి.

శ్లో॥ గచ్ఛంతివైష్ణవంధామ కర్మణాతేననారద ।
వైశాఖసేవనాల్లోకా యాస్యంతిహరిమందిరమ్ ॥ 23

తా॥ ఓ నారదా! అట్టి పుణ్యకర్మమువలన విష్ణులోకమును బొందుచున్నారు కాఁబట్టి వైశాఖమాసధర్మ మాచరించుటచే జనులందఱు వైకుంఠమునుబొందగలరు.

శ్లో॥ తేనరాజ్ఞామునిశ్రేష్ఠ మార్గోలుప్తోమమాధునా ।
కృతాహీనరకాశ్శూన్యా లోకాశ్చాపిదివౌకసామ్ ॥ 24

తా॥ ఓ మునీశ్వరా! ఆకారణమువలన నా లోకమునకు వచ్చునట్టి మార్గము శూన్యమైనది. నరకములును పాపులులేక శూన్యముగానుండెను. యజ్ఞాదిపుణ్యకర్మములచే పొందదగిన యితరమైన దేవేంద్రాదుల లోకములును శూన్యముగానుండినవి. అనఁగా సమస్తకర్మములను విడిచి యొక్క విష్ణుభక్తినే గలిగియున్నారు.

శ్లో॥ విశ్రాంతోలేఖకోలేఖే లిఖితంమార్జితంజనైః ।
వైశాఖమాసధర్మస్య మాహాత్మ్యంత్వేదృశంమునే ॥ 25

తా॥ ఓ మునీశ్వరుఁడా! లేఖరియగు చిత్రగుప్తుఁడు వ్రాయఁదగిన విషయము లేకుండుటచే నూరకుండెను. మఱియు జనులు పుణ్యము లను జేయుటచే నింతకుపూర్వము వ్రాయఁబడిన పాపములన్నియు తుడిచివేయఁబడెను. కాఁబట్టి వైశాఖమాసధర్మ మిటువంటి మహత్తుగలిగియున్నది.

శ్లో॥ బ్రహ్మహత్యాదిపాపాని విముక్తానిజనైర్ద్విజ ।
కృత్వావైశాఖకృత్యాని యాంతివిష్ణోఃపరంపదమ్ ॥ 26

తా॥ ఓ బ్రాహ్మణుఁడా! మనుష్యులు వైశాఖమాస ధర్మములను జేయుటవలన బ్రహ్మహత్య మొదలగు సమస్తపాపములను విడచి విష్ణుమూర్తియొక్క శ్రేష్ఠమగు లోకమును బొందుచున్నారు.

శ్లో॥ సోఽహం కాష్ఠసమో జాతో నకశ్చిన్మమగోచరః ।
యుద్ధంకృత్వాతుతంహన్మి సర్వాధాద్యమహాబలమ్ ॥ ౭౭

తా॥ ఓమునీశ్వరా! ఈనేను యేపనియును లేనివాఁడనై యేమియును తోచనివాఁడనై కొయ్యవలె నుంటిని. కాఁబట్టి యాతండు మహా బలముగలవాఁడయినను సమస్తవిధములచేతను వానిని చంపవలయునని కొంటిని.

శ్లో॥ అకృత్వాస్వామికార్యంతు నిర్వ్యాపారో యదిస్థితః ।
తస్యవృత్తింసమశ్నాతి సయాతినరకంధ్రువమ్ ॥ ౭౮

తా॥ ఎవఁడు తనయజమానుని ద్రవ్యమనుభవించుచు వానికార్యమును జేయక యూరకుండునో అట్టివాఁడు నరకమును బొందును. నిశ్చయము.

శ్లో॥ యదిదైవాదవధ్యోఽహం తదాబ్రహ్మాణమేత్యచ ।
నివేద్యతస్మైతత్సర్వం పశ్చాత్స్వస్థితిర్భవమ్ ॥

తా॥ ఆరాజు దైవయోగమువలన మరణమునొందఁడేని యనంతరము సత్యలోకమునకువెళ్ళి బ్రహ్మతో నీవృత్తాంతమునంతయు జెప్పి యటుపిమ్మట నాలోకమునకువచ్చి సుఖముగానుండును. అప్పుడు నాయందేమియు లోపముండదు.

శ్లో॥ ఇత్యుక్త్వాద్విజమామంత్ర్య సానుగః ప్రయయాభువం ।
సకలో మహిషారూఢో దండముద్యమ్యభీషణమ్ ॥ మృత్యురోగజ్వరాద్యైశ్చ పార్షదైశ్చ మహోత్కటైః । పంచాశత్కోటిసంఖ్యాకై ర్యమదూతైర్వృతస్తతః ॥ సతూర్ణంతస్యరాజర్షే రురోధసకలాం పురీం । శంఖందధ్మౌమహాఘోరం సర్వలోకభయంకరమ్ ॥ ౮౨

తా॥ ఈప్రకారము మునీశ్వరునితోబలికి యాముని నిపంపించి యాయమధర్మరాజు భయంకరమగు దండమును ధరించి మహిషవాహనము నెక్కి మృత్యువు, రోగము జ్వరము మొదలగు క్రూరులగు నేబదికోట్ల సైనికులతోఁగూడి శీఘ్రముగా భూలోకమునకువెళ్ళి యారాజశ్రేష్ఠుని పట్టణమంతయు ముట్టడించి లోకమంతయు భయపడునట్లు పెక్కలి గొప్పదియగు తన శంఖమును పూరించెను.

శ్లో॥ తచ్ఛ్రుత్వాసతురాజర్షిః జ్ఞాత్వావైవస్వతంయమం ।
ససజ్జీకృతసర్వస్వః పత్త్రనాన్నిర్యయౌరుషా ॥ ౮౩

తా॥ ఇట్లు చేయఁబడినశంఖధ్వనిని యారాజశ్రేష్ఠుఁడువిని సూర్యసుతుఁడగు యమునిగా నెఱింగి సైన్యమునంతయు నాయత్తపఱచుకొని కోపముగలవాఁడై పట్టణమునుండి బయలువెడలెను.

శ్లో॥ తయోర్యుద్ధమభూత్తత్ర భీషణంరోమహర్షణం ।
మృత్యుంకాలంతథారోగం యమదూతపతింతథా ॥
జిత్వాక్షణేనరాజర్షి ర్ద్రావయామాసరోషతః ॥

తా॥ అప్పు డుభయ సేనలకు యుద్ధమాయెను. ఆ సమయంబున భయంకరుం డును, ఆశ్చర్యకరుండునగు మృత్యుదేవతను, కాలుని, రోగుని, యమదూతలను ఆ రాజు క్షణకాలములో జయించి మిక్కిలి కోపమునవలంబించి పాఱిపోవునట్లుగా చేసెను.

శ్లో॥ తతః క్రుద్ధోయమోరాజా స్వయమభ్యేత్యతంరుషా ।
యుయోధబహుభిర్బాణై స్సింహనాదంచకారహ ॥

తా॥ అనంతరము యమధర్మరాజు కోపముగలవాఁడైవచ్చి యారాజునొచ్చునట్లనేకబాణములనేసి సింహధ్వనినిజేసెను.

శ్లో॥ చకర్తరాజాతస్యాపి కార్ముకంవిశిఖైస్త్రిభిః ।
పునశ్చర్మాసిమాదాయ యమోహంతుమథాగమత్ ॥

తా॥ ఆరాజు మూఁడు బాణములనేసి యా యముని ధనస్సును ఖండించెను. ఆయమధర్మరాజు తిఱిగి చర్మముగల మఱియొకఖడ్గమునుదీసికొని యారాజునుచంపుటకు వెళ్ళెను.

శ్లో॥ తందృష్ట్వాతునృపఃక్రుద్ధః పునశ్ఛిత్వాసిచర్మణీ ।
నిచఖానలలాటేచ శరంకాలోరగప్రభం ।
యమస్తేనాహతఃక్రుద్ధ స్తతోదండముపాదదే ॥ ౮౮

తా॥ ఆ యమధర్మరాజునుజూచి రాజు కోపించి తిఱిగి ఖడ్గమును వరను తెగగొట్టి కాలసర్పముతో సమానమగు బాణమును ముఖమునందు వేయఁగా నా యమ ధర్మరాజు కోపించి యనంతరము తనకు ముఖ్యాయుధమైన దండమును తీసికొనెను.

శ్లో॥ బ్రహ్మాస్త్రేణచసంమంత్ర్య దండంతస్మైన్యముమోచహ ।
హాహాకారోమహానాసీ జ్జనానాంపశ్యతాంతదా ॥ ౮౯

తా॥ బ్రహ్మాస్త్రమంత్రమును పఠించి దండమును నా రాజుమీదికి విడువఁగా నంతట జనులందఱుజూచుచు మిక్కిలి ఘోరమైనకార్యముపుట్టెననియాశ్చర్యపడిరి.

శ్లో॥ తదావిష్ణుస్స్వభక్తస్య రక్షార్థ్యేప్రాహిణోదరిం ।
విష్ణుముక్తంతదాచక్రం శీఘ్రమాగత్యతద్రణే ॥

యమదండేనసంయుధ్య తద్బ్రహ్మాస్త్రంనివార్యచ ।
యమంహంతుమథారేభే సహస్రారంమహాద్భుతమ్ ॥ ౯౧

తా॥ అప్పుడు విష్ణుమూర్తి తన భక్తుని రక్షించుటకొఱకు చక్రమును పంపించగా నాచక్రము శీఘ్రముగా యుద్ధభూమికివచ్చి బ్రహ్మాస్త్ర మంత్రముచే నభిమంత్రింపఁబడిన యాదండముతో యుద్ధముచేసి యాదండమునోడించి వెయ్యిఅంచులు గలదియు, మిక్కిలి యాశ్చర్యకరమగు నా చక్రము యమధర్మరాజును చంపుటకు ప్రయత్నించెను.

శ్లో॥ దేవభక్త స్తతోభీత స్తదాసౌచక్రమంజసా ।
సహస్రారనమస్తేస్తు విష్ణుపాణివిభూషణ ॥
త్వం సత్యలోకరక్షాయై హరిణాచ ధృతంపురా ।
త్వాంయాచేద్య యమంత్రాతుం విష్ణుభక్తంమహాబలమ్॥ ౯౨

తా॥ అనంతరము విష్ణుభక్తుఁడగునట్టి యా రాజు భయపడి శీఘ్రముగా నాచక్రము నిట్లు ప్రార్థించెను. వెయ్యి అంచులు గలుగునట్టియు, విష్ణుమూర్తి చేతికి నలంకారమైనట్టి యోచక్రమా ! నీకు నమస్కారము. పూర్వమందు విష్ణుమూర్తి సమస్తలోకములను రక్షించుటకొఱకు నిన్ను తనహస్తమువందు ధరియించెను. అట్టి నిన్నిప్పుడు మిక్కిలి బలముగలవాఁడును, విష్ణుమూర్తిభక్తుండునగు యమధర్మరాజును రక్షించుకొఱకు యాచించుచున్నాను.

శ్లో॥ నృణాందేవదుర్హాంకాల స్త్వమేవహినచాపరః ।
తస్మాదేనంయమంరక్ష కృపాంకురుజగత్పతే ॥ ౯౩

తా॥ ప్రపంచమునకు నధిపతివగు నోచక్రమా! దేవతలకు నపకారఁజేయునట్టి మనుష్యులను శిక్షించుటకు యముఁడవు నీవేకాని మఱియొకరులేరు. కాబట్టి యీ యమునియందు దయయుంచి రక్షింపుము.

శ్లో॥ నృపేణైవంస్తుతంచక్రం యమంహిత్వానృపాంతికం ।
పునర్యయౌమహారాజ దేవానాంపశ్యతాందివి ॥ ౯౪

తా॥ ఓరాజా! ఈప్రకారము రాజు స్తుతింపగా నాచక్రము యముని విడిచి యాకాశంబున దేవతలందఱు చూచుచుండఁగా నారాజువద్దకు తిరిగి వెళ్ళెను.

శ్లో॥ తతోయమోతినిర్విణ్ణో బ్రహ్మణస్సదనంయయౌ ।
సదదర్శసమాసీనం మూర్తామూర్తజనైర్వృతమ్ ॥ ౯౫

తా॥ అనంతరము యముఁడు మిక్కిలి వ్యసన భయములుగలవాఁడై బ్రహ్మలోకమునకు వెళ్ళి యచ్చట శరీర రహితులగువారితోడ గూడి చుట్టుకొనఁబడి కూర్చుండియున్న బ్రహ్మను జూచెను.

శ్లో॥ దేవాశ్రయంజగద్బీజంర సర్వలోకపితామహం। ఉపాస్యమానంవిబుధై ర్లోకపాలై ర్ద్విగీర్వరైః ॥ ఇతిహాస పురాణాద్యై ర్వేదైర్విగ్రహసంస్థితైః । మూర్తిమద్భి స్సముద్రైశ్చ నదీభిశ్చ సరోవరైః ॥ దేహవద్భి స్తథావృక్షై రశ్వత్థాద్యైరశేషితైః । వాపీకూపతటాకైశ్చ మూర్తిమద్భిశ్చపర్వతైః ॥ అహోరాత్రై స్తథాపక్షై ర్మాసై స్సంవత్సరై స్తథా । కళాకాష్ఠానిమేషైశ్చ ఋతుభిశ్చాయనై ర్యుగైః ॥ సంకల్పైశ్చవికల్పైశ్చ నిమేషోన్మేషణై స్తథా । ఋక్షై ర్యోగై కరణైః పూర్ణిమాస్యేందు సంక్షయైః ॥ సుఖై ర్దుఃఖై ర్భయై శ్చైవ లాభాలాభై ర్జయాజయైః । సత్త్వేనరజసాచైవ తమసాచసమన్వితమ్ ॥ శాంతమోఢాతిఘోరైశ్చ వికారైః ప్రాకృతైరపి। వాయునాదేవదేవేన శ్లేష్మపిత్తాదిభిర్వృతమ్ । ౧౦౩

తా॥ మఱియు బ్రహ్మ యెటువంటివాఁడనఁగా దేవతలకు నాధారమైనవాఁడును, ప్రపంచమునకు కారణుఁడును, లోకములన్నిటికంటెను పూర్వుఁడును, అష్టదిక్పాలకులచేతను ఇతరదేవతలచేతను సేవించబడువాఁడును, శరీరసహితమునున్నట్టి ఇతిహాసములు, పురాణములు, వేదములతోడను ఆకారమును ధరియించిన సముద్రములు నదులు సరస్సులతోడను, ఆకీతిగానే యాకారమును ధరియించిన రావి మొదలగు సమస్తవృక్షములతోడను, శరీరమును ధరియించిన దిగుడుబావులు, నూతులు, చెఱువులు, పర్వతములు, పగళ్ళు, రాత్రులు, పక్షములు, మాసములు, సంవత్సరములు, కళలు, కాష్ఠలు, నిమేషములు, ఋతువులు, ఆయనములు, యుగములు, సంకల్పములు, వికల్పములు, నిమేషములు, రెప్పపాట్లు, నక్షత్రములు, యోగములు, కరణములు, పూర్ణిమలు, అమావాస్యలు, సుఖములు, దుఃఖములు, భయములు, లాభములు, నష్టములు, జయములు, అపజయములు, సత్త్వము, రజస్సు, తమము మొదలగు వానిఁ గూడియుండినవాఁడును, దేహవంతంబులగు శాంతము, మూఢత, ఘోరము, వికారము ప్రకృతి సంబంధములగు గుణములు దేవతలకందఱకు నాధారుండగు వాయువును, శ్లేష్మము, పైత్యము మొదలగు గుణములతోడను గూడియుండిన బ్రహ్మను చూచెనని పూర్వముతో నన్వయించుకొనవలయును.

శ్లో॥ తేషాంమధ్యేవిశత్సోరి స్సవ్రీడాచవధూర్యథా ॥
విలోకయన్నధరాపృష్ఠం మ్లానవక్త్రోంవ్యదర్శయత్ ॥ ౧౦౪

తా॥ ఈప్రకారము సకలపరివారముతోడను గూడియున్న బ్రహ్మయొక్క సభామధ్యభాగంబునకు సిగ్గుగలయాడుదివలెనే యముఁడు నేలవంక నేజూచుచు వెళ్ళి కూర్చుండఁగా నట్టి దీనముఖముతోనున్న యముని చూచెను.

శ్లో॥ సంప్రవిష్టంయమందృష్ట్వా సకాశస్థంసహానుగం ।
విస్మితాస్తేమిథఃప్రోచుః కిమర్థంభాస్కరిస్త్విహ ॥ ౧౦౫
సంప్రాప్తోలోకకర్తార మిష్టందేవపితామహం ।
నిర్వ్యాపారోక్షణమపి యోయంనాస్తేరవేస్సుతః ॥ ౧౦౬

తా॥ సమీపమందు అనుచరసహితముగా సభను ప్రవేశించుచున్న యముని జూచి ఆ సభయందుండినవారు తమలోదామిట్లు చెప్పుకొనసాగిరి. యముఁడు లోకమును సృజించునట్టియు, సమస్తప్రాణులకు పూర్వుఁడైనట్టి బ్రహ్మవద్దకు నెందు నిమిత్తమువచ్చియున్నాఁడు. ఈయముఁడు వ్యాపారములేక యొక క్షణకాలంబైన నూరకుండువాఁడు కాఁడు.

శ్లో॥ సోయమభ్యాగతఃకస్మా త్కశ్చిత్ క్షేమందివౌకసాం ।
ఆశ్చర్యాతిశయోయశ్చ సమ్మార్జితపటస్త్వయమ్ ॥ ౧౦౭

తా॥ అట్టి యీయముఁడు దేవతలకు క్షేమమునిమిత్తమైవచ్చెనో, లేక మరి యేకారణమైయుండునో తెలియదు. మఱియు నితనియొద్దనుండు పాపములను రద్దు చేయఁబడిన పటమును జూడఁగా మిక్కిలి యాశ్చర్యముగానున్నది.

శ్లో॥ లేఖకస్తమనుప్రాప్తో దైన్యేనమహతాన్వితః ।
నకదాచిత్పటోహ్యస్య మార్జితోధర్మభీరుణా ॥ ౧౦౮

తా॥ యమునియొద్ద లేఖరియైన చిత్రగుప్తుఁడును విచారయుక్తమయిన ముఖముగలవాఁడై యీయమునితోగూడ వచ్చుచున్నాఁడు. ధర్మమునుగురించి భయఁపడువాఁడుగాన యెన్నఁడును వ్రాసినపద్దులను తుడుపుపెట్టియుండలేదు.

శ్లో॥ యన్నదృష్టంశ్రుతంవాపి తదిహాద్యప్రపద్యతే ।
ఏవముచ్చరతాంతేషాం భూతానాంభూతశాసనః ॥
నిష్పపాతాగ్రతోభూమౌ బ్రహ్మణోరవినందనః ।
కృంతమూలోయథాశాఖీ త్రాహిత్రాహీతివైరుదన్ ॥ ౧౧౦

తా॥ అట్లు తుదుపుపెట్టుట చూచియు, వినియుండలేదు. అది యిప్పుడు సంభవించినది. అని యీ ప్రకారము అక్కడనుండి దేవతలందఱు చెప్పుకొనుచుండఁగా భూతములకు శిక్షకుఁడైన యమధర్మరాజు నన్ను రక్షింపుము రక్షింపు మని యేడ్చుచు మొదలు కొట్టఁబడిన వృక్షమువలెనే బ్రహ్మదేవుని ముందఱను సాష్టాంగముగా పడెను.

శ్లో॥ పరిభూతోస్మి దేవేశ సమార్జితపటఃకృతః ।
త్వయినాథేనవిఫలం పశ్యామికమలాసన ॥ ౧౧౧

తా॥ దేవతలకు నధిపతియగు నో బ్రహ్మ! నేను యొక మనుష్యమాత్రునిచే తిరస్కరింపబడితిని. మఱియు పుణ్య పాపములు లిఖియించిన పత్రములను రద్దు చేయఁబడెను. నీవు ప్రభువై యుండఁగా నే నిప్పుడును వ్యాపార శూన్యుఁడనై యుంపలేదు.

శ్లో॥ ఏవముక్త్వాహిని శ్చేష్టో బభూవన్నృపసత్తమ ।
తతఃకోలాహలశ్శబ్ద స్సభాయాంసమజాయత ॥ ౧౧౨

తా॥ ఓరాజా! ఈ ప్రకారము యమధర్మరాజు పలికి నిశ్చేష్టుఁడైయుండెను. అంతట సభలో బహుజనధ్వని పుట్టి యిట్లు చెప్పుకొనుచుండిరి.

శ్లో॥ యోహిరోదయతేమర్త్యాం త్సర్వాంత్థావరజంగమాన్ ।
సోపై రోదతిదుఃఖార్తః కస్మాద్వైవస్వతోయమః ॥ ౧౧౩

తా॥ ఏ యముఁడు సమస్తమనుష్యులను కదలుచుండిన జీవులను కదలకుండునట్టి పర్వతాదులను దుఃఖింపఁజేయుచుండునో అట్టి సూర్యతనయుఁడగు యముఁడు విచారముగలవాఁడై యెందువలన నేడ్చుచుండెనో తెలియదు.

శ్లో॥ జననిర్తాపకర్తాయ స్సోచిరాద్వ్యత్యశోభనం ।
నహీదుష్కృతకర్తాహి నరఃప్రాప్నోతిశోభనమ్ ॥ ౧౧౪

తా॥ ఏవఁడు జనులను పీడించునో వాఁడు శీఘ్రముగానే చెడుగునుపొందును దుర్మార్గప్రవర్తనములనుచేయువాఁ డెప్పుడును మేలును పొందఁడు.

శ్లో॥ తతోనివారయామాస వాయుస్తేషాంవచస్తదా ।
లోకానాంసమవేతానాం మతిర్జ్ఞాత్వాసమేధసః ॥
నివార్యలోకాన్మార్తాండం శనైరుత్థాపయన్మరుత్ ।
భుజాభ్యాంసాలవేనాభ్యాం లోకసూత్రధరఉదారధీః ॥ ౧౧౬

తా॥ ఈప్రకారము సభలో మాట్లాడుచుండువారిమాటలను వాయువు నివా

రించి సమస్తమైనవారితోడను గూడియున్న బ్రహ్మదేవుని యభిప్రాయమును దెలిసి కొని సమస్తప్రాణులకు నాధారమైనవాడును, గొప్పస్వభావముగల వాడు నగు వాయువు అక్కడనుండువారిని తొలఁగించి యేపిచెట్లువలెనే దృఢమైన తనభుజము లతో నా యమధర్మరాజును మెల్లగా లేవదీసి కూర్చుండఁబెట్టెను.

శ్లో॥ విహ్వలంతంపరాయత్త మాసనే సన్నివేశయత్ ।
అనవస్థమువాచేదం వ్యోమసూనూ రవేస్సుతమ్ ॥ ౧౧౭

తా॥ ఈప్రకారము వాయుదేవుడు స్వస్థచిత్తములేనివాడును స్వాతంత్ర్యము లేనివాడునగుయమధర్మరాజును ఆసనమందుగూర్చుండబెట్టి యిట్లుపలుకుచున్నాడు

శ్లో॥ కేనత్వమభిభూతోసి కేనస్థానాన్నివారితః ।
కేనాయంమార్జితో దేవ పటోలేఖపట స్తవ ॥ ౧౧౮

తా॥ ఓ యమధర్మరాజా! నీవు యెవనిచే తిరస్కరింపఁబడితివి? ఎవఁడు నీస్థానమునుండి నిన్ను వెడలఁగొట్టెను. పుణ్యపాపములను లిఖియించిన పత్రములను యెవరిచే తుడిచివేయఁబడినవి?

శ్లో॥ బ్రూహిసర్వమశేషేణ కుశకేతో స్త్వమాగతః ।
యః ప్రభుస్త్రాతసర్వేషాం స తేకర్తామమాపిచ ॥
అపహృత్యతిమార్తాండే దుఃఖంహృదయసంస్థితమ్ ॥

తా॥ ఓ యమధర్మరాజా! ఈకుశకేతుమహారాజుముందు నీవు జరిగిన వృత్తాంతము నంతయు మిగులు లేకుండునట్లుగా జెప్పుము. అనంతరము నీకును, నాకును, మఱియు సమస్తమైనవారికిని ప్రభువగు బ్రహ్మదేవుండు నీ మనస్సునందుండు దుఃఖ మును బోగొట్టగలఁడు.

శ్లో॥ సవివము క్తశ్శ్వసనేనతస్య మాదిత్యసూను ర్వచనంబభాషే ।
విలోక్యవ క్త్రంకుశకేతుసూనో స్సగద్గదంచేదమహాతిదీనమ్ ॥ ౧౨౦

తా॥ ఈ ప్రకారము వాయువు పలుకఁగా సూర్యతనయుఁడగు యముఁడు కుశకేతుమహారాజు యొక్క తనయుని ముఖము జూచి మిక్కిలి దీనుఁడై తొట్రుపాటుతో నిట్లు యదార్థముగా పలుకుచున్నాఁడు.

నారదాంబరీషసంవాదే కీర్తిమద్విజయనావర్ణనంనామ
ఏకాదశోధ్యాయ స్సమాప్తః.

అథ ద్వాదశోధ్యాయః.

యమః॥ శ్లో॥ శృణుమేవచనంశంభో లోపితోహంపితామహ ।
మరణాదధికంమన్యే మత్పదస్యచఖండనమ్ ॥ ౧

తా॥ యముఁడు చెప్పుచున్నాఁడు. ఓ వాయువా! ఓ బ్రహ్మ! నేఁజెప్పునట్టి వాక్యమును వినుఁడు. నా యుద్యోగము నుండి తొలగింపఁపడితిని. కాఁబట్టి నా యుద్యోగముపోవుట మరణముకంటె నధికముగా దలఁచుచున్నాను.

శ్లో॥ నియోగీసనియోగంహి కరోతికమలాసన ।
ప్రభోర్విత్తంసమశ్నాతి సభవేత్కాష్ఠకీటకః ॥ ౨

తా॥ అధికారమునందు నియమించబడిన వాఁడు తన వ్యాపారమును చేయకుండునేని యో బ్రహ్మ! వాఁడు ప్రభువుయొక్క విత్తమును అక్రమముగా ననుభవించుటయేగాక కొయ్యపురువు మొదలగు జన్మము లెత్తును.

శ్లో॥ యోశ్నాతిలోభాద్విత్తాని ప్రజ్ఞావాంశ్చమహీయతే ।
సతిర్యగ్యోనినరకా యాతికల్పశతత్రయమ్ ॥

తా॥ ఎవఁడు మిక్కిలి తెలివిగలిగి ధనమందు నాశచే తన యధికారమును చేయక స్వామిద్రవ్యము ననుభవించునో వాఁడు మూఁడువందల కల్పములవఱకు నరకమును మృగాదిజన్మమును బొందుచున్నాఁడు.

శ్లో॥ నిస్పృహోనాచరేద్యస్తు నియోగంపద్మసంభవ ।
భుక్త్వాతునరకాన్ఘోరాన్ సపుమాన్వాయసోభవేత్ ॥ ౪

తా॥ ఓబ్రహ్మ! ఎవఁడు నియమింపఁబడి తుదకునాశలేక తనవ్యాపారమును జేయకుండునో వాఁడు మిక్కిలి కష్టమైన నరకములననుభవించి తుదకు కాకిజన్మము గలవాఁడైయుండును.

శ్లో॥ ఆత్మకార్యపరోయస్తు స్వామికార్యంవిలుంపతి ।
భవేద్యేశ్మనిపాపాత్మా హ్యాఖుఃకల్పశతత్రియమ్ ॥ ౫

తా॥ ఎవఁడు తనకార్యమునుమాత్రము చేసికొని యజమానుని కార్యమునకు భంగముకలిగించునో అట్టివాఁడు పాపస్వభావముగలవాఁ డగుటచే మూఁడువందల కల్పములపర్యంతము ఎలుకగా తన గృహమునందు పుట్టుచుండును.

శ్లో॥ నియోగీయస్తుభూత్వావై తిష్ఠన్నిత్యంస్వవేశ్మని ।
శక్తస్తుకార్యకరణే మార్జాలోజాయతేనరః ॥ ౬

తా॥ ఎవఁడు అధికారమందు నియమింపఁబడినవాఁడై కార్యమును జేయుటయందు సమర్థుఁడైయుండియు జేయక నిత్యము తన గృహమునందే యుండునో అట్టి వాఁడు పిల్లిగా జనియించును.

శ్లో॥ సోహం దేవతవాదేశా త్ప్రజాధర్మేణసాధయే ।
పుణ్యేనపుణ్యకర్తారం పాపంపాపేనకర్మణా ॥ ౭

తా॥ ఓప్రభూ! అట్టి నేను మీ యాజ్ఞానుసారముగా పుణ్యమును విచారించి పుణ్యాత్ముని పాపమును విచారించి, పాపాత్ముని పరిశీలించి ప్రజలను ధర్మమార్గానుసారముగా పాలించుచుంటిని.

శ్లో॥ సమ్యగ్విచార్యమునిభి ర్ధర్మశాస్త్రవిశారదైః ప్రభో ।
కల్పాదావర్తమానస్య యాతనాయతనంమమ ॥ ౮

తా॥ ఓ స్వామీ! ధర్మశాస్త్రమును బాగుగా తెలిసిన మునీశ్వరునితోఁగూడ చక్కగా నాలోచించి ప్రళయముల నాద్యంతములయందు నున్నట్టి యాతనలననుభవింప జేయుచుందును.

శ్లో॥ కర్తుంనియోగమేవంహి త్వదీయోనైవశక్నుయాం ।
రాజ్ఞాకీర్తిమతాభగ్నో నియోగస్తవనేక్షితః ॥ ౯

తా॥ నీ యాజ్ఞానుసారము ప్రవర్తింపదలఁచినట్టి నేను నీ వేర్పఱచిన యధికారమును జేయుటకు సమర్థుఁడనుగాను. నీ విచ్చిన యధికారము కీర్తిమంతుఁడను రాజుచే తీసివేయఁబడినది. అదినీవు విచారింపకుంటివి.

శ్లో॥ రాజాసోద్యజగన్నాథ పృథివీంసాగరాంబరాం ।
వైశాఖధర్మసహితాం పాలయన్వర్తతేక్వచిత్ ॥ ౧౦

తా॥ ఓప్రభువా! ఇప్పుడా రాజు చతుస్సముద్రపర్యంత ముండునట్టి భూమియందంతటను వైశాఖమాసధర్మమును వ్యాపింపజేసి పరిపాలించుచుండెను.

శ్లో॥ విహాయసర్వధర్మాంశ్చ విహాయపితృపూజనం । విహా
యాగ్రసపద్యాంతు తీర్థయాత్రాదిసత్క్రియాః ॥ యోగసాంఖ్యాప్ర
భో త్యక్త్వా త్యక్త్వాప్రాణనిరోధనం । త్యక్త్వాహోమంతుస్వాధ్యాయం
కృత్వాపాపానిభూరిశః ॥ ప్రయాంతివైష్ణవంలోకం కృత్వావైశాఖ
సత్క్రియాః । మనుజాఃపితృభిస్సార్థం తథైవచపితామహైః ॥ ౧౩

తా॥ అదియేలాగుననఁగా, సమస్తధర్మములను పితృపూజ, పెద్దలపూజ, తీర్థయాత్ర మొదలగు సత్కార్యములు, యోగము సాంఖ్యములనెడు రెండుధర్మములు

ప్రాణాయామము, హోమము, స్వాధ్యాయము మొదలగు ధర్మములను విడచియు, అనేక పాపకార్యములను జేసియు, వైశాఖమాస ధర్మములను జేసి మనుష్యులు తండ్రులు తాతలతోగూడ విష్ణులోకమునుబొందిరి.

శ్లో॥ తేషామతీతపితరః పితౄణాంపితర స్తథా ।
తథామాతామహాయాంతి తేషాంవై జనకాదయః ॥ ౧౪

తా॥ తాత తండ్రులు వారితండ్రులు ఆప్రకారముగానే మాతామహులును వారి తండ్రులును వైకుంఠమునుబొందిరి.

శ్లో॥ తేషామపిచనేతారో జనిత్రీణాంహిపూర్వజా ।
ఏతద్దుఃఖంపునర్దేవ మమమ స్తకభేదనమ్ ॥ ౧౫

తా॥ వారి యజమానులు తల్లి సోదరులు మొదలగువారును వైకుంఠమును బొందిరి. ఓ స్వామీ ! ఈ దుఃఖమును విచారింపఁగా నా శిరస్సును పగులగొట్టినట్లు గానే యున్నది.

శ్లో॥ ప్రియాయాఃపితరోయాంతి మార్జయిత్వాలిపింమమ ।
పితౄణాంభీజజోయస్తు ధాత్ర్యాకుక్షౌధృతోవిభో ॥ ౧౬

తా॥ ఓ స్వామీ! భార్యాసంబంధులగువారును పాపములను లిఖించిన పత్రముగు తుడిచి వైకుంఠమును బొందుచున్నారు. తండ్రిల బీజమువలన నుపమాత యందు జనియించినవారయినను వారుజేసిన వైశాఖ ధర్మమువలన నుత్తమలోకమును బొందుచున్నారు.

శ్లో॥ యదేకేనకృతంకర్మ తదేకేనైవభుజ్యతే ।
తన్నిరస్యకృంతంసర్వం జానం స్త్వైకకులేతుయః ॥
తారయేత్తావుభౌపక్షౌ షడ్వింశోపర్యలంవిభో ॥

తా॥ పుణ్యమునుగాని, పాపమునుగాని యెవఁడుచేసిన వాఁడే యనుభవించును. అట్టిమార్గము నిరసింపఁబడెను. ఈ వృత్తాంతమునంతయు నెఱింగిన యెవఁడయినను కులమునందొకఁడు వైశాఖమాస ధర్మమునుజేసిన ఉభయ వంశములందును బుట్టిన యిరువదియాఱుతరములవారిని తరింపజేయుటకు సమర్థుఁడైయున్నాఁడు.

శ్లో॥ ప్రియాయాశ్చాపినైతాత సర్వేనైకుక్షిసంభవాః ॥
తేపిసర్వేజగన్నాథ యాంతివిష్ణోఃపరంపదం ।
నమేప్రయోజనందేవం నియోగేనేదృశేనవై ॥ ౧౮

తా॥ ఓతండ్రీ! ఓబగత్ప్రభువా! భార్యాసంబంధముగలవారందరుకూడ విష్ణు

లోకమును బొందుచున్నారు. కావున యో స్వామీ ! మీరిచ్చిన యీ యుద్యోగ ముతో నాకు పని లేదు.

శ్లో॥ వైశాఖధర్మనిరత స్సమాత్యక్త్వావ్రజేద్ధరిం ।
త్రిస్సప్తకులముద్దిశ్య త్యక్తపాపోతిశోభనః ॥ ౨౦

తా॥ వైశాఖమాసధర్మములయం దాసక్తిగలవాఁడు పాపములనన్నిటిని పోఁగొట్టుకొని మిక్కిలి మేలుగలవాఁడై నన్ను విడచి యిరువదియొక్క తరములవారితో గూడ విష్ణులోకమును బొందుచున్నాఁడు.

శ్లో॥ సత్యక్త్వామమమార్గంహి ప్రియాతివారిమందిరం ।
నయజ్ఞైస్తాదృశై ర్దేవ గతింప్రాప్నోతిమానవః ॥ ౨౧

తా॥ వైశాఖమాసధర్మమును జేసినవాఁడు నామార్గమును విడచి విష్ణులోకమును బొందుచున్నాఁడు. మనుష్యుఁ డనేక యజ్ఞములను జేసినను వైకుంఠమును బొందింపఁజేయునటువంటి దారిని మఱియొకదానిని పొందనేరఁడు.

శ్లో॥ సర్వతీర్థైర్న దానాద్యై ర్నతపోభిశ్చనవ్రతైః ।
అపివాసకలై రై ర్మ ర్యుక్తోనాప్నోతితాంగతిమ్ ॥ ౨౨

తా॥ సమస్త తీర్థములతోడను, దానములతోడను, తపస్సులతోడను, వ్రతములతోడను, మఱియు సమస్తమైన ధర్మములతోడను కూడినవాఁడయినను వైశాఖమాసధర్మముతో సరియైన మార్గమును పొందనేరఁడు.

శ్లో॥ ప్రయాగపాతాద్రణమధ్యపాతా ద్భృగోశ్చపాతా స్మరణాచ్చకాశ్యాం । నతాంగతింయాంతి జనాశ్చసర్వే వైశాఖనిష్ఠేనచయా ప్రపద్యతే ॥

తా॥ మనుష్యులు ప్రయాగలో పడుటవలనను, యుద్ధములో మృతినొందుటవలనను భృగుప్రస్రవణములో పడుటవలనను, కాశీక్షేత్రములో మృతినొందుటవలనను వైశాఖమాసధర్మమువలన పొందునట్టి సుగతిని పొందనేరఁడు.

శ్లో॥ ప్రాతస్నాత్వా దేవపూజాంచకృత్వా శ్రుత్వా కథాం మాస మహాత్మ్యసంజ్ఞాం । ధర్మాన్ కృత్వా చోచితాన్వైష్ణవాంశ్చ సవై భవే ద్విష్ణులోకైకనాథః ॥

తా॥ ప్రాతఃకాలంబున స్నానముజేసి దేవతాపూజనుజేసి వైశాఖమాహాత్మ్య

మను కథను విని మఱియు తనకు జేయఁదగిన విష్ణుసంబంధమగు ధర్మములను జేసినట్టి వాఁడు విష్ణులోకసామ్రాజ్య మనుభవింపగలవాఁడగును.

శ్లో॥ అప్రమాణమహంమన్యే లోకంవిష్ణో ర్జగత్పతేః ।
యోనపూర్యేతకాట్యోఘై స్సర్వతఃకమలాసన ॥ 29

తా॥ పాపాత్ములైయుండిన వారయినను నాశ్రేపేతస్థానమును గూర్చి రాక వైశాఖమాహాత్మ్యముచే భగవంతుండగు విష్ణులోకమును బొందుచున్నారుగాన విష్ణులోకమును ఆక్రమమైనదిగా తలఁచుచున్నాను.

శ్లో॥ మాధవావసథేనేహ సమస్తేన పితామహ ।
వికర్మస్థాఽవికర్మస్థా శ్శుచయోఽశుచయ స్తథా ॥
కృత్వావైశాఖధర్మాని లోకాయాంతి నృపాజ్ఞయా ॥

తా॥ ఓస్వామీ! మంచికర్మములను జేసినవారుగాని, చేయనివారుగాని, పరిశుద్ధులుగాని, అపరిశుద్ధులుగాని యెవరయినను సమస్తజనులు రాజుయొక్క యాజ్ఞచే వైశాఖమాసధర్మములను జేసి విష్ణులోకమునకు వెళ్ళి యచ్చట నిండియున్నారు.

శ్లో॥ యోస్మాకంహిమహచ్ఛత్రు ర్భవతాంచవిశేషతః ।
నిగ్రాహ్యోజగతాంనాథ భవతాసౌమహీపతిః ॥

తా॥ ఓ జగత్ప్రభువా! మాకు నెవరు విరోధులుగానుండిరో అట్టివారు మీకయినను మిక్కిలి శత్రువులేకాఁబట్టి యీరాజును ముఖ్యముగా శిక్షింపవలయును.

శ్లో॥ హిత్వాహిసకలాన్ధర్మాం స్తత్కృద్వైశాఖస్నానతః ।
అసంస్కృతజనాయాంతి వైకుంఠంహారిమందిరమ్ ॥

తా॥ ఉపనయనాది సంస్కారములు జేయఁబడినవారయినను సమస్తధర్మములను విడచి యొక్కపర్యాయమైనను వైశాఖస్నానము జేయుటవలన విష్ణులోకమగు వైకుంఠమును బొందుచున్నారు.

శ్లో॥ అస్మాభిస్తుకృతోపేక్షో విష్ణుపాదైకసంశ్రియం ।
సమస్తంనేష్యతేలోకం పార్థివోనాత్రసంశయః ॥

తా॥ ఆకీర్తిమంతుఁడనురాజు విష్ణుపాదధ్యానము నాశ్రయించి మనమూరకుండుటచే లోకమునంతయు వైకుంఠములకే పంపించుచున్నాఁడు. ఈ విషయమై సందేహ లేదు.

శ్లో॥ ఏషదండఃపటోహ్యేష స్తవపద్మాఖ్యంని వేశితః ।
లోకపాలత్వమతులం మార్జితంతేనభూభుజా ।

కిమపత్యేనజాతేన మాతుఃక్లేశకరేణవై ॥ ౩౧

తా॥ ఓ స్వామీ! ఇదిగో నాదండము. ఇదిగో పాపపుణ్యములను వ్రాయు పుస్తకము. ఇక నాకు కీర్తిలో నేమిపనియున్నది. ఇదిగో నీపాదములయందుంచితిని ఆకీర్తిమంతుండను రాజు నాయధికారమును తీసివేసినాఁడు. ఇట్టి సంతానము కలుగుట తల్లికి కష్టముకొఱకేగాని యేమిప్రయోజనమున్నది.

శ్లో॥ యోనతాపయతేశత్రుం జ్యేష్ఠమాసీవభాస్కరః ।
న్యగ్ నాసు తాపీయువతి ర్జాతావేదకుపుత్రిణీ ॥
నవిద్యాస్నఖరతేకీర్తి ర్ఘనస్యేవశతహ్రదా ।
యఃపితురోన్నిద్ధరేత్పాపా ద్విత్యయావా బలేనవా ॥ ౩౩

తా॥ ఎవఁడు జ్యేష్ఠమాసములో సూర్యుఁడు ప్రకాశించినట్లుగా శత్రువును బాధింపఁడో వాఁడు వ్యర్థమైనవాఁడు అనుపయోగుఁడైన తనయుని గనిన యాడుదియు వ్యర్థమైన పుత్రుఁడుకలదియే తెలిసికొనవలయును. మేఘమునందు పుట్టిన మెఱుపుయొక్క కాంతి స్థిరముగా నుండునట్లు అట్టియువతియొక్క కీర్తియు ప్రకాశింపనేరదు. విద్యవలనగాని, బలములనగాని కుమారుఁడు తండ్రి దోషములను పోఁగొట్టువాఁడు కాఁడో అట్టవాఁడును వ్యర్థమైనవాఁడనియే తెలిసికొనవలయును.

శ్లో॥ మాతుర్జఠరజోరోగ స్సప్రసూతోధరాతలే ।
ధర్మేచార్థేచకామేచ యఃప్రతీపోభవేత్సుతః ॥
మాతృహత్యాచ్యుతేసద్భి స్సపుత్రఃపురుషాధమః ॥

తా॥ కీర్తిలేనివాఁడు భూమిలో తల్లి గర్భమందుండిన రోగమే పురుషాకారముగా పుట్టినదని తలఁపవలయును. ఏకుమారుఁడు ధర్మము, అధర్మము, కామము అను పురుషార్థములనుసాధింపక వ్యతిరేకముగానుండునో అట్టిహీనుఁడు మాతృహత్య మొదలగు పాపములను చేసినవాఁడనియే పెద్దలు చెప్పుదురు.

శ్లో॥ తన్మాతానృపపత్నీచ లోకవిఖ్యాతసత్క్రియా ।
ఏకైకవీరసూర్లోకే విరించేనాత్రసంశయః ।
యథావైకీర్తిమాన్జాతో మల్లిపేర్మార్జనాయవై ॥ ౩౬

తా॥ ఆ కీర్తిమంతుఁడు దుస్సాధ్యమైన నాయొక్క వ్రాతను గూడ తుడిచి వేయుంచెనుగాన ఓ బ్రహ్మా! అతనియొక్క తల్లియే లోకములో వీరమాతయనియు క్షత్రియుని భార్యయనియు, లోకము ప్రసిద్ధికెక్కిన సత్కార్యములుకలదియనియు చెప్పవలయునుగాని అట్టికీర్తికి నితరు లర్హులుకారు.

శ్లో॥ నేదంవ్యవసితందేవ కేనచిత్తత్రిజేనహి ।
పురాణేషుజగన్నాథ నశ్రుతంపటమార్జనమ్ ॥ 32

తా॥ ఓస్వామీ! పూర్వమందేరాజుచేతనైన నిట్టికార్యము చేయుటకు ప్రియత్నమైనను జేయఁబడలేదు. ఇప్పుడిట్టికార్యము సంభవించినది. ఓప్రభువా! లెక్కలను-తుడుపుపెట్టించుట యిదివఱకెన్నఁడు నేపురాణములయందును వినియుండలేదు

శ్లో॥ సోహం న జానామి జగత్పతీశ ఋతే క్షితీశం హరితత్పరంతం । ప్రచోదయంతం పటహం సుఘోషం విలోపమానం మమ వేశ్మమార్గమ్ ॥

తా॥ జగత్తునకంతయు ప్రభువగు యోబ్రహ్మ! హరియందాశక్తిగలవాడును, గొప్పభేరిమొలలగువాద్యములను మోగింపజేసి వైశాఖమాసధర్మములనుచాటింపు చేయించిన కీర్తిమంతుండను రాజుగాక మఱియొకరు నాలోకములకు జీవులను రానియ్యక నా లోక మార్గమును శూన్యముయినదానిగా జేసినవారు లేరని నేనూహించుచున్నాను.

నారదాంబరీష సంవాదే యమదుఃఖ నిరూపణం నామ
ద్వాదశోధ్యాయ స్సమాప్తః.

అ థ త్ర యో ద శో ధ్యా యః.

బ్రహ్మః। శ్లో॥ కిమాశ్చర్యంత్వయాదృష్టం కిమర్థం ఖిద్యతేభవాన్ ।
నద్గణేషుకృతస్తాప స్నతాపోమరణాంతికః ॥

తా॥ బ్రహ్మ చెప్పుచున్నాఁడు. ఓ యమధర్మరాజా! ఇది యేమి యాశ్చర్యము. నీ వెందునిమిత్తము దుఃఖించెదవు? సత్పురుషులకు నపకారము జేసిలయెడల నది యామరణాంతముండును.

శ్లో॥ యస్యోచ్చారణమాత్రేణ ప్రాప్యతేపరమంపదం ।
నగచ్ఛతిహరేర్లోకం కథంభూపస్యశాసనాత్ ॥ 2

తా॥ ఏభగవంతుని నామమును స్మరియించిన మాత్రమున నే యుత్తమ మగు వైకుంఠమును బొందుదురో అట్టి భగవంతునకు ప్రియకరమగు వైశాఖధర్మములను జేయవలయునని రాజు యాజ్ఞాపించుటచే నాధర్మములనుజేసి విష్ణులోకమును బొందుటకేమి యాశ్చర్యమున్నది.

శ్లో॥ ఏకో౽పిగోవిందకృతప్రణామ శ్శతాశ్వమేధావభృథేనతుల్యః ।
యజ్ఞశ్శకర్తాపునరేతిజన్మ హరేః ప్రణామోనపునర్భవాయ॥ 3

తా॥ విష్ణుమూర్తికి నొక నమస్కారము జేసినను నూఱు యజ్ఞములను జేసి యవభృథస్నానము జేసిన ఫలమునిచ్చును. యజ్ఞమును జేసినవాఁడు తిరిగి జనియించును. విష్ణుమూర్తికి జేయఁబడిన నమస్కారమైతే తిరిగి జన్మకలుగనియ్యదు.

శ్లో॥ కురుక్షేత్రేణకింతస్య సరస్వత్యాచకింతథా ।
జిహ్వాగ్రేవర్తతేయస్య హరిరిత్యక్షరద్వయమ్ ॥ ౪

తా॥ ఎవని యొక్క నాలుకచే హరి నామ స్మరణ జేయఁబడు చుండునో అట్టివానికి కురుక్షేత్రము, సరస్వతీ తీర్థము మొదలగు స్థలములను వెళ్ళుటచే నేమి ప్రయోజన మున్నది?

శ్లో॥ బ్రాహ్మణశ్శ్వపచీంభుంజన్ విశేషేణరజస్వలాం ।
సయాతిమరణేవిష్ణుం స్మరన్నాప్నోతితత్పదమ్ ॥ ౫

తా॥ బ్రాహ్మణుఁడు చండాలస్త్రీతోగాని, రజస్వలా స్త్రీతోగాని సంభోగించినవాఁడయినను మరణకాలమునందు విష్ణు స్మరణ జేసినయెడల వైకుంఠమును బొందుచున్నాఁడు.

శ్లో॥ అభక్ష్యభక్షణాజ్జాతం విహాయాఘస్యసంచయం ।
ప్రయాతివిష్ణుసాయుజ్యం యతోవిష్ణుప్రియాస్మృతిః ॥ ౬

తా॥ విష్ణుధ్యానము విష్ణుమూర్తికి ప్రియమైనదగుటచే తినరానిపదార్థములను తినుటచే గలిగిన దోషములనైనను పోఁగొట్టుకొని విష్ణుసమీపమున నుండగలఁడు.

శ్లో॥ ఏవంవిష్ణుప్రియోమాసో వైశాఖోనామవైయమ ।
యద్ధర్మంశ్రవణాదేవ ముచ్యతేసర్వకిల్బిషైః ॥ ౭

తా॥ ఓ యమధర్మరాజా! వైశాఖమాస ధర్మములను వినుటవలననే సమస్త పాపములు నశించుచున్నవి. కాబట్టి వైశాఖమాసము విష్ణువునకు ప్రీతియైనది.

శ్లో॥ యాతీతికిముక్తవ్యం తస్యానుష్ఠానతత్పరః ।
యస్మింత్సంగీయతేయోహి ప్రీయతేపురుషోత్తమః ॥ ౮

తా॥ ఏ వైశాఖధర్మములను జేయుటయందాసక్తి గలిగినయెడల విష్ణుమూర్తి సంతోషించునో అట్టి వైశాఖమాసధర్మములను జేసినయెడల విష్ణులోకమును బొందునని చెప్పవలసినదేమియున్నది?

శ్లో॥ కథంనయాతిచగతిం తస్యానుష్ఠానతత్పరః ।
అస్మాకంజగతాంనాథో జనితాపురుషోత్తమః ॥ ౯

తా॥ విష్ణుమూర్తి మనలనందరిని పుట్టించి జగత్ప్రభువైయుండెనుగాన యాతనిని సేవించినవాఁడు యెట్లు యాతనిలోకమునుబొందఁడు? అనఁగా పొందును.

శ్లో॥ తస్యేష్టాన్మాధవేమాసి ధర్మానేతాన్కరోత్యయం ।
తస్యవిష్ణుః ప్రసన్నాత్మా సహాయేసర్వదాస్థితః ॥ ౧౦

తా॥ ఎవఁడు విష్ణుప్రీతికరమైన ధర్మములను వైశాఖమాసములో జేయుచుండునో అట్టివానికి విష్ణుమూర్తి యనుగ్రహించి యెల్లప్పుడు సహాయుఁగా నుండును.

శ్లో॥ నతస్యభూపతేస్మారే ప్రతిభా మమశిక్షణే ।
నవాసుదేవభక్తానా మశుభంవిద్యతేక్వచిత్ ॥ ౧౧

తా॥ ఓ యముఁడా! ఆరాజును శిక్షించుటయందు సమర్థత నాకులేదు. విష్ణుభక్తిగలవారి కెన్నఁడును పరాజయము కలుగనేరదు.

శ్లో॥ జన్మమృత్యుజరావ్యాధి భయంనాప్యుపజాయతే ॥

తా॥ మఱియు పుట్టుక, మరణము, ముదిమి, రోగము మొదలగు వానివలన భయమెన్నఁడును కలుగదు.

శ్లో॥ నియోగీస్వామికార్యేషు యావచ్ఛక్తిస్సమీహతే ।
తావతాసత్కృతార్థస్స్యా న్నరకానైవగచ్ఛతి ॥

తా॥ యజమానునియొక్క కార్యములయందు నియమింపఁబడినవాఁడై తనకు సాధ్యమైనంతవఱకు జేయుటకు ప్రయత్నింపవలయును. అంతమాత్రమున కార్యములను జేసినవాఁడగును. నరకమునను బొందఁడు.

శ్లో॥ కార్యేశక్తివినిష్క్రాంతే స్వామినేచనివేదయేత్ ॥
అనృణస్తావతాభృత్యో నియోగీసుఖమశ్నుతే ।
తస్మాన్నివేదితార్థస్య నఋణంనచపాతకమ్ ॥ ౧౪

తా॥ సాధ్యమైనంత వఱకు ప్రయత్నముజేసి తుదకు కార్యమునుజేయుటయందు సమర్థతలేకుండినప్పుడు తన యజమానునితో జెప్పినయెడల నియోగింపఁబడినవాఁడు ఋణవిముక్తుఁడై సుఖమునుబొందును. కాబట్టి కార్యమును జేయుటకు శక్తిలేనిసమయము సంభవించినప్పుడు యజమానునితో జెప్పినవానికి ఋణములేదు, పాపమును లేదు.

శ్లో॥ యత్నేకృతేప్యకర్తవ్యే నాపరాధోస్తి దేహినః ।
తస్మాదవశ్యకార్యేస్మిన్ నావశోచితుమర్హసి ॥ ౧౫

తా॥ ప్రతివానికిని తాను చేయఁదగిన కార్యమునందు ప్రయత్నముచేసి సమర్థత లేకుండుటచే నుపేక్షచేసినయెడల దోషములేదు. కాఁబట్టి యోధర్మరాజా! నీకు శక్యముగాని కార్యమువిషయమై విచారపడఁగూడదు.

శ్లో॥ ఇత్యుక్తో బ్రహ్మణా సౌరిః పునరత్యంతఖిన్నధీః ।
ఉవాచ దీనయావాచా గళద్బాష్పాకులేక్షణః ॥ ౧౬

తా॥ ఈప్రకారము బ్రహ్మదేవుఁడు పలుకఁగా నాయమధర్మరాజువిని తిరిగి మిక్కిలి విచారముగలవాఁడై కన్నులనుండి బాష్పములను విడచుచు దీనస్వరముతో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ ప్రాప్తం తాతమయా సర్వం త్వదంఘ్రిభజనేనహి ।
నాహంయాస్యేపునఃకర్తుం నియోగం పద్మసంభవః ॥ ౧౭

తా॥ ఓతాతా! నీపాదసేవ చేయుటచే నేను సమస్తమును బొందితిని. ఓపద్మసంభవా! తిరిగి ఆయుద్యోగమును చేయుటకు వెళ్ళను.

శ్లో॥ ప్రశాసతి మహావీర్యే భూపేస్మిన్ భూమిమండలే ।
చాలయిత్వా స్వధర్మాంశ్చ తమేకం భూపతిం విభో ॥
కృతకృత్యోస్మి తనయో గయాయాం పిండదో యథా ।
కృపాళో తదిదం కార్యం సాధయస్వ మమావ్యయమ్ ॥ ౧౮

తా॥ ఓస్వామీ! భూలోకములో ఆకీర్తిమంతుఁడీరీతి మహాపరాక్రమముతో రాజ్యము సేయుచుండఁగా నధికారమును చేయనొల్లను. ఇఁక నేమియనఁగా ఆ రాజును వైశాఖమాసధర్మములవలన భ్రష్టునిగా చేసినయెడల గయలో పిండమును వేసిన తనయుఁడువలెనే కార్యమును నెఱవేర్చినవాఁడ నగుదును. ఓ దయాస్వభావముగలవాఁడా! నాయుద్యోగమునకు భంగముకాని యీకార్యమును నీవు చేయవలయును.

శ్లో॥ విజ్వరస్తు తతోభూయ శ్శాసనం తేకరోమ్యహం ।
శ్రుత్వా బ్రహ్మయమేనోక్తం పునశ్చింతాపరాయణః ॥
తమువాచ పునర్బ్రహ్మ సాంత్వయన్ బహుధాప్యయమ్ ॥

తా॥ నేచెప్పినట్లు చేసితివేని నేను శత్రుభయములేనివాఁడనై నీయాజ్ఞ ననుసరించి నాయుద్యోగమును చేయుదును. అని యమధర్మరాజు చెప్పిన మాటలను విని-

బ్రహ్మదేవుఁడు కొంతవఱకు విచారించి అనేక విధములుగా నా యమధర్మరాజును బ్రతిమాలుచు నిట్లు చెప్పెను.

బ్రహ్మః॥ శ్లో॥ ననిగ్రాహ్యోత్వయారాజా విష్ణుధర్మపరాయణః॥
యదిచాలయసేకోపా ద్గచ్ఛామోహ్యాంతికంహరే।
నివేద్యసకలంతస్మై కుర్మఃపశ్చాత్తదీరితమ్॥ ౨౨

తా॥ బ్రహ్మ చెప్పుచున్నాఁడు. ఆ రాజు విష్ణుభక్తియందు శ్రద్ధగలవాఁడగుటచే నీచే శిక్షింపఁబడఁడు. లేక నీవు ఆయనమీఁద కోపముండి ధర్మభ్రష్టునిగా జేయవలయుననిదలఁచితివేని మనము విష్ణులోకమునకు వెళ్ళి: ఈజఱిగినవృత్తాంతమునంతయు నాభగవంతునితో జెప్పి యనంతర మాయన యెట్లుచెప్పునో యాతీరున జేయుదము.

శ్లో॥ సఏవకర్తాలోకస్య ధర్మస్యపరిపాలకః।
సచదండధరోస్మాకం శాసాకర్తానియామకః॥ ౨౩

తా॥ విష్ణుమూర్తియే లోకమును సృజియించువాఁడు. ఆయనే ధర్మమును కాపాడువాఁడు. ఆయనే దండమును ధరియించి మనలకు శిక్షకుఁడుగాను, కర్తగాను నియమించువాఁడుగా నుండెను.

శ్లో॥ నతదుక్తేస్తిప్రత్యుక్తి రస్మాకంవిహితావ్యయ।
నరాజ్ఞోక్తేస్తుప్రత్యుక్తి ర్దలశ్యతేజ్యావిభూతలే॥ ౨౪

తా॥ ఓయమధర్మరాజా! ఆభగవంతుఁడు చెప్పినమాటకు మాఱుమాటచెప్ప మనము సమర్థులముకాము. ఆయన భక్తుడైనందున ఆరాజుయొక్క మాటకయినను తిఱిగి సమాధానము చెప్పువారి నీభూమియం దెచ్చటను గానము.

శ్లో॥ ఇత్యాశ్వాస్యయమంతేన సాకంక్షీరాంబుధింయయౌ।
బ్రహ్మాతుష్టావచిన్మాత్రం నిర్గుణంపరమేశ్వరమ్॥ ౨౫
సాంఖ్యయోగైరద్వితీయ మేకంతంపురుషోత్తమం।
ఆవిరాసీత్తదావిష్ణుః బ్రహ్మణాసంస్తుతోహరిః॥ ౨౬

తా॥ ఈప్రకారము యమునితో మంచిమాటలుచెప్పి బ్రహ్మదేవుండాయమునితోగూడ పాలసముద్రమునకు వెళ్ళి యచ్చట ప్రకాశస్వరూపుఁడును గుణరహితుడును, సాంఖ్యులు యోగులతో గూడుకొనియున్న వాఁడును, తనతో సమానమగు మఱియొకఁడు లేనివాఁడును, సమస్తమైనవారిలో నుత్తమమైనవాఁడు నొక్కఁడునగు నాపరమేశ్వరుని స్తోత్రముచేయఁగా నావిష్ణుమూర్తి బ్రహ్మదేవునికి ప్రత్యక్షమాయెను

శ్లో॥ ప్రణామంచక్రతుస్తస్మై యమో బ్రహ్మాచసత్వరం ।
తావువాచమహావిష్ణు ర్మేఘగంభీరయాగిరా ॥ ౨౭

తా॥ అప్పుడు బ్రహ్మదేవుండును, యమధర్మరాజును శీఘ్రముగా నా విష్ణుమూర్తికి నమస్కారము చేయఁగా శ్రీ మహావిష్ణువు గర్జితముతో సమానమైన ధ్వని కలుగునట్లుగా వారియుభయులతోడ నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ కస్మాద్యువామిహాయాతౌ కిందుఃఖందనుజైరభూత్ ।
మ్లానంయమముఖంకస్మా త్కేనవానతకంధరః ॥ ౨౮

తా॥ మీరిచ్చటి కేమి కారణమున వచ్చితిరి ? రాక్షసులవలన కష్టము సంభవించినదాయేమి? యమధర్మరాజుయొక్క ముఖముకూడ వాడియున్నది యేమి కారణము? ఎందువలన ముఖము వంచుకొనియుండెను.

శ్లో॥ ఏతద్వదస్యమే బ్రహ్మా న్నిత్యుక్తః ప్రాహకంజజః ।
త్వద్దానవర్యేభూపాలే భూమింశాసతివై వరాః ॥
వైశాఖధర్మనిరతా యాంతి తేపదమవ్యయం ।
తతోయమపురీశూన్యా తేనచాతీవదుఃఖతః ॥ ౩౦

తా॥ ఓ బ్రహ్మ! ఈవృత్తాంతమునంతయు జెప్పుమని విష్ణుమూర్తి యడుగగా బ్రహ్మ చెప్పుచున్నాఁడు. ఓ స్వామీ! నీ వరబలముచే నధికమైనవాఁడై కీర్తిమంతుఁడను రాజు భూమిని పరిపాలన చేయుచుండఁగా జనులందఱు వైశాఖధర్మములను జేసి శాశ్వతమైన నీస్థానమును జేరుటవలన యమ పట్టణము శూన్యముగా నున్నది. అందువలన నితఁడు మిక్కిలి దుఃఖించుచున్నాఁడు.

శ్లో॥ తేనయుద్ధంచకారాసౌ హంతుందండమథాదదే ।
త్వచ్చక్రేణపరాభూతో యయావద్యమమాంతికమ్॥ ౩౧

తా॥ ఇతఁడారాజుతో యుద్ధముచేసి యాతనిని సంహరించుటకు దండమును గ్రహింపఁగా నప్పుడు నీచేఁబంపఁబడిన చక్రముచే నోడింపఁబడి యనంతరము నా సమీపమునకు వచ్చెను.

శ్లో॥ నచశక్తావయందండం త్వద్భక్తానాంమహాత్మనాం ।
తస్మాత్వామేవశరణం వయంప్రాప్తామహావిభో ॥ ౩౨

తా॥ ఓస్వామీ! మహానుభావులగు నీ భక్తులను దండించుటకు మేము సమర్థులముకాము. కావున నిన్నే మేము శరణుబొందితిమి.

శ్లో॥ తస్మాద్భూపందండయిత్వా పాలయైనంయమంస్వకం ।
ఇత్యుక్తః ప్రహసన్ప్రాహ బ్రహ్మాణంయమమేవచ ॥ 33

తా॥ ఆ కారణము వలన ఆ రాజును దండించి నీకు భృత్యుండైన యముని రక్షింపుమని బ్రహ్మ పలుకఁగా విని విష్ణుమూర్తి చిరునవ్వు నవ్వి బ్రహ్మతోడను, యమునితోడను నిట్లు పలుకుచున్నాడు.

శ్లో॥ లక్ష్మీంవాపిపరిత్యక్ష్యే ప్రాణాన్దేహమథాపివా ।
శ్రీవత్సంకౌస్తుభంమాలాం వైజయంతీమథాపివా ॥
శ్వేతద్వీపంచవైకుంఠం క్షీరసాగరమేవచ ।
శేషంచగరుడంచైవ నభక్తంత్యక్తుముత్సహే ॥ 34

తా॥ లక్ష్మీదేవి ప్రాణములు, దేహము, శ్రీవత్సము, కౌస్తుభము, వైజయంతి యను మాలిక, శ్వేతద్వీపము వైకుంఠము, పాలసముద్రము, ఆదిశేషువు, గరుత్మంతుఁడు ఈ మొదలగువానిలో దేనినయినను విడిచిపెట్టుదునుగాని భక్తుని విడుచుటను మాత్రము నే నంగీకరింపను.

శ్లో॥ విసృజ్యసకలాన్భోగాన్ మదర్థేత్యక్తజీవితాన్ ।
మదాత్మకాన్మహాభాగాన్ కథంతాంస్త్యక్తుముత్సహే ॥ 35

తా॥ సమస్తసుఖములను విడిచి నానిమిత్తమై ప్రాణములనయినను విడుచుటయందు శక్తిగలవారును, నా స్వరూపులును, మహానుభావులు నగు నాభక్తుల నెట్లు విడువగలను.

శ్లో॥ తస్మాత్త్వద్దుఃఖశమనే హ్యుపాయంకల్పయామ్యహం ।
తస్యచాయుర్మయాదత్త మయుతంభూపతేర్భువి ॥ 36

తా॥ ఆకారణమువలన నీదుఃఖము పోవుటకు మఱియొక యుపాయము నాలోచింతును. ఆరాజునకు పదివేలు సంవత్సరములు భూలోకములో నుండునట్లు ఆయుర్దాయము నే నిచ్చితిని.

శ్లో॥ గతాన్యష్టౌసహస్రాణి తతేదానీం నరాంతక ।
ఆయుశ్శేషేతేవనీతే మత్సాయుజ్యంగతేపిచ ॥
భవిష్యతితతోరాజా వేనోనామదురాత్మవాన్ ।
సలుంపతిమహాధర్మాం త్సర్వానేతాంశ్చ్యుతీరితాన్ ॥ 37

తా॥ ఓ యమధర్మరాజా! ఆ పదివేల సంవత్సరములలో నెనిమిదివేల సంవత్సరములు గడచినవి మిగిలిన ఆయుర్దాయముకూడ గడచిన పిమ్మట ఆరాజు నా

యొద్దకు వచ్చుచు. అనంతరమున వేనుఁడను రాజు పుట్టి దుష్టప్రవర్తనగలవాఁడై వేదములయందును ప్రసిద్ధికెక్కియుండిన యీగొప్పధర్మములను నశింపఁజేయును.

శ్లో॥ తదావైశాఖధర్మాశ్చ విచ్ఛిన్నాస్స్యుర్న సంశయః ।
స్వకృతేనైవపాపేన వేనోదగ్ధోభవిష్యతి ॥ ౮౦

తా॥ అప్పుడు వైశాఖధర్మములుకూడ నశించును. సందేహము లేదు. ఆవేనుఁడనురాజు తాను జేసికొనిన పాపములచే నశించును.

శ్లో॥ పశ్చాదహంపృథుర్భూత్వా పునర్ధర్మాన్ప్రవర్తయే ।
తదాజనేషుప్రఖ్యాతా న్వైశాఖోక్తాన్కరోమ్యహమ్ ॥ ౮౧

తా॥ అనంతరము నేను పృథుఁడను రాజునై తిరిగి ధర్మములను ప్రవర్తింపజేయుదును. అప్పుడు నశింపఁగా మిగిలినవియు జనులచే ప్రసిద్ధికెక్కియున్న వైశాఖధర్మములను నేను చేసెదను.

శ్లో॥ మద్భక్తోమద్గతప్రాణో యస్తువిన్యస్తసంగ్రహః ।
ఏకస్సహస్రేభవితా తస్యప్రఖ్యాతయేదిమాన్ ॥ ౮౨

తా॥ నాయందు భక్తిగలవాఁడును, నాయందే ప్రాణముల నుంచినవాఁడును సమస్తవైభవమును పరిత్యజించినవాఁడును యెవఁడయినను వెయ్యింటిలో నొక్కఁడుండెనేని వానిచే ఆ మిగులినధర్మములు జేయఁబడుచుండును.

శ్లో॥ కశ్చిదేవహిజానాతు ధర్మానేతాన్ క్షితౌమమ ।
తతస్తేభవితాకార్యం మావిషీదనరాంతక ॥ ౮౩

తా॥ ఓ యమధర్మరాజా! అప్పుడుభూలోకములో నాసంబంధములగుధర్మములను ఒకానొకఁడే యెఱుంగుఁగాని అందఱికిని తెలియదు. కాఁబట్టి నీకార్యమప్పుడు సానుకూలమగును దుఃఖింపవలదు.

శ్లో॥ దాపయిష్యామితేభాగం మాసేస్మిన్మాధవేపిచ ।
నరైస్సర్వైశ్చవైశాఖ ధర్మనిష్ఠైర్మహాత్మభిః ॥ ౮౪

తా॥ ఈవైశాఖమాసములో వైశాఖధర్మములను జేయు సమస్తమహానుభావుల చేత నీకు కొనతభాగము నిప్పించెదను.

శ్లో॥ భూపేనాపిచకాలస్య షేదంశమయి తేనచ ।
వీర్యతుల్యంతుతేభాగం శతోర్ధ్వం క్తేబలాధికాత్ ॥ ౮౫

తా॥ పరాక్రమాతిశయముచే తీసికొనఁబడిన నీభాగమును తిరిగి నీదుఃఖమును శాంతింపజేసి యారాజుచేనీకిప్పించెదను. బలాధికుఁడైన శత్రువనుభవించుట సిద్ధము.

శ్లో॥ గృహాణ్గృహంత్స్వకంభాగం నభాగీదుఃఖమర్హతి ॥

తా॥ తమయొక్క భాగము ననుభవించెడువారికి విచారముండుట లేదుగదా! కాఁబట్టి నీభాగమును నీవుపొంది విచారమును మానుము.

శ్లో॥ త్వాముద్దిశ్యనకుర్వంతి ప్రత్యహంయేనరాభువి ।
స్నానంచార్ఘ్యసోదకుంభం దధ్యన్నంచాంతిమేదినే ।
వైశాఖేసకలంకర్మ తేషాంచవిఫలంభవేత్ ॥ ౪౭

తా॥ వైశాఖమాసములో ప్రతిదినమందు స్నానము అర్ఘ్యము జలసహితమైన కలశము చివరదినమందు పెరుగుతోగూడిన యన్నము నేజనులు నీకు నివ్వకుందురో వారిచే వైశాఖమాసములో జేయఁబడిన కర్మములన్నియు వ్యర్థములేయగును.

శ్లో॥ తస్మాత్క్రోధంత్యజన్నృపే భాగదేమత్పరాయణే ।
యేకేచాపినకుర్వంతి లోకేతేభాగదానరాః ॥
వైశాఖోక్తేమహాధర్మే తేషాంవిఘ్నంసమాకురు ॥

తా॥ ఆకారణమువలన నాకు భక్తుఁడును నీకు భాగమునిచ్చువాఁడునగురాజు యందు కోపమును విడువుము. ఎవరైనను కొందరు లోకములో నీకు భాగము నివ్వకుందురేని వారుచేయుచుండెడి వైశాఖధర్మములకు విఘ్నమునుకలిగింపుము.

శ్లో॥ మామేవయేయజంతిహా త్వాంహిత్వాధర్మపాలకం ।
మదాజ్ఞయామహాభాగ తదాదండంచత్వంకురు ॥

తా॥ న్యాయాన్యాయములను పరిశీలించునట్టి నిన్ను విడచి నన్నుమాత్రమే యెవరు పూజింతురో ఓ యమధర్మరాజా! అప్పుడు నా యాజ్ఞానుసారముగా వారిని శిక్షింపుము.

శ్లో॥ నృపాద్భాగందాపయితుం సునందంప్రేషయామిచ ।
మచ్ఛాసనాత్సవైగత్వా భాగంతే దాపయిష్యతి ॥

తా॥ రాజు నీకు భాగమునిచ్చుకొఱకు సునందునిపంపెదను. అతఁడు వెళ్ళి నాయాజ్ఞానుసారముగా నీకు భాగము నిప్పించగలఁడు.

శ్లో॥ తిష్ఠత్యేవంయమేస్వస్య సన్నిధౌ గరుడాసనః ।
సునందంప్రేషయామాస నృపంబోధయితుంవిభుః ।
సోపిగత్వాబోధయిత్వా పార్శ్వంచపునరాగమత్ ॥ ౫౨

తా॥ ఈప్రకారము విష్ణుమూర్తి చెప్పి యముఁడు తనవద్ద నుండఁగానే యా రాజుతో నీవృత్తాంతమునంతయుఁ జెప్పి యమునకు భాగమిచ్చునట్లు చేయుటకు సునందుని పంపఁగా నతఁడు వెళ్ళి యా ప్రకారమే చెప్పి తిరిగి విష్ణుసన్నిధానమునకు వచ్చెను.

శ్లో॥ ఇత్యాశ్వాస్య యమం విష్ణు స్తత్రైవాంతరధీయత ।
యమం స్వయం శాసయిత్వా తమనుజ్ఞాప్య వై విధిః ॥
అతివిస్మయసమాపన్నో యయౌ ధామ సహానుగైః ।
యమస్స్వాం పురీం ప్రాయా త్కించిత్సంహృష్టమానసః ॥ ౫౪

తా॥ ఈ ప్రకారము విష్ణుమూర్తి యముని సమాధానపఱచి యచ్చటనే యంతర్ధానమాయెను. అనంతరము బ్రహ్మదేవుం డాశ్చర్యము కలవాఁడై యమునకు బోధింపఁదగిన విషయములను బోధించి యతనితో జెప్పి తన భృత్యులతో గూడ సత్యలోకమునకు వెళ్ళెను. యముఁడును కొంచెము సంతోషముగలవాఁడై తనలోకమును గూర్చి వెళ్ళెను.

శ్లో॥ పశ్చాద్విష్ణోర్నిదేశేన సునందపరిబోధితాః ।
భాగదాస్సకలా లోకా యే వైశాఖపరాయణాః ॥ ౫౫

తా॥ అనంతరమందు విష్ణుమూర్తి యాజ్ఞానుసారముగా సునందునిచే బోధింపబడి వైశాఖమాస ధర్మములయం దాసక్తిగలవారందఱును యమునికి భాగమిచ్చుచుండిరి.

శ్లో॥ ధర్మరాజం పురస్కృత్య యే న కుర్వంతి మానవాః ।
తేషాం హి స్వయమాదత్తే పుణ్యం వైశాఖసంభవమ్ ॥ ౫౬

తా॥ ఏ మనుష్యులు ధర్మమును జేయునప్పుడు యమధర్మరాజును గుఱించి చేయక నితరధర్మములను జేయుచుందురో అట్టివారి వైశాఖసంబంధమగు పుణ్యమంతయును యముఁడు తానే తీసికొనును.

శ్లో॥ కుర్యాచ్చ ప్రత్యహం స్నానం దద్యా దర్ఘ్యం యమాయ వై ।
వైశాఖే సకలం పుణ్య మన్యథా విఫలం భవేత్ ॥ ౫౭

తా॥ వైశాఖమాసములో ప్రతిదినమందును స్నానము జేసి యమునకు గూడ నర్ఘ్యమియ్యవలయును. అట్లు జేయనిపక్షమున చేసినపుణ్యమంతయు వ్యర్థమగును.

శ్లో॥ సోదకుంభం చ దధ్యన్నం పౌర్ణమాస్యాం చ మాధవే ।
ధర్మరాజం సముద్దిశ్య దాతవ్యం ప్రథమం జనైః ॥ ౫౮

తా॥ వైశాఖమాసములో పూర్ణిమయందు ముందుగా జలసహితమైన కలశమును, పెరుగుకలిపిన యన్నమును యమధర్మరాజునుద్దేశించి యియ్యవలయును.

శ్లో॥ పశ్చాత్పితౄంత్సముద్దిశ్య గురుముద్దిశ్యవై నరః ।
మధుసూదనముద్దిశ్య పశ్చాద్దేవంజనార్దనమ్ ॥
శీతలోదకదధ్యన్నం తాంబూలంచసదక్షిణం ।
సఫలంకాంస్యపాత్రస్థం బ్రాహ్మణాయనివేదయేత్ ॥ ౬౦

తా॥ అనంతరమున పితృదేవతలను, ఆటుపమ్మట గురువును పూజింపవలెను. అనంతరము మధురాక్షసుని సంహరించి విష్ణుమూర్తి నుద్దేశించి చల్లని యుదకమును, పెరుగుకలిపిన యన్నమును, తాంబూలమును, దక్షిణాసహితమైన ఫలములను కంచుపాత్రయందుంచి బ్రాహ్మణునకు నియ్యవలయును.

శ్లో॥ దద్యాచ్చప్రతిమాందివ్యాం మధుసూదనదేవతాం ।
మాసధర్మప్రవక్తేచ దద్యాద్విప్రాయసీదతే ॥ ౬౧

తా॥ బాగుగా ప్రకాశించునదియు విష్ణుమూర్తి విగ్రహముగల ప్రతిమను వైశాఖమాస పురాణమును జెప్పునట్టి బ్రాహ్మణున కిచ్చినయెడల ఆ భగవంతుఁడు యనుగ్రహముగలవాఁడగును.

శ్లో॥ తమేవధర్మవక్తారం పూజయేద్విభవైస్స్వకైః ।
ఇత్యాదిష్టస్సునందేన తథారాజాచకారహ ॥ ౬౨

తా॥ అట్టి వైశాఖ ధర్మములను జెప్పువారిని తనకుండు నైశ్వర్యములకొలఁదియు పూజించవలయు. ఇట్లు సునందునిచే యాజ్ఞాపింపఁబడినరీతిగా ఆ కీర్తిమతుఁడను రాజు చేయుచుండెను.

శ్లో॥ సనీత్వాచాయుష శ్శేషం భుక్త్వాభోగాన్యథేప్సితాన్ ।
పుత్రపౌత్రాదిభిర్యుక్తో జగామహరిమందిరమ్ ॥ ౬౩

తా॥ ఆ కీర్తిమంతుండిట్లు ధర్మములనుజేయుచు న్యాయముగా రాజ్యమును పాలించి పుత్రులు పౌత్రులు మొదలగువారితోగూడ తమ కిష్టమయిన సౌఖ్యముల నన్నింటి ననుభవించి మిగిలిన యాయుర్దాయమును గూడ వెళ్ళబుచ్చి యనంతరమున సకుటుంబముగా వైకుంఠమునకు వెళ్ళెను.

శ్లో॥ వైకుంఠస్థేన్నపేతస్మిన్ వేనోరాజాధమోభవత్ ।
సర్వేధర్మాశ్చవైశాఖ ధర్మాఅపివిశేషతః ॥

దురాత్మానాచ తేనైవ లుప్తాప తేబభూవిరే ।
నపరిఖ్యాతాపునర్యాభువా భూరిశోమోక్షహేతవః ॥ ౧౯

తా॥ కీర్తిమంతుఁడు వైకుంఠమునకు వెళ్ళినపిమ్మట వేనుఁడను రాజాధముడు రాజ్యము చేయుచు సమస్తధర్మములను వానిలో ముఖ్యముగా వైశాఖ ధర్మములను దుర్మార్గపుస్వభావము కలవాఁడై నశింపఁజేయఁగా నదిమొదలు భూమిలో తరచుగా మోక్షమునకు కారణమైన ధర్మమే లేకుండెను.

శ్లో॥ యఃకశ్చిన్నైవజానాతి వైశాఖోక్తానిమాంచ్ఛుభాన్ ।
బహుజన్మార్జితేపుణ్యే పరిపక్వేఉపాగతే ॥
వైశాఖోక్తేషుధర్మేషు మతిరాత్యంతికీభవేత్ ॥

తా॥ ఒకానొకఁడయినను శుభముల నొసంగునట్టి వైశాఖమాస ధర్మములను ఆకాలంబున నెఱుఁగకుండెను. కాఁబట్టి యనేకజన్మలయందు చేయఁబడినపుణ్యము పరిపక్వమైనగాని వైశాఖమాస ధర్మములయందు శ్రద్ధగలవాఁడు కానేరఁడు.

మైథిలః॥ శ్లో॥ పూర్వమన్వంతరస్థోహి వేనోరాజాదురాత్మవాన్ ।
అయంవైవస్వతస్థోహి రాజాచేక్ష్వాకునందనః । ఇతిశ్రుతంమయా
పూర్వ మిదానీంచోచ్యతేత్వయా ॥ అథవైకుంఠగఃపశ్చా ద్వేనో
రాజాభవిష్యతి । ఇత్యేవంసంశయంఛింధి శ్రుతదేవమహామతే ॥

తా॥ గొప్పబుద్ధిగల యో శ్రుతదేవుఁడా! పూర్వ మన్వంతరమందైన వేనుఁడు దురాత్ముండనియును, ఈ వేనుండైతే ఇక్ష్వాకు వంశమున బుట్టినావాఁడు వైవస్వత మన్వంతరమున నుండినవాఁడనియును పూర్వము నేను వింటిని. ఇప్పుడు మీకు కీర్తి మంతుండనురాజు వైకుంఠమున కేగిన పిమ్మట వేనుఁడను రాజు కాఁగలడని చెప్పితిరి. ఇచ్చట నాకు సందేహము కలిగినది. కాఁబట్టి అది యేలాగునో విమర్శించి చెప్పుమని శ్రుతదేవు నడిగెను.

శ్రుతదేవః॥ శ్లో॥ పురాణేషుచవైషమ్యం యుగకల్పవ్యవస్థయా ।
నచాప్రామాణ్యశంకాతె కథాయావ్యత్యయేక్వచిత్ ॥ ౨౦

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. యుగములు, కల్పములు మొదలగు భేదములచే పురాణములయందు కథలకు వ్యత్యయ ముండినప్పటికిని అట్టికథలకు ప్రమాణము లేదని చెప్పుటకు వీలు లేదు.

శ్లో॥ గతేద్వైనందినేకల్పే యద్వైషాశాశ్వతీశుభా ।
మార్కండేయేనమేప్రోక్తా సాచోక్తాతవభూపతే ॥ ౨౧

తా॥ ఓరాజా! నిత్యకల్పములు చెప్పుచుండఁగా యీచరిత్రము లెట్లు జరుగుచుండునో అట్లు మార్కండేయుఁడు నాకు చెప్పెనుగాన అదే ప్రకారము నీకుఁ జెప్పితిని.

శ్లో॥ తస్మాన్నఖ్యాతిమాయాతి ధర్మోవై శాఖసంభవః ।
కశ్చిదేవహి జానాతి విరక్తో విష్ణుతత్పరః ॥

తా॥ ఆకారణమువలన వైశాఖమాస ధర్మము ఆ కాలములో ప్రసిద్ధికెక్కియుండలేదు. ఆ కాలములో సంసారమునందు విరాగముకలవాఁడై వైశాఖధర్మమునందు ఒకానొకఁడే తెలిసికొనియుండెడివాఁడు.

నారదాంబరీష సంవాదే యమదుఃఖ సాంత్వనంనామ
త్రయోదశోధ్యాయ స్సమాప్తః.

అథ చతుర్దశోధ్యాయః.

శ్రుతదేవః॥ శ్లో॥ యః ప్రాతస్స్నాతివై శాఖే మేషసంస్థేదివాకరే ।
మధుసూదనమభ్యర్చ్య కథాంశ్రుత్వాహరేరిమామ్ ॥
సతుపాపవినిర్ముక్తో యాతివిష్ణోఃపరంపదమ్ ॥

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాడు. వైశాఖమాసములో సూర్యుఁడు మేషమునందుండఁగా ఎవఁడు ప్రాతఃకాలంబున స్నానముజేసి విష్ణుమూర్తిని పూజించి విష్ణుమూర్తియొక్క కథను వినునో వాఁడు సమస్తపాపములవలన విడువఁబడి విష్ణువుయొక్క యుత్తమైన లోకమును బొందగలఁడు.

శ్లో॥ వాచ్యమానాంకథాంహిత్వా యోన్యాం సేవేతమూఢధీః ।
రౌరవంనరకంప్రాప్య పైశాచీంయోనిమాప్నుయాత్ ॥

తా॥ విష్ణుకథను చెప్పుచుండఁగా దానిని వినక యే మూఢుఁడు మఱియొక వ్యాపారమును జేయుచుండునో వాఁడు రౌరవమనునరకమును బొంది పిమ్మట పిశాచ జన్మ మెత్తును.

శ్లో॥ అత్రైవోదాహరంతీమ మితిహాసంపురాతనం ।
పాపఘ్నంపావనంధర్మ్యం సద్యోవంద్యంపురాతనమ్ ॥

తా॥ దీనినిగుఱించి పూర్వమునజఱిగినదియు, పాపములను బోఁగొట్టునదియు,

పవిత్రమైనదియు, ధర్మస్వరూపమైనదియు, శీఘ్రముగా నమస్కరింపదగినదియు నగు నొక యితిహాసమును జెప్పెదను.

శ్లో॥ పురాగోదావరీతీరే క్షేత్రేబ్రహ్మేశ్వరేశుభే । దుర్వాస శిష్యౌపరమ హంసౌబ్రహ్మైకనిష్ఠితౌ ॥ సదైవోపనిషద్విద్యా నిష్ఠితౌ నిరపేక్షితౌ ॥ భిక్షామాత్రాశినౌపుణ్యౌ భృగువాసినావుభౌ। సత్య నిష్ఠతపోనిష్ఠౌ విఖ్యాతౌజగత్త్రయే ॥ ౭

తా॥ పూర్వమందు గోదావరీ నదీతీరంబున శుభముల నొసఁగు బ్రహ్మేశ్వర మను క్షేత్రముకలదు. అచ్చట సర్వసంగపరిత్యాగులును, బ్రహ్మధ్యానయందాసక్తి గలవారును, యెల్లప్పుడు వేదాంతవిద్యావిచారణ జేయుచుండువారును, కోరికరహితులును, భిక్షమెత్తుకొని జీవించువారును, పుణ్యులును, మూఁడులోకములయందును ప్రసిద్ధికెక్కినవారును, సత్యనిష్ఠ తపోనిష్ఠులను పేరుగల యిద్దఱు మునులు భృగుప్రస్రవణమను స్థలమున నుండిరి.

శ్లో॥ తయోర్మధ్యేసత్యనిష్ఠ స్సదావిష్ణుకథాపరః ।
శ్రోతౄణామప్యభావేచ వ్యాఖ్యాతౄణాంతథానృప ॥ ౮
తదాకర్మకలాంనిత్యం కరోత్యద్ధామునీశ్వరః ।
శ్రోతాచేదస్తియఃకశ్చి త్తస్మై వ్యాఖ్యాత్యహర్నిశమ్॥ ౯

తా॥ ఓరాజా! వారిద్దరిలో సత్యనిష్ఠుఁడను మునీశ్వరుఁడు యెల్లప్పుడు విష్ణుకథలను వినుటయందాసక్తిగలవాఁడునై వినువారును, చెప్పువారును లేకుండినప్పటికిని తాను విష్ణుకథలయందాసక్తిగలవాఁడై విష్ణుసంబంధములగు కర్మములనన్నియు జేయుచుండెను. మఱియు నెవఁడయినను వినువాఁడు సంభవించినప్పుడు రాత్రింబవళ్ళు విష్ణుకథలను విస్తరించి చెప్పుచుండెను.

శ్లో॥ యదివ్యాఖ్యాతికశ్చిద్వా పుణ్యాంవిష్ణుకథాంశుభాం ।
తదాసంకుచ్యకర్మాణి శ్రుణోతిశ్రవణేరతః ॥ ౧౦

తా॥ పవిత్రమగునదియు శుభముల నొసంగునదియునగు విష్ణుకథను యెవఁడైనను జెప్పుటకు సంభవించినప్పుడు తన పనులన్నియు నాపుకొని వినుచుండును.

శ్లో॥ అతిదూరస్థతీర్థాని దేవతాయతనానిచ ।
హిత్వాకథావిరోధీని తథాకర్మాణిభూరిశః ॥
శ్రుణోతిచకథాందివ్యాం శ్రోతృభ్యోవక్తివైస్వయం ।
వినాకథాంనజానాతి సేవ్యమన్యం నరేశ్వర ॥ ౧౧

తా॥ ఓరాజా! మిక్కిలిదూరమందుండు తీర్థములను, దేవాలయములను, ఇతర విరుద్ధకణలను, ఇతరమగు కర్మలను విడచి శ్రేష్ఠమయిన విష్ణుకథలనే వినుచుండును వినెడువారుండు సమాజమున తాను జెప్పుచుండును. మఱియు నా మునీశ్వరునకు విష్ణుకథలయందు దాసక్తిగాక మఱి దేనియందున నపేక్షలేకుండెను.

శ్లో॥ వ్యాఖ్యాతిచగృహేస్వస్య శక్తా రోగాద్యుపద్రుతః ।
కూపస్నానపరోభూత్వా శృణోత్యేవకథాంమునిః ॥ ౧౨

తా॥ తనకు ధర్మములను జెప్పునట్టివానికి రోగము మొదలగుకష్టములు సంభవించినప్పుడు తానొక్కఁడే కూపోదకస్నానముజేసి విష్ణుకథను వినుచుండును.

శ్లో॥ కథాయాశ్చవిరామేతు స్వకృత్యంసాధయేత్పరం ।
కథాంవైశ్రుణ్వతఃపుంసో జన్మబంధోనవిద్యతే ॥ ౧౩

తా॥ కథను జెప్పి చాలించినపిమ్మట తన కార్యములను సాధించుకొనును. కాబట్టి విష్ణుకథలను వినునట్టి మనుష్యునకు జనియించడమను బంధము నశించును.

శ్లో॥ సత్వశుద్ధిస్తతోవిష్ణౌ నను రక్తిశ్చజాయతే ।
రతిశ్చజాయతేవిష్ణౌ సౌహృదంచైవసాధుషు ॥
నిరంజనంనిర్గుణంబ్రహ్మ సద్యోహృద్యవరుధ్యతే ।
జ్ఞానహీనస్యవైపుంసః కర్మవైనిష్ఫలంభవేత్ ॥ ౧౪

తా॥ విష్ణుకథలను వినుటవలన చిత్తశుద్ధికలుగును, అందువలను విష్ణుభక్తియందాసక్తికలుగును. అందువలన సత్పురుషులయందు ప్రేమకలుగును. దానివలన సర్వకళంకరహితమైనదియు, గుణరహితమైనదియు నగు పరబ్రహ్మము తన హృదయమునందు ప్రకాశించును. జ్ఞానములేనివాని కర్మము వ్యర్థమగును.

శ్లో॥ బహుధాచరితంవాపి యథైవాంధకదర్పణం ।
కర్మాణిక్రియమాణాని బహుధాశోచితాత్మభిః ॥
సత్వశుద్ధ్యైభవంత్యేవ సత్వశుద్ధ్యాశ్రుతింవ్రజేత్ ।
శ్రుతేస్తుజ్ఞానమాసాద్య జ్ఞానాధ్యానాయకల్పతే ॥ ౧౫

తా॥ దుష్టస్వభావముగలవారిచే ననేకవిధములయిన కర్మములు చేయఁబడినను గ్రుడ్డివాఁడు అద్దమును జూచినట్లుగానే యుండును. కాఁబట్టి చిత్తశుద్ధి కలుగునట్లు ప్రయత్నింపవలయును. చిత్తశుద్ధివలన విష్ణుకథాశ్రవణము కలుగును. ఆశ్రవణమువలన జ్ఞానముకలుగును. ఆజ్ఞానమువలన భగవద్ధ్యానము సంభవించును.

శ్లో॥ బహుధాశ్రవణంధ్యానం మననంశ్రుతిచోదితం ।

యత్రవిష్ణుకథానాస్తి యత్రసాధుజనానహి ॥
సాతీర్థంగంగాతటంవాపి త్యాజ్యమేవనసంశయః ॥

తా॥ అనేకవిధములుగా విష్ణుకథలను వినుట, ధ్యానము చేయుట, వేదముల యందు జెప్పినరీతిగా విచారణమునుజేయుట కలుగను. మఱియు నెచ్చట విష్ణుకథ లుండవో, సత్పురుషులు యెచ్చట నుండరో ఆ ప్రదేశము గంగాతీరమయినను విడువవలయును.

శ్లో॥ యద్దేశేతులసీనాస్తి వైష్ణవంధామవాశుభం ।
యత్రవిష్ణుకథానాస్తి మృతస్తత్రితమోవ్రజేత్ ॥

తా॥ ఏప్రదేశమును తులసీవనముగాని, విష్ణుని యాలయముగాని యుండదో యెచ్చటను విష్ణుకథాశ్రవణముండదో అక్కడ మృతినొందినవాడు తమస్సు అను నట్టి నరకమును బొందును.

శ్లో॥ యద్గ్రామేవైష్ణవంధామ నాస్తికృష్ణమృగోపివా ॥
యత్రవిష్ణుకథానాస్తి సాధవోవాతదాశ్రయాః ।
మృతస్తత్రపుమాన్‌క్షిప్రం శ్వానయోనిశతంవ్రజేత్ ॥ ౨౧

తా॥ ఏగ్రామములో విష్ణునియాలయముగాని, ఇత్తిగాని, విష్ణుకథాశ్రవణము గాని, సత్పురుషులుగాని యుండరో అక్కడ మృతినొందినవాడు శీఘ్రముగా ననేకజన్మలయందును కుక్కగా బుట్టుచుండును.

శ్లో॥ విచార్యోపనిషద్విద్యా మితినిశ్చిత్యవైమునిః ।
సదావిష్ణుకథాసక్తో విష్ణుస్మృతిపరాయణః ॥
నకించిదధికంజాతు మన్యతేశ్రవణాత్పరమ్ ॥

తా॥ ఈసత్యనిష్ఠుడను మునీశ్వరుడు వేదాంతవిద్యావిచారణచేయవలయు నని నిశ్చయించుకొని యెల్లప్పుడు విష్ణుకథలను వినుటయందును, విష్ణుస్మరణము చేయుటయందు నాసక్తిగలవాడై విష్ణుకథాశ్రవణము కంటె నితరమగు దేనినయిన నధికముగా నొకప్పుడును తలచియుండలేదు.

శ్లో॥ ఇతరస్తుతపోనిష్ఠః కర్మనిష్ఠో దురాగ్రహీ ॥
నవ్యాఖ్యాతిస్వయంవాపి నశృణోతిచసత్కథాం ।
వాచ్యమానాంకథాంహిత్వా తీర్థస్నానాయగచ్ఛతి ॥ ౨౪

తా॥ తపోనిష్ఠుడను రెండవమునీశ్వరుం డెల్లప్పుడును కర్మలయందు నాసక్తిగలవాడై, అహంకారముకలవాడగుచు తాను విష్ణుకథలను

జెప్పుటలేదు. ఇతరులు చెప్పినను వినుటలేదు. మఱియు నెవరైనను జెప్పుచుండగా కథచే వినక తీర్థస్నానము మొదలగువానికి నేగును.

శ్లో॥ తీర్థేపిచ ప్రవృత్తాయాం కథాయాంభూమిపాలక ।
కర్మలోపభయాద్దూరం యాతిచాంచల్యశంకితః ॥ ౨౫

తా॥ ఓరాజా! ఆ తీర్థస్నానము జేయు స్థలమునందును గూడ కథను చెప్పు చుండిరేని యాకథను వినినయెడల తన చిత్తము చలించి కర్మములకు లోపముకలుగు ననెడు భయముచే నచ్చటనుండి దూరముగా మఱియొక ప్రదేశమునకు వెళ్ళును.

శ్లో॥ వ్రజంతిగృహకృత్యార్థ సంగమాత్పరతోజనాః ।
న శ్రోతారోనవక్తార స్తస్యపార్శ్వేతుకర్మిణః ॥ ౨౬

తా॥ ఆయన పార్శ్వమందుండెడి. కర్మఠులందఱు ఆ క్షేత్రంబున ప్రాతః కాలంబున స్నానాదికర్మములను జేయుచు సంగవకాలము పర్యంత ముండి పిదప నింటికివెళ్ళి గృహకృత్యములఁ జేయుడయం దాసక్తికలవారై యుందురే కాని విష్ణు కథలను వినెడువారుగాగాని, చెప్పునట్టివారుగాగాని యుండరైరి.

శ్లో॥ దురాత్మనస్తుదుర్బుద్ధేః కాలఏవక్షయంగతే ।
జిహ్వాం శ్రుతించనక్వాప్య స్యప్రాప్తాకథావిభో ॥ ౨౭

తా॥ ఓ స్వామీ! ఈప్రకారము కాలము గడచిపోవుచుండెనుగాని యొక దినమందైనను దుష్టస్వభావముగల యా దుర్మార్గుఁడు విష్ణుకథను నాలుకతో స్మరి యించిగాని, చెవులతో వినిగాని యెఱుఁగడు.

శ్లో॥ అశ్రోతృదవక్తృత్వా ద్దుర్బుద్ధిత్వాద్దురాగ్రహాత్ ।
పశ్చాత్పంచత్వ మాసాద్య సద్యోధర్మేణానైమునిః ॥
పిశాచోభూచ్ఛమీవృక్షే ఛిన్నకర్ణాహ్వయోబలః ।
నిరాశ్రయోనిరాహార శ్శుష్క-కంఠోష్ఠతాలుకః ॥ ౨౮

తా॥ తపోనిష్ఠుడను యా మునీశ్వరుఁడు విష్ణు కథలను వినకుండుటవలనను, చెప్పకుండుటవలనను, దుష్టస్వభావముకలుగుటవలనను, అహంకారము కల్గుటవల నను కొంతకాలమునకు మృతినొంది పిమ్మట విష్ణుకథాశ్రవణము లేని యధర్మముచే పిశాచస్వరూపమై చెవులులేనివాఁడు గనుక నే ఛిన్నకర్ణుఁడను పేరుగలవాడై బలము లేనివాఁడుగను, ఆధారములేనివాడుగను, ఆహారములేనివాఁడుగను, యెండినటువంటి కంఠము- ఓష్ఠములు- తాలువులు గలవాఁడుగను యొకానొక జమ్మిచెట్టు యందు నివసించియుండెను.

శ్లో॥ ఏవంనైఃక్షిప్యమానస్య సమాఅప్యయుతంగతాః ।
నాపశ్యత్స్వస్యత్రాతారం నిరాహారోతిదుఃఖితః ॥ ౩౦

తా॥ ఈ ప్రకారము ఆహారములేక మిక్కిలి దుఃఖించుచుండఁగా పదివేల సంవత్సరములు గడచినవి. ఒక్కఁడయినను నితని రక్షించువారులేరు.

శ్లో॥ స్వకృతంచింతయానశ్చ మత్తోన్మత్తఇవాభ్రమత్ ।
క్షుధయాపర్యటన్వాపి నివృత్తింనాపమూఢధీః ॥ ౩౧

తా॥ మూఢుఁడయిన యాతఁడు తన పూర్వజన్మ సంచితమునుగుఱించి విచారపడు ఆకలిచేఁబీడింపఁబడుచు మదించినవాఁడువలెను, పిచ్చిపట్టినవాఁడువలెను దిఱుగుచు నెప్పటికిని నివృత్తిని పొందకుండెను.

శ్లో॥ కృశానుసదృశోవాయు రంగంస్పృష్ట్వాకృతాత్మనః ।
కాలాగ్నితుల్యాఆపశ్చ ఫలపుష్పాదికంవిషమ్ ॥ ౩౨

తా॥ వాయు వితనిశరీరమును స్పృశింపఁగా నగ్నితోసమానముగాను, ఉదకములు ప్రళయకాలాగ్నితో సమానముగాను, ఫలములు పుష్పములు విషముతో సమానముగా నుండెను,

శ్లో॥ నక్వాపిసుఖమాపేదే కర్మణోదీనధీరయం ।
ఏవంవ్యవసితేతస్మి న్నరణ్యేజనవర్జితే ॥
కథయారహితేక్షేత్రే స్వాశ్రయేసాధువర్జితే ।
దైవాదాయాత్సత్యనిష్ఠ స్తదాపైఠీనసీంపురీమ్ ॥ ౩౪

తా॥ కర్మలయందాసక్తిగలవాఁడును, దీనుఁడు నగు ఆపిశాచము ఒకప్పుడయినను సుఖమును బొందుటలేదు. ఇట్లుండఁగా మనుష్యసంచారములేనిదియు, విష్ణుకథాశ్రవణములేనిదియు, సత్పురుషులులేనిదియు, తనకాధారమైన యారణ్యంబునకు పైఠీనసమను పట్టణమునకు నొకప్పుడు సత్యనిష్ఠుఁడు వెళ్ళుచు దైవవశమున నామార్గంబుగా వచ్చుచుండెను.

శ్లో॥ గచ్ఛన్మార్గేదదర్శాసౌ ఛిన్నకర్ణంబహువ్యథం ।
దృష్ట్వాత్మానంద్రావయంతం రుదంతంక్షుధయాతురం ॥
మాభైషీతిసమాభాష్య కోసీత్యాహమునీశ్వరః ॥

తా॥ ఇట్లు ఆ సత్యనిష్ఠుడు వచ్చుచు మార్గములో మిక్కిలి బాధపడుచున్న వాఁడును, ఆకలిచే పీడింపఁబడువాఁడును, తనను జూచి యేడ్చుచున్నవాఁడునగు ఆ ఛిన్నకర్ణుని జూచి నీవు భయపడకుము. నీ వెవరవని యడిగెను.

శ్లో॥ దశేదృశీచకస్మాత్తే నతేదుఃఖమతఃపరమ్ ॥
ఇత్యాశ్వస్తోమునాఛిన్న కర్ణఃప్రాహాతివిహ్వలః ।
తపోనిష్ఠోయతిరహం శిష్యోదుర్వాససఃప్రభో ॥ ౩౮

తా॥ ఇటువంటియవస్థ నీకేల సంభవించెను? ఇకముందు నీదుఃఖము తొలగి పోవును. అని యీప్రకారము సత్యనిష్ఠుఁడు ఓదార్చగా అప్పుడు ఛిన్నకర్ణుఁడు మిక్కిలి దీనుఁడై యిట్లు చెప్పుచున్నాఁడు. ఓ స్వామీ! నేను పూర్వమందు తపోనిష్ఠుఁడను పేరుగల యతీశ్వరుఁడను దూర్వాసుని శిష్యుఁడను.

శ్లో॥ బ్రహ్మేశ్వరక్షేత్రవాసీ కర్మనిష్ఠోదురాగ్రహీ ।
కర్మలోపభయాన్మోహా న్మయాదుర్బుద్ధినామునే ॥
సాధుభిర్వాచ్యమానాపి నాదృతావిష్ణుసత్కథా ।
నవ్యాఖ్యాతాచశ్రోతృభ్యో కథాకర్మనికృంతనీ ॥ ౩౯

తా॥ బ్రహ్మేశ్వర మను క్షేత్రమందు నివసించువాఁడను. కర్మములయం దాసక్తిగలవాఁడను. పనికిమాలిన పట్టుదలగలవాఁడను. ఓమునీశ్వరా! ఇట్టిదుర్బుద్ధి గల నేను జ్ఞానములేకుండుటచే కర్మములకు లోపము సంభవించునను భావముచే సత్పురుషులు విష్ణుకథలను జెప్పుచుండినను ఆదరముగలిగి విననైతిని. మఱియు వినెడువారు సంభవించినప్పుడు సమస్తకర్మములను నశింపఁజేసి ముక్తినిచ్చునట్టి విష్ణు కథను జెప్పనైతిని,

శ్లో॥ తేనకర్మవిపాకేన మహతాహంమృతింగతః ।
ఛిన్నకర్ణోభవన్నామ్నా పిశాచోదుఃఖవిహ్వల ॥ ౪౦

తా॥ అటువంటి గొప్ప పాపవిశేషముచే నేను మృతినొందిన పిమ్మట ఛిన్న కర్ణుఁడను పేరుగలవాఁడను, విచారముగలవాఁడనగు పిశాచమైతిని.

శ్లో॥ నపశ్యామిచత్రాతారం దుఃఖాదస్మాత్కథంచన ।
తవదృష్టిపథంయాతో దిష్ట్యాహంగతకల్మషః ॥ ౪౧

తా॥ ఇటువంటి దుఃఖమునుండి నన్ను ఎట్లుగానయినను తప్పించువానిని గాన నైతిని. ఇప్పుడు దైవయోగముచే మీరగపడితిరి. మీ దర్శనమువలన నా పాపము లన్నియు నశించెను.

శ్లో॥ అద్యమేదేవతాస్తుష్టా గురవస్సాధవశ్చయే ।
హరిశ్చమేప్రసన్నోభూ ద్యతస్తేదర్శనంమమ ॥ ౪౨

తా॥ మీ దర్శనము నాకు దొరకుటవలన నా యిలవేల్పులు, గురువులు,

సత్పురుషులు ఆపదను సంతోషించిరి. క్షణమాత్రము నాయందు అనుగ్రహము
గలవాఁడాయెను.

శ్లో॥ పపాతపాదయోర్వ్యాఘ్ర త్రాహిత్రాహీతివైరుదన్ ॥

తా॥ ఈప్రకారము తపోనిష్ఠుఁడు పలికి యేడ్చుచు నన్ను రక్షింపు రక్షింపుమని యా మునీశ్వరుని పాదములను బట్టుకొనుచు భూమియందు పడెను.

శ్లో॥ తతస్తుకృపయావిష్ట స్సత్యనిష్ఠోమునీశ్వరః ।
నోర్ధ్వముత్థాపయామాస తంద్విధాభ్యాంమహాయశాః ।

తా॥ విశేషకీర్తిగల సత్యనిష్ఠుఁడను మునీశ్వరుఁడు దయాస్వభావముకలవాఁడై యాఛిన్నకర్ణుని వృక్షములగు తన భుజములతో లేవదీసి కూర్చుండబెట్టెను.

శ్లో॥ తతస్త్వపఉపస్పృశ్య దదౌతస్మైత్వనుత్తమం ।
వైశాఖమాసమాహాత్మ్య శ్రవణస్యముహూర్తజమ్ ॥

తా॥ అనంతరము జలమును స్పృశించి వైశాఖమాస మాహాత్మ్యమును విని సంపాదించిన పుణ్యములో తాను రెండుగడియల కాలము వినినందువలన గలిగిన శ్రేష్ఠమగు పుణ్యము నా ఛిన్నకర్ణునకు దానమిచ్చెను.

శ్లో॥ తేనపుణ్యప్రభావేన సద్యోధ్వస్తాఖిలాశుభాః ॥ ౪౫
పిశాచదేహాన్నిర్ముక్తో దివ్యదేహధరోభవత్ ॥

తా॥ ఆ మునీశ్వరుఁడిచ్చిన పుణ్యవిశేషముచే వానిని సమస్తపాపములు శీఘ్రముగా నశింపఁగా పిశాచదేహమును వదలి శ్రేష్ఠమగు శరీరమును ఆ ఛిన్నకర్ణుఁడు పొందెను.

శ్లో॥ దివ్యంవిమానమారుహ్య తంప్రణమ్యమహామునిం ।
ఆమంత్ర్యచపరిక్రమ్య యయౌవిష్ణోఃపరంపదమ్ ॥

తా॥ ఆ తపోనిష్ఠుఁడు సత్యనిష్ఠుఁడను మునీశ్వరునకు ప్రదక్షిణముగా తిరిగి నమస్కారముజేసి యనుజ్ఞతీసికొని శ్రేష్ఠంబగువిమానము నెక్కి వైకుంఠమునకు వెళ్లెను

శ్లో॥ సత్యనిష్ఠస్తతోధీమాన్ యయౌపైఠీనసీంపురీమ్ ॥ ౪౭
మాహాత్మ్యశ్రవణస్యైవం చింతయానఃపునఃపునః ॥

తా॥ అనంతరమున బుద్ధిశాలియగు నా సత్యనిష్ఠుఁడు వైశాఖమాహాత్మ్యమును వినుటవలన నిటువంటి విశేషఫలము సంభవించెనుగదాయని మాటిమాటికి నాలోచించుచు పైఠీనసమను పట్టణమునకు వెళ్ళెను.

శుృతదేవః॥ శ్లో॥ యత్రవిష్ణుకథాపుణ్యా శుభాలోకమలాపహా ।
తత్రసర్వాణితీర్థాని క్షేత్రాణివివిధానిచ ॥

తా॥ శృతదేవుండు చెప్పుచున్నాండు. పుణ్యకరమైనదియు శుభములనొసగు నదియు మనుష్యుల పాపములను పోఁగొట్టునదియు నగు విష్ణుకథ నెచ్చట చెప్పుకొనుచుందురో అచ్చట సమస్తమయిన తీర్థములు సమస్తమయిన క్షేత్రములుండును.

శ్లో॥ యత్రప్రవహతేపుణ్యా శుభావిష్ణుకథాపగా ।
తద్దేశవాసినా ముక్తిః కరసంస్థాపసంజగుః ॥ ౫౦

తా॥ పుణ్యకరమైనదియు, శుభములనొసఁగునదియు నగు విష్ణుకథ యనెడు నది యేదేశంబున ప్రవహించుచుండునో ఆదేశమునందు నివసించువారికి హస్తమునందుండునట్టి ఫలమువలెనే మోక్షము సులభముగా పొందనగునని పెద్దలు చెప్పిరి.

నారదాంబరీష సంవాదే కథాప్రశంయాం పిశాచముక్తిర్నామ
చతుర్దశోధ్యాయ స్సమాప్తః.

శ్రీ భగవత్స్వరూపమ్.

"ఏకోవశీ సర్వభూతాంతరాత్మా ఏకరూపం బహుధాయః కరోతి । తమాత్మస్థం యే నుపశ్యంతి ధీరా స్తేషాం సుఖం శాశ్వత న్నేతరేషామ్"

"ఏకోదేవ స్సర్వ భూతేషు గూఢ స్సర్వ వ్యాపీ సర్వభూతాంంరాత్మా । కర్మా ధ్యక్ష సర్వ భూతాధివాస స్సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ"

"ఏకో నారాయణో నద్వితీయో స్తి కశ్చిత్"

"ఏక ఏవ శివో నిత్య స్తతోన్య త్సకలం మృషా"

"బహు నాత్ర కిముక్తేన సర్వం బ్రహ్మమయం జగత్
అనేకభేద భిన్నస్తు క్రీడతే పరమేశ్వరః"

అథ పంచదశోధ్యాయః.

శ్రుతదేవః॥ శ్లో॥ భూయశ్శృణుష్వభూపాల మాహాత్మ్యంపాపనాశనం।
వైశాఖస్యమాసస్య వల్లభస్యమధుద్విషః ॥

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. ఓ రాజా! పాపములను బోఁగొట్టు వైశాఖమాసముయొక్క మాహాత్మ్యమును భగవంతుఁడగు విష్ణుమూర్తియొక్క మహత్తును తిరిగి చెప్పుచున్నాను వినుము.

శ్లో॥ పురాపాంచాలదేశేషు రాజాపురుయశాభవత్ ।
తనయోభూదియునసః పుణ్యశీలస్యధీమతః ॥ ౨

తా॥ పూర్వమందు పాంచాల దేశమునందు విశేష కీర్తిగలవాఁడును, పురుయశుఁడను పేరుగల యొక రాజుండెను. అతనికి బుద్ధిమతుఁడగు పుణ్యశీలుఁడను తనయుఁడుండెను.

శ్లో॥ పితర్యుపరతేభూప రాజ్యస్థోధర్మలాలసః ।
శౌర్యౌదార్యగుణోపేతో ధనుర్విద్యావిశారదః ॥
సశాసపృథివీంసర్వాం స్వధర్మేణమహామతిః ॥

తా॥ ఓ రాజా! ఆ పుణ్యశీలుఁడు తండ్రి మృతినొందగానే రాజ్యపరిపాలనయందుంచబడినవాఁడై శౌర్యము ఔదార్యము మొదలగు గుణములుగలిగి ధనుర్విద్యయందు నేర్పుగలవాఁడై, ధర్మములయందాసక్తిగలవాఁడగుచు, మిక్కిలి యోచనగలవాఁడగుచు ధర్మమార్గముగా సమస్తభూమిని పరిపాలన చేయుచుండెను.

శ్లో॥ పూర్వజన్మజలాదానాద్దోషేణమహతావృతః ।
సంపద్ధానిమవాపాసౌ కాలేనకియతానఘ ॥

తా॥ దోషరహితుఁడవగు నోరాజా! ఆపుణ్యశీలుఁడు పూర్వజన్మంబున జలదానము చేయనందున మిక్కిలి పాపముగలవాఁడాయెను. అందుచే కొంతకాలము గడువఁగా నారాజుయొక్క యైశ్వర్యమంతయు నశించెను.

శ్లో॥ హయాగజామృతింయాతా మహారోగేణపీడితాః ॥
దుర్భిక్షమతులంచాసీన్నిర్మానుష్యవిధాయకం ।
రాజ్యంకోశంతదాచాసీద్గజభుక్తకపిత్థవత్ ॥ ౬

తా॥ ఏనుఁగులు, గుఱ్ఱములు పెద్దరోగములు సంభవించుటవలన మృతినొందినవి. మనుష్యులందఱు నశించిపొవునట్టి గొప్ప కఱువు సంభవించెను. రాజ్యమంత

యును నష్టమాయెను. కొల్లలోనుండు ధనమంతయు ఖర్చుపెట్టఁబడకనే యేనుగుచే మ్రింగఁబడిన వెలగపండువలెనే నశించెను.

శ్లో॥ బలహీనంస్సంజ్ఞాత్వా కోశరాష్ట్రవివర్జితం ।
తం జేతుమేష సమయ ఇతినిశ్చితమానసాః ॥
ఆజగ్ముశ్శత్రశో భూప రిపవస్తస్య భూపతేః ।
జగ్ముర్యుద్ధేనతంభూపం పాంచాలవిషయాధిపమ్ ॥ ౯

తా॥ ఓ రాజా! చతురంగబలము, ధనము మొదలగునవి నశించుటచే పుణ్యశీలుఁడు దుర్బలుఁడై యుండెనుగాన యాతనిని జయించుట కిదేసమయమని యారాజు యొక్క శత్రువులందఱు నిశ్చయముజేసికొని యా పుణ్యశీలునిమీదికి దండెత్తివచ్చి యుద్ధముజేసి పాంచాలదేశమున కధిపతియగు నారాజును పట్టుకొనిరి.

శ్లో॥ పరాజితస్తతో రాజా వివేశగిరిగహ్వరే ।
శిఖిన్యాభార్యయాసాకం ధాత్ర్యాదిగుణసంయుతః ॥
అజ్ఞాతపద్ధతిస్స్వాన్యైర్బహుదుఃఖసమాకులః ।
త్రిపంచాశత్సమాశ్చైవ నీతాస్తేనవిలీయతా ॥ ౧౦

తా॥ అనంతరమున నారాజు యోడిపోయి శిఖిని యను తన భార్యతో గూడి పర్వతగుహయందు ప్రవేశించి యోర్పుగలవాఁడై తనయునికి నెవరికిని దెలియకుండు నట్లు రహస్యప్రదేశంబుననుండి మిక్కిలి వ్యాకులపడుచు నేబదిమూఁడు సంత్సరములను వెళ్ళఁబుచ్చెను.

శ్లో॥ చింతయామాసభూపాలః కిమేతదితిభూరిశః ।
కర్మణాజన్మనాశుద్ధో మాతాపితృహితేరతః ॥ ౧౧

తా॥ ఇట్లు ఆ రాజు దుఃఖపడుచు నీ రీతిగ విచారించెను. ఇటువంటి యవస్థ నాకెందుకు సంభవించెను? నేను కర్మముచేతను పుట్టుకచేతను పరిశుద్ధమైనవాఁడను తల్లిదండ్రుల పోషించుటయం దాసక్తిగలవాఁడను.

శ్లో॥ గురుభక్తస్సదాశక్తో బ్రహ్మణ్యోధర్మతత్పరః ।
దయావాంత్సర్వభూతేషు దేవభక్తోజితేంద్రియః ॥ ౧౨

తా॥ గురువుయందు భక్తిగలవాఁడను, మంచికార్యములను జేయుటయందు సమర్థతగలవాఁడను, బ్రహ్మజ్ఞానముగలవాఁడను, ధర్మమునం దాసక్తిగలవాఁడను, సర్వభూతములయందు దయగలవాఁడను, దేశభక్తి గలవాఁడను, ఇంద్రియములను జయించినవాఁడను.

శ్లో॥ నభ్రాతామేనపుత్రోమే నచమేసుహృదోహితాః ।
దయాశౌచవిహీనాస్తాః కులీనస్యాపిమేకుతః ॥ ౧౩

తా॥ నా సోదరులు, పుత్రులు, స్నేహితులు మొదలగువారందరును, దయయు శౌచము మొదలగు గుణములచేత ప్రసిద్ధిఁ జెందిరిగాని అధర్మవంతులు గాలేదు. అట్టి సద్వంశమున బుట్టిన నాకిట్టి కష్టమేల సంభవించెను? తాత్పర్య మింకొకవిధముగా నన్వయించి చెప్పఁదగును. నేను న్యాయము ననుసరించి సోదరుఁడనియు, పుత్రుఁడనియు, స్నేహితుఁడనియు, ఆప్తుఁడనియు, భేదము నెంచకుంటిని మఱియు దయ శౌచము మొదలగు సుగుణములచే ప్రసిద్ధినొందితిని. ఇట్టి సద్వంశమున బుట్టిన నాకు కష్టమేల సంభవించెను?

శ్లో॥ కేనవాకర్మణావాప్తం దారిద్ర్యంభూరిదుఃఖదం ।
కేనవాసజయోమేద్య కేనవావనవాసితా ॥ ౧౪

తా॥ ఏ కర్మమునఁ బొందుచున్న యీ దరిద్రత్వము దుఃఖప్రాప్తముచే పొందఁబడెను. ఏకారణమువలన యోడిపోతిని? ఏహేతువుచే అడవులలో కాపురము చేయవలసివచ్చెను?

శ్లో॥ ఇతిచింతాకులోరాజా గురూసస్మారఖిన్నధీః ।
యాజోపయాజకౌనామ సర్వజ్ఞౌమునిసత్తమౌ ॥ ౧౫

తా॥ ఈప్రకారము రాజు చింతించుచు చిగులుజెందిన మనస్సు గలవాఁడై సమస్తమును తెలిసినవారును, మునిశ్రేష్ఠులును, యాజ ఉపయాజకు లను పేరుగల గురువులను దలఁచెను.

శ్లో॥ ఆజగ్మతుర్మునీంద్రౌతౌ రాజ్ఞాహూతౌమహామతీ । తౌ దృష్ట్వాసహసోత్థాయ రాజాపాంచాలవల్లభః ॥ ననామశిరసాభక్త్యా ప్రవాసేనాతిపీడితః । రాజచిహ్నవిహీనశ్చ కేనాప్యజ్ఞానపద్ధతిః ॥ తూష్ణీంతస్థౌముహూర్తంహి పతిత్వాభువిపాదయోః ॥

తా॥ అప్పుడు రాజు స్మరింపఁగానే యా మునీశ్వరులిద్దరును వచ్చిరి. అంతట బుద్ధిశాలియగు నా రాజు వారిద్దరను జూచి శీఘ్రముగా లేచి భక్తితో సాష్టాంగదండప్రణామము జేసి వనవాసముచే మిక్కిలి దుఃఖించుచున్నవాఁడును, ప్రభుచిహ్నములను విసర్జించినవాఁడును, ఇతరులకుఁ దెలియఁబడక రహస్యముగానుండువాఁడు నగు ఆ రాజు ఆ మునీశ్వరుల పాదములమీదఁబడి రెండుగడియలకాల మూరకుండెను.

శ్లో॥ దోర్భ్యామూర్ఛాపితస్తాభ్యాం పరిమృష్టో విలోచనః ।
విధివత్పూజయామాస వస్త్రైరేవాన్నైః శుభైః ॥

తా॥ అనంతరము వారిరువురచే కౌగిలింపఁబడి కన్నీళ్లు తుడువఁబడఁగా నారాజు యా మునీశ్వరులను శుభకరములైనవియు, నదులయందు సంభవించినవియు నగు తగిన పుష్పాదులచే యథావిధిగా పూజించెను.

శ్లో॥ సూపవిష్టౌ తు తౌ విప్రౌ పప్రచ్ఛానతకంధరః । బ్రాహ్మణౌ
వదతం దుఃఖ కారణం చ క్షితీశ్వరః ॥ కర్మణా జన్మశుద్ధస్య పితృదేవ
ప్రియస్య చ ॥ పాపభీరోః కృపాలోశ్చ గురుభక్తస్య మే కుతః । దారిద్ర్యం
కోశహానిశ్చ శత్రుభిశ్చ పరాభవః ॥ కస్మాదరణ్యవాసశ్చ కుత ఏకా
కితా మమ ॥ ౨౧

తా॥ అనంతరము యా మునీశ్వరులిరువురు సుఖముగా గూర్చున్న పిమ్మట నారాజు నమ్రశిరస్కుఁడై యిట్లు పలుకుచున్నాఁడు. ఓ బ్రాహ్మణులారా! నేను భూమిని పాలించువాఁడను. జన్మము చేతను, కర్మము చేతను పరిశుద్ధమైనవాఁడను. పితృదేవతలయందు ప్రియముగలవాఁడను. పాపమును గురించి భయపడు వాఁడను. దయగలవాఁడను గురువులయందు భక్తిగలవాఁడ నగు నాకిట్టి దుఃఖమేల సంభవించెను? ధనముపోయి దరిద్రము శత్రువులచే జయింపఁబడుట యేలకలిగెను? ఏకారణమువలన నరణ్యనివాసము నొంటరిగానుండుట సంభవించెనో చెప్పవలయును.

శ్లో॥ నపుత్రోఽస్తి న చ మే భ్రాతా నహితాః సుహృదశ్చ మే ॥
దుర్భిక్షం వా కుతశ్చాసీద్దేశే పుత్రా ప్రతిపాలితే నఘౌ ।
ఏతద్విస్తార్య మే బ్రూతాం కారణం మునిపుంగవౌ ॥ ౨౩

తా॥ కుమారుఁడనియు సోదరుఁడనియు, స్నేహితుఁడనియు, ఆప్తుడనియు నేను పక్షపాత మవలంబించి యుండలేను. కాఁబట్టి యో మునీశ్వరులారా! ఈరీతి పక్షపాతరహితముగా రాజ్యమును పాలించిన నాదేశములో దుర్భిక్ష మేకారణమున సంభవించెనో దీనినంతయు సవిస్తారముగా నాకుఁ జెప్పుమని యారాజడిగెను.

శ్లో॥ ఇత్యుక్తౌ తౌ మునిశ్రేష్ఠౌ భూపేనాత్యంతదుఃఖితౌ ।
ప్రత్యూచతుర్మహాత్మానౌ కించిద్ధ్యానపరాయణౌ ॥ ౨౪

తా॥ మిక్కిలి దుఃఖించుచున్న యారాజిట్లు మహానుభావులగు నాయిరువురు మునులతోఁ బలుకఁగా నామునులు కొంచెము సేపు యోగము నవలంబించి దివ్యదృష్టి చేగనుఁగొని యిట్లు చెప్పుచున్నారు.

యాజ్ఞోపయాజః॥ శ్లో॥ శ్రుణుభూపప్రవక్ష్యావ స్తవదుఃఖస్యకారణం।
పురాభూప మహాపాపీ వ్యాధ స్త్వందశజన్మసు ॥ ౨౫

తా॥ యాజోపయాజులు చెప్పుచున్నారు. ఓ రాజా! నీదుఃఖమునకు కారణమును చెప్పుచున్నాము వినుము. పూర్వజన్మములలో పదిజన్మలవఱకును నీవు మహాపాపమునుజేయుచు యెఱుకలవాఁడవై జన్మించితివి.

శ్లో॥ నిష్ఠురస్సర్వలోకానాం సదాహింసాపరాయణః ।
ధర్మలేశకరః క్వాపి నదమోనచవై శమః ॥ ౨౬

తా॥ సమస్తమనుష్యులకు కఠినముగా నగపడువాఁడవును, ఎల్లప్పుడు హింసఁజేయుటయందే యాస[illegible]వాఁడవునై యుంటివి. ఎప్పుడును కొంచెముధర్మమైనను జేయకుంటివి. ఇంద్రియనిగ్రహము శాంతి మొదలగు గుణములేమియు నీయందు లేవు.

శ్లో॥ నజిహ్వావక్తి నామాని విష్ణోర్వ్యాపికథంచన ।
చేతస్మరతిగోవింద చరణాంబురుహద్వయమ్ ॥ ౨౭

తా॥ నీనాలుక యెప్పుడును అతికష్టముగానయినను విష్ణునామములను పలుకుటలేదు. చిత్తము విష్ణు పాదపద్మధ్యానము జేసియుండలేదు.

శ్లో॥ నప్రణామః కృతః క్వాపి శిరసాపరమాత్మనే ।
నవజన్మార్జితైర్భూప గతాన్యేవందురాత్మనః ॥ ౨౮

తా॥ ఆ పరమాత్మునకు నొకప్పుడైనను నమస్కారమును జేయనైతివి ఓ రాజా! ఈప్రకారము దుష్టస్వభావముచే పాపమును జేయుచు తొమ్మిదిజన్మములను వెళ్ళబుచ్చితివి.

శ్లో॥ దశమేజన్మనిప్రాప్తే వ్యాధస్త్వంసహ్యభూధరే ।
నిష్ఠురస్సర్వలోకానాం నరాణాంత్వంపరాతకః ॥ ౨౯

తా॥ పదియవజన్మంబున సహ్యమనుపర్వతమందు యెఱుకలవాఁడవై జన్మించి నీవు క్రూరుఁడవై సమస్తమనుష్యులను, సమస్తలోకములను బాధపెట్టితివి.

శ్లో॥ దయాహీనశ్శస్త్రజీవీ సదాహింసాపరాయణః ।
నిర్గుణస్సకళత్రస్త్వం మార్గపీడాకరశ్శఠః ॥ 30

తా॥ దయలేనివాఁడవు, ఆయుధములచేత జీవించువాఁడవు, యెల్లప్పుడును హింసఁజేయువాఁడవు, సుగుణములు లేనివాఁడవునై నీవు భార్యతోఁగూడా యుండి మార్గమున నడచువారిని బాధించుచు నిట్లు మూర్ఖుఁడవైయుంటివి.

శ్లో॥ ప్రజానాంగౌడదేశానాం రాక్షసోమానుషాశనః ।
ఏవంచాబ్దాన్యతీతాని నైజంహితమజానతః ॥ 3౧

తా॥ ఇట్లు గౌడదేశమునందుండిన సమస్తమనుష్యులకు మనుష్యులనుభక్షించునట్టి రాక్షసుఁడవుగా నుంటివి. ఇట్లు క్రూరవృత్తి నవలంబించి నీకు మేలుగలుగునట్టి యుపాయము నెఱుఁగకుండి కొన్నిసంవత్సరములను వెళ్ళబుచ్చితివి.

శ్లో॥ బాలాపత్య మృగాణాంచ పక్షిణాంచ వధాత్తవ ।
దయాహీనస్యదుర్బుద్ధే జన్మన్యస్మిన్నపుత్రతా ॥ 3౨

తా॥ బాలులను, మృగములను, పక్షులను దుర్మార్గపుస్వభావముగలిగి దయలేనివాఁడవై హింసించుటవలన నీకు నీజన్మంబున సంతానములేకుండెను.

శ్లో॥ విశ్వాసఘాతుకత్వేన భ్రాతరోనైవసోదరాః ।
మార్గపీడాకరత్వేన సుహృజ్జనవివర్జితః ॥ 33

తా॥ నిన్ను నమ్మియున్నవారిని హింసజేయుటచే సోదరులు తోఁబుట్టువులు లేరు. మార్గస్థులను బాధించుటచే స్నేహితులు లేకుండిరి.

శ్లో॥ సాధూనాంచతిరస్కారా చ్ఛత్రుభిస్తేపరాజయః ।
కదాప్యదత్తదోషేణ దారిద్ర్యంపతితంగృహే ॥ 3౪

తా॥ సజ్జనులను నిరాకరించుటచే శత్రువులచే నోడింపఁబడితివి. ఎప్పుడును దానముజేయకుండిన దోషముచే నీగృహమునందు దరిద్రము సంభవించినది.

శ్లో॥ సదైవోద్వేగకారిత్వా త్ప్రవాసస్తేదురాసదః ।
సర్వేషామప్రియత్వాచ్చ దుఃఖమత్యంతదుస్సహమ్ ॥ 3౫

తా॥ ఇతరులకు నెల్లప్పుడు పీడనొనరించుటచే సాధ్యముగాని వనవాసము సంభవించెను. అందఱికిని అయిష్టమునే జేయుటచే మిక్కిలి దుఃఖము సంభవించెను

శ్లో॥ నిరాహారోయతఃపూర్వం సదాక్రూరేణకర్మణా ।
తస్మాద్రాజ్యాపహారస్తే జన్మన్యస్మిన్మహామతే ॥ 3౬

తా॥ విశేషబుద్ధిగలవాఁడా! పూర్వమున మనుష్యులను భుజియించుటచే నాహారము లేనివాఁడవైతివి. ఎల్లప్పుడు క్రూరకృత్యములనే జేయుచుండుటచే నీ జన్మంబున నీరాజ్యము శత్రువులచే హరింపఁబడెను.

శ్లో॥ అథతేసత్కులీనత్వే హేతూంశ్చాపిబ్రవీమ్యహమ్ ॥

తా॥ ఇఁకను నీవు మంచివంశంబునబుట్టుటకు కారణములను జెప్పుచున్నాను.

శ్లో॥ యదాభూద్గౌడదేశీయో హ్యంతిమేవ్యాధజన్మని । స్వకర్మనిరతః క్రూర విపినేకంటకావిలే । తిష్ఠత్యేవం దయాహీనే సర్వభూతాంతకేపథి ॥ వైశ్యావాజగ్మతుర్దైవా ద్ధనాఢ్యౌధర్మపీడితౌ । మునిశ్చకర్షణోనామ వేదవేదాంగపారగః ॥ జటాచీరధరఃపుణ్యాః కమండలుపరిగ్రహః ॥ ౨౦

తా॥ చివఱజన్మంబున గౌడదేశములో నెఱుకలవాఁడవై జనియించి ముండ్లతో వ్యాపింపఁబడియున్న యా కారడవిలో దయలేక సర్వభూతములను హింసించుచు మార్గమునందు బాటసారులను బాధించుచు నిట్లు క్రూరవృత్తిచే జీవించుచు, డఁగా దైవయోగమున ధనవంతులును, ధర్మరహితులును నగు నిద్దఱు కోమట్లును, వేదములను శాస్త్రములను జదివినవాఁడును, జడలను నారచీరెలను ధరించినవాఁడును, పుణ్యశీలుఁడును, కమండలమును ధరించినవాఁడు నగు కర్షణుఁడను మునీశ్వరుఁడును ఆయడవిమార్గములో నడచుచుండిరి,

శ్లో॥ తాన్దృష్ట్వా ధనురాదాయ మార్గంరుధ్వావ్యవస్థితః । అనుద్రుత్య శరీవైశ్యో బాణైశ్ఛిన్నశరీరకౌ । తయోరేకంచత్వం హత్వా గృహీత్వాఖిలతర్పణమ్ ॥ అపరంహంతుముద్యుక్తో సదు ద్రావభయాద్ద్రుతం । పణంగుల్మేవినిక్షిప్య భీతఃప్రాణపరీప్సకః॥౨౧

తా॥ అప్పుడు వ్యాధుఁడవగు నీవు ఆ మువ్వురను జూచి మార్గము నడ్డగించి వారివెంబడి వెళ్ళి ఆవైశ్యులలో నొకరిని చంపి యాతనివద్దనుండు ధనమునుదీసికొని రెండవవానిని చంపుటకు వెళ్ళఁగా నతఁడును భయమును బొంది తనవద్దనుండిన ధనము నొక పొదలో నుంచి ప్రాణములను కాపాడుకొనుటకు శీఘ్రముగా పారిపోయెను.

శ్లో॥ కర్షణోపిమునిశ్శీఘ్రం వ్యాధాన్మృతివిశంకితః ।
ఆతపేధావమానస్సన్ తృషాఘర్మప్రపీడితః ॥
మూర్ఛామాపగలస్వేద స్సంజ్ఞామాత్రావశేషితః ।
విహాయైనం ద్రుద్రు వేచ వైశ్యోజీవనతత్పరః ॥ ౨౨

తా॥ కర్షణుఁడను మునీశ్వరుఁడును కిరాతుఁడు చంపునని భయముచే పాఱిపోవుచుండెను. ఇట్లు ఆకోమటియు, మునీశ్వరుఁడును వెళ్ళుచుండఁగా నామునీశ్వరుడు యెండలో పఱుగెత్తి వెళ్ళుటచే యెండవేడిమిచే నలసి దాహము గలవాఁడై మూర్ఛనుబొంది చెమటకారుచుండ కొంచెముయూపిరితో నుండెను. ఆకోమటియు తన ప్రాణములను రక్షించుకొనదలఁచి యా మునీశ్వరునివిడచి వెళ్ళెను.

శ్లో॥ త్వంతావనుద్రుతో దృష్ట్వా మూర్ఛితంభువి భూసురం। పణంకుత్రవినిక్షిప్తం కియద్దూరంగతోవణిక్॥ ఇతిపృష్టంద్విజశ్రాంత ముజ్జీవయితుముద్యతః। ఘ్రాత్వాత్వాకర్ణయోస్తస్య నాగరంస్మృతి కారణమ్॥ పల్వలస్థోదకేనైవ క్రిమికర్దమసంయుజా। నేత్రేసంమృజ్య శ్రాంతస్య పత్రైఃస్సంవీజ్యతన్ముఖే॥ ససంజ్ఞంచమునింకృత్వా త్వ మాత్మస్థపవమానసః॥

తా॥ నీవు వారిని వెంబడింపఁగా వారిలో నలసి భూమిమీఁద మూర్ఛఁబడి యున్న బ్రాహ్మణునిఁజూచి కోమటి యెచ్చటికి వెళ్లినదియు, ధన మెచ్చట నుంచి నదియు తెలిసికొనేనిమిత్తము మూర్ఛనొందిన యా బ్రాహ్మణుని బ్రతికింపదలఁచి తెలివివచ్చుటకు చెవులలో నూది చిన్నచిన్న గోతులలో బురద పురుగులతో మిళిత మైయున్న జలములఁదెచ్చి నేత్రముల తుడిచి ఆకులతో చల్లనిగాలి ముఖమునందు తగులునట్లుగా వీచి యా బ్రాహ్మణుని మూర్ఛఁదెలిపి స్థిరచిత్తగలవాఁడవై యాత నితో నిట్లు పలికితిః.

శ్లో॥ మాశంకాతేమునేకార్యా మత్తశ్చత్రభృతోవనే॥
నిష్కించనస్సుఖీలోకే కుత స్తేభయముల్బణం।
భిన్నపాత్రేణచీర్ణేన నమేకించిద్భవిష్యతి॥ ౨౯

తా॥ ఓ బ్రాహ్మణుఁడా! నేను ఆయుధములు గలవాఁడననియు చంపెద ననియు నీవు భయపడవద్దు లోకములో డబ్బులేనివానికేమియు భయములేదు. కాఁ బట్టి దరిద్రుఁడవగు నీకేమి భయమున్నది? నీవద్దనుండు పాత్రకూడ పగిలి శిథిలమై యున్నది.

శ్లో॥ ఏతావద్వదమేవిద్వన్వణిక్కుత్రపలాయితః।
కుత్రగుప్తంధనం క్షిప్తం తేనశీఘ్రం పలాయతా॥ ౩౦
అన్యథాత్వాంవధిష్యామి యదిమిథ్యావదిష్యసి॥

తా॥ ఓ విద్వాంసుఁడా! ఆ కోమటి యెచ్చటికివెళ్ళెను? ఆతఁడు పారిపో వుచు యే పొదలలో ధనము పారవైచెను? దీనినంతయు యథార్థముగా జెప్పుము. నీవు మఱియొక యుద్దేశ్యముచే నబద్ధము జెప్పితివేని నిన్ను చంపెదను.

కర్షణః॥ శ్లో॥ ధనంగుల్మేవినిక్షిప్తం మార్గాదస్మాత్పలాయితః।
ఇతిప్రాహాభయాత్సోపి పృష్టఃప్రాణపరీప్సయా॥

తా॥ ఈప్రకారము నీవడుగఁగా ధనము యీ పొదలో నుంచబడెననియు,

ఆకోమటి యీమార్గముగా వెళ్ళెననియు నాబ్రాహ్మణుఁ నీవు చంపెదవనెడు ప్రాణభయమువలన జెప్పెను.

శ్లో॥ గచ్ఛవిప్రసుఖంమార్గం మత్తోభీతింవిహాయచ ।
ఇతోవిదూరేసలిలం తటాకేవర్తతేశుభం ।
తత్పీత్వాసలిలంపుణ్యాం గచ్ఛగ్రామంగతశ్రమః ॥ ౫౩

తా॥ ఇట్లు ఆబ్రాహ్మణుఁడు చెప్పఁగా విని నీవిట్లు పలికితివి. ఓ బ్రాహ్మణుఁడా! నావలన నీకేమియుభయములేదు. నీవు సుఖముగా నింటికిపొమ్ము. ఇచ్చటకు సమీపములో మంచి జలముగల యొక చెఱువుకలదు. ఆ చెరువులో నుండు స్వచ్ఛమైన జలమునుద్రాగి ఆయాసమును బోఁగొట్టుకొని నీగ్రామమునకు వెళ్లుము.

శ్లో॥ అధునైవాగమిష్యంతి రాజకీయాఃపథాజనాః ।
మత్పదాన్వేషణేసక్తా శ్రుత్వారావంవణిక్పతేః ।
తృషార్త మనుగంతుంమే నశక్యంత్వాం తతోద్విజ ॥

తా॥ ఓబ్రాహ్మణుఁడా! నీవాయాసపడియుండుటచే నిన్నుఁ కొంతవఱకు పంపించెద ననుకొంటినిగాని యది వీలుకాదు. ఏలననఁగా, ఈకోమటియొక్క ఆర్తధ్వనిని విని రాజభటులు నన్ను పట్టుకొనదలఁచి నన్ను వెదకుటకై యిప్పుడేవత్తురు. అందువలన సాధ్యముకాదు.

శ్లో॥ వీజయానేనపర్ణేన ఘర్మఃకించిద్గమిష్యతి ।
తస్మైదత్వాపలాశంచ త్వమాగాద్విపినంపునః ॥

తా॥ ఈయాకులతో నీవు విసరుకొనినయెడల ఆయాసముతగ్గునని కొన్నియాకుల నాబ్రాహ్మణునకిచ్చి నీవు తిరిగి వనములోకి వెళ్ళితివి.

శ్లో॥ తేనపుణ్యప్రభావేన వైశాఖేఘర్మఘర్మరే ॥
స్వకార్యార్థంకృతేనాపి మునేస్త్రాణాయపద్ధతౌ ।
జన్మాసీత్తేమహాపుణ్యే రాజవంశేతివిస్తృతే ॥ ౫౭

తా॥ ఎండ వేడిమిచే దుస్సహమైన వైశాఖమాసములో నీ యుపయోగము కొఱకు ఆమునీశ్వరునకు నుపచారము జేసినప్పటికిని ఆ మునీశ్వరుఁడు బ్రతుకుట కలిగినది. ఆ విశేషపుణ్యముచే మిక్కిలి పుణ్యాకరమైన గొప్ప రాజవంశంబున నీవు జన్మించితివి.

శ్లో॥ యదీచ్ఛసిసుఖంరాజ్యం ధనధాన్యాదిసంపదః ।
స్వర్గాపవర్గాయదివా సాయుజ్యంవాహరేపదమ్ ॥
కురువైశాఖధర్మాంస్త్వం సర్వసౌఖ్యమవాప్స్యసి ॥

తా॥ ఓరాజా! సుఖమునుగాని, రాజ్యమునుగాని, ధనము ధాన్యము మొదలగు సంపత్తులను, స్వర్గమునుగాని, విష్ణుసాయుజ్యమునుగాని, మోక్షమునుగాని, నీవు దేనిని కోరినను వైశాఖధర్మములను జేసితివేని సమస్తసౌఖ్యములను బొందగలవు.

శ్లో॥ మాసోయంమాధవోనామ తృతీయాచాక్షయాహ్వయా ।
గాంచసకృత్ప్రసూతాఖ్యాం దేహివిప్రాయసీదతే ।
తేనతేశోకపూర్తిస్స్యా చ్ఛయ్యాందేహిసుఖంభవేత్ ॥ ౬౦

తా॥ వైశాఖమాసములో అక్షయ తృతీయ యందు అదివఱకు ప్రసవించిన ఆవును బ్రాహ్మణునకు దానమిచ్చినయెడల నీ దుఃఖము నశించును. శయ్యను దానమిచ్చిన సుఖముకలుగును.

శ్లో॥ కురుచ్ఛత్రప్రదానంచ సామ్రాజ్యంతేభవిష్యతి ।
స్నానంకురుయథాన్యాయం తథైవార్చయమాధవమ్ ॥ ౬౧

తా॥ గొడుగును దానమిచ్చినయెడల నీకు సామ్రాజ్యము సంభవించును. ప్రాతఃకాలంబున యథావిధిగా స్నానముజేసినను ఆ ప్రకారముగా విష్ణుమూర్తిని పూజించినను ముక్తికలుగును.

శ్లో॥ దేహిత్వంప్రతిమాందివ్యాం కృత్వాతేనజయోభవేత్ ।
ఆత్మతుల్యగుణాన్పుత్రా న్యదికామయసేనృప ॥

తా॥ ఓరాజా! జయమును, నీతోసమానులగు పుత్రులను కోరితివేని శ్రేష్ఠమగు విష్ణుప్రతిమను దానముచేయవలెను.

శ్లో॥ సర్వభూతహితార్థాయ ప్రపాదానంచత్వంకురు ।
వైశాఖోక్తానిమాన్ధర్మాం త్సమ్యగాచరభూమిప ॥ ౬౩

తా॥ ఓరాజా! చలివేంద్రము స్థాపించుము. మఱియు సమస్త భూతములకు నుపయోగమగునట్టి యీ వైశాఖధర్మముల నన్నియు బాగుగాజేయుము.

శ్లో॥ తేనతేసకలాలోకా వశంయాంతినసంశయః ।
నిష్కామకేనచిత్తేన యదిధర్మాన్కరిష్యసి ॥ ౬౪

తా॥ ఈ ధర్మములను గోపక ధర్మములను జేసితివేని నీ పుణ్యవశమున సమస్త లోకములు నీకు స్వాధీనమగుట సందేహములేదు.

శ్లో॥ వైశాఖేపుణ్యమాసేస్మిన్ ప్రీతయేమధుఘాతినః ।
ప్రత్యక్షో భవితావిష్ణు స్తవనిర్మలచేతసః ॥ ౬౭

తా॥ పుణ్యమగు వైశాఖమాసములో పరిశుద్ధాంతఃకరణము గలిగి విష్ణుమూర్తికి ప్రీతిగాను ధర్మములను జేసితివేని నీకు విష్ణుమూర్తి ప్రత్యక్షమగును.

శ్లో॥ యేనచాచరితాఃపుంసా ధర్మాహ్యేతేశుభావహాః ।
తేషాంచశ్వాశ్వతాలోకాః పురాణేకవయోవిదుః ॥ ౬౮

తా॥ ఏపురుషుడు శుభకరములగు వైశాఖధర్మములను జేయుదురో వారికి శాశ్వతమగు పుణ్యలోకములు లభించునని విద్వాంసులు పురాణములయందు చెప్పియుండిరి

శ్లో॥ ఏతత్సర్వంతవప్రోక్తం యథాదృష్టంయథాశ్రుతం ।
ఇతిరాజానమామంత్ర్య బ్రాహ్మణౌచపురోధసౌ ॥
యాజోపయాజకౌనామ జగ్మతుస్తౌయథాగతౌ ॥

తా॥ ఓ రాజా! మేము చూచినట్టియు వినినట్టియు సమస్త వైశాఖధర్మములను నీకుజెప్పితిమనిపలికి యారాజునకు పురోహితులును, బ్రాహ్మణులునగు యాజోపయాజకులు ఆరాజుతో చెప్పి వారి నివాసమునకు వెళ్ళిరి.

శ్లో॥ తతోరాజామహావీర్యః పురోధోభ్యాంచబోధిత ॥
వైశాఖధర్మాంత్సకలాం శ్చకారశ్రద్ధయాన్వితః ।
యథోపదిష్టంచతథా మధుసూదనమర్చయత్ ॥ ౬౯

తా॥ ఆ రాజా పురోహితులచే బోధింపబడిన పిమ్మట సారాజా మిక్కిలి బలముగలవాడై శ్రద్ధగలిగి ఆమునీశ్వరులు చెప్పినరీతిగా విష్ణుమూర్తిని పూజించుచు సమస్తమైన వైశాఖధర్మములను జేసెను.

శ్లో॥ తతోలబ్ధప్రభావస్సన్ బంధుభిస్సకలైర్వృతః ।
పాంచాలనగరీంప్రాప్త హాతశేషబలాన్వితః ॥ ౭౦

తా॥ అనంతరమా రాజా వైశాఖధర్మ మహిమచే విశేషమగు సామర్థ్యమును బొంది సమస్త బంధువులతోడను గూడి పూర్వము తనకు మిగిలిన సేనలతో గూడి తిరిగి పాంచాలపట్టణమునకు వెళ్ళెను.

శ్లో॥ తతస్తత్రత్వోభూప ఉపశృత్యచభూపతేః ।
ప్రవేశంచపురస్యాథ పునరాజగ్ముసుద్ధతాః ॥ ౭౧

తా॥ ఓ రాజా ! ఈరాజు తిరిగి యుద్ధము చేయుటకు పాంచాలపట్టణమునకు వచ్చినాఁడని విని యారాజులందఱు యుద్ధసన్నాహులై వచ్చిరి.

శ్లో॥ తదాపాంచాలభూపేన నృపాణామభవద్రణం ।
జిగ్యే సర్వాన్మహాబాహూ న్నేక ఏవమహారథః ॥ ౭౨

తా॥ అప్పుడు పాంచాలరాజునకును యితర రాజులకును యుద్ధము జరిగెను. అప్పుడు మహారథుఁడగు నాతఁడొక్కఁడే యారాజులనందఱిని జయించెను.

శ్లో॥ పలాయితేషుభూపేషు నానాదేశపథిష్వపి ।
రాజ్ఞాకోశంగజానశ్వాన్ స్వయంజగ్రాహపార్థివాన్ ॥ ౭౩

తా॥ అప్పుడు రాజులందరును నోడిపోయి యనేక మార్గములుగా పాఱిపోయిరి. పిమ్మట నారాజు బలగలవాఁడైనందున ధన గృహములను ఏనుఁగులను, గుఱ్ఱములను తన స్వాధీనము చేసికొనియెను.

శ్లో॥ అశ్వానాంనిర్బుదంచైవ గజానాంచత్రికోటికం ।
రథానామర్బుదంచైవ దీర్ఘగ్రీవాయుతంతథా ॥
రాసభానాంత్రిలక్షాణి ప్రాపయామాసతాంపురీమ్ ॥

తా॥ అనేక గుఱ్ఱములు, మూఁడుకోట్ల యేనుఁగులు, అర్బుదము రథములు, పది వేల ఒంటెలు, మూఁడులక్షలు గాడిదెలు ఆపట్టణములో వ్యాపించియుండెను.

శ్లో॥ వైశాఖధర్మమాహాత్మ్యాత్ క్షణాత్సర్వేచభూభృతః ।
కరదాభగ్నసంకల్పాః పాదాక్రాంతాబభూవిరే ॥

తా॥ వైశాఖధర్మ ప్రభావముచే శత్రురాజులందరును తమ సంకల్పములన్నియును వ్యర్థమైనందున ఆక్షణకాలములోనే పాదాక్రాంతులై పన్నులనిచ్చువారైరి.

శ్లో॥ సుభిక్షమతులంచాసీ త్పాంచాలవిషయేషుచ ।
ఏకచ్ఛత్రమభూద్రాజ్యం ప్రసాదాన్మధుఘాతినః ।

తా॥ విష్ణుమూర్తి యొక్క అనుగ్రహము వలన పాంచాల దేశములయందు మిక్కిలి సుభిక్షముగానుండెను. మఱియు చతుస్సముద్రపర్యంతం రాజ్యము నేలెను.

శ్లో॥ పుత్రాఃపంచాపితస్యాసం శౌర్యౌదార్యగుణాన్వితాః ॥
ధృష్టకీర్తిర్ధృష్టకేతు ర్ధృష్టద్యుమ్న స్తథాపరే ।
విజయశ్చిత్రకేతుశ్చ మయూరధ్వజసన్నిభాః ॥ ౭౮

తా॥ పరాక్రమము ఔదార్యము మొదలగు గుణములతో గూడినవారును,

కుమారస్వామితో సమానమైనవారును ధృష్టకీర్తి, ధృష్టకేతువు, ధృష్టద్యుమ్నుఁడు, విజయుఁడు, చిత్రకేతువు అను పేరుగల అయిదుగురు తనయులు ఆరాజునకుకలిగిరి.

శ్లో॥ అనురక్తాఃప్రజాశ్చాసన్ ధర్మేణప్రతిపాలితాః ।
వైశాఖస్యప్రతాపేన ప్రత్యయస్తత్‌క్షణాదభూత్ ॥ ౭౯

తా॥ ధర్మముగా పరిపాలన చేయుటచే ప్రజలందఱు ననురాగము గలవారైరి. కాబట్టి క్షణకాలములోనే యిటువంటి ప్రభావము కలుగుటచే వైశాఖధర్మములయందు మిక్కిలి నమ్మకము కలిగెను

శ్లో॥ పునశ్చకారతాన్ధర్మాన్ పాంచాలనగరీశ్వరః ।
అకాముకేఁచిత్తేః ప్రీతయేమధుఘాతినః ॥ ౮౦

తా॥ విష్ణుమూర్తియొక్క ప్రీతికొఱకు ఆ పాంచాలదేశపు రాజు ఫలమునపేక్షింపని మనస్సుకలవాఁడై తిరిగి యావైశాఖధర్మములను జేయుచుండెను.

శ్లో॥ ధర్మేణానేనసంతుష్టో భగవాన్మధుసూదనః ।
అక్షయాయాం తృతీయాయాం ప్రత్యక్షస్సమజాయత ॥ ౮౧

తా॥ ఈప్రకారమారాజుచే జేయఁబడిన వైశాఖధర్మమువలన సంతోషించినవాఁడై షడ్గుణైశ్వర్యసంపన్నుండగు విష్ణుమూర్తి వైశాఖశుద్ధ తృతీయయగు అక్షయ తృతీయయందు ప్రత్యక్షమాయెను.

శ్లో॥ తంద్రుష్ట్వావిస్మితశ్చాభూత్ పరమాత్మానమచ్యుతం ।
నారాయణంచతుర్బాహుం శంఖచక్రగదాధరమ్ ॥
పీతాంబరధరందేవం వనమాలావిభూషితం ।
సలక్ష్మీకంసానుగంచ గరుడోపరిసంస్థితమ్ ॥ ౮౩

తా॥ పరమాత్మస్వరూపుఁడును, నాశరహితమైనవాఁడును, నాలుగుచేతులు గలవాఁడును, శంఖము-చక్రము- గద మొదలగు ఆయుధములను ధరించినవాఁడును, పట్టుబట్టలను ధరించినవాఁడును, ప్రకాశించువాఁడును, తులసిమాలికను ధరించినవాఁడును, లక్ష్మితోడను భృత్యులతోడను గూడియున్న వాఁడును, గరుడవాహనము నెక్కినవాఁడును నగు విష్ణుమూర్తినిజూచి యాశ్చర్యమును బొందెను.

శ్లో॥ నిరీక్ష్యదుస్సహంతేజ స్సద్యోమీలితలోచనః ।
ఉత్పతంత్సంపతన్ హర్షా న్మత్తోన్మత్తఇవాభ్రమత్ ॥ ౮౪

తా॥ ఇట్లు ప్రత్యక్షమైన యా నారాయణమూర్తియొక్క విశేషమైన తేజస్సును జూడలేక అప్పుడే కండ్లనుమూసికొని యిట్టి గొప్పభాగ్యము దొఱికెనని సంతోష

ముచే మదించిన వానివలెను, పిచ్చిపట్టిన వానివలెను యెగిరి గంతులు వేయుచు తిరుగుచుండెను.

శ్లో॥ పులకాంకితసర్వాంగో గళద్బాష్పాకులేక్షణః ।
తుష్టావపరయాభక్త్యా ప్రాంజలిః ప్రణతోభువి ॥ ౮౫

తా॥ సమస్త అవయవములయందు పులకాంకురము గలవాఁడై కండ్లవెంట నానందభాష్పము లొలుకుచుండ విశేషముగుభక్తితో గూడి భూమియందు పడి సాష్టాంగ దండప్రణామము జేసెను.

నారదాంబరీష సంవాదే పాంచాలదేశాధిపతే ర్ధయప్రాప్తి దరిద్రనాశనంనామ పంచదశోధ్యాయ స్సమాప్తః.

అథ షోడశోధ్యాయః.

శ్రీతదేవః॥ శ్లో॥ తద్దర్శనాహ్లాద పరిప్లుతాశయ నద్య స్సముత్థాయ ననామమూర్ధ్నా । చిరంసుబాష్పాకులలోచనై రముం విశ్వాత్మదేవం జగతామధీశమ్ ॥ ౧

తా॥ శ్రీతదేవుఁడు చెప్పుచున్నాఁడు. ఆ భగవంతుని దర్శనముచే సంతోషచిత్తుండై ఆనందబాష్పపూరితమైన నేత్రములచే నాభగవంతుని జూచుచు ప్రపంచమునందు ఆత్మస్వరూపముగా నిండియున్నవాఁడును ప్రపంచమున కధిపతియైనగు భగవంతునకు సాష్టాంగదండప్రణామము జేసెను.

శ్లో॥ దధారపాదా వవనిజ్య తజ్జలం యతాప్రదజా బ్రహ్మజగత్పునాతి । సమర్చయామాస మహావిభూతిభి ర్మహార్హ వస్త్రాభరణానులేపనైః ॥ ౨

తా॥ ఏ భగవంతుని పాదములవలన జనియించిన గంగ బ్రహ్మను జగత్తును పవిత్రముజేయునో అట్టి భగవంతుని పాదములను ప్రక్షాళనముజేసి యా తీర్థమును తన దేహమునందంతటను జల్లుకొని విశేష విలువగల వస్త్రములు, ఆభరణములు, గంధములు, పుష్పములు మొదలగువానిచే పూజించెను.

శ్లో॥ స్రగ్ధూప దీపామృత భక్షణాదిభి స్స్వగాత్ర విత్తాత్మ సమర్పణేన । తుష్టావ విష్ణుం పురుషం పురాణం నారాయణం నిర్గుణమద్వితీయమ్ ॥ 3

తా. సమస్త ప్రపంచమును వ్యాపించినవాఁడును, ప్రాచీనపురుషుండును, గుణరహితుఁడును, తనతో సమానుఁడు లేనివాఁడు నగు నారాయణుని స్తోత్రముజేసెను.

శ్లో॥ నిరంజనం విశ్వసృజా మధీశం పరాత్పరం పద్మభవాది వందితం యన్మాయయా తత్వవిదుత్తమా జనా విమోహితా విశ్వసృజా మధీశ్వరమ్ ॥ ౪

తా॥ సంబంధ రహితుఁడును, ప్రపంచ సృష్టికర్తలగు నధిపతియైనవాఁడును, దేవునికంటె పరమైనవాఁడును, బ్రహ్మ మొదలగువారిచేత నమస్కరింపఁబడువాఁడును జ్ఞానముచే కథితులైయుండినవారయినను తనమాయచే మోహింపజేయువాఁడు నగు భగవంతుని స్తుతించెను.

శ్లో॥ ముహ్యంతి మాయాచ రితేషు మూఢా గుణేషుచిత్రం భగవద్విచేష్టితం । అనీహ ఏత ద్బహుధైక ఆత్మనా సృజత్యవత్యత్తినసజ్జతే వ్యథ ॥ ౫

తా॥ మూఢులు భగవంతునియొక్క మాయవలగలుగు కార్యములచే మోహపడుచుందురు. భగవంతుని చేష్టలన్నియు చిత్రముగా నుండును. భగవంతుఁడు తన కేమియు కోరికలేకయే తానే అనేకవిధములుగా ఈప్రపంచమును సృజియించును పోషించును. నశింపుజేయును.

శ్లో॥ సమస్త దేవాసుర సౌఖ్యదుఃఖ ప్రాప్త్యైభవా న్పూర్ణ మనోరథోపి । తత్రాపి కాలే స్వజనాభిగుప్త్యై బిభర్షి సత్వం కలునిగ్రహాయ ॥ తమోగుణం రాక్షస బంధనాయ రజోగుణం నిర్గుణ విశ్వమూర్తే । దిష్ట్యా త్వదంఘ్రిం ప్రణతాఘనాశనం తీర్థాస్పదం హృది ధృతం సువిపక్వయోగైః ॥ ౬

తా॥ గుణరహితుఁడవును, ప్రపంచస్వరూపుఁడవు నగు ఓయీ భగవంతుఁడా! నీవు సిద్ధించిన సమస్తకోరికలు గలవాఁడవైనను సమస్త దేవతలను సుఖపెట్టుటకొఱకును, రాక్షసులను హింసించుటకొఱకు నవతారము లెత్తుచు సత్వగుణమును బొంది నీ భక్తులను పోషింపుచు తమోగుణము ననుసరించి దుష్టులను శిక్షించుచు, రజోగుణము నవలంబించి రాక్షసులను బంధింపుచుందువు. కోట్టి నీకు నమస్కరించువారియొక్క పాపములను నశింపజేయునదియు, గంగాది సమస్తతీర్థములకు స్థానమైనదియు నగు నీపాదమును నా పూర్వజన్మసుకృతము ఫలించినదగుటచే దైవవశమున నా హృదయమందు నిల్పి ధ్యానము జేయగలుగుట సంభవించెను.

శ్లో॥ ఉత్సిక్త భక్త్యుపహృతాశయ జీవభావాః ప్రాపుర్గతిం తవపదస్మృతిమాత్రతో యే । భవాఖ్యకాలోరగపాశ బంధః పునః పునర్జన్మజరాదిదుఃఖైః ॥ భ్రమామియోనిష్వహమాఖుభక్షవ త్ప్రవృద్ధవర్ష్మ స్తవపాదవిస్మృతిః । నూనం నదత్తం నచ తేకథాశ్రుతా నసాధవో జాతుమయాపి సేవితాః ॥ ౯

తా॥ విశేషమైన భక్తిగలిగి తాము జీవుఁడనెడు భేదము నశింపఁజేసి నీ పద స్మరణ జేసినవారు నీలోకమును బొందుదురు. నేను నీ పాదస్మరణ జేయనివాఁడనై సంసారమనెడు గొప్పసర్పముచే జుట్టుకొనఁబడి జన్మము,ముదిమి, మృత్యువు మొదలగువానిని బొందుచు, ననేకయోనులయందుఁబుట్టుచు ఎలుకలను తిని శరీరము పెంచుకొనిన పిల్లివలెనే తిరుగుచుంటినిగాని యొక దానమునయిన నియ్యనైతిని. నీకథను విననైతిని. సత్పురుషుల నొకప్పుడయినను సేవింపనైతిని.

శ్లో॥ తేనారిభి ర్ధ్వస్త పరార్ధ్యలక్ష్మీ ర్వనం ప్రవిష్ట స్స్వగురూ హ్యహంస్మరన్ । స్మృతౌ చతౌమా సముపేత్య దుఃఖా త్సంబోధయాం చక్రతు రార్తబంధూ ॥ ౧౦

తా॥ నిన్ను స్మరింపని కారణమున విశేషమగు రాజ్యము శత్రువులచే హరింపబడఁగా వనమును బ్రవేశించి కొంతకాలముండి పిమ్మట గురువులను స్మరించితిని. అంతట ఆపద్బాంధవులగు వారు నాకడ్డకు వచ్చి దుఃఖమును బోఁగొట్టిరి.

శ్లో॥ వైశాఖధర్మైః శ్రుతిచోదితైశ్శుభై స్స్వర్గాపవర్గాదిపుమర్థహేతుభిః । తదో్బధతోహం కృతవాం త్సనుస్తాం చ్ఛుభావహాన్మాధవమాస ధర్మాన్ ॥ ౧౧

తా॥ శ్రుతులయందు చెప్పఁబడినవియు, శుభముల నొసంగునవియు, మోక్షము స్వర్గము మొదలగు పురుషార్థములకు కారణములైనవియు నగు వైశాఖధర్మములను ఆ మునులు బోధింపఁగా శుభకరంబులగు నట్టి వైశాఖమాసధర్మముల నన్నియు జేసితిని.

శ్లో॥ తస్మాదభూ న్మే పరమప్రసాద స్తేనాఖిలా స్సంపద ఊర్జితా ఇమాః । నాగ్ని ర్నసూర్యో నచ చంద్ర తారకా నభూర్జలం ఖం శ్వసనోథ వాజ్మనః ॥ ఉపాసితా స్తేపి హరం త్యయం చిరా ద్విపశ్చితోఘ్నంతి ముహూర్త సేవయా । యన్మన్యసే త్వాం భవితాపి భూరిశ స్త్వ స్తేషణాం స్త్వత్పదన్య స్తచిత్తాన్ ॥ ౧౩

తా॥ ఆ కారణమువలన గొప్పదియగు నీ యనుగ్రహము కలిగెను. అందువలన నీ సమస్త సంపత్తులు పొందఁబడినవి. అగ్నియు, సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు, భూమి, జలము, ఆకాశము, వాయువు, వాక్కు, మనస్సు మొదలగువానిని నే సేవించలేను. అలాగున వానిని స్మరించినయెడల చాలకాలము గడచిన పిమ్మట నా యగ్నిహోత్రాదులును నశించునవియే. కాఁబట్టి విద్వాంసులు ఒక్క క్షణకాలము మైనను నిన్ను సేవించి తరించినవార లగుదురు. ఈ షణత్రియును వదలి నీ పాద పద్మముల యందు ధ్యానము గలవారికి ని వేది యివ్వదలంచితిరో అది యంతయును సంభవించును.

శ్లో॥ నమ స్స్వతంత్రాయ విచిత్రకర్మణే నమః పరస్మై సదనుగ్రహాయ । త్వన్మాయయా మోహితోహం గుణేషు దారార్థరూపేషు భ్రమామ్యనర్థదృక్ ॥ ౧౪

తా॥ స్వతంత్రుఁడవును, ఆశ్చర్యకరమైన కార్యములను జేయువాఁడవును, సత్పురుషులయం దనుగ్రహము కలవాఁడవును, పరమపురుషుఁడగు నీకొఱకు నమస్కారము నీ మాయచే మోహింపఁబడినవాఁడనై నేను అనుపయోగ విషయములయందు వాంఛగలిగి త్రిగుణస్వరూపములగు భార్యా పుత్ర ధనాదులయందు ప్రేమ గలిగి వర్తింపుచుంటిని.

శ్లో॥ త్వత్పాదపద్మం సతి మూలనాశనం సమస్త పాపాపహారంసునిర్మలం । సుఖేచ్ఛయానర్థ నిదానభూతై స్సుతాత్మదారై ర్మమతాభియుక్తః । నత్వాపి నిద్రాం లభతే న శర్మ ప్రవృద్ధతర్షః పునరేవ తస్మిన్ । లబ్ధ్వా దురాపం నర దేవజన్మ త్వాం యత్నత స్సర్వ పుమర్థహేతుః ॥ ౧౬

తా॥ ఓ స్వామీ! అజ్ఞానమును నశింపుజేయునదియు, సమస్తపాపములను బోఁగొట్టునదియు, కలుషరహితమైన నీ పాదపద్మముల సేవయుండఁగా దానిని విడచి సుఖమునందుల పేక్షచే అనర్థములకు కారణములగు దారాపుత్రాదులయందు మిక్కిలి ప్రేమగలవాఁడై విశేషమగు సంతోషమును బొంగుచు తాను పొందశక్యముగాని బ్రాహ్మణజన్మమెత్తియు సమస్తవిధములను పురుషార్థములకు కారణుఁడవైన నిన్ను సేవింపక యీ దారాదులనే ప్రేమించి యొకప్పుడయినను నిద్రనుగాని, సుఖమును గాని పొందకుండును.

శ్లో॥ పదారవిందం న భజామి దేవ సంమూఢచేతా విష

యేషు లాలసః । కరోమి కర్మాణి సునిష్ఠితస్సన్ ప్రవృద్ధతర్షా స్త్వద
పేక్షయా దదన్ ॥

తా॥ అజ్ఞానముగలవాఁడనై విషయములయందు ఆసక్తిగలిగి నీపాదపద్మముల సేవించనైతిని. ఓ స్వామీ! ఆవిషయములయందు అపేక్షచే నేమియునివ్వక కర్మములనుజేయుచు మిక్కిలి సంతోషముగలవాఁడనైయుంటిని.

శ్లో॥ పునశ్చభూయా మహమద్యభూయా మిత్యేవచింతా శత
లోల మానసః । తదైవ జీవస్య భవే త్కృపావిభో దురంత శక్తే
స్తవ విశ్వమూర్తేః ॥ ౧౮

తా॥ ఓ స్వామీ! ఇప్పుడు చేయవలయుననియు తిరిగి చేయవలయుననియు ననియెడు సంకల్పములతో గూడియుండునుగాని జేయకుండును. ఎప్పుడు జేయునో అప్పుడే అశక్యమైన శక్తిగలవాఁడవును, ప్రపంచస్వరూపుఁడవగు నీయొక్క దయ జీవునియందు కలుగును.

శ్లో॥ సమాగమస్స్యా న్మహతాంహి పుంసాం భవాంభుధిర్యే
నహిగోష్పదాయతే । సత్సంగమో దేవ యదైవభూయా త్తర్హీశ
దేవే త్వయి జాయతే మతిః ॥ ౧౯

తా॥ ఓ స్వామీ! సత్కర్మములను జేయుటవలల సంసారసాగరమును గోష్పదమునువలెనే చులకనగాదాటగలిగిన సత్పురుషుల సహవాసము సంభవించును. ఓస్వామీ! సత్సహవాసము కలుగుటవలన దేవుఁడవగు నీయందు భక్తికలుగును.

శ్లో॥ సమస్త రాజ్యోపగమంహిమన్యే హ్యనుగ్రహం తే మయి
జాతమంజసా । యదార్థ్యతే బ్రహ్మసురాసురాద్యై రిష్టవృత్తతపైర
రపి హంసయూథైః ॥ ౨౦

తా॥ బ్రహ్మ, సమస్తదేవతలు, రాక్షసులు మొదలగువారిచేతను, కోరికలన్నియు నశించిన పరమహంసులగు జ్ఞానులచేతను యెటువంటి నీ యనుగ్రహము కోరబడునో అట్టి నీయనుగ్రహము నాకుంగదు శీఘ్రముగా కలిగెను. దానిచే సమస్త రాజ్యసుఖములను బొందినట్లు తలచుచున్నాను.

శ్లో॥ ఇతస్స్మరా మ్యచ్యుత మేవ సాదరం భవాపహం పాద
సరోరుహం విభో । అకించనప్రార్థ్య మమందభాగ్యదం నకామయే
ఽన్య త్తవపాదపద్మాత్ ॥ ౨౧

తా. ఓ స్వామీ! నాశన రహితమైనదియు సంసారమును బోఁగొట్టునదియు నిత్యోద్యమ శీలివారలచేతనే స్మరింపబడుచున్నదియు విశేషమగు నైశ్వర్యమునిచ్చునదియు నగు నీపాదపద్మమునే యింతటనుండి స్మరించుచున్నాను. నీపాదపద్మము కంటె మొకదానిని నే కోరుటలేదు.

శ్లో॥ అత్రోపరాజ్యం న సుతాదికోశం దేహానశశ్వ త్పతతా రజోభువా । భజామి నిత్యం త దుపాసితవ్యం పాదారవిందం మునిభి ర్విచింత్య ॥ ౨౨

తా॥ మృత్తికవలన కలిగిన సుఖమువలెనే యీ దేహము మెప్పుడు నశించు స్వభావము కలది రాజ్యమునుగాని. పుత్రులను భార్యనుగాని, ధనమునుగాని కోరను. ఇక నేమియనగా శాశ్వతమైనదియు సేవించదగినదియు మునీశ్వరులచేధ్యానము చేయబడుచున్నదియునగు ఆ ప్రసిద్ధమైన నీపాదపద్మమును సేవించుచున్నాను.

శ్లో॥ ప్రసీద దేవేశ జగన్నివాస స్మృతిర్యథాస్యా త్తవపాద పద్మే । ప్రీతిస్సదా గచ్ఛతు దారకోశ పుత్రాత్మ చిహ్నేషు గుణేషు మే ప్రభో ॥

తా॥ దేవతలకు నధిపతియు, జగత్తులకు నాధారభూతుండవగు నో భగవంతుఁడా! అనుగ్రహింపుము. నీ పాదపద్మములయందు భక్తిగలుగునట్లు జేయుము. త్రిగుణవికారములగు భార్య, పుత్రుఁడు, ధనము, స్వకీయవస్తువులు మొదలగువానియం దాసక్తి పోవునటులు జేయుము.

శ్లో॥ భూయాన్మనః కృష్ణపదారవిందయో ర్వచాంసి తేదివ్య కథానువర్ణనే । నేత్రే మమస్యా త్తవ విగ్రహేక్షణే శ్రోత్రే కథాయాం రసనా ద్వదర్పితా ॥ ౨౪

తా॥ ఓ స్వామీ! నామనస్సు విష్ణుమూర్తివగు నీ పాదపద్మముల ధ్యానమునందును, నా వాక్కులు శ్రేష్ఠమగు నీ కథలను వర్ణించుటయందును, నేత్రములు నీ శరీరమును జూచుటయందును, చెవులు నీకథలను వినుటయందుండుగాక. నాలుక నీయందే సమర్పింపఁబడినది.

శ్లో॥ ఘ్రాణం చ త్వత్పాదసరోజ సౌరభే త్వద్భక్త గంధాది విలేపనేత్వక్ । స్యాతాంచ హస్తౌ తవమందిరే విభో సంమార్జనాదౌ మమ నిత్యమేన ॥ ౨౫

తా॥ ముక్కు నీ పాదపద్మములయందుండు పరిమళమును వాసనచూచుట

యందును, శరీరము నీ భక్తుల గంధము మొదలగువానిచే పూయబడుటయందును, ఓ స్వామీ! నీయాలయమునందు నిత్యమును పూడ్చుట మొదలగు పనులయందు నా హస్తములు ప్రవర్తించుగాక.

శ్లో॥ పాదావిభోః క్షేత్రకథాసు సర్వణే మూర్ధాచ మే స్వాత్తవవందనేనిశం । కామశ్చ మేస్వాత్తవ సత్కథాయాం బుద్ధిశ్చ మే స్వాత్తవచింతనే నిశమ్ ॥ ౨౬

తా॥ పాదములు ప్రముఖమగు నీయొక్క కథలను వినుటకొఱకు క్షేత్రముల యందు తిరుగుటకొఱకును, శిరస్సు యెల్లప్పుడు నీకు సాష్టాంగ వందప్రణామము చేయుటకును ప్రవర్తించుగాక. నా కోరిక నీ మంచికథలను వినుటయందే యుండుగాక. బుద్ధి నిన్ను స్మరించుటయందే యుండునుగాక.

శ్లో॥ దినాని మే స్యుస్తవ సత్కథోదయై రుద్గీయమానై ర్మునిభిర్గృహాగతైః । హీనప్రసంగస్తన మే స భూయాత్ క్షణం నిమేషార్థ మథాపి విష్ణోః । ౨౭

తా॥ నీ సత్కథలచేతను, స్తోత్రము చేయదగినవానును, గృహమునకు నతిథులుగావచ్చిన మునీశ్వరుల పూజించుటచేతను నే జీవించెను దినములు గడచుగాక. విష్ణుమూర్తి చరిత్రములేని కథలచే నొక్క నిమిషముగాని, యరనిమిషముగాని ప్రవర్తింపకుండునటులు అనుగ్రహింపుము. అనఁగా యెల్లప్పుడు విష్ణుస్మరణమాత్రమే యుండవలయు ననుట.

శ్లో॥ నపారమేష్ఠ్యం నచసార్వభౌమం న చాపవర్గం స్పృహయామి విష్ణో । త్వత్పాదసేవాంచ సదైవకామయే ప్రార్థ్యాం శ్రియా బ్రహ్మభవాదిభి స్సురైః ॥ ౨౮

తా॥ ఓవిష్ణుమూర్తీ! బ్రహ్మపదమును గోరను. చతుస్సముద్రపర్యంత రాజ్యమును గోరను. స్వర్గాదిలోక ముక్తిని గోరను. ఇఁక నేమి కోరెదవనఁగా, లక్ష్మీదేవి, బ్రహ్మ, సాంబమూర్తి, ఇంద్రుఁడు మొదలగు సమస్తదేవతలచేతను గోరఁబడు నీ పాదసేవనుమాత్రమే నే నెల్లప్పుడు గోరుచున్నాను.

శ్లో॥ ఇతిరాజ్ఞాస్తుతో విష్ణుః ప్రసన్నః కమలేక్షణః ।
మేఘగంభీరయా వాచా తమువాచ క్షితీశ్వరమ్ ॥ ౨౯

తా॥ పద్మములవంటి నేత్రములుగల విష్ణుమూర్తి యీప్రకారము ఆరాజుచే

స్తుతింపఁబడి యనుగ్రహముగలవాఁడై మేఘధ్వనులవలెనే గంభీరములగు వాక్కులచే ఆరాజుతో నిట్లు పలికెను.

శ్రీభగవానుః॥ శ్లో॥ జానేత్వాందాసపర్యంమే నిష్కామకమకల్మషం ।
అథాపితేప్రదాస్యామి వరందైవతదుర్లభమ్ ॥ 30

తా॥ భగవంతుఁడు చెప్పుచున్నాడు. ఓరాజా! కోరికరహితుఁడవును దోషరహితుఁడవగు నిన్ను నాకు ముఖ్యమైన దాసునిగా నెఱింగితిని. మఱియు దేవతలకయినను పొందశక్యముగాని వరమును నీకు నిచ్చెదను.

శ్లో॥ ఆయుష్యం చాయుతం దివ్యం సంపదశ్చ నరేశ్వర ।
భక్తిర్మయి స్పృహాభూయా దంతే సాయుజ్యమేవచ ॥ 31

తా॥ ఓరాజా! పదివేల దివ్యసంవత్సరములు మీకు ఆయుర్దాయమును, సంపత్తులును, నాయఁదు చలింపని భక్తియు నుండి జన్మాంతంబున నా సాయుజ్యమును బొందగలవు

శ్లో॥ త్వయాకృతేన స్తోత్రేణ మాం స్తువంతిచ యేభువి ।
తేషాంతుష్టః ప్రదాస్యామి భుక్తింముక్తిం న సంశయః॥ 32

తా॥ ఓ రాజా ! నీచే చేయఁబడిన యీ స్తోత్రముచే నెవరు యీ భూమిలో నన్నుస్తుతింతురో నేను సంతోషించి అటువంటివారికి ఇహలోకమున నైశ్వర్యమును జన్మాంతమందు ముక్తి నిచ్చెదను.

శ్లో॥ తృతీయైషాక్షయా నామ భువిఖ్యాతా భవిష్యతి ।
యస్యాం తవప్రసన్నోహం భుక్తిముక్తిఫలప్రదః ॥ 33

తా॥ ఏదినమందునీకుప్రత్యక్షమై నేను భుక్తిని ముక్తిని ఫలముల నిచ్చితినో ఆదినము అక్షయతదియ యని భూమిలో ప్రసిద్ధిజెందియుండును.

శ్లో॥ యేకుర్వంతినరామూఢా స్నానదానాదికాఃక్రియాః।
వ్యాజేనాపిస్వభావాద్వా యాంతి మత్పదమవ్యయమ్ ॥ 34

తా॥ ఏ మూఢులైననుకపటముచేగాని, లేకస్వతస్సిద్ధముగాగాని వైశాఖమాసములో స్నానము దానము మొదలగు క్రియలను జేయుదురో వారు నాశనరహితమైన నాస్థానమును జేరుదురు.

శ్లో॥ యేచాక్షయతృతీయాయాం పితౄనుద్దిశ్యమానవాః ।
శ్రాద్ధంకుర్వంతితేషాంవై తదానంత్యాయకల్పతే ॥ 35

తా॥ ఏమనుష్యులు అక్షయతదియయందు పితృదేవతలనుగురించి శ్రాద్ధమును చేయుచున్నారో వారుచేసిన శ్రాద్ధము విశేషఫలము నొసంగును.

శ్లో॥ నచానయా తిథిర్లోకే సమావానాధికాభువి ।
అస్యాంకృతం స్వల్పమపి తదక్షయ్యఫలంభవేత్ ॥ 36

తా॥ లోకములో అక్షయతదియతో సమానమైనతిథిగాని, అధికమైనతిథిగాని లేదు. ఈ అక్షయతదియయందు చేయఁబడిన ధర్మము స్వల్పమయినను శాశ్వతమైన ఫలము నిచ్చుచున్నది.

శ్లో॥ యోగాందద్యాన్నృపశ్రేష్ఠ బ్రాహ్మణాయకుటుంబినే ।
సర్వసంపత్ప్రివర్గాఖ్యా భుక్తిముక్తిఃకరేస్థితా ॥ 37

తా॥ ఓరాజోత్తమా! కుటుంబవంతుఁడగు బ్రాహ్మణునకు నెవఁడు గోదానమునుచేయుచున్నాఁడో అట్టివానికి సమస్తసంపత్తులను సంభవించి భుక్తియు ముక్తియు హస్తమందుడునట్లుగా సులభమైయుండును.

శ్లో॥ యోహిందద్యానడుహం సర్వపాపవినాశనం ।
కాలమృత్యువిముక్తస్సన్ దీర్ఘాయుష్యమవాప్నుయాత్ ॥ 38

తా॥ ఎవఁడు సమస్త పాపములను పోఁగొట్టునట్టి వృషభ దానమును చేయుచున్నాఁడో అట్టివాఁడు మృత్యుభయములేనివాఁడై దీర్ఘాయుష్యమును బొందును.

శ్లో॥ వైశాఖమాసేయోధర్మాన్ కురుతే మత్ప్రియావహాన్ ।
తేషాంమృత్యుజరాజన్మ భయంపాపంహరామ్యహమ్ ॥ 39

తా॥ ఎవఁడు వైశాఖమాసములో నాకు ప్రియకరమైన ధర్మములను చేయుచున్నాఁడో అట్టివానికి మృత్యువు, ముదిమి, జన్మము, భయము, పాపము మొదలగు వానిని నే పోఁగొట్టుచున్నాను.

శ్లో॥ యథావైశాఖధర్మైస్తు తుష్టస్స్యాంసకలైరపి ।
మాసధర్మైర్నతుష్టస్స్యాం మాసోమేమాధవఃప్రియః॥ 40

తా॥ వైశాఖమాసము నాకు ప్రియమైనది కాఁబట్టి వైశాఖమాసములో చేయబడిన సమస్తధర్మములచేత నే సంతోషించినట్లుగా నితరమాసములయందు చేయబడిన ధర్మములచే నేను సంతోషించను.

శ్లో॥ సర్వధర్మోజ్ఝితావాపి బ్రహ్మచర్యవివర్జితాః ।
వైశాఖమాసనిరతా యాంతిమత్పదమవ్యయమ్ ॥ 41

తా॥ సమస్తధర్మములను విడిచినవారయినను, బ్రహ్మచర్యమును విడిచినవారయినను వైశాఖమాస ధర్మములను జేయుటయందు దాసక్తిగలవారు నాశనరహితమగు నాస్థానమును బొందుదురు.

శ్లో॥ యద్దురాపంతపోభిశ్చ సాంఖ్యాయోగై ర్మఖై రపి ।
తద్ధామపరమంయాంతి వైశాఖనిరతానరాః ॥ ౪౨

తా॥ సాంఖ్యులు మొదలగువారు తపస్సులచేతను, యోగములచేతను, యజ్ఞములచేతను యేస్థానమును బొందలేరో, అటువంటి యుత్తమస్థానమును వైశాఖమాస ధర్మములను జేయువారు పొందుదురు.

శ్లో॥ అపిపాపసహస్రంవా మాసోయంహరతేనఘ ।
ప్రాయశ్చిత్తవిహీనంవా మత్పాదస్మరణంయథా ॥ ౪౩

తా॥ ఓ దోషరహితుఁడా! ఈ వైశాఖమాసము వెయ్యి దోషములనయినను హరించును. ప్రాయశ్చిత్తము జేయకున్నను నా పాదస్మరణముజేసిన సమస్తపాపములు నశించినరీతిగానే నశించును.

శ్లో॥ గురూపదిష్టఃకాంతారే వైశాఖేనిరతోభవాన్ ।
మామారాధ్యజగన్నాథం తేనాప్తమఖిలంనృప ॥ ౪౪

తా॥ ఓ రాజా! గురువు ఉపదేశము జేసినరీతిగా అడవియందుండినవాఁడవై వైశాఖమాస ధర్మములయందాసక్తిగలవాఁడవై ప్రపంచమున కధిపతినగు నన్ను సేవించితివేని సమస్తమును బొందగలవు.

శ్లో॥ ధర్మేణానేనసంప్రీతః ప్రత్యక్షోహంభవామితే ।
భుక్త్వాభోగాన్యథాకామాన్ దేవైరపిసుదుర్లభాన్ ॥ ౪౫

తా॥ ఓరాజా! నీవుచేసిన ధర్మములచే సంతోషించినవాఁడనై నీకు ప్రత్యక్షమైతిని. కాఁబట్టి దేవతలకయినను పొంద శక్యముగాని యీ సమస్త భోగములను నీయిష్టానుసార మనుభవించి జన్మాంతంబున నాలోకమును బొందగలవు.

శ్లో॥ ఇతితస్మై వరందత్వా దేవదేవో జనార్దనః ।
పశ్యతామేవసర్వేషాం తత్రైవాంతరధీయత ॥ ౪౬

తా॥ దేవతలకు దేవుండగు విష్ణుమూర్తి యీ ప్రకారము ప్రతికి యారాజు వకోరిన వరముల నిచ్చి వారందఱు చూచుచుండఁగా నదృశ్యుండాయెను.

శ్లో॥ తతోభూపాలవర్యోసౌ శుభోవాత్స్యాతతోవిస్మితః ।
హృష్టపుష్టతనుర్భూప అథానుష్ఠానోయథా ॥ ౪౭

తా॥ ఓరాజా! అనంతరమారాజు మిక్కిలి యాశ్చర్యముగలవాఁడై సంతోషముతో గూడినట్టియు, బలసినట్టియు శరీరముగలవాఁడై దొరకబడిన ధనము పోయినవాఁడువలెనే యాశ్చర్యముపడెను.

శ్లో॥ తతశ్చశాసతత్పృథ్వీం తచ్చిత్తస్తత్పరాయణః ।
మహద్భిర్బోధితో నిత్యం గురుభిశ్చనిరంతరమ్ ॥

తా॥ అనంతర మారాజు ఆభగవంతునియందు చిత్తముగలవాఁడై ఆయననే నిత్యముస్మరింపుచు నెల్లప్పుడు మహానుభావులచేతను,గురువులచేతను బోధింపబడుచు భూమిని పరిపాలించుచుండెను.

శ్లో॥ నాన్యంప్రియతమంమేనే వాసుదేవమృతేనృపః ।
యత్నపరాః ప్రియా ఆసన్ దారామాత్యసుతాదయః ॥

తా॥ ఆ రాజు విష్ణుమూర్తిని గాక మఱియొకరిని ప్రియమైనవానిగా దలఁచలేదు. భార్య, పుత్రుడు, మంత్రి మొదలగువారినికూడ విష్ణుమూర్తియొక్క అనుగ్రహమువలననే ప్రియమైనవానినిగా తలఁచును.

శ్లో॥ సర్వాన్ధర్మాంశ్చకారాసౌ వైశాఖోక్తాన్పునఃపునః ।
తేనపుణ్యప్రభావేన పుత్రపౌత్రాదిభిర్వృతః ॥ ౫౦

తా॥ ఆ రాజు వైశాఖమాసములో జేయఁదగిన సమస్త ధర్మములను మాటిమాటికిని జేయుచుండెను. ఆరాజు ఆపుణ్యవిశేషముచేతనే పుత్రుఁడు, పౌత్రుఁడు మొదలగు సమస్తసంపత్తులతో గూడుకొనెను.

శ్లో॥ భుక్త్వేమాన్ రథాన్సర్వాన్ దేవానామపిదుర్లభాన్ ।
అంతేజగామసాయుజ్యం విష్ణోర్దేవస్యచక్రిణః ॥ ౫౧

తా॥ ఆ రాజు దేవతలకయినను పొందశక్యముగాని సమస్త కోరికల ననుభవించి జన్మాంతమందు చక్రమును ధరించినవాఁడును, దేవుఁడు నగు విష్ణుమూర్తి యొక్క సాయుజ్యమును బొందెను.

శ్లో॥ యఇదంపరమాఖ్యానం శృణ్వంతి శ్రావయంతిచ ।
తేసర్వేపాపనిర్ముక్తా యాంతివిష్ణోః పరంపదమ్ ॥ ౫౨

తా॥ ఉత్తమమైన యీ చరిత్రము నెవరు వినుచున్నారో, ఇతరులకు విని

పించుచున్నారో వారందఱు సమస్త పాపములవలనను విడువఁబడి విష్ణుమూర్తి యొక్క యుత్తమమగు లోకమును బొందుదురు.

నారదాంబరీష సంవాదే పాంచాలాధిపతే సాయుజ్య ప్రాప్తిర్నామ షోడశోధ్యాయ స్సమాప్తః.

అథ సప్తదశోధ్యాయః.

శ్రుతకీర్తిః॥ శ్లో॥ వైశాఖస్యాస్యనఖిలా నిహాముత్రఫలప్రదాన్ ।
భూయోపి శ్రుణుతశ్చాపి తృప్తిర్నాద్యావిమానద ॥

తా॥ కీర్తినిచ్చువాఁడా! ఐహికాముష్మిక ఫలముల నిచ్చునట్టి వైశాఖమాస ధర్మముల నన్నియును మాటిమాటికి విన్నప్పటికి నింతవరకు తృప్తికాలేదు.

శ్లో॥ యత్రచాక్తైతవోధర్మో యత్రవిష్ణుకథాశ్శుభాః ।
తచ్ఛాస్త్రంశృణ్వతోనైవ తృప్తిఃకర్ణరసాయనమ్ ॥ ౨

తా॥ ఏది కపటములేని ధర్మమో దేనియందు విష్ణుకథలను చెప్పఁబడునో శ్రవణానందకరమైన యట్టిశాస్త్రము నెంతవినినను తృప్తికలుగదు.

శ్లో॥ పూర్వజన్మకృతంపుణ్యం దిష్ట్యాపాకముపాగతం ।
అతిథ్యవ్యపదేశేన యద్భవాన్ గృహమాగతః ॥ 3

తా॥ ఓబ్రాహ్మణుఁడా! అతిథివనెడు యుద్దేశ్యముచే నీవు నాగృహమునకు వచ్చిన కారణమున నేను పూర్వజన్మంబున చేసిన పుణ్యము దైవయోగమున పరిపక్వమొంది సిద్ధించినది.

శ్లో॥ వచోమృతం ముఖాంభోజ నిస్సృతంపరమాద్భుతం ।
పీత్వాతృప్తః పారమేష్ఠ్యం మోక్షంవాచ నకామయే ॥ ౪

తా॥ నీ ముఖపద్మమువలన పుట్టుచున్నదియు, మిక్కిలి యాశ్చర్యకరమైన నీ వాక్కులనెడు యమృతమునుపానముజేసి తృప్తిజెందినవాఁడనై బ్రహ్మలోకమును గాని మోక్షమునుగాని కోరను.

శ్లో॥ తస్మాత్త్వమేవధర్మాన్మే భుక్తిముక్తిప్రదాయకాన్ ।
విష్ణుప్రీతికరాన్దివ్యాన్ భూయోపి స్తరతోవద ॥ ౫

తా॥ ఆ కారణమువలన నిహలోక పరలోక సుఖముల నిచ్చునవియు, విష్ణు

మూర్తికి సంతోషకరములగుననియు, శ్రేష్ఠములగు నా వైశాఖధర్మములచే తిరిగి సవిస్తరముగా నాకు జెప్పవలయును.

శ్లో॥ ఇత్యుక్తస్తుపునారాజ్ఞా శ్రుతదేవోమహాయశాః ।
సంప్రాప్తాత్మశుభాన్ధర్మా న్పునర్వ్యాహర్తుమారభే ॥ ౬

తా॥ ఈప్రకారము శ్రుతకీర్తిమహారాజు తిరిగి యడుగఁగా విశేషకీర్తిగల శ్రుతదేవుఁడు సంతుష్టాంతరంగుఁడై శుభముల నొసఁగునట్టి వైశాఖమాసధర్మములను తిరిగి చెప్పుటకు ప్రారంభించెను.

శ్రుతదేవః॥ శ్లో॥ శ్రుణురాజన్ప్రవక్ష్యామి కథాంపాపప్రణాశనీం ।
వైశాఖధర్మవిషయాం భావితాం మునిభిర్మహః ॥ ౭

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాడు. ఓరాజా! పాపములను పోఁగొట్టునదియు మునీశ్వరులచే నెల్లప్పుడు గౌరవింపఁబడునదియు వైశాఖమాస ధర్మములను గురించిన యొకకథను జెప్పెదను వినుము.

శ్లో॥ పంపాతీరేద్విజఃకశ్చి చ్ఛంఖోనామ మహాయశాః ।
గురౌసింహగతేచాగా న్నదీం గోదావరీం శుభామ్ ॥

తా॥ పూర్వకాలంబున గొప్ప కీర్తిగలవాఁడును, శంఖుఁడనెడు పేరుగల యొకబ్రాహ్మణుఁడు పంపానదీతీరమందు నివసించుచుండెను. అయన యొకప్పుడు సింహరాశియందు బృహస్పతి ప్రవేశింపగా పుణ్యకరమైన గోదావరీనదికి వచ్చెను.

శ్లో॥ తీర్త్వాభీమరథీంపుణ్యాం కాంతారేకంటకాచలే ।
నిర్జలే నిర్జనే ఘోరే వైశాఖాతపకర్షితః ॥
వృక్షేచోపవివేశాసౌ మధ్యాహ్నసమయేద్విజః ॥

తా॥ ఆబ్రాహ్మణుఁడు పుణ్యంబగు భీమరథీనదిని దాటి ముండ్లు రాళ్ళు గలదియు, జలము మనుష్యులు లేనిదియు నగు నడవిలో వెళ్ళుచు వైశాఖమాసము కాఁబట్టి మధ్యాహ్నకాలమందు విశేషము తీక్ష్ణముగానుండిన యెండ వేడిమిచే తపింపఁబడి యొక చెట్టుక్రింద విశ్రమించెను.

శ్లో॥ తదాకశ్చిద్దురాచారో వ్యాధశ్చాపధరశ్శరః ॥ నిర్ఘృణ
స్సర్వభూతేషు కాలాంతక ఇవాపరః । తం కుండలధరం విప్రం దీక్షి
తం భాస్కరోపమమ్ ॥ దృష్ట్వాబధ్వాసజగ్రాహ కుండలాదికము
గ్రధీః । ఉపానహౌచ ఛత్రంచ కక్షపాలం కమండలుమ్ ॥ ౧౨

తా॥ ఆసమయంబున దుష్టప్రవర్తనగలవాఁడును, కల్లులు చేబూనినవాఁడును, మూర్ఖుఁడును. సర్వప్రాణులయందును దయలేనివాఁడును, రెండవ యముఁడువలెనే యుండిన యొకకిరాతుఁడు యాచెట్టువద్దకు వచ్చి మకరకుండలములను ధరించినవాఁడును, యజ్ఞాదులను జేసినవాఁడును, సూర్యుఁడువలెనే ప్రకాశించుచున్న యా బ్రాహ్మణుని జూచి కట్టి క్రూరబుద్ధిగలవాఁడై యాబ్రాహ్మణుని మకరకుండలములను, పాదుకలను, గొడుగును, కమండలమును, చంకయందుండుమూటను తీసికొనెను

శ్లో॥ పశ్చాద్విసృజ్యతంవిప్రం గచ్ఛత్యాహవిమూఢధీః ॥

తా॥ మిక్కిలి మూఢుఁడగు నాకిరాతుఁడు యిట్లు దొంగిలించి యనంతరము ఆ బ్రాహ్మణుని విడిచిపెట్టెను.

శ్లో॥ తత స్సగచ్ఛ న్పథి శర్కరావిలే సూర్యాంశుతప్తే జలవర్జితేఖరే । సంతప్తపాద స్తృణఛాదితే స్థలే క్వచిచ్చచారో పయనూర్ధ్వరేతాః ॥ సవైదుఃతం సంపదన్నప్యపి తిష్ఠన్ హాహేతివాచీ స జగామతూర్ణమ్ ॥

తా॥ అనంతరమాబ్రాహ్మణుఁడు రాళ్ళతోనిండియున్నదియు, సూర్యకిరణములచే కాలుచున్నదియు, జలము లేనిదియు, కఠినమగు యా మార్గంబున నడచుచు కాళ్ళుకాలిన సమయంబున గడ్డిచే నావరింపఁబడిన ప్రదేశమందు పాదములఁ బెట్టుకొనుచు, శీఘ్రముగా నడచుచు నొకానొకచోట నిలుచుండియును యెంత కష్టము సంభవించెనని పలుకుచు ప్రాణముల బిగబట్టుకొని వెళ్ళుచుండెను.

శ్లో॥ దృష్ట్వా మునిం ఖిద్యమానం పృథివ్యాం మధ్యంగతే ఘృణిదయాంబభూవ । వ్యాధస్య ధర్మవిముఖస్యచ పాపబుద్ధేఃతస్మై దదామీతి చ పాదరక్షామ్ ॥ ౧౫

తా॥ ఈ ప్రకారము పగలు రెండుజాముల సమయంబున కఠినమార్గము గల నేలను నడచుచు దుఃఖించుచున్న యా బ్రాహ్మణుని జూచి ధర్మము చేయనివాఁడయినను, పాపబుద్ధిగలవాఁడైనను యా కిరాతుఁడు యా బ్రాహ్మణుని పాదుకలను తిరిగి యియ్యవలయునని దయఁగలిగెను.

శ్లో॥ చౌర్యేణైవస్వధర్మేణ యద్గృహీతం వనాంతరే ।
తదీయమేవ తత్సర్వం వ్యాధానాం ధర్మనిర్ణయః ॥ ౧౬

తా॥ అరణ్యములో తమ కులవృత్తియగు దొంగతనముచే సంపాదింపఁబడిన ద్రవ్యమంతయు దొంగతనము చేసినవాని హక్కుగలదేయని కిరాతులధర్మముల యందు నిర్ధారణ చేయఁబడియున్నది.

శ్లో॥ తస్మాదుపానహౌదాస్యే ముహుర్దుఃఖాపనుత్తయే ।
తేన శ్రీయోఽభవేద్యచ్ఛ తద్భవేన్మమపాపినః ॥ ౧౭

తా॥ ఆ కారణమువలన యీపాదుకలను మాటిమాటికి దుఃఖించుచున్న యీ బ్రాహ్మణుని బాధ పోవుటకు నిచ్చెదను. నేను పాపాత్ముఁడనైయుంటిని గనుక అందువలన యేదైనను కొంతపుణ్యము లభించును.

శ్లో॥ జీర్ణేచోపానహౌదివ్యే వర్తేతేమమపాదయోః ।
నవాభ్యామస్తిమేకృత్యం తస్మాత్తేవై దదామ్యహమ్ ॥ ౧౮

తా॥ నా కాళ్ళకు పాతవియు గట్టివియు నగు చెప్పులుగలవు. ఈ చెప్పులతో నాకేమియు పనిలేదు. కాబట్టి ఆ చెప్పులను ఆయనకిచ్చెదను.

శ్లో॥ ఇతినిశ్చిత్యమనసి తూర్ణంగత్వాదదౌచతే ।
శర్కరాతప్తపాదాయ ద్విజవర్యాయసీదతే ॥ ౧౯

తా॥ ఈ ప్రకారము మనస్సునందు నిశ్చయముచేసికొని యెండ వేడిమిచే కాళ్ళు కాలుటచేతను, రాళ్ళు యొత్తికొనుటచేతను బాధపడుచుండిన యాబ్రాహ్మణునకు శీఘ్రముగా వెళ్ళి చెప్పులనిచ్చెను.

శ్లో॥ ఉపానహౌగృహీత్వాతే సివ్వృతింపరమాంయయౌ।
సుఖీభవేతితం వ్యాధమాశీర్భిరభినంద్యచ ॥

నూనం సుపక్వపుణ్యోఽయం వైశాఖేదత్తవానమూ ।
వ్యాధస్యాపిచ దుర్బుద్ధేః ప్రాయోవిష్ణుః ప్రసీదతి ॥ ౨౧

తా॥ బ్రాహ్మణుఁడాచెప్పులను ధరియించి మిక్కిలి సుఖమునుబొంది నీవు చిరకాలము జీవింపుమని దీవించి యిట్లు పొగడుచున్నాఁడు. వైశాఖమాసములో యీచెప్పుల నిచ్చుటవలన నితనిపుణ్యము పరిపక్వమైనది. ఇట్టి పుణ్యవంతుఁడు కావున యాకిరాతుఁడు మొదటదుర్బుద్ధిగలవాఁడైనప్పటికి విష్ణుమూర్తి ప్రసన్నుఁడగును.

శ్లో॥ "సర్వస్యాప్యాప భూయోఽపి యత్సుఖం తదభూన్మమ ।
తతోఽభిప్రేత్య తద్వాక్యం కిమేతదితివిస్మితః ॥ ౨౨

వ్యాజహారపునర్విప్రం బ్రహిష్ఠం బ్రహ్మనాదినం ।
త్వదీయంతుమయాదత్తం కథంపుణ్యాంథభేన్మమ ॥ ౨౩

తా॥ ఇప్పుడు చెప్పులను తొడిగికొనుట వలన సమస్త సుఖములను బొంది నట్లుగా సుఖించితిని. ఇట్లు ఆబ్రాహ్మణుఁడుపలికిన వాక్యమునువిని బ్రహ్మజ్ఞానము

గలవాఁడును, బ్రాహ్మనిష్ఠయునుగల యా బ్రాహ్మణునితో కిరాతుఁడిట్లు పలుకు చున్నాఁడు. ఓ బ్రాహ్మణుఁడా! ఇదియేమి, నీవు పలికినమాట మిక్కిలి యాశ్చర్యముగా నున్నది. నీవస్తువులనే నీకిచ్చినందువలన నాకు పుణ్యమెట్లుకలుగును?

శ్లో॥ ప్రశంససిచ వైశాఖం హరిస్తుష్టోభవేదితి ।
ఏతదాచక్ష్వమేబ్రహ్మన్ కోవైశాఖస్తు కోహరిః ।
కోధర్మః కింఫలంతస్య శుశ్రూషోర్మే దయానిధే ।
ఇతివ్యాధవచశ్శ్రుత్వా శంఖస్తుష్టమనాఅభూత్ ॥ ౨౫

తా॥ వైశాఖమాసములో ధర్మములను జేసిన యెడల విష్ణుమూర్తి సంతోషించునని ప్రశంస జేయుచున్నావు. వైశాఖమాసమేమిటి? హరియెవరు? ధర్మమేమిటి? అలా చేసినందువలన గలుగు ఫలమేమిటి?దయామయుండవగు నో బ్రాహ్మణుఁడా! నీకు శుశ్రూషచేసెదను. కావున నేనడిగిన ప్రశ్నములకు విశదముగా నుత్తరముల జెప్పుమని విధేయుఁడై యడుగఁగా నా కిరాతుని వాక్యమును శంఖముని విని సంతుష్టాంతరంగుఁడాయెను.

శ్లో॥ ప్రశంసన్ సచవైశాఖం పునర్విస్మితమానసః ।
ఇదానీం దత్తవాన్ పాదత్రాణే మే లుబ్ధకశ్శఠః ॥ ౨౬.

తా॥ ఆ బ్రాహ్మణుఁడు తిరిగి వైశాఖ ధర్మములను ప్రశంస జేయుచు నాశ్చర్యమునుబొంది యిట్లు పలుకుచున్నాఁడు. కిరాతుఁడు మూర్ఖుఁడయినను నా ప్రాణములను కాపాడునట్టి పాదరక్షల నిచ్చినాఁడు.

శ్లో॥ యద్దుర్బుద్ధేశ్చవైమమ్యాం జాతంచిత్రమహోబత ।
సర్వేషామేవధర్మాణాం ఫలంజన్మాంతరేషుచ ॥
వైశాఖమాసధర్మాణాం ఫలంసద్యః క్షణాన్నృణామ్ ॥

తా॥ ఈ కిరాతునికి మొదటినుండి దుష్టబుద్ధియే స్వభావమయినను యిప్పుడు ఆబుద్ధియుఁడయు మారిపోయి మంచిబుద్ధిగలిగినది. ఎంతయాశ్చర్యము సమస్తధర్మములయొక్క ఫలములు మఱియొకజన్మంబునకలుగును. వైశాఖమాసధర్మముయొక్క ఫలమైతే ఆజన్మమునందే మనుష్యులకు శీఘ్రముగా గలుగును.

శ్లో॥ పాపాచారస్యదుర్బుద్ధే ర్వ్యాధస్యాపి దురాత్మనః ।
దైవాదుపానహోర్దానా త్సత్వశుద్ధిరభూదహో ॥

తా॥ పాపప్రవర్తనగలవాఁడును, దుష్టబుద్ధిగలవాఁడు నగు కిరాతుఁడు దైవయోగమువలన <u>పాదుకలను</u> యిచ్చుటవలన <u>చిత్తశుద్ధిగలిగి</u> మంచిగుణమేర్పడినది.

శ్లో॥ యచ్చవిష్ణోః ప్రియంకర్మ యత్తత్సంతోషనిర్మలమ్ ॥
తదేవధర్మమిత్యాహు ర్మన్వాద్యాధర్మవిత్తమాః ।
ధర్మామాధవమాసీయాః ప్రియావిష్ణోరతీవతే ॥ ౩౦

తా॥ ఏధర్మము విష్ణుమూర్తికి సంతోషకరమైనదో, ఏది సంతోషస్వభావముతో జేయఁబడునో దానినేధర్మమని ధర్మములను దెలిసిన మనువు మొదలగువారు చెప్పిరి. మఱియు వైశాఖమాస సంబంధములగు ధర్మము లన్నియు విష్ణుమూర్తికి మిక్కిలి ప్రియమైనవి.

శ్లో॥ ధర్మైర్మాధవమాసీయై ర్యథాతుష్యతి కేశవః ।
నతథాసర్వదానైశ్చ తపోభిశ్చమహామఖైః ॥ ౩౧

తా॥ వైశాఖమాస ధర్మములచే విష్ణుమూర్తి సంతోషించునట్లుగానే దానములుచేసినను, యేతపస్సులుచేసినను, యే యజ్ఞములుచేసినను సంతోషింపడు.

శ్లో॥ నానేనసదృశోధర్మ స్సర్వధర్మేషువిద్యతే ।

తా॥ దీనితో సమానమగు ధర్మము యేధర్మము కాదు.

శ్లో॥ మాగయాయాంతుమాగంగాం మాప్రయాగంతుపుష్కరం ॥
మాకేదారం కురుక్షేత్రం మాప్రభాసం శ్యమంతకం ।
మాగోదాం మాచకృష్ణాంచ మాసేతుంమామరుద్వృథమ్ ॥

తా॥ ఈ వైశాఖధర్మములను జేయువారు గయ, గంగానది, ప్రయాగ, పుష్కరము, కేదారక్షేత్రము, ప్రభాసతీర్థము, శ్యమంతకక్షేత్రము, గోదావరి, కృష్ణానది, సేతువు, మరుద్వృథము మొదలగుపుణ్య ప్రదేశములకు వెళ్ళనక్కరలేదు.

శ్లో॥ వైశాఖధర్మమాహాత్మ్యం శతసంతీచకథాపగా ।
తత్రిస్నాతస్యవైవిష్ణు స్సద్యోహృద్యవరుధ్యతే ॥ ౩౪

తా॥ వైశాఖమాస ధర్మమును చెప్పడమనెడు నదిలో స్నానము జేసినవారికి (అనఁగా కథను విన్నవారు) శీఘ్రముగా విష్ణుమూర్తి ప్రత్యక్షమై వారి హృదయమున నివసించగలఁడు.

శ్లో॥ మాసేమాధవసంజ్ఞేస్మిన్ యత్స్వల్పేనైవసాధ్యతే ।
నతద్బహువ్యయైర్దానై నధర్మైర్నాపివైమఖైః ॥ ౩౫

తా॥ వైశాఖమాసములో కొంచెముద్రవ్యమైనను వ్యయపఱచి ధర్మముచేసినందువలన గలిగినఫలమును యితర కాలములయందు విశేషధనమును ఖర్చుపెట్టి

యనేక దానములు, ధర్మములు, యజ్ఞములు మొదలగువానిని జేసినను బొందడు.

శ్లో॥ మాసోయంమాధవోనామ వ్యాధపుణ్యవివర్ధనః ।
తస్మిన్మహ్యాం త్వయాదత్తే పాదుకే పాపనాశనే ॥ ౩౬

తా॥ ఓ కిరాతుడా! ఈ వైశాఖమాసము పుణ్యమును వృద్ధిపొందించునది, అట్టి వైశాఖమాసమందు నాకు పాదుకలనిచ్చుటచే నాబాధ తగ్గిపోయినది.

శ్లో॥ తేన తేపూర్వకాలీనం పుణ్యంపాకముపాగతం ।
తుష్టస్తుభగవాన్ప్రియ శ్శ్రేయోవ్యాధభవిష్యతి ॥ ౩౭

తా॥ ఓ కిరాతుడా! నీవు పూర్వజన్మమునందు జేసినపుణ్యము పరిపక్వము పొందినది. భగవంతుడు నీ యెడ తుష్టుడుగా సంతోషించి శ్రేయస్సు నివ్వగలడు.

శ్లో॥ అన్యథా తేకథంభూయా ద్బుద్ధిరేతాదృశీశుభా ।
మునావేవంబ్రువాణేచ మృత్యునా ప్రేరితోబలీ ॥
సింహో వ్యాఘ్రవధార్థాయ ప్రాద్రవత్క్రోధవిహ్వలః ॥

తా॥ ముందు నీకు శుభము కలుగకుండెనేని యిటువంటి మంచిబుద్ధి కలుగనేరదు. అని మునీశ్వరుడు పలుకుచుండగా నింతలో నా యరణ్యంబున నొకచోట సింహము మృత్యుదేవతచే ప్రేరేపింపబడి మిక్కిలి క్రోధముగలదియగుచు పెద్దపులిని జంపుటకు పరుగెత్తి వెళ్ళుచుండెను.

శ్లో॥ మధ్యేదృష్ట్వాచమాతంగం దైవాద్దేవేనకల్పితం ॥
తంహంతుముద్యతోగచ్ఛ త్పదాక్రాంతంవ్యవస్థితం ।
తయోర్యుద్ధమభూద్రాజా సింహమాతంగయోర్వనే ॥ ౪౦

తా॥ ఇట్లు పరుగెత్తుచుండగా దారిలో నీశ్వరునిచేకల్పితమగు నేనుగ దైవవశమున నగపడగా దాని కాలుపట్టుకొని చంపుటకు సుద్యుక్తమైనదై యుండగా నప్పుడా సింహమునకును, ఏనుగకును ఆవనములో గొప్ప యుద్ధము జరిగెను.

శ్లో॥ శ్రాంతౌ యుద్ధాచ్చవిరతౌ నిరీక్షితౌచతస్థతుః ।
వ్యాధముద్దిశ్యయచ్చోక్తం మునినాచమహాత్మనా ॥
సమస్తపాతకధ్వంసి వైశాచ్ఛశ్రావతుశ్చతౌ ॥

తా॥ ఆ గజసింహము లిట్లు యుద్ధముజేయుచు వలసి చాలించుచు యిట్లున్నట్లు చూచుచుండగ మహానుభావుడగు కర్షణమునీశ్వరుడు కిరాతునితో జెప్పుచున్నదియు సమస్తపాపములను పోగొట్టునదియు వైశాఖమాస ధర్మములను తలవని తలంపుగా నా గజ సింహములు వినుట సంభవించెను.

శ్లో॥ తేనైవమాసమాహాత్మ్యశ్రవణేనామలాశయౌ ॥ శాపాన్ముక్తౌ చతౌ దేహౌ త్యక్త్వాయుక్తౌ దివంగతౌ । దివ్యరూపధరౌ దివ్యౌ దివ్యగంధానులేపనౌ । దివ్యంవిమానమారూఢౌ దివ్యనారీనిషేవితౌ । సద్యోవనతమూర్ధానౌ ప్రాంజలీచోపతస్థతుః ॥ ౪౪

తా॥ ఆ గజ సింహములు రెండును కిరాతునితో మునీశ్వరుండు చెప్పుచున్న వైశాఖమాస మహాత్మ్యమును వినుటవలననే పాపములు నశించుటచే శాపమునుండి విముక్తులై ఆక్షణంబుననే శరీరమును రూపమును ధరించినవారును. దేవలోకమునం దుండు గంధముచే బూయబడినవారును, దేవతావిమానముల నెక్కినవారును, దేవతాస్త్రీలచే సేవింపఁబడుచున్న దేవతాస్వరూపముగలవారై యాకాశమార్గమునందున్న వారలగుచు దోసిలిపట్టుకొని నమస్కారముచేసిరి.

శ్లో॥ మునీంద్రోధర్మవక్తాచ వ్యాధముద్దిశ్యవై పరే ।
తౌదృష్ట్వావిస్మితః ప్రాహ కౌయువామితినిశ్చలః ॥ ౪౫

తా॥ కిరాతునుద్దేశించి వైశాఖమాసధర్మములను జెప్పుచున్న యా మునీశ్వరుఁడు యాకాశమార్గంబున నున్న యా దివ్యపురుషులను జూచి నిశ్చలస్వభావము గల వాఁడై మీరెవరని యడిగెను.

శ్లో॥ దుర్యోనౌతుకుతోజన్మ యువయోర్వాకథంమృతిః ।
అహేతుక్యపినేచాస్మి న్పరస్పరవధోద్యతౌ ॥ ౪౬
ఏతత్సమస్తంవిస్తార్య సమ్యగ్వదతమేనఘౌ ।
ఇత్యుక్తౌమునినాతేన వచఃప్రత్యూచతుఃపునః ॥ ౪౭

తా॥ మీకు గజ సింహ జన్మము ఎట్లు సంభవించెను? ఈయడవియందు మీకిద్దఱకు వ్యర్థముగా విరోధమెట్లు గలిగెను? ఒకరినొకరు చంపుటకు నుద్యుక్తులై యుద్ధముచేసి యేక కాలమునందే మీకిద్దఱకీవిధంబున మృతిగలిగెను.. దోషరహితులగు నో దేవతలారా! దీనినంతయు విశదముగా తెలియునట్లు చెప్పుమని మునీశ్వరుండడుగగా వారిద్దఱు చెప్పుచున్నారు.

శ్లో॥ మతంగస్యమునేఃపుత్రౌ దంతిలఃకోహలోపరః ।
శాపదోషేణతౌజాతౌ నామ్నా దంతిలకోహలౌ ॥ ౪౮

తా॥ మతంగమహామునికి దంతిలుఁడనియు, కోహలుఁడనియు బిడ్డఖ్యాతన ధ్యులు గలిగిరి. ఆ దంతిల కోహలు లిద్దఱు శాపవశమున భూలోకమున దంతిల కోహల శబ్దంబులచే జెప్పఁబడుచున్నారు.

శ్లో॥ రూపయౌవనసంపన్నౌ సర్వవిద్యావిశారదౌ ।
అవాముద్దిశ్య ప్రోవాచ పితా ధర్మార్థకోవిదః ॥ ౪౯

తా॥ సౌందర్యము యౌవనము గలవారును సమస్త శాస్త్రములను జదివినవార మగు మమ్ము నుద్దేశించి సమస్తధర్మముల యదార్థమును దెలిసికొనిన మునీశ్వరుఁడు యిట్లు చెప్పెను.

శ్లో॥ మతంగో నామ బ్రహ్మర్షి స్సర్వధర్మవిదుత్తమః। వైశాఖే మాసి తనయౌ మధుసూదనవల్లభే ॥ ప్రపాం కురుతమార్గే చ జనాన్వీజయతం క్షణం । మార్గేష్వాస్యాం విధత్తాం చ భూర్యన్నం శీతలాంబు చ । కురుతం స్నానముషసి తథైవార్చయతం విభుం । కథాం చ శృణుతం నిత్యం యయా బంధో నివర్తతే ॥ ౫౨

తా॥ సమస్తధర్మవేత్తలలో నగ్రగణ్యుఁడగునట్టివాఁడును, బ్రహ్మర్షియునగు మతంగమహాముని యిట్లు చెప్పుచున్నాడు. విష్ణుమూర్తికి ప్రియకరమగు వైశాఖ మాసములో దారియందు మంచినీళ్ళ నిచ్చునట్టి చలివేంద్ర నొకదాని నేర్పఱచుటయు, ఎండచే నలసిన జనులకు వీచుటయు దారిలో నీడగానుండునట్లు పందిళ్ళను నిర్మించుటయు, విశేషముగా అన్నమును చల్లని మంచితీర్థము నిచ్చుటయు, ప్రాతఃకాలంబున స్నానము జేయుటయు, సంసారబంధమును నివర్తింపచేయునట్టి భగవంతుని పూజించుటయు, ఆతని కథను వినుటయు జేయుచుండవలయును.

శ్లో॥ ఏవం చ బహుభిర్వాక్యై రోధితావపి దుర్మతీ ।
క్రుద్ధో భవం దంతిలో౽హం మత్తో౽హం కోహలాహ్వయః ॥ ౫౩

తా॥ ఈ ప్రకారము ఆ మతంగమహాముని యనేకవిధములగు వాక్యములు జెప్పి బోధించినను దుష్టస్వభావముగల దంతిల కోహలులనే మేమిద్దఱము కోపించి మదించియుండి యా ధర్మములను జేయమైతిమి.

శ్లో॥ క్రుద్ధశ్శశాప నౌ సద్యః పితా ధర్మేష్వలాలసః ॥
పుత్రం చ ధర్మవిముఖం భార్యాం చాప్రియవాదినీమ్ ॥
అబ్రహ్మణ్యం చ రాజానం త్యజేత్సద్యో న చేత్పతేత్ ॥

తా॥ మా తండ్రి యా వైశాఖమాసములయం దాసక్తిగలవాఁడగుటవలన మేము చేయకుండుటచే ఆక్షణంబుననే కోపించి యట్లనెను. ధర్మములను జేయని తనయుని, అయిష్టముగా మాట్లాడు భార్యను, దుష్టులను హింసించుట కూడ తగదని

చెప్పినట్టి రాజు కొలువును శీఘ్రముగా విడువకలయును. అట్లా విడువకుండిన యెడల నష్టముకల్గును.

శ్లో॥ దాక్షిణ్యాదర్థలోభాద్వా సంసర్గంయే ప్రకుర్వతే ।
తేసర్వే నరకంయాంతి యావదింద్రాశ్చతుర్దశ ॥

తా॥ పూర్వమందు జెప్పఁబడిన భార్యాపుత్రులను ప్రేమచే స్వీకరించినను ధనము నిచ్చునని యుద్దేశ్యముతో రాజును విడువకున్నను అట్టివారు పదునాలుగు ఇంద్రకల్పము లగుపర్యంతము నరకమునందు నివసింతురు.

శ్లో॥ ఇతిజ్ఞాత్వాశశాపావాం మదక్రోధపరిప్లుతః ।
కుద్ధోహందంతిలోభూయాం సింహః క్రోధపరిప్లుతః ।
మత్తస్త్వోహాలోభూయాం మత్తోమాతంగయాధపః॥ ౫౭

తా॥ ఈప్రకారమయిన ధర్మశాస్త్రమును తెలిసినవాఁడుగావున మా తండ్రి మదముచేతను, క్రోధముచేతను నిండియుండిన మమ్ములను శపింపఁగా క్రోధస్వభావముగల దంతిలుఁడనగు నేను సింహమునైతిని. మదించియున్న కోహాలుడనగు నేను మదించిన యేనుఁగనైతిని.

శ్లో॥ కృతానుతాపౌపశ్చాత్తు ప్రార్థయావోవిమోచనం ।
ఆవాభ్యాంప్రార్థితోభూయో విశాపంచదదౌపితా ॥ ౫౮

తా॥ అనంతరము పశ్చాత్తాపముగలవారమై శాపవిముక్తికొఱకు ప్రార్థింపగా మాతండ్రి తిరిగి శాపము నిట్లు త్రిప్పివేసెను.

శ్లో॥ యువాంప్రాప్యచమర్త్యేనిం కియత్కాలాంతరేపిచ ।
సంగమోభవితాతత్ర పరస్పరవధైషిణౌ ॥ ౫౯

తా॥ ఓపుత్రులారా! నాశాపప్రకారముగా మృగములగు గజ సింహ జన్మములనెత్తి కొంతకాల మయిగినపిమ్మట ఆవనములో నొకప్పుడు కలసి మీరు యొకరితో నొకరు యుద్ధముచేసి యుద్ధము నేకకాలంబున మృతినొందుదురు.

శ్లో॥ తస్మిన్నేవంహిసమయే సంవాదంవ్యాధశంఖయోః ।
వైశాఖధర్మవిషయో దైవాద్వాంశ్రవణస్యచ ॥
గమిష్యతిక్షణాదేవ తస్మాద్ముక్తిర్భవిష్యతి ॥

తా॥ మీరు యుద్ధము జేయు సమయములో శంఖుఁడనునట్టి మునీశ్వరుఁడు యొక కిరాతునకు వైశాఖమాస ధర్మములను జెప్పుచుండును. దైవయోగముచే ఆధర్మములను మీరు వినుటచే అప్పుడే మీకు ముక్తికలుగును.

శ్లో॥ శాపాన్ముక్తౌపూర్వమేవ రూపమాస్థాయపుత్రకౌ ।
మామేవప్రాప్స్యథస్తం నాన్యథామేవచోభవేత్ ॥

తా॥ ఓ పుత్రులారా! అప్పుడు శాపవిమోచనముగలిగి మీ పూర్వస్వరూపమును బొంది నావద్దకు రాగలరు. కాబట్టి నేఁ జెప్పినప్రకారము జఱుగును గాని నా వాక్యము వ్యర్థము గాదు.

శ్లో॥ ఇతిశప్తౌచపురుణా దుర్గోమ్యాపాప్యమర్త్యతి। ప్రాప్యద్వైవాత్సం గతించ పరస్పరవధైషిణౌ. సంవాదంయుపయోర్దివ్యం శుభంతంశుశ్రువానహే ॥ తేనసద్యోవిముక్తిశ్చ క్షణాదేవానయోరభూత్ ॥ ౬౩

తా॥ ఈప్రకారము మాతండ్రిచే శపింపఁబడి హీనజన్మములగు మృగజన్మముల నెత్తి దైవయోగమున కలసికొని యొకరినొకరు చంప నుద్యుక్తులమైయుద్ధము జేయుచుండ శ్రేష్ఠంబగు మీరిద్దఱు చెప్పుకొనుచుండెడి యీవైశాఖమహాత్మ్యమును వింటిమి కావున ఆక్షణకాలములోనే యీ గజసింహ జన్మములకు విముక్తి కలిగెను.

శ్లో॥ ఇతిసర్వంసమాఖ్యాయ ప్రణమ్యచమునీశ్వరమ్ ॥
సమామంత్ర్యత్వనుజ్ఞాతౌ జగ్మతుఃపితురంతికమ్ ॥

తా॥ ఈప్రకారము తమ వృత్తాంతమునంతయు మాతంగకుమారులు కర్ణమునితోఁ జెప్పి నమస్కరించి ఆయనవద్దఁ ననుజ్ఞఁగొని వారితండ్రిగారిసమీపమునకు వెళ్ళిరి.

శ్లో॥ తదేవసంప్రపశ్యశ్చాహం మునిర్వ్యాధందయానిధిః ।
పశ్యవైశాఖమాహాత్మ్య శ్రవణస్యఫలంమహత్ ।
ముహూర్తంశ్రవణాదేవ తయోర్ముక్తిః కరేస్థితా । ౩౮

తా॥ దయాస్వరూపము గల యీ మునీశ్వరుఁడు కిరాతునితో నిట్లు చెప్పుచున్నాఁడు ఓకిరాతుఁడా! ఇదిగో వైశాఖమహాత్మ్యఫలమును జూచితివా? వైశాఖమాసధర్మములను యొకక్షణకాలము వినుటతోడనే ఆమునికుమారుల కిద్దఱికిని మోక్షము శీఘ్రముగా లభించెను.

శ్లో॥ ఇతిబ్రువాణం మునిపుంగవంతం దయానిధిం నిస్పృహమగ్ర్యబుద్ధిం । విశుద్ధమత్యం సుకృతైకపాత్రం సస్యాస్త్రశస్త్రః పునరాహ వ్యాధః ॥

తా॥ ఈప్రకార మా మునీశ్వరుఁడు చెప్పఁగా నా కిరాతుఁడు విని చేతిలో నున్న బాణములను విసర్జించి మంచి స్వభావముగలవాఁడై దయకు సముద్రమువంటివాఁడును, కోటికరహితుఁడును, శ్రేష్ఠమగు బుద్ధిగలవాఁడును. చిత్తశుద్ధిగలవాఁడును.

పుణ్యాత్ములకు స్థానభూతమయినవాఁడును నను ఆ మునిశ్రేష్ఠునితో తిరిగి చెప్పఁబోవుచున్నాఁడు.

నారదాంబరీష సంవాదే దంతిల కోహల ముక్తిప్రాప్తిర్నామ
సప్తదశోధ్యాయ సమాప్తః.

అథాష్టాదశోధ్యాయః.

వ్యాధః॥ శ్లో॥ భవతానుగృహీతోస్మి మునే పాపోతిదుష్టధీః ।
దయాళవో మహాంతో హి స్వభావాదేవ సాధవః ॥

తా॥ కిరాతుఁడు చెప్పుచున్నాఁడు. ఓ మునీశ్వరా! పాపాత్ముఁడను మిక్కిలి దుష్టస్వభావముగలవాఁడనగు నేను మీచే ననుగ్రహింపఁబడితిని. అది యుక్తమేను. మహానుభావు లగు సత్పురుషులు స్వతస్సిద్ధముగానే సమస్త ప్రాణులయందు దయ గలవార లయ్యెదరు.

శ్లో॥ క్వనావ్యాధకులీనోహం క్వచవామతికీదృశీ ।
కేవలం భవత మేవ మన్యేనుగ్రహముత్తమమ్ ॥ ౨

తా॥ ఓ స్వామీ! దుర్వృత్తులతో వ్యాకులుండనగు కిరాతుండనైన నేక్కడ. మోక్షమొసఁగునట్టి వైశాఖమాసధర్మములయం దాసక్తిగల బుద్ధియెక్కడ. ఇట్టి బుద్ధిగలుగుట శ్రేష్ఠంబగు తమ యనుగ్రహముగానే దలఁచుచున్నాను.

శ్లో॥ అథసాధోశ్చశిష్యోస్మి కృపాపాత్రోస్మిమానద ।
అనుగ్రాహ్యోస్మి త్రోస్మి కృపాంకురుదయానిధే ॥ 3

తా॥ మానదమండ నను నా సత్పురుషుఁడా! నీకు శిష్యుఁడను. నీ దయకు పాత్రుఁడను. నీ కుమారునితో సమానమైనవాఁడను. నీచేననుగ్రహింపఁదగినవాఁడను కాఁ ట్టి యో దయానుగ్రహుఁడా! నాయందు దయనుంచుము.

శ్లో॥ యథామేనపునర్భూయా దసన్మతిరనర్థదా ।
సద్భిస్తుసంగతిః క్వాపి నభూయోదుఃఖమశ్నుతే ॥ ౪

తా॥ అనర్థములను గలుగజేయునట్టి అజ్ఞానబుద్ధి నాకు తిరిగి యొన్నటికిగలుగకుండునటు లనుగ్రహింపుము. సత్పురుషుల సహవాసముగలవాఁ డెన్నటికిని తిరిగి దుఃఖమును బొందఁడు.

శ్లో॥ తస్మాద్బోధయమాంవిప్ర సూక్తైస్తైర్వృజినాపహైః ।
యేనచాద్ధాతరిష్యంతి సంసారాబ్ధింముముక్షవః ॥ ౫

తా॥ మోక్షేచ్ఛగలవారు యెట్టి వాక్యములచే బోధింపఁబడినవారై సంసాం

సముద్రమును దాటఁగలరో, ఓ బ్రాహ్మణుఁడా ! పాపములను బోఁగొట్టునట్టి యీ వాక్యములను జెప్పి నన్ను బోధింపుము.

శ్లో॥ సాధూనాంసమచిత్తానాం తథాభూతదయావతాం ॥
నహీనస్సూత్తమశ్చాపి నాత్మీయోపిపరస్తథా ॥ ౭

తా॥ సమస్తమైనవారియందు సమమగు స్వభావముగలవారును, సమస్తప్రాణులయందు దయగల సత్పురుషులకు ఒకఁడు అధికుఁడనియును, తనవాఁడనియును భేదబుద్ధి యెన్నటికి నుండదు.

శ్లో॥ ఏకాగ్రేణవిచిన్వంతి చిత్తశుద్ధించపృచ్ఛతి । సర్వదోషయు
తోవాపి సర్వ ధర్మోజ్ఝితోపివా ॥ కృతానుతాపశ్చయదా యదా
పృచ్ఛతివైగురుం । తదైవాదిశంత్యజ్ఞాజ్ఞానంసంసారమోచకమ్ ॥ ౮

తా॥ సత్పురుషులు శిష్యునిగుణము లెట్టులుండునో యని రహస్యముగా పరిశీలన జేయుచుందురు. చిత్తశుద్ధిని తెలిసికొనుచుందురు. మఱియు సమస్తదోషములు గలవాఁడయినను, సమస్తధర్మములను విడిచిపెట్టినవాఁడయినను తన దుష్టప్రవర్తనకు పశ్చాత్తాపము జెంది యెప్పుడు గురువు నాశ్రయించి యడుగునో జ్ఞానులగువారు అప్పుడే సంసారబంధమును వదలించునట్టి జ్ఞానము నుపదేశించుచున్నారు.

శ్లో॥ యథాగంగామనుష్యాణాం పాపనాశస్వభావినీ ।
తథామంనసముద్ధార స్వభావాస్సాధవస్మృతాః ॥ ౯

తా॥ గంగానది సమస్తమనుష్యుల పాపమును నశింపఁజేయు స్వభావముగలది యగుచుండును. కావుననే సత్పురుషులు మూఢుల జన్మమును తరింపఁజేయు స్వభావముగలవారుగా జెప్పఁబడిరి.

శ్లో॥ మావిచారయమాంబోద్ధుం దయాళోభక్తవత్సల ।
శుశ్రూషత్వాన్నతత్వాచ్చ శుద్ధత్వాత్తవసంగతేః ॥ ౧౦

తా॥ దయాస్వభావము గలవాఁడవును, భక్తులయందు ప్రేమగలవాఁడవునగు నోస్వామీ ! తమ స్నేహముచే పరిశుద్ధమైనవాఁడను మీకు శుశ్రూష జేయుచున్నవాఁడను. మీకు నమస్కరించినవాఁడ. నగుటచే ధర్మములను వినుటకు పాత్రుఁడనైతిని. కాఁబట్టి నాకు నుపదేశము చేయుటయందు మీరు విచారించ నవసరము లేదు.

శ్లో॥ ఇతివ్యాధవచశ్శ్రుత్వా పునర్విస్మితమానసః ।
సాధుసాధ్వితిసంభావ్య ధర్మానేతానువాచవహ ॥ ౧౧

తా॥ ఇట్లు కిరాతుఁడు చిత్తశుద్ధిగలవాడై పలికిన మాటలను ఆకర్ణుఁడను మునీశ్వరుఁడు విని మిక్కిలి యాశ్చర్యము జెంది బాగుగా పలికితివని కొనియాడి తిరిగి ధర్మములను జెప్పుటకు ప్రారంభించెను.

శంఖః॥ శ్లో॥ విష్ణుప్రీతికరాన్దివ్యాన్ సంసారాబ్ధివిమోచకాన్ ।
కురుధర్మాంశ్చవైశాఖే యదివ్యాధశమిచ్ఛసి ॥ ౧౨

తా॥ కర్ణుఁడను రెండవ పేరుగల శంఖుఁడు చెప్పుచున్నాడు. ఓ కిరాతుఁడా! నీవు సుఖములను బొందవలయునని యిచ్ఛగలవాఁడవైతివేని విష్ణుమూర్తికి ప్రియమైనవియు, సంసారసముద్రమును తరింపజేయునవియు శ్రేష్ఠమయిన వైశాఖమాస ధర్మములను జేయుము.

శ్లో॥ ఆతపోబాధతేఘోరో నాచ్ఛాయానాంబుచాత్రచ ।
తస్మాత్స్థలాంతరంయామో యత్రచ్ఛాతుయావర్తతే ॥ ౧౩

తా॥ ఇక్కడ తీక్ష్ణమయిన యెండ బాధించుచున్నది. ఇక్కడ చెట్లనీడ గాని, జలముగాని లేదు. కావున చెట్లనీడయుండిన మఱియొక ప్రదేశమునకు వెళ్ళుదము.

శ్లో॥ తత్రగత్వాజలంపీత్వా సుచ్ఛాయాంచసమాశ్రితః ।
తత్రతేవర్ణ యిష్యామి మాహాత్మ్యంపాపనాశనమ్ ॥
విష్ణోర్మాధవమాసస్య యథాదృష్టం యథాశ్రుతం ।
ఇత్యుక్తోమునినాతేన వ్యాధఃప్రాహకృతాంజలిః ॥ ౧౪

తా॥ అక్కడికి వెళ్ళి జలపానముజేసి దట్టమయిన నీడయందు విశ్రమించి నేను వినినట్టిగను, చూచినట్టియు, సమస్త పాపములను బోఁగొట్టునట్టియు విష్ణుకథలను వైశాఖమాసధర్మముల నక్కడ జెప్పెదను. అని యీప్రకారము మునీశ్వరుఁడు పలుఁకగా కిరాతుఁడు అంజలివేసి యిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ ఇతోవిదూరేసలిలం వర్తతేచ నరోవరే ।
కపిత్థా స్తత్రవైసంతి ఫలభారేణపీడితాః ॥
గచ్ఛావ స్తత్రసంతుష్టి ర్భవితానాత్రసంశయః ।
వ్యాధేనైవంసమాదిష్ట స్తేనసాకం యయౌమునిః॥ ౧౫

తా॥ ఇక్కడకు సమీపములో నొక సరస్సుగలదు. దానిలో శుభ్రమయిన జలముగలదు. ఆ సరస్సుయొడ్డున పండ్లతో నిండియుండిన వెలగచెట్లుగలవు. అక్క

డకు మనము వెళ్ళినయెడల సుఖముగానుందుము. సందేహములేదు. అని కిరాతుఁడు చెప్పఁగా నా మునీశ్వరుఁడు వానితోఁగలసి యా సరస్సువద్దకు వెళ్ళెను.

శ్లో॥ కియద్దూరంతతోగత్వా దదర్శాగ్రేసరోవరం ।
బకకారండవాకీర్ణం చక్రవాకోపశోభితమ్ ॥
హంససారసక్రౌంచాద్యైస్సమంతాత్పరిశోభితమ్ ॥

తా॥ వారు అక్కడనుండి బయలుదేరి కొంతదూరము వెళ్ళఁగా ముందు యొక సరస్సునుజూచిరి. ఆ సరస్సు శోభితముగా నుండెననఁగా- కొంగలు, కన్నెలేడులు, జక్కవములు, హంసలు, బెగ్గురుపక్షులు, బక్కకొంగలు మొదలగు పక్షులచే నంతటను వ్యాపింపఁబడి ప్రకాశింపఁబడుచున్నదియు నగు సరస్సునుజూచిరి. అని ముందున్న క్రియాపదముతో గూర్చుకొనవలయును. (ఇట్లే ప్రతిశ్లోకంబున చెప్పికొనవలెను)

శ్లో॥ కీచవంచకనాద్యైశ్చ కూజితంభ్రమరైరపి ॥
సకచ్ఛపమీనాద్యైరగాహ్యంసుమనోహరం ।
కుముదోత్పలకల్హార పుండరీకాదిభిర్మహత్ ॥ ౨౦

తా॥ వెదుళ్ళు, బొంగువెదుళ్ళు, తుమ్మెదలు మొదలగువానిచే ధ్వనిజేయఁబడుచున్నదియు, మొసళ్ళు, తాబేళ్లు, చేపలు మొదలగు జలజంతువులతోఁగూడినదియు, లోతుగానుండినదియు, మనోహరముగా నుండినదియు, తెల్లగలువ, నల్లగలువ, యెఱ్ఱగలువ, తెల్లపద్మము మొదలగు పుష్పములచే వ్యాపింపఁబడినదియు, గొప్పదియు నగు నా సరస్సును జూచిరి.

శ్లో॥ శతపత్రైః కోకనదైస్సమంతాత్పరిశోభితం ।
పక్షిణాంచకలారావైరున్ముఖరన్నయనోత్సవమ్ ॥ ౨౧

తా॥ నూఱురేకులుగల పద్మములచేతను, యెఱ్ఱగలువలచేతను కండ్లకుజూచుటకు నింపుగానుండునట్లుగా నంతట వ్యాపించి వికాసమును జెందియున్నదియు పక్షుల అవ్యక్తమధురధ్వనులచే ధ్వనిజేయఁబడుచున్నదియు నగు నా సరస్సును జూచిరి.

శ్లో॥ తటేకీచకగుల్మైశ్చ తథావృక్షైశ్చశోభితం ।
వటైఃకరంజైర్నీపైశ్చ చించిణీభిస్తథైవచ ॥ ౨౨

తా॥ తీరమందుండు వెదుళ్ళపొదలచేతను, మఱియు నితర వృక్షములచేతను, మఱ్ఱివృక్షములచేతను, గానుగవృక్షములచేతను, కడిమివృక్షములచేతను, చింతచెట్లచేతను గూడియుండి ప్రకాశించునదియు,

శ్లో॥ నింబప్లక్షప్రియాళైశ్చ చంపకైరర్కకైః శుభైః ।
పున్నాగైస్తుంబరైశ్చైవ కపిత్థామలకైరపి ॥ ౨౩

తా॥ వేప, జువ్వి, మొరేము, చంపకము, జిల్లేడు, పున్నాగము, తుంబరము వెలగ, ఉసిరిక మొదలగు శోభస్కరములగు వృక్షములతో వ్యాపించియున్నదియు,

శ్లో॥ నిష్పన్నశాలైశ్చ జంబూభిస్సమంతాత్పరిశోభితం ।
వన్యమాతంగనాగౌఘ వరాహామహిషాదిభిః ॥ ౨౪

తా॥ పండినపండ్లుగల నేరేడువృక్షములచేత చుట్టును వ్యాపింపబడి ప్రకాశించుచున్నదియు, అడవియేనుగులు లేళ్ళు, అడవిపందులు, అడవిదున్నలు మొదలగు జంతువులచే వ్యాపింపబడినదియు.

శ్లో॥ శశైశ్చ శల్లకైశ్చైవ గవయైరుపశోభితం।
ఖడ్గనాభిమృగాద్యైశ్చ వ్యాఘ్రైస్సింహైర్వృకైరపి ॥ ౨౫

తా॥ కుందేళ్లు, గోపదృశమృగములు, కస్తూరిమృగములు, పెద్దపులులు, తోడేళ్ళు మొదలగు మృగములచేత గూడియున్నదియు,

శ్లో॥ ఖరాంతకైశ్చశరభైశ్చమరీభిస్సుమండితం ।
శాఖాచ్ఛాఖాంతరంశీఘ్రం ప్లవమానైః ప్లవంగమైః ॥ ౨౬

తా॥ గాడిదెలను సంహరించునట్టి మృగములును, శరభమృగములు, చమరీమృగములు, ఒకకొమ్మనుండి మఱియొకకొమ్మమీదికి దుముకుచుండెడి కోతులు మొదలగు మృగములచేతను అలంకరింపబడినదియు.

శ్లో॥ మార్జారైశ్చైవ భల్లూకై ర్భీషణం రురుభిస్తథా ।
ఝిల్లీశబ్దైశ్చ క్రేంకారైః కీచకానాం రవైస్తథా ॥ ౨౭

తా॥ పిల్లులు, యెలుగుగొడ్లు, తెల్లచారలుగల దుప్పులు మొదలగువానిచే భయంకరముగా నుండినదియు, ఈలపురుగుల ధ్వనులచేతను, వెదుళ్ళధ్వనులచేతను వ్యాపించినదియు,

శ్లో॥ ఘోరవాయువినిర్ఘాత దారుభారైస్సమన్వితం ।
ఏతాదృశంపరోదివ్యాం వ్యాధేనైవప్రదర్శితమ్ ॥
దదర్శమునిశార్దూల స్తృషయాబాధితోభృశమ్ ॥

తా॥ గొప్పగాలి విసరుటచే నచ్చటచ్చట విఱిగిపడియున్న వృక్షములచే వ్యాపించియున్నదియు నగు శోభితమైన సరస్సును కిరాతుఁడు జూపగా ఆ మునీశ్వరుఁడు జూచెను. మఱియు ఆకలిచే మిక్కిలి బాధింపఁబడుచుండెను.

శ్లో॥ స్నాత్వామధ్యాహ్న వేళాయాం సరస్యస్మిన్మనోరమే ॥ వాససీపరిధాయాథ కృత్వామాధ్యాహ్నికాః క్రియాః ॥ దేవపూజాం తతః కృత్వా భుక్త్వా ఫల మశ్రాదితః ॥ వ్యాధోపనీతంసుస్వాదు కపిత్థ శ్రీమహారిచ। సుఖోపవిష్ట ప్రిపచ్ఛ వ్యాధం ధర్మరతంపునః॥ 31

తా॥ మనోహరమైన యాసరస్సులో మధ్యాహ్న కాలమందు స్నానముజేసి శుచియగు వస్త్రములనుధరించి మాధ్యాహ్నిక సంధ్యావందనాదుల నెఱవేర్చి యనంతరము దేవతార్చన జేసికొని రుచిగలవియు, ఆయాసమును బోఁగొట్టునవియు, కిరాతుఁడు తీసికొనివచ్చిన వెలగపండ్లను భుజించి స్వస్థతజెందిన మనస్సుగలవాఁడైసుఖముగాగూర్చుండి ధర్మములయందాసక్తిగలయాకిరాతునితిఱిగి యిట్లడుగుచున్నాడు,

శ్లో॥ కింకర్తవ్యంమయాహృద్యం తదాదాధర్మతత్పరః ।
ధర్మాశ్చ బహవస్సంతి నానామార్గాః పృథగ్విధాః ॥ 32

తా॥ ధర్మమునందాసక్తిగల యో కిరాతుఁడా ! ఇప్పుడు ముందుగా నీకు శ్రోత్రానందకరమగు యేధర్మమును జెప్పవలయును. అనేక రీతులచే ననేక భేదములు జెందినవై ధర్మము లనేకము లుండియున్నవి.

శ్లో॥ తత్రవైశాఖమాసోక్తాః సూనృతాస్మలపిమహార్థిదాః ।
సర్వేషామేవజంతూనా మిహాముత్రఫలప్రదాః ॥ 33

తా॥ ఆధర్మములలో వైశాఖమాసమును గుఱించి చెప్పఁబడిన ధర్మములు మాత్రమువైనను విశేషఫలము నిచ్చునట్టివియై సమస్త ప్రాణులకు నిహలోక పరలోక సౌఖ్యముల నొసఁగుచున్నవి.

శ్లో॥ యత్త్వష్టవ్యంమనసితే యచ్చాదౌతచ్చపృచ్ఛతాం ।
ఇత్యుక్తోమునినాతేన వ్యాధఃప్రాంజలిరబ్రవీత్ ॥ 34

తా॥ నీమనస్సులో దేనిని తెలిసికొనవలయునని కోరికగలదో దానినే ముందుగా నడుగుము. అని మునీశ్వరుఁడు పలుకఁగా కిరాతుఁడు దోసిలిపట్టి యిట్లు పలుకుచున్నాఁడు.

వ్యాధః॥ శ్లో॥ కేనవాకర్మణాచాసీ ద్వ్యాధజన్మత మోమయం ।
కేనవాచేదృశీబుద్ధి స్సంగతిర్వామహాత్మనః ॥
ఏతచ్చాచక్ష్వమమాచక్ష్వ యదిమాంమన్యసే ప్రభో ।
ఇత్యుక్తఃపునరప్యాహ శంఖోనామమహామునిః ॥ ౩౬
మేఘగంభీరయావాచా స్మయమానముఖాంబుజ ॥

తా॥ కిరాతుఁడు చెప్పుచున్నాఁడు. ఓ స్వామీ! కేవల మజ్ఞానముతో నిండియున్న యీకిరాతజన్మ మే కర్మములను జేయుటవలన సంభవించినది? ఏసుకృతమువలన మంచిబుద్ధియు, మీబోటి మహానుభావుల సహవాసము సంభవించెను? నేను ధర్మములను వినుటకు తగినవాఁడనని మీకు తోఁచినయెడల దీనినంతయు సవిస్తరముగా జెప్పుమని యడుగఁగా శంఖుఁడనెడు యామునిశ్రేష్ఠుఁడు చిరునవ్వుగల ముఖముగలవాఁడై మేఘధ్వనులతో సమానమగు గంభీరవాక్యములచే నిట్లు తిరిగి పలుకుచున్నాఁడు.

శంఖః॥ శ్లో॥ శాకలేనగరేపూర్వం ద్విజ స్త్వంవేదపారగః ।
స్తంభోనామమహాతేజా స్తథాశ్రీవత్సగోత్రజః ॥

తా॥ శంఖుఁడు చెప్పుచున్నాఁడు. ఓ కిరాతుఁడా! నీవు పూర్వజన్మంబున వేదశాస్త్రములను జదివినట్టియు, విశేష తేజస్సుగలిగినట్టియు, శ్రీవత్సగోత్రమునందుఁ బుట్టినట్టియు స్తంభుఁడను పేరుగల బ్రాహ్మణుఁడవు.

శ్లో॥ తవేష్టాగణికాకాచి దాసీ త్తత్సంగదోషతః ॥ ౩౭
త్యక్త్వానిత్యక్రియాంనిత్యం శూద్రవద్గృహమాగతః॥

తా॥ అప్పుడు నీకు యొకభోగముచున్నది యిష్టమైయుండెను. దాని సాంగత్యమువలన నీవు నిత్యము జేయవలసిన బ్రాహ్మణకృత్యములను మానివేసి శూద్రుఁడవువలెనే గృహమునందు వ్యవహరించుచుంటివి.

శ్లో॥ శూన్యాచారస్యదుష్టస్య పరిత్యక్తక్రియస్యచ ॥
బ్రాహ్మణీచ తదాచాసీ ద్భార్యాకాంతిమతీతవ ॥

తా॥ ఇట్లు ఆచారశూన్యుఁడవును, దుర్మార్గుఁడవును, బ్రాహ్మణకృత్యములను విడిచిపెట్టియున్న నీకు కాంతిమతియనెడు యొకబ్రాహ్మణపిన్నది భార్యగా నుండెను.

శ్లో॥ సాత్వాంపర్యచరత్సుభ్రూ స్సవేశ్యంబ్రాహ్మణాధమం॥
ఉభయోఃక్షాళయంతీచ పాదాస్త్వత్ప్రియకారిణీ॥ ౪౦

తా॥ ఆచిన్నది యిట్లు బ్రాహ్మణహీనుఁడవుగా నుండిన నీకును నీవుంచుకొనిన వేశ్యకును శుశ్రూషఁజేయుచు నీయందుండిన ప్రేమవలన మీ యుభయుల పాదములను ప్రక్షాళన జేయుచుండెను.

శ్లో॥ ఉభయోరప్యశక్తేతే ఉభయోర్వ్యాచనేరతా ।
వేశ్యయావాక్యమానాపి పాతివ్రత్యవ్రతస్థితా ॥

తా॥ నీవును భోగముస్త్రీ యిద్దఱు పయుండెడి శయ్యలకంటె క్రిందుగా పండుకొనుచు వారిమాటలను విని పతివ్రతయైనందున భోగముస్త్రీ వద్దని చెప్పినప్పటికిని నీభార్య మీయిద్దఱకు శుశ్రూష చేయుచుండెను.

శ్లో॥ ఏవంశుశ్రూషయంత్యాహి భర్తారంవేశ్యయాసహ ॥
జగామసుమహాన్కాలో దుఃఖితాయామహీతలే ॥

తా॥ ఈప్రకారము వేశ్యతో గూడియున్న పెనిమిటికి శుశ్రూషఁజేయుచు దుఃఖించుచు నిట్లు చాలకాలము వెళ్ళఁబుచ్చెను.

శ్లో॥ అపరస్మిన్దినేభర్తా మాహిష్యంమూలకాన్వితం ।
అభక్షయచ్ఛూద్రధర్మా న్నిష్పావాంస్తిలమిశ్రితాన్ ।
తదపథ్యమశిత్వాతు వమంశ్చైవవిరేచయత్ ॥ ౭౭

తా॥ మఱియొకదినమునందు పెనిమిటివగు నీవు శూద్రధర్మమునవలంబించి గేదెపెరుగు, ముల్లంగిగుంపలు, నువ్వులు కలిసిన అనుములు మొదలగువానిని భక్షించితివి. అపథ్యపదార్థములను భక్షించుటచే జీర్ణింపక డోకులు విరేచనములాయెను.

శ్లో॥ అపథ్యాద్దారుణోరోగో వ్యజాయతభగందరః ।
సదహ్యమానోరోగేణ దివారాత్రింతుభూరిశః ॥ ౭౮

తా॥ అపథ్యదోషమువలన మూత్రస్థానమందు మిక్కిలి బాధకరమైన భగందరమనెడు రోగము సంభవింపఁగా నారోగముచే రాత్రింబవళ్ళు బాధపడుచుండెను.

శ్లో॥ యావదాస్తే గృహేవిత్తం తావద్వేశ్యాచ సంస్థితా ।
గృహీత్వాతస్య సావిత్తం పశ్చాన్నైవా న మందిరే॥ ౭౯

తా॥ ఆ బ్రాహ్మణుని గృహమునందు యెంతవఱకు ధనముండెనో అంతవఱకు భోగముచిన్నది యుండి ఆయనవద్దనుండు ధనమువంతయు సంగ్రహించి దరిద్రుఁడైన పిమ్మట నాబ్రాహ్మణునివద్దనుండక వెళ్ళిపోయెను.

శ్లో॥ అన్యస్య పార్శ్వమాసాద్య గతాఘోరాసునిష్ఫలా ।
తత స్సుదీనవచనో వ్యాధిబాధాసుపీడితః ॥
ఉక్తవాన్సమున్వీక్ష్యాం రుజావ్యాకులమానసః।

తా॥ ఆభోగము స్త్రీ యీ బ్రాహ్మణునివద్ద ధనము నశింపఁగానే యెంతమాత్రము దయలేనిదై మఱియొక పురుషు నాశ్రయించియుండెను. అనంతరము బ్రాహ్మణుఁడు రోగబాధచే పీడింపబడుచు స్వస్థతలేని మనస్సుగలవాఁడగుచు యేడ్చుచు మిక్కిలి దీనవాక్యములను భార్యతో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ పరిపాలయమాం దేవి వేశ్యాసక్తం సునిష్ఠురం ।
నమయోపకృతంకించి త్త్వయిసుందరిపాపినా ॥

తా॥ ఓపాతివ్రత్యే! వేశ్యాస్త్రీలయందు ఆసక్తిగలవాఁడను, దుర్మార్గుఁడనగు నన్ను రక్షింపుము. ఓ సౌందర్యవతీ! నీవు నాకు అనేకవిధములుగా శుశ్రూషఁ జేసినను విశ్వాసముంచక పాపాత్ముఁడనై యుపకారమేమియు జేయనైతిని.

శ్లో॥ కోభార్యాంప్రణతాంపాపో నానుమన్యేతగర్వితః ।
సషండో భవితాభద్రే దశజన్మసుపంచసు ॥

తా॥ ఓ పాతివ్రత్యే! పాపాత్ముఁడగు నెవ్వఁడు భార్య భక్తి శ్రద్ధలతో శుశ్రూషఁ జేయుచున్నను దూషించుచు నవమానముజేయునో అట్టివాఁడు పదిహేను జన్మములపర్యంతము నపుంసకుఁడై పుట్టుచుండును.

శ్లో॥ దివారాత్రిం మహాభాగే నిందితస్సాధుభిర్జనైః ॥ ౫౦
పాపయోనిమవాప్స్యామి త్వాంసాధ్వీమవమన్యవై ॥

తా॥ ఓ పూజ్యురాలా! సత్పురుషులచే నెల్లప్పుడు నేను దూషింపబడితిని. పాపాత్ముఁడ నగుటవలనను, పతివ్రతవగు నిన్ను నవమానము జేయుటవలనను నేను హీనజన్మము నెత్తవలసివచ్చెను.

శ్లో॥ అహంక్రోధేనదగ్ధోస్మి తవానునయజేనవై ।
ఏవంబ్రువాణంభర్తారం కృతాంజలిపుటాబ్రవీత్ ॥

తా॥ ఓచిన్నదానా! నీవు నాకు ననేకభంగుల పరిచర్యజేసినను సంతోషింపక నిన్ను తిరస్కారము జేసినందువలన నీకు గలిగిన కోపాగ్నిచే నే దహింపఁబడితిని. అని దీనోక్తులుపలుకుచున్న పెనిమిటినిజూచి యాచిన్నది కృతాంజలియై యిట్లు పలికెను.

శ్లో॥ నదైన్యంభవతాకార్యం సవ్రీడా కాంతమాం ప్రతి ॥
నచాపిత్వయమేక్రోధో యేనదగ్ధేతి వక్ష్యతి ॥

తా॥ ఓ ప్రాణనాథా! నీవు దీనవచనములను పల్కగూడదు. నన్ను గురించి సిగ్గుపడగూడదు. నా క్రోధముచే దహింపబడుచున్నానని మీరు పల్కితిరి. అట్టి కోపమేమియు నాకు మీయందు లేదు.

శ్లో॥ పురాకృతానిపాపాని దుఃఖానీహ భవంతిహి ॥ ౫౩
తానియాక్షమతేనారీ పురుషోవాసఉత్తమః ॥

తా॥ పూర్వమందు చేసికొనఁబడిన పాపములే దుఃఖములను గలిగించుచున్నవి. కాన అట్టి దుఃఖములను యే పతివ్రతాశిరోమణిగాని, ఏ పురుషుఁడుగాని సహించుచున్నారో వారే యుత్తములు.

శ్లో॥ యన్మయాపాపయాపాపం కృతంవై పూర్వజన్మని ॥
తద్భుజంత్యానమేదుఃఖం నవిషాదఃకథంచన ।
ఇత్యేవముక్త్వాభర్తారం సాసుభ్రూస్తంచ పాలయేత్ ॥ ౫౫

తా॥ ఓ స్వామీ ! పాపాత్మురాలనగు నేను పూర్వజన్మంబున చేసికొనఁబడిన పాపముయొక్క ఫలము ననుభవించుటవలన నేవిధముగానయినను దుఃఖముగాని, విచారముగాని లేదు. ఈ ప్రకార మా చిన్నది పెనిమిటితో బలికి ఆ పెనిమిటిని సంరక్షించుచుండెను.

శ్లో॥ ఆనీయ జనకాద్విత్తం బంధుభ్యో వరవర్ణినీ ।
క్షీరోదవాసినందేవం భర్తారంచైవచింతయత్ ॥ ౫౬

తా॥ ఆ చిన్నది తన తండ్రివద్దనుండియు, బంధువులవద్దనుండియు ధనమును దెచ్చి పెనిమిటిని పోషించుచు తన పెనిమిటిని పాలసముద్రమునందు శయనించి యుండు నారాయణమూర్తినిగా జూచుచుండెను.

శ్లో॥ శోధయంతీదివారాత్రౌ పురీషంమూత్రమేవచ ।
నఖేనకర్షతీభర్తుః కృమీన్కష్టాచ్ఛనైశ్శనైః ॥ ౫౭

తా॥ రాత్రింబవళ్లును పెనిమిటియొక్క మూత్ర పురీషములను దీసివేసివేసి బాగుపఱచుచు కురుపులయందు కలుగుచుండెడి పురుగులను గోళ్ళతో మెల్లమెల్లగా నతి కష్టముతో తీసివేసి సంరక్షణ చేయుచుండెను.

శ్లో॥ నసాప్స్వపితి రాత్రౌతు నదివా వరవర్ణినీ ।
భర్తుర్దుఃఖేనసంతప్తా దుఃఖితేద మవోచత । ౫౮

తా॥ ఆచిన్నది రాత్రిగాని, పగలుగాని నిద్రించుటలేదు. పెనిమిటికి సంభవించిన దుఃఖముచే తాను దుఃఖపడుచు నిట్లు పలుకుచున్నది.

శ్లో॥ దేవాశ్చ సాంతుభర్తారం పితరోయేచవిశ్రుతా । ౫౯
కుర్వంతు రోగహీనంమే భర్తారంగతకల్మషమ్ ॥

తా॥ దేవతలను, ప్రసిద్ధిజెందియున్న పితృదేవతలు నా పెనిమిటిని రక్షింతురుగాక. నా పెనిమిటిని రోగములేనివానిగను, పాపరహితునిగాను జేయుదురుగాక.

శ్లో॥ చండికాయై ప్రదాస్యామి రక్తమాంససముద్భవం । ౬౦
సుప్యాన్నం మాహిషోపేతం భర్తురారోగ్యహేతవే ॥

తా॥ నా పెనిమిటి దేహమునందారోగ్యగా నుండుటకొరకు రక్తము మాంసము నెయి పెరుగు మొదలగు పదార్థములతో గూడిన యన్నమును దుర్గాదేవికి సమర్పించెదను.

శ్లో॥ మోదకాన్ కారయిష్యామి విఘ్నేశాయమహాత్మనే ।
మందవారేకరిష్యామి చోపవాసాన్ దశైవతు ॥ ౬౧

తా॥ మహానుభావుండైన విఘ్నేశ్వరును కుడుములను నివేదనము జేసెదను. పది శనివారములయందు నుపవాసము చేసెదను.

శ్లో॥ నోపభుంజామిమధురం నోపభుంజామివై ఘృతం ।
తైలాభ్యంగవిహీనాహం స్థాస్యేనైవాత్ర సంశయః ॥ ౬౨

తా॥ ఆ యుపవాసమునందు మధురపదార్థముగాని, నెయ్యి మొదలగు నే పదార్థముల ననుభవింపక శుష్కోపవాసము జేసెదను. మఱియు అభ్యంగనము కేశాలంకారములను జేయకుందును ఇందువిషయమై యేమియు సందేహములేదు. అని దీక్షవహించియుండెను.

శ్లో॥ జీవతాంరోగహీనోయం భర్తామేశరదాంశతం ।
ఏవంసావ్యాహరద్దేవీ వాసరేవాసరేగతే ॥
తదాచాగాన్మునిఃకశ్చిన్మహాత్మా దేవలాహ్వయః ।
వైశాఖమాసిధర్మాత్మాసాయాహ్నే తస్యావైగృహమ్॥ ౬౪

తా॥ నా [illegible] మిటి రోగములేనివాడై నూఱుసంవత్సరముల పర్యంతము జీవింపవలయును. అని యాచిన్నది దీక్షవహించి దేవతాప్రార్థన జేయుచుండగా కొంతకాలముగడచినపిమ్మట నప్పుడు మహానుభావుండును, ధర్మస్వభావుండును దేవలుడను పేరుగల యొక మునీశ్వరుడు వైశాఖమాసములో సాయంకాలమునందు ఆమె గృహమునకు వచ్చెను.

శ్లో॥ తదావై భార్యయాచోక్తం భిషగ్వైగృహమాగతః ॥
తేనవైరోగహానిస్స్యాత్తస్యాతిథ్యం కరోమ్యహమ్ ॥ ౬౫

తా॥ బ్రాహ్మణునకు నతిథిపూజ జేసినయెడల రోగముమానును- అనుదుద్దేశ్యమున భార్య పిలువఁగా వైద్యుండగు ఆమునీశ్వరుఁడు గృహములోనికి వెళ్ళెన.

శ్లో॥ జ్ఞాత్వా త్వాంధర్మవిముఖం భిషగ్వ్యాజేన వంచితః ।
పాదావనేజనంకృత్వా తజ్జలంమూర్ధ్నిసా క్షిపత్ ॥ ౬౬

తా॥ నీ వెప్పుడుధర్మము జేయ నిష్టపడవుగాన దానిని దెలిసికొని ఆమునీశ్వరుని గృహములోనికి పిలిచి పీఁటమీఁద కూర్చుండఁబెట్టి పాదప్రక్షాళనజేసి యాజలములను పెనిమిటిశిరస్సున జల్లెను.

శ్లో॥ పానకంచదదౌతస్మై ఘర్మార్తాయమహాత్మనే ।
త్వయానుమోదితాసాయం ఘర్మతాపనివారకమ్ ॥ ౬౭

తా॥ మహానుభావుఁడును, ఎండ వేడిమిచే పీడింపఁబడిన యామునీశ్వరునకు గ్రీష్మ తాపమును బోఁగొట్టునట్టి పానకమును నీచే యనుజ్ఞగొని సాయంకాలమందు ఆచిన్నది యిచ్చెను.

శ్లో॥ సప్రాతరుదితేసూర్యే మునిః ప్రాయాద్యథాగతః ।
అథచాల్పేనకాలేన సన్నిపాతో భవత్తవ ॥ ౬౮

తా॥ తరువాత నాబ్రాహ్మణుఁడు ప్రాతఃకాలంబున లేచి యింటికివెళ్ళెను. ఆటుతర్వాత కొద్దికాలములోనే నీకు సంధివ్యాధి కలిగెను.

శ్లో॥ త్రికూట నీయమానాయాం భర్తాంగులిమఖండయత్ ।
ఉభయోర్దంతయోశ్శ్లేష్మ సహసాసమవర్ధత ॥ ౬౯

తా॥ ఆరోగ్యనివారణముకొఱకు గరళమును నోటిలో నుంచబోగా యామెయొక్క వ్రేలును పెనిమిటివగు నీవుకొరికితివి, రెండుదంతములమధ్యను శ్లేష్మము శీఘ్రముగా పెరుగుచుండెను,

శ్లో॥ తత్ఖండమంగుళింప్రక్షిప్తంభర్తుస్సకోమలం ।
ఖండయిత్వాంగుళింభర్తా పంచత్వమగమత్తదా ॥ ౭౦

తా॥ అప్పుడు తనవ్రేలిని పెనిమిటి కొఱకగా నామె పెనిమిటినోటిలోనున్న తునకను తనవేళ్ళతో బయటికితీసెను. ఇట్లు భార్యయొక్క ఆవ్రేలిని కొఱికి వెంటనే పెనిమిటి మృతినొందెను.

శ్లో॥ శయ్యాయాంసుమనోజ్ఞాయాం స్మరంస్తాంపుంశ్చలీంశుభాం। మృతంవిజ్ఞాయభర్తారం భార్యాకాంతిమతీతవ ॥ విక్రీత్వాచాపివలయం

గృహీత్వాచేంధనంబహు । చక్రేచితింతేనసాక్షీ మధ్యే కృత్వా
పతింతదా ॥ అవగుహ్యాభుజాభ్యాంచ పాదౌచాశ్లిష్యపాదయోః ॥
ముఖేముఖంవినిక్షిప్య హృదయేతథా ॥ జఘనేజఘనం దేవివహ్నౌత్మానం
సన్నివేశ్యచ । దాహయామాసకల్యాణీ భర్తృదేహంసుజాన్వితమ్॥
ఆత్మనాసహకల్యాణీ జ్వలితే జాతవేదసి ॥ ౨౪

తా॥ మనోహరమైన శయ్యయందు పరుండి మొదట నుంచుకొనిన భోగము దానిని తలంచికొనుచు నీవు ప్రాణములను విడువంగా భార్యయగు కాంతిమతి తెని మిటివగు నిన్ను మృతినొందినవానింగా తెలిసికొని తనచేతియందున్న కడియము నమ్మివేసి చాలాకట్టెలనుకొని కాష్ఠమును చేర్పించి దానిమధ్యను పెనిమిటివగు నిన్ను పరుండంబెట్టి నీభుజములతో భుజములు, పాదములతో పాదములు, ముఖముతో ముఖము, హృదయముతో హృదయము, కటిప్రదేశముతో కటిప్రదేశము కలసి కొనునట్లుగా నీశరీరముపైని మంగళప్రదురాలగు నా కాంతిమతి తనశరీరము నుంచి మండుచున్నయగ్నిహోత్రములో తనశరీరముతోగూడా రోగముచే పీడింపంబడి మృతిజెందిన పెనిమిటివగు నీశరీరమును దహింపజేసెను.

శ్లో॥ విముచ్యదేహం సహసా జగామ పతిం సమాలింగ్య మురారి
లోకం । పానీయ దానేన చమాధవేస్మిం న్పాదావనే జా దపి
యోగి గమ్యమ్ ॥ ౨౫

తా॥ నీ భార్యయగు కాంతిమతి నీ శరీరమువంటు తన శరీరమునుగూడ జేర్చి దహింప జేవికొనుటవలనను, వైశాఖమాసములో మంచితీర్థమును దానము జేయుటచేతను, ఆబ్రాహ్మణుని పాదప్రక్షాళన జేయుటవలనను యోగీశ్వరులచే పొందందగిన విష్ణులోకమును బొందెను.

శ్లో॥ త్వమంతకాలే గణికావిచింతయా దేహంత్యక్త్వాసక్తసమస్త
కిల్బిషః । జన్మవ్యాధం ప్రాప్తవాన్ ఘోరరూపం హింసా
సక్తస్సర్వదో ద్వేగకారి ॥ ౨౬

తా॥ నీవు మరణకాలంబున భోగముదానిని తలంచుచు ప్రాణములను విడుటచే సమస్తపాపములను బొందినవాడవై శరీరము చాలించి క్రూరమగు కిరాతజన్మము నొంది ప్రాణులను వధించుచు నెల్లప్పుడు దుర్మార్గుండవుగా నుంటివి.

శ్లో॥ దత్త్వాత్వయా పానకస్యాపి దానే మాసేమజ్ఞా హ్యాస్మిన్వేమాస
వర్యే । వ్యాధోజాత స్తేనజాతా సుబుద్ధి ర్ధర్మాన్ ప్రష్టుం
సర్వసౌఖ్యైకహేతూన్ ॥ ౨౭

తా॥ అన్నిమాసములలో శ్రేష్ఠమైన వైశాఖమాసములో నీభార్య పానకము నిచ్చుచుండఁగా నవుజ్ఞనిచ్చితివిగాన యాపుణ్యవశముచే నీవు కిరాతజన్మ మెత్తినను సమస్త సౌఖ్యములనొసఁగునట్టి ధర్మములను దేలిసికొనవలయునని నెడుబుద్ధి కలిగినది.

శ్లో॥ ధృతంమూర్ధ్నా పాదశౌచావశిష్టం జలం మునే స్సర్వపాపహారి । తేనేయం తే సంగతి ర్మే వనేస్మి న్యయా భూయా త్సంపద స్సంతతి శ్చ ॥ ౭౮

తా॥ పాపములను బోఁగొట్టునట్టి ఆమునీశ్వరుని పాదప్రక్షాళనముజేసిన యుదకమును నీశిరస్సునధరించుటచే నీ కీవనమందు నాతో సహవాసముకలిగెను. మరియు సంపత్తులు సంతతులు వృద్ధిబొందెనియున్నవి.

శ్లో॥ ఇత్యేతత్సర్వమాఖ్యాతం పూర్వజన్మని యత్కృతం ।
కర్మపుణ్యం పాపకంచ దృష్టం దివ్యేనచక్షుషా ॥ ౭౯

తా॥ ఓ కిరాతుఁడా! ఈప్రకారముగా నీవు పూర్వజన్మమునందు జేయఁబడిన పుణ్యకర్మముగాని, పాపకర్మముగాని దివ్యదృష్టిచే జూచి నీపూర్వజన్మమునందు జరుగబడిన వృత్తాంతమునంతయు జెప్పితిని.

శ్లో॥ గోప్యంవా తే ప్రవక్ష్యామి యద్భవాంచ్ఛ్రోతుమిచ్ఛతి ।
జాతా తేచిత్తశుద్ధిర్వై స్వ స్తిభూయా న్మహామతే ॥ ౮౦

తా॥ ఓ కిరాతుఁడా! రహస్యముగానుండిన యేధర్మమునైనను నీవు వినవలయునని కోరిగానుండినయెడల చెప్పెద నడుగుము. మిక్కిలి బుద్ధిగలవాఁడా! నీకు చిత్తశుద్ధి కలిగినది. నీకుశుభమగుగాక.

నారదంబరీషసంవాదే కిరాత రహస్యధర్మంనామ అష్టాదశో ధ్యాయ స్సమాప్తః

అథైకోనవింశోఽధ్యాయః.

వ్యాధః॥ శ్లో॥ విష్ణుముద్దిశ్యకర్తవ్యా ధర్మాభాగవతాశ్శుభాః।
తత్రాపిమాధవీయశ్చ ఇత్యుక్తంతుత్వయాపురా॥

తా॥ కిరాతుఁడు చెప్పుచున్నాఁడు. ఓ బ్రాహ్మణుఁడా! విష్ణుని గుఱించి జేయఁదగిన ధర్మములను జెప్పుచు వానిలో శ్రేష్ఠమైనవియు, భగవత్సంబంధమైనవియు, శుభముల నొసఁగునవియు నగు వైశాఖమాసధర్మములను ముఖ్యముగా జేయవలయునని చెప్పితివి.

శ్లో॥ సవిష్ణుఃకీదృశో బ్రహ్మన్కింవాతస్యహిలక్షణం ।
కింప్రమానంతస్యసద్భావే కైర్జ్ఞేయోభగవాన్విభుః ॥ ౧

తా॥ ఓ బ్రాహ్మణుడా! ఆ విష్ణుమూర్తి యెటువంటివాఁడు? ఆయన యొక్క లక్షణములేమిటి? ఆయన ఉన్నాఁడని చెప్పుటకు ప్రమాణమేమి? ఆ భగవంతుని యెటువంటివారు తెలిసికొనుచున్నారు?

శ్లో॥ కీదృశా వైష్ణవాధర్మాః కేనాసౌప్రీయతే హరిః ।
ఏతదాచక్ష్వమే బ్రహ్మన్ కింకరాయమహామతే ।

తా॥ విశేషబుద్ధిశాలివగు నో బ్రాహ్మణుఁడా! విష్ణుసంబంధములగు ధర్మము లేవి? ఏ ధర్మములచే విష్ణుమూర్తి సంతోషించును? దీనినంతయు మీకుశిష్యుఁడ నగు నాకు జెప్పవలయును.

శ్లో॥ ఇతిపృష్టస్తు వ్యాధేన పునఃప్రహసన్వై ద్విజః ।
ప్రణమ్య జగతామీశం నారాయణమనామయమ్ ।౮

తా॥ ఈ ప్రకారము కిరాతుఁడడుగఁగా నా బ్రాహ్మణుఁడు ప్రపంచమున కధిపతియు సర్వబాధారహితుఁడునగు విష్ణుమూర్తికి నమస్కరించి తిరిగి యిట్లు చెప్పుచున్నాఁడుః

శంకః శ్లో॥ శృణువ్యాధప్రవక్ష్యామి విష్ణురూపమకల్మషమ్ ।
యదచింత్యంవిరించాద్యై ర్మునిభిర్భావితాత్మభిః । ౯

తా॥ శంఖుఁడు చెప్పుచున్నాఁడు. ఓ కిరాతుఁడా! పాపరహితమైనదియు బ్రహ్మ మొదలగు దేవతలచేతను, మహానుభావులగు మునీశ్వరులచేతను విచారింప శక్యముగాని విష్ణుస్వరూపమును జెప్పెదను వినుము.

శ్లో। పూర్ణశక్తిః పూర్ణగుణో నిర్దోషసకలేశ్వరః ॥
నిర్గుణో నిష్కలోనంత సచ్చిదానందవిగ్రహః ॥ ౧౦

తా॥ విష్ణుమూర్తి సంపూర్ణమైనశక్తిగలవాఁడుః సంపూర్ణమైన గుణములుగల వాఁడు. దోషరహితుఁడు. సమస్తమునకు నధిపతి, గుణరహితుఁడు, నిమేషాది శూన్యుఁడు. పరిమితి లేనివాఁడు. సచ్చిదానందస్వరూపుఁడునై యుండెను.

శ్లో॥ యదేతమఖిలం విశ్వం చరాచరమనీదృశం ।
సాధీశంసాశ్రయంయచ్చ యద్వశంనియతంస్థితమ్। ౧౧

తా॥ సంచరించుచుండెడి మనుష్యాదులును, సంచరింపని పర్వతాదులునుగల ప్రపంచమేదిగలదో ఆ ప్రపంచమంతయు నెప్పుడీరీతిగానే యుండెను. మఱియు నీ ప్రపంచము అధిపతితో గూడినదియు నొకని యాధారము గలదియు నొకరిని యాశ్రయించియున్నదియు, నియతముగా నొకరి స్వాధీనములో యున్నదియునై యుండెను.

శ్లో॥ అథ తేలక్షణంవచ్మి బ్రహ్మణః పరమాత్మనః । ఉత్పత్తి స్థితిసంహారా హ్యావృత్తి ర్నియమస్తథా ॥ ప్రకాశో బంధ మోక్షౌచ వృత్తిర్యస్మాద్భవంత్యమూ । సవిష్ణుర్బ్రహ్మసంజ్ఞో సౌకవీనాం సమ్మతో విభుః॥ ౮

తా॥ పరమాత్ముండైన పరబ్రహ్మముయొక్క లక్షణములు చెప్పుచున్నాను ప్రపంచము ఉత్పత్తియు, నిలకడయు, సంహారమును, రాకపోకలును, నియంతృత్వము, ప్రకాశము, బంధము, మోక్షము మొదలగు వృత్తులెవరివలన జఱుగుచుండునో ప్రభువగు నట్టి విష్ణుమూర్తియే పరబ్రహ్మమని విద్వాంసుల యభిప్రాయమై యున్నది.

శ్లో॥ సాక్షాద్బ్రహ్మేతితం ప్రాహుఃపశ్చాద్బ్రహ్మాదికానపి ।
బ్రహ్మశబ్దం సోపపదం బ్రహ్మాదిషువిదోవిదుః । ౯

తా॥ యథార్థజ్ఞానము గలవారు నారాయణమూర్తినే ప్రత్యక్ష పరబ్రహ్మముగా తెలిసికొనుచున్నారు. చతుర్ముఖబ్రహ్మ మొదలగువారియందు కూడ బ్రహ్మశబ్దమును జెప్పుచుండిరిగాని వారియందుచెప్పఁబడిన బ్రహ్మశబ్దము రూఢియే గాని యౌగికముకాదు.

శ్లో॥ నాన్యేషాంబ్రహ్మతాక్వాపి తచ్ఛక్త్యేకాంతభాగినాం ।
తతేతచ్ఛాస్త్రగమ్యంహి జన్మాద్యస్యమహావిభోః ॥ ౧౦

తా॥ ఆ నారాయణమూర్తియొక్క శక్తిలో యేదో కొంచెమంశము వలన కలిగి చతుర్ముఖబ్రహ్మ మొదలగువారికి పరబ్రహ్మత్వమెట్లు సిద్ధించును. కాబట్టి "జన్మాద్యస్యయతః,, అను సూత్రమువలన నారాయణుండే సర్వభూతవ్యాపక పరబ్రహ్మమని వేదాంతశాస్త్రముచే నిర్ణయింపఁబడినది.

శ్లో॥ శాస్త్రంచ వేదాస్స్మృతయః పురాణంచైతదాత్మకం ।
ఇతిహాసః పాంచరాత్రం భారతంచమహామతే । ఏతైరేవమహావిష్ణు
ర్జ్ఞేయోనాన్యైఃకథంచన నావేదవిదముం విష్ణుః మనుతేచనరః
క్వచిత్ । ౧౩

తా॥ మంచిజ్ఞానముగలవాఁడా! శాస్త్రములు, వేదములు, స్మృతులు పురాణములు, ఇతిహాసములు, పాంచరాత్రాద్యాగమములు, భారతము యీ మొదలగువానిచేతనే ఆ విష్ణుమూర్తిని తెలిసికొనవలయునుగాని మఱియొకదానిచే తెలియబడఁడు. కాబట్టి వేదవేత్తకాని పురుషుఁడెన్నటికిని ఆ విష్ణుమూర్తిని తెలిసికొనఁడు.

శ్లో॥ నేంద్రియైర్నానుమానైశ్చ నతర్కైశ్శక్యతేవిభుం ।
జ్ఞాతుం నారాయణందేవం వేదవేద్యంసనాతనమ్ ॥ ౧౪

తా॥ ప్రభువును, ప్రకాశించువాఁడును, వేదములచే తెలియఁదగినవాఁడును, పురాణపురుషుఁడునగు నారాయణమూర్తిని తెలిసికొనుటకు శ్రోత్రాదీంద్రియములుగాని, ప్రత్యక్షాది ప్రమాణములుగాని, తర్కాదియుక్తులుగాని సమర్థమైనవిగావు.

శ్లో॥ అస్యైవజన్మకర్మాణి గుణాన్ జ్ఞాత్వాయథామతి
ముచ్యంతే జీవసంఘాశ్చ సదాతద్వశవర్తినః ॥ ౧౫

తా॥ జీవసమూహములు ఆ భగవంతుని యవతారాదులను కృత్యములను గుణములను తనబుద్ధికి తెలిసినకొలఁది యెఱిఁగినయెడల యెల్లప్పుడు ఆయన సన్నిధానమందుండి ముక్తిని బొందుచున్నవి.

శ్లో॥ క్రమాద్విష్ణోశ్చమాహాత్మ్యం యథాసాతిశయంభవేత్ ।
ఏకైకస్మిన్ స్థితాశక్తి ర్దేవర్షిపితృమాతృకైః ॥ ౧౬

తా॥ అధికముగా నుండునట్టి విష్ణుచరిత్రమును క్రమముగా తనకు తెలిసిన కొలది యెఱుంగవలయును. ఈయన సర్వశక్తియుతుఁడు. ఇతరులగు దేవతలు మునీశ్వరులు పితృదేవతలు మొదలగువారు ఒక్కొక్కశక్తినే గలిగియున్నారు.

శ్లో॥ ప్రత్యక్షేణాగమేనాపి తథైవానుమయాదపి ।
ఆదానరో త్తమంవింద్యా ద్బలేజ్ఞానేసుఖేతథా ॥ ౧౭

తా॥ బలము, జ్ఞానము, సుఖము మొదలగునవి గలుగుటచే ప్రత్యక్షము, ఆగమము, అనుమానము మొదలగు ప్రమాణములచే ప్రాణులన్నింటిలో మనుష్యుని అధికునిగా తెలిసికొనవలయును.

శ్లో॥ తస్మాద్మూభపంశతగుణం విద్యాత్ జ్ఞానాదిభిర్భువి ।
భూపాన్మనుష్యగంధర్వా న్విద్యాచ్ఛతగుణాధికాన్ ౧౮

తా॥ ఆ మనుష్యునికంటె జ్ఞానము మొదలగువానితో గూడిత రాజు నధికునిగా జెప్పిరి. వానికంటె మనుష్యగంధర్వులను నూఱురెట్లు అధికులనుగా జెప్పిరి.

శ్లో॥ తత్త్వాభిమానినో తేనాం స్త్రీభ్యోవిద్యాచ్ఛతాధికాన్
తత్త్వాభిమానిదేవేభ్య స్సప్తైనబుషయ స్తదా ౧౯

తా॥ ఆ మనుష్యగంధర్వులకంటె తత్త్వజ్ఞానముగల దేవతలను నూఱురెట్లు అధికులనుగా జెప్పిరి. వేదాంతజ్ఞానముగల దేవతలకంటె సప్తమునులను నూఱురెట్లు అధికులనుగా దెలిసికొనవలయును.

శ్లో॥ సప్తర్షిభ్యోవర్గోహ్యాగ్ని రగ్నేసూర్యాదయ స్తథా ।
సూర్యాద్గురుర్గురోః ప్రాణః ప్రాణాదింద్రోమహాబలః॥ ౨౦

తా॥ సమస్తఋషీశ్వరులకంటె అగ్నిహోతృఁడును, అగ్నిహోతృనికంటె సూర్యుఁడును, సూర్యునికంటె గురువును, గురువుకంటె ప్రాణము, ప్రాణముకంటె ఇంద్రుఁడును మిక్కిలి బలముగలవారుగా జెప్పఁబడిరి.

శ్లో॥ ఇంద్రాచ్చగిరిజాదేవీ దేవ్యాశ్శంభు ర్జగద్గురుః । ౨౧
శంభోర్బుద్ధిర్మహాదేవీ బుద్ధేఃప్రాణోబలాత్మకః ॥

తా॥ ఇంద్రునికంటె పార్వతీదేవియు, పార్వతీదేవికంటె జగద్గురువగుసాంబమూర్తియు, ఆయనకంటె మిక్కిలి ప్రకాశించుచుండెడి బుద్ధియు, ఆ బుద్ధికంటె ప్రాణము నధికశక్తులు కలవిగా జెప్పబడినవి.

శ్లో॥ నప్రాణాత్పరమంకించి త్ప్రాణేసర్వం ప్రతిష్ఠితం ।
ప్రాణాజ్జాతమిదంవిశ్వం ప్రాణాత్మకమిదంజగత్ ॥ ౨౨

తా॥ ప్రాణముకంటె నధికమైనదేదియును లేదు. సమస్తము ప్రాణమునందే యున్నది. ఈ ప్రపంచమంతయు ప్రాణమువలననే కలిగినది. ఈ ప్రపంచము ప్రాణయుక్తమై యున్నది.

శ్లో॥ ప్రాణేప్రోతమిదంసర్వం ప్రాణాదేవహిచేష్టతే ।
సర్వాధారమిమం ప్రాహుస్సూత్రం నీలాంబుదప్రభమ ॥ ౨౩

తా॥ ఈ ప్రపంచమంతయు ప్రాణమునందే కూర్చఁబడినది. ప్రాణము వలననే వ్యాపారమును జేయుచున్నది. కాఁబట్టి నిలమేఘముతో సమానకాంతిగల యా నారాయణమూర్తిని సర్వమునకాధారమగు దానిమునుగాలనే ప్రపంచమున కంతయు నాధారమైనవానిగా జెప్పియున్నారు.

శ్లో॥ లక్ష్మీకటాక్షమాత్రేణ ప్రాణస్యాస్యస్థిదిర్భవేత్ ॥

తా॥ లక్ష్మీదేవికి పెనిమిటియగు నారాయణమూర్తి యనుగ్రహముచేత ప్రాణము నిలచియుండును.

వ్యాఘ్రః॥శ్లో॥ సాలక్ష్మీస్తేనదేవస్య కృపాలేశైకభాజినీ ॥
సవిష్ణుః పరమంకించి న్నసమోవాకథంచన ।
కథంజీవేషుయాప్రాణ సూత్రనామాధికోభవత్ ॥ ౨౪

తా॥ ఆ లక్ష్మీదేవి దేవదేవుండగు విష్ణుమూర్తియొక్క దయలో కొంచెము దయను బొందినదియేగనా, అనఁగా విష్ణుమూర్తియొక్క దయకు పాత్రురాలు. విష్ణుమూర్తికంటె నధికమైనవాఁడును, సమానుఁడునుఁ లేదు. ఈ జీవులయందు వ్యాపించియున్న ప్రాణము మాత్రమునలననే యేరీతిగా నధికమైయున్నది.

శ్లో॥ విష్ణయోవాకథంవ్యాస్య ప్రాణాధిక్యేకథంవిభో ।
పతదాచక్ష్వమేబ్రహ్మన్ కథం ప్రాణాద్విభుఃపరః ॥ ౨౬

తా॥ ఓ స్వామీ ! ఈ విష్ణుమూర్తికి ప్రాణములకంటె నధికుఁడని నిర్ణయించబడుచున్నదో, లేక విష్ణుకంటె ప్రాణము అధికమైనదిగా నిర్ణయింపఁబడినదో ఓ బ్రాహ్మణుడా ! దీనినంతయు నాకుఁజెప్పుము.

శంఖః॥శ్లో॥ శృణువ్యాధప్రవక్ష్యామి యత్పృష్టం నిర్ణయంత్వయా
ప్రాణాధిక్యంసముద్దిశ్య జీవైశ్శబ్దసకలైరపి॥ ౨౭

తా॥ ఓ కిరాతుఁడా ! నీవు దేనినిగురించి ప్రశ్నఁజేసితివో అట్టినిర్ణయము సమస్తజీవులచే విచారింపఁబడియున్నది కాఁబట్టి అట్టి ప్రాణాధిక్యతను గురించి చెప్పుచున్నాను వినుము.

శ్లో॥ పురానారాయణోదేవః సర్వస్రష్టాసనాతనః ।
స్రష్ట్వాబ్రహ్మాదికాన్దేవా నిదంప్రాహజనార్దనః ౨౮

తా। పురాణపురుషుఁడగు నారాయణమూర్తి బ్రహ్మాండమును సృజించుచు బ్రహ్మ మొదలగు దేవతలను సృజియించి ఆ విష్ణుమూర్తి గారితో నిట్లు పలికెను.

శ్లో॥ సామ్రాజ్యేహంస్థాపయేయం బ్రహ్మాణంవఃపతింప్రభుం। యో యుష్మాస్వధికో దేవో యౌవరాజ్యేసురేశ్వరాః ॥ తంస్థాపయత శీలాఢ్యం శౌర్యౌదార్యగుణాన్వితం । ఇత్యుక్త్వావిభువాదేవా స్సర్వేశక్రపురోగమాః॥ ఏవంవివది రేన్యోన్య మ్మహంభూయామహంత్వితి॥ ౩౦

తా॥ ఓ దేవతలారా ! మీయొక్క దేవతా సామ్రాజ్యమునకు బ్రహ్మదేవు నధిపతిని జేయుచున్నాను. కావున మీలో మంచి స్వభావము, శౌర్యము ఔదార్యము మొదలగు సుగుణము లెవనియందుండునో వానికి యువరాజత్వమిచ్చెద. నట్టివానిని దెల్పుమనఁగా నిందుఁడు మొదలగు సమస్తదేవతలును నేను అధికుఁడను నేనధికుఁడనని యొకరితో నొకరు పోట్లాడుకొనిరి.

శ్లో॥ సర్వేవివదమానాశ్చ సూర్యంకేచిత్పరంవిదుః ।
శుక్రంచిత్పరంకామం కేచిత్త్వాహ్నింతుతస్థిరే ।
తేనిర్ణయమపశ్యంతః ప్రష్టుంనారాయణంయయుః ౩౨

తా॥ ఈ ప్రకారము వారుపోట్లాడుకొనుచు కొందరు సూర్యుడధికుడనియు కొందఱు దేవేంద్రుఁడధికుడనియు చెప్పిరి. మఱికొందరు యూరకుండిరి, ఇట్లు ఆ దేవతలు తమలో నెవరధికులో నిర్ణయించుకొనలేక విష్ణుమూర్తి యొద్దకు వెళ్ళిరి.

శ్లో॥ నమస్కృత్యపురఃప్రాహు స్సర్వేప్రాంజలయోమరాః ॥ విచారితం మహావిష్ణో సర్వైరస్మాభిరంజసా । అస్మాసుదేవమధికం నైవవిద్మఃకథంచన।త్వమేవనిర్ణయంబ్రూహి దేవాస్సంశయినోవయమ్॥

తా॥ సమస్తమైనదేవతలు తిరిగి విష్ణుమూర్తి యొద్దకు వెళ్ళి దోసిలిపట్టినమస్కా

రముచేసి యిట్లు పలుకుచున్నారు. ఓ విష్ణుమూర్తీ! మేమందరము మీరుచెప్పగా శీఘ్రముగా నాలోచించితిమిగాని మాలో నెవరధికులో తెలిసికొనజాలమైతిమి. ఈ దేవతలందరు సందేహముగలవారలై యుండిరిగాన నీవే నిర్ణయింపుము.

శ్లో॥ ఇతిపృష్టామరైస్సర్వైః ప్రహసన్నిదమబ్రవీత్ ॥

తా॥ ఈప్రకారము దేవతలందరడుగగా నా విష్ణుమూర్తి చిరునవ్వుగలవాడై యిట్లు పలుకుచున్నాడు.

శ్లో॥ దేహాద్యస్మాద్బహిర్యాతే రాజా ద్యస్మిల్లన్నప్రాప్తిమతిహ్యాయమ్ ॥
ప్రతివ్యత్రిప్రవిష్టేతు యస్మిన్నైవ్యాహ్యుత్థితో భవేత్ ।
నదేవోహ్యధికోన్యూనం నాపరస్తుకథంచన॥ 36

తా॥ ఈ స్థూలదేహము జాగ్రదవస్థ గలిగియుండునప్పు డీ దేహమునుండి యే దేవత బయటికివచ్చిన చేతనములేనిదియై యీ దేహము పడిపోవునో తిరిగి యే దేవత యీ శరీరమునందు ప్రవేశించిన చేతనముగలదియై వ్యాపారముజేయునో ఆదేవతయే అధికమైనవాడు. మఱియొక దేవత అధికమైనది కాదు,

శ్లో॥ ఇత్యుక్తాస్తేతతస్సర్వే తథాస్త్విత్యవచోబ్రువన్
నిశ్చక్రామజయంతాహ్వః పాదాత్పూర్వం సురేశ్వరః॥ 37

తా॥ ఇట్లు దేవతలందరితోడను విష్ణుమూర్తి పలుకగా వారు అలాగేనని యొప్పుకొనిరి. అనంతరము జయంతుడను దేవశ్రేష్ఠుడు పాదములను విడచి బయటికివచ్చెను.

శ్లో॥ తదాపంగుమముంప్రాహు ర్న దేహఃపతితస్తదా ।
శృణ్వన్పిబన్వదన్జిఘ్రన్ పశ్యన్నాస్తేచలన్నపి॥ 38

తా॥ పాదములు పాదేంద్రియరహితములగుటవలన కుంటివాడైయుండెనుగాని శరీరము పడిపోక వినుట, త్రాగుట, మాటలాడుట, వాసనజూచుట చూచుట కదలుట మొదలగు వ్యాపారములను జేయుచుండెను.

శ్లో॥ పశ్చాద్గుహ్యాద్వినిష్క్రాంతో దక్షోనామప్రజాపతిః॥
తదాషండమముంప్రాహు ర్న దేహఃపతితస్తదా॥
శృణ్వన్పిబన్వదన్జిఘ్రన్ పశ్యన్నాస్తేచలన్నపి ॥

తా॥ అనంతరము మర్మస్థానములనుండి దక్షుఁడను బ్రహ్మ బయలువెడలగా నపుంసకుఁడాయెనుగాని శరీరము పడిపోలేదు. వినుట మొదలగు సమస్తవ్యాపారములను జేయుచునేయుండెను. (వెనుకటి శ్లోకములో ఆ వ్యాపారములన్నియు చెప్పఁబడెనుగాన యీ శ్లోకములో విభజన జెప్పక "మొదలగు,, అనే పదము ప్రయోగింపఁబడెను. ఇకముందు శ్లోకములన్నింటిలో నీ రీతిగానే జెప్పఁబడును.

శ్లో॥ పశ్చాద్ధస్తాద్వినిష్క్రాంత ఇంద్రస్సర్వామరేశ్వరః ॥ హస్త
హీనమముం ప్రాహు ర్న దేహః పతితస్తదా । శృణ్వన్పిబన్వ
దన్ జిఘ్రన్ పశ్యన్నాస్తే చలన్నపి॥ ౪౧

తా॥ అనంతరము సమస్తదేవతలకు నధిపతియగు దేవేంద్రుఁడు హస్తములనుండి బయలువెడలిరాగా నింద్రియరహితమగుటచే చేతులవ్యాపారము లేక కుంటిచేయివాఁడువలెనే యుండెనుగాని దేహము పడనిదై యుండి వినుట మొదలగు సమస్తవ్యాపారములను జేయుచునేయుండెను.

శ్లో॥ లోచనాభ్యాం వినిష్క్రాంత సూర్యస్తేజస్వినాం వరః । తదా
కాణమముం ప్రాహు ర్న దేహః పతితస్తదా ॥ శృణ్వన్పి
బన్వదన్ జిఘ్రన్ పశ్యన్నాస్తే చలన్నపి॥ ౪౨

తా॥ అనంతరము ప్రకాశముగలవారలలో శ్రేష్ఠుఁడగు సూర్యుఁడు నేత్రములనుండి వెడలిరాగా నేత్రేంద్రియము లేక గ్రుడ్డివాఁడై యుండెనుగాని దేహము పడిపోలేదు. వినుట మొదలగు సమస్తవ్యాపారములను జేయుచునేయుండెను.

శ్లో॥ ఘ్రాణాత్పశ్చాద్వినిష్క్రాంతౌ నాసత్యౌ విశ్వభేషజౌ ।
అజిఘ్రాణమముం ప్రాహు ర్న దేహః పతితస్తదా ।
శృణ్వన్పిబన్వదన్ జిఘ్రన్ పశ్యన్నాస్తే చలన్నపి ॥ ౪౩

తా॥ అనంతరము దేవవైద్యులగు అశ్వినీదేవతలు నాసికమునుండి వెడలిరాగా ఘ్రాణేంద్రియము లేకపోవుటచే వాసన తెలియకుండెనుగాని వినుట మొదలగు సమస్త వ్యాపారములను జేయుచునేయుండెను.

శ్లో॥ శ్రోత్రాద్దిశో వినిష్క్రాంతా న దేహః పతితస్తదా ।
తతో ముం బధిరం ప్రాహు ర్న మృతేతి కథంచన ।
శృణ్వన్పిబన్వదన్ జిఘ్రన్ పశ్యన్నాస్తే చలన్నపి ॥ ౪౪

తా॥ చెవులనుండి దిక్కులు వెడలిపోగా శ్రోత్రేంద్రియము లేకపోవుటచే చెవిటివాడైయుండెనుగాని శరీరము పడిపోలేదు. వినుట మొదలగు సమస్తవ్యాపారములను జేయుచునేయుండెను.

శ్లో॥ వరుణోరసనాయాస్తు వినిష్క్రాంతస్తతఃపరం
తదారసజమేవాహు ర్న దేహఃపతితస్తదా ।
జీవన్చలన్నదన్నాసే తథాజానన్ శ్వసన్నపి

తా॥ అటుపిమ్మట వరుణుడు నాలుకనుండి వెడలిపోగా రుచే గుర్తెరుంగకుండెనుగాని శరీరము పడిపోలేదు. జీవించియు, కదలుచును, భక్షింపుచు నిట్టూర్పులు విడుచుచు గుర్తెరుంగుచునేయుండెను.

శ్లో॥ తతోవాచోవినిష్క్రాంతో వహ్ని ర్వాగీశ్వరోవిభుః
తదామూకమముంప్రాహు ర్న దేహఃపతితస్తదా ॥
జీవన్చలన్నదన్నాస్తి తదాజానన్ శ్వసన్నపి

తా॥ అనంతరము వాగింద్రియమునకు నధిపతియగు అగ్నిహోత్రుడు వెడలిపోగా ఇంద్రియము లేకపోవుటచే మూగవాడైయుండెనుగాని శరీరము పడిపోలేదు. జీవించుట మొదలగు సమస్తవ్యాపారములను కలదియగుచునేయుండెను.

శ్లో॥ పశ్చాచ్చంద్రోవినిష్క్రాంతో మనసాబోధనాత్మకః॥
తదాజడమముంప్రాహు ర్న దేహఃపతితస్తదా॥
జీవన్చలన్నదన్నాస్తి తదాజానన్ శ్వసన్నపి॥ ౨౮

తా॥ అనంతరము జ్ఞానస్వరూపుడగు చంద్రుడు మనస్సునుండి వెడలిపోగా తెలివిలేనివాడైయుండెనుగాని శరీరము పడిపోలేదు, జీవించుట మొదలగువ్యాపారములు కలదియగుచునేయుండెను.

శ్లో॥ పశ్చాత్ప్రాణోవినిష్క్రాంతో మృతమేనంతదావిదుః
పునరేవంతదాప్రాహు ర్దేవావిస్మితమానసాః॥ ౨౯

తా॥ అనంతరము ప్రాణము వెడలిపోగా శరీరము పడిపోయినందున మృతినొందినవానిగా తెలిసికొని యా దేవతలందరు యాశ్చర్యముగలవారై యప్పుడుతిరిగి యిట్లు పలుకుచున్నారు.

శ్లో॥ దేహముత్థాపయేద్యస్తు పునరేవంవ్యవస్థితః ।

సపవహ్యాధికోస్మాసు యువరాజాభవిష్యతి ॥ ౫౦

తా॥ ఎవఁడు తిఱిగి యీ దేహములో ప్రవేశింపఁగానే బ్రతికింపగలఁడో వాఁడే మనలో నధికుఁడనుగాన వాఁడే యువరాజుకు తగినవాఁడు.

శ్లో॥ ఇత్యేవంతు ప్రతిశ్రుత్య వివిశుశ్చయథాక్రమం ।
జయంతః ప్రావిశత్పాదౌ నోత్తస్థౌ తత్కళేబరమ్ ॥ ౫౧

తా॥ ఈ ప్రకారము వారు ప్రతిజ్ఞ జేసికొని ఆ దేవతలందరు యే స్థానమునుండి యే దేవత బయలువెడలునో ఆయా స్థానములట ఆయా దేవతలు తిరిగి ప్రవేశింపమొదలిడిరి. వారిలో ముందుగా పాదములనుండి బయలువెడలివచ్చిన జయంతుఁడు తిరిగి పాదములను ప్రవేశింపగా ఆ శరీరము మృతినొందియుండెనేగాని జీవించలేదు.

శ్లో॥ గుహ్యంచ ప్రావిశద్దక్షో నోత్తస్థౌ తత్కళేబరం ।
ఇంద్రో హస్తౌ వివేశాథ నోత్తస్థౌ తత్కళేబరమ్॥ ౫౨

తా॥ అనంతరము దక్షప్రజాపతి గుహ్యస్థానమును, ఇంద్రుఁడు హస్తములను ప్రవేశించిరిగాని ఆ శరీరము జీవించలేదు.

శ్లో॥ చక్షుస్సూర్యః ప్రవిష్టోభూ న్నోత్తస్థౌ తత్కళేబరమ్॥
దిశః శ్రోత్రే ప్రవివిశు ర్నోత్తస్థౌ తత్కళేబరమ్॥ ౫౩

తా॥ సూర్యుఁడు నేత్రములను, దిక్కులు కర్ణములను ప్రవేశించిరిగాని యీ శరీరము బ్రతుకలేదు.

శ్లో॥ వరుణః ప్రావిశజ్జిహ్వాం నోత్తస్థౌ తత్కళేబరం ।
నాసాం వివిశతుర్దస్రౌ నోత్తస్థౌ తత్కళేబరమ్ ౫౪

తా॥ అనంతరము వరుణుఁడు నాలుకను, అశ్వినీదేవతలు నాసికమును ప్రవేశించిరిగాని యీ శరీరము బ్రతుకలేదు.

శ్లో॥ వహ్నిశ్చ ప్రావిశద్వాచం నోత్తస్థౌ తత్కళేబరమ్
మనశ్చ ప్రావిశద్రుద్రో నోత్తస్థౌ తత్కళేబరమ్॥ ౫౫

తా॥ అనంతరము అగ్నిహోత్రుఁడు వాక్కును, మనస్సును రుద్రుఁడు ప్రవేశించిరిగాని శరీరము బ్రతుకలేదు.

శ్లో॥ పశ్చాత్ప్రాణో౽విశేశాసా తదో త్తస్థౌ కళేబరం। తదా దేవావినిశ్చిత్య ప్రాణం దేవాధికం విభుమ్ ॥ బలేజ్ఞానేచ వైరాగ్యే ప్రాణనేపిచ । తత్రో౽భిషేచయాంచక్రు ర్యౌవరాజ్యే మహాప్రభుమ్॥

తా॥ అనంతరము ప్రాణము ప్రవేశింపగా ఆశరీరము బ్రతికిలేచెను. అప్పుడు బలము, జ్ఞానము, ధైర్యము, వైరాగ్యము, బ్రతికించుట మొదలగువానియందు ఆ ప్రాణమునే అధికమైనవానిగాను, దేవతలందరికిని ప్రభువునుగాను నిశ్చయము జేసికొని పిమ్మట ప్రభువగు నా ప్రాణమును యువరాజ్యాధికారమునందు నియమించిరి.

శ్లో॥ ఉత్క్రాంతిస్థితి హేతుత్వా దుక్థమేకంతదాజగుః ।
తస్మాత్ప్రాణాత్మకం విశ్వం సర్వం స్థావరజంగమమ్॥ ౫౮

తా॥ ప్రాణము శరీరము బ్రతుకుటకు కారణమైనందున దానినే యధికమైనదానినిగా జెప్పిరి. కాబట్టి చరాచర ప్రపంచమంతయు ప్రాణముచే నిండియున్నది.

శ్లో॥ అంశైఃపూర్ణైర్బలాడ్యైశ్చ పూర్ణో౽యం జగతాంపతిః ।
నప్రాణహీనంజగద స్తికించి త్ప్రాణేనహీనం నచవైసమేతే॥

తా॥ ఈ ప్రాణము బలముగల తన పూర్ణమైన అంశంచేత ప్రపంచమంతయు నిండి ప్రపంచమునకు అధిపతియైయుండెను. కాబట్టి ప్రపంచములో ప్రాణములేని వస్తువులేదు. ప్రాణములేనివస్తువొయ్యును వృద్ధిపొంద నేరదు.

శ్లో॥ ప్రాణేనహీనంస్థితిమన్నకించి త్ప్రాణేనహీనం నచకించదస్తి
తస్మాత్ప్రాణస్సర్వజీవాధికో౽సౌ బలాధికస్సర్వజీవాంతరాత్మా

తా॥ ప్రాణములేనివస్తువు నిలుచుటలేదు. కాబట్టి ప్రాణములేని దేదియు లేదు. కాబట్టి ప్రాణము సమస్తజీవులకంటె నధికమైనదియు, బలముగలదియు, సమస్తజీవులకు నంతరాత్మయునై యున్నది.

శ్లో॥ ప్రాణాత్కో౽పి హ్యధికోవా సమోవా శాస్త్రేదృష్ట
శ్శ్రుత పూర్వో౽నచాస్తే॥

తా॥ ఎవడైనను ప్రాణముకంటె నధికమైనవాడుగాని, ప్రాణముతోసమానమైనవాడుగాని యుండినట్లు వే జూడలేదు. శాస్త్రమువలనను వినియుండలేదు.

శ్లో॥ తత్తత్కార్యానుగఃప్రాణో హ్యేకోదేవోహ్యనేకధా ।
తస్మాత్ప్రాణంపరంప్రాహుః ప్రాణోపాసన తత్పరాః॥

తా॥ దేవుండగు ప్రాణము తానొక్కఁడయ్యును ఆయాకార్యముల ననుసరించి అనేకస్వరూపములు గలవాఁడగుచున్నాఁడు. కాబట్టి ప్రాణము నుపాసనజేయువారు ప్రాణమునే అధికమైనదానిగా చెప్పుచున్నారు.

శ్లో॥ లీలయైనజగత్స్రష్టుం హంతుంపాలయితుంప్రభుమ్ ।
శేషాహీశవశక్రాద్యా శ్చేతనాశ్చజడాఅపి ।
వాసుదేవాదృతేకోపి నైనంపరిభవిష్యతి॥ ౬౩

తా॥ ప్రాణుఁడు విలాసముగానే ప్రపంచమును సృజించుటకును పోషించుటకును, నశింపజేయుటకును సమర్థుఁడైయున్నాఁడు. విష్ణువుగాక మిగిలిన ఆదిశేషుఁడు శివుఁడు, ఇంద్రుఁడు మొదలగు చేతనములు అచేతనములు అన్నియును ఈ ప్రాణుని తిరస్కరించలేవు.

శ్లో॥ సర్వదేవాత్మకప్రాణ స్సర్వదేవమయోవిభుః
వాసుదేవానుగోనిత్యం తథావిష్ణువశస్థితః। ౬౪

తా॥ సమస్తదేవతల యంతర్వర్తియు సమస్తదేవతా స్వరూపుఁడును, సమర్థుఁడునగు ప్రాణుఁడు విష్ణుమూర్తిననుసరించి సదా భగవంతుని వశవర్తియైయుండును

శ్లో॥ వాసుదేవప్రతీపంతు సశృణోతినపశ్యతి ।
దేవాఃప్రతీపంకుర్వంతి రుద్రేంద్రాద్యాస్సురేశ్వరా॥

తా॥ ప్రాణుఁడు విష్ణుమూర్తికి వ్యతిరేకమైనవిషయమును వినఁడు, చూడఁడు. రుద్రుఁడు, ఇంద్రుఁడు మొదలగువారు ఒకానొకప్పుడు విష్ణుమూర్తికి వ్యతిరేకమును జేయుటయును గలదు.

శ్లో॥ ప్రతిపంక్వాపికురుతే నప్రాణ స్సర్వగోచరః ।
తస్మాత్ప్రాణో మహావిష్ణో ర్బలమాహు ర్మనీషిణః॥ ౬౬

తా॥ సమస్తప్రదేశములయందు వ్యాపించియుండినట్టి ప్రాణుడు విష్ణుమూర్తికి నెప్పుడును వ్యతిరేకమును జేయడు. ఆ కారణమువలన శ్రీ మహావిష్ణువునకు ప్రాణము బలముగానుండెనని విద్వాంసులు చెప్పిరి.

శ్లో॥ ఏవం జ్ఞాత్వా మహావిష్ణో ర్మాహాత్మ్యం లక్షణం తథా ।
పూర్వబంధానుగం లింగం జ్ఞాత్వా చ మిహోరగః ॥
విసృజ్య పరమం యాతి నారాయణమనామయమ్ ॥

తా॥ ఈ ప్రకారము శ్రీ విష్ణుమూర్తి యొక్క మహత్వము లక్షణముల నెఱింగి పూర్వజన్మంబున చేసిన కర్మవశముచే సంప్రాప్తంబైన శరీరత్రయ రూపమగు సంసార బంధమును సర్పము రూపమును విడిచిపెట్టినట్లుగా విడిచిపెట్టి నాశనరహితుఁడును, పరమపురుషుఁడునగు నారాయణమూర్తిని బొందుచున్నాఁడు.

శ్లో॥ శ్రుత్వా శంఖోదితం వాక్యం పునస్త్వాకృథః ప్రసన్నధీః
ప్రశ్రయావనతో భూత్వా పునః ప్రపచ్ఛ తంమునిమ్ ॥

తా॥ ఈ ప్రకారము శంఖమునీశ్వరుఁడు చెప్పినవాక్యమును విని ఆకిరాతుడు నిర్మలచిత్తముగలవాఁడై వినయవిధేయతలతో గూడి నమస్కరించి తిరిగి యామునీశ్వరునితో నిట్లు పలుకుచున్నాఁడు.

శ్లో॥ బ్రహ్మన్మహానుభావస్య ప్రాణస్యాస్య జగద్గురోః । నఖ్యాతో మహిమాలోకే కథం సర్వేశ్వరస్య వై । దేవానాంచ మునీనాంచ భూపానాంచ మహాత్మనామ్ । మహిమా శ్రూయతే లోకే పురాణేషు సహస్రశః । ఏతదాచక్ష్వ మే బ్రహ్మన్ శ్రోతుం కౌతూహలం హి మే ॥ ౨౧

తా॥ ఓ బ్రాహ్మణుఁడా! మహానుభావుఁడును, ప్రపంచమునకు గురువునగు ఈ ప్రాణముయొక్క మహత్తు లోకములో నెచ్చటైనను ప్రసిద్ధి జెందియుండలేదు ఏమి కారణముచే? దేవతలయొక్కయు, మునీశ్వరులయొక్కయు, రాజులయొక్కయు, సత్పురుషులయొక్కయు మహత్తు లోకంబులో పురాణములయందు ప్రసిద్ధి జెందియున్నది ఏమి కారణము? ఓ బ్రాహ్మణుఁడా! నాకు వినుటకు కుతూహలముగలిగియున్నది. కావున దీనివిషయము సవిస్తరముగా జెప్పవలయును.

శంఖః శ్లో॥ పురా ప్రాణో హరిం దేవం నారాయణమనామయం ।
అశ్వమేధైర్యష్టుకామో గంగాతీరం యయౌ ముదా ॥ ౨౨

తా॥ శంఖమహాముని చెప్పుచున్నాఁడు. పూర్వకాలంబున ప్రాణుఁడు సంతోషచిత్తముగలవాఁడై నాశనరహితుండగు విష్ణుదేవునిగురించి అశ్వమేధయజ్ఞమును జేయదలఁచి గంగానదీతీరమునకు వచ్చెను.

శ్లో॥ హత్వైశ్చకారభూశుద్ధిం నానామునిగణైర్యుతః ।
అంతర్వల్మీకలీనస్తు కణ్వోనామసమాధిగః ।
హాలోత్కృష్టోవినిష్క్రాంతః క్రోధాదిదమువాచహః

తా॥ ఆగంగాతీరమందు బ్రాహ్మణుడు భూశుద్ధిని జేయుటకు నాగలితో దున్నించు చుండగా నొక పుట్టలో సమాధినిష్ఠుడై యుండిన కణ్వుడను మునీశ్వరునకు నాగలి తట్టుటవలన యా కణ్వుడు వెలికివచ్చి కోపముగలవాడై యిట్లు పలుకు చున్నాడు.

శ్లో॥ దృష్ట్వాపురస్థితం బ్రాహ్మణం శశాపహామహావిభుం ।
అద్యప్రభృతినఖ్యాతిం మహిమాభువనత్రయే ।
తవనాప్నోతి దేవేశ భూలోకేతువిశేషతః॥ ౨౫

తా॥ మహానుభావుడగు యా కణ్వుడు తన ముందున్న యా బ్రాహ్మణుని జూచి యిట్లు శపించుచున్నాడు. ఇది మొదలు మూడులోకములయందును నీకీర్తి ప్రసిద్ధి బొందకయుండును. అందునను భూలోకములో నేమియు ప్రసిద్ధిజెందదు.

శ్లో॥ ప్రఖ్యాతాస్తే భవిష్యంతి హ్యవతారాజగత్త్రయే ।
ఇత్యుక్తోమునినాతేన వాయుఃక్రోధాత్తదాబ్రవీత్ ॥ ౨౬

తా॥ మూడులోకములయందును రామకృష్ణాద్యవతారములే ప్రసిద్ధిజెంది యుండును అని మునీశ్వరుడు శపింపగా వాయువుగూడ మిక్కిలి కోపము గలిగి యిట్లు పలుకుచున్నాడు.

శ్లో॥ వినాపరాధంశప్తోసి తితిక్షుర్మాంనిరాగసం
తస్మాత్కణ్వమహాబాహో గురుద్రోహీభవాశుచ॥ ౨౭

తా॥ ఓ కణ్వమునీశ్వరా! నాయందేమియు నపరాధము లేకుండినను నన్ను నీవు యోర్పుగలవాడవై యుండియు నిష్కారణముగా శపియించితివి గాన నీవుశీఘ్రముగానే గురుద్రోహము గలవాడవగుదువు.

శ్లో॥ లోకేనిందితవృత్తిశ్చ భవేత్వ్యాహసదాగతిః ।
తతఃప్రభృతిలోకేస్మిన్ బ్రాహ్మణస్యాస్య మహాప్రభోః ।
నఖ్యాతోమహిమాలోకే భూలోకేతువిశేషతః ॥

తా॥ మఱియు దూషితమైన ప్రవర్తనగలవాడవగుదువు. అని వాయువు

తిరిగి కణ్వమహామునికి శాపమిచ్చెను. కావున అది మొదలు యీ లోకములో పరిభువగు వాయువునకు ప్రసిద్ధి లేకయుండెను. మరియు భూలోకంలో నేమియు లేదు.

శ్లో॥ శాపాత్కణ్వోగురుంజగ్ధ్వా సూర్యశిష్యోభవత్తదా ।
ఇత్యేతత్కథితంసర్వం యత్వ్రష్టంతుత్వయాధునా ।
యచ్ఛ్రోతవ్యమిత్యుక్తే వ్యాధపృచ్ఛమాంమావిచారయ॥ ౮౦

తా॥ ఓ కిరాతుడా! ఇట్లు వాయువుచే శపింపబడి కణ్వమహాముని గురువును భక్షించి పిమ్మట సూర్యునకు శిష్యుడాయెను. కాబట్టి నీవడిగినదానినంతయును జెప్పితిని. కావున యికముందు నేదయినను వినదగినది యున్నయెడల నడుగుము. ఆలోచింపవలదు.

వాయుశాపకథనం నామ ఏకోనవింశోధ్యాయ సంపూర్ణః

అథ వింశోధ్యాయః

వ్యాధః॥శ్లో॥ కింజీవాభునాస్సృష్టా కోటిశోధసహస్రశః ।
దృశ్యంతేభిన్నకర్మాణో నానామార్గాస్సనాతనాః ।
నైకస్వభావా ఏతేహి కుతఏవ మహామతే ।
సర్వంతత్పృచ్ఛే తేమహ్యాం విస్తరాత్తత్వతోవద॥

తా॥ కిరాతుడడుగుచున్నాడు. విశేషబుద్ధిగల యో మునీశ్వరా! పరిభువగు నారాయణమూర్తిచే అనేక కోట్లకొలది జీవులు సృజింపబడినవి యేమికారణము? ఈ జీవులు అనేకస్వభావములు గలవియై అనేక మార్గములననుసరించి చిరకాలమునుండియు వచ్చుచున్న యీ జీవులనేకకర్మములను జేయుచుండిరి. యేమి కారణము? ఓ స్వామీ! దీనినంతయు వినవలయునని కుతూహలము గలిగియుంటిని. కాబట్టి విశదముగా జెప్పవలయును.

శంఖః॥శ్లో॥ త్రివిధాజీవసంఘాహి రజస్సత్వతమోగుణాః ।
రాజసారాజసంకర్మ తామసాస్తామసంతథా।
సాత్వికాసాత్వికంకర్మ కుర్వంత్యే తేయథాక్రమమ్

తా॥ శంఖమునీశ్వరుడు చెప్పుచున్నాడు. జీవసమూహములు సత్వగుణము రజోగుణము, తమోగుణమునని గుణత్రయభేదముచే మూడువిధములనుబొంది సాత్విక గుణముగలవారు సాత్వికకర్మమును, రజోగుణముగలవారు రాజకర్మమును, తమో గుణముగలవారు తామసకర్మమును క్రమప్రకారముగా జేయుచుందురు.

శ్లో॥ క్వచిచ్చ గుణవైషమ్యా మేతేషాం సంసృతౌ భవేత్ ।
తేనైవోచ్చావచం కర్మ కుర్వంతః ఫలభాగినః ॥

తా॥ ఈ జీవులు జన్మమెత్తి సంసారము బొంది యుండగా నొకానొకప్పుడు గుణముల వ్యత్యాసము కలుగుచుండును. ఆ గుణముల న్యూనాధికమువలన న్యూనాధిక ధర్మములను జేయుచు అధికకర్మమున కధికఫలమును, తక్కువకర్మమునకు తక్కువఫలము ననుభవింపుచుందురు.

శ్లో॥ క్వచిత్సుఖం క్వచిద్దుఃఖం క్వచిచ్చాభయమేవచ ।
గుణానామేవ వైషమ్యాత్ప్రాప్నువంతి నరా ఇమే॥

తా॥ ఒకప్పుడు సుఖము నొకప్పుడు దుఃఖము నొకప్పుడు భయము ఒకప్పుడు భయములేకపోవుట యీరీతిగా నీ మనుష్యులు గుణముల వ్యత్యాసమువలన ఫలములను బొందుచున్నారు.

శ్లో॥ ప్రకృతిస్థా ఇమే జీవా బద్ధా ఏతైర్గుణైస్త్రిభిః ।
గుణకర్మానురూపేణ కర్మణో వ్యత్యయః ఫలం ।
గుణానుగుణ్యం భూయస్తే ప్రకృతిం యాంత్యమీ జనాః॥ 2

తా॥ ఈ జీవులు మాయలోనుండి సత్వరజస్తమోగుణములచే బద్ధులై గుణములకు తగిన కర్మములను జేయుచు కర్మములకు తగినఫలములను బొందుచు తిరిగి మాటి మాటికి గుణములననుసరించి యీ మనుష్యులు మాయనే పొంది తగినఫలము ననుభవింతురు.

శ్లో॥ ప్రకృతిస్థాః ప్రాకృతికా గుణకర్మాభిమూర్తితాః ।
గతిం ప్రాకృతికం యాంతి వ్యత్యయః ప్రకృతేర్నహి॥

తా॥ మాయాసంబంధముగల యీ జీవులు మాయకు లోబడి గుణకర్మముల ననుసరించి జన్మంబులనెత్తుచు మాయాసంబంధమగు మార్గమునే యనుసరించుచున్నారు. మాయననుసరించిన జీవులకేగాని భేదము మాయకేమియు విపర్యాసము లేదు.

శ్లో॥ తామసా దుఃఖబహుళా స్సదా తామసవృత్తయః ।
నిర్దయా నిష్ఠురా లోకే సదా ద్వేషైకజీవినః ।
రాక్షసాద్యాః పిశాచాంతాస్తామసీం యాంతి వై గతిమ్ ॥

తా॥ తామసవృత్తిగలవారలు యెల్లప్పుడు విశేషదుఃఖములను బొందువారును దయలేనివారును కఠినులునై ఈ లోకములో నెల్లప్పుడు విరోధము గలిగియుండియే జీవించుచు రాక్షసజన్మము మొదలు పిశాచపర్యంతము జన్మములనెత్తుచు తమోగుణసంబంధమైన మార్గములనే యనుసరించుచుందురు.

శ్లో॥ రాజసామిశ్రమతయః కర్తారఃపుణ్యపాపయోః ।
పుణ్యాత్స్వర్గంప్రాప్నువంతి క్వచిత్పాపాచ్చయాతనాం ।
అతఏతేమందభాగ్యా ఆవర్తంతే పునఃపునః ॥ ౧౧

తా॥ రజోగుణముగలవారు మిశ్రమమగు బుద్ధిగలవారై పుణ్యపాపముల రెంటిని చేయుచుందురు. అప్పుడు పుణ్యమధికముగా నుండినయెడల స్వర్గలోకమును పాపాధికమైనయెడల నరకమును బొందుచుందురు. కావున జ్ఞానము లేనట్టివారు మాటిమాటికి నీ సంసారచక్రములో తిరుగుచుందురు.

శ్లో॥ ధర్మశీలాదయావంత శ్రద్ధావంతో నసూయకాః ।
సాత్వికాస్సాత్వికీంవృత్తిం మనుతిష్ఠంతఆసతే॥ ౧౨

తా॥ ధర్మస్వభావము గలవారును, దయగలవారును, శ్రద్ధగలవారును, అసూయ లేనివారును, సాత్వికగుణముగలవారునగు సత్పురుషులు మంచికర్మముల నాచరింపుచు నేయుందురు.

శ్లో॥ తేచోర్ధ్వంయాంతివిమలా గుణాపాయేమహౌజసః ।
అతోవిభిన్నకర్మాణః పృథగ్భావాఃపృథగ్విధాః ॥ ౧౩

తా॥ ఆ సత్పురుషులు మిక్కిలి తేజస్సుగలవారై నిర్మలులై త్రిగుణముల నతిక్రమించి యూర్ధ్వలోకమును బొందుదురు. కాబట్టి జీవులు వేఱు వేఱుగా కర్మలు, వేఱు వేఱు స్వభావములు, వేరువేరు ప్రవృత్తులు గలవారలైయుందురు.

శ్లో॥ గుణకర్మానురూపేణ తేషాంవిష్ణుర్మహాప్రభుః ।
కర్మాణికారయేత్ జ్ఞానీసస్వరూపాప్తయేవిభుః ॥ ౧౪

తా॥ మహానుభావుడగు విష్ణుమూర్తి వారి వారి కర్మలను గుణములననుసరించి కర్మలను జేయించుచున్నాడు. జ్ఞానముగలవాడు స్వకీయరూపమును బొందుటకు సమర్థుడైయున్నాడు.

శ్లో॥ విష్ణోస్త్వైషమ్యనైర్ఘృణ్యే పూర్ణకామస్య వై నహి।
సృష్టింస్థితింహృతంచైవ సవమేవకరోత్యయమ్ ।
స్వగుణాదేవతేసర్వే కర్మణఃఫలభాగినః ః ౧౬

తా॥ సంపూర్ణకోరికలు గలవాడైన విష్ణుమూర్తికి భేదబుద్ధిగాని, దయలేకుం డుటగాని లేక సృష్టిస్థితిలయములను సమానముగానే జేయుచున్నాడు. కాబట్టి సమస్తజీవులు తమ కర్మానుసారముగానే ఫలమును బొందుచున్నారు.

శ్లో॥ ఆరామోప్తాయథాసర్వాం త్సమంవర్ధయతి ద్రుమాన్ ।
ఏకకుల్యాజలంగ్రాహ్యం ద్రుమాశ్చప్రకృతింగతాః ।
నారామోప్తరివైషమ్యం నైర్ఘృణ్యంవాంథంచనః ॥

తా॥ తోటవేసినవాడు చెట్లకు నొక్కప్రదేశమందుండునట్టి జలమును దెచ్చి పోసి సమానముగా పోషించినప్పటికిని యా వృక్షములు వాటిస్వభావమునే పొంది యుండును. (అనగా కొన్ని మంచివిగాను, మరికొన్ని చెడ్డవిగాను పెరుగును) కాబట్టి తోటవేసినవానికి వైషమ్యనైర్ఘృణ్యాను మొదలగు భేదబుద్ధులు లేవుగదా.

వ్యాధః శ్లో॥ జానానాంపూర్ణభోగానాం కదాముక్తిర్భవేన్మునే ।
సృష్టికాలేథవాహ్యంత కాలేవాస్థాపనస్యచ॥ ౧౮

తా। ఓ మునీశ్వరుడా! సంపూర్ణ జ్ఞానైశ్వర్యముగల జనులకు సృష్టికాలం లో ప్రళయకాలంలో స్థితికాలములో ఎప్పుడు ముక్తికలుగునో చెప్పుము.

శ్లో॥ క్వచిచ్చసృష్టికాలస్య సంహారస్యాపివైస్థితేః ।
ఏతద్విస్తార్యమే బ్రహ్మన్ భగవచ్చేష్టితంవద॥ ౧౯

తా॥ ఒకప్పుడు సృష్టిగా గనుపించుచున్నది. ఒకప్పుడు స్థితినిబొందుచు న్నది. ఒకప్పుడు నాశనమును బొరుగుచున్నది. ఈ మూడు కాలములలో నెప్పుడు ముక్తిని పొందుదురు? ఓ బ్రాహ్మణుడా! భగవంతుని చరిత్రము నెరుగవలెనని యున్నది. కావున నాకు సవిస్తరముగ జెప్పమని కిరాతుడడిగెను.

శంఖః॥ శ్లో॥ చతుర్యుగసహస్రాణి బ్రహ్మణో దివముచ్యతే ।
రాత్రిశ్చతావతీతస్య హ్యహోరాత్రందివంభవేత్ ॥ ౨౦

తా॥ శంఖమహాముని చెప్పుచున్నాడు. నాలుగువేల యుగములు బ్రహ్మ

దేవునకొక పగలగును. అన్నియుగములు తిరిగినయెడల ఒకరాత్రియు నగును. ఇట్టి పగలురాత్రి కలసి బ్రహ్మదేవున కొకదినమగును.

శ్లో॥ దశపంచదినాన్యాహుః పక్షంమాసోద్వయాత్మకః ।
మాసద్వయంబుఋతుంప్రాహు రయనంచఋతుత్రయం ।
అయనేద్వేవత్సరస్స్యా త్తాదృక్శతసమాయది ।
గచ్ఛంతిబ్రహ్మణోహ్యస్య బ్రహ్మకల్పాంతదావిదుః ॥

తా॥ పదిహేను దినములొక పక్షమగును. రెండుపక్షము లొక మాసమును, రెండుమాసము లొకఋతువును, మూడుఋతువు లొక అయనమును, రెండుఅయనములు ఒక సంవత్సరమునుఅగును. అట్టి నూరుదివ్యసంవత్సరములు బ్రహ్మకుగడచిన పిమ్మట బ్రహ్మకల్పము అప్పుడు జరుగునని పెద్దలు వచించిరి.

శ్లో॥ తావాన్‌హిప్రళయకాల ఇతి వేదవిదాంమతమ్ ॥

తా॥ పూర్వము చెప్పిన కాలనిర్ణయమునుచొప్పున జరిగెనది ప్రళయమని వేదవేత్తల యభిప్రాయమైయున్నది.

శ్లో॥ ప్రళయస్త్రివిధఃప్రోక్తో మానవోమానవాత్యయే ।
దైనందినోద్వితీయోహి బ్రహ్మణోదివసాత్యయే ।
బ్రహ్మణోథలయేపశ్చా ద్బ్రహ్మంచప్రళయంవిదుః॥ ౨౮

తా॥ ప్రళయము మూడువిధములుగా జెప్పబడినది. అది యేలాగుననగా మనుష్యులందరు నశించినప్పుడు కలిగినది మానవ ప్రళయమనియు, బ్రహ్మదేవునకు నొకదినము గడచినపిమ్మట జరిగినది దినప్రళయమనెడు రెండవదియనియు, నూరు సంవత్సరములు గడచినపిమ్మట బ్రహ్మనశింపఁగా జరిగినది మూఁడవది బ్రహ్మప్రళయమనియు నిట్లు మూడువిధములుగా జెప్పిరి.

శ్లో॥ బ్రహ్మణస్తుముహూర్తేతు మనోస్తుప్రళయంవిదుః ।
ప్రళయేతువ్యతీతేషు చతుర్దశసువైక్రమాత్ ।
దైనందినలయంప్రాహుః ప్రళయానాంస్థితింపునః

తా॥ బ్రహ్మదేవునకు నొక ముహూర్తమైనయెడల మనువునకు ప్రళయమగును. క్రమముగా పదునాలుగు ప్రళయములు జరిగిన పిమ్మట దినప్రళయములు జరుగుచుండును. కాఁబట్టి ప్రళయములస్థితి యిట్టిది.

శ్లో॥ త్రయాణామేవలోకానాం లయోమన్వంతరేభవేత్ ।
చేతనానాంతదానాశో నలోకానాంక్షయోభవేత్ ।
ఉద్రక్తై ర్దేవస్రా ష్ట్రిశ్చ యథాపూర్వం తథాపునః॥ ౨౭

తా॥ మన్వంతరమందు మూడులోకములు నశించును. అప్పుడు చేతనములు మాత్రమునశించి స్థావరరూపముగానుండి లోకములునశింపక పూర్వమువలెనే యుదకములచేత నిండియుండును.

శ్లో॥ మన్వంతరాంతేభూయాత్తు చేతనానాంపునర్భవః ।
దైనందినలయేవ్యాధ సర్వస్యాపిక్షయోభవేత్॥ ౨౮

తా॥ మన్వంతరము సంపూర్తియైన పిమ్మట చేతనములు తిరిగి జనియించును. ఓ కిరాతుఁడా! దినదినము జరుగునట్టి ప్రళయమునిలో సమస్తము నశించును.

శ్లో॥ సత్యలోకంవినాసర్వే లోకానశ్యంతిసాధిపాః ।
సచేతనాస్సాధిభూతాః ప్రసుప్తేచతురాననే॥ ౨౯

తా॥ బ్రహ్మదేవుడు నిద్రించగా దినప్రళయము జరిగి అప్పుడు బ్రహ్మ లోకముగాక మిగిలిన సమస్తలోకములు అధిపతులతోడను, చేతనములతోడను, అధిదేవతలతోడను గూడ నశించిపోవును.

శ్లో॥ తత్త్వాభిమానినోదేవాః కేచిచ్చమునయస్తథా ।
శిష్యంతిసుప్తాస్సర్వేపి సత్యలోకవ్యవస్థితాః॥ ౩౦

తా॥ వేదాంతజ్ఞానమునందు పూర్ణులైన కొందరు దేవతలు, కొందరు మునీశ్వరులు మఱియు నెవరైనను జ్ఞానముగలవారందరును దినప్రళయమునందు నశింపక మిగిలియుండి సత్యలోకములో బ్రహ్మతోగూడ నిద్రించుచుందురు.

శ్లో॥ తిష్ఠంతిసుప్తిమాపన్నా యావత్కల్పమతీంద్రియాః ।
పునర్నిశాత్యయేబ్రహ్మ యథాపూర్వమకల్పయత్॥ ౩౧

తా॥ అజ్ఞానులు దినకల్పముగునంతపర్యంతము నిద్రించుచు విషయవ్యాపారరహితులైయుందురు. ఇట్లు రాత్రి గడచినపిమ్మట బ్రహ్మదేవుడు తిరిగి పూర్వము సృజియించినరీతిగా ప్రపంచమును సృజియించును.

శ్లో॥ ఋషీన్దేవాన్పితౄన్లోకా న్ధర్మాన్వర్ణాన్పృథక్పృథక్ ।
పునర్దశావతారాంహి విష్ణోర్దేవస్యచక్రిణః॥ ౩౨

తా॥ మునీశ్వరులను, దేవతలను, పితృదేవతలను, భూరాదిలోకములను ధర్మములను వేరువేరుగా వర్ణములను, దేశములను చక్రధారియగు విష్ణుమూర్తిరూపక్క అవతారములను సృజియించెను.

శ్లో॥ నియమేనభవంత్యేతే తథాన్యేపిచభూరిశః ।
దేవతాఋషయశ్చైవ ఆకల్పాంచగిరాంపతేః॥

తా॥ ఈ దేవతలును, మునులును మరియును సమస్తదేవతలును బ్రహ్మదేవుని కల్పాంతమువరకు నియతముగా నివసించియేయుందురు.

శ్లో॥ పునరేవాభివర్తంతే బ్రహ్మణాసహముక్తిగాః ।
భూపాశ్చసాధవోయేచ సిద్ధింప్రాప్తాఃపరంగతా ।
తేనైవచాభివర్తంతే సత్యలోకవ్యవస్థితాః ॥ 34

తా॥ ముక్తినిబొందినవారును, న్యాయపరిపాలనజేసిన రాజులును, సిద్ధినిబొందిన విరాగులును వీరందరును బ్రహ్మలోకమునందుండి బ్రహ్మదేవునితో గూడ నిద్రించుచు తిరిగి లేచుచుందురు.

శ్లో॥ తదాత్రిశిగాఃపునర్యాంతి తన్నామ్నాశ్రుతిసంస్థితాః ।
తత్తద్గోత్రేషుజాయంతే తత్తత్కర్మరతాస్సదా॥

తా॥ ఆయాశాఖలయందుండిన దేవతలు, మునులు మొదలగువారు వారివారికి విధిగ్రైయుండు వేదానుసారులై ఆయాగోత్రములయందు జనియించి యెల్లప్పుడు వారివారికి విధ్యుక్తకర్మములను జేయుచుందురు.

శ్లో॥ దైత్యానామపి సర్వేషాం యదాకలియుగాత్యయః ।
కలినాసహగచ్ఛంతి స్వాంగతింనిరయాలయాః ।
తేషాంచరాశి సంస్థాయేతన్నామానోపరేపిచ ।
జాయంతేకర్మణాస్వేన తత్తత్కర్మవిధాయకాః ॥

తా॥ కలియుగమంతమైన పిమ్మట రాక్షసులు, పిశాచములు మొదలగువారు తమస్థానమగు నరకస్థానములను కలిపురుషునితో గూడ పొందుదురు. ఆ పిశాచగణములయందుండినవారును, ఆయాపేరుగల యితరులును తమతమ కర్మానుగుణ్యముగా జనియించి ఆయాకర్మములను జేయుచుందురు.

శ్లో॥ సృష్టికాలంప్రవక్ష్యామి ముక్తికాలంతథైవచ ।

బ్రహ్మాదీనాంచ దేవానాం సమాహితమనాభవ ।

తా॥ ఓ కిరాతుఁడా! బ్రహ్మ మొదలగు సమస్తదేవతల సృష్టికాలమును ముక్తికాలమును జెప్పుచున్నాను. సావధానచిత్తముగలవాడవై యుండుము.

శ్లో॥ నిమేషో దేవదేవస్య బ్రహ్మకల్పసమోమతః ।
తస్యావసానేచోన్మేషో దేవదేవశిఖామణేః ।
నిమేషాంతేభవేదిచ్ఛా స్రష్టుంలోకాంశ్చకుక్షిగాన్ ॥ ౮౦

తా॥ దేవతలకు దేవుఁడగు ఆ విష్ణుమూర్తియొక్క కన్నుమూయుట బ్రహ్మదేవునకు కల్పమగును. ఆ కల్పమంతమైనపిమ్మట దేవతాసార్వభౌముండగు ఆ భగవంతుని కన్నుదెఱచుట సంభవించును. ఇట్లు కల్పమంతమైనపిమ్మట భగవంతుని హృదయమందున్న లోకములను తిరిగి సృజించవలయునని కోరికకలుగును.

శ్లో॥ సోపశ్యత్స్వోదరేసర్వాన్ జీవసంఘాననేకశః ।
సృజ్యాన్ముక్తానముంలింగం లింగభంగముపాగతాన్ ॥ ౮౧

తా॥ ఆ భగవంతుఁడు తన హృదయమందుండినదియు సృజింపదగినవారును లింగశరీరముతోఁగూడినవారును, లింగశరీరభంగమైనవారునునగు అనేక జీవసమూహములను సృజింపవలెనని నిచ్ఛగలవాఁడాయెను.

శ్లో॥ సుప్తాన్ప్రతిష్ఠాన్సర్వేపి తమోగాఅపిసర్వశః । పూర్వకల్పే
లింగభంగమాపన్నావిధిపూర్వకమ్। మానవాంతాజీవకోశా
జీవన్ముక్తాశ్చముక్తిగాః। పూర్వకల్పేవిముక్తాశ్చ బ్రహ్మాద్యా
మానవాంతకాః। ధ్యానసంస్థాహితిష్ఠంతి విషుకుక్షిగతాఅపి॥

తా॥ నిద్రించుచున్నవారును, జాగ్రతకలిగియున్నవారును, అజ్ఞానదశయందున్నవారును, పూర్వకల్పములో విధిప్రవతారముగా లింగశరీరభంగముగలవారును పిపీలిక మొదలు మనుష్యుఁడంతముగాగల జీవులును, ముక్తినిబొందినవారును, జీవన్ముక్తిగలవారును, పూర్వకల్పములో బ్రహ్మ మొదలు మనుష్యపర్యంతము ముక్తిని బొందినవారునగు సమస్తజీవరాసులు ప్రళయకాలమునందు విష్ణుమూర్తియొక్క హృదయమునందుండి ధ్యానము చేయుచుందురు,

శ్లో॥ ఉన్మేషప్రథమేభాగే చతుర్వ్యూహాత్మకోవిభుః ।
భూత్వాతుపూర్వమాద్యన్యా ద్వాసుదేవాచ్చవ్యూహగాత్ ।

దత్వాతుబ్రహ్మణోముక్తిం సాయుజ్యాఖ్యాంమహావిభుః॥౨౬॥

తా॥ కన్నుదెరచినంతటనే షడ్గుణైశ్వర్యసంపన్నుఁడగు విష్ణుమూర్తి వాసుదేవాది నాలుగువ్యూహమును గలవాఁడగుటవలన వాసుదేవవ్యూహము ననుసరించి బ్రహ్మదేవునకు సాయుజ్యమనెడు ముక్తినిచ్చును.

శ్లో॥ దత్వాతదనుసాయుజ్యం తత్వజ్ఞానంమహాత్మనాం।
సారూప్యంచైవకేషాంచి త్సామీప్యంచతథావిభుః॥
సాలోక్యంచతథాన్యేషాం దత్వాదేవోజనార్దనః।
అనిరుద్ధవశేసర్వాన్ స్థితాన్‌లోకానలోకయత్॥ ౨౭

తా॥ బ్రహ్మదేవునకు సాయుజ్యముక్తి నిచ్చినపిమ్మట మఱియు కొందఱు మహానుభావులకు తత్వజ్ఞానమును, కొందఱకు సారూప్యముక్తియును కొందఱకు సామీప్యముక్తియును, కొందఱకు సాలోక్యముక్తియును ప్రభువగు విష్ణుమూర్తి యిచ్చును. మఱియు అనిరుద్ధవ్యూహము ననుసరించి భగవంతుని కుక్షియందుండిన సమస్తలోకములను జూచుచుండును.

శ్లో॥ ప్రద్యుమ్నస్యవశేదత్వా సృష్టింకర్తుం మనోదధే।
మాయాంజయాంకృతింశాంతి ముపయేమేస్వయంహరిః॥

తా॥ ఆవిష్ణుమూర్తి ప్రద్యుమ్నవ్యూహములోనుండి సృష్టిని జేయుటయందిచ్ఛ గలవాఁడగును. ఈ విష్ణుమూర్తి మాయ, జయ, కృతి, శాంతి అను నాలుగు శక్తులను వాసుదేవము, అనిరుద్ధము, ప్రద్యుమ్నము, సంకర్షణము అను నాలుగు వ్యూహముల యందుండి క్రమముగా వరియించెను.

శ్లో॥ చతుర్వ్యూహైఃపూర్ణగుణై ర్వాసుదేవాదికైఃక్రమాత్।
తాభిర్యుక్తోమహావిష్ణు శ్చతుర్వ్యూహాత్మకోవిభుః।
భిన్నకర్మాశయంలోకం పూర్ణకామోవ్యజీజనత్॥

తా॥ ప్రభువగు విష్ణుమూర్తి పూర్ణమైన గుణములుగల వాసుదేవము మొదలుగాగల నాలుగువ్యూహములు గలవాఁడై మాయ మొదలగు నాలుగుశక్తులతోఁ గూడి సంపూర్ణమైన కోరికలు గలవాఁడగుచు ప్రపంచమును వేరువేరుకర్మములు అభిప్రాయములు గలదానిగా సృజియించెను.

శ్లో॥ ఉన్మేషాంతేపునస్విష్ణుర్యోగమాయాంసమాశ్రితః ।
సంకర్షణాద్వ్యూహగాచ్చ హరత్యేతచ్చరాచరం ।
త - తత్సర్వమాఖ్యాతం కార్యంచింత్యంమహాత్మనః॥ ౫౧

తా॥ ఈ ప్రకారముగా బ్రహ్మదేవునకు పగలు అగునంతకాలము సృష్టి జేసినపిమ్మట విష్ణుమూర్తి యోగమాయనాశ్రయించి కన్నులుమూయగా బ్రహ్మదేవునకు రాత్రియగును. అప్పుడు విష్ణుమూర్తి సంకర్షణమను వ్యూహమునుబొంది జంగమస్థావరాత్మకమైన యీ ప్రపంచమునంతయు నశింపజేయును. కాబట్టి మహానుభావుడగు విష్ణుమూర్తి యొక్క కృత్యమీరీతిగా జరుగుచుండును. కాన విచారించి దానినంతయును జెప్పితిని.

శ్లో॥ యదచింత్యందుర్విభావ్యం బ్రహ్మాద్యైరపియోగిభిః ॥

తా॥ ఓ కిరాతుడా ! ఆ భగవంతుని కృత్యములు బ్రహ్మ మొదలగుదేవతల చేతను, యోగీశ్వరులచేతను తెలిసికొన శక్యముకానిదైయుండును.

వ్యాధః॥శ్లో॥ కేవాభాగవతాధర్మాః కైర్విష్ణుశ్చప్రసీదతి।
తానహంశ్రోతుమిచ్ఛామి సాంప్రతంవదనామునేః ॥ ౫౨

తా॥ కిరాతుడడుగుచున్నాడు. ఓ మునీశ్వరా! భగవత్సంబంధములగు ధర్మములెవ్వి ? ఏ ధర్మములనుజేసిన విష్ణుమూర్తి యనుగ్రహముకలవాడగును ? మునీశ్వరుడవగు నీ ముఖమువలన వినవలయునని నేను కోరికగలవాడనైయుంటిని- కాబట్టి చెప్పవలయును.

శంఖః॥శ్లో॥ యేనచిత్తవిశుద్ధిస్స్యాద్యస్సతాముపకారకః । తంవిద్ధిసాత్వికంధర్మం యశ్చకేనాప్యనిందితః । శ్రుతిస్మృత్యుదితోయస్తు యదినిష్కామకోభవేత్ । యస్తులోకావిరుద్ధోపి తంధర్మం సాత్వికంవిదుః॥

తా॥ శంఖమునీశ్వరుడు చెప్పుచున్నాడు. ఏ ధర్మము మనస్సునందుండెడి దుర్గుణములను బోగొట్టునో, ఏ ధర్మము సత్పురుషులకు నుపకారియగునో యే ధర్మము ఎవనిచేతను దూషింపబడకుండునో, ఏ ధర్మము వేదములయందు, ధర్మశాస్త్రములయందు చెప్పబడునో, యేది కోరికరహితునిగా జేయునో, యే ధర్మము లోకమునకు అనుకూలమైయుండునో ఆ ధర్మమునే సాత్వికధర్మముగా తెలిసికొనుచున్నారు.

శ్లో॥ చతుర్విధాహితేధర్మా వర్ణాశ్రమవిభాగతః ।
నిత్యనైమిత్తికాః కామ్యాఇతితే చ త్రిధామతాః॥

తా॥ బ్రాహ్మణాది చతుర్వర్ణములచేతను, బ్రహ్మచర్యాది చతురాశ్రమముల చేతను నాలుగువిధములుగా నుండియున్న ధర్మములు నిత్యమనియు, నైమిత్తికమనియు కామ్యమనియు తిరిగి మూడువిధములుగా నుండెను.

శ్లో॥ తేసర్వేస్వస్వధర్మాశ్చ యదావిష్ణోస్సమర్పితాః ।
తదావై సాత్వికాజ్ఞేయా ధర్మాభాగవతాశ్శుభాః ॥

తా॥ పూర్వమందు చెప్పఁబడిన నాలుగువర్ణములవారును వారివారి ధర్మములను జేయుచు విష్ణుమూర్తికి ఫలసమర్పణను జేసినయెడల నప్పుడు ఆ ధర్మములు సాత్వికధర్మములనియు, శుభములనొసఁగు భగవత్సంబంధమగు ధర్మములనియు జెప్పబడును.

శ్లో॥ దేవతాంతరదైవత్యా స్సకామారాజసామతాః : ౫౭
యక్షరక్షఃపిశాచాది దైవత్యాలోకనిష్ఠురాః :
హింసాత్మకానిందితాశ్చ ధర్మాస్తే తామసాస్మృతాః॥ ౫౮

తా॥ విష్ణుసంబంధముగాక యితర దేవతాసంబంధములగునవియు, కోరికతో గూడినదియునగు ధర్మములు రాజసధర్మములనియు, యక్షులు రాక్షసులు పిశాచములు మొదలగు దేవతాసంబంధము లగునవియు. జనులకందరకును కఠినమైనవిగా నుండుననియు. హింసాస్వరూపమైనవియు, దూష్యములగు ధర్మములు తామస ధర్మములనియు చెప్పఁబడుచున్నవి.

శ్లో॥ సత్వస్థాస్సాత్వికాన్ధర్మా న్విష్ణుప్రీతికరాంచ్ఛుభాన్ ।
కుర్వంత్యనీహయానిత్యం తేవై భాగవతాస్మృతా। ౫౯

తా॥ సాత్వికగుణముగలవారు శుభములనొసఁగుననియు, విష్ణుమూర్తికి ప్రీతికరమగు సాత్విక ధర్మములను ఫలమునపేక్షింపక నెల్లప్పుడు జేయుచుందురు. కాబట్టి వారే భాగవతులని చెప్పఁబడుదురు.

శ్లో॥ యేషాంచిత్తంసదావిష్ణౌ జిహ్వాయాంనామవైవిభోః ।
పాదౌచహృదయే యేషాం తేవైభాగవతాస్మృతాః॥ ౬౦

తా॥ ఎవరియొక్క మనస్సు యెల్లప్పుడు విష్ణుమూర్తియందుండునో నాలుక ఆ భగవంతుని నామస్మరణమును జేయుచుండునో, ఆ విష్ణునిపాదములు యెవరి హృదయమునందు ధ్యానింపబడుచుండునో వారు భాగవతులు.

శ్లో॥ సదాచారరతాయేచ, సర్వేషాముపకారకాః ।
సద్వైవమమతాహీనా స్తేవై భాగవతాస్స్మృతాః॥ ౬౧

తా॥ ఎవరు యెల్లప్పుడు ఆచారముగలవారుగాను, సమస్తప్రాణులకు నుపకారము జేయువారుగాను, ఎల్లప్పుడు ఈషణములయందు మోహావేశమును వదలి యుందురో వారే భాగవతులని చెప్పఁబడుదురు.

శ్లో॥ యేషాంచశాస్త్రివిశ్వాసో గురౌసాధుషుకర్మసు ।
యేవిషుభక్తాస్సతతం తేవై భాగవతాస్స్మృతాః ॥

తా॥ శాస్త్రమందు, గురువుయందు. సత్పురుషులయందు, కర్మములయందు నెవరికి విశ్వాసముండునో, ఎవరు విష్ణుమూర్తియందు భక్తిగలవారైయుందురో వారె భాగవతులని చెప్పఁబడుదురు.

శ్లో॥ యేషాంహిసమ్మతాధర్మా శ్శాశ్వతావిష్ణువల్లభాః ।
శ్రుతిస్మృత్యుదితాయేచ తేధర్మాశ్శాశ్వతామతాః॥ ౬3

తా॥ ఎవరికిష్టమగు ధర్మములు స్థిరమైనవియు, విష్ణుసంబంధమగునవియు వేదములచేతను స్మృతులచేతను చెప్పఁబడినవియునై యుండునో అవియే శాశ్వతమగు ధర్మములని చెప్పఁబడియున్నవి.

శ్లో॥ అటనంసర్వదేశేషు వీక్షణం సర్వకర్మణాం ।
శ్రవణంసర్వధర్మాణాం విషయాసక్తచేతసామ్ ॥ ౬౪

తా॥ సమస్త పుణ్యప్రదేశములయందు సంచరించుటయు సమస్తపుణ్యకార్యములను జూచుటయు, విషయములయందు మనస్సును బోనివ్వనట్టి సమస్తధర్మములను వినుచుండుటయు జేయుచుండవలెను.

శ్లో॥ అకించిత్కరమేతేషాం షండస్యేవవరస్త్రియః ॥

తా॥ చక్కని స్త్రీలైనప్పటికిని నపుంసకునికి పనికిరానట్లు యీ ప్రపంచ భోగములన్నియు జ్ఞానులకు నుపయోగములుకావు.

శ్లో॥ సాధూనాం దర్శనేనైవ మనో ద్రవతి వై సతామ్ ।
చంద్రికా కౌముదీసంగాచ్చంద్రకాంతశిలాయథా ॥

తా॥ చంద్రికిరణప్రసారమువలన చంద్రకాంతశిల కరగినట్లు సజ్జనుల దర్శన సంగతితోడనే సత్పురుషుల చిత్తములు కరగుచుండును.

శ్లో॥ క్వచిత్సచ్ఛాస్త్రశ్రవణాద్విషయేభ్యో జ్వలన్మనః । ౬౬
తిష్ఠత్యేవ సతాం పుంసాం తేజోరూపో హ్యకల్మషః ।
సద్బంధోఃపరిభాసంగాత్సూర్యకాంతశిలాయథా॥ ౬౭

తా॥ ఒకానొకప్పుడు మంచిశాస్త్రములను వినుటవలన సత్పురుషులయొక్క మనస్సు నిర్మలమైనదై విషయములనుగురించి యసహ్యముచే సూర్యకిరణప్రసారముచే సూర్యకాంతమణివలెనే మండుచు ప్రకాశముగలదియగుచు నుండును.

శ్లో॥ నిష్కామైర్ద్విజనైర్యస్తు శ్రద్ధయా సముపాశ్రితః
యోవిష్ణువల్లభోనిత్యం ధర్మోభాగవతోమతః ॥ ౬౮

తా॥ కోరికరహితులగు మనుష్యులచే శ్రద్ధతోగూడి చేయఁబడినదియు విష్ణుప్రీతికరమగునదియు నగు నే ధర్మముకలదో అదియే భగవత్సంబంధమగు ధర్మమని చెప్పఁబడును.

శ్లో॥ శ్రుతౌదృష్టాబహవోధర్మా ఇహాముత్రఫలప్రదాః
విష్ణుప్రీతికరాస్సాత్త్వా స్సర్వదుఃఖవిమోచకాః॥ ౬౯

తా॥ ఈ లోకంబునను పరలోకంబునను సుఖములనిచ్చునవియు, విష్ణుమూర్తికి సంతోషకరమైనవియు, రహస్యమైనవియు, సమస్తసుఖములను బోగొట్టునవియు నగు ననేకధర్మములు పూర్వమునుండియు మహానుభావులగువారికి తెలియఁబడియేయున్నవి.

శ్లో॥ దధ్నస్సారమివోద్ధృత్య ధర్మం వైశాఖసంభవం ।
నమాన్యైమేభగవానాహ క్షీరాబ్ధౌహితకామ్యయా॥ ౭౦

తా॥ పెరుగుచిలికి వెన్నను తీసినట్లువలెనే సమస్తధర్మములలో శ్రేష్ఠమగు వైశాఖధర్మమును విష్ణుమూర్తి లక్ష్మీదేవికి మేలుజేయువాఁడై పాలసముద్రంబున శయనించియుండఁగా నొకప్పుడు చెప్పెను.

శ్లో॥ మార్గచ్ఛాయావినిర్మాం ప్రపాదానంచవై తథా ।
వ్యజనైర్వీజనంచైవ ప్రశ్రయాణాంసమర్పణమ్॥ ౭౧

తా॥ ఆ ధర్మములేవియనఁగా, మార్గములో నీడగా నుండునట్లు నిర్మించుట, చలివేంద్ర నేర్పఱచుట, విసనకర్రలతో వీచుట, మఱియునుపచారములను చేయుట యును జరుపుచుండవలయును.

శ్లో॥ ఛత్రిస్యోపానహోర్దానం దానం కర్పూరగంధయోః ।
వాపీకూపతటాకానాం నిర్మాణంవిభవేసతి । ౭౨

తా॥ గొడుగునిచ్చుట, పాదుకలనిచ్చుట, కర్పూరము మంచిగంధమునిచ్చుట భాగ్యముండినయెడల దిగుడుబావులను నూతులను కట్టించుట, చెఱువులను త్రవ్వించుటయు జేయవలయును.

శ్లో॥ సాయాహ్నే పానకస్యాపి దానంచకుసుమస్యచ ॥
తాంబూలదానంపాపఘ్నం గోరసానాంవిశేషతః ॥ ౭౩

తా॥ సాయంకాలమునందు పానకమునిచ్చుటయు, పుష్పమునిచ్చుటయు, తాంబూలమునిచ్చుటయు, పాపములనుబోగొట్టు ఆవుసంబంధమగు పాలు మొదలగువానిని విశేషముగా నిచ్చుటయు చేయవలెను.

శ్లో॥ లవణాన్వితతక్రస్య దానంశ్రాంతాయవై పథి ।
అభ్యంగచరణంచైవ ద్విజపాదావనేజనమ్ ॥ ౭౪

తా॥ ఎండవేడిమిచే నలసియున్నవానికి ఉప్పుకలిపిన మజ్జిగ నిచ్చుటయు తలంటిపోయుటయు, బ్రాహ్మణులకు పాదప్రక్షాళనచేయుటయు చేయవలెను.

శ్లో॥ కటకంబలపర్యంక దానంగోదానమేవచ
మధుయుక్తతిలానాంచ దానంపాపవినాశనమ్। ౭౫

తా॥ చాప, కంబళి శయ్య మొదలగువాని నిచ్చుటయు, గోవునిచ్చుటయు, తియ్యని పదార్థములుగలిపిన నువ్వులను దానమిచ్చుటయు జేసినపాపములునశించును

శ్లో॥ సాయాహ్నే చేక్షుదండానాం దానముర్వారుకస్యచ
రసాయనప్రహీనంచ పితౄనిర్వాపనంతథా ॥ ౭౬

తా॥ సాయంకాలంబున చెఱకుగడల నిచ్చుటయు, శాకపంక్తినిచ్చుటయు మరియు రసములనిచ్చుటయు, పితృదేవతలకు తర్పణాంజలులనిచ్చుటయు జేయుచుండవలయును.

శ్లో॥ ఏతేధర్మాస్తిశిష్యోక్తా మాసేస్మిన్మాధవప్రియే । ప్రాతస్సూర్యోదయేస్నాత్వా బ్రాహ్మణ్యైర్ద్విజకులేరితమ్ । నిత్యకర్మాణికృత్వైవం మధుసూదనమర్చయేత్ । కథాం మాధవమాసీయాం శృణుయాచ్చ సమాహితః ।

తా॥ ఓ కిరాదుఁడా ! ఇప్పుడు నేజెప్పిన ధర్మములన్నియు నన్నిధర్మములలో నుత్తమమైనవిగా జెప్పఁబడెనుగాన విష్ణుప్రీతికరమైన ఈ వైశాఖమాసంలో సూర్యోదయకాలంబున స్నానముజేసి బ్రాహ్మణులచే జెప్పఁబడినధర్మముల ననుసరించుచు సంధ్యావందనాది నిత్యకర్మములనుజేయుచు, విష్ణుమూర్తిని పూజించుచు సావధానచిత్తుడై వైశాఖమాసకథను వినుచుండవలయును.

శ్లో॥ తైలాభ్యంగంవర్జయేచ్చ కాంస్యపాత్రేతుభోజనం ।
నిషిద్ధభక్షణంచైవ వృథాలాపంతువర్జయేత్ । ౨౯

తా॥ నూనెతో తలనంటుకొనుటయును, కంచములో భుజించుటయును శాస్త్రములో నిషేధింపఁబడిన పదార్థములను భుజించుటయును, వ్యర్థమైన సంభాషణ జేయుటయు వైశాఖమాసములో విడువవలయును.

శ్లో॥ అలాబూంగృంజనంచైవ లశునంతిలపిష్టకం ।
ఆరనాళంభిస్సటంచ ఘృతకోశాతకీంతథా॥ ౩౦

తా॥ సొరకాయను: వెల్లుల్లి, నువ్వులపిండి, పుల్లగడుగు, చద్దియన్నము, నేతిబీరకాయ మొదలగువానిని విడువవలయును.

శ్లో॥ ఉపోదకీంకళింగంచ శిగ్రుశాకంచవర్జయేత్ ।
నిష్పావానికుళుత్థాని మసూరాణిచవర్జయేత్ ౩౧

తా॥ బచ్చలికూర, కొడిసపండు, ములగకాడలు, పక్వముగాని పదార్థములను, ఉలవలను, చిరుసెనగలను భుజింపకూడదు.

శ్లో॥ వృంతకాని కళింగాని కోద్రవాణిచవర్జయేత్ ।

తండులీయవశాకంచ కౌసుంభంమూలకంతథా । ౮౨

తా॥ తొడిమగలపదార్థములను, కొడిశపండ్లను, అల్లను, చిత్రికూరను, యవధాన్యముయొక్క కూరను, కుసుమపువ్వులను, ముల్లంగిదుంపలను వైశాఖమాసవ్రతంగలవారు విడువవలయును.

శ్లో॥ ఔదుంబరంబిల్వఫలం తథాశ్లేష్మాతకీఫలం ।
సర్వదావర్జయేద్విద్వాన్ మాసేస్మిన్మాధవప్రియే॥ ౮౩

తా॥ తెలిసిన విద్వాంసుఁడు విష్ణుప్రీతికరమగు వైశాఖమాసములో మేడిపండు మారేడుపండు, విరిగిచెట్టుపండ్లను భుజియించుట సమస్తప్రయత్నములచేత విడువవలెను.

శ్లో॥ ఏతేష్వన్యతమంభుక్త్వా సచండాలోభవేద్ధ్రువం ।
తిర్యగ్యోనిశతంయాతి నాత్రకార్యావిచారణా ॥ ౮౪

తా॥ ఈ చెప్పఁబడిన నిషిద్ధవస్తువులలో దేనినైనను తినినవాడు జీవించియుండుగా చండాలుఁడై పిమ్మట మాలజన్మముల పర్యంతము మృగజన్మ మెత్తుచుండును. నిశ్చయము. ఇందువిషయమై విచారణేమియు చేయనక్కరలేదు.

శ్లో॥ ఏవంమాసవ్రతంకుర్యాత్ప్రీతయేమధుఘాతినః । ఏవంవ్రతే
సమాప్తేతు ప్రతిమాంకారయేద్విభోః । మధుసూదనదైవత్యాం
సవస్త్రాంచసదక్షిణాం । స్వర్చితాంవిభవైస్సర్వై ర్బ్రాహ్మణా
యని వేదయేత్ ॥ ౮౫

తా॥ యీప్రకారము విష్ణుమూర్తి ప్రీతికొఱకు వైశాఖమాసవ్రతమును జేయుచు విష్ణుమూర్తి ప్రతిమను జేయించి వానికి వస్త్రమును జుట్టి తన వైభవమును ననుసరించి పూజించి యా ప్రతిమను దక్షిణసహితముగా బ్రాహ్మణునకు దానమియ్యవలయును.

శ్లో॥ వైశాఖాసితద్వాదశ్యాం దద్యాదన్నమంజసా ।
సోదకుంభంసతాంబూలం సఫలంచసదక్షిణమ్ ।
దదామి ధర్మరాజాయ తేనప్రీణాతువైయమః ॥

తా॥ వైశాఖబహుళ ద్వాదశియందు శీఘ్రముగా పెరుగుకలిపిన యన్నమును

జలముగల కలశమును, ఫలములు దక్షిణలుగల తాంబూలము నిచ్చినయెడల ధర్మ రాజా సంతోషించును.

శ్లో॥ అపసవ్యాత్సముచ్చార్య నామగోత్రే పితుస్తతః ।
దద్యాద్దధ్యన్న మక్షయ్యం పితౄణాంతృప్తిహేతవే ।
గురుభ్యశ్చతథాదద్యాత్పశ్చాద్దద్యాచ్చవిష్ణవే॥ ౮౯

తా॥ యజ్ఞోపవీతము నపసవ్యము జేసికొని తండ్రియొక్క గోత్రనామములను జెప్పి పెరుగుకలిపిన యన్నము గురువులకును, అనంతరము విష్ణువునకు నిచ్చినయెడల పితృదేవతలు తృప్తిజెందుదురు. నాశనరహితమగు ఫలము సంభవించును.

శ్లో॥ శీతలోదకదధ్యన్నం కాంస్యపాత్రస్థముత్తమం । సదక్షిణంసతాంబూలం సభక్ష్యంచ ఫలాన్వితమ్ । తదాఖిలవిష్ణవేతుభ్యం విష్ణులోకజిగీషయా।ఇతిదత్వా యథాశక్త్యా గాంచదద్యాత్కుటుంబినే

తా॥ చల్లనియుదకమును, పెరుగుకలిపిన యన్నమును శ్రేష్ఠమగు కంచుపాత్ర యందుంచి దక్షిణలు, తాంబూలము, భక్ష్యములు, ఫలములు మొదలగువాని నుంచి విష్ణుమూర్తి నుద్దేశించి కుటుంబవంతుడగు బ్రాహ్మణునకిచ్చి పిమ్మట తన శక్తి కొలదియు గోదానమును జేసినయెడల విష్ణులోకమును బొందుదురు.

శ్లో॥ ఏవంమాసవ్రతంకుర్యాద్యస్తుదంభేనవర్జితః । ససర్వైః పాతకైర్హీనః కులముద్ధృత్యవై శతం । పశ్యతామేవ భూతానాం భిత్వావై సూర్యమండలం।యాతివిష్ణోఃపరంధామ యోగినామపిదుర్లభం

తా॥ ఈ ప్రకారముగ మనుడు కపటములేనివాడై వైశాఖమాసవ్రతమును జేయునో వారు సమస్తపాపములను బోగొట్టుకొని నూరుతరములవారిని గూడ తరింపజేసి సమస్తభూతములు జూచుచుండగా సూర్యమండలమును భేదించి యోగీశ్వరులకైనను పొందశక్యముగాని విష్ణులోకమును బొందును.

శ్లో॥ వ్యాఖ్యాత్యేవం ద్విజకులవరే మాధవీయాంశ్చ ధర్మాన్ । విష్ణ్వాఖ్యానతిమహిమకాన్ వ్యర్థదృష్టాంత్సమస్తాన్ ।వట స్సద్యఃపశ్యతామేవభూమా పపాతాహోపంచశాఖీద్రుమేయం

తా॥ ఈ ప్రకారము ఆ బ్రాహ్మణోత్తముడు విష్ణువుచే నిర్ధారణజేయబడిన

వైశాఖమాస ధర్మములు నన్నియు కిరాతుఁడడుగగా విశదముగా జెప్పుచున్న సమయములో నక్కడనుండు అంబులుకొమ్మలుగల యొకమఱ్ఱిచెట్టు అంతట జూచుచుండగా భూమిపైఁబడగా నాశ్చర్యమాయెను.

శ్లో॥ వృక్షాత్తస్మాత్కోటరే సంస్థితోహి వ్యాళోకశ్చిద్దీర్ఘదేహీ కరాళం। హిత్వాదేహం పాపయోనించ సద్యస్సవై తస్థౌ ప్రాంజలి ర్నమ్రమూర్ధా॥

తా॥ అప్పుడు ఆ వృక్షముయొక్క తొఱ్ఱలోనుండి పెద్దశరీరముగలదియు భయంకరమైన యొకసర్పము బయటికివచ్చి పూర్వజన్మకృతంబైన పాపముచే సంభవించిన యా సర్పదేహమును విడిచి యప్పుడే మనుష్యరూపమునొంది యామునీశ్వరు నెదుట దోసిలిపట్టి శిరస్సువంచి నిలుచుండెను.

భాగవతధర్మకథనం నామవింశోధ్యాయస్సమాప్తః

ఏకవింశోధ్యాయః

శ్రుతదేవః॥శ్లో॥ తతస్తువిస్మితోభూత్వా శంఖోవ్యాధ సమన్వితః।
కోభవానితితంప్రాహ దశైషాచకుతస్తవ। కేనవాకర్మణా
సౌమ్యామతిస్తవశుభావహా। ఆశస్మాత్తేకథంముక్తి రేతదా
చక్ష్వవిస్తరాత్॥ ౨

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. అనంతరము కిరాతునితో గూడ నక్కడుండిన శంఖమహాముని యతనిని జూచి యాశ్చర్యమునుబొంది నీ వెవరవు? నీ కిట్టియవస్థ యేలసంభవించెను? నీవేకర్మఁ జేయుటచే నిట్టి మంచిబుద్ధి కలిగెను? శీఘ్రముగా ముక్తి యే విధముగా కలిగెను? దీనినంతయు సవిస్తరముగా జెప్పుము అని యాతనినడిగెను.

శ్లో॥ శంఖేనైవం తథాపృష్టః దండవత్పతితోభువి।
ప్రశ్రియావనతోభూత్వా ప్రాంజలిర్వాక్యమబ్రవీత్॥ ౩

తా॥ ఈ ప్రకారమా మునీశ్వరుఁడడుగా నప్పుడు దండమువలెనే భూమిమీద వడి సాష్టాంగనమస్కారముజేసి వినయతగలిగి శరీరమునువంచి దోసిలిపట్టి యిట్లు చెప్పుచున్నాఁడు.

శ్లో॥ [illegible] స్వర్గలోకే [illegible] ।
[illegible] విద్యాధరాః [illegible] ।
[illegible] స్వర్గం [illegible] ।
[illegible] ॥ ౫

తా॥ [illegible]

శ్లో॥ [illegible] ।
[illegible] ।

తా॥ [illegible]

శ్లో॥ [illegible] ।
[illegible] । 2

తా॥ [illegible] ధ్యానముచే [illegible] చేయుచుండుచేగాని [illegible] కర్మ [illegible]

శ్లో॥ [illegible] ।
[illegible] ।
[illegible]
[illegible] కర్మణాం [illegible] ॥ F

తా॥ [illegible] కొంతకాలము [illegible] అంతట [illegible] జనించుచుందురు

నొక బ్రాహ్మణుడు ఆ పుణ్యక్షేత్రములయందు నివసించియుండెడి పుణ్యాత్ము లయిన బ్రాహ్మణులకు భగవద్భక్తులకు సంతోషకరమగు వైశాఖమాస ధర్మము లను వినుపించుచుండెను.

శ్లో॥ నారీనరాః క్షత్రియాశ్చ వైశ్యాశ్శూద్రా స్సహస్రశః ప్రాతస్స్నాత్వా సమభ్యర్చ్య మధుసూదనమవ్యయమ్ । కథాం శృణ్వంతిసతతం జయం తేనసమీరితాం । శుచిర్భూత్వామానధరా వాసుదేవకథారతాః । వైశాఖధర్మనిరతా దంభాలస్య వివర్జితాః॥

తా॥ బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులు ననెడు నాలుగుజాతులపురుషు లును స్త్రీలును అందరును వైశాఖమాసములో ప్రాతఃకాలంబున స్నానముజేసి నాశనరహితుఁడగు విష్ణుమూర్తిని పూజించి శుచిగలవారై యితరసంభాషణములను వర్జించి విష్ణుసంబంధములగునవియు, వైశాఖసంబంధములగునవియు నగు ధర్మముల యందాసక్తి గలవారలై కపటమును మూఢత్వమును విడిచి యెల్లప్పుడు ఆ జయం తుడు చెప్పుచుండిన కథలనే వినుచుండిరి,

శ్లో॥ తాంసభాంచప్రవిదాహం కౌతుకాచ్చదిదృక్షయా ।
సోష్ణీషేణమయామూర్ధ్నా నమస్కారోపినోమునే ।
తాంబూలంచముఖేకృత్వా కంచుకంచ మయాధృతమ్। ౧౩

తా॥ ఓ మునీశ్వరా! ఇట్లు కథాకాలక్షేపము జరుగుచుండు సమయములో నా సభను జూచుటయందు వాంచగలవాడనై చొక్కాయి తొడిగికొని తలపాగ జుట్టికొని తాంబూలమును నములుచు నా సభలోనికి వెళ్ళినవాడనై యొక్కమహాను భావునికైనను నమస్కరింపనైతిని.

శ్లో॥ కథావిక్షేపమకరం లోకవార్తాభిరంజసా ।
సర్వేషాంచిత్తచాంచల్య మభూద్వైలోకవార్తయా॥ ౧౪

తా॥ మఱియు నేను ఆ కథను వినకుండుటయేగాక వారు వినుచుండెడి కథ నాక్షేపించుచు యితరములగు లోకవార్తలను జెప్పుచు నక్కడ నుండెడివారి మన స్సులను చలించునట్లు జేసియుంటిని.

శ్లో॥ క్వచిద్వాసః ప్రసార్యాహం క్వచిన్నిందన్సృ-ృవిద్ధన్
ఏవంకాలోమయాసీతః కథాయాఽవతమాప్యతే॥ ౧౫

తా॥ ఒకచోట నొకనివస్త్రము లాగుచు, మఱియొకచోట నొకని నిందించుచు, నింకొకచోట మఱియొకనితో నవ్వుచు నిట్లు కథ సమాప్తియగునంతపర్యంతము పరిహాసము జేయుచుంటిని.

శ్లో॥ పశ్చాత్తేనైవదోషేణ సద్యోల్పాయుర్విసష్టధీః॥
సన్నిపాతేనపంచత్వం ప్రాప్తోహంచపరేదినే ॥ ౧౬

తా॥ అనంతరము మూఢుండనై అప్పుడు నే జేసిన దోషముచే నా యాయుర్దాయమంతయు శీఘ్రముగా నశించి సన్నిపాతరోగము సంభవించి యా మఱుదినమునందే మృతినొందితిని.

శ్లో॥ తప్తసీసజలైఃపూర్ణం నిరయంచ హాలాహాలం। ప్రాప్యభుక్త్వా యాతనాంచ మన్వంతానిచతుర్దశ। యుక్తేష్వథచలక్షేషు తథాచతురశీతిభిః। క్రమాద్యోనిషుజాతోహ వింధ్యాసీంచావ సంద్రిమే॥ దశయోజనవిస్తీర్ణే శతయోజనమున్నతే। వ్యాళోహంతామసఃక్రూర స్సప్తయోజనంకోటరే॥ భూత్వావ సామివిప్రేంద్ర కర్మణాబాధితఃపురా। అయుతంచసమాయాతా నిరాహారస్యకోటరే॥ ౨౦

తా॥ ఆటుపిమ్మట కాచబడిన సీసముచేతను, జలములచేతను నిండియున్న నరకమందుండి కొలకూటవిష మనుభవించుచు పదునాలుగు మన్వంతరములు యాతనల ననుభవించి పిమ్మట యెనుబదినాలుగు లక్షల జీవరాసులయందు క్రమముగా జన్మించుచు పిదప నొక సర్పమునై పదియామడలు పొడవును, నూఱామడలు యెత్తును గల యీ మఱ్ఱిచెట్టునందుండు ఏడామడలు విశాలముగల తొఱ్ఱలోనుండి తామసుఁడను క్రూరుఁడనై పూర్వజన్మంబున జేయఁబడిన పాపకర్మముచే బాధింపఁ బడుచు పదివేల సంవత్సరములనుండి యాహారములేక . యీ తొఱ్ఱలో నివాసము జేయుచుంటిని.

శ్లో॥ దైనాత్తముఖాంభోజ సమీరితకథామృతం।
శ్రుత్వాచక్షుశ్శ్రుతుకై స్సద్యోధ్వస్తాశుభోమునే॥

[illegible]యోనిం విష్ణు[illegible]హం దివ్యరూపధర[illegible] ।
[illegible] [illegible]త్వత్ప్రసాదాత్ [illegible]గతః ॥ ౧౨

తా॥ ఓ [illegible]! [illegible] మా మహిమవలన [illegible] [illegible] [illegible] [illegible] వినినంతనే (పుణ్యమ [illegible] [illegible] [illegible] దివ్యరూపమును ధరించినవాడనై మీకు [illegible] [illegible] మీ పాదములకు [illegible] పొందితిని.

శ్లో॥ [illegible] మిత్రం బంధు[illegible] ।
[illegible] [illegible] ॥ ౧౩

తా॥ ఓ [illegible]! [illegible] నాకు [illegible] [illegible] [illegible] తెలియదు. [illegible] నాకు [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సంబంధమును [illegible].

శ్లో॥ సాధూనాం సమచిత్తానాం సదా భూతదయావతాం ।
పరోపకారశక్తానాం [illegible] ॥ ౧౪

తా॥ [illegible] [illegible] గలవారును, ఎల్లప్పుడు ప్రాణుల [illegible] [illegible] బుద్ధి పరోపకారమునందే యుండుగలవారైన [illegible] [illegible].

శ్లో॥ మమావాక్సంగ్రహేణత్వం యథాధర్మే మతిర్భవేత్ ।
[illegible] ద్వేషస్య చక్రిణః ॥ ౧౫

తా॥ నా బుద్ధి [illegible] [illegible] యుండునట్లుగాను, [illegible] [illegible] ధ్యానము [illegible] [illegible] నన్ను [illegible] అనుగ్రహింపవలయును.

శ్లో॥ మహతాం సాధువృత్తానాం సంగతిశ్చ సదా భవేత్ ।
దారిద్ర్యమేతమేవస్యాత్ సదాంధపరమాంజనమ్ ।

తా॥ గ్రుడ్డివానికి సమస్తమును జూపునట్టి కౌటుకమవలెనే ధనమదముగలవానికి దరిద్రము, సచ్చరిత్రగల మహామహాత్ముల సహవాసము నెల్లప్పుడుండవలెను.

శ్లో॥ ఇతితంబహుధాస్తుత్వా ప్రణమ్యచ పునఃపునః ।
ప్రాంజలి ప్రణతస్తస్థౌ తూష్ణీమేవతదగ్రతః ॥ ౨౭

తా॥ ఈ ప్రకారము అనేకవిధములుగా స్తుతియించి మాటిమాటికి నమస్కరించుచు దోసిలిజేసి శిరస్సునువంచి యా మునీశ్వరునెదుట నిలుచుండిపూరకుండెను,

శ్లో॥ శంఖోదోర్భ్యాం సముత్థాప్య పూర్ణప్రేమ పరిప్లుతః ।
పస్పర్శపాణినాచాంగం శ్రుతేనచగతాగసమ్ ।
చక్రేసోనుగ్రహంతస్మిన్దివ్యరూపధరేద్విజే ।
ప్రాహతం కృపయావిష్టో భావివృత్తాంతమంజసా॥ ౨౮

తా॥ శంఖమునీశ్వరుడు మిక్కిలి ప్రేమగలవాడై చేతులతో నెత్తి కూర్చుండబెట్టి ధర్మములను వినుటచే సమస్తపాపములు నశించిన యా పురుషుని తన హస్తముచే నన్ని యవయవములను స్పృశించి శ్రేష్ఠమగు స్వరూపమును ధరించియున్న యా బ్రాహ్మణునియందు అనుగ్రహముంచి దయతోగూడినవాడై యాతనితో ముందు జరుగబోవు వాని వృత్తాంతమును జెప్ప నుపక్రమించెను.

శ్లో॥ ద్విజతేమాస మహాత్మ్యశ్రవణాచ్చ హరేరపి । మహాత్మ్య శ్రవణాత్సద్యో విధ్వస్తాఖిలబంధనః॥ అతిహాయ కళంకంచ క్రమాద్గత్వా పునర్భువి । దశార్ణవిషయే పుణ్యే భవితాత్వం ద్విజోత్తమః॥ వేదశర్మేతివిఖ్యాత స్సర్వ వేదవిశారదః ।
తత్ర తేభవితాజాతి స్మృతిరాత్యంతికీశుభా॥ ౩౦

తా॥ ఓ బ్రాహ్మణుడా! వైశాఖమాసధర్మములను వినుటవలనను, విష్ణుమూర్తియొక్క కథలను విన్నుటవలనను శీఘ్రముగానే విడపోయిన సమస్త సంసారబంధములుగలవాడవై సమస్తకలుషములను క్రమముగా బోగొట్టుకొని తిరిగి జన్మంబున పుణ్యాకరమైన దశార్ణదేశమునందు బ్రాహ్మణుడవుగా బుట్టి వేదశర్మ యను పేరుగలవాడవై సమస్తవేదశాస్త్రముల నభ్యసించినవాడవై శుభప్రదమగు పూర్వజన్మజ్ఞానముగలవాడవై యుందువు.

శ్లో॥ తథాస్మృతానుబంధ స్త్వం త్యక్తపర్యేషణస్పృహః ।
కరోషిసకలాన్ధర్మాన్ వైశాఖోక్తాన్ హరిప్రియాన్॥ ౩౩

తా॥ పూర్వజన్మ సంబంధములను తెలిసికొనినవాఁడవై ఈషణత్రయములను విసర్జించి మేలునందే వాంఛగలిగి విష్ణుమూర్తికి ప్రీతికరమైన వైశాఖమాసధర్మము లన్నియు జేయగలవు.

శ్లో॥ నిర్ద్వంద్వో నిస్పృహోసంగో గురుభక్తో జితేంద్రియః ।
సదా విష్ణుకథాలాపో భవితాత్రజన్మని॥ ౩౪

తా॥ ఆ జన్మంబున శీతోష్ణాది ద్వంద్వరహితుఁడవును, వాంఛారహితుఁడవును, మోహములేనివాఁడవును, గురువునందు భక్తిగలవాడవును, ఇంద్రియములను జయించినవాడవును, ఎల్లప్పుడు విష్ణుకథాకాలక్షేపము గలవాడవగుదువు.

శ్లో॥ తతస్సిద్ధిం సమాప్యాథ విధ్వస్తాఖిలబంధనః ।
ప్రాప్స్యసిపరమంధామ యాజ్ఞైరపిదురాసదమ్॥ ౩౫

తా॥ ఇట్లు చేయుచుండఁగా సమస్తబంధములను విడగొట్టుకొని ఫలసిద్ధిని బొంది యజ్ఞములచేతనయినను బొందశక్యముగాని యుత్కృష్ట స్థానమగు విష్ణులోకమును బొందగలవు.

శ్లో॥ మాభైషీఃపుత్రభద్రంతే భవితామత్ప్రసాదతః ।
హాస్యాద్భయాత్తథాక్రోధా ద్ద్వేషాత్కామాదథాపివా ।
స్నేహాద్వాసకృదుచ్చార్య విష్ణోర్నామాఘహారిచ ।
పాపిష్ఠా అపిగచ్ఛంతి విష్ణోర్ధామ నిరామయమ్॥ ౩౬

తా॥ కుమారునితో సమానమైనవాఁడా! నీవు భయపడకుము. నా యనుగ్రహము వలన నీకు శుభము కలుగగలదు. పరిహాసముచేగాని, భయముచేగాని, కోపముచేగాని, విరోధముచేగాని, కోరికచేగాని లేక స్నేహముచేగాని, ఏ విధముగానైనను పాపములను బోగొట్టునట్టి విష్ణునామమును ఒక్కపర్యాయమైనను స్మరించినయెడల పాపాత్ములైనను నాశనరహితమగు విష్ణులోకము బొందగలరు.

శ్లో॥ కిముతశ్రద్ధయాయుక్తా జితక్రోధా జితేంద్రియాః ।
దయావంతః కథాంశ్రుత్వా గచ్ఛంతీతిద్విజోత్తమ॥ ౩౭

తా॥ ఓ బ్రాహ్మణశ్రేష్ఠుఁడా! శ్రద్ధగలవారును, క్రోధములేనివారును, ఇంద్రియములను జయించినవారును, దయగలవారునగు సత్పురుషులు వైకుంఠమును బొందగలరని చెప్పనక్కరయేలేదు.

శ్లో॥ కేచిత్కేవలయాభక్త్యా కథాలాపైకతత్పరాః ।
సర్వధర్మోజ్ఝితావాపి యాంతివిష్ణోః పరంపదమ్॥ ౩౯

తా॥ కొందరు సమస్తధర్మములను విడిచిపెట్టినవారైనను ముఖ్యముగా విష్ణుభక్తిసేపొంది యా భగవంతుని సంబంధమగు కథలను సంభాషించుటయందే యాసక్తి గలవారై విష్ణులోకమును బొందుచున్నారు.

శ్లో॥ ద్వేషాదినాచభక్త్యావా కేచిద్విష్ణుముపాసతే ।
తేపియాంతిపరంధామ పూతనేవాసువారిణే॥ ౪౦

తా॥ కొందరు భక్తిచేతను, కొందరు విరోధముచేతను విష్ణువును సేవించి ముక్తిని బొందుచున్నారు. అది యెట్లాగుననఁగా, పూతనయను రాక్షసి కృష్ణమూర్తి యొక్క ప్రాణములను తీయవలయునని వచ్చి యా కృష్ణునిచే తానే చంపబడి వైకుంఠమును బొందినవిధముగానే పొందుచుందురు.

శ్లో॥ మహద్భిస్సంగతోనిత్యం వాగ్వ్యాపారస్తదాశ్రయః ।
ముముక్షూణాంచ కర్తవ్య స్సువిధిశ్రుతిచోదితః॥ ౪౧

తా॥ మోక్షమునందు వాంఛగలవారు సత్పురుషులతో సహవాసము, ఎల్లప్పుడును వారితో సంభాషించుట, వారిని యాశ్రయించుట యిట్టి సద్వ్యాపారములు చేయదగినవని శ్రుతులయందు జెప్పబడెను.

శ్లో॥ సవాగ్విసర్గో జనతాఘ విప్లవో యస్మి న్ప్రతిశ్లోక
మబద్ధవత్యపి । నామా న్యనంతస్య యశోంకితాని
శ్రుణ్వంతి గాయంతి గృణంతి సాధవః ॥ ౪౨

తా॥ ఏ శ్లోకమందైనను తప్పులుండినను విష్ణునామములు కూర్చబడియుండినేని సత్పురుషులు అట్టి నామములు గల శ్లోకములను వినుచు గానముచేయుచు తలచుచుందురు కాబట్టి విష్ణుసంబంధమగు సంభాషణములే సమస్తజనుల పాపములను బోగొట్టును.

శ్లో॥ యఃకష్టసేవాం నచ కాంక్షతే విభుర్నవాధనం భూరి
నరూపయౌవనే । స్మృత స్సకృద్గచ్ఛతి ధామ భాస్వరం
కంవా దయాళుం శరణం ప్రవజేత॥ ౪౩

తా॥ ఏ ప్రభువు అతికష్టమైన సేవనుగాని, విశేషధనమునుగాని, ఆకారమును గాని, యౌవనమునుగాని కోరక తన నామస్మరణమునే గోరుచుండునో అట్టి భగవంతుని నామస్మరణము ఒక్కపర్యాయము చేసినను ప్రకాశించుచుచు వైకుంఠమును బొందును. కాబట్టి అట్టివానిని విడిచి మరియొక యే దైవమును రక్షకునిగా పొందును ?

శ్లో॥ తమేవశరణం యాహినారాయణమనామయం ।
భక్తవత్సలమవ్యక్తం చేతోఽగమ్యం దయానిధిమ్॥ ౪౪

తా॥ నాశనరహితుఁడును, భక్తులయందు ప్రేమగలవాఁడును, గోచరుఁడు కానివాఁడును, జ్ఞానమువలననే తెలియదగినవాఁడును దయాసముద్రుండునగు ఆ నారాయణమూర్తినే రక్షకునిగా పొందుము.

శ్లో॥ కురుసర్వానిమాం ధర్మాన్వైశాఖోక్తాన్మహామతే ।
తేనతుష్టోజగన్నాథ శ్శర్మతేచవిధాస్యతి ॥ ౪౫

తా॥ విశేషబుద్ధిగలవాఁడా ! వైశాఖమాసమును గురించి చెప్పఁబడిన సమస్త ధర్మములను చేసితివేని జగత్ప్రభువగు ఆ నారాయణమూర్తి సంతసించి నీకుసుఖము నియ్యగలడు.

శ్లో॥ ఇత్యుక్త్వావిరరామాథ వ్యాధందృష్ట్వాసువిస్మితః ।
సదివ్యఃపురుషఃప్రాహ పునస్తం మునిపుంగవమ్॥ ౪౬

తా॥ ఈ ప్రకారము శంఖమునీశ్వరుడు పలికి చాలించెను. అనంతరము యా దివ్యపురుషుఁడు కిరాతుని జూచి యాశ్చర్యమును బొంది తిరిగి యా మునీశ్వరునితో నిట్లు నిట్లు పలుకుచున్నాడు.

దివ్యపురుషః॥శ్లో॥ ధన్యోఽస్మ్యనుగృహీతోఽస్మిత్వయా శంఖదయాళునా । దిష్ట్యాగతామేదుర్యోని ర్యామిచైవపరాంగతిమ్ః

తా॥ దివ్యపురుషుడు పలురుచున్నాడు. ఓ శంఖమునీశ్వరా ! దైవవశమున

దయాస్వభావముగల నీవు నన్ను అనుగ్రహించుటచే నే ధన్యుఁడనైతిని. నా హీన జన్మము తొలగిపోయెను. ఉత్తమలోకమును బొందగలను.

శ్లో॥ ఇతితంచపరిక్రమ్య వ్యానుజ్ఞాతోదినంయయౌ।
తతస్సోయమభూద్రాజన్ శంఖోవ్యాధేనతోషితః॥ ౪౮

తా॥ ఈ ప్రకార మా దివ్యపురుషుఁడు పలికి యా మునీశ్వరునిచుట్టు దిరిగి ప్రదక్షిణముజేసి యా మునీశ్వరునివలన యనుజ్ఞపడసి స్వర్గలోకమునకు వెళ్ళెను. ఓ రాజా! అనంతరము సాయంకాలమాయెను. అప్పుడు కిరాతుడు శంఖమునీశ్వరున కనేక యుపకారములను జేసి సంతోషపెట్టెను.

శ్లో॥ సంధ్యాంసాయంతనీంకృత్వా రాత్రిశేషంనినాయచ। నానాఖ్యానైశ్చభూపానాం దేవానాంచమహాత్మనామ్॥ లీలాభిరవతారాణాం దృష్టగోష్ఠిభిరేవచ। బ్రాహ్మేముహూర్తేచోత్థాయ పాదౌప్రక్షాళ్యవాగ్యతః। ధ్యాయేచ్చ తారకం బ్రహ్మ కృత్వాశౌచాది సత్క్రియాః॥

తా॥ ఆ మునీశ్వరుడు సాయంకాల సంధ్యావందనముజేసి రాజులయొక్కయు దేవతలయొక్కయు, మహానుభావులయొక్కయు కథలను భగవంతుని దశావతార విలాసములను, మరియు తాముజూచిన యితర చరిత్రములను జెప్పుకొనుచు వారిద్దరును యా రాత్రిని గడిపిరి. పిమ్మట ఆ మునీశ్వరుఁడరుణోదయకాలంబున లేచి పాదప్రక్షాళనము జేసికొని శుచిగానుండి సమస్త క్రియలనుజేసి మౌనము నవలంబించి తారకబ్రహ్మమును ధ్యానించెను.

శ్లో॥ వైశాఖేమేషగేసూర్యే స్నాత్వాప్రాక్చభగోదయాత్।
కృత్వాసంధ్యాదికంకర్మ తథాసంతర్ప్య చాఖిలాన్।
వ్యాధమాహూయహృష్టాత్మా మూర్ధ్ని ప్రోక్ష్యనిరీక్ష్యచ॥
రామేతిద్వ్యక్షరంనామ దదౌవేదాధికంశుభమ్॥

తా॥ పిమ్మట వైశాఖమాసములో సూర్యుఁడు మేషసంక్రమణమును బొంది యుండఁగా సూర్యోదయముకంటె ముందుగా స్నానసంధ్యావందనాది నిత్యకృత్యముల నెరవేర్చి సమస్తదేవతలను తృప్తినొందించి సంతుష్టాంతరంగుఁడై కిరాతుని పిలిచి మంత్రోదకమును శిరస్సునజల్లి వేదములకంటె నధికమైనదియు, శుభముల నొసఁగునదియునగు <u>రామ</u>, <u>అను రెండక్షరములు గల మంత్రముపదేశించెను.</u>

శ్లో॥ విష్ణోరేకైకనామాపి సర్వవేదాధికంమతమ్ ॥
తేభ్యశ్చానంతనామభ్యో ధికంనామ్నాం సహస్రకం ।
తాదృఙ్నామసహస్రేణ రామనామసమంమతమ్ ॥ ౫౪

తా॥ విష్ణుమూర్తియొక్క నామము ఒకటైనను అన్ని వేదములకంటె నధికమైనది. కాఁబట్టి విష్ణుమూర్తియొక్క అటువంటి నామములు మితిలేక అనేకములుగానున్నవి, వానిలో సహస్రనామములు మిక్కిలి యధికమైనవి. కాఁబట్టి అట్టి సహస్రనామములతో ,రామ, అను రెండక్షరములుగల పదము సమానముగా జెప్పఁబడిరది.

శ్లో॥ తస్మాద్రామేతితన్నామ జపవ్యాధ నిరంతరం ।
ధర్మానేతాఁకురువ్యాధ యావదామరణాంతికమ్॥ ౫౫

తా॥ ఓ కిరాతుఁడా! ఇట్టి మహత్తుగలది కాఁబట్టి యెల్లప్పుడు రామనామ జపింపుము. నీవు మరణించువరకు వైశాఖధర్మములను జేయుచుండుము.

శ్లో॥ తతస్తేభవితాజన్మ వల్మీకస్య ఋషేఃకులే ।
వాల్మీకిరితినామ్నాచ భూమౌఖ్యాతిమవాప్స్యసి॥ ౫౬

తా॥ అనంతరము నీవు వల్మీక మునీశ్వరునకుఁబుట్టి వాల్మీకుండను మునీశ్వరుడవై భూమిలో ప్రసిద్ధిజెందగలవు.

శ్లో॥ ఇతివ్యాధం సమాదిశ్య ప్రతస్థే దక్షిణాందిశం । వ్యాధోపితం పరిక్రమ్య ప్రణమ్యాచ పునః పునః । కించిద్దూరాతుగోభూత్వా సరుదన్విరహాతురః । యావద్దృష్టిపథంతావత్పశ్యన్తస్యగతిం పునః । పునర్నివవృతేకృచ్ఛ్రాత్తమేవ హృదిచింతయన్॥ ౫౭

తా॥ ఈ ప్రకారమా కిరాతునకుపదేశము జేసి యా మునీశ్వరుఁడు దక్షిణదిక్కుగా ప్రయాణమాయెను. అంతట కిరాతుఁడా మునీశ్వరునకు మాటిమాటికి ప్రదక్షిణముజేయుచు నమస్కరించుచు యా మునీశ్వరునితో గూడ కొంచెందూరం వెళ్ళి సాగనంపి యా మునీశ్వరుఁడు వెళ్లుటకు సహింపనివాడై దుఃఖించుచు కండ్లకు అగుపడునంతవరకు ఆ మునీశ్వరుని జూచుచూ, యా మునీశ్వరుని మనస్సులో తల్లచుకొనుచు అతికష్టప్రయత్నముతో వెనుకకు మరలివచ్చెను.

శ్లో॥ వనంనిర్మాయతన్మార్గే ప్రపాంకృత్వాసు నిర్మలాం।
అతియోగ్యానిమార్గ ధర్మాన్వైశాఖోక్తాంశ్చకారహ।

తా॥ అనంతర మా కిరాతుఁడు ఆ మార్గములో నొక తోటను వేయించి చలి వేంద్ర మేర్పరచి నిర్మలమగు జలమునిచ్చుచు మిక్కిలి యోగ్యములగు వైశాఖధర్మములను చేయుచుండెను.

శ్లో॥ వన్యైః కపిత్థపనసై ర్జంబూచూతాదిభిఃఫలైః ।
మార్గగానాం సమార్తానా మాహారం పరికల్పయన్ ।

తా॥ అనేక ఫలవృక్షములుగల తోటల నేర్పఱచి వెలగపండ్లుఁ పనసపండ్లు నేరేడుపండ్లు, మామిడిపండ్లు మొదలగువానిని మార్గాయాసముచే నలసియున్నవారలకు నాహారముగా నిచ్చుచుండెను.

శ్లో॥ ఉపానద్భిశ్చందనైశ్చ చత్రైశ్చవ్య జనైరపి।
వాలుకాస్త్రణోపేత ఛాయాభిశ్చ క్వచిత్క్వచిత్ ।
అపాజహార పాంథానాం శ్రమం స్వేదోద్భవం తథా ౬౨

తా॥ పాదుకలను, మంచిగంధములను, గొడుగులను, విసనకఱ్ఱనిచ్చుచుండి యిసుకతిన్నెలయందు అక్కడక్కడ నీడగానుండునట్లు ఆచ్ఛాదనలు వేసి క్రింద ఆ స్తరణములనుంచి మార్గస్థులను కూర్చుండబెట్టుచు నిట్లు మార్గాయాసమును, చెమటను పోగొట్టుచుండెను.

శ్లో॥ ప్రాతస్స్నాత్వాది వారాత్రం జపన్నామేతివైమనుం ।
వ్యాధజన్మనినాయాసౌ వల్మీకస్యసుతోభవత్ । ౬౩

తా॥ ఈ ప్రకార మా కిరాతుఁడు పరోపకారము జేయుచు ప్రాతఃకాలంబున స్నానముజేసి రాత్రింబవళ్ళును "రామ" యను మంత్రమును స్మరింపుచు ఆ కిరాతజన్మమును వెళ్ళబుచ్చి, వల్మీకమునీశ్వరునకు తనయుఁడుగా బుట్టెను.

శ్లో॥ కృష్ణనామా మునిఃకశ్చిత్తస్మిన్నేవ సరోవరే।
తపోనైదుస్తరంతేపే బాహ్యవ్యాపారవర్జితః॥ ౬౪

తా॥ వల్మీకమునీశ్వరుని వృత్తాంతమేమియనఁగా పూర్వకాలంబున కృష్ణుఁడను యొక మునీశ్వరుఁడు ఇంద్రియవ్యాపారములను విడిచి ఆ సరస్సునందే విశేషకాలము

అతికఠినమగు తపస్సుజేసెను.

శ్లో॥ వల్మీకమభవద్దేహే తస్యకాలేన భూయసా ।
వల్మీకఇతితంప్రాహు రతోవై మునిపుంగవమ్॥ ౬౫

తా॥ అప్పుడు చలింపక విశేషకాలము తపస్సుజేయగా ఆమునీశ్వరునిదేహము చుట్టును పుట్టలుపట్టుటచేత వల్మీకముని యని చెప్పుచుండిరి.

శ్లో॥ పశ్చాత్తపో విరామాంతే కృష్ణా స్మృతిపథంగతే ।
స్త్రియోవిస్తరతోరాజన్ స్ఖలితంచేంద్రియంమునేః॥ ౬౬

తా॥ పిమ్మట కొంతకాలమునకు తపస్సిద్ధియైన పిమ్మట తపస్సు చాలించెను, అనంతర మా మునీశ్వరుఁడు లోకవ్యాపారము ననుసరించగా ఇంద్రియములుచలించి స్త్రీలయందు వాంఛగలిగెను.

శ్లో॥ జగ్రాహశైలూషీకా చిత్తస్యాంజజ్ఞేవనేచరః ।
వాల్మీకిరితివిఖ్యాతో భువనేషుమహాయశాః ॥

తా॥ అనంతరమా మునీశ్వరుని యొక నాట్యకత్తె భ్రమింపగా ఆ స్త్రీయందు యీ కిరాతుడు జన్మించెను. ఇట్లు వల్మీకమునీశ్వరునివలన బుట్టినవాడుగాన వాల్మీకి ముని యీ మూడులోకములయందు విశేషకీర్తిగలవాడై ప్రసిద్ధిజెందెను.

శ్లో॥ యోవై రామకథాందివ్యాం స్వైఃప్రబంధైర్మనోహరాం ।
లోకేప్రఖ్యాపయామాస కర్మబంధనికృంతనీమ్॥ ౬౭

తా॥ సమస్త కర్మబంధములను నశింపజేయునట్టి శ్రేష్ఠమైన శ్రీరామచరిత్రమును తన కవిత్వముచే శ్రీమద్రామాయణముగాజేసి యీ లోకములో ప్రసిద్ధిజెందునట్లుగా ప్రవర్తించిన మహానుభావుడు వాల్మీకమునియే.

శ్రుతదేవః॥శ్లో॥ పశ్యవైశాఖమాహాత్మ్యం భూపాలాద్వ్యాపిభూతిదం
వ్యాధోప్యపానహాదత్వా ఋషిత్వంప్రాపదుర్లభం॥ ౬౮

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. ఓ రాజా! వైశాఖమాహాత్మ్యము యెటువంటి ఫలముగలనిదైనదో వింటివా? క్రూరవృత్తిగలవాఁడయినను యీ కిరాతుఁడు పాదుకలనిచ్చి యెవరును పొందశక్యముగాని జన్మమునుబొందెను. కాబట్టి యీ వైశాఖధర్మము మిక్కిలి యుత్తమమైనది యగుచు నిప్పటికి నైశ్వర్యముల నిచ్చుచున్నది.

శ్లో॥ యఇదంపరమాఖ్యానం పాపఘ్నం రోమహర్షణం ।
శృణుయాచ్ఛ్రావయేద్వాపి నభూయస్తనపోభవేత్ ॥ ౨౦

తా॥ పాపములను బోఁగొట్టునదియు, ఆనందమును గలిగించునదియునగు శ్రేష్ఠమైన యీ చరిత్రమును వినినవారలును, ఇతరులకు వినిపించినవారలును తిరిగి భూలోకమునందు జన్మింపరు.

నారదాంబరీష సంవాదే
వాల్మీకేర్జన్మ కథనం నామ ఏకవింశోధ్యాయ స్సమాప్తః

అథ ద్వావింశోధ్యాయః

మైథిలేయః॥శ్లో॥ కాహ్యస్మిన్తిథయఃపుణ్యా మాసేవైశాఖసంజ్ఞికే ।
కానిదానానిశస్తాని తాసుతాసువిశేషతః ॥
కైఃప్రఖ్యాతాశ్చవైలోకే ఏతదాచక్ష్వవిస్తరాత్ ॥

తా॥ హేమాంగుఁడడుగుచున్నాఁడు. ఓ మునీశ్వరా! ఈ వైశాఖమాసములో శ్రేష్ఠములగు తిథులేవి? ఆయాదానములలో శ్రేష్ఠములగు దానములేవి? ఈ ధర్మము లెవరివలన యీ లోకములో ప్రసిద్ధిజెందియున్నవి? దీనినంతయు సవిస్తరముగా జెప్పవలయునని హేమాంగుడడిగెను.

శ్రుతదేవః॥శ్లో॥ త్రింశచ్ఛతిథయఃపుణ్యా వైశాఖేమేషగేరవౌ॥
ఏకాదశ్యాంకృతంపుణ్యం కోటికోటిగుణంభవేత్ ॥

తా॥ శ్రుతదేవుఁడు చెప్పుచున్నాఁడు. ఓ రాజా! సూర్యుఁడు మేషరాశిని బొందియుండఁగా వైశాఖమాసము ముప్పదిదినములును ప్రశస్తములైనవే. అయినను వానిలో సూర్యుఁడు మేషరాశియందుండఁగా నుండు యేకాదశి మిక్కిలి పుణ్యకరమయినది. ఆ దినమున జేసిన పుణ్యము అనేక కోట్లకొలఁది పుణ్యమును వృద్ధి చేయునది యగును.

శ్లో॥ సర్వదానేషుయత్పుణ్యం సర్వతీర్థేషుయత్ఫలమ్ ।
సమవాప్నోతివైశాఖే ఏకదశ్యాంజలాప్లుతః॥ 3

తా॥ వైశాఖమాసములో ఏకాదశీ దినమునందు ప్రాతఃకాలంబున స్నానము

జేసియెడల సమస్తదానములయందుండు ఫలమును, సమస్తక్షేత్రములయందుండు పుణ్యమును బొందగలడు.

శ్లో॥ స్నానం దానం తపోహోమో దేవతార్చనసత్క్రియాః ।
కథాయాశ్శ్రవణంచైవ సద్యోముక్తివిధాయకమ్॥

తా॥ ఆ దినంబున స్నానమునుజేయుట, దానము నిచ్చుట, తపస్సుజేయుట, హోమముజేయుట, దేవతాపూజ మొదలగు సదాచారములను జేయుట, విష్ణుకథలను వినుట వీనిని జేసినయెడల శీఘ్రముగా ముక్తికలుగగలదు.

శ్లో॥ రోగాద్యుపహతోయస్తు దరిద్రేణాపీడితః ।
శ్రుత్వాకథామిమాంపుణ్యాం కృతకృత్యోభవేన్నరః॥

తా॥ రోగాదులచే పీడింపబడినవాడుగాని, దరిద్రుడుగా నుండువాడుగాని పుణ్యకరమగు యీ విష్ణుకథను వినినయెడల సార్థకమైన జన్మగలవాడగును.

శ్లో॥ అస్నాత్వాచాప్యదత్వాచ యేనసీతా ఇమాశ్శుభాః ।
సగోఘ్నశ్చ కృతఘ్నశ్చ పితృఘ్నశ్చాత్మహాస్మృతః ।
జలాశయాశ్చస్వాధీనా స్వాధీనంచకళేబరమ్॥

తా॥ స్నానముజేయదగిన తటాకాదులుండగాను, తన శరీరము స్వస్థతగా నుండగాను యెవడు స్నానముజేయకయును, ధర్మముజేయకయును శుభములనొసగు వైశాఖమాస దినములను వ్యర్థముగా గడపునో వాడు గోహత్యజేసినవాడుగాను, చేసిన మేలును మరచినవాడుగాను, పితృహత్యజేసినవాడుగాను, ఆత్మహత్యజేసికొనినవాడుగాను జెప్పబడెను.

శ్లో॥ మాధవో మనసాసేవ్యః కాలశ్చసుగుణోత్తమః ।
సాధనశ్చదయావంతః కోనసేవేతమాధవమ్॥ ర

తా॥ శరీరము స్వస్థముగా లేని సమయమునందు సుగుణములుగల యీవైశాఖమాసమును గురించి మనస్సులోనైనను స్మరించవలయును. ఆ కాలంబున సత్పురుషులు ప్రాణులయందు దయగలిగియుందురు. మిక్కిలి యుత్తమమగు వైశాఖమాసమును ప్రీతివారును సేవింతురు.

శ్లో॥ దరిద్రైశ్చ ధనాఢ్యైశ్చ పంగుభిశ్చాంధకైస్తథా ।
షండైశ్చవిధవాభిశ్చ నారీభిశ్చ నరైస్తథా॥

కుమార యువ వృద్ధైశ్చ రోగార్తైరపి భూమిప ।
అతీవవికసాధ్యోహి ధర్మోవైశాఖగోచరః॥ ౧౦

తా॥ ఓ రాజా! దరిద్రులు, ధనముగలవారు, కుంటివారు, గ్రుడ్డివారు, నపుంసకులు, విధవలు, సువాసినులు, పురుషులు, పిల్లలు, యౌవనముగలవారు, ముసలివారు, రోగపీడితులు మొదలగు సమస్తమైనవారికిని వైశాఖధర్మము మిక్కిలి సులభముగా జేయదగియున్నది.

శ్లో॥ మాసమేనమనుప్రాప్య ధర్మాంకురమిమం శుభం॥ ౧౧
కోనుయత్నంచకురుతే తస్మాత్కోఽన్యపరశ్శుభః॥

తా॥ ధర్మములకు కారణమైనదియు శుభప్రదమగు వైశాఖమాసము రాగా నప్పుడు ధర్మము జేయవయునని యెవఁడు ప్రయత్నించునో వానికంటె మేలును బొందువాడు మఱియొకడు లేడు.

శ్లో॥ యోఽతీవసులభాఁ ధర్మాన్నకరోతి నరాధమః ।
తస్యైవసులభాఁ లోకా నరకానాత్రసంశయః ౧౨

తా॥ మిక్కిలి సులభమగు వైశాఖధర్మములను ఏ నరాధముడు చేయడో అట్టివాడు నరకలోకములను సులభముగానే పొందును. ఈ విషయమైసందేహంలేదు

శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామి తస్మిన్మాసేచకోత్తమా।
తాంతిథిం సర్వపాపఘ్నం దధ్యస్సారమివోద్ధృతమ్॥ ౧౩

తా॥ పెరుగును తఱచి వెన్నను తీసినట్లుగా సమస్తపాపములను బోగొట్టునట్టి వైశాఖమాసములో నుత్తమమగు తిథిని చెప్పెదను.

శ్లో॥ చైత్రమాసిమహాపుణ్యే మేషసంస్థే దివాకరే ।
పాపఘ్నీ పితృదేవత్యా గయాకోటిఫలప్రదా॥ ౧౪

తా॥ సూర్యుఁడు మేషరాశియందుండగా పుణ్యకరమైన చైత్రమాసమునందు పితృప్రీతికరమగు తిథియే పాపములను బోగొట్టునదియు గయలో కోటిపిండప్రదానములజేసిన ఫలముగలదియు నగును.

శ్లో॥ అత్రైవశ్రూయతేపుణ్యా పితృగాథాపురాతనీ ।
నరకేపితౄనుద్దిశ్య సావర్ణాశాసతిక్షితిమ్॥ ౧౫

తా॥ సావర్ణికమనువు పూర్వము భూమిని పరిపాలించుకాలములో యీ విష యమై నరలోకమునందు పితృదేవతలను గురించి జరిగినదియు పుణ్యకరమైనదియు నగు ప్రాచీన పితృకథ యొకటి తెలియబడుచున్నది.

శ్లో॥ త్రింశత్కలియుగస్యాంతే సర్వధర్మవిసర్జితే ।
ఆనర్తేతుద్విజఃకశ్చి ద్ధర్మవర్ణ ఇతిశ్రుతః ॥ ౧౭

తా॥ ముప్పది కలియుగములు గడచినపిమ్మట సమస్తధర్మములు నశించివుండు కాలములో ఆనర్తదేశమునందు ధర్మవర్ణుడనెడు నొక బ్రాహ్మణుండెను.

శ్లో॥ దృష్ట్వాకలియుగేరాజన్ జనాన్పాపరతాన్మునిః ।
తస్యైవ ప్రథమేపాదే వర్ణధర్మవివర్జితే ॥
సకదాచిత్సత్రయాగం మునీనాంతు మహాత్మనాం ।
అగమత్పుష్కరక్షేత్రే కుర్వతాం మానధారిణామ్ః ౧౮

తా॥ ఓ రాజా ! అప్పుడా ధర్మవర్ణుఁడను మునీశ్వరుడు కలియుగములో మొదటిపాదములోనే సమస్తధర్మములను విడిచి యక్కడజనులందరు పాపములను జేయుట జూచి యొకప్పుడు పుష్కరక్షేత్రమునందు మహానుభావులగు మునీశ్వరులు మానముగలవారలై సత్రయాగమును జేయుచుండగా నచ్చటికేగెను.

శ్లో॥ తత్రచాసన్పుణ్యకథాం ఋషీణాంశాస్త్రగోచరాం ।
తత్రకేచిత్కలియుగం ప్రశశంసుర్ధృతవ్రతాః॥ ౧౯

తా॥ అనంతర మచ్చట మునీశ్వరులు శాస్త్రసిద్ధములగు పుణ్యకథను జెప్పు కొనుచుండగా నచ్చట గూర్చుండెను. వారిలో కొందరు కర్మములయందు శ్రద్ధ గలవారలు కలియుగము నుత్తమమైనదానిగా పొగడుచుండిరి.

శ్లో॥ కృతేయద్వత్సరాత్సాధ్యం పుణ్యంమాధవతోషణం ।
త్రేతాయాంమాసతస్సాధ్యం ద్వాపరేపక్షతోనృప॥ ౨౦
తస్మాద్దశగుణంపుణ్యం కలౌవిష్ణుస్మృతేర్భవేత్ ।
అత్యల్పమపివైపుణ్యం కలౌకోటిగుణంభవేత్ ॥ ౨౧

తా॥ సమస్తధర్మములు నశించినప్పటికిని కలియుగ మేరీతి యుత్తమమయిన దనగా, కృతయుగంబున సంవత్సరములో జేసిన విష్ణుప్రీతికరమగు పుణ్యము త్రేతా యుగమునందు మాసములో సంభవించును. ఓ రాజా ! అదియే ద్వాపరయుగంలో

పదునైదుదినములలో సంభవించును. కలియుగములో నొక్కసారి విష్ణునామస్మరణము జేసినయెడల నా పుణ్యముకంటె పదిరెట్లు యెక్కువ పుణ్యము సంభవించును. మఱియు కలియుగముకా జేసినపుణ్యము స్వల్పమైనను కోటిగుణములు కలిగియుగును.

శ్లో॥ దయాపుణ్యవిహీనేతు దానధర్మ వివర్జితే । యదిదానం నకు
రుతే సకృదుచ్చార్యవై వారిమ్ । సఏవచోర్ధ్వగో నూనం దుర్భి
క్షేచాన్నదోయథా । ఏతత్ప్రసంగావసరే నారదోభ్యేత్యవై
మునిః । కరేణై కేన శిశ్నంచ జిహ్వాంచై కేనవై హాసన్ ।
ప్రగృహ్యోన్మత్తవత్తత్ర ననర్తమునిసత్తమః॥ ౨౮

తా॥ దయయు, పుణ్యము, దానము, ధర్మము మొదలగునవి నశియించిన ఈ కలియుగములో నెవఁడు ధర్మము చేయనివాడైనను ఒక్కసారి విష్ణునామస్మరణము జేయునో వాడే దుర్భిక్షకాలములో నన్నమిడినవాఁడువలెనే యుత్కృష్టలోకమును బొందదగినవాడు. కావున కలియుగ ముత్తమమైనదని యచ్చటనుండు మునీశ్వరులు ప్రశంసజేయుచుండఁగా నంతట నారదమునీశ్వరుఁడు వచ్చి యొక హస్తముతో శిశ్నమును, ఒక హస్తముతో నాలుకను పట్టుకొని పిచ్చివానివలెనే యచ్చటనాట్యమును జేయుచుండెను.

శ్లో॥ సభ్యాస్తదాతమత్యూచుః కిమేతదితినారద ।
ప్రత్యువాచసతాంత్సర్వాన్ నృత్యంనృత్యన్ హాసన్సుధీః॥ ౨౯

తా॥ ఇట్లు నాట్యముజేయుట నా సభికులు జూచి ఓ నారదా! ఏమిటి ఈ వెఱ్ఱితనమని యడుగఁగా మిక్కిలి బుద్ధిశాలియగు యా నారదుడు నవ్వుచు నాట్యమును జేయుచు ఆ సభికులందరితో నిట్లు చెప్పనారంభించెను,

శ్లో॥ సంతోషాయదిహప్రోక్తం నృత్యైర్భిర్భావితాత్మభిః ।
సిద్ధావయంనసందేహః పుణ్యోయంకలిరాగతః ।
తత్సత్యంసచ సందేహో బహుస్వల్పేనసాధ్యతే ।
స్మరణాత్తోషమాయాతి కేశవఃక్లేశనాశనః॥ ౩౦

తా॥ కాట్యమును జేయించునట్టియు, మహానుభావులునగు మీచేనిప్పుడు జెప్పబడినది సంతోషకరమైనది. మేము ఫలసిద్ధిని పొందితిమి. సంశయములేదు. యీ వచ్చిన కలియుగము పుణ్యప్రదమైనదియే. స్వల్పధర్మముచేసైనను విశేషపుణ్యము

సంభవించుటయు సత్యమే. సందేహము లేదు. పాపములను నశింపజేయు విష్ణుమూర్తియు తవ నామస్మరణము నొక్కసారి చేసిన సంతోషించుట నిజమేయగును.

శ్లో॥ తథాపివః ప్రవక్ష్యామి దుర్ఘటంచ ద్వయం ధ్రువం।
శిశ్నస్య నిగ్రహః పుత్రా జిహ్వాయా అపినిత్యశః ।
ద్వయద్ధిభ వేద్యస్య సపవస్యాశ్చ జనార్దనః ।
భవద్భిరాత్రస్థాతవ్య తస్మాత్కలియుగాగమే॥ ౨౯

తా॥ పుత్రసదృశులగు యో మునులారా! ఈ ప్రకారమైనప్పటికి మీకు నొక విషయము చెప్పెదవినుడు. నేను నాలుకను శిశ్నమును బట్టుకొనుట కారణ మేమియనగా శిశ్నేంద్రియమును జయించుటయును, జిహ్వేంద్రియమును జయించుటయు నీ రెండు కార్యము లీ కలియుగములో జేయుట కష్టసాధ్యము. నిశ్చయము. ఈ రెండు కార్యముల నెల్లపుడు ఎవడు చేయునో వానికే విష్ణుమూర్తి యనుగ్రహము కలవాడగును. కాబట్టి ఈ కలియుగములో నిచ్చట మీకు నుండతగదు.

శ్లో॥ పాషండం భారతంహిత్వా సంచరధ్వం యథాసుఖం।
యత్రకుత్రాపి దేశేషు మనోయత్రప్రసీదతి॥ ౩౦

తా॥ ఈ కలియుగములో వేదబాహ్యమగు నీ భరతఖండమును వదలి మరియొక ప్రదేశమునందెక్కడైనను మీ మనస్సున నిష్టముగానుండు ప్రదేశమునకు వెళ్ళి యచ్చట మీ యిష్టానుసారముగా సంచరింపుడు.

శ్లో॥ ఇతితద్వచనంశ్రుత్వా మునయశ్శంసితవ్రతాః ।
సత్రంసమాప్యసహసా యయుస్తేచ యథాసుఖమ్॥ ౩౧

తా॥ ఈ ప్రకారమా నారదమునీశ్వరుడు చెప్పిన వృత్తాంతమునువిని నియమముతో గూడిన వ్రతముగల యా మునీశ్వరులు తాము చేయు సత్రయాగమును సమాప్తినొందించి యా మునులందరు తమకిష్టమైన ప్రదేశములకు శీఘ్రముగా నేగిరి.

శ్లో॥ ధర్మవర్ణోపితచ్ఛ్రుత్వా త్యక్తుంభూమిం మనోదధే ।
సవ్రతశ్చోర్ధ్వతేజస్కో ధృత్వాదడకమండలూ ।
జటావల్కలధారీచ భూత్వాచైవం యయౌపునః ।
కలౌయుగేత్వనాచారాన్ ద్రష్టుంవిస్మితమానసః॥ ౩౩

తా॥ అనంతరము ధర్మవర్ణుఁడును ఆ నారదుడు జెప్పిన వృత్తాంతమును విని యాశ్చర్యమును జెంది యా భూమియందు నుండుటకు విష్టము లేనివాడై సద్వ్రతము నవలంబించి ఇంద్రియములను జయించి దండము, కమండలము, జడలు నారచీరలను ధరించి యిప్పు డీ కలియుగములో మనుష్యులా నాకహీనులై యెట్టి ప్రవర్తన గల వారలై యుందురో చూడవలయునని యొడు కుతూహలముతో తిరిగి భూప్రదేశము నకు వెళ్ళెను.

శ్లో॥ తత్రాపశ్యజ్జనాన్ ఘోరా న్పాపాచార రతాన్ఖలాన్ ॥
పాషండినోద్విజాస్సర్వే శూద్రాః ప్రవ్రజిన స్తథా॥ ౩౪

తా॥ అక్కడ పాపాచారములయందే యాసక్తి గలవారును, శూద్రులును, దుర్మార్గులునగు మనుష్యులను జూచెను. ఆ పాపాత్ముల ప్రవర్తన ఏలాగునుండెననగా బ్రాహ్మణులందరును వేదబాహ్యులైరి. శూద్రులు సన్యాసమును బొందువారైరి.

శ్లో॥ భర్తారం ద్వేష్టి భార్యాచ శిష్యోద్వేష్టి గురుంతథా ।
భృత్యశ్చ స్వామిహంతాచ పుత్రః పితృవధేరతః॥ ౩౫

తా॥ భార్య పెనిమిటిని, శిష్యుడు గురువును నిందించుచుండిరి. నౌకరుతన యజమానుని చంపువాడయ్యెను. కుమారుడు తండ్రిని చంపువాడయ్యెను.

శ్లో॥ శూద్రప్రాయాద్విజాస్సర్వే బస్తప్రాయాశ్చ ధేనవః ।
గాథాప్రాయా స్తథా వేదాః క్రియాసామాన్యశ్శుభాక్రియాః ॥

తా॥ బ్రాహ్మణులందరు శూద్రులతో సమానులైరి. ఆవులన్నియు మేకలతో సమానములైనవి. అతిఘనవే నాలుగు వేదములు కథలతో సమానములైనవి. యజ్ఞాది క్రియలన్నియు సామాన్యక్రియలతో సమానములైనవి.

శ్లో॥ భూతప్రేత పిశాచాద్యాః ఫలదా స్తత్ర దేవతాః ।
తా ఏవ శ్రద్ధయార్చంతి జనాః పాపరతాశ్చతాః॥ ౩౭

తా॥ భూతములు, ప్రేతములు, పిశాచములు మొదలగు క్షుద్రదేవతలే యా ప్రదేశంబున ఫలమునిచ్చునవియగుటచే పాపములందే యాసక్తి గలవారును మూర్ఖులు నగు జనులు అట్టిదేవతలనే శ్రద్ధతో పూజింపుచుండిరి,

శ్లో॥ సర్వేవ్యవాయనిరతా స్తదర్థేత్యక్తజీవితాః ॥
కూటసాక్షిప్రవక్తార స్సదాకైతవమానసాః। ౩౮

తా॥ అందరు సంభోగమునందే యాసక్తిగలిగి యుండిరి. అందువిషయమై తమ ప్రాణములనైనను విడువదలచి యుండిరి. అబద్ధసాక్ష్యమును జెప్పువారై యుండిరి. ఎల్లప్పుడు కపటస్వభావముగలవారై యుండిరి.

శ్లో॥ మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం సదాకలౌ ।
సర్వేషాంహైతుకీవిద్యా సాపూజ్యాన్నృపమందిరే॥ ౩౯

తా॥ కలియుగములో చెప్పుడు మనస్సులో నుండునది యొకటి, చెప్పునది మఱియొకటి. చేయునది యింకొకటి. ఇట్లు కపటముగానుండును. అందరికిని విద్య యేదో యొక ప్రయోజనసహితముగానే యుండునుగాని పరమార్థముగా నుండదు. అట్టి ప్రయోజనకారియగు విద్యయే రాజసభలయందు పూజింపబడును.

శ్లో॥ గీతాద్యన్యకలావిద్యా నృపాణాంచ ప్రియావహాః ॥
హీనాశ్చపూజ్యతాంయాంతి నోత్తమాశ్చ కలౌయుగే॥ ౪౦

తా॥ ఈ కలియుగములో సంగీతము మొదలగు విద్యలు రాజులకుసంతోషకరములుగానుండును. హీనులుగౌరవింపబడుదురు. ఉత్తమపురుషులుగౌరవింపబడరు.

శ్లో॥ శ్రోత్రియాశ్చ ద్విజాస్సర్వే దరిద్రాస్స్యుః కలౌయుగే ।
విష్ణుభక్తిర్నరాణాంతు ప్రాయశోనైవవర్తతే॥ ౪౧

తా॥ కలియుగములో శ్రోత్రియులుగానుండు బ్రాహ్మణులు దరిద్రులుగా నుందురు. మనుష్యులకు తరుచుగా విష్ణుభక్తియుండదు.

శ్లో॥ ప్రాయఃపాషండభూయిష్ఠం పుణ్యక్షేత్రం భవిష్యతి।
శూద్రాధర్మప్రవక్తారో జటిలాస్తాపసాః కలౌ॥

తా॥ తఱచుగా పుణ్యక్షేత్రములు వేదబాహ్యులుగలవియగును. కలియుగములో శూద్రులు ధర్మములను జెప్పువారును, జడలను ధరించువారును తపస్సుజేయువారునైయుందురు.

శ్లో॥ సర్వేచాల్పాయుషోమర్త్యా దయాహీనా శ్చతాజనాః ।
సర్వేధర్మప్రవక్తార స్సర్వేచగ్రహణోత్సవాః॥ ౪౩

తా॥ మనుష్యులందరును అల్పాయుర్దాయము గలవారును దయలేనివారును, మూర్ఖులు అందరు ధర్మమును జెప్పెడివారును అందరును ధర్మమును గ్రహించినవారు వలెనే యుందురు.

శ్లో॥ స్వార్చనంచాపి హీచ్ఛంతి వృథానిందాపరాయణాః ।
అసూయానిరతాస్సర్వే పరేప్రాభా గృహంగతే॥ ౪౪

తా॥ కొందరు తమను పూజించుట కోరుచుందురు. కొందరు వ్యర్థముగా నితరులను దూషింపుచుందురు. కొందరు యితరులు విశేష యున్నతస్థితిలోనుండగా ద్వేషబుద్ధిగలవారగుదురు.

శ్లో॥ భ్రాతాచ భగినీంగంతా పితాపుత్రీంచవైకలౌ ।
సర్వేపిశూద్రీనిరతా స్సర్వే వారాంగనారతాః॥ ౪౫

తా॥ కలియుగములో సోదరుఁడు తోఁబుట్టువుతో సంభోగించువాఁడగును. తండ్రి కుమార్తెతో సంభోగించువాడగును. అందరును శూద్రస్త్రీలను గోరువారును వేశ్యాస్త్రీలను గోరువారు నగుదురు.

శ్లో॥ సాధూన్నైవానజానంతి బహుపాపాంశ్చమన్యతే ।
వ్యక్తింకుర్వంతి సాధూనాం దోషమేకందురాగ్రహాః॥ ౪౬

తా॥ సత్పురుషులను యెవరు గౌరవింపరు. పాపాత్ములను మిక్కిలి గౌరవింతురు. దుష్టస్వభావము గలవారు సత్పురుషులకు నొక్క దోషమున్నను ప్రకటింపజేయజూతురు.

శ్లో॥ పాపానాందోషజాతాని గుణత్వేనవహంతిహి ।
దోషమేవ ప్రిగృహ్ణంతి కలౌతువిగుణాజనాః॥ ౪౭

తా॥ పాపాత్ములకు ననేక దోషములున్నను గుణములుగానే తలచుచుందురు కాబట్టి కలియుగములో దుర్గుణములుగల మూఢజనులు దోషమునే మంచిదానిగా గ్రహించుచున్నారు।

శ్లో॥ జలూకస్తనసంయుక్తో రక్తంపిబతినోపయః ।
ఔషధ్యస్సత్వహీనాహి ఋతూనాంవ్యత్యయాస్తథా॥ ౪౮

తా॥ జలగ స్తనములను బట్టుకొని పాలుపీల్చక రక్తము పీల్చినరీతిగా దుర్మార్గులు దోషములను గ్రహించుచుందురు. మఱియు ఓషధులు సారములేనివియై యుండును. ఋతువులు తమకాలముల నతిక్రమించినవి యగును.

శ్లో॥ దుర్భిక్షం సర్వరాష్ట్రేషు కన్యాకాలేనసూయతే ।

నటనర్తకవిద్యాసు ప్రీతిమంతో నరాః కలౌ॥ ౪౯

తా॥ అన్ని దేశములయందు దుర్భిక్షము సంభవించును. స్త్రీలు తగిన వయస్సులో ప్రసవించుట లేదు. కలియుగములో నాట్యము చేయువారియందును నాట్యవిద్యలయందును జనులు కుతూహలముగలవారలై యుందురు.

శ్లో॥ వేదవేదాంతవిద్యాసు నిరతా యే ధనాధికాః ।
భృత్యాన్పశ్యంతి తాన్మూఢా స్తేభ్రిష్టాశ్చాఖిలాశిషః॥ ౫౦

తా॥ ధనవంతులగు మూఢులైనవారు వేదములయందు, వేదాంతవిద్యలయందు నాసక్తిగలవారిని నౌకరులనుగా జూచుచుందురు. అట్టి బ్రాహ్మణుల యాశీర్వచనములను ఫలమునీయకుండును.

శ్లో॥ త్యక్తశ్రాద్ధక్రియా స్సర్వే త్యక్తవేదోదితక్రియాః ।
జిహ్వాయాం విష్ణునామాని నవర్తంతే కదాచన॥ ౫౧

తా॥ అందరును శ్రాద్ధాదులను విడిచిపెట్టినవారును, వేదములయందు జెప్పబడిన యజ్ఞాదులను విడిచిపెట్టినవారు నగుదురు. ఎవరి నాలుకచేత నొకప్పుడైనను విష్ణునామస్మరణము చేయబడకుండును.

శ్లో॥ శృంగారరసనిర్వాణా స్తద్గీతాన్యేవ తేజగుః ।

తా॥ శృంగారరసమునందే కుతూహలము గలవారై యా శృంగారసంబంధములగు ప్రబంధములనే పఠించుచుందురు.

శ్లో॥ నవిష్ణుసేవా నచశాస్త్రవార్తా నయాగదీక్షా నవిచారలేశః ।
నతీర్థయాత్రా నచదానధర్మాః కలౌజనే క్వాపి బభూవచిత్రం

తా॥ కలియుగములో నొక్క మనుష్యునియందైనను విష్ణుమూర్తి సేవ చేయవలయునని గాని, శాస్త్రములను పఠింపవలెనని గాని, యజ్ఞములను జేయవలయునని గాని, వేదాంతవిచారణను జేయవలయునని గాని, తీర్థయాత్రలను సేవింపవలెనని గాని దానధర్మములను జేయవలయునని గాని బుద్ధికలిగియుండలేదు. ఆశ్చర్యముగానున్నది.

శ్లో॥ తాదృక్ దృష్ట్వా ధర్మవర్ణోపి సుభీతోత్యంత విస్మితః ।
వంశం పాపాత్క్షయం యాంతం దృష్ట్వాద్వీపాంతరం యయౌ॥

తా॥ ఈ ప్రకారము కలియుగములో సమస్తపాపములతో గూడియున్న జనులను జూచి ధర్మవర్ణుఁడు భయమునుబొంది మిక్కిలి యాశ్చర్యముగలవాఁడై పాపము వలన వంశము నశించుటయును జూచి యక్కడ నుండజాలక మఱియొక ద్వీపమునకు వెళ్ళెను.

శ్లో॥ సంచరం స్సర్వద్వీపేషు లోకేష్వపిచ సర్వశః ।
పితృలోకం యయాధీమా న్కదాచిత్కౌతుకాన్వితః॥ ౫౮

తా॥ బుద్ధిమంతుడగు అధర్మవర్ణుఁడు కుతూహలముగలవాఁడై సమస్తద్వీపములయందును సమస్తలోకములయందు నన్నిప్రదేశములయందును సంచరింపుచు నొకప్పుడు పితృలోకమునకు వెళ్ళెను.

శ్లో॥ తత్రాపశ్యన్ మహాఘోరాన్ భ్రామ్యమాణాంశ్చకర్మభిః ।
తాపతోరుదమానాంశ్చ పతతఃపతితానపి॥ ౫౯

తా॥ ఆ పితృలోకములో భయంకరులుగా మన్నట్టివారిని వారు చేసికొనిన కర్మములచే యమభటులు బాధపెట్టుచుండగా నేడ్చుచున్నవారిని నరకకూపములో పడుచున్నవారిని పడినవారిని జూచుచుండెను.

శ్లో॥ తత్రాపశ్యచ్చాంధకూపే పతితాంస్తాన్ పితౄనధః ।
దూర్వాగ్రలంబినోదీనాన్ దూర్వాచ్ఛేదేహిశంకితాన్ ।

తా॥ ఆ నరకప్రదేశమునందు గాఢాంధకారమగు కూపములో పడినవారును గరికయొక్క చివర పట్టుకొని వ్రేలాడుచుండువారును, ఆ గరికయు కూడ తెగిన యెడల దిగా కూపములో పడిపోదుమని శంకగలవారును దీనులునగు తన పితృదేవతలను జూచెను.

శ్లో॥ తదాఖుఃఖాదయత్యద్ధా దూర్వామూలం తదాశ్రయం ।
తేనభాగత్రయంచాత్త మేకోభాగావశేషితః । తందృష్ట్వా
తేక్షీయమాణం మ్లానందుఃఖేనకర్షితాః । అధోదృష్ట్వాచాంధ
కూపం తటపాతాదిభీషణమ్ । దురుత్తారం మహాఘోరం కర్మ
ణాప్తం సుదుఃఖితాః । అగ్రేచాపిదురుత్తార మవలంబవివర్జితం
తాన్‌దృష్ట్వావిస్మితోభూత్వా దయాళుర్వాక్యమబ్రవీత్ ॥౬౦

తా॥ అప్పుడు వారు పట్టుకొనిన గరికయొక్క మొదటిభాగము నొకయెలుక

భక్షింపుచుండుటచేత మూడుభాగములు నశించి యొకభాగమే మిగిలియుండి క్షీణించి యున్న యా మొదలును జూచి యదికూడ నశించి పడిపోదుమేమో యని దుఃఖపడు చుండువారును, మరియు నీ కూపము దట్టమగు చీకటిచే నిండియున్నది. ఒడ్లు కూడ విఱిగి పడుచున్నవి కాబట్టి భయంకరముగానున్నదియు, బయటకువచ్చుటకు వీలు గాని ఈ గొప్పకూపము మన పాపకర్మముచే సంభవింపబడినదని దుఃఖించుచున్న వారును, మరియు పై భాగమును జూడగా పట్టుకొనుటకేమియు నాధారములేదు. బయటికి యేలాగు రాగలుగుదుమని యేడ్చుచున్న యా పితృదేవతలను జూచి యాశ్చర్యము జెంది దయగలవాఁడై వారితో నిట్లు పలుక నుపక్రమించెను.

శ్లో॥ కేయూయంపతితాహ్యస్మిన్ కేనదుస్తరకర్మణా ।
కస్యగోత్రే సముత్పన్నాః కథంవోముక్తిరూర్జితా॥ ౬౧

తా॥ ఓ జీవులారా! మీరెవరు? ఏమిపాపము జేయుటచే మీరీకూపములో బడితిరి? ఎవనికంశంలో బుట్టినవారలు? మీకెట్లు ముక్తి కలుగును?

శ్లో॥ ఏతద్బ్రూయంవదధ్వంమే శర్మవోథభవిష్యతి ।
ఇత్యేవముదితాస్తేన పితరోథసు దుఃఖితాః ।
తమూచుః కరుణాంవాచం ధర్మశ్రుతిపురస్సరాః॥ ౬౨

తా॥ దీనినంతయు సవిస్తరముగా నాకు జెప్పినయెడల మీకు మేలుకలుగును. అని ఈ ప్రకారము ధర్మవర్ణుఁడు పలుకఁగా నా పితృదేవతలు విని దుఃఖించినవారలై ధర్మమునకు శ్రుతులకు వ్యతిరేకముకాని వాక్యములను దీనస్వభావముతో నిటుల చెప్ప మొదలిడిరి.

పితరః॥శ్లో॥ వయం శ్రీవత్సగోత్రియా భువి సంతానవర్జితాః ।
పిండశ్రాద్ధ విహీనాశ్చ తేనపచ్యామహేవయం ।
నిస్సంతానోపినో వంశో జాతఃపాపైః కలౌయుగే॥ ౬౪

తా॥ పితృదేవతలు చెప్పుచున్నారు. మేము శ్రీవత్సగోత్రమునందు బుట్టినవారము. భూమిలో మా వంశమునందు తిరిగి సంతానము కలిగియుండలేదు. అందువలన శ్రాద్ధాదులు జేయకుండుటచే మాకు పిండములు లభింపకపోవుటవలన నిట్టి దుఃఖమనుభవించుచుంటిమి. కలియుగములో నిట్టి పాపాత్ములగుటచే మావంశము సంతానవిహీనమై యున్నది.

శ్లో॥ నాస్మాకంపిండదశ్చాస్తి వంశే పాపక్షయంగతే।
తేనాంధకూప పతనం నిస్తంతూనాం దురాత్మనామ్॥ ౬౫

తా॥ మా వంశము నాశనముపొందినయెడల మాకు పిండమిచ్చువాఁడును లేడు కాబట్టి ఆధారములేనట్టియు దుర్మార్గులమగు మాకు నిట్లుకూపమునబడుటసంభవించెను

శ్లో॥ ఏకోహివర్తతే వంశే ధర్మవర్ణో మహాయశాః।
సవిరక్తశ్చరన్నేకో నగార్హస్థ్యముపేయివాన్। ౬౬

తా॥ మా వంశములో మిక్కిలి ప్రసిద్ధిగల ధర్మవర్ణుఁడను నొక పురుషుఁడు గలఁడు. ఆతఁడు సంసారమునం దిష్టములేక వైరాగ్యమును బొంది గృహస్థాశ్రమము ను స్వీకరింపక దేశములలో దిరుగుచున్నాఁడు.

శ్లో॥ తంతునా తేనబభ్రామో దూర్వానాళావలంబితాః।
నిస్తంతుత్వాచ్చ తన్నాళ మాఖుఃఖాదతిప్రత్యహమ్॥ ౬౭

తా॥ ఆయన యనునట్టి సూత్రముండుటచే మేమిక్కడ గరికయొక్క కాడ నాశ్రయించి తిరుగుచున్నాము. ఆయన యనంతరము సంతానరహితమగుటవలన మా వంశము నశించునుగాన నిక్కడ మాకు నాధారముగానుండు కాడను నిత్యము యెలుక భక్షింపుచున్నది.

శ్లో॥ ఏకస్యైవా వశిష్టత్వాత్కించిన్నాళవశేషితః।
ఆఖునాఖాద్యమానశ్చ వర్తతే సౌమ్యపశ్యతామ్॥ ౬౮

తా॥ ఓ సజ్జనుఁడా! మా వంశములో నొక్కఁడే యుండుటవలన మాకు నాధారముగా నుండు గరికయొక్క మొదలుకూడ ఎలుకచే భక్షింపబడుచు కొంచెము పట్టుతో నున్నది. నీవు యిదిగో దానిని చూడుము.

శ్లో॥ తస్యచాయుఃక్షయేతాత శేషమాఖుర్హరిష్యతి।
పశ్చాత్కూపే పతిష్యామో దురుత్తారేంధతామసే॥ ౬౯

తా॥ ఆధర్మవర్ణుని యాయుర్దాయము క్షీణించినపిమ్మట మృతినొందఁగానే యో తండ్రీ! మిగిలిన మొదలు గూడ యెలుక భక్షింపుటవలన దట్టమైన చీకటిచే నిండియున్నదియు, బయటికి వచ్చుటకు శక్యముకానిదియు నగు యీ గొప్పనరక కూపములో పడిపోగలము.

శ్లో॥ తస్మాత్త్వంచ భువంగత్వా ధర్మవర్ణం ప్రబోధయ ।
అస్మద్వాక్యైర్దయాపాత్రై ర్గార్హస్థ్యే విముఖం మునిమ్॥

తా॥ కాబట్టి నీవు భూలోకమునకు వెళ్ళి దయయుంచి తగిన మా వాక్యములను మేము చెప్పినరీతిగా గృహస్థాశ్రమమునందు నిచ్ఛలేనివాడును. మునీశ్వరుడగు ఆ ధర్మవర్ణునితో నిట్లు చెప్పవలయును.

శ్లో॥ పితరస్థేభృశార్తాహి నరకేపతితామయా ।
అంధకూపేదురుత్తారే దృష్ట్వా దూర్వావలంబితాః॥ ౨౧

తా॥ నీ పితృదేవతలు బయలు వెడల శక్యముగానిదియు, అంధకారమైన నరకకూపములోబడి గరిక నాధారముగా పట్టుకొనియున్నారు. వారిని నేను జూచితిని.

శ్లో॥ సాదూర్వావంశరూపాహి తన్మూలం సతతంమునే ।
కాలాఖ్యమూషకస్తస్య మూలంఖాదతి ప్రత్యహమ్॥ ౨౨

తా॥ ఓ మునీశ్వరా! ఆ గరిక ఏమిటిఅనఁగా, ఎల్లప్పుడు అవిచ్ఛిన్నముగా వచ్చుచున్న వంశస్వరూపమే అయినది. కాలమనెడు యెలుక వంశస్వరూపమగు నా సూత్రమును వంశము క్షీణించినకొలదిని నిత్యము కొట్టివేయుచుండును.

శ్లో॥ వంశనాశోనుక్రమతో ఏకస్త్వమవశేషితః ।
తేనమూలేస్మిన్ దూర్వాయా నష్టే భాగత్రయం మునే॥

తా॥ క్రమముగా వంశమంతయు నశించినది. నీవొక్కడవుమిగిలితివి. ఓ మునీశ్వరా! ఆకారణమువలన నీ గరికయొక్క మొదలు మూడుభాగములవరకు నశించినది.

శ్లో॥ ఏకోభాగోవశిష్టోత్ర యత్త్వం వర్తసేభువి ।
కించిత్ఖాదతివైత్వాఖు స్తవచాయుః క్షయక్రమాత్॥ ౨౪

తా॥ నీవొక్కడవు నింకా భూమియందు జీవించియుండుటవలన నొకభాగం మిగిలియున్నది. ఆ భాగమును కూడ నీ యాయుర్దాయము నశించినకొలది యెలుక కొంచెము కొంచెముగా తిని వేయుచున్నది.

శ్లో॥ మ్రియతేత్వయిచాస్మాకం తవాసిపతనంభవేత్ ।
కూపవాంధతామిస్రే సంతానేపిక్షయంగతే॥ ౨౫

తా॥ నీవును మరణమును పొందినవారవగుచుండగా సంతానమేమియు లేక

వంశము నశించిపోవుటచే గాఢాంధకారముగల యీ నరకకూపంలో మేమును నీవును గూడ పడపోవుదుము.

శ్లో॥ తస్మాద్గార్హస్థ్య మాసాద్య కురుసంతతివర్ధనం ।
తేనాస్మాకంత వాపిస్యా ద్గతిరూర్ధ్వా నసంశయః॥ ౨౬

తా॥ ఆ కారణమువలన నీవు గృహస్థాశ్రమమును స్వీకరించి సంతానమును వృద్ధిపొందించితివేని నీకును మాకును పుణ్యాకరమగు నూర్ధ్వలోకము కలుగును సందేహము లేదు.

శ్లో॥ యష్టవ్యాబహవఃపుత్రా యద్యేకోపిగయాంవ్రజేత్ ।
యజేతవాశ్వమేధంచ నీలంవా వృషముత్సృజేత్॥ ౨౭

తా॥ అనేకపుత్రులను జనింపజేసినయెడల వారిలో నొకఁడైనను కాశీ గయ మొదలగు పుణ్యక్షేత్రములను గురించి యాత్రనైనను జేసికొనును. అశ్వమేధాది యజ్ఞములనైనను జేయును. నల్లని వృషభమునైనను ఉత్సర్జనము జేయును.

శ్లో॥ యద్యేకోపిచ వైశాఖే మాఘేవా కార్తికేపివా ।
అస్మానుద్దిశ్యవై స్నానం శ్రాద్ధందానం కరిష్యతి॥ ౨౮

తా॥ మఱియు వారిలో నొక్కఁడైనను వైశాఖమాసములోగాని, మాఘమాసములోగాని, కార్తికమాసములోగాని మమ్ములనుద్దేశించి దానమునుగాని, శ్రాద్ధమునుగాని జేయుచుండును.

శ్లో॥ తేనచోర్ధ్వగతిర్భ్యాయా న్నరకాదుద్ధృతిశ్చనః ।
ఏకోవావిష్ణుభక్తస్స్యా దేకోవాహరివాసరీ॥

తా॥ కావున నట్టి శుభకార్యములను జేయుటవలన నరకములోనుండి బయలు వెడలి యూర్ధ్వలోకమును బొందువారమగుదుము. మరియు వారిలో నొక్కఁడైనను విష్ణుభక్తిగలవాఁడు కాదగును. ఒక్కఁడైనను నేకాదశిదినంబున నుపవాసముజేయువాఁడు కావచ్చును.

శ్లో॥ ఏకోవాశృణుయాద్విష్ణోః కథాంపాపవిధాశినీం ।
తేనోత్థితం కులశతం భావిచాపికులం శతమ్॥ ౩౦

తా॥ మఱియు నొక్కఁడయినను పాపములను నశింపజేయునట్టి విష్ణుకథలను

వినినయెడల వానిచే గడచినవి నూరుతరములు, రాబోవునవి నూరు తరములు తరింప జేయఁబడుచుండును.

శ్లో॥ అపిపాపవృతః క్వాపినరకం నైవపశ్యతి ।
కిమన్యైర్బహుభిః పుత్రైర్దయాధర్మ వివర్జితైః ।
యేజాతానార్చయం త్యద్ధా విష్ణుం నారాయణంకుతే ।
నాపుత్రస్యహిలోకోస్తి సర్వమేతజ్జనావిదుః ॥ ౨౩

తా॥ తాను పాపప్రవర్తనగలవాడైనను కుమారుఁడు భగవద్భక్తుడగునేని తండ్రి నరకమును జూచుటయును సంభవింపదు, కాబట్టి ఎందరు సుతులుకలిగినను సమస్తప్రపంచమునందు వ్యాపించియుండు నారాయణమూర్తిని ఎవరు పూజింపరో దయాధర్మరహితులగు అట్టి తనయులనేకులు కలిగినను ప్రయోజనములేదు. వంశములో తనకు కుమారుడుకలుగనియెడల సుగతిలేదనియున్నది. కాబట్టి సుగుణవంతుడగు తనయుడేకలుగవలెను. ఈ విషయమందరికి తెలిసినవిషయమే.

శ్లో॥ తత్రాపిచ దయాయుక్తం తత్సంతానంచ దుర్లభం ।
ఇతితంబోధయిత్వాతు వాక్యైరేతైశ్చ సూనృతైః॥
విరక్తస్యాధ్వరేతస్య గార్హస్థ్యం మతింకురు॥

తా॥ కాబట్టి దయాదానధర్మ బుద్ధిగల సంతానముగలుగుట మిక్కిలి దుర్లభము. ఓ మునీశ్వరా! ఈ ప్రకారము మేముచెప్పిన యదార్థమైన వాక్యముల నా ధర్మవర్ణునితో చెప్పి బోధించి యా ధర్మవర్ణుని వివాహము జేసికొనుటయందును, యాగాదులను జేయుటయందును వాంచగలవానిగా జేయుము.

శ్లో॥ పితౄణాంవచనం శ్రుత్వా ధర్మవర్ణోతి విస్మితః ।
ప్రణమ్యప్రాంజలిః ప్రాహరుదన్వై జాతవేపథుః ।
నామ్నాహం ధర్మవర్ణశ్చ యుష్మద్వంశ్యో దురాగ్రహీ॥ ౨౫

తా॥ ఇట్లు చెప్పిన పితృదేవతల వాక్యములను విని యా ధర్మవర్ణుడు మిక్కిలి యాశ్చర్యముగలవాడై వారికి నమస్కరించి దోసిలిపట్టి శరీరముకంపమునొందుచుండ యేడ్చుచు వారితో నిట్లు పలుకుచున్నాడు. ఓ పితరులారా! మీ వంశములోబుట్టినట్టియు వ్యర్థమగు పట్టుదలగల ధర్మవర్ణుఁడు నేనేయైయుంటిని.

శ్లో॥ సతేత్రితుశ్రుత్వావచనం నారదస్య మహాత్మనః।
జిహ్వోదార్థ్యం గుహ్యాదార్థ్యం నకస్యాపి కలౌయుగే ।

దృష్ట్వాభువిచ పాపిష్ఠాన్ జనానపిచశంకితః ।
భీతోదుర్జనసంగత్యా చరన్ ద్వీపాంతరేవసన్॥ ౮౭

తా॥ కలియుగమున నెవరికిని జిహ్వేంద్రియమును జయించుటయు! శిశ్నేంద్రియమును జయించుటయు సాధ్యముకాదని మునీశ్వరులచే జేయబడు సత్రయాగములో జెప్పిన నారదమహాముని మాటను వినియు, పిమ్మట భూలోకంబున పాపాత్ములగు మనుష్యులను జూచియు సందేహించి దుర్మార్గుల సహవాసము జేయుటకు భయపడియు నితరద్వీపములయందు సంచరించుచుంటిని.

శ్లో॥ పాదాస్త్రయోగతాహ్యస్య కలేఃపాదేంత్య మేపిచ ।
గతాస్సార్ధత్రయోభాగా ఇదాసీంజనకాత్మమే ॥ ౮౮

తా॥ ఓ తండ్రులారా! ఈ కలియుగములో మూడుపాదములుగడచి ఒక్కపాదము మిగిలియున్నది. ఆ పాదమునగూడ మూడుభాగములసగము గడచినది.

శ్లో॥ నాహంవేద్మి భవద్దుఃఖం వృథాజన్మగతంమమ ।
యస్మిన్ కులేత్వహంజాతే ఋణంపితోర్ననైహ్యతమ్॥

తా॥ మీరిట్లు దుఃఖపడుట నేనెరుగనైతిని. నా జీవితమంతయు వ్యర్థముగా గడుపఁబడెను. మీ వంశమునందు బుట్టి మీ ఋణమును దీర్చుకొనకపోతిని.

శ్లో॥ కింతేనజాతమాత్రేణ భూభారేణాన్న శత్రుణా ।
యోజాతోనార్చ యేద్విష్ణుం పిత్రూన్దేవాన్మహీం స్తథా॥ ౯౦

తా॥ ఎవఁడు విష్ణుమూర్తిని, పితృదేవతలను, దేవతలను, మునీశ్వరులను పూజింపడో వానివలన భూభారముకొరకును, అన్నమును భుజించుటకును గాక యేమి ప్రయోజనమున్నది.

శ్లో॥ యుష్మదాజ్ఞాం కరిష్యామి మమాజ్ఞాపయతక్షితౌ ।
యథానకలిబాధాస్యా త్తతస్సంసారతోపివా॥
కర్తవ్యాన్యపికృత్యాని మయాపుత్రేణ భూతలే ।
ఇత్యుక్తాస్తేనవం శ్యేన ధర్మవర్తేన ధీమతా॥ ౯౧

తా॥ ఓ పితరులారా! మీ యాజ్ఞ నుజేసెదను. ఏమి యాజ్ఞాపింతురో జెప్పుడు మరియు భూలోకమునకు వెళ్ళి అక్కడ సంసారములోనున్నప్పటికి కలిబాధ నాకు

కలుగకుండునట్లు నన్ను అనుగ్రహింపవలెను. మీకు పుత్రుడనగు నేను భూలోకములో మిమ్ములనుద్దేశించి చేయదగిన కార్యములన్నియు జేసెదను. అని వారి వంశమందు బుట్టినవాడును బుద్ధిమంతుడును నగు ధర్మవర్ణుడు చెప్పి చాలించెను.

శ్లో॥ కించిదాశ్వస్తమనస ఇదమూచుర్మహీపతే ।
పుత్రపశ్యదశామేతాం పితౄణాంతే మహాత్మనాం॥ ౬౩

తా॥ ఓ రాజా! అనంతర మా పితృదేవతలు కొంచెమాలోచించి యిట్లు పలుకుచున్నారు. ఓ పుత్రుడా! మహానుభావులగు నీ పితృదేవతలస్థితి ఏ తీరుగానున్నదో జూచితివా?

శ్లో॥ సంతత్యభావా త్పతతాం దూర్వామాత్రావలంబినాం ॥
త్వంగార్హస్థ్యముపాలభ్య సంతత్యాస్మాత్సముద్ధర। ౬౪

తా॥ వంశము నశించిపోవుచుండుటచే గరికయే నాధారముగా గలిగి యీ మహా నరకకూపములో బడుటకు సంసిద్ధులముగానున్న మమ్ములను నీవు గృహస్థాశ్రమము నవలంబించి సంతానమువడసి యీ కూపములోనుండి మమ్ములను బయటికి వచ్చులాగున జేయుము.

శ్లో॥ యేచవిష్ణుకథారక్తా యేస్మరంత్య నిశంహరిం ।
యేసదాచారనిరతా నతాన్బాధతే కలిః॥ ౬౫

తా॥ ఎవరు విష్ణుకథలయందు ఆసక్తి కలిగి యెల్లప్పుడు విష్ణుమూర్తినే ధ్యానము చేయుచుందురో, ఎవరు యెల్లప్పుడాచారము గలిగియుందురో వారికి కలిబాధ గలుగనేరదు.

శ్లో॥ సాలగ్రామశిలాయస్య గృహేతిష్ఠతిమానద ।
అథవా భారతంగేహే నతంవై బాధతే కలిః॥ ౬౬

తా॥ ఓ పూజ్యుడా! గృహమునందు సాలగ్రామము గలవారిని లేక భారతము గలవారిని యీ కలిపురుషుడు బాధింపడు.

శ్లో॥ యశ్చవైశాఖనిరతో మాఘస్నాన పరశ్చయః।
కార్తికేదీపదాతాయో నతంసాబాధతే కలిః। ౬౭

తా॥ వైశాఖమాస ధర్మముల యందాసక్తి గలవానిని, మాఘస్నానమందా

సక్తి గలవానిని కార్తికమాసములో విష్ణుసన్నిధిని దీపములనుంచువానిని కలి బాధింపడు.

శ్లో॥ ప్రత్యహం శృణుయాద్యస్తు కథాంవిష్ణోర్మహాత్మన।
పాపఘ్నీం మోక్షదాం దివ్యాం నతంవై బాధతే కలిః॥ ౯౮

తా॥ పాపములను పోగొట్టునదియు, మోక్షము నిచ్చునదియు, శ్రేష్ఠమగు మహానుభావుడైన విష్ణుమూర్తియొక్క కథను నిత్యము విినవానిని కలిపురుషుడు బాధింపడు.

శ్లో॥ యద్గృహే వైశ్వదేవశ్చ యద్గృహేతులసీశుభా।
యదంగణేశుభాగాశ్చ నతంవై బాధతే కలిః॥ ౯౯

తా॥ గృహమునందు వైశ్వదేవము చేయుచున్నవానిని, దొడ్డిలో తులసిచెట్టు గలవానిని యింటిముందర ఆవుగలవానిని కలిపురుషుడు బాధింపడు.

శ్లో॥ తస్మాన్నావస తత్రత్వం యుగే పాపాత్మకేపిచ।
శీఘ్రంగచ్ఛ భువంపుత్ర మాసోయం మాధవాహ్వయః॥

తా॥ ఈ కారణమువలన కలియుగము పాపాచారభూయిష్ఠమయినను నీవు యక్కడ నుండవలదు. శీఘ్రముగా భూలోకమునకు వెళ్ళవలయును. ఇప్పుడు ఉత్తమమగు వైశాఖమాసము వచ్చియున్నది.

శ్లో॥ సర్వేషాముపకారాయ మేషసంస్థే దివాకరే।
త్రింశచ్చతిథయఃపుణ్యా మేషసంస్థేదివాకరే॥ ౧౦౧

తా॥ మేషములో సూర్యుడుండగా ముప్పదిదినము లుత్తమములైన వగుచు సర్వజనులకు నుపకారము చేయదగియున్నవి.

శ్లో॥ ఏకైకస్మిన్ కృతంపుణ్యం కోటికోటిగుణం భవేత్।
తత్రాపిచైత్రబహుళో దర్శోన్యాణాంచ ముక్తిదః॥ ౧౦౨

తా॥ సూర్యుడు మేషరాశియందుండు దినములలో నొక్కొక్క దినమందు చేసిన పుణ్యము అనేకకోట్ల గుణములు గలదియగుచు. వానిలోను చైత్ర బహుళామావాస్య మనుష్యులకు ముక్తినిచ్చును.

శ్లో॥ ప్రియాచపితృదేవానాం సద్యోముక్తివిధాయినీ।

యేవై పితౄంత్సముద్దిశ్య శ్రాద్ధంకుర్వంతి తద్దినే॥ ౧౦౩

తా॥ పితృదేవతలకు అమావాస్యాతిథి ప్రీతికరమైనది. కాబట్టి ఆ తిథియందు పితృదేవతలనుగురించి శ్రాద్ధముచేయువారు శీఘ్రముగా ముక్తినొందగలరు.

శ్లో॥ సోదకుంభం పిండదానం తదక్షయ్య ఫలంభవేత్ ।
యేచకుర్వంతివై శ్రాద్ధ మమాయాంచమధౌసుత॥ ౧౦౪

తా॥ ఓ పుత్రుఁడా ! చైత్రబహుళామావాస్య దినమందు శ్రాద్ధముజేసి ఉదకసహితమగు కుంభదానమును పిండప్రదానమును జేయువారు నాశనరహితమగు ఫలమును పొందగలరు.

శ్లో॥ చైత్రకృతంతు గయాక్షేత్రే శ్రాద్ధం కోటిగుణంభవేత్ ।
యదిశ్రాద్ధం మధౌదర్శే శాకేనాపిచ శ్రాద్ధకృత్॥
కోటిశ్రాద్ధం గయాయాంతు కృతంతేన నసంశయః ।

తా॥ ఆ యమావాస్యదినమందు గయాక్షేత్రమునందు శ్రాద్ధము జేసినయెడల కోటిరెట్లు ఫలముగలదియగును. ఆ యమావాస్యతిథియందు శ్రాద్ధముజేయుటకు శక్తిలేనివారు ఏదైన నొక కూరతోగాని శ్రాద్ధమును గయాక్షేత్రమునందు జేసినయెడల కోటిరెట్లు ఫలముగలదియగును. సందేహములేదు.

శ్లో॥ కుంభంచపానకైః పూర్ణం కర్పూరాగరువాసితమ్।
యోనదద్యాన్మధౌ దర్శే నపితృఘ్నో నసంశయః॥

తా॥ చైత్రబహుళామావాస్య దినమందు కర్పూరము అగరు మొదలగుపరిమళద్రవ్యములచే పరిమళించునదియు, పానకముతో నిండియున్న కలశమును యెవఁడు దానమియ్యఁడో వాడు పితృహత్య జేసినవాడగును. సందేహములేదు.

శ్లో॥ యోదద్యాచ్చ మధౌ దర్శే సపానీయం సశీతలం ।
శ్రాద్ధంచ భక్తిసంయుక్తః కురుతేచ కులోద్ధృతిం ।
పితౄణాంచ తదాలోకే నదీచామృతవర్షిణీ॥ ౧౦౫

తా॥ చైత్రబహుళామావాస్య దినమందు మిక్కిలి చల్లనిదియగు జలముతో నిండియున్న పాత్రమును దానమిచ్చుటవలనను, భక్తిగలవాడై పితృదేవతలనుతరింపచేయు దానమునిచ్చుటవలనను పితృలోకములో పితృదేవతలపై నమృతము వర్షించునది యొకటి కలుగును.

శ్లో॥ కుంభదానాత్ప్రీరసతి శ్రాద్ధదానాద్ధిదాయిపి ।
అన్నసూపఘృతాపూప లేహ్యపాయ సకర్దమాః॥ ౧౦౯

తా॥ చైత్రబహుళామావాస్య తిథియందు జలసహితమగు కుంభదానమును జేయుటవలనను శ్రాద్ధము జేయుటవలనను పితృదేవతలకు అన్నము, సూపము, ఘృతము, అపూపములు, పాయసము, లేహ్యము మొదలగు పదార్థములను పితృదేవతలకు సమృద్ధముగా కలుగజేయును.

శ్లో॥ తస్మాజ్ఝటితిగచ్ఛత్వం యదావామా భవిష్యతి ।
కురుశ్రాద్ధం పిండదానం సోదకుంభం మహామతే॥ ౧౧౦

తా॥ ఓ బుద్ధిశాలీ! ఈ వైశాఖమాస మిట్టిఫలము కలదిగనుక నీవు భూలోకమునకు శీఘ్రముగా వెళ్ళి శ్రాద్ధమునుజేసి ఉదకుంభదానమును పిండప్రదానమును జేయుము. లేక ఆలస్యం చేసినయెడల మా సుగతికి వ్యతిరేకం సంభవించును.

శ్లో॥ సర్వేషాముపకారాయ గార్హస్థ్యంచ సమాశ్రితా ।
ధర్మార్థకామై స్సంతుష్టః ప్రాప్యసంతాన ముత్తమమ్॥ ౧౧౧

తా॥ మాఅందరికి నుపకారముకొరకు నీవు గృహస్థాశ్రమమునుబొంది ఉత్తమమగు సంతానమునుబొందియు ధర్మార్థకామములనుబొందియు సంతసించుము.

శ్లో॥ పునశ్చమునివృత్తిస్త్వం సుఖంద్వీపేసుసంచర ।
ఇత్యాదిష్టఃపితృభిశ్చ తూర్ణంభూమిం యయౌమునిః॥ ౧౧౨

తా॥ అనంతరము తిరిగి మునివృత్తి నవలంబించి యీ ద్వీపములలో నీవు స్వేచ్ఛగా సంచరింపుము. అని యీ ప్రకారము పితృదేవత లాజ్ఞాపింపగా నాధర్మవర్ణుడను మునీశ్వరుడు శీఘ్రముగా భూలోకమునకు వెళ్ళెను.

శ్లో॥ చైత్రేమాసిమేషసంస్థే పుణ్యేమాసిదివాకరే । ప్రీతస్నాత్వా సంతర్ప్య పితౄన్దేవానృషీ స్తథా । సోదకుంభం తథా శ్రాద్ధం కృత్వా పాపవినాశనం । తేనదత్వా పితౄణాంచ ముక్తిమావృత్తివర్జితాం । స్వయంవివాహమకరోత్సంతతిం ప్రాప్యసైసతీం । లోకేప్రఖ్యాత యామాసతాం తిథింపాపనాశనమ్ । స్వయంపునర్ముదాభక్త్యా గంధమాదనమాయయౌ॥

తా॥ అనంతరము మేషరాశియందు సూర్యుడుండగా చైత్రమాసములో ప్రాతః కాలంబున స్నానముజేసి పితృదేవతలను, దేవతలను, మునీశ్వరులను తర్పణాదులచే తృప్తినొందించి పాపమును నశింపజేయు జలసహితమగు కుంభమును దానమిచ్చి అమావాస్యయందు శ్రాద్ధమునుజేసి పితృదేవతలకు పునరావృత్తిరహితమగు ముక్తిని కలుగజేసి తాను వివాహముజేసికొని యోగ్యమైన సంతానమును బొంది పాపమును నశింపజేయు చైత్రబహుళ అమావాస్య తిధియొక్క ప్రభావమును భూమిలో వ్యాపింపజేసి సంతోషముతోడను, భక్తితోడను గూడినవాడై తాను తిరిగి తపస్సు జేయుటకొరకు గంధమాదనపర్వతమును గురించి వెళ్ళెను.

శ్లో॥ తస్మాత్పుణ్యతమా చైషా మధోర్దర్శా శుభావహా।
నానయా సదృశీ లోకే తిధిర్దృష్టా శ్రుతాపి వా॥ ౧౧౬

తా॥ ఆ కారణమువలన చైత్రబహుళ అమావాస్యతిధి పుణ్యకరమైనదియు, శుభముల నొసగునదియై యున్నది. దీనితో సమానమైన తిధిని లోకములో నెక్కడను జూడలేదు. వినలేదు.

నారదాంబరీష సంవాదే కలిధర్మనిరూపణే పితృముక్తిర్నామ
ద్వావింశోధ్యాయ స్సమాప్తః

అథ త్రియోవింశోధ్యాయః

శ్రుతదేవః॥ శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామి మాహాత్మ్యం పాపనాశనం।
అక్షయ్యాయా స్తృతీయాయా సితేపక్షే చ మాధవే ।
యేకుర్వంతిచతస్యాం వై ప్రాతస్స్నానం భగోదయే ।
తేసర్వేపాపనిర్ముక్తా యాంతివిష్ణోః పరంపదమ్॥ ౧

తా॥ శ్రుతదేవుడు చెప్పుచున్నాడు. ఓ రాజా! వైశాఖధర్మములు శ్రేష్ఠములైనవి. కాబట్టి పాపములను నశింపజేయు వైశాఖమహత్త్వము చెప్పుచున్నాను. వినుము. వైశాఖశుద్ధ తదియ అక్షయతృతీయ యని చెప్పబడును. ఆ దినమందు సూర్యోదయకాలమందెవరు స్నానముజేయుదురో వారందరు పాపరహితులై విష్ణుమూర్తియొక్క ఉత్తమస్థానమగు వైకుంఠమును బొందుచున్నారు.

శ్లో॥ దేవాన్పితౄన్మునీన్వాస్తు కుర్యాదుద్దిశ్యతర్పణం ।
తేనాధీతంచ తేనేష్టం తేనశ్రాద్ధ శతంకృతమ్॥

తా॥ దేవతలు, మునీశ్వరులు, పితృదేవతలు మొదలగువారిని గూర్చి యెవడు తర్పణజేయునో వాఁడు మిక్కిలి చదువుకొనినవాడును, యజ్ఞములను జేసినవాడును అనేక శ్రాద్ధములను జేసినవాఁడునగును.

శ్లో॥ మధుసూదనమభ్యర్చ్య కథాం శృణ్వంతి యేనరాః ।
అక్షయ్యాయాం తృతీయాయాం తేనరాముక్తిభాగినః॥

తా॥ అక్షయ తదియయందు విష్ణుమూర్తిని పూజించి యా భగవంతుని కథను వినినవారు ముక్తిని పొందువారగుదురు.

శ్లో॥ యేదానం తత్రకుర్వంతి మధుద్విట్ప్రీతయే శుభం ।
తదక్షయ్యం ఫలంత్వేవ మధుసూదనశాసనాత్॥ ౫

తా॥ ఆ దినమందు విష్ణుమూర్తి ప్రీతికొరకు శుభప్రదమగు దానమును జేసినవారు విష్ణుమూర్తి యనుగ్రహమువలన నాశనరహితమగు ఫలమునుబొందుచున్నారు.

శ్లో॥ దేవర్షి పితృదైవత్యా తిథిరేషామహాశుభా ।
త్రయాణాం తృప్తిదాత్రీచ కృతేధర్మే సనాతనే॥ ౬

తా॥ ఈ అక్షయతదియ యను తిథి దేవతలకు, మునీశ్వరులకు, పితృదేవతలకు ప్రీతికరమైనదియై మిక్కిలి శుభప్రదమైనది. కాఁబట్టి ఈ దినమందు పూర్వమునుండియు నాచరింపఁబడుచుండు వైశాఖధర్మములను జేసినయెడల దేవతలకు, మునులకు పితృదేవతలకు తృప్తిని గలుగజేసినది యగును.

శ్లో॥ ప్రఖ్యాతిశ్చ తిథేస్తస్యాః కేనచాసీత్తదవ్యహం ।
వక్ష్యామి నృపశార్దూల సావధానమనాశ్శృణు॥ ౭

తా॥ ఓ రాజోత్తమా! ఈ అక్షయతిథికి ప్రసిద్ధి ఎవనివలన కలిగినది జెప్పెదను. సావధాన మనస్సుగలవాడవై వినుము.

శ్లో॥ పురాపురందరస్యాసీ ద్యుద్ధంచబలినాసహ ।
దేవానాంచైవ దైత్యానాం ద్వంద్వయుద్ధ మభూత్తతః ౮

తా॥ పూర్వకాలమందు దేవేంద్రునకు బలిచక్రవర్తికి యుద్ధము జరుగుకాలమునందు దేవతలు రాక్షసులు ద్వంద్వయుద్ధము జేసికొనిరి.

శ్లో॥ సవిజిత్యబలిం దైత్యం పాతాళతలవాసినం ।
పునర్భువం సమాసాద్య చోతథ్యస్యాశ్రమం యయౌ॥ ౯

తా॥ ఆ యుద్ధమునందు పాతాళలోక నివాసియు, రాక్షసుడునగు బలిచక్రవర్తిని ఇంద్రుడు జయించి భూలోకమును జూచుటయందు కుతూహలుడై భూమిని గురించి వెళ్ళి ఉతథ్యమునీశ్వరుని యాశ్రమమునకు వెళ్ళెను.

శ్లో॥ తత్రాపశ్యచ్చ తత్పత్నీం గుర్విణీం మందగామినీం । చలచ్ఛ్రోణితటాబద్ధ కాంచీతామ్నాం సుమండితామ్ । క్వణత్కంకణ నిర్ఘోష జితమత్తాళికోకిలాం । వల్గుచిత్రాంబరాం రామాం మంజువాచాశుచిస్మితామ్ । లసత్కుంభస్థలాభ్యాంచ కుచాభ్యాముపశోభితాం । హసత్పద్మముఖాం దివ్యాం నీలోత్పల సులోచనాం । క్వేతక్యుదకపాండుభ్యాం గండాభ్యాంచమనోరమాం । శ్రమోచ్ఛ్వసంతీం మీనాక్షీం పర్ణశాలాముఖేస్థితామ్ । స్వపతీంశయనేక్వాపి తాందృష్ట్వామోహమాగతః
బలాత్కారేణబుభుజే గుర్విణీం పాకశాసనః॥ ౧౪

తా॥ అక్కడ మెల్లగా నడచునదియును, గర్భముగలదియును, కదలుచుండెడి పిరుదుగులయందు బంగారు వడ్డాణము గలదియు, మరియు ననేక యాభరణములతో నలంకరింపబడినదియు, మదించిన తుమ్మెదలు కోకిలలయొక్క ధ్వనిని తిరస్కరించునట్టి మ్రోగుచుండెడి కంకణములు గలదియు, అందమగు ననేకరంగులు గల వస్త్రమును ధరించినదియు, మనోహరమైనదియు, మృదువుగా మాట్లాడునదియు తెల్లని చిరునగవుగలదియు, యేనుగు కుంభస్థలములవంటి స్తనములతో నందమైనదిగా నున్నదియు, వికసించిన పద్మములవంటి ముఖముగలదియు, ప్రకాశించుచున్నదియు నల్లగలువలవంటి నేత్రములు గలదియు, మొగలిపుష్పాలు జలముతో సమానముగా తెల్లగానుండు చెక్కిళ్లుగలదియు, ఆయాసముచే నిట్టూర్పులు విడుచుచున్నదియు, చేపలవంటి నేత్రములు గలదియు, మనస్సునకు నింపుగానున్నదియు, ఆ పర్ణశాల యొక్క వాకిట నొక శయ్యయందు పరుండిన ఉతథ్యమునీశ్వరుని భార్యను జూచి యా దేవేంద్రుడు మోహముజెంది బలవంతముగా నామెతో సంభోగించెను.

శ్లో॥ గర్భస్థస్తుతదాపిండ స్స్వస్యపాతనిశంకయా ।
ఛాదయామాసవై యోనిం ద్వారేపాదే నదుఃఖితః॥

తా॥ అప్పుడు గర్భములోనుండు పిండము దేవేంద్రుడు మైథునము జేయుట వలన తనకు భంగముకలిగి పడిపోదునేమోయని సందేహముజెంది దుఃఖించినవాడై తన పాదమును యోనిద్వారమునకు నడ్డుపెట్టెను.

శ్లో॥ తతశ్చస్కందవీర్యం తద్భూమావేనబలిద్విషః ।
గర్భస్థాయచుకోపా సౌ భగవాన్పాకశాసనః। ౧౬

తా॥ ఇట్లు యోనిద్వారమునకు పాదము నడ్డుపెట్టుటవలన యా దేవేంద్రుని వీర్యము యామె గర్భములో ప్రవేశింపక భూమియందు జారిపడెను. అప్పుడుదేవేంద్రుడు గర్భమందుండు శిశువునందు కోపముగలవాడాయెను.

శ్లో॥ తంశశాపచగర్భస్థం రుషాతామ్రాంతలోచనః ।
జాత్యంధో భవదుర్బుద్ధే మామవంస్థాయతఃపదా ।
ప్రచ్ఛాద్యయోని ద్వారంచ తతోదీర్ఘతసాహ్వయః ।
పదాత్ప్రస్కందితాద్వీర్యా జ్జ్వలంతస్సమజాయత॥ ౧౭

తా॥ ఇట్లు దేవేంద్రుడు ఆ శిశువునందు కోపముచే నెర్రని నేత్రములు కలవాడై ఓ దుర్మార్గుడా! యోనిద్వారమునకు నీ పాదము నడ్డుపెట్టి నా కోర్కెకు భంగము కలిగించి నన్ను తిరస్కరించితివిగాన నీవు పుట్టినప్పటినుండియు గ్రుడ్డివాఁడవై యుండుమని శాపమిచ్చెను. అనంతరము ఆ పాదమునుండి స్రవించిన వీర్యమువలన దీర్ఘతపుఁడు కాంతిగలవాడగుచు నుద్భవించెను.

శ్లో॥ పశ్చాదింద్రోయయౌ శీఘ్రమ్మృషేస్శాపవిశంకితః ।
పలాయంతం హరిందృష్ట్వా జహసుర్వటవోఖిలాః॥

తా॥ అనంతరము దేవేంద్రుడు ఉతథ్యముని వచ్చి శపించునేమోయని మిచే పరుగెత్తుచుండఁగా నా మునీశ్వరుని శిష్యులు జూచి నవ్విరి.

శ్లో॥ తతస్సంపీడితో భూత్వా యయౌమేరోర్గుహాం తదా
తత్రైలీనశ్చచారాసౌ దుస్తరం వైతపోమహత్॥

తా॥ అనంతరము ఆ యవమానముచే సిగ్గుపడి మేరుపర్వతమునకు వెళ్లి గుహలో దాగియుండి దేవేంద్రుఁడు కఠినముగ తీవ్రతపస్సును చేసెను.

శ్లో॥ మేరౌ విలీయవసతి దేవేంద్రే లజ్జయాన్వితే।
గూఢైర్విజ్ఞాయతాం వార్తాం దైతేయా బలిపూర్వకాః॥
సురానాక్రమ్యబుభుజు ర్బలీంద్రశ్చామరావతీం।
దిక్పాలానాం విభూతించ శంబరాద్యా బలీయసః॥ ౨౨

తా॥ దేవేంద్రుడు సిగ్గుతో గూడినవాడై మేరుపుపర్వతమునందు దాగియుండగా నా వార్తను గూఢచారులవలన విని బలిచక్రవర్తి మొదలగు రాక్షసులు దేవతల నాటంకపరచి దేవేంద్రుని రాజ్యవైభవమును బలిచక్రవర్తియు, నితరులగుదేవతల యైశ్వర్యమును బలవంతులగు శంబరుఁడు మొదలగు రాక్షసులు నపహరించి యనుభవించుచుండిరి.

శ్లో॥ బలాద్బుభుజిరేహీన నాథేరాష్ట్రే దివౌకసాం।
రక్షితారమజానంతో దేవాశ్చాగ్ని పురోగమాః।
ప్రపచ్ఛుర్ధిషణం దేవం దేవాచార్యమకల్మషమ్॥

తా॥ ఇట్లు రాక్షసులు బలవంతముగా రాజ్యమపహరించి యనుభవించుటచే దేవతారాజ్యము దేవేంద్రుని యాధిపత్యము లేనిదగుటవలన నగ్ని మొదలగు దేవత లందరును తమకు నధిపతియగు నింద్రుని వృత్తాంతము నెఱుఁగనివారై దేవతలకు గురువును దోషరహితుఁడు నగు బృహస్పతులవారి నడిగిరి.

శ్లో॥ ప్రపచ్ఛురింద్ర వృత్తాంతం క్వచతిష్ఠతినః ప్రభుః।
దైత్యాక్రాంతమిదం రాష్ట్రం హీననాథం దివౌకసాం।
కుతోనాయాతిదేవోసౌ భూయాన్కాలోగతో విభోః॥ ౨౪

తా॥ దేవతలిట్లడిగిరి. ఓ స్వామీ! దేవేంద్రుని వృత్తాంతము మాకుదెలియకుండెను, మా ప్రభువగు నింద్రు డెక్కడుండెను. దేవతల ఈ రాజ్యము దేవేంద్రుని యధికారములేక రాక్షసులచే నాక్రమింపబడి యనుభవింపబడుచుండెను. ఆ దేవేంద్రుఁడు వెళ్ళి చాలాకాలమాయెను. ఎప్పటికి వెళ్ళెనో తెలియదు.

శ్లో॥ తంయామో యత్రధీషణః ప్రార్థయామశ్చతం విభుః।
ఇతిపృష్ట స్తదాదేవై ర్ధిషణస్తానువాచసః॥ ౨౫

తా॥ ఆ దేవేంద్రుఁ డెక్కడుండెనో చెప్పినయెడల మేము అచ్చటికి వెళ్ళి ఆ యింద్రుని ప్రార్థించి తీసికొనివత్తుమని యా దేవతలు చెప్పఁగా బృహస్పతి వారితో నిట్లనెను.

శ్లో॥ రసాతలే బలింజిత్వా చోతథ్యస్యాశ్రమం యయౌ ।
భుక్త్వాపత్నీంచ దార్ఢ్యేన తచ్ఛిష్యైరేవ నిందితః ।
వ్రీడితస్తుదివంయాతుం గుహాంమేరోర్వివేశహ ।
తత్రైవాస్తే శచీయుక్తస్స్వకృతం చింతయన్విభుః॥ ౨౫

తా॥ దేవేంద్రుఁడు పూర్వము పాతాళలోకమునకు వెళ్ళి బలిచక్రవర్తిని జయించి భూలోకమునకువచ్చి ఉతథ్యమహాముని యాశ్రమమునకు వెళ్లి యామునీశ్వరుని భార్యతో బలవంతముగా సంభోగించి యా మునీశ్వరుని శిష్యులచే నిందింపబడినవాఁడై సిగ్గుపడి స్వర్గలోకమునకు తిరిగి రానొల్లక మేరుపర్వతముయొక్క గుహలో బ్రవేశించి అక్కడనే భార్యతోగూడ యుండి తన దుష్కృతముయొక్క నివారణమును గురించి విచారించుచుండెను.

శ్లో॥ ఇతితస్యవచశ్శ్రుత్వా దేవాఅగ్నిపురోగమాః ।
గుహాంమేరోర్యయుశ్శీఘ్రం ద్రష్టుంప్రార్థయితుంవిభుమ్॥

తా॥ ఇట్లు బృహస్పతి చెప్పిన వాక్యమును అగ్ని మొదలగు దేవతలందరు విని తమకు నధిపతియగు నింద్రుని జూచి ప్రార్థించి తీసికొనివచ్చుటకు శీఘ్రముగా మేరుపర్వత గుహకు వెళ్ళిరి.

శ్లో॥ తత్రతద్దృష్ట్వాగుహాలీనం దేవేంద్రం పాకశాసనం ।
తుష్టువుర్వివిధైస్తోత్రైస్తద్వీర్యైర్లోకవిశ్రుతైః॥

తా॥ ఆ మేరుపర్వతమునందు గుహలో దాగియున్న వాఁడును, దేవతలకు నధిపతియగు యింద్రునిజూచి యా దేవతలు దేవేంద్రుని ప్రతాపముగలవియు లోకములో ప్రసిద్ధికెక్కినవియు ననేకవిధములగు స్తోత్రములచే స్తుతించిరి.

శ్లో॥ ఇంద్రతుభ్యం నమస్తేస్తు సర్వదేవాధిపాయతే ।
వయం దైత్యైరర్దితాశ్చ త్వయాహీనా భృశార్దితాః॥ ౩౦

తా॥ ఓ యింద్రుఁడా! సమస్తదేవతలకు నధిపతివగు నీకు నమస్కారము. నీవు ప్రభువుగా నుండకుండుటచే రాక్షసులచే మిక్కిలి పీడింపబడినవారమై విశేషముగా దుఃఖించుచున్నాము.

శ్లో॥ స్థానభ్రష్టాశ్చ రామోంగ నానాదేశేషు దుఃఖితాః ।

తస్మాదాగత్య దేవేంద్ర జహిశత్రూన్ నరిందమ। 32

తా॥ శత్రువులను నశింపజేయునట్టి యో దేవేంద్రుడా! ఇట్లు దుఃఖించుచు మా నివాసములను వదలి అనేక దేశములలో దిరుగుచుంటిమి. కాఁబట్టి నీవు వచ్చి శత్రువులను సంహరింపుము.

శ్లో॥ ఇతిస్తుత స్తదా దేవై రింద్ర శ్చ క్రామగుహాముఖాత్ ।
లజ్జయావనతో భూత్వా పశ్యన్ భూమించచక్షుషా॥ 33

తా॥ ఇట్లు దేవతలచే నుతింపఁబడి అప్పుడు దేవేంద్రుడు ఆ గుహలోనుండి బయటికి వచ్చి సిగ్గుచే ముఖమువంచుకొని నేలను జూచుచుండెను.

శ్లో॥ నకించిదపిచో వాచ దుఃఖాద్గద్గదభాషణః ।
తద్జ్ఞాత్వాధిషణః ప్రాహతం సురేంద్రం భయానకమ్॥ 34

తా॥ ఇట్లు సిగ్గుచే కొంచెమైనను మాట్లాడక దుఃఖమువలన గద్గదస్వరముతో మాటాడసాగెను. ఇట్లు దేవేంద్రుని భయముగలవానిగా నెరిగి బృహస్పతి యాతనితో నిట్లు చెప్పెను.

శ్లో॥ మాశంకాతే సురపతే కర్మాధీన మిదంజగత్ ।
మానామానౌ సుఖందుఃఖం లాభాలాభౌ జయాజయౌ।
పూర్వకర్మానురోధేన భవంత్యే తేనసంశయః ।
జీవఃకర్మానుగో దుఃఖం దిష్టందైవేనకారతః॥ 35

తా॥ ఓ యింద్రుడా! నీవేమియు సందేహింపపనిలేదు. ఈ ప్రపంచమంతయు కర్మలకు స్వాధీనమైయున్నది. గౌరవము, అవమానము, సుఖము, దుఃఖము లాభము, నష్టము గెలుపు, ఓటమి ఈ మొదలగునవి పూర్వజన్మంబున జేయఁబడిన పుణ్య-పాపకర్మముల ననుసరించి పొందుచున్నారు. సందేహము లేదు. జీవుఁడు కర్మల ననుసరించి దుఃఖమును బొందును. కాబట్టి అది ఆయాకాలమునకు నిశ్వరునిచే నిర్ణయింపఁబడియే యున్నది.

శ్లో॥ ప్రాజ్ఞాఃప్రాయోనశోచంతి నప్రహృష్యంతివై సుఖాత్ ।
తస్మాత్త్వారబ్ధతః ప్రాప్తం దుఃఖంచేద్ధంతవప్రభో॥ 36

తా॥ ఓ యింద్రుడా! మిక్కిలి తెలిసిన విద్వాంసులు ప్రారబ్ధవశమువలన

సంభవించిన సుఖదుఃఖములను బొంది సంతోషింపరు. విచారపడరు. కాబట్టి నీకు నిట్టి దుఃఖము ప్రారబ్ధమువలన సంభవించినది.

శ్లో॥ తత్రాప్యమఘవన్ దుఃఖం నైవశోచితుమర్హసి।
ఇత్యుక్త్వాగురుణాచాహ మఘవా సమరాధిపాన్ ।   ౩౮

తా॥ ఓ యింద్రుడా! అట్టి ప్రారబ్ధమునుబొంది నీవు దుఃఖింపపనిలేదు అని బృహస్పతి చెప్పగా నా దేవేంద్రుడు దేవతలతో నిట్లు పలుకుచున్నాడు.

ఇంద్రః॥శ్లో॥ పరస్త్రీసంగదోషేణ బలంపౌర్యం యశోబలం।
మంత్రశక్తిశ్శస్త్ర శక్తిర్విద్యాశక్తిశ్చమానదః।
అభవన్నష్టవీర్యాశ్చ తూష్ణీం తేనవసామ్యహమ్॥

తా॥ పరస్త్రీ సంభోగపాపమువలన బలము, శౌర్యత్వము, కీర్తియు మంత్ర శక్తి, శస్త్రశక్తి, విద్యాశక్తి మొదలగు శక్తులన్నియు సారవంతములు కానివైై యున్నవి. ఆ కారణమువలన నేను అసమర్థుడనై యుంటిని.

శ్లో॥ పాకశాసనవాక్యంతు శ్రుత్వాసాచార్య సంయుతాః।
మంత్రయామాసు రేకాంతే పునస్తస్య బలాప్తయే।
తదాగురుశ్చ తాన్ప్రాహ కరుణాంచవిదుత్తమః॥   ౪౧

తా॥ దేవతలును, బృహస్పతియు ఆ దేవేంద్రుడు చెప్పినమాటను విని తిరిగి దేవేంద్రునకు బలము సంభవించుటకు రహస్యప్రదేశమునకు వెళ్ళి యాలోచింపగా తెలిసినవారలలో నుత్తముడగు ఆ బృహస్పతి దయతో గూడినట్లుగా వారితో నిట్లు చెప్పెను.

బృహస్పతిః॥శ్లో॥ మాసోవైశాఖనామాయం ప్రియోవై మధుఘాతినః
సర్వాశ్చతిథయఃపుణ్యా మాసేఽస్మిన్మాధవప్రియే॥   ౪౨

తా॥ బృహస్పతి చెప్పుచున్నాడు. వైశాఖమాసము విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. విష్ణుప్రీతికరమైన వైశాఖమాసములో తిథులన్నియు పుణ్యకరము లగును

శ్లో॥ తత్రాపిచసితేపక్షే మాసేస్మిన్నక్షయాహ్వయా।
యస్తస్యాం స్నానదానాది శ్రద్ధయాచకరోతివై।
తస్యపాప సహస్రాణి నశ్యంత్యేవ నసంశయః।

అనవద్యం తదైశ్వర్యం బలంధైర్యం భవంతిచ॥ ४४

తా॥ అట్టి తిథులలోను వైశాఖశుద్ధ తదియ అక్షయతదియయని చెప్పబడును. ఆ తదియదినంబున శ్రద్ధతో స్నానము దానము మొదలగునవి చేసినవానియొక్క పాపము లనేకములున్నను నశించుచున్నవి. సందేహము లేదు. మరియు విపులమగు నైశ్వర్యమును, బలమును, ధైర్యమును బొందుచున్నారు.

శ్లో॥ తస్మాత్తస్యాం తృతీయాయాం హరిణాబలివిద్విషా ।
స్నానదానాది సద్ధర్మాన్కారయామోహితాస్తయే॥ ४५

తా॥ కాబట్టి ఆ యక్షయతదియ దినంబున దేవేంద్రునకు మేలు సంభవించు కొరకు బలిచక్రవర్తికి విరోధియగు ఆ దేవేంద్రునిచే మనమందరము స్నానదానాది సత్కర్మములను జేయింపవలెను.

శ్లో॥ భవిష్యతిచసాశక్తిర్విద్యాయాం మంత్రశస్త్రయోః।
బలంధైర్యం యశశ్చైవ యథాపూర్వం భవిష్యతి॥ ४६

తా॥ అట్లు జేసినయెడల విద్యయందు, మంత్రములయందు, శస్త్రములయం దుండు శక్తియు, బలము, ధైర్యము, కీర్తి మొదలగునవి యన్నియు పూర్వమువలెనే సంభవించియుండును.

శ్లో॥ ఇత్యేవంతు విచార్యాథ గురుర్దేవైస్సమాహితః।
ఇంద్రేణకారయామాస ధర్మానేతాన్ హరిప్రియాన్॥ ४७

తా॥ ఈ ప్రకారము బృహస్పతియు, దేవతలు నాలోచించి సమాహితచిత్తము గలవారై విష్ణుప్రీతికరమగు ధర్మములన్నియు నింద్రునిచే జేయించెను.

శ్లో॥ అక్షయాయాం తృతీయాయాం భుక్తిముక్తి ఫలప్రదాన్।
తేనపూర్వవదేవాసీద్బలం ధైర్యాదికంవిభోః। ४८

తా॥ అక్షయతదియయందు భుక్తిని ముక్తిని నిచ్చునట్టి వైశాఖధర్మములను జేయుటవలన ఆ దేవేంద్రునకు పూర్వమువలెనే బలము ధైర్యము మొదలగునవి కలిగెను.

శ్లో॥ పరస్త్రీ సంగదోషోపి సద్యఏవవిలీయత ।

పశ్చాద్గతాశుభశ్చన్ద్రో రాహోర్ముక్త ఇవోడుపః ॥
దేవతానాం తథామధ్యే శుశుభేచమహార్యథా॥

తా॥ పరస్త్రీ సంభోగమువలన కలిగిన దోషము తత్కాలమునందే నశించిపోయెను. దోషములు నశించిపోవుటచే ఆ దేవేంద్రుడు రాహువువలన విడువబడిన చంద్రునివలె ప్రకాశించి యా దేవతలనడుమ నిష్ణమూర్తికవాడై ప్రకాశించెను.

శ్లో॥ పశ్చాద్దేవైస్సమాయుక్తో వినిర్జిత్యతథాసురాన్ ।
తృతీయాయాశ్చ మాహాత్మ్యా ద్భాగ్యోద్రిక్తోమరావతీం ।
వివేశవిభవైస్సార్థం శంఖతూర్యాది నిస్వనైః॥ ౫౧

తా॥ అనంతరము దేవేంద్రుడు దేవతలతో గూడి స్వర్గమునకు వెళ్ళి రాక్షసుల నోడించి అక్షయతదియయొక్క ప్రభావమువలన మిక్కిలి భాగ్యముగలవాడై శంఖము ఢంక మొదలగు వాద్యధ్వనులతో గూడ అమరావతీపట్టణము ప్రవేశించెను.

శ్లో॥ అనుజ్ఞాతాశ్చశక్రేణ స్వధామనివ్యయుస్సురాః।
తతశ్చయజ్ఞభాగాంశ్చ లేభిరేచయథాపురా॥ ౫౨

తా॥ దేవేంద్రుని యాజ్ఞాప్రకారముగా దేవతలందరును ఎవరి గృహములకు వారు వెళ్ళిరి. అనంతరము పూర్వమువలెనే వారి వారి యజ్ఞభాగములను గూడ పొందుచుండిరి.

శ్లో॥ పిండభాగాంశ్చపితరో యథాపూర్వంప్రపేదిరే ।
స్వాధ్యాయేమునయస్తుష్టా దైత్యానాంచ పరాజయమ్॥ ౫౩

తా॥ పితృదేవతలు పూర్వంవలెనే పిండములను బొందుచుండిరి. మునీశ్వరులు వేదాధ్యయనము జేయుచు సంతోషించుచుండిరి. రాక్షసులకు పరాజయంకలిగెను.

శ్లో॥ తదాప్రభృతిలోకేస్మిన్ తృతీయాచాక్షయాహ్వయా ।
ప్రఖ్యాతాసర్వలోకేషు దేవర్షిపితృతుష్టిదా॥ ౫౪

తా॥ అది మొదలు యీ లోకములో అక్షయతదియ దేవతలకు పితృదేవతలకు మునీశ్వరులకు తృప్తిని గలుగజేయునదియై మూడులోకములలో ప్రసిద్ధికెక్కినది.

శ్లో॥ తస్మాత్పుణ్యతమాహ్యేషా సర్వకర్మనికృంతనీ ।
భుక్తిముక్తిప్రదాన్నృణాం తృతీయాచాక్షయాహ్వయా।

తా॥ ఆ కారణమువలన అక్షయతదియ మనుష్యులకు పుణ్యమునిచ్చునదియు సమస్త కర్మబంధములను నశింపజేయునదియు భుక్తిని ముక్తిని నిచ్చునదియైయున్నది.

నారదాంబరీష సంవాదే అక్షయతృతీయాయా శ్రేష్టత్వకథనం నామత్రయోవింశోధ్యాయ స్సమాప్తః

అథ చతుర్వింశోధ్యాయః

శ్రుతదేవః॥ శ్లో॥ తిథిష్వేతాసుపుణ్యాసు ద్వాదశీసితపక్షిణీ।
వైశాఖమాసే రాజేంద్ర సర్వాఘౌఘ వినాశనీ॥

తా॥ శ్రుతదేవుడు చెప్పుచున్నాడు. ఓ రాజోత్తమా! మహిమ పుణ్యకరములగు వైశాఖమాసములో ముప్పదిదినములలోను శుద్ధద్వాదశీతిథి సమస్తపాపములను పోగొట్టునదిగా జెప్పబడెను.

శ్లో॥ కిందానైః కింతపోభిశ్చ కిముపోష్యై వ్రతైశ్చకిం।
కిమిష్టైశ్చైవ పూర్తైశ్చ ద్వాదశీయైర్న సేవితా॥ ౨

తా॥ ఎవరు ద్వాదశీవ్రతమును జేయరో వారు అనేక దానములు జేసినను, తపస్సులు జేసినను, ఉపవాసములు జేసినను, వ్రతములు జేసినను, యజ్ఞములు జేసినను, చెరువులు మొదలగువానిని త్రవ్వించినను నేమియు ప్రయోజనము లేదు.

శ్లో॥ గంగాయాముపరాగేతు యోదద్యాద్గోసహస్రికం।
తత్ఫలం సమవాప్నోతి ప్రాతస్స్నాత్వా హరేర్దినే॥

తా॥ గ్రహణదినంబున గంగాతీరమునందు వెయ్యి గోదానములనుజేసిన ఏమి ఫలముకలుగునో అట్టిఫలమును విష్ణుప్రీతికరమగు దినమునందు ప్రాతఃకాలంబున స్నానము జేసినవారు బొందుదురు.

శ్లో॥ యద్దత్తంచాన్నం తేచాన్నం ద్వాదశ్యాంచసితేశుభే।
సిక్థేసిక్థే భవేత్తస్య కోటిబ్రాహ్మణ భోజనమ్॥ ౪

తా॥ శుభములనొసగు వైశాఖశుద్ధ ద్వాదశియందు యోగ్యుడగు బ్రాహ్మణునకు నన్నమిడినయెడల యొక్కొక్క మెతుకు కోటిబ్రాహ్మణులకు భోజనము పెట్టిన ఫలమునిచ్చును.

శ్లో॥ యోదద్యాత్తిలపాత్రంతు ద్వాదశ్యాం మధుసంయుతం।
నిర్ధూతాఖిలబంధస్తు విష్ణులోకే మహీయతే॥ ౫

తా॥ ద్వాదశీదినమందు యెవడు తిలలు మధువుగల పాత్రనిచ్చుచున్నాడో వాడు సంసారబంధములన్నియు బోగొట్టుకొని వైకుంఠవాసి యగుచున్నాడు.

శ్లో॥ ఏకాదశ్యాంసితేపక్షే కుర్యాజ్జాగరణం హరేః।
సజీవన్నేవముక్తస్స్యా త్తుష్టాస్స్యుస్సర్వదేవతాః॥ ౬

తా॥ వైశాఖశుద్ధ ఏకాదశీ దినంబున రాత్రియంతయు హరినామకీర్తనముచే జాగరణము జేసినయెడల నట్టిపురుషుడు జీవించియుండగానే ముక్తినొందినవాడగును. మరియు దేవతలందరును సంతోషింతురు.

శ్లో॥ కోటీందుసూర్యగ్రహణే తీర్థాన్యత్వావ్యయత్ఫలం।
తత్ఫలంసమవాప్నోతి ప్రాతస్స్నాత్వాహరేర్దినే॥ ౭

తా॥ కోటి చంద్రగ్రహణములయందును, సూర్యగ్రహణములయందును, సమస్తతీర్థములలో స్నానముజేసి ఏమిఫలము సంభవించునో అట్టిఫలమును విష్ణుదినమందు ప్రాతఃకాలంబున స్నానముజేసినవారు పొందగలరు.

శ్లో॥ తులస్యాః కోమలైః పత్రై ర్ద్వాదశ్యాంవిష్ణుమర్చయేత్।
సమస్తకులముద్ధృత్య విష్ణులోకాధిపోభవేత్॥ ౮

తా॥ ద్వాదశీదినమందు మృదువగు తులసీదళముచే విష్ణుమూర్తిని పూజించినవారు ఏడుతరములవరకు తన వంశమును తరింపజేసి యనంతరము విష్ణులోకమును బొందగలరు.

శ్లో॥ యమంపితౄన్గురూన్దేవా న్విష్ణుముద్దిశ్య మానవాః। మాధవే శుక్ల ద్వాదశ్యాం సోదకుంభం దక్షిణామ్। దధ్యన్నంచైవయో దద్యా త్తస్య పుణ్యఫలంశృణు। ప్రయాగే షణ్మాసాంచైవ కుర్యాద్యః కోటిభోజనమ్। యావత్సంవత్సరం పుణ్యం షడ్రసాన్నైర్మనోరమైః। తత్ఫలం నమవాప్నోతి మధుశాసన శాసనాత్। ౧౧

తా॥ వైశాఖశుద్ధ ద్వాదశీదినమందు యమునిగురించియు, పితృదేవతలనుగురిం

చియు, గురువులను గురించియు, దేవతలనుగురించియు, విష్ణునిగురించియు దక్షిణా సహితమగు జలకలశమును పెరుగుతోగూడిన యన్నము నిచ్చినవారి నేమిఫలము కలుగుననగా, ప్రయాగక్షేత్రమందు నిత్యము కోటిమనుష్యులకు షడ్రసోపేతముగా రుచిగల పదార్థములతో సంవత్సరపర్యంతము భోజనము పెట్టినవాడు ఏమిపుణ్యమును బొందునో అట్టిపుణ్యమును బొందును.

శ్లో॥ సాలగ్రామ శిలాదానం యఃకుర్యాద్ద్వాదశీదినే ।
వైశాఖే శుక్లపక్షేతు సర్వపాపైః ప్రముచ్యతే । ౧౨

తా॥ వైశాఖమాసములో శుద్ధ ద్వాదశీదినమందు సాలగ్రామదానమునుజేసిన వానియొక్క సమస్తపాపములు నశించిపోవుచున్నవి.

శ్లో॥ ద్వాదశ్యాం పయసాయస్తు స్నాపయేన్మధుసూదనం ।
రాజసూయాశ్వమేధాభ్యాం యత్ఫలంపరిజాయతే ॥
తత్ఫలం సమవాప్నోతి గంగాయాంనాత్ర సంశయః॥

తా॥ వైశాఖ శుద్ధ ద్వాదశీదినంబున విష్ణుమూర్తికి పాలచే స్నానముజేయించినవాడు గంగాతీరమందు రాజసూయము అశ్వమేధములను జేసిన ఏమిఫలము కలుగునో ఆ ఫలమును బొందగలఁడు.

శ్లో॥ పంచామృతైశ్చయోవిష్ణుం భక్త్యాసంస్నాపయేద్విభుమ్।
ససర్వకులముద్ధృత్య విష్ణులోకేమహీయతే॥

తా॥ పంచామృతములతో విష్ణుమూర్తిని స్నానమును జేయించువాడు తన వంశీకులందరిని తరింపజేసి వైకుంఠమునందు నివసించుచున్నాడు.

శ్లో॥ యోదద్యాత్పానకం ద్వాదశ్యాం సాయాహ్నే ప్రీతయేహరేః।
జీర్ణపాపంజహాత్యాశు జీర్ణాంత్వచమివోరగః॥

తా॥ ఈ ద్వాదశీదినమునందు సాయంకాలంబున విష్ణుమూర్తికి సంతోషము కొరకు పానకమునిచ్చినవాడు శిథిలమైయున్న కూసమును సర్పము విడిచినట్లుగానే శిథిలమైన పాపమును విడిచిపెట్టును.

శ్లో॥ సాయాహ్నేచైవ యోదద్యా దుర్వారుకరసాయనమ్ ।
భవేన్ముక్తః కర్మబంధా దుర్వారుకరసాయనాత్ ।

తా॥ సాయంకాలమందు కోసపండ్లరసము నిచ్చినయెడల ఆ ఫలమువలన సంసారరూపమగు కర్మబంధమునుండి విడువఁబడి ముక్తిని పొందువాఁడగును.

శ్లో॥ ఇక్షుదండం చూతఫలం దద్యాద్రాక్షాఫలానిచ ।
నవిచ్ఛిత్తిస్సంతతేస్తస్య త్తస్యవై శతపూరుషమ్॥

తా॥ చెఱకుగడలను, మామిడిపండ్లను, ద్రాక్షపండ్లను యిచ్చినవానియొక్క వంశము నూరుతరములవరకు నశింపకుండ వృద్ధిపొందును.

శ్లో॥ యోదద్యాద్గంధలేపంతు సాయాహ్నె ద్వాదశీదినే ।
బాహ్యోపఘాతైస్సకలై ర్ముచ్యతేనాత్రసంశయః॥

తా॥ వైశాఖశుద్ధ ద్వాదశీదినమందు సాయంకాలంబున మంచిగంధమును బూసినవాఁడు బాహ్యములగు సమస్తదోషములనుండి విడిచిపెట్టబడుచున్నాడు.

శ్లో॥ యత్కించిత్కురుతే పుణ్యం ద్వాదశ్యాం రాజసత్తమ ।
మాధవేతుసితేపక్షే తదక్షయ్యఫలం భవేత్॥ ౧౯

తా॥ ఓ రాజోత్తమా! వైశాఖమాసశుద్ధ ద్వాదశీదినంబున ఏకొంచెమైనను పుణ్యముజేసిన ఆ పుణ్యము యెన్నటికిని నశింపని ఫలమునిచ్చుచున్నది.

శ్లో॥ ప్రఖ్యాతిమస్యాః వక్ష్యామి యేనజాతేతి భూమిప ।
సర్వేషాం సర్వపాపఘ్నీం సర్వమంగళదాయినీమ్॥

తా॥ ఓ రాజా! ఈ ద్వాదశీ తిథి అందరికిని సమస్తపాపములను బోగొట్టునదియు సమస్తసుఖముల నిచ్చునదియు గావున దీనికి నెవనివలన భూమిలో ప్రసిద్ధి కలిగినదియు జెప్పెదను వినుము.

శ్లో॥ పురాకాశ్మీరదేశేతు ద్విజోదేవవ్రతాహ్వయః ॥
తస్యాసీన్మాలినీనామ తనయాచారురూపిణీ ।
తాందదౌసత్యశీలాయ విప్రవర్యాయ ధీమతే॥ ౨౨

తా॥ పూర్వకాలంబున కాశ్మీరదేశములో దేవవ్రతుడను నొక బ్రాహ్మణుడు కలడు. ఆయనకు మాలినియను పేరుగల అందమైన యొక కూతురు గలదు. ఆమెను బుద్ధివంతుడును సత్యశీలుడను నొక బ్రాహ్మణోత్తమున కిచ్చి పెండ్లిచేసెను.

శ్లో॥ తాముద్వాహ్యయయౌధీమాన్ స్వదేశంయవనాహ్వయమ్

రూపయౌవనసంపన్నా తస్యచైవ ప్రియాభవత్ ॥ ౨౩

తా॥ ఆ చిన్నదానిని వివాహముచేసికొని సత్యశీలుడు తనదేశమగు యవనదేశమునకు వెళ్ళెను. ఆయన భార్యయును సౌందర్యము యౌవనము కలదై యుండెను.

శ్లో॥ సదావిద్వేషసంయుక్త స్త్వస్యాంతిష్ఠతినిష్ఠురః
నాన్యస్యకస్యచిద్ద్వేషీ తాంవినాన్నృపతేపతిః॥ ౨౪

తా॥ ఓ రాజా! ఆ బ్రాహ్మణుడు తనభార్య విషయమై యెల్లప్పుడు విరోధముగలవాడగుచు మిక్కిలి కఠినస్వభావము కలవాడుగానుండెను. మరియు నా బ్రాహ్మణుడు తనభార్యతో గాక ఇతరులెవ్వరితోడను విరోధముకలవాడు కాడు.

శ్లో॥ తస్మిన్క్రోధ సంయుక్తా వశీకరణలంపటా ।
అపృచ్ఛత్ప్రమదా రాజన్ యాస్త్యక్తాః పతిభిఃపురా॥ ౨౫

తా॥ ఓ రాజా! అతనిభార్యయును పెనిమిటి తనయందు విరోధముగలవాడగుటచే పెనిమిటియందు కోపముగలదై పెనిమిటిని స్వాధీనముజేసికొనదలచి పూర్వమున పెనిమిటిచే విడువబడిన స్త్రీలవద్దకు వెళ్ళి ఉపాయమునడిగెను.

శ్లో॥ తాభిరుక్తాతుసాభూప వశ్యోభర్తాభవిష్యతి ।
అస్మాకంప్రత్యయోజాతో భర్తృత్యాగావమానినామ్॥ ౨౬

తా॥ ఓ రాజా! అప్పుడా స్త్రీలు చెప్పినదేమనగా మేము చెప్పినప్రకారము నీవు జేసితివేని పెనిమిటి నీకు స్వాధీనుడైయుండును. మేమును మా భర్తలచే విడువబడినప్పుడు జేసితిమి. మాకు నమ్మకముకలిగియున్నది.

శ్లో॥ ప్రయుజ్య భేషజంవశ్యం నీతాహిపతయఃపురా ।
యోగినీంత్వంతు గచ్ఛాద్య దాస్యతే భేషజం శుభమ్ ॥ ౨౭

తా॥ స్వాధీనమయ్యెడి యౌషధము నుపయోగించగా పూర్వము మా భర్తలు స్వాధీనమైరి. కాబట్టి యొకసన్యాసి స్త్రీ గలదు. ఆమెవద్దకు వెళ్ళి నడిగినయెడల పెనిమిటి స్వాధీనమయ్యెడి యౌషధము నీయగలదు.

శ్లో॥ సవికల్పస్త్వయా కార్యో భవితాదానవత్పతిః ।
యోగినీమందిరంగత్వా తాసాంవాక్యేనభూపతే । ౨౮
ప్రసాద మతులంలేభే తస్యాదుశ్చారిణీసతీ ।
శత్రుస్తంభసమాయుక్తాం కుటీంభేజేతదాన్వితా॥ ౨౯

తా॥ మేము జెప్పినరీతిగా నీవు జేసితివేని పెనిమిటి నీకు సేవకుడువలెనే విధేయుడై యుండును. దీనికి సందేహింపవలదు. అని యా స్త్రీలు చెప్పగా ఓ రాజా! గుప్తపవిత్రవర్తనగల యాచిన్నదియు వారిమాటలనువిని విశేషమగు నుపాయము సంభవించెనని సంతోషించి త్వరగా నూరుస్తంభములుగల యా సన్యాసి స్త్రీ గుడిసెకు వెళ్ళెను.

శ్లో॥ సువిస్తృతాం సువర్చస్కాంతద్దైర్ఘ్యాయాతయామికాం।
ప్రావృతాదీర్ఘ్య వస్త్రేణ సన్నిధీతాచయోగినీ॥ 3౮

తా॥ ఆ గుడిసె ఏ తీరుగానుండెననగా విశాలమైనదియు, మిక్కిలి శోభస్కరముగా నుండినదియు అందరును వచ్చుచు పోవుచుండెడిదియునగు గుడిసెలో కాషాయవస్త్రమును జుట్టుకొనియున్న సన్యాసి స్త్రీని జూచెను.

శ్లో॥ దీర్ఘాభిశ్చసటాభిస్తు ప్రావృతా దీప్తి సంయుతా।
పరిచారసమోపేతా వీక్షమాణా శనైశ్శనైః
అక్షసూత్రకరాసాతు జపతిప్రార్థితాతయా।
దదావశ్యకరంమంత్రం క్షోభకంప్రత్యయాత్మకమ్॥ 3౯

తా॥ పొడుగుగల జడలతో వ్యాపించియున్నదియు, ప్రకాశించుచున్నదియు శుశ్రూషజేయు స్త్రీలతోగూడియున్నదియు స్ఫుటముగాకుండ మెల్లమెల్లగా జూచుచున్నదియు, చేతిలో జపమాలగలదియునగు నాసన్యాసి స్త్రీని జూచి యాచిన్నది ప్రార్థింపగా నా గోసాయి స్వాధీనమగునట్టిదియు, నమ్మకము కలిగించునదియునగు మంత్రమును ఉపదేశించెను.

శ్లో॥ తతస్సాప్రణతాభూత్వా పద్భ్యాంవదత్వాంగుళీయకం।
వజ్రమాణిక్యసంయుక్త మతిరక్తప్రభాన్వితమ్।
మృదుకాంచన సంయుక్తం భానురశ్మి సమద్యుతి।
తతోదృష్ట్వాతుసంతుష్టా పాదస్థంచాంగుళీయకమ్॥ 3౮

తా॥ అనంతరమా చిన్నది యా సన్యాసిస్త్రీకి నమస్కరించి వజ్రములు మాణిక్యములతో గూడినదియు, మిక్కిలి ఎర్రనికాంతిగలదియు, మెత్తని బంగారముచే జేయబడినదియు, సూర్యకాంతివలెనే ప్రకాశించునదియునగు ఉంగరమును యా సన్యాసిని పాదములయందు సమర్పింపగా ననంతరము ఆ యోగిని తన పాదముల

యందుంచబడిన ఉంగరమును జూచి సంతోషించెను.

శ్లో॥ హృష్టయాచత యాజ్ఞాతం తత్పతేరవమానజం ।
తదోక్తాహితయాభూప తాపస్యాహితయుక్తయా॥ ౩౫

తా॥ ఇట్లు ఆ సన్యాసి స్త్రీ సంతసించి పెనిమిటి యవమానమువలన కలిగిన యామె దుఃఖమును గుర్తెరిఁగి ఓ రాజా! ఆమెకు హితవుగా నుండునట్లు యా సన్యాసి స్త్రీ యిట్లు చెప్పుచున్నది.

శ్లో॥ చూర్ణోరక్షాస్వతోహ్యేష స్సర్వభూతవశంకరః ।
చూర్ణంభర్తరి సంయుజ్య రక్షాంగ్రీవాశ్రియాంకురు॥ ౩౬

తా॥ ఓ చిన్నదానా! యిదిగో సమస్తభూతములు స్వాధీనమయ్యెడి చూర్ణమును యంత్రమునిచ్చుచున్నాను. ఈ చూర్ణమును నీ పెనిమిటిచే తినిపించి ఈ యంత్రమును నీ కంఠమునందు ధరించుకొనుము.

శ్లో॥ భవిష్యతిపతిర్వశ్యో నాన్యాంయాస్యతి సుందరీం ।
నాప్రియంవదతిక్వాపి దుశ్చారిణ్యాస్తవాపిచ॥

తా॥ ఈ ప్రకారము నీవుచేసినయెడల పెనిమిటి నీకు స్వాధీనమై యుండును. మరియొక స్త్రీతో సంభోగింపడు. ఎప్పుడును నీతో అయిష్టముగా మాట్లాడడు. నీవు దుర్వృత్తిగా సంచరించినను నీయందే ప్రేమగలవాడుగా నుండును.

శ్లో॥ చూర్ణం రక్షాంగృహీత్వాసా ప్రాప్తాభర్తృగృహంపునః।
ప్రదోషేపయసాయుక్త శ్చూర్ణోభర్తరియోజితః॥ ౩౮

తా॥ ఆ చిన్నది ఆ సన్యాసి స్త్రీ యిచ్చిన చూర్ణమును యంత్రమును దీసికొని యింటికివెళ్ళి సాయంకాలమా చూర్ణమును పాలలోగలిపి భర్తకు త్రాగుటకిచ్చెను.

శ్లో॥ గ్రీవాయాంహికృతారక్షా నవిచారః కృతస్తయా ।
తదాసపీత చూర్ణస్తు భర్తాన్నృపవరోత్తమ ॥ ౩౯

తా॥ ఓ రాజశ్రేష్ఠుఁడా! ఆ రక్షాయంత్రమును కంఠమునందు ధరించెను. ఇది కూడనిపని యని ఎంతమాత్రమును సందేహింపలేదు. భర్తయు నామెచే యివ్వబడిన చూర్ణసహితమగు పాలను త్రాగెను.

శ్లో॥ తచ్చూర్ణాత్ క్షయరోగా భూత్పతిః క్షీణో దినేదినే।

గుహ్యోత్క్రమయోజాతా ఘోరా దుష్టవ్రణోద్భవాః॥ ౪౦

తా॥ ఆ చూర్ణమును దినుటచే భర్త క్షయరోగపీడితుడై ప్రతిదినము క్షీణించుచుండెను. మరియు నాసనస్థానమందు రణములు కలిన ఘోరములగు పురుగులు కూడ కలిగెను.

శ్లో॥ దినైః కతిపయైరాజ న్నత్యర్థైనవ్యవస్థితిః ।
ఉవాసస్వేచ్ఛయాసాపి పుంశ్చలీ దుష్టచారిణీ॥ ౪౧

తా॥ ఓ రాజా! కొన్నిదినములు గడువగా పెనిమిటికి దేహములో స్వస్థత లేకపోయెను. ఆ చిన్నది దుష్టప్రవర్తన కలిగి జారవృత్తితో స్వేచ్ఛగా సంచరించుచుండెను।

శ్లో॥ హతతేజాస్తతో భర్తా తామువాచా కులేంద్రియః ।
క్రిందమానో దివారాత్రం దాసోస్మితవశోభనే ।
త్రాహిమాంశరణం ప్రాప్తం నకామేన్యాం పరస్త్రియం॥

తా॥ అనంతరము ఆమె పెనిమిటియు శక్తి తగ్గిపోయి ఇంద్రియములు చలించుచుండ రాత్రింబవళ్ళు నేడ్చుచు ఓ చిన్నదానా! నీకు దాసుడనైతిని. నన్ను రక్షింపుము. పరస్త్రీని నేను కోరను. అని భార్యతో పలికెను.

శ్లో॥ తత్తస్యవిదితంజ్ఞాత్వా భీతాసామేదినీపతే ।
అలంకారకృతేపత్యు ర్థీవనేచ్ఛుర్నవైహితా ।
యోగినీంచ యయౌశీఘ్రం తస్యైసర్వంన్యవేదయత్॥ ౪౪

తా॥ ఓ రాజా! ఇట్లు పెనిమిటి పలుకగా విధేయుడాయెనని భర్తయొక్క ఉద్దేశ్యమును తెలిసికొని పెనిమిటియందు నిష్టములేనిదైనను మృతినొందినయెడల తాను అలంకారహీనురాలు నగుదునని యెడి భయముతో తిరిగి శీఘ్రముగా ఆ సన్యాసి స్త్రీ యొద్దకు వెళ్ళి యిక్కడ జరిగిన వృత్తాంతమంతయు నామెతో చెప్పెను.

శ్లో॥ తయాచభేషజందత్తం ద్వితీయం తాపశాంతయే ।
దత్తేచభేషజే తస్మిన్ స్వస్థోభూత్తత్క్షణాత్పతిః॥ ౪౫

తా॥ అప్పుడా సన్యాసి స్త్రీ యా రోగము తగ్గుటకొరకు రెండవయౌషధము నియ్యగా దానిని తీసికొని యింటికివెళ్ళి పెనిమిటికియ్యగా నాతడు భక్షించి ఆ

క్షణమునందే దేహము స్వస్థతగలవాడయ్యెను.

శ్లో॥ తిష్ఠత్యుపపతిర్గేహే గృహకృత్యాపదేశతః ।
సర్వవర్ణ సముద్భూతా జారాస్తిష్ఠంతివై గృహే॥ ౪౭

తా॥ అనంతరము ఒక జారపురుషుఁడు ఆ గృహములో నేదో యొకపనిని జేయుచుండు మిషనుబొంది ఆ గృహమునందేయుండును. మరియు నెల్లప్పుడు అన్ని వర్ణములవారు నామెయొక్క విటకాండ్రుగానుండి గృహమునకు వస్తూపోతూండెడివారు.

శ్లో॥ నకించిద్వచనే శక్తిర్భర్తుర్జాతా కథంచన ।
తతస్తేనైవదోషేణ సర్వాంగేషుచజజ్ఞిరే॥
కృమయశ్చాస్థిభేత్తారః కాలాంతకయమోపమాః॥ ౪౮

తా॥ ఇట్లు ఆమె జారవృత్తినవలంబించి పెనిమిటి జూచుచుండినను స్వేచ్ఛగా సంచరించినప్పటికిని యామె ఉపయోగించిన చూర్ణమహిమచే అతికష్టముగానైనను కొంచెముగానైన మాటలనజాలడాయెను. యిట్లు బహుజనులతో సంభోగించుటచే అన్ని యవయవములందు రోగములుపుట్టి కాలయముడువలెనే బాధించునవియు, యెముకలను గూడ భక్షించునట్టి పురుగులు పుట్టెను.

శ్లో॥ నేత్రాణాంజిహ్వయోశ్చాపి చ్ఛేదఃకర్ణద్వయస్యచ ।
స్తనయోశ్చాంగుళీనాంచ పంగుత్వంచాపిచాగతం ।
తేనపంచత్వమాపన్నా గతానరకయాతనామ్॥ ౪౯

తా॥ ఆ పురుగులవలన ముక్కు నాలుక నశింపజేయబడెను. రెండు చెవులు తినబడెను. స్తనములు వ్రేళ్లు కూడ తినివేయబడెను. యిట్టి యవస్థనొంది .. తుదకు మృతినొంది నరకయాతనల ననుభవించెను.

శ్లో॥ తామ్రభాండేచసాదగ్ధా యమతానిశతపంచచ ।
శ్వానయోనిషు సంజాతా శతవారం పునఃపునః॥ ౫౦

తా॥ ఆమెను రాగిపాత్రిలోనుంచి యమభటులు అనేకవేల సంవత్సరములు తపింపజేసిరి. పిమ్మట అనేకపర్యాయములు మాటిమాటికి కుక్కజన్మమెత్తుచుండెను

శ్లో॥ ఛిన్ననాసాఛిన్న కర్ణాకృమియుక్తా నిరంతరం ।
ఛిన్నపుచ్ఛాభగ్నపాదా తాడితాచ గృహేగృహే ।

పశ్చాత్సౌవీరదేశేషు పద్మబంధోర్ద్విజస్యచ।
దాస్యాగృహే శునీజాతా బహుదుఃఖసమాకులా॥ ౫౨

తా॥ ఆ కుక్కజన్మలో చెవులు తెగిపోవుటయు, ముక్కు పూడిపోవుటయు శిరస్సునుండి మెల్లపుడు పురుగులుపడుటయు, తోక పూడిపోవుటయు, కాళ్లువిరిగి పోవుటయు గలిగి ప్రతిగృహమునందు ప్రవేశించుచు వారిచే కొట్టబడుచు యిట్లు కొంతకాలము గడువగా పిమ్మట సౌవీరదేశములో పద్మబంధువనెడు బ్రాహ్మణు నకు నొకదాసి గలదు. ఆ దాసీగృహమందు ఆడకుక్కగా బుట్టి విశేషదుఃఖ మనుభవించుచుండెను.

శ్లో॥ ఛిన్నకర్ణాఛిన్ననాసా ఛిన్నపుచ్ఛాంఘ్రిరాతురా।
కృమిపూర్ణశిరానిత్యం కృమియోనిశ్చతిష్ఠతి॥ ౫౩

తా॥ ఆ జన్మంబున పూడిపోయిన చెవులు ముక్కు తోక పాదములుగలదియై ఎప్పుడు శిరస్సునందు యోనియందు పురుగులుండియుండుటచే బాధపడుచుండెను.

శ్లో॥ ఏవం త్రింశద్గతావర్షా అస్మిన్ జన్మని భూమిప। దైవాత్కర్మ
విపాకేన వైశాఖే మేషగేరవౌ। శుక్లపక్షేతు ద్వాదశ్యాం
పద్మబంధోస్తనూభవః। నద్యాంస్నాత్వా శుచిర్భూత్వా
సార్ద్రవస్త్రో గృహంయయౌ॥

తా॥ యిట్లు ఆ కుక్కజన్మంబున ముప్పదిసంవత్సరములు గడచినపిమ్మట ఆ కుక్కపుణ్యవశముచే సూర్యుడు మేషరాశియందుండగా వైశాఖశుద్ధ ద్వాదశిదినంబున పద్మబంధుని కుమారుడు నదికి వెళ్ళి స్నానముజేసి శుచిగా ఆ తడివస్త్రముల తోనే యింటికివచ్చెను.

శ్లో॥ తులసీవేదికాం ప్రాప్య పాదావవనిజేనహ।
వేదికాయామధోదేశే నాశునీస్థాపమాగతా। ౫౪
ప్రాక్సూర్యోదయవేళాయాం పాదోదకపరిప్లుతా।
సద్యోక్ష్వస్తా శుభాజాతా జాతిస్మృతి రభూత్ క్షణాత్॥ ౫౫

తా॥ ఇట్లింటికివచ్చి తులసీ యరుగుపట్టకువెళ్ళి పాదప్రక్షాళనముజేసికొనెను. అంతకుపూర్వము సూర్యోదయము కాకముందు ఆ బ్రాహ్మణునియింట పాచిజేయు

ఆ దాసీ వచ్చుచుండగా దానితోగూడ వచ్చి ఆతులసియరుగుక్రింద ఆకుక్కపండు కొనెను. అప్పుడు ఈ బ్రాహ్మణుడు పాదములను కడిగికొనిన జలము ప్రవహించగా నా కుక్కయును తడిసెను. అందువలన ఆ కుక్కయొక్క పూర్వమందుజేయ బడిన సమస్తదోషములు నశించి పూర్వజన్మజ్ఞానము కలిగెను.

శ్లో॥ స్మృత్వాకర్మకృతం పూర్వం సాశునీతాపసంపదా ।
చుక్రోశకరుణాదీనా మునేత్రాహీతివై పునః॥ ౫౯

తా॥ అప్పుడాకుక్క పూర్వమందు జేయబడిన పాపములను దెలిసికొనినదగుటచే మిక్కిలి విచారపడి దిక్కులేనిదై ఓ మునీశ్వరా ! నన్ను రక్షింపుమనుచు దయ కలుగునట్లుగా రోదనముజేసెను.

శ్లో॥ స్వకర్మచమునీంద్రాయ స్మృత్వాచభ్యాభయాకులా ।
భర్తుర్విషప్రయోగంతు స్వస్యదుశ్చరితంతథా ।
యాన్యాపియువతీర్బహ్మన్భర్తుర్వశ్యం సమాచరేత్ ।
వృథాధర్మా దురాచారా పచ్యంతేతా మ్రభాజనే॥ ౬౦

తా॥ అనంతరము తన పూర్వజన్మవృత్తాంతము స్మృతికి దెచ్చుకొని భయము కలదియగుచు తాను పెనిమిటికి విషము పెట్టుటయు తన దుష్టప్రవర్తనను మొదలగు తన కర్మలన్నియు చెప్పి మరియు నిట్లు చెప్పుచున్నది. ఓ బ్రాహ్మణుడా ! ఇతర ములు స్త్రీయైనను పెనిమిటిని స్వాధీనము జేసికొనుటకు నిటువంటి యుపాయములను ప్రయోగించినయెడల ఆట్టివారు వ్యర్థములగు ధర్మములు కలవారలై దురాచారములు కలవారలగుచు నరకములో రాగిపాత్రయందు వండబడుదురు.

శ్లో॥ భర్తానాథో గురుర్భర్తా భర్తాదైవతముత్తమం ।
విక్రియాంకృత్వా సాధ్వీసా కథంసుఖమవాప్నుయాత్॥ ౬౧

తా॥ కాబట్టి పెనిమిటియే స్త్రీలకు అధిపతి. పెనిమిటియే గురువు. పెనిమిటియే యుత్తమమగు దేవత కావున నిటువంటి పూజనీయుడగు పెనిమిటికి నపకారముజేసిన స్త్రీ సుఖమును బొందనేరదు.

శ్లో॥ తిర్యగ్యోనిశతంయాతి కృమికోటి శతానిచ ।
తస్మాద్భూసుర కర్తవ్యం స్త్రీభిర్భ ర్తుర్వచస్సదా॥ ౬౨

తా॥ మృతినొందిన పిమ్మట అనేకపర్యాయములు మృగజన్మనెత్తుచు పురుగులతో గూడుకొనినదగుచు నుండును. కాబట్టి ఓ బ్రాహ్మణుడా! స్త్రీలు పెనిమిటి యాజ్ఞాపరికారము ముఖ్యముగా నడచుకొనవలయును.

శ్లో॥ సాహంపశ్యే పునర్యోనిం కుత్సితాం యాతనాన్వితాం।
యదినోద్ధరసే బ్రహ్మన్ సద్యస్త్వద్దృష్టి సంముఖామ్॥ ౬౩

తా॥ ఓ బ్రాహ్మణుడా! నేను పూర్వజన్మమందు అటువంటి దుష్ప్రవర్తన గలదానిని కాబట్టి నీ సన్నిధానమందున్న యిట్టి నన్ను అనుగ్రహించి తరింపజేయకుంటివేని తిరిగి నిందితమైన నరకయాతనలను బొందగలను.

శ్లో॥ తస్మాదుద్ధరమాం బ్రహ్మన్ దుష్కృతాం పాపచారిణీం॥
సుకృతస్యప్రదానేన వైశాఖే శుక్లపక్షకే॥
యాకృతాతు త్వయా బ్రహ్మన్ ద్వాదశీపుణ్యవర్ధనీ।
తస్యాంత్వయాకృతం పుణ్యం స్నానదానాన్నభోజనైః।
దుశ్చారిణ్యా అపి బ్రహ్మన్ తేనముక్తిర్భవిష్యతి॥ ౬౪

తా॥ కాబట్టి యో బ్రాహ్మణుడా! వైశాఖమాస శుక్లపక్షములో నీవుజేసిన పుణ్యమును నాకొసంగి పాపప్రవర్తన గలిగినట్టియు, దురాచారురాలనగు నన్ను తరింపజేయుము. మరియు పుణ్యమును వృద్ధిపొందించునట్టి వైశాఖశుద్ధ ద్వాదశీ దినంబున స్నానముజేయుట, దానమిచ్చుట, భోజనము పెట్టుట మొదలగు సత్కార్యములచే నేమిపుణ్యమును సంపాదించితివో ఆ పుణ్యము నాకొసంగితివేని యీ పాపము వలన విడువబడి ముక్తిని బొందగలను.

శ్లో॥ యస్యాంతుభూసురస్నాతో స్వగృహేమనుజఃకిల।
సర్వతీర్థఫలావాప్తిం లభతేనాత్రసంశయః

తా॥ ఓ బ్రాహ్మణుడా! మనుష్యుడు వైశాఖశుద్ధ ద్వాదశీదినంబున ప్రాతఃకాలమందు తన గృహమునందు స్నానముజేసినను సమస్తక్షేత్రములను సేవించినఫలమును బొందుచున్నాడు. ఇందువిషయమై సందేహములేదు.

శ్లో॥ తత్తద్దత్తం హుతంయత్ర కృతం దేవార్చనాదియత్।
తదక్షయఫలం జ్ఞేయం యత్కృతం ద్వాదశీదినే।
ఏవంవిధిఫలం యత్స్యాత్తద్దేహి సకలంమమ॥ ౬౫

తా॥ వైశాఖశుద్ధ ద్వాదశియందు తపస్సుజేయుట, హోమముజేయుట దాన మిచ్చుట, దేవతలను పూజించుట మొదలగు సత్కార్యములను జేయుటవలన ఫలము నాశనములేక స్థిరముగా నుండునుగాన యట్టి విధిప్రకారము జేసిన యావత్తుఫలము నాకు నొసంగుము.

శ్లో॥ ద్వాదశ్యాముపవాసేన త్రయోదశ్యాంతుపారణాత్ ।
యత్ఫలంస్యాత్తదస్యర్థా తేనముక్తిర్భవిష్యతి॥ ౬౫

తా॥ ద్వాదశీదినంబున నుపవాసముండి త్రయోదశియందు పారణంజేయుట వలన గలిగినఫలము విశేషమైనదగుచు ముక్తిని కలిగించుచున్నది,

శ్లో॥ దయాంకురుమహాభాగ దీనాయాం దీనవత్సల ।
దీననాథో జగన్నాథో యుష్మన్నాథో జనార్దనః॥

తా॥ మహానుభావుడవును అనాథలయందు ప్రేమకలవాడవువగు నో బ్రాహ్మణుడా! దిక్కులేని నాయందు దయనుంచుము. దీనులను రక్షించువాడును ప్రపంచము నకు నధిపతియునగు విష్ణుమూర్తి మీకు ప్రభువుగా నుండి ప్రసన్నుడైయుండెను.

శ్లో॥ తదీయాస్తాదృశాఏవ యథారాజాతథాప్రజాః ః
వైవస్వతపదధ్వంసి న్వరితాప్రిహి సుఖదుఃఖితామ్॥

తా॥ రాజు యెటువంటివాడుగానుండునో ప్రజలును ఆ విధముగా నేయుందు నట్లు భగవద్భక్తులగు మీబోటివారును భగవంతునితో సమానులుగా యుందురు. పాపమును బోగొట్టి యమలోకమును బొందింపజేయకుండునట్టి శక్తిగలవాడా! నేను దుఃఖించుచుంటినిగాన నన్ను రక్షింపుము.

శ్లో॥ త్వద్ద్వారవాసినీం దీనాం శునీమాం దీనవత్సల ।

తా॥ దీనులయందు ప్రేమగలవాడా! శునకజన్మమెత్తినట్టియు నీ ద్వారము నందు కావలిగాచియున్నట్టియు దీనురాలనగు నన్ను రక్షింపుము.

శ్లో॥ బ్రహ్మహత్యా సహస్రంవా గోహత్యానాం సహస్రికమ్ ।
అగమ్యానాంచ కోటిశ్చ దహత్యేషాశుభాతిథిః॥

తా॥ శుభప్రదమగు వైశాఖశుద్ధ ద్వాదశీతిథి వెయ్యిగోహత్యలవలన కలిగిన పాపమును, వెయ్యి బ్రహ్మహత్యలవలన కలిగిన పాపమును చేయదగనిపనులు కోటి చేసినందువలన గలిగిన పాపమును బోగొట్టుచున్నది.

శ్లో॥ తస్యాంకృతం మహాపుణ్యాం మహ్యాందత్వా మహామునే।
మాముద్ధరసముద్విగ్నాం దీనాంనాథసముద్ధర।
అంతేతుభ్యం ద్విజేంద్రాయ సమడుక్తింవదామ్యహమ్॥ ౭౮

తా॥ ఓ ప్రభువా! అట్టి ద్వాదశీతిధియందు జేయబడిన విశేషపుణ్యమును నాకునిచ్చి ఆపత్సముద్రములో మునిగియున్న నన్నురక్షించుము. బ్రాహ్మణోత్తముడను నీకొరకు యిదిగో చివరకు నమస్కారమును జేయుచున్నాను. అని పలికి నమస్కారము జేసెను.

శ్లో॥ ఇతితస్యావచశ్శ్రుత్వా శునీమాహామునేస్సుతః।
స్వకృతంజంతవోశ్నంతి సుఖదుఃఖాత్మకంశుని।౭౯

తా॥ ఈ ప్రకారం చెప్పిన ఆ కుక్కయొక్క వాక్యములను ఆ మునీశ్వరుని కుమారుడు విని యా కుక్కతో నిట్లు చెప్పుచున్నాడు. ఓ శునకమా! ప్రతిజంతువును తన పూర్వజన్మమందు జేయబడిన సుకృత దుష్కృతములచే సుఖదుఃఖములనుభవింతురు.

శ్లో॥ తస్మాత్కిమత్వయా కార్యం క్షుద్రయాపాపశీలయా।
యయాభర్తావశంనీతో రహోచూర్ణాదిభిర్ద్విజః॥

తా॥ ఆ కారణమువలన పాపస్వభావముగలదానవు నీచురాలవగు నీతో నేమిప్రయోజనమున్నది. మరియు యంత్రము ఔషధములచే బ్రాహ్మణుడగు నీ పెనిమిటిని స్వాధీనము జేసికొన్నట్టి దుర్మార్గురాలవు.

శ్లో॥ సాధుభ్యోయత్కృత పాపం తస్యదుఃఖకరం భవేత్।
సాధుభ్యోయత్కృత్యంపుణ్యాం స్వస్యదుఃఖవారంభవేత్। ౭౨

తా॥ సత్పురుషులకు పాపకృత్యములు చేసినయెడల తనకు దుఃఖకరమైనదియు సత్పురుషులకు పుణ్యకార్యములను జేసినయెడల తనయొక్క దుఃఖమును బోగొట్టునదియు నగును.

శ్లో॥ ఉభయభ్రంశతామేతి పాపేభ్యోయత్కృతం భవేత్।
శర్కరామిశ్రితం క్షీరం క్షౌద్రచేయనివేదితమ్।
విషవృద్ధికరంద్రుష్ట మేవం పాపకరంభవేత్॥

తా॥ పాపాత్ములకు నుపకారము చేసినందువలన నిహలోక పరలోక సుఖములు రెండును నశించును. మరియు పంచదార కలిపి సర్పమునకు త్రాగనిచ్చిన విషమే వృద్ధియగునట్లుగా పాపమునే చేయును.

శ్లో॥ వదత్యేవం మునిసుతే శునీదుఃఖైకరూపిణీ .
పునశ్చుక్రోశోర్ధ్వముఖీ తత్రైత్రి బహుభాషిణీ।
పద్మబంధో పరిత్రాహి శునీంత్వద్ద్వారవాసినీమ్।
త్వదుచ్ఛిష్టాశనీం నిత్యం త్వం పాహీతి పునః పునః॥ ౮౦

తా॥ ఈ ప్రకారము ఆ మునికుమారుడు దయారహితుఁడై పలుకగా నా శునకము మిక్కిలి దుఃఖముగలదియగుచు ఊర్ధ్వముగా ముఖముపెట్టి యఱచుచు ఆ మునీశ్వరుని తండ్రినిగురించి మొఱబెట్టినట్లు ఏడ్చుచు పలుకుచున్నది. ఓ పద్మబంధువా! నీ గృహద్వారమునందు నిత్యము కాచియుండి యెల్లపుడు నీ యుచ్ఛిష్టమునే తిని బ్రతుకుచున్నట్టి శునకమునగు నన్ను రక్షింపుము.

శ్లో॥ స్వపోష్యాయేహి వర్తంతే గృహస్థస్య మహాత్మనః।
తేషాముద్ధరణం కార్యమితి వేదవిదాంమతమ్॥

తా॥ మహానుభావులగు గృహస్థులకు తమ సంరక్షణములో నున్నట్టివారిని తరియింపజేయవలయునని వేదవేత్తలగు మహానుభావుల యభిప్రాయమైయున్నది.

శ్లో॥ చాండాలా వాయసాశ్చైవ సారమేయాశ్చ నిత్యశః।
గృహస్థానాం దయాపాత్రం ప్రత్యహం బలిభోజనః ॥

తా॥ కాకులు కుక్కలు అపరిశుద్ధజంతువులైనను వానికి గృహస్థుడు నిత్యము బలులనిచ్చి భుజింపజేసి దయతో చూడవలయును.

శ్లో॥ అశక్తంనోద్ధరేత్పోష్యం రోగాద్యుపహతంయది।
సౌధ॥పతేన్న సందేహ ఇతి వేదవిదాంమతమ్ ॥

తా॥ రోగము మొదలగువానిచే నశక్తుడుగా నుండునట్టివానిని రక్షింపనివాడు నరకమునుపొందును. సందేహములేదు. ఈరీతి పెద్దల యభిప్రాయమైయున్నది.

శ్లో॥ కర్తారమేకం జగతాంహికర్తా కృత్వాత్మనా పాతి
సమస్త జంతూన్ । దారాదిరూప వ్యపదేశతో
హరిస్తస్మాత్తదాజ్ఞా ఖలుపోష్య రక్షా ॥

తా॥ ప్రపంచసృష్టికర్తయగు విష్ణుమూర్తి భార్యా పుత్రాదులనెడు వ్యవహారముగల్పించి వారిని పోషించుటకు నొక యజమానిని కల్పించి తానే సమస్తజంతువులను రక్షించుచుండును. కాబట్టి ఆ యజమాని యాజ్ఞను పోషింపఁబడువారు ముఖ్యముగా ననుకూలురై యుండవలయును.

శ్లో॥ తాం పోష్యరతాం పరిహృత్య జంతు ర్దైవేన క్లుప్తా
యది వర్తతే న్యధీః । సదైవవోఘ్రా సకలస్య హంతా
కీనాశలోకం నితరాం ప్రయాతి।

తా॥ ఆ యజమాని సంరక్షణమును విడిచి యే జంతువులైనను దైవవశమున బుద్ధిచెడిపోయి మఱియొకవిధముగా సంచరించినయెడల ఆట్టిజంతువు దైవమునకు ద్వేషియై సమస్తసుకృతమును నశింపజేసికొని యమలోకమును ముఖ్యముగాపొందును.

శ్లో॥ కర్తవ్యత్వా ద్దయాభిత్వా ద్దీనాముద్ధర నిర్దయ ।
ఇతితస్యావచశ్శ్రుత్వా దుఃఖార్తాయాగృహే సుతం ।
నిశ్చక్రామ గృహాత్తూర్ణం పద్మబంధు ర్దయానిధిః।

తా॥ దయలేని యో బ్రాహ్మణుడా! నీవు చేయదగినవాడ వగుటవలనను నేను దయచూడదగినదాని నగుటవలనను నిన్ను వేడితిని కాబట్టి నన్ను తరియింపజేయుము. ఇట్లు దుఃఖముకలిగి పలికిన యా శునకముయొక్క వాక్యములను పద్మబంధువు గృహములోనుండి విని దయగలవాడై గృహమునుండి శీఘ్రముగా బయలువెడలి కుమారుడుండు ప్రదేశమునకు వచ్చెను.

శ్లో॥ కిమేతదితితాంప్రాహ పుత్రస్సర్వంన్య వేదయత్ ।
సతుపుత్రవచశ్శ్రుత్వా తమేవంప్రాహ విస్మితః॥ ౮౮

తా॥ అప్పుడా శునకమును యీ వృత్తాంతమేమియని పద్మబంధువడుగగా ఆయనకుమారుడా వృత్తాంతమునంతయు జెప్పెను. ఆ పద్మబంధువు కుమారుడు చెప్పిన ఆవిషయమును విని ఆశ్చర్యముగలవాడై కుమారునితో నిట్లుపలుకుచున్నాడు.

పద్మభంధుః॥ శ్లో॥ మమాత్మజకథంవాక్య మీదృశవ్యాహృతంత్వయా
ననాధూనామిదంవాక్యం భవతీహ వరానన॥ ౮౯

తా॥ పద్మబంధువు చెప్పుచున్నాడు. శ్రేష్ఠమగు ముఖముగలవాడా! నా

యొక్క కుమారుడవైయుండియు నీ విరీతి మాటలను పలుకదగునా? ఇటువంటి సమయములో సత్పురుషులగువారలకు నిది తగినదికాదు.

శ్లో॥ ఆత్మసౌఖ్యకరాః పాపా భవంతిపరిభావితాః।
పశ్యపుత్రజనాస్సర్వే పరోపకరణాయవై॥ ౯౦

తా॥ పాపాత్ములు తమ సౌఖ్యమును విచారించుకొని సుకృతమును బొందకుందురు. ఓ కుమారుఁడా! సన్మార్గులగు యితరులందరును పరోపకారమునే చేయుచుందురు. నీవు చూచితివా?

శ్లో॥ శశీ సూర్యోఽద పవనో మేదినీ హుతభుగ్జలం।
చందనం పాదపాస్సంతః పరోపకరణేస్థితాః॥ ౯౧

తా॥ చంద్రుడు, సూర్యుడు, వాయువు, భూమి, అగ్నిహోత్రము, జలము, మంచిగంధము, వృక్షములు, సత్పురుషులు యెల్లప్పుడు పరోపకారమును జేయుటయందుండినవి.

శ్లో॥ అస్థిదానం కృతంపుత్ర కృపయాహి దధీచినా।
దేవానాముపకారాయ జ్ఞాత్వా దైత్యాన్మహాబలాన్॥

తా॥ రాక్షసులు మహాబలము కలిగి దేవతలను బాధించుచుండగా నప్పుడు దేవతల యుపకారము నిమిత్తము తన శరీరమందుండు యెముకను దధీచి మహాముని దేవతలకు దయగలవాడై యిచ్చెను.

శ్లో॥ కపోతార్థే స్వమాంసాని శిబినాభూభుజాపురా।
ప్రదత్తాని మహాభాగ శ్యేనాయక్షుధితాయవై॥ ౯౩

తా॥ ఓ భాగ్యవంతుడా! పూర్వకాలమందు శిబిచక్రవర్తి గువ్వపిట్టను సంరక్షించుకొరకు ఆకలితోగూడియున్న డేగకు తన శరీరమాంసమును ఖండించియిచ్చి గువ్వపిట్టను కాపాడెను.

శ్లో॥ జీమూతవాహనో రాజా పురాసీత్క్షితిమండలే।
తేనాపిజీవితం దత్తం గరుడాయ మహాత్మనే।

తా॥ పూర్వమందు భూమండలములో జీమూతవాహనుడను రాజు గలఁడు. ఆ రాజు మహానుభావుడగు గరుత్మంతునకు తన ప్రాణమును సమర్పించెను.

శ్లో॥ తస్మాద్దయాళునా భావ్యం భూసురేణ విపశ్చితా।
శుద్ధేవర్షతి దేవస్తు కిమశుద్ధే నవర్షతి। ౯౭

తా॥ కాబట్టి విద్వాంసుడగు బ్రాహ్మణుడు దయాస్వభావము గలిగియే యుండవలయును. మనస్సునందు పరిశుద్ధి కలిగినయెడల భగవంతుడు అనుగ్రహించుచున్నాడు. మనశ్శుద్ధిలేనివారిని భగవంతుడనుగ్రహింపజాలడు.

శ్లో॥ కిన్నదీవయతేచంద్ర శ్చండాలానాం గృహేషవా।
తస్మాదహం శునీమేతాం యాచంతీంచ పునః పునః।
ఉద్ధరిష్యేనిజై పుణ్యైః పంకమగ్నాంచగాం యథా।
ఇతిపుత్రంనిరాకృత్య ప్రతిజజ్ఞే మహామతిః॥ ౯౮

తా॥ చండాలురు పరిశుద్ధిలేనివారైనను వారి గృహములయందు చంద్రుడు యెల్లప్పుడు ప్రకాశించుటలేదాయేమి? కాబట్టి మాటిమాటికి యాచించుచున్న ఈ శునకమునకు చేసేసిన పుణ్యములనిచ్చి బురదలోదిగబడిన ఆవునువలెనే రక్షించెదను అని విశేషబుద్ధిశాలియగు ఆ పద్మబంధువు కుమారుని తిరస్కరించి ప్రతిజ్ఞ చేసెను.

శ్లో॥ తదాదత్తం మహాపుణ్యం ద్వాదశీదినసంభవం।
శునిగచ్ఛ హరేర్ధామ నిర్ధూతాఖిల కల్మషా॥ ౯౯

తా॥ అప్పుడా పద్మబంధువు ద్వాదశీదినంబున చేసిన సత్కార్యముల వలన గలిగిన విశేషపుణ్యమును దానికిచ్చి యో శునకమా! నీ పాపములన్నియు పోగొట్టుకొని విష్ణులోకమునకు వెళ్ళుమని పలికెను.

శ్లో॥ తద్వాక్యాత్సహసాభూప దివ్యాభరణభూషితా।
విముచ్యజీర్ణం దేహంతు దివ్యరూపధరాశుభా।
శతాదిత్యప్రభాజాతా సావిత్రీ ప్రతిమాయథా।
జగామామంత్ర్యతం విప్రం ద్యోతయంతిదిశోదశ॥ ౧౦౦

తా॥ ఓ రాజా! ఆ బ్రాహ్మణుడు యిట్లుపలికిన వెంటనే యా శునకము తన ప్రాతశరీరమును విడిచి శ్రేష్ఠమగు దేవతారూపములను ధరించి ప్రకాశించుచున్న యాభరణములం గలదియై నూర్గురు సూర్యకాంతులతో సమానముగా ప్రకాశించుచు రెండవ సావిత్రీదేవివలెనే యుండి ఆ బ్రాహ్మణునివద్ద యనుజ్ఞవడసి పదిదిక్కులను ప్రకాశింపజేయుచు స్వర్గలోకమునకు వెళ్ళెను.

శ్లో॥ భుక్త్వాదివిమహాభోగాన్ పశ్చాజ్జాతామహీతలే।
నరనారాయణాద్దేవా దూర్వాశీనామ నామతః॥ ౧౦౧

తా॥ ఆమె స్వర్గములో ననేకభోగముల ననుభవించి పిమ్మట భూలోకంలో దేవుడగు నరనారాయణునివలన బుట్టి యూర్వశియను పేరుతో ప్రసిద్ధికెక్కెను.

శ్లో॥ వైశాఖశుద్ధద్వాదశ్యాః ప్రభావేనవరాంగనా ।
దేవానాంచప్రియాజాతా అప్సుస్త్వంచసాయయా॥

తా॥ శ్రేష్ఠమగు యీ చిన్నది వైశాఖశుద్ధ ద్వాదశీ మహాత్మ్యముచే దేవతలకు ప్రీతికరమైనదై దేవవేశ్యగా బుట్టెను.

శ్లో॥ యద్యోగిగమ్యం హుతభుక్ప్రకాశం వరంవరేణ్యం
పరమార్థరూపం । యాంప్రాప్య సంతోపిహియాంతి
మోహం తత్రాప్యపరూపంచ శునీహిదేపీ॥ ౧౦౩

తా॥ శునకస్వరూపమును విడిచి దేవతాస్వరూపమును బొందిన యీ చిన్నది యోగీశ్వరులచే పొందదగినదియు, అగ్నిహోత్రునివలెనే ప్రకాశించునదియు శ్రేష్ఠమైనదియు, కోరదగినదియు, జ్ఞానముగలవారైనను చూచినంతనే మోహముపొంద దగినదియునగు పరమార్థస్వరూపమునగు సౌందర్యమును బొందెను.

శ్లో॥ పశ్చాత్సపద్మబంధుర్హి తాంతిథింపుణ్యవర్ధనీం ।
లోకేప్రఖ్యాపయామాస మధుద్విట్ప్రాణవల్లభామ్॥

తా॥ అనంతర మా పద్మబంధువను మునీశ్వరుడు పుణ్యమును వృద్ధిబొందించు నదియు, విష్ణుమూర్తికి ప్రీతికరమైనదియునగు పూర్వోక్తమైన వైశాఖశుద్ధ ద్వాదశి యను తిథిని లోకములో ప్రకటింపజేసెను.

శ్లో॥ కోటీందు సూర్యగ్రహణాకాసా సమస్తరూపాధిక
పుణ్యరూపా । యజ్ఞైస్సమస్తైరతిరిచ్యమానా
ద్వజేనఖ్యాతా భువనత్రయేచ ॥ ౧౦౫

తా॥ ఆ ద్వాదశీ తిథి కోటి సూర్యగ్రహణములు, చంద్రగ్రహణములకంటె నధికమైనదియగుచు అన్నిరూపములకంటె నధికమగు పుణ్యస్వరూపమగుచు సమస్త

యజ్ఞములకంటె నధికమైనదియగుచు మూడులోకములయందు ప్రకటింపజేయుచున్నది.

నారదాంబరీష సంవాదే శునిమోక్షప్రాప్తిర్నామ చతుర్వింశో
ధ్యాయస్సమాప్తః

అథ పంచవింశోధ్యాయః

శ్రుతదేవః॥ శ్లో॥ యాస్తిస్రస్తిథయః పుణ్యా అంతిమాశ్శుక్లపక్షకే।
వైశాఖమాసి రాజేంద్ర పౌర్ణమాంతాశ్శుభావహాః॥

తా॥ శ్రుతదేవుడు చెప్పుచున్నాడు, ఓ రాజశ్రేష్ఠుడా! వైశాఖమాసశుద్ధ పక్షమందు త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి ఈ మూడుతిథులును పుణ్యకరములై శుభముల నొసంగును.

శ్లో॥ అంత్యాః పుష్కరిణీసంజ్ఞా స్సర్వపాపక్షయావహాః।
మాధవేమాసియః పూర్ణం స్నానంకర్తుం నచక్షమః।
తిథిష్వేతాసుస్నాయాత్పూర్ణ మేవఫలంలభేత్॥

తా॥ పైన చెప్పబడిన మూడుతిథులును పుష్కరిణియను పేరుగలదియై సమస్త పాపములను బోగొట్టుచున్నది మరియు వైశాఖశుద్ధ పూర్ణిమయందు స్నానమును జేయలేనివాడు యీ మూడుతిథులలో దేనియందు జేసినను సంపూర్ణమగు ఫలమును బొందగలడు.

శ్లో॥ సర్వేదేవాస్త్రయోదశ్యాం స్థితాజంతూన్పునంతిహి।
పూర్ణాయాస్సర్వతీర్థైశ్చ విష్ణునాసహసంస్థితా।
చతుర్దశ్యాంసయజ్ఞాశ్చ దేవాఏతాన్పునంతిహి॥ ౨

తా॥ సమస్తదేవతలును వైశాఖశుద్ధ త్రయోదశి యందుండినవారలై సమస్త ప్రాణులను తరింపజేయుదురు. పూర్ణిమయందు సమస్తతీర్థములతోడను విష్ణువుతోడను గూడి తరింపజేయుదురు. ఈ దేవతలు చతుర్దశి తిథియందు యజ్ఞములతో గూడి యీ ప్రాణులను తరింపజేయుదురు.

శ్లో॥ బ్రహ్మఘ్నం హేసురాపంవా సర్వానేతాన్పునంతిహి। ౩

ఏకాదశ్యాంపురాజజ్ఞే వైశాఖ్యామమృతం శుభమ్॥ ౫

తా॥ వైశాఖస్నానము బ్రహ్మహత్య చేసినవానిని కల్లుత్రాగినవానిని మరియు సమస్త పాపాత్ములను తరింపజేయుచున్నది. పూర్వము వైశాఖశుద్ధ యేకాదశి యందు అమృతము పుట్టింది.

శ్లో॥ ద్వాదశ్యాంపాలితంతచ్చ విష్ణునాప్రభవిష్ణునా ।
త్రియోదశ్యాంసుధాం దేవాన్పాయయామాసవై హరిః॥

తా॥ సమర్థుండగు విష్ణుమూర్తిచే ఆ యమృతము సంరక్షింపబడినది. విష్ణుమూర్తి త్రయోదశీదినమందు ఆ యమృతమును దేవతలచే త్రాగించెను.

శ్లో॥ జఘానచచతుర్దశ్యాం దైత్యాన్ దేవవిరోధినః ।
పూర్ణాయాం సర్వదేవానాం సామ్రాజ్యాప్తి ర్బభూవహ॥

తా॥ భగవంతుడు దేవతలకు విరోధులగు రాక్షసులను చతుర్దశియందు సంహరించెను. పూర్ణిమయందు దేవతలకు స్వర్గలోకాధిపత్యమును తిరిగి యిప్పించెను.

శ్లో॥ తతోదేవాస్సు సంతుష్టా ఏతాసాంచవరం దదుః ।
తిసౄణాంచతిథీసాంవై ప్రీత్యోత్ఫుల్లవిలోచనాః।

తా। అనంతరము దేవతలు సంతోషించినవారలై ఆశ్చర్యమునుబొంది త్రయోదశి చతుర్దశి పూర్ణిమ ఈ మూడుతిధులకు వరములనిచ్చిరి.

శ్లో॥ ఏతావైశాఖమాసస్య తిస్రశ్చతిధయశ్శుభాః ।
పుత్రపౌత్రాదిఫలదా నరాణాం పాపహానిదాః॥ ౯

తా॥ వైశాఖమాసములో నీ మూడుతిధులును శుభముల నొసంగునవియు నరులకు పుత్రులు పౌత్రులు మొదలగు సంపత్తులను గలుగజేయుననియు పాపములను బోగొట్టునవియునై యున్నవి,

శ్లో॥ యోమాధవేత్వ సంపూర్ణే నస్నాతో మనుజాధమః ।
తిధిత్రయేతు సంస్నాత్వా పూర్ణమేవఫలం లభేత్॥ ౧౦

తా॥ ఏ హీనుడైనను వైశాఖమాసములో ముప్పదిదినములయందు స్నానము చేయకపోయినను యీ మూడుదినములయందు స్నానముజేసినయెడల సంపూర్ణ ఫలమును బొందుచున్నాడు.

శ్లో॥ తిథిత్రయేవ్యకుర్వాణ స్నానదానాదికం నరః।
చాండాలీంయోనిమాసాద్య పశ్చాద్రౌరవమశ్నుతే। ౧౧

తా॥ ఏ మనుష్యుడైనను యీ మూడు తిథులయందు స్నానము దానము మొదలగువానిని జేయకుండెనేని అట్టివాడు చండాలజన్మమెత్తి పిమ్మట రౌరవము నరకమును బొందుచున్నాడు.

శ్లో॥ ఉష్ణోదకేనయస్స్నాతి మాధవేచతిథిత్రయే।
రౌరవంనరకంయాతి యావదింద్రాశ్చతుర్దశ॥ ౧౨

తా॥ వైశాఖమాసములో ఈ మూడుతిథులయందు వేడినీళ్ళతో స్నానము జేసినవాడు ఇంద్రులుండునంత పర్యంతము పదునాలుగుమనువు లుండునంత పర్యంతము నరకమును బొందును!

శ్లో॥ పితౄన్ దేవాన్ సముద్దిశ్య దధ్యన్నంనదదాతియః।
పైశాచీం యోనిమాసాద్యం తిష్ఠత్యాభూతసంప్లవమ్।।

తా॥ ఆ దినములయందు పితృదేవతలంగూర్చియు, దేవతలగూర్చియు పెరుగుతో గూడిన యన్నము నీయనివాడు పంచభూతములు నశించునంతపర్యంతము పిశాచజన్మమెత్తుచుండును,

శ్లో॥ ప్రివృత్తానాంచకామానాం మాధవేనియమేకృతే।
అవశ్యంవిష్ణుసాయుజ్యం యుజ్యతేనాత్ర సంశయః॥ ౧౪

తా॥ వైశాఖమాస వ్రతమును జేయువాడు కోరినకోరికల నిచ్చువాడుగా ముఖ్యముగా విష్ణుమూర్తియందైక్యము నొందుచున్నాడు. సందేహములేదు.

శ్లో॥ అమాసం నియమాసక్తః కుర్యాద్యదిదినత్రయే।
తేనపూర్ణ ఫలంప్రాప్య మోదతేవిష్ణుమందిరే॥

తా॥ వైశాఖమాసము నెలదినములును నియమముగానుండి ఆ మూడుదినములలోను దానములు జేసిన సంపూర్ణఫలమును బొంది జన్మాంతమున విష్ణులోకమును బొంది యానందెదరు.

శ్లో॥ యోవై దేవాన్ పితౄన్విష్ణుం గురుముద్దిశ్యమానవః।
నస్నానాదికరోత్యత్థా ముష్యశాపప్రదాపయమ్॥ ౧౬

తా॥ వైశాఖమాసములో నెవఁడు దేవతలు, పితృదేవతలు, విష్ణువు, గురువు వీరిని గూర్చి స్నానము మొదలగు కర్మలను జేయఁడో వానినిగురించి యిట్లు శాపమిచ్చుచున్నాము.

శ్లో॥ నిస్సంతానో నిరాయుష్చ నిశ్శ్రీయస్కోభవేదితి ।
ఇతి దేవావరందత్వా స్వధామానియయుఃపురా॥ ౧౭

తా॥ అట్లుచేయనివాఁడు సంతానములేనివాడుగాను, స్వల్పాయుర్దాయము గలవాడుగాను, శ్రీయస్సులేనివాడుగా నగును. అని దేవతలు పూర్వమందు పలికి వారి స్థానములకు వెళ్ళిరి.

శ్లో॥ తస్మాత్తిథిత్రయంపుణ్యాం సర్వాఘౌఘవినాశనం ।
అంత్యపుష్కరిణీసంజ్ఞం పుత్రపౌత్రప్రవర్ధనమ్॥ ౧౮

తా॥ ఆ కారణమువలన ఆ మూఁడుతిధులును అంత్యపుష్కరిణి యనుపేరుతో ప్రసిద్ధికెక్కి పుణ్యకరమై సమస్తపాపములను బోగొట్టునవియై పుత్రులు పౌత్రులు మొదలగువారిని వృద్ధిపొందించునవియై యున్నవి.

శ్లో॥ యానారీసుభగాసూప పాయసం పౌర్ణమీదినే ॥
బ్రాహ్మణాయసకృద్దత్వా కీర్తిమంతం సుతంలభేత్॥ ౧౯

తా॥ పౌర్ణమీదినమందు బ్రాహ్మణునకు సూపము పరమాన్నములతో భోజనము పెట్టిన స్త్రీ కీర్తిగల తనయుని గనును.

శ్లో॥ గీతాపాఠం తుయఃకుర్యా దంతిమేచదినత్రయే ।
దినేదినేశ్వమేధానాం ఫలమేతి నసంశయః॥ ౨౦

తా॥ త్రయోదశి మొదలు మూఁడుదినములయందు భగవద్గీతాపారాయణమును జేసినవాడు ప్రతిదినమందు అశ్వమేధమును జేసిన ఫలమును బొందుచున్నాడు. సందేహములేదు!

శ్లో॥ సహస్రనామపఠనం యఃకుర్యాచ్చ దినత్రయే ।
తస్యపుణ్యఫలంవక్తుం కశ్శక్తోదివివాభువి॥ ౨౧

తా॥ ఆ మూఁడుదినములలో సహస్రనామ పారాయణమును జేసినవాని ఫలమును జెప్పుటకు సమర్థులగువారు భూలోకములోను స్వర్గలోకములోను లేరు.

శ్లో॥ సహస్రనామభిర్దేవం పూర్ణాయాం మధుసూదనం।
పయసాస్నాప్యవై యాతి విష్ణులోకమకల్మషమ్॥ 22

తా॥ పూర్ణిమయందు విష్ణుమూర్తిని పాలతో స్నానము జేయించి సహస్ర నామములతో పూజించినయెడల పాపరహితముగ విష్ణులోకమును బొందుచున్నాడు.

శ్లో॥ సమస్తవిభవైర్యస్తు పూజయేన్మధుసూదనం।
నతస్యలోకాఃక్షీయంతే యుగకల్పాదివ్యత్యయే॥ 23

తా॥ ఏ మనుష్యుడు తనకున్నట్టి వైభవములొలదియు విష్ణుమూర్తిని పూజించునో వానియొక్క పుణ్యలోకములు యుగములు, కల్పములు నశించినప్పటికిని నశింపకుండును.

శ్లో॥ అస్నాత్వాచాప్యదత్వాచ వైశాఖశ్చగతోయది।
సబ్రహ్మహాగురుఘ్నశ్చ పితృణాంఘాతుకస్తథా॥ 24

తా॥ ఎవడు వైశాఖములో స్నానము జేయక యును, దానములనీయక యును వెళ్ళబుచ్చునో వాడు బ్రహ్మహత్యయు, గురుహత్యయు, పితృహత్యయు జేసినవాడుగా జెప్పబడుచున్నాడు.

శ్లో॥ శ్లోకార్థం శ్లోకపాదంవా నిత్యం భాగవతోద్భవం।
వైశాఖేచ పఠన్మర్త్యో బ్రహ్మత్వం చోపపద్యతే॥ 25

తా॥ వైశాఖమాసములో నిత్యము భగవత్కథగల శ్లోకమునుగాని అర్ధశ్లోకమునుగాని, పాదశ్లోకమునుగాని పఠించిన మనుష్యుడు బ్రహ్మపదవిని బొందును.

శ్లో॥ యోవై భాగవతంశాస్త్రం శృణోత్యేతద్దినత్రయే।
నపాపైర్లిప్యతేక్వాపి పద్మపత్రమివాంభసా॥ 26

తా॥ ఆ మూడుదినములలోను భగవత్సంబంధమగు శాస్త్రమును వినినవానికి పాపములు తామరాకును జలము అంటనట్టుగానే స్పృశించనేరవు.

శ్లో॥ దేవత్వం మనుజైః ప్రాప్తం కైశ్చిత్సిద్ధత్వమేవవా।
కైశ్చిత్ప్రాప్తో బ్రహ్మభావో దినత్రయనిషేవణాత్॥ 27

తా॥ వైశాఖమాసములో ఆమూడుదినములయందు స్నానాదులచే సేవించుట వలన కొందరు మనుష్యులు దేవత్వమును బొందిరి! కొందరు అణిమాదిసిద్ధులు గల

వారైరి. మరికొందరు బ్రహ్మస్వరూపమును బొందినవారైరి.

శ్లో॥ బ్రహ్మజ్ఞానేనవైముక్తిః ప్రయాగమరణేనవా ।
అథవామాసివైశాఖే నియమేనజలాప్లుతే॥ ౨౮

తా॥ బ్రహ్మజ్ఞానమువలనను ప్రయాగక్షేత్రమునందు మరణించినను ముక్తి కలుగును. లేక వైశాఖమాసములో వ్రతనియమముకలిగి ప్రాతఃకాలంబున స్నానం చేసినను ముక్తికలుగును.

శ్లో॥ నీలంవృషభం సముత్సృజ్య వైశాఖ్యాంచజలాప్లుతః ।
సమస్తబంధనిర్ముక్తః పుమర్థాన్యాతిసర్వదా॥ ౨౯

తా॥ నల్లని వృషభమును వృషోత్సర్జనము చేసినను వైశాఖమాసంలో స్నానం చేసినను సమస్తకర్మబంధములను విడగొట్టుకొని ధర్మార్థ కామమోక్షములను బొందుచున్నాడు.

శ్లో॥ గాంసవత్సాం ద్విజేంద్రాయ సీదతేచకుటుంబినే ।
ఇహాపమృత్యుర్నిర్ముక్తః పరత్రచపరంవ్రజేత్॥ ౩౦

తా॥ దరిద్రుడగు బ్రాహ్మణునకు దూడతో గూడ గోదానము చేసినయెడల అపమృత్యువును బొట్టుకొని జన్మాంతరము ఉత్కృష్టమగు స్థానమును బొందును.

శ్లో॥ స్నానదానవిహీనస్తు వైశాఖంచైవయోనయేత్ ।
శ్వానయోనిశతం ప్రాప్యవిష్ఠాయాం జాయతేకృమిః॥ ౩౧

తా॥ ఎవడు వైశాఖమాసములో స్నానము చేయకను, దానముల నియ్యకను వెళ్ళబుచ్చునో వాడు నూరుజన్మములపర్యంతము శునకజన్మమెత్తుచు, అపరిశుద్ధ పదార్థములయందు పురుగుగా బుట్టుచుండును.

శ్లో॥ తిస్రకోట్యోర్ధకోటీశ్చ తీర్థానిభువనత్రయే ।
సంభూయమంత్రయాంచక్రుః పాపసంఘాతశంకితాః॥ ౩౨

తా॥ భూలోకములో నుండునట్టి మూడుకోట్ల యేబదిలక్షల తీర్థములు కలసి తమకు సంభవించెడు పాపమును గూర్చి యిట్లుఆలోచనచేసుకొన్నవి.

శ్లో॥ జనాఅస్మానుపాప్మిష్ఠా విసృజంతిస్వకం మలం ।
తదస్మాకంకథంగచ్ఛే దితిచింతాసమన్వితాః ।

తీర్థపాదం హరింజగ్ముశ్శరణ్యంశరణం విభుం ।
స్తుత్వాచబహుభిస్తోత్రైః ప్రార్థయామాసురంజసా ॥ 34

తా॥ ఓ తీర్థములారా ! పాపాత్ములగు మనుష్యులు మనయందు స్నానము చేసి తమ సంబంధమగు పాపమును మనకు విడిచిపెట్టుచున్నారు. కాబట్టి అట్టిమనకు సంభవించిన పాపము మనము యెచ్చటికి వెళ్లి ఏమిపరిహారోక్తి చేసికొనిన నశించును అని విచారముగలవారై సమస్తతీర్థములు పాదమునందు గలవాఁడును, రక్షకుఁడును సమర్థుండునగు విష్ణుమూర్తిని శరణుపొంది ననేకస్తోత్రములచే పొగడిరి.

శ్లో॥ దేవదేవ జగన్నాథ సర్వాఘౌఘవినాశన ।
జనాఖస్మాసుపాపిష్ఠా స్నాత్వాపాపాని సర్వశః ॥ 35
విసృజ్యత్వత్పదంయాంతి త్వదాజ్ఞాధారిణోభువి ।
అస్మాకంచైవతత్పాపం కథంగచ్ఛేజనార్దన ॥ 36

తా॥ దేవతలకందరకును దేవుడవును ప్రపంచమునకధిపతివియు, సమస్త పాపములను నశింపజేయువాడవునగు ఓ విష్ణుమూర్తీ ! పాపాత్ములగు జనులు మా యందు స్నానముజేసి వారి పాపమును మాయందు విడిచిపెట్టి నీ యాజ్ఞాప్రకారము నడచుకొనుచు శ్రేష్ఠమగు నీ స్థానమును బొందుచున్నారు. మాకు సంక్రమించిన వారి పాపము మమ్ము నేరీతి విడుచును ?

శ్లో॥ తదుపాయం వదార్థినాం త్వత్పాదశరణైషిణాం ॥
ఇతితీర్థైః ప్రార్థితస్తు భగవాన్భూతభావనః ।
ప్రహసన్ ప్రాహతీర్థాని మేఘగంభీరయాగిరా ।

తా॥ నీ పాదములనే రక్షకములనుగా నమ్మియుండి కోరుచున్న మాకు తగిన యుపాయమును జెప్పుమని ప్రార్థించి తీర్థములడుగఁగా సమస్తభూతములచే సన్మానింపఁబడువట్టియు భగవంతుఁడగు విష్ణుమూర్తి నవ్వుచు మేఘధ్వనులతో సమానములగు వాక్యములతో నిట్లు చెప్పుచున్నాడు.

శ్రీభగవానుః॥ శ్లో॥ సితేపక్షే మేషసూర్యే వైశాఖాంతే దినత్రయే ॥
సర్వతీర్థమయేపుణ్యే మమాపి ప్రాణవల్లభే ।
యూయంభగోదయాత్పూర్వం బహిస్సంస్థజలాప్లుతాః ।

విముక్తాఘాః పుణ్యరూపా భవంత్యాశువినిర్మలాః

తా॥ భగవంతుఁడు చెప్పుచున్నాఁడు. సూర్యుఁడు మేషరాశియందుండఁగా శుక్లపక్షములో సమస్త తీర్థస్వరూపములగునవియు, నాకు మిక్కిలి ప్రియమైనవియు త్రయోదశి మొదలు మూఁడు తిథులయందును సూర్యోదయముకంటె ముందుగా గ్రామమునకు వెలుపలనుండు జలములయందు స్నానముచేసిన మీరు శీఘ్రముగా పాపములవలన విడువబడినవారై నిర్మలులగుచు పుణ్యస్వరూపులు కాఁగలరు.

శ్లో॥ భవద్భిశ్చవిముక్తాఘై ర్యేనస్నాతా దినత్రయే ।
తేషుతిష్ఠతుతత్పాపం జనైర్యుష్మద్విరేచితం ।
ఇతితీర్థపదోవిష్ణు స్తీర్థానాంచవరందదౌ॥ ౪౧

తా॥ మీరు పాపములవలన విడువబడినవారగుచుండఁగా జనులు మీయందు విడువబడిన పాపము మీరు ఆ మూఁడుదినములయందు ఏ జలములయందు స్నానము చేసిన ఆ జలములయందు మీ పాపము సంక్రమించును. ఈ ప్రకారముచెప్పి పాదములయందు తీర్థములుగల విష్ణుమూర్తి తీర్థములకు వరమునిచ్చెను.

శ్లో॥ అనుజ్ఞాప్యచతాన్యోగా త్తత్రైవాంతరధీయత ।
స్వధామాని పునఃప్రాప్య తానితీర్థాని సర్వశః ।
ప్రతివర్షేతు వైశాఖే తద్వైవాంత్య దినత్రయే ।
తేనాఘౌఘం విముచ్యైవ యాంతినిర్మలతామహో॥ ౪౩

తా॥ ఆ భగవంతుడిట్లుపలికి ఆ తీర్థములకు అనుజ్ఞనిచ్చి తాను యోగము నవలంబించి యంతర్ధానమాయెను. ఆ తీర్థములును వారి వారి స్థానములకువెళ్ళి ప్రతి సంవత్సరము వైశాఖమాసములో ఆ మూఁడుతిథులలోను స్నానముజేసి మనుష్యుల స్నానములవలన తమకు గలిగిన పాపములను బోగొట్టుకొని నిర్మలస్వరూపులగుచున్నారు. కాబట్టి మిక్కిలి ఆశ్చర్యకరమైనది.

శ్లో॥ యేతుస్నానంకుర్వంతి వైశాఖాంత దినత్రయే ।
తేభవంతు సమస్తానాం జనానాంపాతకాశ్రయాః॥ ౪౪

తా॥ వైశాఖశుద్ధ త్రయోదశి మొదలు మూఁడుతిథులలోనే తీర్థములు స్నానము జేయబడవో ఆ తీర్థములు సమస్తజనులయొక్క పాపములను పరిహరించలేవు.

శ్లో॥ ఇతిశాపంచ తీర్థానాం హ్యస్నాతానాం దదాతిచ ।
నతేనసదృశః పాపో యోనస్నాతో దినత్రయే॥ ౪౫

తా॥ ఈ ప్రకారము ఆ మూడుతిథులలోను స్నానముచేయనివానికి శాపమిచ్చెను. కాబట్టి ఆ మూడుతిథులలో స్నానముచేయనివాని పాపముతో సమానమగు పాపము మఱియొకటిలేదు.

శ్లో॥ విచారితేషు శాస్త్రేషు నదృష్టా నచవైశ్రుతః ।
తస్మాద్దినత్రయేకార్యం స్నానదానార్చనాదికమ్॥ ౪౬

తా॥ శాస్త్రములనన్నియు విచారింపగా దీనితో సమానమైనది యింకొకటి లేదుగాన ఆ మూడుదినములలో స్నానదానములు ముఖ్యముగా చేయవలయును.

శ్లో॥ అన్యథా నరకంయాతి యావదింద్రాశ్చతుర్దశ ।
ఇత్యేతత్సర్వమాఖ్యాతం శ్రుతకీర్తే మహామతే॥ ౪౭

తా॥ ఈ ప్రకారము చేయనియెడల పదునాలుగు ఇంద్రులుండునంతకాలము నరకములోనుండును. విశేషబుద్ధిశాలివగు ఓ శ్రుతకీర్తిమహారాజా! ఈ ప్రకారము వైశాఖమాహాత్మ్యమునంతయు చెప్పితిని.

శ్లో॥ పృష్టం వైశాఖమాహాత్మ్యం యథాదృష్టం యథాశ్రుతం ।
మాహాత్మ్యస్యచలేఖోయం మాధవస్యచవర్ణితః॥ ౪౮

తా॥ నీవు అడిగిన వైశాఖధర్మమును నేను చూచినంతలోను విన్నంతలోను చెప్పితిని. మఱియు దీనియందు వైశాఖమాహాత్మ్యమును, విష్ణుమూర్తి మాహాత్మ్యమును జెప్పబడెను.

శ్లో॥ కార్త్స్న్యేన వక్తుంబ్రహ్మణాపి నాలంవర్ష శతైరపి ।
పురాకైలాసశిఖరే పార్వత్యై శంకరస్స్వయమ్॥
ఆహమాధవమాహాత్మ్యం పృచ్ఛత్యై శతవత్సరం ।
తచ్చాపినాంతి మగమదశక్తో విరరామహ॥ ౫౦

తా॥ విష్ణుప్రీతికరమైన వైశాఖమాహాత్మ్యమును బ్రహ్మదేవుడు నూరుసంవత్సరములపర్యంతము చెప్పినను సమర్థుడుకాడు. మరియు పూర్వకాలమందు కైలాసపర్వతనివాసులగు పార్వతీపరమేశ్వరులు విహరించుచుండగా వొకప్పుడు పార్వతీ

దేవి వైశాఖధర్మములను చెప్పుమని సాంబమూర్తినడిగెను. అప్పుడు సాంబమూర్తి చెప్ప నారంభించి నూరుసంవత్సరముల పర్యంతము చెప్పినను సంపూర్తి నొందకుండుటచే పిమ్మట వినిగి చాలించెను.

శ్లో॥ కోనువర్ణయితుంశక్తః కార్త్స్న్యేన మాహాత్మ్యముత్తమం।
వినావిష్ణుం జగన్నాథం నారాయణమనామయమ్। ౫౧

తా॥ ప్రపంచమునకు నధిపతియును, నాశరహితుఁడునగు విష్ణుమూర్తిగాక మిగిలినమరెవరైనను వైశాఖమహాత్మ్యమును సంపూర్తిగా చెప్పుటకు సమర్థులుకారు.

శ్లో॥ పురాసర్వేపిఋషయో మాహాత్మ్యం పాపనాశనం।
లేశంచలేశం వ్యాచఖ్యు ర్జనానాం హితకామ్యయా॥ ౫౨

తా॥ పూర్వమందు సమస్త మునీశ్వరులు జనులకు మేలుచేయ నిశ్చయించి పాపములను నశింపజేయునట్టి వైశాఖమాహాత్మ్యమును యెంత సూక్ష్మముగనున్నను విరళముగా చెప్పి ప్రకటనచేసిరి.

శ్లో॥ నాతఃకేనాపివ్యాఖ్యాతే వ్యాశక్త్యాన్మహీపతే।
త్వంచమాసేతువైశాఖే కురుదానాది సత్క్రియాః।
తేనభుక్తించ ముక్తించ సంప్రాప్స్యసి నసంశయః॥

తా॥ ఓ రాజా! సమర్థత లేకపోవుటచే యింతకంటె మరెవరిచేతను విస్తరించి చెప్పఁబడలేదు. వైశాఖమాసములో నీవు స్నానదానాది సత్కారములను చేసిన యెడల భుక్తిని ముక్తిని పొందగలవు.

శ్లో॥ ఇతితంబోధయిత్వాచ మైథిలం జనకాహ్వయం।
శ్రుతదేవస్తమామంత్ర్య గంతుంచ క్రేమనోగతిమ్॥

తా॥ ఈ ప్రకారము శ్రుతదేవుడను బ్రాహ్మణుడు మిథిరాధిపతియగు జనక మహారాజునకు వైశాఖధర్మములను చెప్పి యా రాజావలన ననుమతివడసి మనోవేగముతో వెళ్ళనిశ్చయించెను

శ్లో॥ జాతాహ్లాదస్సరాజర్షి ర్గళద్బాష్పాకులేక్షణః।
ఉత్సవంకారయామాస స్వామీవృద్ధై మనోరమమ్॥

తా॥ అంతట నా రాజోత్తముడు సంతుష్టాంతరంగుడై కండ్లనుండి యానంద

బాష్పములు స్రవించుచుండగ తనకు నధికఫలము సంభవించుటకు సర్వజనులకు నానందకరమైన యుత్సవమును జేయించెను.

శ్లో॥ గ్రామం ప్రదక్షిణీకృత్య శిబికామధిరోపత్యం ।
చతురంగబలైర్యుక్తస్స్వయంవృష్ఠమధాన్వగాత్ ।

తా॥ పిమ్మట నామునీశ్వరుని సవారీలో గూర్చుండబెట్టి తాను చతురంగబలములతో గూడ ఆయన వెనుక నడచుచు గ్రామంలో ప్రదక్షిణగా నూరేగించెను.

శ్లో॥ పునశ్చాంతఃపురం ప్రాప్య సకలైర్విభవైరపి ॥
వస్త్రైరాభరణైశ్చైవ గోభూతిలహిరణ్యకైః
ప్రణమ్యచపరిక్రమ్య తస్థౌప్రాంజలింగతః॥ ౫౮

తా॥ తిరిగి తనగృహమునకు తీసికొనివచ్చి సింహాసనమున గూర్చుండబెట్టి యా మునీశ్వరుని పూజించి తన భాగ్యమునను సరించి వస్త్రములు, ఆభరణములు, గోవులు, భూమి, తిలలు, బంగారము మొదలగు దానములను యితర బ్రాహ్మణులకు దానములనిచ్చి యా మునీశ్వరుని చుట్టు తిరిగి నమస్కారముచేసి ఆయన యెదుట నిలబడియుండెను.

శ్లో॥ తతస్తుసమహాతేజా శ్శ్రుతదేవో మహాయశాః ।
• సంతుష్టః పరమప్రీతో యయౌ ధామస్వకం మునిః। ౫౯

తా॥ అనంతరము విశేషకాంతిగలవాడును, విశేష కీర్తిగలవాడునగు నగు ఆ శ్రుతదేవమహాముని సంతోషించి మిక్కిలి యానందముగలవాడై తన స్వస్థానమునను వెళ్ళెను.

నారదః॥ శ్లో॥ ఇత్యేతత్పర మాఖ్యాన మంబరీషతవోదితం ।
శ్రవణాత్సర్వపాపఘ్నం సర్వసంపద్విధాయకం ।
తేనభుక్తించ ముక్తించ జ్ఞానం మోక్షంచవిందతి॥

తా॥ నారదుడు చెప్పుచున్నాడు ఓ అంబరీషమహారాజా! ఈ ప్రకారము వినినంత నే సమస్తపాపములను బోగొట్టునదియు, సమస్త సంపత్తులను వృద్ధిబొందించునదియు శ్రేష్ఠమగు నీ వైశాఖమాహాత్మ్యమును నీకు జెప్పితిని. కాబట్టి యా

వ్రతమును జేసినవాడు భుక్తిని, ముక్తిని, జ్ఞానమును మోక్షమును పొందుచున్నాడు.

శ్లో॥ ఇతితస్యవచశ్శ్రుత్వా అంబరీషో మహాయశాః।
పరిహృష్టాంతరవృత్తిశ్చ బాహ్యవ్యాపార వర్జితః ।
ప్రణనామ తథామూర్ధ్నా దండవత్పతితోభువి।

తా॥ ఈ ప్రకారము నారదుడు చెప్పిన వాక్యములను విశేషకీర్తిశాలియగు అంబరీషమహారాజు విని హృదయమునందు విశేషయానందము గలుగుటచే మైమరచి బాహ్యవ్యాపారములను విడిచి ఆ నారదునిచుట్టు తిరిగి సాష్టాంగ దండప్రణామము జేసెను.

శ్లో॥ విభవైరఖిలైశ్చాపి పూజయామాసతంపునః ।
సంపూజిత స్తమామంత్ర్య నారదోభగవాన్మునిః ।
లోకాంతరంయయాధీమాం చ్ఛాపాన్నైకత్రసంస్థితిః॥

తా॥ అంబరీషమహారాజు తనకుండు వైభవముతోలది ఆ నారదమునీశ్వరుని పూజింపగా పిమ్మట నారదుడు శాపకారణమున నొక్కప్రదేశమునందును నిలిచియుండువాడు కానందున మరియొకలోకమునకు వెళ్ళెను.

శ్లో॥ అంబరీషోపిరాజర్షి ర్నారదోక్తానిమాంచ్ఛుభాన్ ।
ధర్మాన్కృత్వా విలీనో భూత్పరేబ్రహ్మణి నిర్గుణే॥ • ౬౮

తా॥ శ్రేష్ఠుడగు అంబరీషమహారాజు నారదునిచే చెప్పబడినవియు, శుభముల నొసంగునట్టియునగు వైశాఖధర్మములను జేసి అనంతరము గుణశూన్యమగు పరబ్రహ్మమునందు ఐక్యమునుబొందెను.

సూతః॥శ్లో॥ యఇదంపరమాఖ్యానం పాపఘ్నం పుణ్యవర్ధనం ।
శ్రుణుయాద్వాపఠేద్వాపి సయాతిపరమాంగతిమ్॥ ౬౯

తా॥ సూతమునీశ్వరుడు చెప్పుచున్నాడు. పాపములను పోగొట్టునదియు పుణ్యములను వృద్ధిపొందించునదియు నగు యీ యుత్తమ వైశాఖమాహాత్మ్యమును వినినవాడును, చదివినవాడును యుత్కృష్టస్థానమును బొందగలడు.

శ్లో॥ లిఖితంపుస్తకం యేషాం గృహేతిష్ఠతిమానద ।

తేషాంముక్తిఃకరస్థాహి కిముతచ్ఛ్రవణాత్మనామ్॥ ౬౬

తా॥ ఈ వైశాఖమాహాత్మ్యమును వ్రాయబడిన పుస్తకము యెవరి గృహములో నుండునో వారికి ముక్తి సులభముగా లభించును. ఈ మాహాత్మ్యమును వినినవారును ముక్తిని సులభముగా బొందుదురని చెప్పనక్కరలేదు.

ఇతిశ్రీ స్కాందపురాణే వైశాఖమాహాత్మ్యే నారదాంబరీష సంవాదే ఫలశ్రుతికథనం నామ పంచవింశోధ్యాయ స్సమాప్తః

గ్రంథం సంపూర్ణం

—:o:—

ఏతత్ఫలం శ్రీకృష్ణార్పణమస్తు

చ. ల. కు. సు. ల. మ. మ.